

Mr. & Mrs. Sundara Rao Ts.

ఈ పుస్తకాన్ని రచయిత సోదరి గ్రేస్ విజయగారు తన పెద్దకుమారుణ్ణి కోల్పోయిన పుట్టెడు దుఃఖములో వుండి కూడ సిద్ధపరచడం ఎంతో ప్రశంసనీయం.

"భూదిగంత క్రీస్తు ప్రభుని సాక్షులు" అనే ఈ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక గ్రంథం శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత రచన.

క్రీస్తునందు ప్రియులు శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు ఆయా ప్రాంతాలు, సంఘాలు పర్యటిస్తూ ప్రభువు సేవలో సమయాన్ని వెచ్చిస్తున్నారు. శ్రీమతి గ్రేస్ విజయగారి కలం నుండి వెలువడిన 19 వ పుస్తకమిది.

పాప బంధకాలనుండి విడిపించబడిన ఒక వ్యక్తి ఇచ్చే సాక్ష్యం ఎంతో ప్రభావం కలిగి వుంటుంది. బాప్తీస్మమిచ్చు యోహాను గూర్చి చెబుతూ ప్రభువు ఇలా అన్నాడు - అతడు సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చెను. నేను మనుష్యుల వలన సాక్ష్యమంగీకరించను గాని మీరు రక్షింపబడవలెనని ఈ మాటలు చెబుతున్నాను. ఒక వ్యక్తిని మనం అనితో వాదము పెట్టుకోవడం వలన రక్షించలేము గాని సాక్ష్యమిచ్చుట వలన రక్షించగలం. ఈ పుస్తకము వ్రాయబడిన సాక్ష్యాలు చదువుతుండగా మీరూ సాక్ష్యమిచ్చుటకు ప్రేరేపించబడతారు. ఈ పుస్తకం అనేకులకు రక్షణార్ధముగా ప్రభువు చేయాలని ప్రార్ధిస్తున్నాను. రచయిత సోదరి గ్రేస్ విజయగారి కలం నుండి మరెన్నో అద్భుత రచనలు వెలువడాలని ప్రార్ధిద్దాం. దైవాశీస్సులు

**డా॥ దేవసహాయం దండల**
ఎడిటర్, స్పందన,
విజయవాడ

# భూదిగంత
# క్రీస్తు ప్రభుని సాక్షులు

సేకరణ : శ్రీమతి గ్రేస్ విజయ





*In Loving Memory of*
**David Ravi Tsappidi**

# భూదిగంత క్రీస్తు ప్రభుని సాక్షులు

సేకరణ :

**శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్**

ప్రచురణ

**ఫిలిప్ పబ్లికేషన్స్**

27-2-7, లూర్దునగర్,

గుణదల, విజయవాడ - 520004

ఫోన్ : 0866 - 2451783

**WITNESSES IN WHOLE WORLD**

***(Bhudigantha Kristhu Prabhuni Sakshulu - Telugu)***

by

Mrs. **GRACE VIJAYA Ts**

**November - 2011**

Donation Rs. **50/-**

*For Copies*

**Philips Publication**

D.No. 47-2-7, Lourdu Nagar,
Gunadala, Vijayawada - 520 004.

*Printed at*

**SPANDANA OFFSET PRINTERS**

Vijayawada -2, Ph 2430148

# భూదిగంత ప్రభుని సాక్షుల పుస్తక పరిచయము - 1



ప్రభుని నామమమునకు మహిమ ఘనత ప్రభావము సదా చెందాలని దీన ప్రార్ధన.

గత కొన్ని సంవత్సరాలుగా సేకరించిన వందల సాక్షాలనందించి నన్ను రచనా రంగంలో నిలిపి గొప్ప స్ఫూర్తిని ప్రోత్సాహాన్నందించిన నా రక్షకునికేమి చెల్లించగలను? రక్షణ పాత్రచేబూని కృతజ్ఞతలర్పిస్తున్నాను.

నా పుస్తకాలను గురించి వెబ్‌సైట్‌లో నుండి అనేక ప్రాంతాలవారు చదివే ధన్యతనందించిన www.uecf.net ప్రెసిడెంటుగారైన జాషువా పిల్లిగారు, చేయూతనిస్తున్నవారి అన్నయ్య శ్యామ్ పిల్లిగారు నా కుమారులుగా నిలిచి అందించుచున్న ఆప్యాయతకై నిండు వందనాలు.

నా ప్రార్ధనాత్మను గుర్తించి ప్రేమిస్తున్న యు.యి.సి.ఎఫ్.(UECF) సభ్యులకు రావే సంఘము సెల్‌ఫోను బృందానికి ఈ పుస్తక ప్రచురణకై ఆర్ధిక సహాయం అందించిన నా కుటుంబం నిత్యము దేవుని దీవెనలతో వర్ధిల్లాలని నా ప్రార్ధన.

ఈ పుస్తకములో నాగూర్చి మంచిమాటలు వ్రాసిన శ్రీ రవీంద్రగారికి మరియు అన్నయ్య డాక్టరు మణిలాల్ గారికి వారి కుటుంబముల ప్రేమాభిమానములకై సర్వదా కృతజ్ఞురాలను. డి.టి.పి. ద్వారా సహకారమందించిన అరుణోదయ ప్రింటింగ్ ప్రెస్ వారికి, శ్రీమతి పుష్పలత ఎఫ్రాయిమ్‌గారు, ఎవాంజిలిన్‌గార్కి, జి.బి.యల్ ప్రింటింగ్ ప్రెస్ వారికి కృతజ్ఞతలు. స్పందన ద్వారా పుస్తకాన్ని ప్రచురించిన దండాల సోదరులు దేవసహయంగారు, ఎఫ్రాయిమ్‌గారు, డేవిడ్ గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు.

నా ఈ రచనలు అభిమానిస్తూ ఆదరించే చదువరులందరికి నిండు వందనములతో సదా మీ సేవలో సోదరి గ్రేస్ విజయ.

"Thy Hand will guide me" - Ps 139:10

Tel. : 91 866 2434898
Mobile : 91 94405 27952

**BLESSING MINISTRIES**

Regd. No. : 232/2003

D.No. 32-37-2, Water Tank Road, Machavaram Post, VIJAYAWADA-520 004. A.P., S.INDIA.
E-mail : pankaja_manilal@sancharnet.in

President : Rev. Dr. G.V.R. Manilal  Secretary : Mrs. Dr. C. Pankaja Manilal  Executive Members : Mrs. Y.M.B. Jyothi
Vice-President : Mr. B.Albert Raju  Treasurer : Mr. G.Solomon Raju  Mr. K. Uday Bhaskar, Mr. I. Suresh

# ముందుమాట



శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్.గారు శ్రీ గంటా జాన్ శ్రీమతి గంటా సంతోషమ్మ దంపతుల సంతానములో ఒకరు వీరి తల్లిదండ్రులు ప్రార్థనాపరులు. వారి క్రమశిక్షణలో పెరిగిన గ్రేస్ విజయగారు విధ్యాభ్యాసం పూర్తిచేసికొని ఉపాధ్యాయవృత్తిలో ప్రవేశించారు. వీరి భర్త శ్రీ.టి.యస్ సుందరరావుగారు కె.బి. యన్ కళాశాలలో ఆంగ్లభాషను బోధించి పదవీ విరమణ చేసారు. భర్తగారి ప్రోత్సాహంతో గ్రేస్ విజయగారు సాహిత్యరంగంలో అడుగుపెట్టి అనేక మందిని కలసి వారిసాక్ష్యాలను సేకరించి వాటి నన్నింటిని ముద్రించి పుస్తక రూపంలో పాఠకులకు అందించారు సాక్ష్యాలను సేకరించడం ఎన్నో వ్యయప్రయాసాలతో కూడినపని ఒకటయితే, ముద్రించడం ఖర్చుతో కూడిన పని. అయినా వీటిన్నంటిని ఉపేక్షిస్తూ శ్రమ అయినా, ఓర్పుతో వీరు చేస్తున్నా మంచిపని ప్రశంసనీయం.

అంతేకాక, మంచిభావాలుగల ఆంగ్లంలో వున్న పుస్తకాలను అనువదించడం ఒక కళ. ఇది ఎంతో సాహసంతో కూడిన ప్రక్రియ. వీరు సహృదయులు, ప్రేమమూర్తి, చక్కగా నవ్వుతూ అందరిని పలకరిస్తూ ఉంటుంది. వీరి పలకరింపు వీరిపేరుకు తగ్గట్టుగానే ఉంది. గ్రేస్ విజయగారి కలంనుండి వెలువడిన పుస్తకాలు ఎంతోమందికి అనేక రీతులుగా ఆత్మీయమేలనందిస్తున్నారు. రాబోయేకాలంలో మరిన్ని పుస్తకాలు రచించాలని అందుకు దేవాది దేవుడు ఆయురారోగ్య ఆశీర్వాదాలను ప్రసాదించాలని కోరుకుంటున్నాను. ఈ సందర్భంలో భర్తగారైన టి.యం. సుందరరావుగారు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తారని ఆశిస్తున్నాము.

శుభాకాంక్షలతో...

Manilal
11.12.01

# మంచిమాట



ఈ పుస్తక విడుదల సందర్భముగా శ్రీమతి గ్రేస్ విజయగార్కి నా అభినందనలు. ఇది చాలా వ్యయప్రయాస ఓర్పులతో కూడినది. మరియు ఎన్నో శ్రమలు, శోదనలు, వేదనలు సహితం లెక్కచేయక నిస్వార్థముగా ఈ పని చేయుచున్నారు. క్రీస్తు ప్రేమ ఒరకిలో నున్న యెడల ఇతరులకు ఈ ప్రేమను పంచుటకై ఎంత మూల్యమైనా చెల్లిస్తారు. నిజ విశ్వాసులు ఒక వెలుగు కలిగియుందురు. వారు ఆ వెలుగులో ప్రకాశిస్తూ ఇతరులను వెలిగిస్తారు. గ్రేస్ విజయగారు ఈ కోవకు చెందిన వారనుటలో సందేహంలేదు.

దేవుడు చేసిన సృష్టిలో ఈ భూమిపై చేసిన అద్భుతములలో కెల్లా అద్భుతమైనది. ఆశ్చర్యమైనది మానవుడె. మరి ఈ మానవులలో విజయులు ఎవరు? దేవుని అన్వేషించి కనుగొని, ఆయన మార్గములో నడచుచు ఆయనతో సంబంధముకలవారే. నరుడు ఎంత ఘనత వహించిననూ నిలువజాలడు అని వ్రాయబడినట్లు ఈ లోకంలో ఒకడు ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించి దేవుని నెరుగ కుంటే వ్యర్థమే.

ఒకరు దేవుని కనుగొనిచో అట్టివారి సాక్ష్యము సత్యాన్వేషలో ఉన్నవారికి ఎంతో ఉపయోగకరం, ప్రేరణ. అటువంటి సాక్ష్యములు లెక్కలేనని ప్రచురించి ప్రపంచ మంతట నున్న తెలుగు విశ్వాసులకు అందిస్తున్నారు. సమాజములో వివిధ వర్గములకు చెందిన వ్యక్తులు మేము క్రీస్తును కనుగొని ఆయనకు సమర్పించుకున్నామని సాక్ష్యము చెప్పుట అంత తేలికైన విషయమా? ఇది వరకు క్రీస్తును గూర్చి తెలియని వారు సత్యమును గ్రహించి ఎన్ని శ్రమలైనా సహించి ఆయన మార్గములో ఉన్నమని చెప్పే సాక్ష్యం, క్రీస్తు నెరిగి యున్నామని చెప్పి ఆయన మార్గములో లేని వారికి చెంపపెట్టు అయితే క్రీస్తును గూర్చి తెలియని వారికి ఒక ప్రేరణ.

శిష్యుడు యెహోను దర్శనములో పరలోక పెద్దలు క్రీస్తులో "నీవు వధింపబడిన వాడవై, నీ రక్తమిచ్చి ప్రతిజాతిలోను, ఆయా భాషలు మాటలాడు వారిలోను ప్రతిజనము లోను దేవుని కొరకు ప్రజలను కొన్నావు''. ఎంత అద్భుతమైన మాటలు రెండువేల సం॥ల క్రితం వ్రాయబడిన వాక్యం ఎలా నెరవేరుతుందో మనం కనులారా చూస్తున్నాము. గ్రేస్ విజయగారి సాక్షులు కూడా ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషలు మాట్లాడే వారే. క్రీస్తుకు ఈ లోకంలో ఒక మతం లేదు గాని ఒక సంఘం ఉంది. ఆ సంఘమునకు రక్త, మాంస వారసత్వం లేదు గాని ఆత్మలో ఆయనను ఎరిగినవారే ఆయన వారసులు.

నేను కూడా 2008 సం॥లో వారి పుస్తకములు నెట్‌లో చదివి ప్రభావితుడనై రచయితతో పరిచయం చేసుకున్నాము. యు.యి.సి,యఫ్ వారికి ధన్యవాదములు దేవుని నామమునకు మహిమ కల్గునుగాక. ఆమెన్.

క్రీస్తు ప్రేమతో **రవీంద్ర**

(డిప్యూటి డివిజన్ రైల్వే ఇంజనీరు)

# భూదిగంత ప్రభుని సాక్షులు సాక్షుల పరిచయము

మొదటిగా ప్రభుని దివ్య చరణాలకు సమస్కరిస్తున్నాను. ఈ గొప్ప సాక్షి సమూహానికి కృతజ్ఞతలు వీరి గొప్ప ఆధ్యాత్మిక అనుభవాల్ని ప్రశసింస్తూ వారిని ప్రభావం చేస్తున్న పరిశుద్ధాత్మ దైవ ప్రభావానికి ప్రణమిల్లుట నా ప్రధమ కర్తవ్యము.

గత సంవత్సరాలో ప్రభుని దర్శనమునకు విధేయత చూపి ఆరంభించిన ఈ తరంలో ప్రభుని సాక్షులు నేటికి భూదిగంత సాక్షులుగా విస్తరించుట ప్రభుని దయ. వీరిలో ప్రతిసాక్షి జీవితము మొదటిగా నా ఆత్మీయ జీవితాన్ని పదును పెట్టి, నన్ను మరణాంధకారంలో నా ప్రధమ పుత్రుడైన డేవిడ్ రవి అకాలమరణం బాధనుండి తెప్పరిల్ల చేసింది. నేను ప్రశంసించాలంటే నాకు మాటలు చాలవు. ప్రతిసాక్షికి ప్రత్యేక కృతజ్ఞతలు.

1. మట్టిలో మాణిక్యంగా నిలిచిన లక్ష్మి నిరుపేద, భిక్షకురాలు గొప్ప సాక్షిగా క్రీస్తు మలిచారు. భారతి గారి వంటి విశ్వాసలుంటే లక్షిలాంటి వారిని లక్షలాది విశ్వాసులుగా భూది నంత సాక్షులుగా రూపొందించే ధన్యత పొందగలరు.

   మారుమూల గ్రామంలో జన్మించి మూగ, చెవుడు, పోలియో ద్వారా అంగవైకల్యం ఎన్ని అవరోధాలున్నా క్రీస్తు అద్భుతంగా మాట్లాడి స్వస్థత నిచ్చారు. బైబీలు మాత్రమే చదువుట నేర్పారు. భూదిగంతల్లో భూత వైద్యులను రక్షణలోనికి నడిపించే సమర్ధతతో నేడు సేవలో వాడుకుంటున్న డోర్నానాడు లక్ష్మి ఫోన్ ద్వారా ఆమెతో సంప్రదించగలరు. సెల్ :9000636890

2. ప్రసాద్, అరుణ దంపతులు న్యూయార్కులో ఫార్మసీ వృత్తిలో నున్నారు. క్రీస్తును ప్రేమించుట సేవ చేయుట అనాధలను ఆదరించుట, బిడ్డలను భక్తితో పెంచుట, వీరి నుండి ప్రతి కుటుంబం నేర్చుకొనే విలువలెన్నో కనుగొన్నాను. చదివి దేవుని స్తుతించగలరు.

3. మా విజయవాడ వాస్తవ్యులు నవీన్ నా పుస్తకాలను అమెరికాలో u.e.c.f ద్వారా చదివి నా ఫోన్ కనుగొని సంప్రదించి రచనలను ప్రోత్సహించి, తన సహవాసంతో నున్న ఒకల్‌హోమా నుండి లక్ష్మి సాక్షానందించారు. చాలగొప్ప సాక్షము.

4. న్యూ జెర్సీలో సెల్‌ఫోన్ ప్రార్థనల సన్నిహిత అనుబంధంలో ప్రతినెల చివరి శుక్రవారం మేము పంచుకొనే సాక్షాలలో పావని అనిల్ పరిచయం కల్గింది. (www.fbcts.org) మరియు www.joinipc.org ప్రార్థనా కుటుంబంలో గొప్పగా పావని తెల్పిన సాక్ష వివరాలు, పావని క్రీస్తు కొరకు ధైర్యంగా హిందూ కుటుంబంలో సవాళ్ళ నెదుర్కొన్న ప్రతిభ ప్రశంసనీయులు.

5. నీలవేణి గార్ని వ్యక్తిగతంగా u.e.c.f సమావేశాల్లో కలిసాను. ఫెలోమోను గారైన వీరి నాన్నగారి, సాక్షము వీరికుమార్తెల భక్తి ప్రభావంతో ఒక కుమార్తె క్రీస్తు సేవకు అంకితమై నిడదవోలులో ఒంటరి పోరాటంలో క్రీస్తును సేవించే ధన్యత ప్రతి విశ్వాసిని సేవకై మేల్కొలుపుతుంది.

6. నేను యిటీవల పాల్గొన డాక్టరు చిగురుపాటి డెవిడ్ గారు, పాటూరి జోసెఫ్ గారి ఆధ్వర్యాన్న జరిగిన ఫ్యామిలీ కాన్ఫరెర్స్‌లో సినీయాక్షరు రాజాను స్వయంగా కలిసి మాట్లాడి, నేను నీ సాక్షాన్ని వ్రాసేస్తున్నానని తెల్పాను. సతీమణితో విచ్చేసి విలువైన భావాలతో స్పష్టంగా వివరించిన సాక్షాన్ని వెంటనే వ్రాసేసాను.

7. నేన భిమానించే అమెరికాలో నున్న ప్రేయల్‌సెల్ చికాగోలో అజరయ్యాగారు, శశికళ గారు శుభవార్త ప్రసంగీకులు వీరి నిర్వహణలో సాక్షులను పరిచయు చేసికోగా సుజాత న్యూయర్క్‌లో నివసిస్తూ నా కుమారుని మరణంలో ఎంతో ఆదరించింది. ఆమె తన కుమారుని పొగొట్టుకున్న ప్రమాదం కన్నీరు తెపిస్తుంది. గొప్ప విశ్వాసం నన్ను ప్రభావితం చేసింది.

8. శ్రీనివాస్ గారి వీడియో సాక్షాన్ని నా తమ్ముడు బాబూగంటా సన్నిహితుడైన జీవజలముల అధినేత షాలేము రాజుగారు ఇమెల్ ద్వారా నాకందించారు. వీరందరకు నా కృతజ్ఞతలు

9. మా పెదనాన్న గంటా సామ్యెల్ గారి కుమారుడు గంటా ఏబెల్ అన్నయ్య రక్షణ కాధరము మా నాన్న గారు గంటా జాన్ గారు అమ్మ సంతోషమ్మగారు.

వీరి కుమారై ప్రిస్కిల్లా జాన్ గారు బందరు నోబుల్ కాలేజిలో ఫిజిక్స్ హెడ్‌గా ఉన్నారు. వారి తల్లిదండ్రుల జీవిత సాక్షం నుండి సేకరించిన భావాలతో నేను నా సాక్షం వ్రాయుటను బట్టి దేవునిలో ఆనందిస్తున్నాను. LEF లో బలపడిన విశ్వాసిగా బందరులో గణనీయమైన సేవలందించిన ఏబెల్‌గారి జీవితం తప్పక మీకు ఆధ్యాత్మిక మేలులనందిస్తాయి. వీరి అల్లుడు ప్రముఖ బి.ఎస్.ఎన్.ఎల్ B.S.N.L. ఫోన్‌ల కృష్ణాజిల్లా అధికారి.

10. విజయవాడ మాచవరం చుట్టుగుంట ప్రాంతంలో సేవ చేయాలని క్రీస్తు స్వరం నకు లోబడి గొప్ప ఒర్పుతో సేవచేస్తున్న రవి గొప్ప విశ్వాసి. వీరి పరిచర్యలో హిందువుల స్వస్థతల, ఆత్మీయు మేలు పొందుచున్న నేను నివసిస్తున్న అపార్టమెంట్ సమీపంలో వారి సహవాసంలో నేను నా భర్త వాక్యపరిచర్య చేయుట ధన్యతగా భావిస్తాము.

11. హెప్సీతో నాకు వ్యక్తిగత పరిచయముంది. న్యూయార్కులో పనిచేస్తూ సెల్‌ఫోన్ ప్రార్థనలతో చికాగో శశికళా అజరయ్యగార్ల ఆత్మీయ తర్బీదులో నేనందుకున్న గొప్ప సాక్షము. ఒంటరిగా క్రీస్తు నెరిగి క్రీస్తు తెలియ బంధువులకై ప్రార్థించే హెప్సీ అనే అమ్మాయికి మన ప్రార్థనలవసరం.

12. అరుణా ప్రసాద్ గారు దైవ జనులు సజ్జా బర్న బాస్ గుడివాడలో సేవకులైన. వీరి అక్క కుమార్తె అరుణ, అన్నయ్య భాను, శాంతి నాకు సన్నిహితులు. వీరి సాక్షము అందరినీ చాల ప్రభావితం చేయగలదు.

13. శ్రీలక్ష్మి నాకత్యంత ప్రీతిపాత్రురాలైన విశ్వాసి. వీరితల్లి అనిల గారు కృపానిధి సంఘంలో సుపరిచితులు. అమెరికాలో వీరిని ప్రేమించి విశ్వాసంతో ప్రోత్సాహించుటకు మెరీల్యాండ్ బాల, ఫిండల్ఫియాలో హవీలా, చికాగోలో శశికళ అజరయ్య గారు, న్యూ జెర్సీ సెల్‌ఫోన్ ద్వారా సులోచనా ప్రకాశ్ గారు వారి బృందంతో పరిచయం చేసాను. వీరందరి సాహచర్యలో ప్రార్ధనా బలంతో అద్భుతాల నెదుర్కున్న శ్రీలక్ష్మి సాక్షం తప్పక ఆనందాన్నిస్తుంది.

14. ఝాన్సీ అమెరికాలో న్యూజెర్సీ సెల్‌ఫోన్ ప్రార్ధనల ద్వారా పరిచయమయ్యాను. ఫోన్ స్నేహిమేగాని అపురూప ఆప్యాయతలు ప్రశంసలతో నన్ను ఎందో ధైర్య పర్చిన వ్యక్తి. ఈమెకు కలలో ప్రభువు కిటికీ ద్వారా దర్శించి నవ్విన నవ్వు మన కళ్ళ ముందుంచే రీతిగా వర్ణించారు. యిక ప్రభువు అతిసమీపంగా వుంటారనే విశ్వాసం నిలుపుతుంది.

15. హైమావతిగారు నాకు ఆత్మీయుగా చాలా ఆదరణిచ్చారు గణనీయమైనా సేవ చేస్తున్నారు. వీరి కుమారుడు సేవలో తల్లికి సహకరించుట గొప్ప ఆత్మీయ బలాన్నిస్తుంది. విలువైన సాక్షంగా అభినందిస్తున్నాను.

16. మంచి క్రైస్తవ కుటుంబంలో జన్మించి స్నేహితుల ప్రభావం వల్ల గాడి తప్పిన తప్పిపోయిన కుమారుని జీవితాన్ని పోలిన ప్రవీణ్‌గార్ని ప్రభువు రక్షణనిచ్చి నిలబెట్టారు. మంచి క్రైస్తవ సహవాసం ద్వారా మంచి భార్య శాలిని పొంది గొప్పగా సేవలో తరిస్తున్న కల్వరి మినిస్ట్రీస్ ఎందరో అభిమానాన్నందు కుటుంది. నేను గతంలో ఉయ్యూరులో నా సన్నిహితుల గృహంలో పరిచయం పొందు భాగ్యం కల్గింది. వీరి సాక్షము మీకు ఆత్మీయ మేలులనందించగలదని నా ఆకాంక్ష.

17. సినీరంగంలో ప్రతిభతో రాణిస్తు సుపరిచితురాలైన జయసుధగారు క్రీస్తు దర్శనాన్ని పొంది నిర్భయంగా క్రీస్తును నమ్మారు ఆ సాహసము నాకు ఆశ్చర్యం కల్గించింది.ఎన్నో విభేధాలున్న క్రైస్తవ శాఖల కతీతంగా ఆమె విశ్వాసి గానున్నానని తెల్పారు.

18. శ్రీమతి హైమావతిగారు ప్రభువుని పరిచయు చేసికొన్న రీతి ఆనందం కల్గిస్తుంది. ప్రభువు ఎలా ఎవరిని సంధిస్తారో వీరి సాక్షమే మనకు సాక్షి.

19. నాకు వ్యక్తి గత ప్రోత్సాహం కోసం వేయి సోత్రాలు పుస్తకములు కొన్నాను. వారి సాక్షము చదివి ఫోన్ ద్వారా సంప్రతించి అభినందించాను. ప్రభువు నాకు సాక్షలందించే రీతి వింతగా నున్నందున దేవునిస్తుతిస్తున్నాను.

20,21. అబ్రహాము ఇశ్రాయేలు గారు వీరి తండ్రి గారి సాక్ష్యాన్ని ఇమెయిల్ ద్వారా పొందాను బెంగళూరులో గణనీయసేవ లందిస్తున్నారు. తమిళంలో మాట్లాడే వీరికి ఫోను ద్వారా అభినందించగా చాల ఆనందించారు.

22. షరత్ సాక్ష్యము కర్మటు గ్రేస్ అనే వెబ్‌సైట్ ద్వారా అందుకో గల్గాను. www.karma2grace.org.

23. అనిల్ పాలా పరిచయం చాల వింతగా జరిగింది. నెలకొక సారి న్యూజెర్సి tcfnj వారి మీటింగులో చెప్పిన సాక్ష్యము ద్వారా పరిచయము చేసికున్నాను. మండే గుండెలో క్రీస్తు కొరకు పరిచర్య చేయాలన్న తపనతో నాకు చాలమంది విశ్వాసులను పరిచయం చేయుటలో అత్యానంద భరితురాలనై ఈ పుస్తకంలో సాక్షాలుగా నిలిపాను.

24. అబిగయేలు సాక్ష్యము నెలమ్యాగజైన్‌లో చదివి ఇంగ్లీషు నుండి తెలుగులోకి తర్జుమ చేసి కోగల్గాను.

25. క్యాతీ సాక్ష్యము ఎంతో విలువైన అనుభవంతో నిండినది తెలుగులో అనువాదం చేయాలని ప్రభువు ప్రేమలో ప్రేరణ ద్వారా మీ కందిస్తున్నాను

26. ఎమిలీ సాక్ష్యము గొప్పది ప్రతిసాక్ష్యము విలువైన విశ్వాసముతో నిండినదై చదువరులకు క్రీస్తు పట్ల ప్రేమను పెంచగలదు.

27. రావే సంఘం నిర్వసించే సెల్‌ఫోన్‌ను ప్రార్థనా సభ్యుడై అమెరికా న్యూజెర్సీలో నమ్మకమైన విశ్వాసిగా యువకులతో క్రీస్తు ప్రేమను పంచుకొని వారికి తోడుగా వర్తిస్తూ క్రీస్తును ప్రేమించే జానీ గొప్ప ప్రార్థనా వీరుడు.

28. ప్రవీణ్ నాకు అమెరికాలో u.e.c.f సహవాసంతో పరిచయమయ్యాడు. యువ్వనంలో క్రీస్తును వెంబడించుట, ప్రవచనాత్మకంగా ఎన్నో అద్భుతాలు చవిచూచుట వింతైన ఆసక్తి కల్గించే సాక్ష్యము తప్పక చదివి ఆనందించగలము.

29. శ్రీను సాక్షాన్ని ఇంగ్లీషు నుండి తర్జుమా చేసికోగల్గాను. నాకు నచ్చిన అనుభవాలు మీరు కూడా యిష్టపడగలరు.

30. వర్ష సాక్ష్యము వీడియో ద్వారా పొందాను. జేమ్స్ కెల్లా అన్నయ్యగారు ఇమెయిల్ ద్వారా ఎన్నో విలువైన సందేశాలలో ఒకటి వర్షా సాక్ష్యము ఆత్మీయ చైతన్నానందిస్తుంది.

31. లంబడీ జాతి నుండి అక్షరం తెలియని కుటుంబంలో నుండి గొప్ప విద్యావంతుడై తనవారి జీవిత గమనాన్ని సవిరంగా క్రీస్తు విశ్వాసిగా, తెల్పిన ప్రజ్ఞగల బాలుని ప్రశసిస్తూ వీరి సాక్షా నందిస్తున్నాను.

32. విలియముషే జీవితం చాలవింతైనది. భయపడకు ధైర్యంగా సాక్షం చెప్పు అని సూటిగా బోధించారు.

33. శ్రీ వెంకట్రావు గారు హిందూ విశ్వాసం నుండి వారి అద్భుత స్వస్థత ద్వారా క్రీస్తును నమ్మాను. వీరి ప్రభావం వల్ల బిడ్డలు విద్యావంతులై విశ్వాసులై అమెరికాలో నున్నారు. విజయ్, ప్రేమలు నాతో పరిచయు కెల్గి నా సేవకు ఆర్థిక సహాయం అందించటంలో ఆసక్తి కల్గి వుంటారు. వీరి ప్రేమ అపురూపం. స్వయంగా వీరిని కలిసాను గానీ వీరి పిల్లలను చూడక పోయినా గత 6 సంవత్సరాలుగా ఫోన్ ద్వారా ఆత్మీయత నందించే వీరికి దేవుని ఆశీస్సులుండాలని నా ఆకాంక్ష.

34. శ్రీ ఆచార్య ఆర్.ఆర్.కె గారి కోడలి గిరిజా గారి సాక్ష్యము

35. శ్రీమతి ఆర్.ఆర్.కె. వరలక్ష్మిగారి సాక్ష్యము

36. ఝాన్సీరాణి న్యూజెర్సీ సెల్‌ఫోన్ ప్రార్థనల ద్వారా పావని, అనిల్ పాలా పరిచయం చేసారు. వీరి విశ్వాసం గొప్పది. విలువైన ప్రార్థనలు సెల్‌ఫోన్ బృందానికి ప్రీతి పాత్రాల. నాతో వ్యక్తిగత అనుబంధముంది. వీరి స్వకీయుల రక్షణకై ప్రార్థించకోరారు.

37. uect సంస్థకు ట్రెజరర్‌గా వర్తిస్తూ గణనీయమైన ఆత్మీయసేవలందించే రవిరాపాక నాన్నగారి సాక్షం ఎంతో విలువైనది. వారి కుటంబమంతా తల్లి ప్రార్ధనా బలంతో క్రీస్తు సాక్షులుగా నున్నారు.

38. మా పెద్దన్నయ్య గంటా పీటరు సింగ్‌గారి పరిచర్యలో పరిచయమైన సత్యవతి టీచర్ గారి అద్భుత సాక్షం నన్ను ఆకర్షించింది. దీన పాత్రగా అన్నయ్య సంస్థలో టీచర్‌గా గణనీయమైన సేవలందిస్తున్నారు.

39. కెన్ జీవితం క్రీస్తు కే అంకితం. మంచి విశ్వాసిగా జీవించుటకు మెళకువలనిస్తుంది.

40. డాక్టరు మోహన్ రాజ్ గారు యుయిసిస్ u.e.c.f ప్రార్థనలో వాక్య పరిచర్య చేయగా వీరిసాక్షం లభించింది. బాల్యంలో అద్భుత స్వస్థత ఆశ్చర్యపరుస్తుంది.

41. ప్రవీణ్, కల్వరి మినిస్ట్రీస్‌లో పనిచేస్తూ భార్య రమప్రవీణ్ నేడు శాలినిగా మంచి సాక్షిగా నున్నారు.

# 1. మాను మాకును కాను, గానీ మామూలు మనిషిగా మార్చి స్వయంగా మాట్లాడిన రక్షకుడు నా క్రీస్తు

**- లక్ష్మి/డోర్క, శ్రీకాకుళం**



యెషయా 35:4,5 'ఆయన వచ్చి తానే మమ్మలను రక్షించును. గ్రుడ్డి వారి కన్నులు తెరవబడును. కుంటివాడు దుప్పి వలె గంతులు వేయును. మూగవాని నాలుక పాడును.

పరిచయము :

ప్రభువు పవిత్ర నామములో మీకు శుభములు. నా పేరు బుడమూరి లక్ష్మి. మాది శ్రీకాకుళం జిల్లా, పొందురు మండలము లోలుగు గ్రామము. తల్లి ఎల్లమ్మ, తండ్రి వెంకయ్య. జ్వరంతో నోరు, కుడి కాలు చచ్చుపడిపోయాయి. ఒక మధ్య తరగతి వ్యవసాయదారుల ఇంటిలో జన్మించాను. నా జన్మ ఆనందకరమైనది కాదు. అంగవైకల్యముతో జన్మించాను. పోలియో వల్ల కాళ్ళు, చేతులు సరిగ్గా పని చేయలేని స్థితి. నోరు మాట్లాడలేదు. చెవులు వినబడవు. నోటిలో సొంగకార్చుకుంటూ అసహ్య స్థితిలో నా బాల్యాన్ని గడిపాను. మా స్వకీయులంతా వారికున్న పొలము 3 ఎకరాలు అమ్మేసి, ఎన్నో ఆస్పత్రుల చుట్టూ తిరిగారు. ముఖ్య పట్టణాల్లో విశాఖ, హైదరాబాద్‌లో డాక్టర్లు కాలు, చేయి రాదు. కుంటి జీవితమే గతి అని నిరార్ధరణ చేయగా కర్రతో రోడ్డుల వెంట స్నానం లేక అన్నం లేక అసహాయ స్థితిలో తిరిగే దాన్ని. ఆదరించేవారు లేరు. అసహ్యించుకొనే వారి మధ్య మాటలు లేని నేను యవ్వనంలో అడుగు బెట్టాను. మా స్వంత వారు గుళ్ళు గోపురాలు తిరిగినను నాకు స్వస్థత రాకపోయినందున దేవుడు లేడని నేను నాస్తికునిగా నిలిచాను. నా తల కూడా స్థిరంగా నిలిచేది కాదు. ఒక ప్రక్కకు ఒరిగిపోయేది అంతలో ఎవరో నన్ను దయ తలచి వికలాంగులకు వసతి ఉందని చెప్పి మూగ చెవిడి వారికి మాట్లాడే సంజ్ఞల భాష నేర్పించే అవకాశముందని జాలితో నన్ను తీసుకొని వెళ్ళి చేర్చారు. గతంలో నాపై ఖర్చు పెట్టలేక నన్ను వదిలేసారు.

బస్టాండు, రైల్వేస్టేషన్‌లో భిక్షము అడుగుతూ గడిపేదాన్ని. సరియైన బట్టలుండేవి కావు.

మా స్వకీయులంతా నన్ను పోషించి సంరక్షించే సమయము డబ్బు లేక నన్ను వదిలేసి పొలం పనులు చూచుకొని వారి బ్రతుకు వారు చూచుకున్నారు. నా ఒంటరి జీవితంలో జాలి గల వారి దయతో మూగ వారి భాష తెలిసుకోగలిగాను. అంతేకాదు మూడు చక్రాల బండి కూడా ఇచ్చారు. ఏదైనా చిన్న పని చేయగలనేమోనని ఎందరినో ఆశ్రయించాను. నా భాష అర్థం కానందున ఎవరూ సాహించలేదు. మరి కొందరు ప్రేమతో నా పరిస్థితి గుర్తించి నాకొక చిన్న కిరణా షాపు పెట్టుకొనుటకు అంగవైకల్యము గల వారికి లోను (అప్పు) ఇస్తున్నారని చెప్పారు. ఎందుకో ఏదో రీతిగా సంజ్ఞలతో చెప్పగల్గి షాపు ద్వారా బ్రతకాలని నేను ఒక ఆఫీసరు గారిని ఆశ్రయించాను. నా జీవితంలో క్రీస్తు ప్రేమను కనపరచి క్రీస్తును పరిచయం చేసిన ఆ ఆదర్శ మూర్తి నా ఆరాధ్య దైవం. దేవుని బహుమతియే. ఎందరో వ్యక్తులు నన్ను చూచేవారు. నా ఆకలి గుర్తించిన వారు అరుదు. నన్నొక పిచ్చి అమ్మాయిగా దూరంగా నిలిపి అసహ్యతతో తృణీకరించారు.

<u>**క్రీస్తు ప్రేమ చూచాను :**</u>

ఆప్యాయత చూపిన మొదటి వ్యక్తి భారతీ గారే నేను లోను కొరకు సంతకం చేయాలని ఆఫీసులోనికి వెళ్ళగానే అపురూపమైన క్రీస్తు కాంతి ఆమె ప్రేమ నిండిన ముఖంలో చూచాను. కొండ మీద ప్రసంగం తర్వాత జనులు ఆకలితో నుండగ జాలితో కదిలింపబడ్డారన్నారు. అదే దయతో 'అమ్మా, లక్ష్మీ అన్నం తిన్నావా?' అని ఆప్యాయంగా పలకరించారు. నన్ను ఎదురుగా నున్న కుర్చీలో కూర్చోమన్నారు. సంతకం పెట్ట గలవా అని అడిగారు. ఆకలి బాధ తెలిసిన వ్యక్తి గనుక తన అన్నాన్ని నా ముందుంచి తిను అంది, నేను వెంటనే ఆకలితో ఎడమ చేతితో తిన సాగాను.

'అరె అలా అన్నం చిందిపడిపోకుండా జాగ్రత్తగా నెమ్మదిగా కుడి చేత్తో తినాలమ్మా' అని నేర్పించారు. అంతేకాదు గులాబి రంగు జేబు రుమాలుతో నా మూతి తుడిచి, బల్ల మీద చిందిన అన్నం తుడిచారు. నీరు త్రాగించారు. కృతజ్ఞతతో సైగ చేశాను. ఇక నాతో క్రీస్తును గూర్చి చెప్పసాగారు.

<u>క్రీస్తు గూర్చి ప్రప్రథమంగా విన్నాను :</u>

'అమ్మా లక్ష్మీ, నీవు అన్ని దేవుళ్ళను పూజించావు కదా, ఏ దేవుడూ లేదని

చెబుతున్నావు. నీ మూగ భాష నాకు అర్థమవుతుందిలే. అయితే నాకు తెలిసిన ఒక డాక్టరున్నారు. ఆయనకు డబ్బులిచ్చే అవసరం లేదు. నీకు పనిచేయని నోరు, చెవులు, కాలు, చేయి తిరిగి వస్తాయి. స్వస్థత లభిస్తుంది. ఇదిగో ఎదురుగా నున్న క్యాలండరు చూచావా, ఆ బొమ్మలో నున్న వారే ఆ డాక్టరు యేసుక్రీస్తు' అన్నారు. నాకు చాలా కోపం వచ్చింది. నేనే దేవుళ్ళను నమ్మను. నాకీ మాటలు చెబితే నీ ఉద్యోగం తీయించేస్తాను. నీ పని నీవు చూచుకో అని కోపంగా అరిచాను. ఎదురుగా ప్రశాంత వదనంతో గొర్రె పిల్ల నెత్తుకున్న యేసుక్రీస్తు మంచి గొర్రెల కాపరిగా నిలిచారు. మా ఇల్లు ఎవరో దోచుకున్నారు. నాకు ఆధారం లేదు. మరలా భారతి గారిని చేరాను. ఎందుకొచ్చావు లక్ష్మీ నాతో వస్తావా అని అడిగారు. ఆమె బండి మీద నన్ను ఇంటికి తీసుకొని వెళ్తూ, అ వ్యస్థంగా పెరిగిన చింపిరిగా వాసనతో 15 రోజులుగా స్నానం లేని స్థితిలో నున్న నన్ను జుట్టు కత్తిరించే మంగలితో బాయ్ కటింగ్, (అంట కత్తిరి) చేయించారు. ఇల్లు చేరగానే స్నానం చేయించి మంచి బట్టలిచ్చారు. నేను నేడు ఆలోచిస్తే క్రీస్తు చెప్పినట్లే భారతి గారు ఆచరించి భళా నమ్మకమైన మంచి దాసురాలని గ్రహిస్తాను. క్రీస్తు పరిచర్య చేయలేని వారితో చెప్పినట్లు కాక భారతి గారి చేసింది గొప్ప ప్రేమ కార్యమే. మత్తయి 25:43 “పరదేశినై యుంటిని మీరు నన్ను చేర్చుకొనలేదు. దిగంబరినై యుంటిని నాకు బట్టలియ్యలేదు. రోగినైయుంటిని మీరు నన్ను చూడరాలేదు” ఈ మాటలు బట్టి క్రీస్తు కోరిన పనులన్నీ విశ్వాసి చేయాలని క్రీస్తు ఆశయం మరొక సందర్భములో క్రీస్తు కొందరిని ఆహ్వానించగా పెండ్లి విందు సిద్ధముగా నున్నది పిలువబడిన వారు పాత్రులు కారు రాజమార్గమునకు పోయి మీకు కనబడువారినందరిని పిలువుడని చెప్పారు. మాలాటి వెట్టి వారిని దేవుడు ఎన్నుకొని రక్షించి తన పరిచర్యకు చదువులేని నన్ను, ఆనాథను అంగవైక్యలముతో రోడ్డు మీద పిచ్చి స్థితిలో నన్ను పెంటకుప్ప నుండి లేవనెత్తి బండపై నా అడుగులు స్థిరపరిచన క్రీస్తును కనుగొన్నాను. ఆశ గల ప్రాణములను తృప్తిపరచు క్రీస్తు నాకు క్రొత్త జీవితాన్ని ఆరంభించుటకు భారతి గారిని ఉపయోగించారు. నా పనులు నేను చేసుకొనే రీతిగా భారతి గారు నేర్పారు. వారికిద్దరు అబ్బాయిలు ఉండగా నన్నొక స్వంత కుమార్తెగా ప్రేమించి 6 లేక 7 సంవత్సరాలు ఓర్పుగా పెంచారు. ఆమెను ఎందరో ప్రశ్నించేవారు. ‘భారతి గారూ,

మీరా పిచ్చి లక్ష్మీ పట్ల అంత దయ చూపి శ్రమ, ఖర్చు వినియోగించుట ఎందకండీ అనగా" నాకు నేను నమ్మిన ప్రభువు ఈ లక్ష్మికి స్వస్థత నిచ్చి, ఆమె పాటలు పాడి దేవుని సాక్షిగా ఉండగలదేమోనన్న నిరీక్షణ ఆమెను చూడగానే కల్గింది. ప్రభువే ప్రవచనాత్మకంగా నాలో ఆ భావం రేకెత్తించగా నాకీ ప్రేమ కల్గింది. ఆమెను క్రీస్తు కొరకు సాక్షిగా నిలిచే వరకు పెంచుతానన్నారు. భారతి గారు ఆమెతో చర్చికి తీసుకొని వెళ్ళేది. చర్చి స్థలం గుర్తుంచుకున్నాను. కానీ బజార్లు తిరగే గతం వల్ల సినిమా పిచ్చి నాలో పాపంగా నిలిచింది. ఒక రాత్రి ఇల్లు విడిచి వెళ్ళి సినిమా హాలులో గడిపే సమయంలో పడిపోయాను. నన్ను గుర్తించి మేడమ్ భారతి గారి ఇంటికి చేర్చగా నేను అబద్ధము చెప్పాను. పాస్టగారింటికి వెళ్ళానన్నాను. వ్యభిచారంతో పట్ట బడిన స్త్రీ వలె సిగ్గుతో నున్నాను. వెంటనే ఎంతో ఉద్రేకంతో భారతి గారు క్రీస్తు దేవాలయంలో విక్రయం చేయువారిని శిక్షించిన రీతిగా నన్ను కర్రతో బాగా కొట్టారు. చాలా దుఃఖంతో మరలా ఇల్లు వదలి బస్సు స్టాండు దగ్గర ఒక బెంచి మీద పండుకొని నిద్రపోయాను.

<u>ప్రభువు నన్ను మొదటిగా దర్శించారు :</u>

నాకు చాలా ఒంటరితనం కల్గింది. దెబ్బల బాధతో జ్వరం వచ్చింది ప్రభుని మెల్లని స్వరాన్ని విన్నాను. 'లక్ష్మి, లేమ్మా' అన్నారు. ఆ తర్వాత భారతి గారు ఎక్కడి కెళ్ళావమ్మా అని జాలితో తిరిగి చేర్చుకున్నారు. తప్పిపోయిన కుమారుడి తిరిగి వచ్చినరీతిగా బాధ పశ్చాత్తపం కలిగాయి. వేడి నీళ్ళతో స్నానం చేయించారు. ఆమె స్వయంగా టవెల్‌తో తుడిచి మంచి బట్టలిచ్చారు. ఆ జ్వరం 7 రోజులు కొనసాగింది. మరలా ప్రభు స్వరం విన్నాను.'లక్ష్మి, నీ పాపాలన్నీ ఒప్పుకో' అని రెండవసారి స్వరంతో మాట్లాడారు. నేను వెంటనే భారతి గారి కాళ్ళు పట్టుకొని క్షమించమని నమస్కరించి మూగ భాషతో వేడుకున్నాను. 'లక్ష్మి, నేను దేవుడను కాదమ్మా క్రీస్తు పాదాలు పట్టుకోవాలన్నారు. నాకు ఏది పగలో, రాత్రో తెలియ లేదు. నేను పాపిని తప్పులు చేశాను. క్షమించండి అన్నాను.

నా గత నిర్లక్ష జీవితంలో చేసిన ప్రతి పాపము సినిమా రీతి వలె నా ముందు తిరుగసాగింది. దిగులు కల్గింది. ఏడ్చేదాన్ని. ఈ రీతిగా భారతి గారింట్లో 3 నెలలు గడిచాయి. నాలాంటి మూగదానికి ఎన్నో పాపాలున్నాయి. ఇక మామూలుగా జీవించే మంచి మనస్సున్న వ్యక్తులకు మరెన్ని పాపాలుంటాయోనని తలంచేదాన్ని. ఆ రాత్రి

దుఃఖంతో నిద్రపోయాను. ఆ క్షణం సిలువపై వ్రేలాడు క్రీస్తును చూచాను. నేనెన్నడూ పటము కూడా చూడలేదు. కానీ గొర్రె పిల్లతో నున్న క్రీస్తు సిలువపై ఉన్నాడని గుర్తించగలిగాను. 'లక్ష్మి, నేను నీ కొరకే మరణించాను' అని స్వరంతో చెప్పారు. నిజమే క్రీస్తు నీ కొరకు నా కొరకు సృష్టిలో ప్రతి మానవుని కొరకు సిలువపై మరణించారు. యోహాను 3:16 దేవుడు లోకాన్ని ప్రేమించారు. అద్వితీయ కుమారుని లోకానికి పంపి ఎవరూ నశింపక పరలోకం చేరాలనే ఆయన కోరిక క్రీస్తు కిరీట ధారిగా నున్నారు. చేతులతో మేకులు, రెండు కాళ్ళకు ఒకే మేకు కొట్టబడింది. మేకు నుండి కాళ్ళ ద్వారా రక్తము నీరు నాపై చింది ప్రవహించసాగాయి. కళ్ళు మూసినా తెరచినా వెలుగు కనిపించసాగింది. ఆ స్వరం మాటలే వింటున్నాను. 'లక్ష్మి, నీ పాపాలు క్షమించబడ్డాయి' అని వినిపించుట మాత్రమే కాక, గోడ మీద వాక్యం కనిపించింది. నాకు చదువు రాదు గాని అర్థమైంది. ఆ వాక్యం నాకు చెవిలో వినిపించింది. 1 యోహాను 1:9 'ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులుగా చేయును' నిజమే అబద్ధాలు, మోసాలు, పగ ద్వేషము, నిరుత్సాహం, నిర్లక్ష్యము, కాలయాపన, దూషణ, త్రాగుడు, అల్లరితో కూడిన ఆట పాటలన్నీ పాపాలే. ఆ రోజుల్లో కాకినాడ నుండి ప్రసంగీకులు దైవజనులు మా ప్రాంతం వచ్చారు. మంచి ఉజ్జీవ కుటాలు నిర్వహించారు. భారతి గారితో క్రీస్తు స్వరం గూర్చి చెప్పాను. 'నా పాపాలు క్షమించారండి. క్రీస్తు గూర్చిన మాటలు వినాలని ఉంది. దయతో మీరు ఆయన దగ్గరకు తీసుకొని వెళ్ళండి' అని అడుగగా, మనకు సంబంధించిన సంఘం కాదు నాకు కుదరదన్నారు. నేను చాలా బలవంత పెట్టగా నన్ను తీసుకొని వెళ్ళగా గురువారం మధ్యాహ్నం మీటింగుకు వెళ్ళగా, ఆ ప్రాంతమంతా జనాలు, స్థలము దొరకలేదు. చర్చి, బయట అడుక్కునేవారు కూర్చుండే చోటులో నా కర్రతో తల ఊపుతో, కాళ్ళు చేతులు వంకరతో నడుస్తూ వెళ్ళి మౌనంగా కూర్చుని వున్నాను. ఈ రీతిగా శుక్ర, శనివారాలు అక్కడే గడిపేశాను.

నేను క్రీస్తు రక్షించిన రోజు మొదలు మనస్సు ప్రశాంతంగా క్రీస్తు స్వరం జ్ఞాపకాలతో గడిపే ఆ రోజుల్లో మరొకసారి చాలా ఎక్కువ సేపు స్వరం వినిపించింది. దైవ వాక్యం నాకు ఏమీ తెలియదు. ఆయన చెప్పే మాటలు బైబిలులో ఉంటాయని కూడా గుర్తించలేని అసహాయురాల్ని. యెషయా 39:1-9 'యెషయా గ్రంథంలో విలువైన మాటలన్నీ

విన్నాను' ప్రత్యేకించి వచ్చి తానె మమ్మును రక్షించును. గ్రుడ్డి వారి కన్నులు తెరవబడును. చెవిటి వాని చెవులు విప్పబడును. కుంటివాడు దుప్పి వలె గంతులు వేయును. మూగ వాని నాలుక పాడును అరణ్యములో నీళ్ళు ఉబుకును అడివిలో కాలువలు పారును. ఎండమావులు మడుగులగును ఎండిన భూమిలో నీటి బుగ్గలు పట్టును. నేను చర్చి బయట ఒంటరిగా కూర్చున్న రెండు రోజులు వరుసగా ఇవే మాటలు రింగుమంటూ పదే పదే వినిపించసాగాయి. రాత్రి పగలు వరుసగా అదే స్వరం విన్నాను. ప్రసంగం ముగిసిన వెంటనే జనాలందరూ ఇంటికి వెళ్లిపోయిననూ నేను అక్కడే పడి ఉన్నాను. నాకు రోడ్డుపై, బస్సు స్టాండు బెంచీపై ఒంటరిగా జీవించుట అలవాటైంది. గనుక భయం లేదు. ఎవరో దయతో దుప్పటి కప్పారు.

**ప్రభువు దర్శనము రెండవసారి చూచాను :**

ప్రభువు ఉనికిని చూచాను. లక్ష్మి అని పిలిచారు. కోటి సూర్యుని కాంతితో వెలుగుతో కన్పింగా చాలా భయం కల్గింది. మెల్లగా నా కుంటి కాలపై మెత్తని హస్త స్పర్శ అనుభవించాను. యిర్మియా 1:4-10 దైవ వాక్యం గోడపై చూపించి, చదువు లక్ష్మి అన్నారు. నాకు చదువు రాదని ఏడ్చాను. సరే నేనే చదువుతాను నీవు శ్రద్ధగా విను లక్ష్మి అన్నారు. నేను నీళ్ళలోనికి దిగే ముందు ప్రార్థన చేసుకున్నాను. 'ప్రభువా నా పట్ల అద్భుతము జరిగితే నా కాళ్ళు చేతులు, నోరు చూపిస్తూ యేసే మాట్లాడే దేవుడని నన్ను హీనపర్చిన వారందరి ముందు కనిపించి సాక్షమివ్వాలని యేసుతో నిబంధన చేసుకున్నాను. వెంటనే కాంతి గల వెలుగు కనిపించింది. టి.వి.కన్నా వెలుగుగా ఉంది. నీటిలో నుండగా ఒక్కసారిగా జిగేల్‌మనే కాంతితో జిమ్ అని కరెంటు షాకు కొట్టిన వెంటనే గుండె ఝల్లుమంది. షాకు తగిలిన భావం నా చేతికి కాళ్ళకున్న వంకరలన్నీ సమసిపోయి, అందరి కాళ్ళు, చేతుల వలె మామూలు వ్యక్తిగా మారాను. అంగవైకల్యం పూర్తిగా పోయింది. వెంటనే సైతాను స్వరం కూడా స్పష్టంగా వినిపించింది. దానిని గుర్తించగలిగాను. యిర్మియా 1:4-10 'గర్భంలో నిన్ను రూపింపక ముందే నిన్నెరిగితిని-ప్రవక్తగా ప్రతిష్టించాను. బాలుడననవద్దు నేను పంపు వారి యొద్దకు పోవలెను. ఆజ్ఞాపించినానని చెప్పవలెను. భయపడకు, నిన్ను విడిపించుటకు తోడై యున్నాను.' ఈ మాటలన్నీ స్వయంగా స్వరంతో చెప్పారు. నీ నోటి నా మాటలు ఉ

ంచాను. పెళ్ళ గించుటకు, విరుగ గొట్టుటకు నశింపజేయుటకు పడ ద్రోయుటకు కట్టుటకు నాటుటకు జనముల మీద రాజ్యాముల మీదను నిన్ను నియమించానని వివరంగా బోధించారు. చదువు రాని అంగవైక్యంతో నున్న అనాథను గూర్చి ఇన్ని మాటలు చెప్పుచుండగా పౌలు వ్రాసిన మాటలు ఆ తర్వాత గ్రహించగలిగాను.

'మిమ్ములను పిలిచి చూడుడి జ్ఞానులు, ఘనులు గొప్ప వంశము వారిని కాదు జ్ఞానులను సిగ్గు పర్చాలని వెఱ్ఱి వారిని, బలవంతులను సిగ్గు పర్చుటకు బలహీనులు ఏర్పరచుకున్నారు.

నా చెవిలో చదువు నేర్పారు. నా చేయి చాపి మాటలన్నీ వివరించారు. నాకు స్పష్టంగా మాట వచ్చేసింది. చదువు ప్రభువే నేర్పించారు. నా మీద గొప్ప వెలుగు ఆవరించింది. అంతలో చర్చి గేటు తెరిచారు. చర్చిలోనికి అందరూ వచ్చేశారు. భారతి గారు కూడా వచ్చారు. ఆ రోజు ప్రసంగ సారాంశము నికోదేము క్రీస్తును రహస్యముగా దర్శించుట నాకు రక్షణ తర్వాత బాప్తీస్మము అవసరము ఈ వాక్యం నేర్పించి నీటి మూలముగా ఆత్మ మూలముగా జన్మించుట అవసరమని క్రీస్తు చెప్పారంటే నా కెందుకో ఈ అనుభవము కావాలని కోరిక కల్గింది. నా నోరు వచ్చింది. కాళ్ళు వస్తాయని ఆశ కల్గింది. నేను భారతి గారు ద్వారా బాప్తీస్మము కావాలని పేరు ఇచ్చాను. లక్ష్మి, లక్ష్మి రావాలి అని పిలిచారు. కర్రతో కుంటుతూ 4 మంది సహాయంతో తొట్టిలోకి దించారు.

నా దగ్గర క్రరలు లేవు. సరిగ్గా 15 మెట్లు స్వయంగా ఎక్కాను. సైతాను చెప్పగా విన్న దేమనగా 'నీకు కాళ్ళు రాలేదు. కర్ర తీసుకో' ఇంతలో పాస్టరు గారు అమ్మా లక్ష్మి నీ పేరు డోర్కా. నేను డోర్కా అని పిలుస్తాను అన్నారు. 15 మెట్లు పైకి ఎక్కి రాగానే కర్రలు విసిరి వేశాను. ఇక యిర్మియాలో చెప్పిన మాటలు నమ్మాను. దేవుని మాటలు ఆధారంగా నన్ను ఎన్నో స్థలాలకు పంపుతారు. నాకు సందేశమిస్తారు. నేను అందరితో ఆయన చెప్పిన మాటలన్నీ నా పట్ల జరిగిన అద్భుతాలన్నీ వివరించాలన్న ప్రత్యేక భారం కల్గింది. భారతి గారికి చాలా కృతజ్ఞతలు తెలిపి ఒక సంచిలో కొన్ని బట్టలు తీసుకొని ఎన్నో ప్రాంతాలు ఒంటరిగా సాక్షిగా బయలుదేరాను. హైదరాబాద్, విశాఖ వెళ్లాను. నన్ను పరీక్షించిన డాక్టరు కాళ్లు, చేతులు ఎన్నిటికీ మాటలు కూడా

రావని చెప్పిన పరీక్షించిన డాక్టర్లను దర్శించి క్రీస్తే పరమ వైద్యుడు బాగు చేసాడని క్రీస్తు సువార్త చెప్పాను. ప్రతి చోట నీ సాక్షిగా ప్రభువా నేనుండుటన్లు ఆత్మాభిషేకము నిమ్ము, ఆత్మీయరూపడా అంటూ తెలియని ప్రాంతాలు ప్రభువు నన్ను పంపియున్నాడు.

**వ్యాధి సంభవించగా స్వస్థత పొందాను**

ఒకసారి టిబి గడ్డలు ద్వారా బాధపడ్డాను. కేన్సరు రొమ్ము పై నున్నదని పరీక్ష ద్వారా చెప్పారు. ఆపరేషన్ బల్లపై నుండగా ప్రభువు మాట ద్వారా స్వస్థపర్చారు. డాక్టరు రెండవసారి పరీక్షించగా ఏ వ్యాధి లేదని పంపించేశారు. కాళ్ళు ఇచ్చిన దేవుడే స్వస్థపర్చగలరని దృఢంగా నమ్మాను. ఒకసారి ప్రమాదంలో బస్సు క్రింద పడ్డాను. చాలా గాయపడగా చనిపోయాననుకున్నారు. అద్భుత స్వస్థత లభించింది. సువార్త చేయుచుండగా ఎన్నో ఆటంకాలు, విమర్శలు, నిరాదరణ దెబ్బలు ఈ రీతిగా ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. ప్రభువే విడిపించేవారు. బోన్‌టిబి, టైఫాయిడ్, మలేరియా జ్వరాలు రాగా, క్రీస్తు స్వస్థపర్చారు.

**ఒరిస్సాలో ఎదుర్కొన్న శ్రమ :**

క్రీస్తు నా శ్రమలో ఎన్నో మాటలు బోధించేవారు. 'నీకు బంధకములు, శ్రమలు, పిడిగుద్దులు కాచుకొని వున్నాయి. నా కొరకు సాక్షిగా ఉంటావు. ఆత్మలను సంపాదిస్తావు. నిన్ను నేను తప్పిస్తాను' నాకు కొండంత ధైర్యం వచ్చేది. కీర్తనలు 91 చివరి వచనాల్లో ఏడు వాగ్ధానాలున్నాయి. శ్రమలో తోడుగా ఉంటాను. మొఱ్ఱపెడితే ఉత్తరమిస్తాను. రక్షణ చూపిస్తానన్నారు. ఒరిస్సా కొండలలో 15 మంది భూత వైద్యుల సమక్షంలో సువార్త బోధించసాగాను. నాకు ప్రభువు ఏ ప్రాంతానికి వెళ్తే ఆ ప్రాంతంలోని భాష మాట్లాడగలను. అది దైవ వరం. మంచి రాగం, స్వరంతో పాటలు దూతలు దర్శనమిచ్చి నేర్పేవారు. రండో.. రారండి ప్రభుని చెంతకు చేరండి నమ్ము నమ్ము నమ్మండి ప్రభు యేసు క్రీస్తును నమ్మండోయ్ మీరు భూదిగంతాల్లో నా సాక్ష్యులుగా ఉంటారన్న వాగ్ధానము నా పట్ల నెరవేరింది. నా పాట ఒరియాలో నున్నందున ఆశ్చర్యపడి పాటను విన్నారు. అయ్యాలారా, యేసును నమ్ముకున్నాను. అద్భుత శక్తులున్న దేవుడు నా కాళ్ళు చేతులు నోరు ఆయనే ఇచ్చారు. క్రీస్తును నమ్మి పరలోకంనకు వారసులవ్వండి. మీ దుష్ట శక్తుల ప్రభావంతో మీ పనులు ఆపండి. అవన్నీ వ్యర్థమండీ 'అనగానే నన్ను 24 దెబ్బలు కొట్టారు. నాతో వచ్చిన క్రైస్తవులు పారిపోగా నలుగురు మిగిలారు. ఎవరైనా

క్రీస్తును నమ్మితే సిగ్గుపడరు. శ్రమలు సహిస్తారు అన్నాను. ఆ దేవుడే నాకు నరకము పరలోకం చూపారు. యేసును నమ్మిన వారి కెన్నడూ శిక్ష విధి లేదండి. ఈ మాటలన్నీ ముక్కు, నోరు గుండా రక్తధారలు స్రవించగా నొప్పి తెలియని స్థితిలో మాట్లాడుచూ మీ హృదయాలు యేసుకు ఇవ్వండి అంటూ అరిచాను. తెల్లని వస్త్రాలు రక్తముతో నిండాయి. అంతలో ఒక మాంత్రికుడు చేతబడి చేసే క్షుద్రశక్తులను ప్రయోగించే భూతవైద్యుడు ముందుకు వచ్చాడు. నా మెడపై మూడు దెబ్బలు కొట్టారు. వారంతా హిందీ మాట్లాడారు. నా కళ్ళ అద్దాలు చిదుకగొట్టారు. ఈ సందర్భంలో ఏలియా, బయలు దేవత ముందు సవాలు గుర్తుకు తెచ్చారు. ఆ రోజుల్లో అద్భుతాలు చేయలేదా నాకసాధ్యమేదైనా కలదా? అన్నారు. నీకే శక్తి ఉంటే ఇదిగో మా ముందు కుంటి, గ్రుడ్డి, మూగ వ్యక్తులను తెచ్చారు. యేసు నామంలో నాలో స్వస్థతా శక్తిని ప్రభువు చూపగా వారంతా స్వస్థత పొందారు. చూచిన వారు క్రీస్తు శక్తి గొప్పదన్నారు. భజరంగ్ మతస్తులు ఫోను ద్వారా నా గూర్చి తెలుసుకొని వచ్చారు. నా ముందున్న మాంత్రికుడు నన్ను బాధించదలిచాడు. అతను చాలా మందిని చంపాడట. 'అమ్మాయీ, నీవు చిన్న పిల్లవు నా దగ్గరకు వచ్చి నన్ను ఢీకొన్న వారేవరూ బ్రతుకలేదు వెళ్ళిపో అన్నాడు.

దానియేలు తమ దేవుని నెరుగు వారు బలము కల్గి గొప్ప కార్యాలు చేస్తారన్న వాగ్ధానము గుర్తింది. అయ్యా నాకు భయం లేదన్నాను. నన్ను చూచి 38 మంది పారిపోయారు తెలుసా అంటూ నా ముందే మట్టిలో బొమ్మను చేసి నీటిలో పెట్టాడు. మట్టి నీటిలో కరిగే స్వభావం గలదు. ఆ నీరు రక్తంగా మారుట చూచాను. నాలో క్రీస్తు నాకు బోధిస్తున్నారు. 'అమ్మా డోర్కా, గతంలో మోషె కాలంలో మాంత్రికులు నీరు రక్తంగా కర్రను పాముగా మార్చలేరా కొన్ని దుష్ట శక్తులకు ప్రకృతిపై అధికం పొందుకుంటారు. గానీ జయించలేరు. నన్ను కూర్చు అని అజ్ఞాపించి ఆ మట్టిపై ఎముకలోంచి పట్టుకో అన్నాడు. ఆ బొమ్మ కాలు విరిచాడు. ఆ బొమ్మ ముందుగా మాట్లాడుచు ఈ అమ్మాయిని చంపు అని స్వరంతో మాట్లాడుట విన్నాను. ఆ బొమ్మ నాలుక కత్తిరించాడు. దాని పవర్ పోయింది. వేరే కాంథహార్ ఫోన్ చేశాడు. అమ్మాయి నీకీ శక్తి ఎలా వచ్చింది? అని ప్రశ్నించాడు. వింతగా ఆ చేతితో చేసిన బొమ్మ నా స్పర్శలో కరిగింది. ఆ బొమ్మ చనిపోయింది.

ఆ మాత్రికునిలో అనుభవాలన్నీ సెప్టెంబరు 2011లో జరిగాయి. అది ఒరిస్సా ప్రాంతము. ఆ మాంత్రికుడు ఓడిపోయడు. నీలో దేవుని శక్తి, నీ ధైర్యము చూచానమ్మా అన్నాడు. తెలియక చేసిన పాపాలన్నీ ఒప్పుకోండి అన్నాను. అందరిముందూ ప్రభువు ఆయన దూతలు నేర్చిన పాటలు పాడాను. ఒక పాపి మారితే యేసు పాదాలు చేరితే అంబరాన సంబరం ప్రభూ నీ ప్రేమతో నడిచాను. ప్రభువా నీ నీడలో తిరిగాను. ప్రభువా, నీ ప్రేమకు కృపకు నేనేమి ఇవ్వగలను? నా జీవితం నీకే అంకితము నీకే అర్పించి సేవ చేస్తాను. నీ పరలోకం చూపించావు వివరించి నడిపించావు. నాకు దృష్టినిచ్చి ఇహ లోకం చూపించావు. నేను నీ సిలువ సాక్షిగా జీవిస్తాను. సరిగ్గా 2011లో అక్టోబరు 19వ తేదీ ఫోనులో 62 సంవత్సరాల చేతబడి వ్యక్తితో యేసును నమ్మాలి అని శోధన బాధలు పరీక్షలు ఎదుర్కొన్న ఫలితంగా అతను మారి బాప్తీస్మం తీసుకొనుట ప్రభుని కృప. అతని క్రియలు గతంలో నాకాశ్చర్యం కల్గించేవి. మట్టితో నిమ్మకాయలు తీసి 1000 రూపాయలుగా మార్చారు. మట్టిని నోటిపై ఉంచాడు. అద్దాలలోనున్న మరుగుజ్జు దయ్యాన్ని శవమైన 3 సంవత్సరాల మరుగుజ్జును పిలిచాడు. పడుచుగా ఉ ంది. అది నన్ను చంపెయ్యమంది చివరకు నా ప్రార్థనతో క్రీస్తు శక్తి ఉండగా అది మరణించి సర్వనాశనమై మట్టి కరిగిపోగా అతని మాంత్రిక శక్తి మాయమైంది. అదే దేవుని మహా శక్తి అని స్తుతించాను. అక్టోబరు నెలలో గుంటూరు డాక్టరు సరళా ఎలిషా గారింటికి వచ్చాను వీరితో పాటు డాక్టర్ సంధ్యాలామ్ గారు నన్ను ఆదరించారు. స్త్రీల మీటింగులో సాక్ష్యమిచ్చాను. వారి దగ్గర నుండగా అమెరికా రావే వారు నిర్వహించే సెల్ ఫోన్ పరిచర్యలో హైదరాబాద్‌లో నున్న సులోచనా ప్రకాష్ ఆంటీ గారు నాకు చాలా కాలంగా తెలుసు. వారు నా ఫోను ద్వారా 30 పైగా సభ్యులు రోజు రాత్రి 9 గంటల వరకు జరిగే ప్రార్థనలో అక్టోబరు 14వ తేదీన నా సాక్ష్యము వివరించగా వారంతా చాలా ఆశ్వీరదించబడి నట్లు ఫోను ద్వారా తెలపగా ఆనందించి వారి కొరకు ప్రార్థించాను. అదే నెలలో ఒకసారి నా కళ్ళు మసగలు వచ్చాయి. అక్టోబరు 14వ తేదీ మనుషులు కనిపించలేదు. నన్ను ప్రేమించే డాక్టర్లు మందులు తెచ్చారు. ప్రభువు స్వరంతో మాట్లాడారు. 'భయపడకు అని చెప్పగానే దర్శనంలో ఒక కొండ ఎక్కాను. క్రీస్తు చేతులు చాపి అందుకున్నారు.

**పరలోక దర్శనము చూచుట :**

ఆకాశం తెరువబడింది. బంగారు వీధులు 12 గోత్రాలు దూతల గానాలు అన్నీ చూచాను. ప్రకటనలో వర్తన సరిగ్గా అలాగే ఉంది. ధవళ సింహాసనము చూచాను. క్రీస్తు ఆసీనులై యున్నారు. నాకు నరకం కూడా చూపమని క్రీస్తు దూతలకాజ్ఞాపించారు. నన్ను తీసుకెళ్ళారు. గాబ్రియేలు, రఫాయేలు మొదలైన దూతలు కన్పించారు. 1 నుండి 6 గేట్లున్నాయి. వాటికి పాపముల పేర్లు ఉన్నాయి. బోర్డుపై వ్రాసారు. నాకు తెలిసిన వారు కూడా ఉన్నారు. నరకంలో బాధలో ఉన్న వారి నోటిలో నుండి పురుగులు ఉ ండుట చూచి భయపడ్డాను. నేను ఏడుస్తున్నాను. యేసు నన్ను పరలోకం తెచ్చేశారు. నా కళ్ళు సహజంగా చూడలేని స్థితిలో నుండగా ఆయన కండ్ల నుండి రెండు కాంతిగల నక్షత్రాలు నా కళ్ళల్లోకి దూసుకొని వచ్చాయి. 15 రోజులు గ్రుడ్డిగా ఉన్నాను. 'దేవునికి అసాధ్యమేమీ ఉండదు' ఈ మాటలో నాకు కళ్లు వచ్చాయి. హల్లెలూయా. దేవుని భాషలో పాట నేర్పారు. తెలుగులో కావాలని అడిగాను. కొండంత దేవుడు అండగా నీకుండగా నీ గుండెలో సుడిగుండాలెందుకో ప్రియుడా ఆ సమయంలో అబ్రహాము, ఇస్సాకు, దినకరన్‌గారు, ఆమోసు, దావీదు ఈ రీతిగా బైబిలు వ్యక్తులను చూచాను. ప్రార్థనలో ఆరంభించి నా సాక్ష్యమును ప్రతిచోట వివరిస్తూ క్రీస్తు కొరకు సాక్షిగా ఉ న్నాను. నా కోసం ప్రార్థించండి. ప్రభువు కృప సదా మీతో ఉండుగాక ఆమెన్.

ప్రార్థన : ప్రియమైన యేసు రక్షకా, 2000 సంవత్సరముల క్రితం నా కరొకు భూలోకంలోకి వచ్చి మూడున్నర సంవత్సర పరిచర్యలో నా వంటి కుంటి, గుడ్డి వారిని బాగు చేశావు. కుష్ఠ వారిని లేపావు. నా కొరకు నీ ప్రేమను చూపి ఎందరో భారతి మేడమ్ గారి వంటి భక్తులు నీ ప్రేమ చూపించే వారి ద్వారా బ్రతికిస్తున్నావు. వందనాలు. ఈ సాక్ష్యము చదువారికి వినే చెవులు, చూచే నేత్రాలు ఇవ్వండి. నిన్ను రక్షకునిగా స్వీకరించు ధన్యత నిచ్చి సాక్షులుగా భూ దిగంతాలలోనుండు ధన్యత ఇవ్వండి. పేతురు యాకోబు వలె మేము చెప్పక ఉండలేమన్న తపన మాకు ఇవ్వండి. అందరిని దర్శించండి యేసు నామమంలో ప్రార్థిస్తున్నాము తండ్రి ఆమెన్! ప్రార్థనా అవసరాలుంటే నాకు ఫోను చేయండి. నా సెల్ ఫోను నెం. 9000636890

# ౭. నా జీవితానికి విజయాన్నందించిన క్రీస్తు నా ప్రభువు

– ప్రసాద్, న్యూయార్కు, అమెరికా



యెహోషువా 1:7,8

'ఈ ధర్మశాస్త్రమును, నీవుబోధింపక తప్పిపోకూడదు. దానిలో వ్రాయబడిన వాటన్నింటి ప్రకారము చేయుటకు నీవు జాగ్రత్తపడునట్లు దివారాత్రము దాని ధ్యానించిన యెడల నీ మార్గమును వర్ధిల్ల చేసుకొని చక్కగా ప్రవర్తించెందవు'

**బాల్యము :**

ప్రభువు నామములో నీకు శుభములు. నా పేరు ప్రసాద్. ఆంధ్రప్రదేశ్‌లో నిజామాబాద్ ప్రాంతానికి దోనేపూడి నుండి వలసగా బోధన్ సమీపంలో కొప్పర్తి గ్రామములో నా బాల్యం గడిచింది. సమీపంగా నున్న గ్రామంలో నా పదవ తరగతి వరకు విద్యాభ్యాసం గడిచింది. తెలుగు మీడియంలో చదివాను. నాకు 5వ తరగతి నుండి అరుణ అనే క్లాస్‌మేటు ఉండేది. ఆమె అన్నయ్య భాను మా అన్నయ్యకు స్నేహితుడు. మా అమ్మ నాన్నలకు పదిమంది సంతానంలో ఆఖరి కుమారిడిగా అందరి ప్రేమలు పొందాను. అరుణ తల్లిదండ్రులు స్కూల్ ఉపాధ్యాయులుగా పని చేసేవారు. మా అన్నయ్య స్నేహితుడు సాంబశివరావు అరుణ తల్లిదండ్రుల వద్ద ప్రవేటు చదివేవాడు. రాత్రివేళల్లో కూడా శ్రద్ధగా పాఠాలు చెబుతూ వుండే అంకితభావం గల ఆదర్శ మూర్తులు. నా జీవితాన్ని ప్రభావితం చేసిన అపూర్వ దంపతులు. ప్రభువు ఉచిత కృపలో వారే మా అత్తమామలుగా ప్రభువు కృప చూపినందుకై దేవునికి వారికి నిత్యము కృతజ్ఞుడిని. నాకు విద్యనందించిన టీచరు లలిత, వెంకటేశ్వరరావు గారు ఎందరో విద్యార్థులకు ఆధ్యాత్మిక పరిజ్ఞానాన్నందించిన గొప్ప విశ్వాసవీరులు. హైందవ మత సాంప్రదాయాల నుండి క్రీస్తు అనుచరులుగా లలిత టీచరు గారి తల్లి ప్రభువును స్వీయరక్షకునిగా స్వీకరించి, భర్త హిందువుగానే ఉండగా వివాహం జరిగిన తర్వాత ఎన్నో శ్రమలు నిందలు భరించి తన భర్తను రక్షణలోనికి తెచ్చికోగలిగారు.

1 కొరింథి 7:16 ‘ఓ స్త్రీ నీ భర్తను రక్షించెందవో లేదో నీకేమీ తెలియును?’ లలిత టీచరు గారు వారి భర్తతో ప్రవేటు చెప్పు విద్యార్థిగా నున్న సాంబశివరావు, నా అన్నయ్య స్నేహితుడిగా క్రీస్తును పరిచయం చేశారు. నా వయస్సు 10 నుండి 15 సంవత్సరాల వయస్సులో 7 నుండి 10వ తరగతి చదివే రోజుల్లో బైబిలు పఠనము, ప్రార్థన, ధ్యానము ఈ అనుభవాలన్నీ గ్రహించుకోగలిగాను. సెలవు దినాల్లో లలిత టీచరు గారింట్లో ప్రార్థనా సమావేశాలు ఇష్టతతో పాల్గొనేవాడిని. అతి జాగ్రత్తతో క్రైస్తవులైన హిందూ కుటుంబీకుల విశ్వాసుల వ్యక్తి గత జీవితంలో గల ప్రశాంతత, ఆనందం యొక్క రహస్యము వీరిలో ఉంది. వీరిని ప్రభావితం చేసిన అద్భుత శక్తి ప్రభావము ఏమైయుంటుందని ఆలోచించాను. వీటికి ఆధారమైన బైబిలు గ్రంథంలో అమూల్య వాక్యాలు, వాక్యమై యున్న క్రీస్తు యొక్క అద్భుత శక్తి అని ఆ చిన్న వయస్సులో నా హృదయంలో స్థిరంగా అంకురార్పణ కలిగింది. క్రీస్తు ప్రేమ నన్ను ఆకర్షించింది. వాక్యము ద్వారా నాలో విశ్వాసము అభివృద్ధి కాసాగింది. గతంలో నాస్తికుడిగా నున్న నేను 15 సంవత్సరాల వయస్సు నుండి బైబిలు జ్ఞానములో ప్రార్థన, సహవాసంలో ఆనందాన్ని పొందాను. 1986వ సంవత్సరంలో సజ్జాబర్నబాసు గారు గుడివాడలో నేడు గొప్పదైవ సేవ ఆరంభించి, బైబిలు కాలేజి, లలితా అనాధ ఆశ్రమము నడిపిస్తున్నారు. వారు, భాను అరుణ మేనమామ గారు. వారి సమీప బంధువగు దైవజనులు మరనాత్ సంఘు వ్యవస్థాపకులు మోజెస్ చౌదరీ గారు ప్రార్థనా సమావేశాలలో పాల్గొన్నాను. అప్పటికే 8 నెలలుగా క్రీస్తులో జీవించి నీటి బాప్తీస్మము ద్వారా దేవుని బిడ్డగా మారాను. పాప క్షమాపణ రక్షణ గూర్చి పూర్తి అవగాహన కల్గిన తర్వాత ఈ బాప్తీస్మ అనుభవంలో నూతన శక్తి, ఆనందంతో నా విద్యను కొనసాగించాను. బీధర్ అనే కర్నాటక ప్రాంతంలో ఫార్మసీ విద్యాభ్యాసము ఆరంభించాను.

అరుణ పిన్ని గారు అయిన లీలా కుమారి, భర్త నరసింహారావు గారు వారి ఇంటిలోనే జహీర్‌బాదులో ప్రార్థనలు నిర్వహించేవారు. వారు నన్ను ఆత్మీయంగా బలపర్చారు. నేను చదువుకుంటున్న రోజులలో ఇంటిలో సంఘము, కార్యక్రమాలు, బైబిలు స్టడీలు నాకెంతో ఆత్మీయ మేలునిచ్చాయి. అరుణ అనే నా బాల్య స్నేహితురాలి తల్లిదండ్రులు నాలాంటి వారికి ఆత్మీయంగా బలాన్నందించుకు విలువైన ఆధ్యాత్మిక సత్యాలను ఉత్తరాల రూపంలో అందించేవారు. నేటికి బంగారు వస్తువుల వలె భద్రపర్చుకొని

ఆనందిస్తాను. అరుణ తల్లిగారైన లలితా టీచరుగా సోదరుడు సజ్జాబర్నబాస్ గారు, వారి సమీప బంధువు మరనాతా సంఘాల అధినేత మోజెస్ చౌదరి గారు నిర్వహించిన ఉజ్జీవసభల ఫలితంగా సంఘ మేర్పడి మందిరము నిర్మాణము కాగా ఆ స్థలంలో బైబిలు కాలేజీ ద్వారా అనేక వేల మంది సభ్యులు ఆధ్యాత్మికంగా మేలు పొందుటను బట్టి స్తుతిస్తున్నాము. ప్రతి విశ్వాసులకు సరియైన సంఘ కాపరిని ఆ ఇద్దరి దైవజనుల ఆధ్వర్యాన నియమించబడుట ద్వారా కోత విస్తారమై పని వారు చురుగ్గా క్రీస్తు పరిచర్యలో సాగుట ప్రభువు మహా కృపయే.

నేను తొమ్మిది మందితోబుట్టవులుండగా చివరి వ్యక్తిగా క్రీస్తును అంగీకరించుటను బట్టి చాలా వ్యతిరేఖతలనెదుర్కొన్నాను. స్వతహాగా నేను మాటకారిని కాను. చాలా మౌనంగా ఉండే మనస్థత్వం గల వాడిని. ఎవరైనా క్రీస్తును గూర్చి ప్రశ్నించగా, తిరిగి సమయోచితంగా చురుగ్గా జవాబు చెప్పుటకు అసహాయుడనయ్యే వాడిని. స్నేహితులు అపహసించేవారు. నేను క్రమంగా ఆదివారం సంఘ కార్యక్రమాల్లో పాల్గొని, నా విశ్వాసాన్ని చురుగ్గా అంచనా వేసుకొని ఆత్మీయంగా ఉజ్జీవంతో క్రీస్తు ప్రేమ జ్వాలలతో రగిలే హృదయంతో ఉంటున్నానా, లేదా చల్లని స్థితిలో నున్నానో సరి చేసుకొనుటకలవాటు చేసుకున్నాను. నా చదువు 1989లో ముగించిన వెంటనే సోదరుని ప్రోత్సాహంతో అమెరికా చేరాను.

**అమెరికలో జీవితం :**

నేను యవ్వనంలోనే క్రీస్తును స్వీకరించగా ఆయన ధర్మశాస్త్రాన్ని శ్రద్ధగా గౌరవించగా నా అభివృద్ధి నేను దేవుని ద్వారా స్పష్టంగా పొందాను.నా క్రైస్తవ అనుభవంలో క్షమకు గొప్ప విలువుందనియు, పాప పరిహారము క్రీస్తు రక్తం ద్వారా లభించి అంతరంగంలో దివ్య శాంతి కేవలము క్రీస్తు వలననే లభించుననేది నేనెరిగిన ప్రాముఖ్యమైన సత్యము. నా ఆత్మీయ జీవితంలో విలువైన మెళకువలన్నీ లలిత టీచరు ఆమె భర్త, సంఘంలో సహవాసం ద్వారా పొందాను. అమెరికాలో నాకు తగిన సహవాసం కొరకు పసుపు పేజీలు తిరవేయగా దగ్గరగానున్న పెంతుకొస్తు సంఘము నన్ను ఆకర్షించింది. 80 సంవత్సరాల వయస్సున్న స్వీడిష్ పాస్టరు గారు వారితో పాటు ఇద్దరు స్త్రీలు పాస్టర్లుగా ఆ సంఘాన్ని ఎంతో ఉజ్జీవంతో నడిపించేవారు.

ఆ సంఘం 19 సంవత్సరాలుగా అసెంబ్లీస్ ఆఫ్ గాడ్ చర్చి నిర్వహణలో నుండగా

అద్భుతంగా క్రీస్తు ప్రేమలో సాగిపోయాను. ఆ రోజుల్లో రవి జకార్యా గారి టి.వి. ప్రసంగాలు నన్ను అత్యధికంగా ఆకర్షించాయి. స్వచ్ఛతతో నిండిన వాక్య ధ్యానాలు సూటిగా నా హృదయాన్ని తాకాయి. ఆ రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఉజ్జీవ జ్వాలలు రగిలించే యువత క్రీస్తును ప్రేమిస్తూ ఎవాంజిలికల్ యూనియన్ అనే పేరున వివిధ ప్రార్థన, వాక్య పరిచర్యల కార్యక్రమాలు ముమ్మరంగా సమర్థవంతంగా సాగాయి. నేను ఆంధ్రప్రదేశ్ వెళ్ళినప్పుడే కొందరు మంచి క్రీస్తు విశ్వాసుల సహవాసం లభించింది. కేవలం వారి స్నేహ బలంతో సాక్ష్యమిచ్చుటకు సాహసం చేయగలిగాను. దేవుని అపార ప్రేమ నన్ను బలపర్చి నిలబెట్టి పేతురు నాకు అందించిన ధైర్యాన్ని ప్రసాదించింది.

**వివాహ అనుభవం :**

నా కుటుంబంలో పదిమంది సంతానంలో ఆఖరి వాడి వివాహము హిందూ పద్ధతిలోనే జరగాలని మా తల్లిదండ్రుల ఆశయము కాగా, నేను ఒక క్రైస్తవ విశ్వాసిని మాత్రమే వివాహం చేసుకోదలిచాను. నేను ఆంధ్రప్రదేశ్ చేరి పెండ్లి చేసుకోదలచిన రోజుల్లో దైవ సంకల్పమును బట్టి నన్ను ఆప్యాయంగా చేరదీసి క్రీస్తు విశ్వాసిగా మారుటకు పునాదిగా నిలచిన లలిత టీచరు గారి అమ్మాయి అరుణ నా చిన్న నాటి స్నేహితురాలు. వారి అబ్బాయి భాను, నా అన్నయ్య స్నేహితుడు. వీరి కుటుంబంలో ఒకటిగా ఉండాలని ప్రభుని చిత్తము స్పష్టంగా గ్రహించునట్లు విశ్వాసులే ఈ సంబంధము పెండ్లిగా మార్చుకోమని ప్రార్థనా పూర్వకంగా ప్రోత్సహించారు. చెప్పనశక్యమైన ఆనందంతో నేను అమితంగా గౌరవించిన లలిత టీచరు గారు నాకు అత్తగారగుట నిజముగా దేవుడు నా జీవితంలో చేసిన గొప్ప అద్భుతము. అరుణ నాకు సుపరిచిత స్నేహితురాలు. మా వివాహం ఎందరో విశ్వాసుల సమక్షంలో క్రైస్తవ పద్ధతిలో జరిగింది. అప్పటి నుండి ఇప్పటికీ నాకు ప్రియమైన స్నేహితురాలిగా, నాకు అనువైన ప్రేమ బంధంతో నిలిచి సామెతలు 31లో ఆదర్శ మహిళగా నేడు నలుగురు బిడ్డల తల్లిగా నన్ను ఆనందంతో అలరించే తండ్రిగా నిలిపింది. హల్లెలూయా! మా వివాహము 1992వ సంవత్సరం జూలై 16వ తేదీ జరిగింది.

**అత్త మామల అకస్మిక మరణము :**

నేను వివాహము చేసుకొనుటకు ఇష్టపడిన అరుణ విశాఖలో పోస్టు గ్రేడుయేషేన్

పూర్తి చేసిన సమయంలో టివి కార్యక్రమాలో చురుగ్గా పాల్గొన్న విశ్వాసి. ఆమె ఆత్మీయ స్నేహితురాలు శాంతి కూడా అదే విశ్వ విద్యాలయంలో విద్యార్థినిగా ఉండేది. వారి స్నేహ ఫలితంగా అరుణ అన్నయ్య భానుకు శాంతితో వివాహం నిర్ణయించారు. అదే సమయంలో అదే తేదీ, నాకు అరుణతో వివాహం కుదిరింది.

అరుణ అన్నయ్య భాను అమెరికాలో నేనున్న ప్రాంతం సమీపంలో వేరుగా ఉద్యోగిగా ఉండేవారు. మేము పరిచయముగా ఉండేవారము. శాంతి విజయవాడలో నుండగా ఒక వారంలో పెండ్లి జరుగనై యుండగా భాను అమెరికా నుండి వచ్చి విజయవాడ చేరాడు. ఇద్దరి వివాహము విజయవాడలో లారీ ఓనర్స్ అసోసియేషన్ హాలులో నిర్వహించ నిర్ణయించారు. అమెరికా నుండి నేను వివాహానికి ఆంధ్రప్రదేశ్ చేరే నిర్ణయంలో నుండు సమయంలో అకస్మాత్తుగా మరణ వార్త అందింది. రోడ్డు ప్రమాదంలో అరుణ తల్లిదండ్రులు పెండ్లి కార్డులన్నీ పంచి వేసి పని పూర్తి చేసి స్కూటరులో నిజమాబాద్‌లో రోడ్డు పై రెండు బస్సుల మధ్య నలిగిపోయి అతి దారుణంగా అకస్మికంగా మరణించారు. ఆ క్షణంలో వారి ఇద్దరు బిడ్డలైన భాను, విజయవడలో నుండగా అరుణ వారి పిన్ని గారి ఇంటికి జహీరాబాద్ వెళ్ళింది. వారు మరణించిన వారి ఇద్దరి బిడ్డలు దగ్గర లేరు. భాను, అరుణ వారిద్దరూ ఈ వార్త విని అవాక్కయ్యారు. దుఃఖ సముద్రంలో యావత్తు బంధుమిత్రులు దిక్కుతోచని స్థితిలో రెండు రోజులు పెండ్లి జరుగనైయుండగా సమాధి పూర్తయిన తర్వాత జ్ఞాపకార్థ కూటానికి చేరి దుఃఖించారు. నేను కూడా ఆ సమయానికి వారందరినీ చేరి విచారంలో నుండగా పెండ్లి వాయిదా వేయాలని సంప్రదింపులు జరిగాయి. ఆ సమయంలో అరుణ మామయ్య గారు సజ్ఞాబర్నబాసు గారు ప్రార్థనా పూర్వకంగా వివాహము తారీఖు మార్పు చేయరాదని 16వ తేదీ జూలైలో వివాహం నిర్ణయించుట దేవుని చేవ్రాత నిర్ణయముగా పూర్తిగా గ్రహించాము. భానుతో శాంతికి, నాతో అరుణకు వివాహం ఒకే సమయంలో జరిగింది.

**ఉద్యోగంలో ఇబ్బందులు :**

మా జీవితంలో దేవుని హస్తమును స్పష్టంగా చూచాము. గొప్ప విశ్వాసుల గృహంలో మంచి ఆదర్శాలతో పెరిగిన అరుణ సహచర్యంతో క్రైస్తవుల సహవాసంతో మా వివాహ జీవితం ఆనందంగా సాగింది. నేను చేరిన ఉద్యోగంలో నాకు అసంతృప్తిగానుండుటచే నేను ఉద్యోగం వదలి నిరుద్యోగిగా నుండగా ప్రార్థనాభవం ద్వారా సహ విశ్వాసుల సలహా మేరకు నాకు కొత్త ఫార్మసీ షాపు అద్భుతంగా లభించింది. ఆ రోజుల్లో అరుణ

అమ్మమ్మ గారు మొదటి సంతానమైన బాబు సంరక్షణకై మా ఇల్లు చేరి ప్రార్థనలో మమ్ములను బలపర్చేవారు. వారి దర్శనంలో ఖాళీ షెల్ఫులలో ఒక షాపు కనిపించిందమ్మా అన్నారు. అదే రీతిగా అద్భుతంగా ఒక విశ్వాసి ద్వారా మరొక విశ్వాసి షాపు చాలా స్వల్ప సొమ్ముతో లభించగా ప్రార్థనా పూర్వకంగా ఆరంభించిన వ్యాపారము దేవుని హస్తం ద్వారా అద్భుతంగా అభివృద్ధి పథంలో నేడు 15 షాపులకు పెరిగి 150 లేదా 200 మంది ఉద్యోగులతో నిర్విఘ్నంగా దైవ సంకల్పంతో మంచి ఆదర్శలతో నమ్మకంతో, అవిరామకృషితో సమర్థులైన ఉద్యోగస్తుల సహకారంతో దేవుడే మాకు ఇమ్మానుయేలుగా ఉంటున్నారు. మా అత్తగారు వ్రాసిన ఉత్తరాలలో దేవుని సేవకై ఆర్థికంగా సహాయపడాలని సాక్షిగా జీవించాలని బోధ చేసేవారు. నా భార్య అరుణ ఆశయాలు అవే అయినందున, అక్షరాలా అనాథలు 75 మంది గల ఆశ్రమము సంరక్షణ సేవలో బైబిలు కాలేజీ పాస్టర్లను తయారు చేయుటలో సజ్జాబర్నబాసు గారి సేవకై మోషెకు అహరోను వలె చేతులు ఎత్తిపెట్టినట్లు నాకుటుంబము, అరుణ అన్న భాను, శాంతి కుటుంబము నిలచాము. అమెరికాలో అభివృద్ధి పొందిన కొలదీ ఆశీర్వాదకారకులుగా ప్రభువు నిలబెట్టుచున్నందుకై వినయంతో దేవునికి ఆరాధించి ఘనపర్చుచున్నాము. నేనునూ, నా ఇంటి వారును యెహోవానే సేవించెదమనే నిబంధన అక్షరాలా పాటిస్తూ నలుగురి బిడ్డలకు స్తుతి గీతాలు వివిధ రీతులగా ఆలపించుటకు తర్ఫీదు చేయుచున్నాము.

కీర్తనలు 150:3-5 ‘తంబురతోను వీణతోను యెహోవాను స్తుతియించుడి’ అనే మాట పాటిస్తూ, గిటారు, ఫిడేలు ఇంకా కొన్ని మ్యూజికల్ వాయిద్యాలతో నేర్పించి పాటలు నేర్పుటకై అన్ని రంగాలలో తర్ఫీదుకై ఉపాధ్యాయులను నియమించాము. మా పిల్లల పాటలు చర్చిలో వినుటకు ఆ సంఘ సభ్యులు ఆసక్తి చూపుట వారి ప్రశంసలు దీవెనలు మమ్ములను ప్రోత్సాహపర్చుట దేవుని కృపయే. మా వెబ్‌సైట్ దర్శించి దేవునిని ఘనపరచాలని నా ఆకాంక్ష

ఇటీవల క్రిస్మస్ సమయంలో గ్లోబాల్ మినిస్ట్రీస్ అధినేత డాక్టరు చిగురుపాటి డేవిడ్ అంకులు గారు మా చిన్నారుల పాటలు చర్చిలో పాడాలని కోరారు. వెనువెంటనే కిడ్స్ ఫర్ క్రీస్ట్ నిర్వాహకులు మమ్ములను ఆహ్వానించగా ప్రత్యేక రీతిగా బహిరంగంగా మా కుటుంబం దేవుని సేవించుటలో ఆనందంతో పాటుగా 16 ప్రత్యేక బహుమతులు, ప్రథమ స్థానం చేరగా దేవుని స్తుతించాము. ద్వితియో 28 ‘దేవుని ప్రేమించు వారు దీవెనలను అందుకుంటారు’ బిడ్డల అనారోగ్యం ద్వారా సైతాను శోధనలు ఎదుర్కొన్నాము. శ్రమలో ప్రభువే ఆదరించుచున్నారు. నా భార్య అరుణ స్నేహితురాలు వదిన గారైన

శాంతి మా అత్తగారు లలిత గారి వలె మమ్ములను ఆదరించి ధైర్యపరుట మా భాగ్యము. పెద్దబాబు తీవ్రమైన జ్వరంతో కొన్ని నెలలు బాధపడ్డాడు. ఎన్నో పరీక్షల ఫలితంగా గుండెలో రక్తనాళాలలో రక్త స్రావణ జరుగుట వల్ల ప్రస్తుతం దేవుడు ఆయన హస్తం చాచి స్వస్థతా క్రమంలో నున్నాడు. హల్లెలూయా. రెండవ బాబుకు నాలుగు సంవత్సరముల వరకు మాటలు రాలేదు. అద్భుతంగా నేడు సమర్థునిగా ఎన్నో రంగాల్లో ప్రతిభలో ఎంత వివరంగా రాజుల చరిత్రల అధ్యయనంలో నేర్పరిగా నిలిచాడు. ఈ రీతిగా దేవుని ఘనపర్చుటకు నిర్ణయించుకున్న కుటుంబంగా నున్న నా భార్యను ప్రభువు దీవించారు. 2006లో నా తల్లి అనారోగ్య స్థితిలో నా భార్య బిడ్డలు కొన్ని నెలలు ఇండియా వెళ్ళి వారి భక్తిగల ఉనికితో ఆమెను ప్రభావితం చేయగా క్రీస్తును నమ్ముట మా ధన్యత. దేవునికే మహిమ చెల్లిస్తున్నాను. నా క్రైస్తవ అనుభవంలో మానవాళి అంతటికి ఆశీర్వాదములను తీసుకొని వచ్చు యేసు రక్తము పాపములను క్షమించును. పాపములు తొలగించి శుద్ధి చేస్తుంది. విమోచించి విజయాన్నిస్తుంది. శాంతినిచ్చి శాపవిమోచననిస్తూ భద్రపరుస్తుంది. స్వస్థపరచి, ఆయన సన్నిధికి తెచ్చి నూతన పరిచి మెండైన ఆశీర్వాదాలనిచ్చి జ్ఞానంతో అభిషేకించి నిత్య జీవాన్నిస్తూ మనలను శక్తివంతుల్ని చేస్తుంది. ఇదే మా కుటుంబాల సాక్ష్యము. క్రీస్తు ప్రేమిస్తూ కృపా క్షేమాలు వెంబడి వస్తాయి. దీవెనలు ప్రార్తిస్తాయి. అనుదినమూ ఆనందమయుల్ని చేస్తుంది గనుక నా ఈ సాక్ష్యము ద్వారా అట్టి దీవెనలన్నీ పొందాలని నా ప్రార్థన. నేన నా వ్యాపారములో కస్టమర్లతో క్రీస్తును గూర్చి సంప్రదించుటలో నాకానందముంది. నా నమ్మకమైన వృత్తి ధర్మాల్ని గమనిస్తూ ఎందరో ప్రశ్నిస్తారు. మీ విజయాలకు ఆనందానికి నీలో ఉన్న శాంతికి రహస్యమేమి ప్రసాద్? అని అడిగినప్పుడు నేను నమ్మిన క్రీస్తును గూర్చి సాక్ష్యమిచ్చే అవకాశము దొరికిందని ఉపయోగించుకుంటాను. ప్రతి సంవత్సరం క్రిస్మస్ కాలంలో నాతోటి వ్యాపారస్తులు, స్నేహితులు 15 ఫార్మసీలో పనిలోనున్న సభ్యులతో బంధువులతో పార్టీ చేసుకుంటాము. అరుణ అన్న భాను కుటుంబము మేము ఇతర స్నేహితులు పాటలు వాయిద్యాలతో మా సాక్ష్యము చెప్పుటలో క్రీస్తుతో పరిచయము లేని వారు ఆకర్షింపబడుట విశేషము. ఈ రీతిగా నా జీవితంలో నన్ను వెదకి రక్షించి, క్రీస్తు ప్రేమతో మంచి కుటుంబ ఆశీర్వాదమిచ్చి ఉద్యోగంలో రాణించే ధన్యతనిచ్చిన క్రీస్తుకే నా జీవితం అంకితం. నేను గొంతెత్తి ఈ దావీదుతో కలిసి ప్రార్థించగలను. 2 సమయేలు 7:29 'దయ చేసి నీ దాసుడైన నా కుటుంబము నిత్యము నీ సన్నిధిని ఉ ండునట్లు ఆశీర్వదించుము నీ ఆశీర్వాదము నొంది నా కుటుంబము నిత్యము ఆశీర్వదించబడును గాక!' ఆమెన్

# 3. ఎన్నిక లేని నన్ను ఎత్తైన స్థానములో నిలిపిన నా రక్షకుడు, క్రీస్తు

*- లక్ష్మీ, ఓకల్ హోమా,*



**అమెరికా**

'యెహోవాయే నా బలము నా గానము ఆయన నా రక్షణయు ఆయనే ప్రభుని గొప్ప నామమునకు స్తుతి స్తోత్రములు. నా బాల్యము హిందూ సాంప్రదాయాలలో గడిపాను. నా తండ్రి నా బాల్యములో 8వ ఏట మరణించారు. నాకు ఒక అన్న, ఒక అక్క, ఒక తమ్ముడు ఉన్నారు. మమ్ములను ఆదరించి ప్రేమించిన వారే లేరు. నా తల్లి, అమ్మనాన్నల స్థానం వహించి సమర్థవంతంగా మమ్ములను ధైర్యంతో పెంచింది. మద్రాసులో నుండగా గవర్నమెంటు స్కూలులో విద్యను ముగించాను. నాకు అమ్మవలె చాలా పూజలు చేయుట చాలా ఇష్టముగా ఉండేది. నేను తెలివిగా నుండుట వల్ల స్కూల్లో స్కాలర్‌షిప్ లభించింది. నా విద్యాభ్యాసము సాఫీగా కొనసాగింది. బట్టలు కొనుట, పుస్తకాలు కొనుట, ఇంటి ఖర్చులకు మాకు డబ్బులు చాలేవి కావు. మా అమ్మ సోదరుడు మామయ్య మమ్ములను కొద్దిగా ఆదుకునేవాడు. మేము చారిటీ ఇచ్చు దయగల పెద్దలను ఆశ్రయించి డబ్బు దానం చేయండని నిలిచి అర్థించే రోజులు మా అసహాయ స్థితిని ఎన్నడూ మరువలేను. పేదరికం చాలా బాధ పూరితము. దుఃఖంతో మా రోజులు గడిచాయి.

బాల్యములో నేను మానసికంగా గాయపడిన చేదు అనుభవాల్ని బట్టి భవిష్యత్తుపై నాకేమీ నిరీక్షణ ఉండేది కాదు. నాకు మంచి క్రైస్తవ స్నేహితులుండేవారు. వారు చాలా దయతో, ప్రేమతో నన్ను ధైర్య పరిచేవారు. కష్టాలలో నున్న వారి పట్ల చాలా కనికరము గల దేవుడు కేవలము యేసు క్రీస్తు అని ఆయన సుబోధలు చెప్పి ప్రార్థించుట, ఆయనతో స్వయంగా గోడు చెప్పుట అనేది నేర్పించారు. ప్రేమతో ఆదరణ చూపారు. వారు ఆదివారం సందర్శించే ప్రార్థనా సమావేశాలకు నన్ను ఆహ్వానించేవారు. వారి

ఆరాధనలకు ఒక రోజు ఉదయాన్నే సిద్ధపడి వెళ్ళాను. వారు గొంతెత్తి ఏక కంఠంతో శ్రావ్యంగా అర్థవంతమైన పాటలు పాడుట విన్నాను.

క్రీస్తు ప్రేమ మొత్తము వివరించబడిన పాట నాకు చాలా ఆశ్చర్యం కలిగించింది.

ప్రేమ యేసుని ప్రేమ.... అది ఎవ్వరు కొలువ లేనిది
నిజము దీనిని నమ్ము... ఇది ధర అందించలేనిది.
ఎన్నడెన్నడు మారనిదీ ఆ దేవుని దివ్య ప్రేమ.
ఎన్నడెన్నడు వీడనిదీ ఆ దేవుని నిత్యప్రేమ...

తల్లిదండ్రుల ప్రేమ నీడలా తరిగి పోతుంది. కన్నబిడ్డల ప్రేమ కలగా మిగులుతుంది. భార్య భర్తల ప్రేమ త్వరలో వాడిపోతుంది. బంధువుల ప్రేమ దీపంలో నూనెలా తరిగిపోతుంది. కాని క్రీస్తు కల్వరి ప్రేమ నిత్య జీవం వరకు నిలుస్తుంది. కడవరకు ఆదరించి నిలిచియుండేది ఆ ప్రేమను ఆశ్రయించువాడు ధన్యుడు.

ఆ పాట వినుచుండగానే నా కళ్ళు అవిరామముగా వర్షించసాగాయి. దేవుని ప్రేమ నా శరీరమంతా తాకింది. ఆనందం ఆవిర్భవించగా ఆ క్షణం నుండి క్రీస్తు ప్రేమను ఆశ్రయించాను. నా జీవిత గమనంలో గణనీయమైన మార్పు కలిగింది. యేసును రక్షకునిగా స్వీకరించాను. నా జీవితానికి క్రొత్త అర్థము కలిగింది. ఎలా ప్రార్థించాలో ఎలా క్రీస్తును ప్రేమించి ప్రార్థించాలో నేర్చుకోగలిగాను. ఇదే మారు మనస్సు అనుబంధమని తెలియలేదు. కాని నాకు తండ్రి లేని లోటు తీర్చారు. నోరారా నా తండ్రీ అని సంబోధిస్తూ తండ్రి లేని లోటు తీర్చు స్నేహితుడయ్యాడు. ఏ ఆదివారం నేను ప్రార్థనను విడిచి పెట్టక క్రమము పాటించాను. నాలో క్రొత్త ధైర్యము ఆనందం, ఆదివారం బయటికి వెళ్ళుట గమనించిన మా మామయ్యకు నా క్రొత్త విశ్వాసం క్రీస్తు పట్ల గ్రహించగా ఆగ్రహం కలిగింది. ప్రతి ఆదివారం కాపలా కాస్తు నన్ను ఆరాధనకు వెళ్ళ నీయకుండా నిర్భందించేవారు. అసహాయురాలనై నేను డాబా ఎక్కి ఒంటరిగా ఎవరూ చూడని ప్రాంతంలో అదే దేవాలయముగా భావించి ప్రార్థనతో గడిపేదాన్ని. ఎంతో మధురమైన సమయముగా క్రీస్తు ఆ కాలాన్ని దీవించేవారు. బైబిలు చదువుటకు కూడా నిర్భందించేవారు. బైబిలును నలుగు భాగాలు చేసి నా పాఠ్య పుస్తకాల్లో కలిపి పట్టుకొని రహస్యంగా చదువుకొనేదాన్ని. బైబిలులో మన్నా కన్నా మధురమైన జీవాహారము నా ఆత్మీయ ఆకలిని, తపనను తీర్చి తృప్తిపరచేది. నా ఆత్మకు పుష్టిని చేకూర్చేది.

ప్రార్థన వాక్యము నా ఊపిరిలో లబ్‌డబ్‌గా మారిపోయింది. సహవాసం కరువైందన్న బాధ బాధించేది. అనుకొని రీతిగా నేను చదివే పాఠశాల సమీపంలో ఒక క్రైస్తవ దేవాలయాన్ని గుర్తించాను. ఆయన అందరి హృదయ వాంఛలు తీర్చగలడు. ఆశగల వానిని తృప్తిపరుస్తారు.

నా కాలేజి విద్యాభ్యాస కాలమంతా నేను వెళ్ళుటలో వచ్చుటలో ఆ దేవాలయం చేరి చిన్న ప్రార్థన చేసుకొనుటకు అలవాటయింది.

క్రీస్తు ప్రేమ సేవకు ప్రోత్సహించింది : నా విద్యార్థి దశలోనే క్రీస్తు ప్రేమను కనపర్చే సేవ చేయాలని ఆశ కలిగింది. కాలేజి పూర్తయిన వెంటనే దారిలో నున్న చాలా పేద ప్రజల నివాసాలుండేవి. ఆ చిన్న పిల్లలను ప్రోగు చేసి విద్యను నేర్పిస్తూ, వారి చదువులలో ప్రైవేటు ఉచితంగా చెప్పేదాన్ని. ఆ ప్రాంతాన్ని దర్శించిన క్రైస్తవ విశ్వాసులతో చేయి కలిపాను. హెప్సిబా సిస్టరు గారితో కలిసి పెంతుకోస్తు అనుభవం గల విశ్వాసుల సహచర్యంతో, యవ్వనస్తుల పరిచర్యలో పాల్గొన్నాను. యవ్వన కాలంలో శోధనలకు గుర్రై, గాడి తప్పిన జీవితాల్లో దుఃఖితులకు ఓదార్పు నిచ్చి ఆసరాగా నిలిచే వీరి పరిచర్య నాకు చాలా నచ్చింది.

'సడలిన చేతులను బలపరుచుడి, తొట్రిల్లు మోకాలును దృఢ పరుచుడి' (యెషయా 33:3) 'బీదలకు సువార్త ప్రకటించుటకు నన్ను అభిషేకించెను. నలిగిన వారిని విడిపించుటకు నన్ను పంపాడు' (లూకా 4:18) అనేక మంది యువత మగవారి కోరికలకు బలై వ్యభిచార గృహాలకు అంకితమైన వారికి స్వేచ్ఛనిచ్చే ఈ విశ్వాసుల పరిచర్య నాకు ఆసక్తిగా తోచింది. నేను కాలేజీలో చేరిన మొదటి సంవత్సరంలోనే ఈ పరిచర్యలో పాల్గొన్నట్లుగా నా స్వకీయులకేమాత్రం తెలియదు. నేనీ రీతిగా 8 నెలలు క్రీస్తు ప్రేమాపరిచర్యలలో అత్యధిక ఆనందాన్ని పొందాను.

నేను అతి తెలివైన దాన్ని కాదు. చిన్నప్పుడు జ్ఞానం లేదు గానీ వినికిడి కూడా తక్కువగా ఉండి పాఠాలు అర్థం అయ్యేవి కావు. నా స్నేహితులంతా తక్కువ వ్యవధిలో పాఠాలు నేర్చుకొనగా, నాకు చాలా సమయం పట్టేది. ఒకసారి పరీక్షలలో 200 మార్కులకు నాకు 24 మార్కులు అనగా 12శాతం లభించాయి. కెమిస్ట్రీ పాఠాలు నేర్చుకొనుటకు కష్టముగా తోచేది. ప్రయోగాలకు కూడా చాలా సమయం పట్టేది.

నాతోటి వారంతా హేళన చేయసాగారు. 'లక్ష్మీ నీకెప్పుడూ యేసుక్రీస్తు కావాలన్న గోల తప్ప చదువు మీద ఏమాత్రం ఆసక్తి లేదా? నీవు నీ చదువు చాలా నిర్లక్ష్యము చేస్తున్నావు. కాస్త ఆలోచించు. తండ్రి లేనిదానివి నీకు చదువు చాలా అవసరం కదా!" అనే వారు.

అప్పటికే కొందరిని నా ప్రార్థనా గుంపుగా ఏర్పరచి ప్రార్థనలు ఆరంభించాను. ఆశ్చర్యంగా వారు క్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. నా చదువుకంటే ఎక్కువగా నా క్రీస్తుతో సహవాసం చేయడానికి సమయాన్ని గడిపేదాన్ని. పరీక్షల సమయం సమీపించగా చాలా భయం కలిగింది. నా సహవాసంలో నున్న ఒక ఆత్మీయ సోదరికి ప్రవచన వరం ఉంది.

ఒక రోజు ఆమె నన్ను పిలిచి 'అమ్మా లక్ష్మీ దేవుడు నిన్ను గూర్చి ప్రవచనమిచ్చారు. నీవు విద్యాభ్యాసంలో అశ్రద్ధ లేకుడా బాగా చదవాలి. అద్భుతంగా నీకు ప్రథమ ర్యాంకునిచ్చి సంతోషపర్చుట దేవుని అభీష్టమైనదని' తెలిపారు. ప్రభుని వాగ్ధానాలు చాలా విలువైనవి, శక్తిగలవి. అదే ఆదివారం నాకు దైవజనుని సందేశంలో నీ దుడ్డుకర్ర నీ దండము నన్ను ఆదరించును అనే వాక్యం బోధించారు. దుడ్డుకర్ర వాక్యమైతే దండము వాగ్ధానాలు. మనల్ని ఆదరిస్తాయి గనుక ఇంకా కొంచెము శ్రమతో శ్రద్ధగా చదివి దేవుని వాగ్ధానం స్వతంత్రించుకోవాలని ఆశించాను. ప్రభువు కృపలో పరీక్షలు బాగా వ్రాసాను. దేవుడు అబద్ధమాడుటకు నరుడు కాడు. నాకు ప్రథమస్థానము లభించింది. హల్లెలూయా. దేవుని మనస్సారా స్తుతించి ఘనపరిచాను. ఈ సాక్ష్యానుభవాన్ని డెయిరీలో వ్రాసుకొని భద్రపరిచాను.

నా విద్యలో నాకు ఉపాధ్యాయుడై బోధించి ఉత్తమ స్థాయిలో నిలబెట్టిన క్రీస్తు నాకు బంగారు పథకము ద్వారా అధికారులు కాన్వకేషన్ సమయంలో గౌరవించారు. క్రీస్తును మోస్తున్న గాడిదను గౌరవించారు. నేను క్రీస్తును మోసినందుననే నాకీ సన్మానం లభించింది. నేను క్రీస్తు కొరకు ఒంటరిగా పడిన శ్రమను, పేదలకు చేసిన పరిచర్యను, వ్యభిచార గృహాల్లో స్త్రీలను ఆదరించి ధైర్యపరిచి క్రీస్తు ప్రేమను వివరించి రక్షణానుభవం కలిగించిన అన్నీ అనుభవాలు గుర్తుంచుకొని తగిన సమయంలో దేవుడు తన గుప్పిలి విప్పి ప్రతి జీవి కోర్కెను నెరవేర్చినందుకై నా రక్షణ పాత్రను చేబూని కృతజ్ఞత చెల్లించాను.

ఆయన మాట ఇచ్చి స్థాపించకుండునా. ఆ తర్వాత ఆర్థిక భారం వల్ల నా చదువు ఆగిపోయింది. నాకయితే గొప్ప పేరున్న మద్రాసు విశ్వవిద్యాలయమైన అన్నా యూనివర్సిటీలో చదువుకోవాలనీ కోరిక ఉండేది. దానికి దరఖాస్తు పెట్టే ఖర్చు 600 రూపాయలు. మా మామయ్యకు నాపై దయ కలిగి ఆ ఖర్చు భరించాడు. ఆ తరగతికి 30 సీట్లున్నాయి. చివరి సీటు లభిస్తే చాలని తలంచాను. దీనంగా ప్రార్థించాను. నేను నమ్మిన దేవుడు నన్ను సిగ్గుపడనీయడు. గనుక ఏడవ సీటు నిచ్చి నన్ను సంతోషపర్చారు. నాకు అద్భుతంగా దేవుడే సహాయం పడి సీటు ఇప్పించగా ఆ క్రొత్త ప్రాంతంలో కొత్తగా నా సేవను కొనసాగించాను. అది రెండు సంవత్సరాల కోర్సు. కెమికల్ ఇండస్ట్రీలో చదివే ఇద్దరికి డాక్టరేటు చదువులో ప్రవేశం ప్రకటించారు.

నా ట్రైనింగు నేర్చుకునే రోజుల్లో ఉదయం 8.45 నుండి 15 గంటల కాలము వరకు పని చేయవలసి వచ్చేది. చాలా అలసి పోయేదాన్ని. కొన్నిసార్లు నన్ను నేను మర్చిపోయేదాన్ని. నాకు డాక్టరేటు డిగ్రీ పొందాలనే ఆశ వుండేది. నా ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేదని సరిపెట్టుకున్నాను. సరిగ్గా 2007 మార్చి 3వ తేదీ నాకొక ఉత్తరము వచ్చింది. అది అన్నా యూనివర్సిటీ వారు నాకు అర్హత లేనప్పటికీ డాక్టరేటు డిగ్రీ కోర్సునకు అవకాశమిచ్చిన లేఖ అందింది.

నేను నా ప్రయోగశాలలో ప్రమాదకరమైన రసాయనిక పదార్థాలలో ప్రయోగాలు చేయవలసి వచ్చేది. ఆడ వారికి అరుదుగా లభించే స్థానము ఈ శ్రమలో నా ఆరోగ్యము క్షీణించింది.నా నరాలన్నీ నీరస పడ్డాయి. నా చేతులు కదిపితే గలగల శబ్దం చాలా భరించలేని నొప్పి కలిగేది. నా కష్టాలు ఎవరితోనైనా పంచుకోవాలనే కోరిక ఉండేది. మా అమ్మతో చెబితే, నీవు నీ చదువు ఆపివేసెయి అని అంటారని భయపడ్డాను. నాకు వచ్చే సొమ్ముతో ఇల్లు గడుస్తుండేది. ఈ రసాయన పదార్థాలన్నీ నన్ను తినివేస్తాయని భయపడ్డాను. నా రీసెర్చి సలహాదారుడు నెలకు రూ.16000 సొమ్ము లభించే కోర్సుకై ప్రయత్నించారు. వేషధారుడని గ్రహించలేదు' అమ్మా నీ కోసం సీటు సంపాదిస్తున్నానన్నాడు. ఇంటర్వ్యూకి వెళ్ళమన్నాడు. నా సమర్థతతో మంచిగా జవాబిచ్చాను. ఒక వారం తర్వాత కనిపెట్టగా నాకా సీటు రాలేదు. నాకు సలహానిచ్చిన ఆయన ఆయన స్నేహితునికి ఆ సీటు సిద్ధపరిచాడని విన్నాను. నా ఆశలన్నీ

కూలిపోయాయి. మనుష్యులను నమ్ముటకంటే దేవుని నమ్ముట మేలని గ్రహించాను.

ఈ అపజయాన్ని ఎదుర్కొనుటకు దుఃఖం కలిగించే నిరాశలో నలిగిపోయాను. నేను మోసపోయానన్న భావం నాకు బాధ కలిగించగా నా గది మూసివేసుకొని ఏడ్చాను. ఎంత భక్తి గలవారికైనా నిరుత్సాహాలు తప్పవని ఏలియా భక్తుని జీవితం జ్ఞాపకమొచ్చింది. ఎన్నో సవాళ్ళు జయించి యెజిబెల్ రాణికి భయపడి పారిపోయాడు. దావీదు కూడా తన స్వకీయులు చెరపట్టబడగా ఎలుగెత్తి ఏడ్చాడు. తనకు తానే దేవుని బట్టి ధైర్యం తెచ్చుకున్నాడు. నాకు ఆత్మహత్య చేసుకోవాలన్నంత దిగజారిపోగా నా సర్టిఫికెట్లు షీట్లన్నీ విసిరివేశాను. ఒక్కసారి సూటిగా దేవుని ప్రార్థించాను. 'ప్రభువా, ఎంతో కాలంగా నిన్నే ఆశ్రయించాను. ఆరాధించాను. నా హృదయ వాంఛలు తీర్చలేని నిన్ను ఎలా ఆరాధించగలను. నీ సేవను ఇష్టంగా ఎట్లు కొనసాగించగలను? నేను ఎలా ప్రార్థించగలను?" ఈ నిరాశా జీవితాన్ని నా స్నేహితులు గుర్తించారు.

ఒక వారం రోజులు దైవ వాక్యం జోలికిపోలేదు. ఎవరితోనూ మాట్లాడాలనిపించలేదు. నా హృదయంలో అసహనం, అశాంతితో నిండింది. ఆ వారం చివరి రోజు బైబిలు చదవాలనే కోరిక కలిగింది. 'నిన్ను విడువను ఎడబాయను' ఈ వాగ్గానము నాకు కొత్త ఊపిరినిచ్చింది. కన్నీటితో దేవుడిని క్షమాపణ కోరాను. బిగ్గరగా ఏడ్చాను. ఆ తర్వాత రోజు ఆలయానికి వెళ్ళాను. తిరిగి సేవ చేయుటకు నిబంధన చేసుకున్నాను. క్రొత్త ఉత్సాహం కలిగింది. నాలో నీరసం వల్ల ఎముకలు బలహీనమైనందున, నా దగ్గరున్న 200 రూపాయలు ఖర్చు చేసి డాక్టరు వద్దకు వెళ్ళి ఎక్స్‌రే తీయించుకోదలచాను. డాక్టరు నా ఎక్స్‌రే చూచి అమ్మా, నీ ఎముకలు 50 శాతం క్షీణించాయమ్మా, నీవు చేసే ఉద్యోగాన్ని మానుకుంటే బ్రతుకుతావు' ఈ సలహా నాకు చాలా బాధ కల్గించింది. నీ వాక్యమే నన్ను బ్రతికించెను. బాధలలో నెమ్మదినిచ్చును. నా శ్రమలో బైబిలు ధ్యానం నాకు చాలా శాంతిని ప్రసాదించునని నా నమ్మకము.

హబక్కుకు 3 అధ్యాయంలో చివరి వచనాలు నాకు గొప్ప ఆదరణ నిచ్చాయి.

'అంజూరపు చెట్లు పూయకపోయినా

ద్రాక్ష చెట్లు ఫలించకపోయినా

నేను దేవునిలోనే ఆనందిస్తాను' ఈ వాగ్ధానం ద్వారా గొప్ప శాంతి, నెమ్మదితో

నిద్రపోయాను. నా చేతి పనిని దీవించే దేవుడు నాకు తోడుగా నున్నాడన్న ధైర్యముతో అమెరికా ప్రవేశమునకు అవసరమయ్యే పరీక్షలకై సిద్ధమయ్యాను. నేను వాక్యముపై ఆధారపడి జీవించుటకు నేర్చుకున్నాను. 'నన్ను బలపర్చు వానియందే సమస్తము చేయగలనన్న దృఢ విశ్వాసంతో గాడాంధకారపు లోయల్లో నా కాపరి నాకున్నాడని చాలా నిర్భయంగా జీవించ సాగాను' (పిలప్పీ॥ 3:13) గతంలో నా ఎముకల బలహీనతలన్నీ సమసిపోయి, పూర్తి ఆరోగ్యవంతురాల్నిగా దేవుని సేవించసాగాను.

అమెరికా ప్రవేశము : ప్రభువు నన్ను ఎత్తైన స్థలములలో నిలిపాలని కోరిక కల్గి యుండుట చేత, నేను చేయు ప్రతి ప్రయత్నంలో దేవుని కృప ఉంది. నాకు అద్భుతంగా అమెరికాలో ఓక్లహోమా ప్రాంతంలో ఒక విశ్వవిద్యాలయము నుండి 2008 అక్టోబరు 24వ తేదీ జవాబు లభించింది. నేను కనీసం మద్రాసు అన్నా విశ్వవిద్యాలయంలో డాక్టరేటు డిగ్రీ చాలని ఆశించగా అదే కోర్సు అమెరికాలో చదువు ధన్యతనిచ్చారు. హల్లెలూయా. ప్రభువు పొందిన దెబ్బల ద్వారా నా ఎముకలలో సత్తువ నిచ్చి స్వస్థ పర్చారు. ఎన్నిక లేని నన్ను, తండ్రి లేని స్థితిలో ఆర్థికంగా ఇల్లు గడవని బాల్యంలో నుండి బండ పై నా అడుగులు స్థిర పరచి క్రొత్త స్థలములలో నిలిపి నన్ను అత్యానందభరితునిగా నిలిపారు.

నా జీవితంలో నా స్నేహితుల ద్వారా సజీవుడైన క్రీస్తు సమర్థత శక్తిని ఆశ్రయించగా నన్ను దీవించి అంచెలంచలుగా నన్ను అమెరికాలో విద్యను పొందు ధన్యత నిచ్చారు. నేనీ సాక్ష్యము ద్వారా ప్రతి యువతకు క్రీస్తు పరిచయం లేని ప్రతి వ్యక్తికి నేను చెప్పు నా స్వీయ సాక్ష్యమేమనగా, నేను నమ్మిన క్రీస్తు సజీవుడు. ప్రతి అవసరాన్ని ఆయన ఐశ్వర్యం చొప్పున తీర్చగలరు. అన్ని అవసరాల్లో సమయోచిత సహాయం చేస్తూ. ఏ లోటు రానీయక అడుగుడి మీకు ఇవ్వబడును. తట్టుడి మీకు తీయబడును. వెదకుడి మీకు దొరకును. క్రీస్తు స్వరంతో కనపర్చు కొను క్రీస్తు మాత్రమే దేవుడని నమ్మాలి. అమెరికాలో మంచి విశ్వాసుల సహకారమిచ్చి నన్ను క్రీస్తు ప్రేమలో కొనసాగు ధన్యతనిచ్చారు. నవీన్ అన్నవరపు సోదరుని ఆంటీ గ్రేస్ విజయ గారి ద్వారా నా అనామక జీవిత సాక్ష్యము మీ ముందుంచిన దేవునికే నా కృతజ్ఞతలు. మిమ్ములను దీవించు గాక! ఆమెన్!

'నిన్నే నిన్నే నే కొలుతునయ్యా, నీవే నీవే నా రాజువయ్యా, యేసయ్యా, యేసయ్యా...

ఆమెన్, హల్లెలూయా.

# 4. దేవుడు నిర్ణయించిన వివాహము నిచ్చి అద్భుతము చేశారు



పావనీ అనిల్, అమెరికా

**కీర్తనలు 127:1,3**

**"యెహోవా యిల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే. కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము."**

**బాల్యము :-**

నా బాల్యము, విద్యాభ్యాసమంతా హైదరాబాద్‌లోనే గడిచింది. నా తల్లిదండ్రులు కూడా హైదరాబాద్‌లో హిందూసాంప్రదాయాలలోనుండగా వారు చెప్పినట్లే పూజలు వ్రతాలు విధేయతతో పాటించాను. యితర దేవుళ్ళను గూర్చి పట్టించుకోలేదు. క్రీస్తు అనుచరులంతా సంస్కారములో తక్కువవారని తెలియని స్థితిలో భ్రమపడ్డాడను. అయితే క్రీస్తులో నున్న వ్యక్తులంతా కులాలకతీతమైన క్రీస్తురక్తబంధువులవై ప్రేమ బంధముగలవారిగా నేడు గుర్తించి, ఎంతో ఆనందంగా అందరిలో అన్యోన్య సహవాసంలో సాగిపోతున్నాను.

మా ఇంట్లో ఒక అన్న, అక్క, నేను, తమ్ముడు ఉండేవారం. ఆహ్లాదంగా నున్న మా కుటుంబంలో మా అన్నయ్యకు అనారోగ్యము కల్గింది. అది కేవలము దుష్టశక్తులు లేదా చేతబడి ప్రభావంగా గుర్తించాము. మేము చేయు పూజలను మరింత అధికము చేసాము. సైతాను శక్తులనే ఆశ్రయించాము నా మనస్సులో ఎప్పుడూ ఏదో చింతా, తపన ఉండేది. అశాంతితో చాలా దిగులుగా ఉండేది. మనస్సులో స్థిరతలేదు. మనశ్శాంతి కరువైంది. కాలము గడిచేకొలది కార్యక్రమాలు క్రమంగా సాగిపోయాయి. నా చదువు కొనసాగింది. ఇంజనీరింగు కోర్సులో ప్రవేశించాను. రెండు సంవత్సరాలు చాలా త్వరగా గడిచాయి. నన్ను, నా విచారంగా కన్పించే ముఖభావాలను జాగ్రత్తగా గమనిస్తున్న ఒక క్రైస్తవ విశ్వాసి కరుణ నా స్నేహితురాలు నన్ను ప్రేమతో పలుకరించింది. దేవుని ప్రత్యేక ప్రణాళికలో ఆయన ఉచిత కృప కనికరాలు నా పట్ల అధికంగా ఉ

ండగా నా కొరకొక మంచి జీవితాన్ని యివ్వాలని ఆయన చిత్తంగా గ్రహించాను. నా ఆత్మీయానుభవాలు పొందుటకాధారమైన నా ఆత్మీయ సహకారి కరుణ గూర్చి ఆలోచిస్తే అపో ॥ 9 అధ్యా సౌలు పౌలుగా మారినప్పుడు అననీయను దేవుడే సంసిద్ధపరచి బోధించినరీతిగా కరుణ నా పట్ల ఆసక్తితో క్రీస్తును పరిచయము చేసింది. నాతో మాట్లాడిన మాటలు నన్ను ఆదరించాయి.

"పావనీ, ఎందుకని నీవు చాలా దిగులుగా అశాంతిగా కన్పిస్తావు? నీలో ఏదైనా బాధ ఉందా?" అని ప్రశ్నించగా జవాబుగా" కాస్త తలనొప్పి ఉంది. ఆరోగ్యపరంగా స్వల్ప సమస్యలతో బాధపడ్తున్నానులే" అన్నాను. పావనీ, నీకు తప్పక నేను నమ్మిన క్రీస్తును గూర్చి తెలియజేయాలి. ఆ క్రీస్తు సజీవుడు మంచి మాటలు చెప్పారు. ఆదరణ, స్వస్థత, ఆనందము ఆనంద కరమైన ఆదరణ శాంతినిచ్చే వాడని చెప్పగలను. ఆయనను నమ్మితే నీకున్న దిగులు ఎగిరిపోతుంది. తెలుసా? నాకయితే ఎన్నో సంవత్సరాలుగా ఎన్నో పూజలు చేసిన నాకు ఆ దేవుళ్లేమీ నాకు సహాయపడలేదు, ఈ క్రీస్తు చేయగలడా అని సంశయించాను. నా కేమి చేయగలడు ఎలా చేస్తాడు? అని ఆలోచించాను.

**క్రీస్తును గూర్చి తెలిసికొనుట :-**

నా స్నేహితురాలు కరుణ నన్ను క్రైస్తవులు ఆరాధించే ప్రార్ధనా మందిరానికి నన్ను తీసికొని వెళ్ళింది. ఆ స్థలంలో పాస్టరుగారికి నన్ను పరిచయం చేసింది. ఆరాధన సమయంలో అర్ధవంతమైన పాటలు పాడారు. మనస్సుకు హాయిగా తోచింది. "పరమజీవము నాకు నివ్వ తిరిగి లేచెను నాతోనుండన్ నిరంతరము నడిపించును, మరలా వచ్చి నన్ను కొనిపోవును. యేసు చాలును యేసు చాలును. నిరంతరము నడిపించే దేవుడు చాలిన దేవుడంటే ఎవరు? ఎందుకీలోకానికి రావలసి వచ్చింద? క్రీస్తు సువార్త అనగా యేమి? క్రీస్తు మనకేమి చేసారు? భవిష్యత్తులో ఏమి చేస్తారు? ఆయన చెప్పిన సూక్తులు మన జీవితాలకెట్లు అన్వయిస్తాయి? ఈ వివరాలన్నీ చాలా ఓర్పుగా అర్ధవంతంగా నాకు వివరించారు. అంతేకాదు పరిశుద్ధాత్మతో నింపబడి శక్తివంతమైన ప్రార్ధన యేసునామంలో చేసారు. ప్రప్రధమంగా క్రైస్తవులు చేయు ప్రార్ధనను వినుట, వారు ఉచ్చరించిన మాటలు నాలో వింతశాంతిని కల్గించాయి. యింతకాలంగా నేనేమి కోరుకున్నానో అట్టి నెమ్మది అకస్మాత్తుగా నాగుండెల నిండా

అద్వితీయశాంతి నిండిపోయింది. నా భారమంతా తొలిగిపోయిన భావన, వింత అనుభవంతో ఆలోచించసాగాను. ఈ దేవుడే సజీవుడు, సృష్టికర్త రక్షకుడు, అరచేతులతో మనల్ని చెక్కుకున్నాడట, నిరంతరము రక్షిస్తూ కృపచూపించే క్రీస్తును కరుణ నమ్మింది గనుక నేను కూడా నమ్మాలని ఆశించాను. నాలో క్రీస్తును గూర్చి మరెక్కువగా తెలిసికోవాలన్న ఆసక్తి కల్గింది. ఆ తపన, తృష్ణ పరిశుద్ధాత్మ ప్రబావము ఆవారమంతా నన్ను వెంటాడింది. కరుణ ఆహ్వానించుటను బట్టి కాక, నాకు నేనుగా ఆరాధనలో పాల్గొనుటకు మందిరానికి వెళ్ళాను. నేను ఆశించిన ఆనందం అనుభవించాను. యింటికి తిరిగి వచ్చి, మా అన్నయ్యతో నేను పొందిన అనుభవాలన్నీ తెల్పాను. వెంటనే నమ్మలేదు గానీ చాల సందేహాలను తెల్పాడు. "అన్నా, ఈ సువార్త క్రీస్తు గూర్చిన సత్యాలు చాలా నిజమైనవి. మనమింత కాలము దుష్టశక్తులను మట్టి విగ్రహాలను పూజించాము. క్రీస్తే నిజమైన దేవుడు. ఆయనే మార్గం, సత్యము, జీవమై నిత్యము చక్కగా నడిపించు సమర్ధుడు. నా విశ్వాసంలోకి నీవు అర్ధం చేసికొని రావాలంటే మరొకసారి పాస్టరుగారి ద్వారా విందువురా, నేను నిన్ను ఆరాధనకు మందిరానికి తీసికొని వెళ్ళి పాస్టరు గారితో ప్రార్ధన చేయించగలను." అని తెల్పాను. నా హెచ్చరికలన్నీ పాటిస్తూ మా అన్నయ్య పాస్టరు గారి బోధ విని ప్రార్ధన చేయించుకొన్నాడు. నా వలె అద్వితీయ శాంతిని అనుభవించాడు. యిక మా యింటిలో నేను అన్నయ్య క్రీస్తు విశ్వాసుల మయ్యాము.

**వివాహముకై సిద్ధపాటు :-**

నేను అన్నయ్య క్రీస్తు విశ్వాసంలో ఆయన ప్రేమలో, ప్రార్ధన, వాక్యము, సహవాసంలో ఎదుగుకొలదీ, రొట్టె విరుచుట అనుభవం అవశ్యకతను గ్రహించాము. బాప్తీస్మము ఔన్నత్యాన్ని అనుభవించాలని ఆశించి పొందిన రక్షణ తర్వాత నీటి బాప్తీస్మము ద్వారా పరిశుద్ధాత్మలో స్థిరపడ్డాము. మా యిద్దరి నమ్మకాలు, ఆచారాలు చూచి, మా తల్లి దండ్రులు, అక్క తమ్ముడు ఖంగారు పడేవారు. నా చదువుకు తగిన వరుడు ఎలా వస్తాడు? క్రీస్తు విశ్వాసి అంటే సంబంధాలు కుదురుట ఎట్లు? ఈ క్రీస్తు పిచ్చిలో నున్న అమ్మాయిని చేసికొనుటకు సాహసిస్తారా? అని దిగులుపడేవారు వారి సందేహాలకు జవాబుగా నేను దృఢంగా చెప్పాను" అమ్మా, నన్ను పుట్టించిన దేవుడు నా భవిష్యత్తును పూర్తిగా ఎరిగిన వాడు. నాకు తగిన భర్తను దేవుడే సంసిద్ధము చేస్తారు. నేను విశ్వాసంతో కనిపెట్తాను. క్రీస్తును నమ్మిన వ్యక్తినే నేను భర్తగా పొందాలి. అంతే నా నిర్ణయము యిదేనని చెప్పేసాను.

అంతేకాదు విశ్వాసంతో దేవుని ప్రార్థించాను "ప్రభువా, నీలో జీవించి ఫలించి ఎదుగునట్లు నీవు నాకు క్రీస్తును నమ్మిన విశ్వాసియైన భర్తనే పొందు భాగ్యాన్నివ్వండి. మా తల్లి దండ్రులలోనున్న అపనమ్మకాన్ని తీసివేయండి వారితోపాటు అనేకులు ఆశ్చర్యపడురీతిగా నీ నామమహిమ కొరకు, నా నమ్మకము సిగ్గుపడనీయకండి" యీ రీతిగా నా ప్రార్థన కొనసాగింది. దేవుని మహా సంకల్పము చొప్పున తాత్కాలికముగా నా చదువుకొనసాగు ధన్యతగా వివాహనిర్ణయాలు వాయిదా పడురీతిగా బి.టెక్ తర్వాత ఎమ్.టెక్ అనే ఉన్నత విద్యాభ్యాసముకై ప్రభువు నన్ను సిద్దపరిచారు. నేను విద్యలో నుండగా అమెరికాలో ఇంజనీరు సంబంధము వచ్చింది. మా వాళ్ళందరూ యిష్టపడ్డారు. నేను సూటిగా మా తల్లిదండ్రులకు తెల్పాను. "అమ్మా, నాకు కాబోయే భర్తకు కూడా విశ్వాసాన్ని దాచిపెట్టకుండా, నేను క్రీస్తు విశ్వాసిని ముందుగా తెలియపర్చేస్తాను. తను యిష్టపడితే నాకేమీ అభ్యంతరములేదు. కాని నేనెన్నటికీ ఒక హిందువుగా నున్న భర్తను యిష్టతలో వివాహానికంగీకరించలేను." సరిగ్గా నేను చెప్పిందే చేసాను ఇమెయిల్ ద్వారా నా నమ్మకాలన్ని నా కాబోయే భర్తకు వివరించాను. నాలో వున్న దైవశక్తి నాలో ధైర్యాన్నిచ్చింది.

దేవుడు మన హృదయ వాంఛలను తీర్చువాడు. అడగండి యిస్తానన్నాడు కదా!

ఫిలిప్పి 4:19 "క్రీస్తు తన ఐశ్వర్యము చొప్పున తన మహిమలో మన ప్రతి అవసరతను తీర్చు దేవుడు. నేను నమ్మిన దేవుడు గొప్ప శక్తిమంతుడు, నా విమోచకుడై సజీవుడని నేను ఎరుగుదును. నా జీవితములో నాకు సరియైన కులస్తుడను, సరియైన ఉద్యోగిని, సరియైన వయస్సు గలవాడిని నాకు దేవుడే నిర్ణయించి నాకు బహుమతిగా నిచ్చి ఆనంద పర్చగలరని నా దేవుని దృఢంగా విశ్వసించాను. ఏనాడూ అపనమ్మికరాలేదు అనుకున్నట్లుగా అమెరికా ఇంజనీరు వచ్చి చూచారు ఆ సంబంధము తప్పిపోయింది. నా తల్లి బాధపడింది. ఆ తర్వాత మూడవ రోజుననే మా సంఘుపాస్టరు గారి ఆధ్వర్యమున అమెరికా సంబంధము వచ్చింది. ఆ ఇంజనీరు క్రైస్తవ విశ్వాసిగా నుండుట ఆశ్చర్యం కల్గించింది. దేవుడు సిద్ధపర్చిన బహుమానము సరిగ్గ మేము కోరిన శరతులన్నింటికి సరిపోయిన వ్యక్తి అమెరికా ఇంజనీరు అనిల్‌గారు. దేవుడే ఆయనను నా కొరకై సంసిద్దపరిచారు. దేవుడే ఆయనను నా కొరకై సంసిద్ధపరిచారు. అబ్రహాము జీవితంలో

తన కుమారుడైన ఇస్సాకు కొరకు వధువు నిర్ణయించుటకు ఎలియాజరును పంపగా ప్రార్థనాపూర్వకముగా ఒంటెలు కూడ మోకరించి ప్రార్థించిన వివరాలు ఆశ్చర్యపర్చినట్లు రిబ్కా లభించింది. నా కొరకు దేవుడు చేసిన కార్యమని నమ్మాను. పరిపూర్ణంగా అన్ని శరతులు బరాబరీగా సరిపోయిన వ్యక్తి నా జీవితంలో ప్రవేశించుట నా ప్రభుని నిర్ణయముగా స్తుతించి కృతజ్ఞతలు తెల్పాను. మా వివాహము ఘనంగా జరిగింది. నా భర్త తన బాల్యంలో 10వ తరగతిలోనె క్రీస్తును కనుగొన్నారు. అనేక విశ్వాసులలో గొప్ప అనుబంధానుభవం కల్గినవారు. యిద్దరమూ అమెరికా చేరాము. యిద్దరికి మంచి ఉద్యోగాలను దేవుడిచ్చారు. ఆనందంగా కొనసాగిన వివాహ జీవితంలో దేవుడే మాకు గర్భఫలము దేవుడిచ్చిన దానముగా బాబు జన్మించాడు. వాడి పుట్టుకకు ముందుగా ఒక భక్తుని ప్రవచనాధారంగా మాకు బాబు పుడ్తాడు. భక్తుడుకాగలడు. వాడికి క్రీస్తు వంశావళిలోనున్న సాదోకు అనేపేరు పెట్టాలన్నారు. రోహిత్ సాదోకు అని పేరు పెట్టాము.

మత్తయి 1:14

యెహోవా నిర్ణయించిన దీవెనయే ఇల్లు కట్టించనిచో అది కట్టువారి ప్రయాస వ్యర్థము. దేవుడిచ్చిన గర్భఫలమైన స్వాస్థ్యము బలవంతుని చేతిలో బాణములవంటివారే. మన బాణాలను ఏ అవసరాల్లో ఎట్లు ప్రయోగించాలో నేర్పుగల బాధ్యత తల్లి తండ్రులుగా మాపై వుందని గ్రహించాము. మా విశ్వాస యాత్రలో అన్యోన్యదాంపత్యములో విశ్వాస జీవితంలో ఎందరో యవ్వనస్తులకు క్రీస్తు ప్రేమను పరిచయము చేయు బాధ్యతగా అమెరికాలో దేవుడు అవకాశాలిస్తున్నారు. ప్రతి అనుభవంలో దేవుని హస్తాన్ని చూస్తున్నాము. యవ్వనస్తులు దేవుని వాక్యంచే నిత్యమూ క్రీస్తు సహవాసంలో భద్రపరచబడాలి. చెడు స్నేహాలకు లోకేచ్ఛలకు లోబడి పోరాదు. మన శరీరము దేవుని ఆలయమే గనుక పవిత్రతతో కాపాడుకోవాలి. వివాహనిర్ణయాల్లో దేవునికే ప్రాధాన్యత నిస్తూ సంప్రతించాలి. డబ్బుకు, పదవికి స్టేటస్‌కు లొంగిపోరాదు. రాజీపడరాదు. ఎంత ఆలస్యమైనా కనిపెట్టి దేవుని సంపూర్ణ చిత్తంతో చేసికొన్న వివాహము బహుసుస్థిరమై ఆనందయాత్రగా దేవునికి మహిమతెస్తుంది.

నా జీవితంలో జయకరంగా ముగించిన నా వివాహము మాకు స్ఫూర్తి నివ్వాలని నా ప్రార్థన. ఒక అన్య కుంటుంబంలో నుండి క్రీస్తు నన్ను రక్షించి క్రీస్తు కొరకు

జీవించే నా భర్త చేతితో నన్ను కలిపి క్రీస్తుతో పయనం చేసే భాగ్యమిచ్చిన నా రక్షకునికి సదా కృతజ్ఞత చెల్లిస్తాను.

న్యూజెర్సీ, అమెరికాలో క్రైస్తవ సహోసంలో టి.సి.ఎఫ్.ఎన్.జె వారు నిర్వహించు మాసకూడికలలో మేమిద్దరమూ మా క్రైస్తవ విశ్వాస జీవిత సాక్ష్యాన్ని బహిరంగంగా తెలుపుధన్యత నిచ్చారు. రావే సంఘంలో కూడా సాక్ష్యము తెలిపాము. వారు నిర్వహించు W W W. fbcts.org ద్వారా సెల్‌ఫోన్ ప్రార్థనలలో పాల్గొంటూ నెలకొకసారి చెప్పు సాక్ష్యములలో తెల్పిన సాక్ష్యాన్ని యీ రీతిగా పుస్తకరూపంలో మీకందించే భాగ్యాన్ని దేవుడిచ్చినందుకై ఆనందిస్తున్నాను. ప్రస్తుతము మేము విభిన్న ప్రాంతాలలో ఉద్యోం చేస్తూ వారాంతరంలో కలిసికోగల్గుచున్నాము. త్వరలో యిద్దరమ ఒకే స్థలములో ఉద్యోగాలు చేస్తూ క్రీస్తు సేవలో సాగిపోవాలని మా ఆకాంక్ష. దేవుని మహిమార్థము మా జీవితాలు సాక్ష్యార్థముగా నిలవాలని మా నిరంతరము ప్రార్థన చేస్తున్నాము. నా సాక్షము యువతీ యువకులకు మేలుకొలుపు కావాలనియు జీవిత భాగస్వామిని నిర్ణయించుకొనుటలో దేవుని సంపూర్ణ చిత్తముకై ప్రార్థించి కనిపెట్టాలని నా హెచ్చరిక.

1. ప్రార్థన సెల్‌వారు ప్రార్థించగా యిద్దరికీ ఒకే స్థలము న్యూజెర్సీలో ఉద్యోగం లభించింది. 2. రెండవదిగా బిడ్డకై ప్రార్థించగా గర్భఫలం పొందాను. బాబు పుట్టాడు. దేవునికే స్తుతి. మా స్వకీయుల రక్షణకై ప్రార్థించండి.

ఎందుకో నన్నింతగా నీవు ప్రేమించితివో దేవా – అందుకో నా దీనస్తుతి పాత్ర హల్లెలూయా యేసయ్య.

# 5.మార్పులేని సంపూర్ణ పరిశుద్ధుడైన క్రీస్తు  నా రక్షకుడు

**నీలవేణి, హైదరాబాదు.**

**(తండ్రి) ఫిలోమోను (సుబ్బారావు)**

**ఫిలోమోను 1:11.**



**"అతడు మునుపు నిష్ప్రయోజనమైనవాడే కాని, యిప్పుడు నీకును నాకును ప్రయోజనకరమైన వాడాయెను"**

నేను సుబ్బారావుగారి ఏకైక కుమార్తె నీలవేణిని. మా నాన్నగారి జీవితాన్ని, వారి అద్భుత రక్షణ సాక్ష్యాన్ని, అవిరామంగా దైవసేవ చేసి మరణించిననూ దివ్యంగా కొనసాగే ఆరని జ్యోతిగానున్న వారి సేవగూర్చి వ్రాయు ధన్యత ప్రభువు నాకిచ్చారు. దేవునికే స్తుతి.

మా నాన్నగారి అసలుపేరు ఈడ్పుగంటి సుబ్బారావు గారు. వారి బాల్యమంతా పశ్చిమగోదావరి జిల్లాలో 1914 సంవత్సరములో కుగ్రామమైన బ్రాహ్మణ గూడెంలో జన్మించారు. హిందూ సాంప్రదాయాలలో పూజలలో పెంచిన తల్లిదండ్రుల పేర్లు ఈడ్పుగంటి చెంచయ్యగారు, అచ్చమ్మగారు. నా అమ్మపేరు మునుకాంతమ్మగారు. సుబ్బారావు గారు 20వ ఏట వివాహమాడారు. వారికి 7 సంవత్సర వివాహ జీవితంలో నేను జన్మించాను. బాల్యం నుండి యజ్ఞాలు, హోమాలు జరిపిస్తూ పాపపరిహారాలు, పూజలు, ఉపదేశాలు, తిరుపతి యాత్రలు చేసి బహు భక్తితో జీవించేవారు 1944లో మునికాంతమ్మ చనిపోగా నా మేనత్త పెంపకంలో పెరిగాను. ఆ నెలలలోనే ఆమె కూడా చనిపోయింది. సరిగ్గా మా నాన్నకు ఆదరణ లేని రీతిగా భార్యా చెల్లెలు యిద్దరినీ పోగొట్టుకోగా మా నానమ్మ తన బాధ్యతగా అందరిని కనిపెట్టి చూచింది. మా నానమ్మ నిరాశతో దిగులు, దుఃఖంతో నున్న రోజుల్లో యిరుగు పొరుగు వారు ఆదరించేవారు. ప్రభువు గూర్చి సువార్త ప్రకటించే భక్తుల పాదాలు సుందరములే. క్రీస్తు ప్రేమ బలవంతం

చేయగా ఎన్నో సమయాల్లో ఎన్నో స్థలాల్లో శ్రమలు, హింస భరిస్తూ క్రీస్తు కొరకు సాక్ష్యమిచ్చే గొప్ప దైవసేవకులను దేవుడు సిద్ధపర్చగలరు.

ఆ కోవకు చెందిన అనామకురాలు, పెద్ద విద్యావంతురాలు కాకపోయినా యింటింటికి వెళ్ళి క్రీస్తే సజీవుడైన రక్షకుడు గుండె భారాన్ని భరించే సమర్థుడు కన్నీరు తుడిచే ఆప్యాయతగల ఏకైక ప్రభువు క్రీస్తేనని గారపాటి శేషమ్మగారు వారి బంధువైన నా తల్లిని ప్రభువు చెంతకు నడిపించింది. క్రీస్తును నమ్మిన విశ్వాసులు మా అమ్మకు ధైర్యము చెప్పి ఆదరించేవారు. మా అమ్మ విశ్వాసం మా నాన్న గుర్తించలేదు గానీ, మా నాన్న పరిస్థితి గమనించి, మా పొలంలో పనిచేసే కూలీ ఒకామె సుబ్బమ్మ మా యింటికి వచ్చి వరండాలో ఆలోచిస్తూ దుఃఖంతోనున్న మా నాన్న గారికి క్రీస్తు ప్రభుని గూర్చి తెల్పింది. “బాబూ, క్రీస్తు ప్రభుని నమ్ముకోండి. మీ సమస్యలన్నీ తీరిపోతాయి. గొప్ప దేవుడు ఆయనే” అని చెప్పినా, మా నాన్నకు చాలా కోపం వచ్చింది. “చూడమ్మా, మాకు ముక్కోటి దేవతలున్నారు. నాకేమీ నీతులు చెప్పనవసరము లేదు. ఇప్పుడు చెప్పితే చెప్పావుగానీ, మరొకసారి యీ బోధలు నాకు చెప్పవద్దు వెళ్లమ్మా” అన్నారు. “అయ్యా, మీకు కోపం వచ్చినా పర్వాలేదు గానీ, మమ్ములను ఎప్పటికైనా పాపంనుండి విడిపించి రక్షించగల సమర్థుడు యేసు క్రీస్తు ఒక్కడే” అని చెప్పి మౌనంగా వెళ్ళింది. మా నాన్న గారు మరింత అశాంతి పాలయ్యారు. సిద్ధయ్య, బ్రహ్మయ్య గారి మఠాలకు వెళ్ళసాగారు. అశాంతితో దేవుని కొరకు అన్వేషణ ఆరంభించారు. క్రీస్తుకు ఎంత దూరంగా ఒక వ్యక్తి వెళ్ళిననూ, అంతదూరమూ చివరకు తిరిగి వచ్చి చేరుటతప్పదు.

అపొ. 17:26,27 “దేవుడు ప్రతి జాతి మనుష్యులను సృజించి వారు ఒక వేళ దేవుని తడవులాడి కనుగొందురేమోనని తన్ను వెదకు నిమిత్తము నిర్ణయకాలమును వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాడు” దేవుని చిత్తంలో మా నాన్న గారికి దేవుడు కనుగొనే సమయము ఆసన్నమయింది. ఆ రోజుల్లో మా అత్త మరణము తర్వాత ఆస్తిలో గొడవలు ద్వారా కోర్టులో తీర్పుకు వచ్చింది. అబద్దాలు చెప్పినచో మా నాన్న గార్కి ఆస్తి చేకూరగలదని తెల్పారు. ప్లీడరు ఒత్తిడి చేయుటకారంభించారు. ఆ సమయంలో దైవభక్తి పాపభీతి, సంఘనీతి పాటించే మా నాన్నగారు వేదనకు గురయ్యారు. ఆ సమయంలో కూలీగా సలహాయిచ్చిన సుబ్బమ్మ మాటలు జ్ఞాపకము వచ్చాయి. “అయ్యా, పాపమునుండి

రక్షింపగల సమర్థుడు క్రీస్తే," అని చెప్పిన మాటలు మనస్సులో మెదిలాయి. మా నానమ్మక్రీస్తును నమ్మి ప్రార్థనలు చేయుట గమనించారు. అబద్ధము ద్వారా సొమ్ము పొందుటకు మనస్కరించలేదు. మోక్షప్రాప్తి లభించదన్న పాపభీతి వెంటాడింది. కోర్టు వాయిదాకు ఏలూరు వెళ్లవలసి ఉండగా రేపు కోర్టులో వాయిదా వుందన్న సమయములో హృదయభారంతో తన నోటికి వచ్చిన మాటలతో తెలిసి తెలియని అయోమయస్థితిలో ప్రార్థన చేసికున్నారు.

"యేసు ప్రభువా, నీవు క్రైస్తవుల దేవుడవో తెల్లదొరల దేవుడవో నాకు సరిగా తెలియదు. ఇన్నాళ్ళ వరకూ ఎన్నో విగ్రహాలను, దేవుళ్లను పూజించాను. నేను రేపు చెప్పు అబద్ధాలనుండి తప్పించుట ఎవరి వశములో లేదు. నన్ను విడిపించగలవారెవరూ లేరు. నీవు ఒక్కడివే పాపమునుండి విడిపించి రక్షించగలసమర్థువని సుబ్బమ్మ కూలీస్త్రీ తెల్పింది. నీవే నన్ను రక్షించాలయ్యా" అని ప్రార్థించాడు. అద్భుతాలు చేయు ప్రభువు దీన ప్రార్థన ఆలకించి ఆ తర్వాత రోజు కోర్టులో తీర్పు నాన్న గారి పక్షంగా విజయాన్ని చేకూర్చింది. క్రీస్తు ప్రభువే యీ జవాబిచ్చారని చాలా సంతోషిస్తూ యిల్లు చేరారు. ఆ తర్వాత అకస్మాత్తుగా ప్రక్కలో విపరీతమైన నొప్పి ఆరంభయింది. మా నానమ్మకు క్రీస్తు ప్రభువుపై విశ్వాసముండుటచే దైవజనులు, విశ్వాసులు మా యింటికి రాకపోకలు జరిగిస్తూ ప్రార్థిస్తూ మా నానమ్మ గార్కి భక్తిలో నడిపించు అలవాటు చొప్పున ముత్యంగారు అనే పేరుగల దైవజనులు సువార్త తెల్పి, స్వస్థపర్చు క్రీస్తే స్వయంగా కలలు దర్శనాలు వాక్యం ద్వారా మాట్లాడే సజీవుడని తెల్పి స్వస్థతకై ప్రార్థించారు. అదే రాత్రి మా నాన్నకు ప్రభువు రెండు దర్శనములు చూపించి విశ్వాస జీవితానికి పునాదిగా ఆయన క్రైస్తవ విశ్వాసిగా స్థిరపర్చుటకు ఆరంభించారు.

**దర్శనములు ద్వారా విశ్వాసము :-**

మా నాన్నగారికి దర్శనములో కన్పించింది ఒక భవనమునకు పదిమెట్లున్నాయి. చివరి మెట్టువద్ద నుండి స్పష్టమైన స్వరము విన్పిస్తుంది. "ఈ పదిమెట్లు ఎక్కినవారికే పరలోకబాగ్యము రెండవ దర్శనములో మినపగారెలు మధ్య రంధ్రముంటుంది కదా! ఆ రంధ్రముల గుండా ఒక దారము గ్రుచ్చబడి ఉంది. ఆ దారము చివరి నుండి కూడ ఒక స్వరం విన్పించింది. దీనిలో గుండా ప్రవేశించు వారికే పరలోక రాజ్యము. మా

నాన్న గరికి యీ వివరాలేమీ అర్థము కానందున, క్రీస్తు విశ్వాసులు వారిని దర్శించినప్పుడు యీ దర్శన భావమేమని అడిగారు. ప్రభువు యిచ్చిన వివేచనా వరము కల్గి ప్రార్థించి, మా నాన్నగారికి ఆత్మీయంగా హెచ్చరికలందరించారు. అయ్యా, సుబ్బారావుగారూ, బైబీలు గ్రంథములో పాటించవలసిన పది ఆజ్ఞలు దేవుడు మోషే అనే భక్తుని ద్వారా ఇశ్రాయేలీయులకిచ్చారు. అవి క్రైస్తవులంతా పాటించాలి. నేను తప్ప వేరే దేవుడు లేడు విగ్రహారాధన పాపమని చెప్పారు. మీరే చదివి తెలిసికోవాలి. పాతనిబంధనలో ఐదు కాండాలతో ఆరంభమగును బైబీలులో ఆదికాండములో సృష్టి గూర్చి చెప్పారు. నిర్గమా కాండము 20వ అధ్యాయములో ఆజ్ఞల వివరాలు చదవండి. క్రొత్తనిబంధన క్రీస్తు గూర్చిన సువార్త వివరాల్లో యిరుకు మార్గము క్రైస్తవ జీవిత గమనమని తెల్పారు. యీ రెండు సత్యాలు ఆచరించుట ద్వారా పరలోకరాజ్యం సంప్రాప్తముకాగలదని ప్రభువే మాకు దర్శనముల ద్వారా నేర్పించుచున్నారని తెల్పారు. ఆ సందేశము విన్న తర్వాత మా నాన్న గారిలో పాపములకొరకైన పశ్చాత్తాపము కల్గింది. బహుదుఃఖముతో ప్రార్థించారు. ఆయన వేదనంతా తీరిపోగా రక్షణ స్థిరత కల్గి, ఆనందంగా క్రీస్తు తనలో భారమంతా తీసివేసారనియు, క్రీస్తే సమస్యలు తీర్చి పరలోకమునకు అర్హులుగా మార్చి జీవితాన్ని నడిపించగలరని విశ్వసించి, ఆ రోజునుండి విగ్రహపూజలు మానివేసి క్రీస్తును వెంబడించుటకు నిర్ణయించుకున్నారు. మా నానమ్మగారు చాలా ఆనందించారు. ప్రార్థన, వాక్యము, క్రైస్తవ సహవాసంలో క్రమంగా మా నాన్న ఎదుగుట కారంభించారు. దేవుని చిత్తములో జీవించుటకు నిర్ణయించిన నాటినుండి దేవుడే స్వయంగా ఆయనను నడపించుట ఆశ్చర్యము కల్గించింది.

మా స్వగ్రామము బ్రాహ్మణ గూడెంలో ఒక రాత్రి ఆయన నిద్రించుచున్నప్పుడు ప్రభువు దర్శనమిచ్చి ఆయనకు ఒక స్థలము మహమద్దీయులు నివసించే ప్రాంతం చూపించి "నీవు యీ స్థలంలో నిడదవోలులో నివసిస్తూ నాకు సాక్షిగా జీవిస్తే ఏడంతలుగా దీవించబడతావు" దేవుని మాటను అక్షరాలా పాటిస్తూ వెంటనే మా నాన్న ఆయన తల్లి తమ్ముడు కుటుంబముతో వచ్చి 1000 గజాల స్థములో స్వగృహాన్ని నిర్మించుకున్నారు. అక్కడనె స్థిరపడ్డారు. మరొక పర్యాయము మా నాన్న గారికి ఆరోగ్యపరంగా గొప్ప శ్రమశోధన ఎదురైంది. ప్రక్కలో నొప్పి ఆరంభమై క్షయవ్యాధిగా ముదిరిపోయి ప్రాణాపాయము ఎదుర్కున్నారు. డాక్టరు బివి ఎల్.ఎన్. రాజుగారు చికిత్సలో ఎక్సెరేలు

తీయించారు. రెండు ఊపిరితిత్తులు పూర్తిగా పాడయ్యాయని తెలిపారు. మా నానమ్మ ప్రభువును గాఢంగా విశ్వాసముంచిన విశ్వాసిగా సమర్పణ ప్రార్థన చేసారు.

"యేసు ప్రభువా, నా కుమారుడు సుబ్బారావును నీవు బ్రతికిస్తే మీ సేవకొరకై సంపూర్ణంగా సమర్పిస్తాను." యీ ప్రార్థన చివరికు నెరవేరింది. మా నాన్న గారు కూడా తన వంతు ప్రార్థించారు. "ప్రభువా, నీ మాట చొప్పున బ్రాహ్మణగూడెం నుండి నీవే అబ్రహాముతో యిచ్చిన వాగ్దానమిచ్చి నిడదవోలులో స్థిరపడమని తెల్పగా మేము వచ్చాము. మాకు శాపమగునని బంధువులు నిందించారు. వీరి ముందు వీరి ఆటంకపర్చగా నీ మాటను ఆశ్రయించిన మేము ఈ శ్రమలో కృంగిపోతే నీ నామము దూషింపబడుతుంది. నా మరణం ద్వారా నీ కవమానము రాదు. నన్ను రక్షించి నీ సేవకై వాడుకోండి ప్రభూ, ఆమెన్" అని ప్రార్థించిన మా నాన్న దీన ప్రార్థన దేవుడు ఆలకించారు. మా నానమ్మ "డాక్టరుగారిని ఆశ్రయించి "డాక్టరుగారండీ, దేవుడిని ఆశ్రయించిన మేము ప్రార్థించుకొన్నాము. ఆ దేవుడే మాకు జ్ఞానమిస్తాడు. మీరు అవిశ్వాసం లేకుండా వైద్యం కొనసాగించండి. దేవునిపై భారం వేసేసామండి" అన్నారు. మేము ప్రాధేయపడి వైద్యం చేయమని అడిగిన డాక్టరు కమ్యూనిష్టుగా నున్నాను. ప్రతి రోజు మా నాన్న గారి పడక వద్దకు వచ్చి ప్రార్థించే దైవజనులు పట్టుదలగా ప్రేమించి ప్రార్థించుట ఎందరో గమనిస్తూ ఉండేవారు. ప్రభువు మా నాన్నగారి పక్షంగా మంచి వాగ్ధానమిచ్చారు.

పరమ 8:14. "నా ప్రియుడా త్వరపడుము లఘువైన యిఱ్ఱివలె ఉండుము. గంధవర్ణవృక్ష పర్వతముల మీద గంతలు వేయులేడి పిల్లవలె ఉండుము" మా నాన్న గార్కి ప్రభువు దయవల్ల అద్భుతంగా స్వస్థత లభించింది. సరిగ్గ 5నెలలులో సంపూర్ణ ఆరోగ్యంతో యిల్లు చేరారు.

1953వ సంవత్సరంలో భక్తసింగు గారు మా ప్రాంతంలో ప్రార్థనా సమావేశం జరిగించారు. గొప్ప దైవజనుని మాటలు ఎంతో ఆత్మీయ మేలు కల్గించాయి. ఇక చివరి రోజు ప్రసంగంలో సూటిగా మా నాన్నగారి హృదయాన్ని తాకిన ప్రసంగం ద్వారా సంపూర్ణ సమర్పణతో బాప్తీస్మము అవశ్యకత గ్రహించుట ద్వారా బాప్తీస్మం తీసికున్నారు.

ఆ దైవజనునిని మాట ఏదనగా “సంపూర్ణ సమర్పణ లేని వ్యక్తుల హృదయాలు దేవుని కయిష్టులు వారి కానుకలు దేవుడు స్వీకరించదు.” బాప్తీస్మము తర్వాత పరమానంద భరితులై సేవలో కొనసాగుటకు ముందు దైవవాగ్ధానాన్ని గ్రహించి బలపడ్డారు.

యెషయా 41:9,10. “భూదిగంతములనుండి నేను పట్టుకొని దాని కొనలనుండి పిలుచుకొనువాడా, నీవు నా దాసుడవనియు, నేను నిన్ను ఉపేక్షింపక యేర్పరచుకొంటిననియు నేను నీతో చెప్పియున్నాను. నీకు తోడైయున్నాను. దిగులుపడకుము, నేను నిన్ను బలపరచెదను నీకు సహాయము చేయువాడను నేనే నీతియను నా దక్షణ హస్తముతో నిన్ను ఆదుకొందును.

సుబ్బారావు గారిగానున్న మా నాన్న పేరు ఫిలేమోనుగా క్రొత్తపేరు పెట్టగా అదే పేరుతో ఆయన సేవ ఆరంభించారు. 1960 వ సంవత్సరము మొదట మార్టిన్‌గారనే విశ్వాసి సహకారంతో రాజమండ్రిలో పరిచయం చేస్తూ నమ్మకంగా పనిచేయుటకు సాక్ష్యము చెప్పుచు సువార్త బోధించసాగారు. ఆయా సమయాల్లో భక్తసింగ్‌గారిని ఆహ్వానిస్తూ నిడదవోలులో ఉజ్జీవ కూడికలు నిర్వహించేవారు.

1964 వ సంవత్సరములో శెట్టిపేట అనే గ్రామంలో మీటింగ్స్ ఏర్పాటు చేయగా టైసన్ అనే భక్తుని సందేశం మానాన్నగారిని బలంగా తాకింది. అబ్రహాము విగ్రహారాధికుడైనను దేవుని పిలుపునకు విధేయత చూపించాడు. అదే పిలుపు మా నాన్నగారితో ప్రభువు చెప్పినట్లుగా నమ్మారు. కట్టువస్త్రములలో 12రూ అద్దెతో ఒక యిల్లు ప్రత్యేకించి సేవచేయుట కారంభించారు. ప్రార్థనా కూటములు జరిగించుచు జయకరమైన సేవలో కొనసాగారు. నా వివాహము క్రైస్తవునితో చేయదలచినప్పుడు బంధువులంతా ఆశ్చర్యపడ్డారు. మా కులంలో క్రీస్తును నమ్మినవారిని వెదకవచ్చు కదా అన్నారు. కానీ దైవజనునికి కులబేధములేదని దేవుడు చూపించిన వ్యక్తితో వివాహము ఉత్తమముని ఎంచారు. 1966వ సంవత్సరము కెనరాబ్యాంకులో ఉద్యోగిగానున్న జాన్ కృష్ణఫర్ గారితో నా వివాహము నిర్ణయిచ్చి భక్తసింగుగారి ఆధ్వర్యములో వివాహము జరిగించారు. ఆ రోజుల్లో మా నాన్న గారి వద్ద ఏమీసొమ్ములేదు. దేవుని ప్రేమచే ప్రేరేపించబడిన విశ్వాసుల సహకారంతో 2వేల మందికి వివాహవిందుకు సరిపడు వనరులన్ని ప్రభువే సమకూర్చగా దేవుని మహిమపర్చాము.

నా వివాహము తర్వాత మా నాన్నగారిని హైదరాబాదులో భక్తసింగుగారితో పరిచర్య చేయుటకు ఆహ్వానించారు. కానీ హిందువులంతా క్రైస్తవుని అల్లుడిగా చేసాడు. కులాంతర వివాహం వల్ల అవమానం భరించలేక స్థలం మార్చారని భ్రమపడి వెళుట్లకు నిరాకరించారు. చివరకు నిడదవోలులోనే స్థిరపడి ప్రభువు సేవను కొనసాగించారు. 1968 సంవత్సరములో టౌన్‌హాలు వద్ద ప్రభువు బయలుపర్చిన దర్శనమును బట్టి మహమ్మద్దీయుల స్థలమును దేవుడు మందిరమును నిర్మించుటకు కృపనిచ్చారు. ప్రతి అవసరములో ప్రభుని చిత్తప్రకారము ఆయనపై ఆధారపడి రోజూ కూలీ ఖర్చులకు అవసరమగు వస్తువుల కొనుగోనందు దేవుడే సమకూర్చారు. ఎందరో విశ్వాసుల ప్రోత్సాహము సహకారంతో మందిరము నిర్మించబడినది.

1977 సంవత్సరము డిసెంబరు 24వ తేదీ ఆలయ ప్రతిష్ఠ అతివైభవముగా జరిగింది. ఆ మందిరానికి బెత్లెహేము ప్రార్థనామందిరమని పేరు పెట్టారు. ఆ ప్రాంతంలో అనేక అన్యుల కుటుంబాలు క్రీస్తును రక్షకునిగా స్వీకరించారు. చుట్టుప్రక్క ప్రాంతాలలో కూడా సేవ ఆరంభించారు. క్రీస్తు విశ్వాసులంతా ప్రార్థన, వాక్యము సహవాసంలో పరిశుద్ధాత్మ నడిపింపుతో ఆది క్రైస్తవులవలె ఆత్మతో నింపబడుచున్నారు. దేవుడే ఆయన చిత్త ప్రకారము చెప్పి నిర్మించి నడిపించుటవల్ల అందరూ దేవునిలో ఆనందించి దేవుని ఘనపర్చుచున్నారు. మా నాన్నగారైన ఫిలేమోను గారు పట్టుదలలో ప్రభుపాదాల దగ్గర పోరాడి యాకోబు వలె విజయాల్ని చవిచూచిన వ్యక్తిగా ఎన్నో ఆత్మలను సంపాదించారు. వారికి వైద్యం చేసిన డాక్టరుగారు కమ్యూనిష్టుగా నుండగా వ్యాధితో బాధపడుచున్నారని తెలిసికొని వారిని ప్రభువును అంగీకరించాలని, దేవునికి వ్యతిరేఖంగా ఆలోచించుటతప్పుగా ఉత్తరము ద్వారా తెలియపర్చి హెచ్చరించారు. ప్రభువు ఆత్మ పని జరిగి డాక్టరు రక్షింపబడి బాప్తీస్మం పొంది ఆత్మలో బలపడ్డారు. ఆ తర్వాత ప్రభువునందు నిద్రించారు. మానాన్నగారు తన పరిచర్య గూర్చి సాక్ష్యము వ్రాయాలని ఎప్పుడూ ఆశించేవారు సత్యము యధార్ధత గూర్చి వివరిస్తూ కీర్తనలు 112 ఆధారంగా బోధిస్తూ జీవించారు. నా జీవితాన్ని క్రైస్తవ వ్యక్తికి వివాహము నిర్ణయించి ధైర్యంగా విశ్వాసంలోనిలబడ్డారు. నాకు ప్రభువు 5మంది కుమార్తెలను యిచ్చారు. అందరూ అమ్మాయిలేనన్న నిరుత్సాహం నాకెన్నడూ రాలేదు. నా భర్త ఉద్యోగరీత్యా అనేక ఊర్లు తిరగవలసి వచ్చింది. నేను నా భర్త క్రైస్తవ విశ్వాసాన్ని వదలుకోలేదు. మంచి భక్తితో గడిపాము.

నా భర్త మెదక్ జిల్లా వాస్తవ్యులయినను 1966లో కలకత్తా వెళ్ళాము, జంషడ్‌పూరు ఆ గ్రామంలో ఉద్యోగం కోసం తిరిగాము 1976లో చివరిగా హైదరాబాదు చేరాము. మా నాన్న సేవలో వున్నప్పుడు పూర్తిగా వృద్ధుడై 93 సంవత్సరముల వయస్సులో 2003 వ సంవత్సరములో ప్రభువునందు నిద్రించారు. సేవ కొనసాగించాలని ప్రోత్సహించారు. నా రెండవ కుమార్తె ఉషా అమెరికాలో స్థిపడుట దేవుని చిత్తమయింది. నేను అమెరికా దర్శించే భాగ్యం కల్గింది. నా బిడ్డలను క్రైస్తవ కుటుంబాలలోని వ్యక్తులతో వివాహం జరిపించాను. నా భర్తగారు 2004లో ప్రభువు చెంతకు చేరారు. నాల్గవబిడ్డ జోయ్ లెక్చరరుగా సేవచేస్తూ ఎందరో యవ్వనస్తులను ప్రభువు చెంతకు నడిపించే ధన్యత పొందింది. సాక్ష్యాలసేకరణ చేయు గ్రేస్‌విజయ సోదరిని అమెరికాలో దర్శించి ఆనందించాను. ఆమె సోదరి కృపకుమార్తెలు వాణి దీప యిద్దరూ నా కుమార్తె ద్వారా ఆత్మీయంగా బలపడినవారని ధైర్యంగా సాక్ష్యమిస్తాను. నా కుమార్తె అవివాహితగా ఉ ంటూ తాతగారి సేవను స్వీకరించి ప్రభువు పిలుపు మేరకు నిడదవోలు సంఘపెద్దల సహకారంలో తాతగారైన ఫిలేమోనుగారి పరిచర్యను నిర్విఘ్నంగా కొనసాగించుట గొప్ప ధన్యతగా భావిస్తున్నాను.

ఆమె చుట్టు ప్రక్కలున్న చిన్న గ్రామాలలో మంచిసేవ చేయగల్గుచున్నది. నమ్మకమైన సేవ, శక్తిగల సేవలో దేవుడే చేయిపట్టి నడిపిస్తున్నారు. ప్రస్తుతము సంఘసభ్యుల సంఖ్య పెరుగుటచే విశాలమైన మందిరము నిర్మాణమునకై పూనుకొని నా బిడ్డ జోయ్ ధైర్యంగా సేవలో లీనమయింది. నా తండ్రిలో దేవుడు తెచ్చిన మార్పు గణనీయమైన అద్భుతమైన సేవ ద్వారా నేక ఆత్మల రక్షణాభారముగా నాకుమార్తె నిర్వహించుచున్నది. అనేక మిషనరీల జీవిత వివరాలు సేకరించి పుస్తకము ముద్రించింది. నా తండ్రిని దర్శనము ద్వారా దేవుడే పిలిచి బలపరచి స్థిరమైన సంఘసేవనిచ్చిన అద్భుత పరిచర్యను నేను అనేకులకు తెలియపర్చుటకై ఆశించి యీ సాక్ష్యాన్ని మీకందిస్తున్నాను. దేవునికే సదా ఘనత మహిమ చెల్లునుగాక ఆమేన్ హల్లెలూయ.

# 6.నన్నెంచుకున్నావు యేసూ నా జీవితము నీ కోసమే

**రాజా (Raja) సినిమా యాక్టరు.**



**యిర్మీయా 29:11**

**"నేను మిమ్ములనుద్దేశించిన సంగతులు నేనెరుగుదును. రాబోయే కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లు అవి సమాదానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు."**

**బాల్యము :-**

దేవునికి స్తోత్రము. నా పేరు రాజా. క్రైస్తవ విశ్వాసంతో ఏబెల్‌గా వ్యవహరించగా నిజమైన దేవుని ప్రేమజ్వాల నన్ను తాకింది. బాల్యంలో నా తల్లిదండ్రులు వింతైన కలయికగా తండ్రి, హిందువుగా బ్రాహ్మణునిగా నుండగా అనుకోని రీతిగా బ్రిటిష్ వనితను వివాహమాడారు. వీరి గతాన్ని బట్టి క్రైస్తవులకు హిందువులకుగల అలవాట్లు తేడాలు క్షుణ్ణంగా గ్రహించగల్గాను. క్రైస్తవులలో నున్న క్షమ, ప్రేమ, దయ, నిరీక్షణ, యీ వివరాలేమీ నాకు తెలియదు. క్రీస్తును నేను నా స్వంతరక్షకునిగా స్వీకరించి నేను క్రైస్తవుడనయ్యాను ఈ విలువలన్నీ తెలిసికోగల్గాను. నా తల్లి నా తండ్రిని ఎన్నుకొనుటలో దేవుని సంప్రతించలేకపోయిందని నా అభిప్రాయము అందుకే మనము ముఖ్యమైన నిర్ణయాలు చేయుటకు తప్పక మన సృష్టి కర్తను సంప్రతించాలి. సరియైన వ్యక్తులను కలవాలి అడగాలి ప్రార్థించాలి. దేవుడెన్నడూ తనపై ఆధారపడు వారి అవసరాలు తీర్చుటకు ఎల్లవేళలా సంసిద్ధంగా వుంటారని నమ్మాలి. మా అమ్మ నిర్ణయము వల్ల ప్రతిఫలంగా చాలా శ్రమ అనుభవించింది. చాలా దీనస్థితి, అవమానము, నొప్పి, బాధ ఎదుర్కోగల్గింది. మేము వారితో చాలా కొద్దికాలమే గడిపాము. మా నాన్న చాలా వ్యర్ధ వ్యసనాలకు బానిసగా త్రాగుడు, తిరుగుబోతు తనముతో చాలా హీనస్థితికి చేరాడు. వేరేస్త్రీలతో అక్రమ సంబంధాలేర్పరచుకొని అమ్మముందే ఆమెను అవమానపర్చుట చాలా దుఃఖంకల్గించగా "ప్రభువా, నేను నిన్ను ఎందుకని ఆశ్రయించి ప్రార్థించలేదు?" అని రోదించేది. ఈ మానసిక వేదనల ఫలితంగా కేన్సరు వ్యాధి తోడయింది కిమో, రేడియేషన్ వల్ల బాధలు అధికమయ్యాయి. ఆమె శ్రమపడుట చూచి మేము ముగ్గరము దుఃఖించేవారము.

నాకు యిద్దరు సోదరీమణులున్నారు. నేనొక్కడినే మగవాడిని గనుక నా ఆలోచనలు చాలా ప్రత్యేకంగా ఉండేవి.

నా ఆలోచన ప్రకారము మన నిర్ణయాలు అతి జాగ్రత్తగా చేసికోవాలని నిర్ణయించుకున్నాను. తల్లి ఒడిలో ఆనందంగా గడపవలసిన నేను నా బాల్యంలో అనగా 5 సంవత్సరాల వయస్సులో నా తల్లిని కోల్పోయాను. తల్లి ప్రేమ కావాలని తపించాను. ఎందుకో దేవుని ప్రేమ తల్లిదండ్రుల ప్రేమను మర్చిపోజేయగలదని అనుభవం ద్వారా గ్రహించాను. మా నాన్నగారు విశాఖపట్నం వాస్తవ్యులు వారికి తోబుట్టువులుండేవారు. మా సోదరీలు నేను ముగ్గురము ఒంటరిగా మిగిలాము. ఎందుకనగా మమ్ములను వదలి మానాన్న గల్ఫ్ దేశము చేరాడు. మస్కట్ ప్రాంతంలో మా నాన్న ఉద్యోగం చేయాలని చెప్పాడు. మమ్ములను ఆయన తోబుట్టువుల వద్ద వుంచాడు. బంధువులేనాడూ స్వంతవారని చెప్పలేము. ఎవరి పిల్లలు వారికే ముద్దు. వారికి యిష్టము. మా బంధువులు వారి స్వంత పిల్లలను అతిగారాబంగా చూస్తూ, మమ్ములను పరాయిగా వసతి చూపినను ప్రేమ చూపలేదు. వారి నిరాదరణ వల్ల మేము అనాధలమేనని గుండెల్లో బోలెడు బెంగతో మా బాల్యం ఆనందంగా మంచి ప్రేమించే తల్లిదండ్రులతో సర్వ సుఖాలతో అవసరాలు తీరగా కేరింతలతో ఆడుకొనే వయస్సులో దుఃఖంతో గడిపేసాము. దయచూపే వారు ప్రేమ కనపర్చేవారే కరువయ్యారు. మా నాన్న మా దగ్గరకు వస్తే కనీసము అమ్మలేకపోయినా నా అనేనాన్న ఉంటారని ఆశించగా ఎంతో ఆతృతతో ఉత్సాహంతో ఎదురు చూచిన మాకు నిరాశ మిగిలింది. రోజూ త్రాగివచ్చి బాధించి కొట్టి తిట్టేవాడు. ఎందుకీరీతిగా ప్రవర్తిస్తున్నాడో మాకేమీ అర్థం కాలేదు. కొన్నిసార్లు తప్ప త్రాగి రోడ్డుమీద పడివుండేవాడు. మేము ఏడుస్తుంటే చూచేవారంతా నవ్వేవారు. కనీసము మాట సహాయము కూడా చేయలేనివారిగా మిగిలారు.

## 2. అమ్మ నాన్నలను కోల్పోయాము :-

ఒక్క క్రైస్తవుడు కూడా మాకు సువార్త చెప్పుట గానీ, ఆదరణగా మా పరిస్థితిని బట్టి మంచిమాట పల్కుట గానీ, చర్చికి ఆహ్వానించుట గాని చేయలేదు సరికద చాలా విమర్శించేవారు. నాకారోజుల్లో 13 సంవత్సరాలున్నప్పుడే నాన్న కూడా మరణించారు. నాకే ఎందుకింత బాధకల్గాలి? ఎందుకీ శ్రమ సంభవించింది? యీ ప్రశ్నలతో గుండెల నిండా బెంగతో ఒంటరిగా ఏడ్చేవాడిని అందుకే చదువుచున్న మీకు నా సలహా చెప్పాలి.

తల్లిదండ్రులయితే మీ పిల్లలను ప్రేమతో చూడండి. బిడ్డలయితే మీరు తల్లిదండ్రులు బ్రతికివున్నందుకు, వారు మీకు అన్ని అవసరాలు తీర్చి ఆప్యాయతగల కుటుంబం, అనుబందం, అన్యోన్యతను, ప్రేమను కురిపిస్తున్నందుకు కృతజ్ఞత కల్గి యుండాలని వినయంగా మనవి చేస్తున్నాను. నా అనుభవం మీకు చెప్పాలన్న, నాకీ భావం కల్గించింది. మా నాన్న ఆఖరి నిమిషములో దొంగవలె క్రీస్తు వద్ద క్రీస్తు వద్ద క్షమ పొందాడో లేదో తెలియదు గానీ అమ్మవలె సమాధి చేయండి, కాల్చవద్దన్నాడు. మేము ఎవరి సహాయము కోరాలో తెలియని స్థితిలో చదువుకుంటున్న స్కూలు టీచరు జెనిఫర్ గారు అంత్యక్రియలు చేయుటలో సహాయపడ్డారు.

ఒక చర్చికి వెళ్ళి పాస్టరు గారిని ప్రాధేయపడగా, మీరే శాఖకు చెందినవారు? మతంలో శాఖలుంటాయని తెలియదా? ప్రొటస్టంటువారిలో, బాప్టిస్టు, సి.యస్.ఐ. లూథరన్ మొదలగు శాఖలు, అంతే కాదు రోమన్ కాథలిక్కులు కూడా శవాల్నిపూడ్చుతారు కదా! మాకివేమీ తెలియని అనుభవంలో చాలా చర్చివారిని కలిసి ఆదివారమగుటవల్ల తెరిచిన తలుపులన్నీ వెదకి వేసారాము. మేము డబ్బులిస్తామండి, "అంత్యక్రియలు జరిగంచండి" అంటూ అలమటించాము. శవాన్ని అంత్యక్రియలు చేయకుండా ఎక్కువసేపు ఉంచరాదన్నారు. పురోహితుడి సమీపించాడు. కాల్చుటకు సన్నాహాలు చేస్తానన్నాడు. నా తండ్రికోరినట్లు పూడ్చాలి గానీ బూడిదగా మార్చలేనని తలంచాను. ఎందుకో గుండలవిసేలాగా ఏడ్చి ప్రార్థించాను" దేవా, నా తండ్రిని దయతో క్షమించు నిన్ను తెలిసికోలేని అవివేకంలో చనిపోయాడు. నేను నిన్ను నమ్మాను. సహాయం చేయండి అని ప్రాధేయపడ్తూ ప్రార్థన చేసాను.

**3. క్రీస్తుప్రేమ నన్ను తాకింది :-**

యీ సమయంలో మా టీచరు జెనిఫర్ సహకారంతో ఏదోరీతిగా నాన్న కోరినట్లు పూడ్చుట జరిగించాము. ఆ తర్వాత మాకు ఏమీ నిరీక్షణ లేని ఒంటరివారమయ్యాము. మాకు పరిచయమైన పేతురు గారు, లిడియ గారు మాకు ఆదరణ నిచ్చి ప్రప్రథమంగా సువార్త నిందించారు. క్రీస్తు సువార్తమాకు జీవితానికి క్రొత్త అర్ధాన్నిచ్చింది. నాలో క్రొత్త జీవితం ఆరంభమయింది. నా వ్యర్ధ ఆలోచనలకన్నీ స్వస్థిచెప్పి క్రీస్తు నూతన మారుమనస్సుతో క్రొత్త ఉత్సాహంతో జీవితాన్ని ఆరంభించాను. నా 15వ ఏట క్రీస్తు ప్రేమను ప్రకటించుట కారంభించాను. యింటింటికీ వెళ్ళి పార్కులలో కూడా నాలో క్రీస్తు కల్గించిన క్రొత్త అనుభవాలను గూర్చి సాక్ష్యమిచ్చాను. చర్చికి వెళ్లుట కారంభించాను.

చిన్న ఉద్యోగము చేయాలని ఆరంభించాను. నాతోబట్టువులు ఆడవారిగా నున్నందున ఒంటరిగా జీవించడము అతి క్లిష్టంగా మారింది. ఉద్యోగాన్వేషణలో పురుషహంకారంతో మా అక్కల జీవితాన్ని నాశనం చేయాలని ప్రతి సందర్భంలో రాబందుల్లా నిలిచారు. యింటర్వ్యూలో ఉద్యోగము బదులు మా అక్కలను సార్ధ కోరికలకు ఉపయోగించుటకు యత్నించేవారు.

ఒక్క రాత్రి గడిపితే జీవితమంతా పోషిస్తానని మాట యిచ్చేవారు. వారి దుఃఖం చూస్తూ చాలా బాధపడేవాడిని మా అభిప్రాయంలో మనుష్యులంతా ఒక్కటే స్వార్ధపరులు. యితరులకు ప్రేమ పంచలేరు లోతైన భక్తి లేదు. ఆదరించేవారు లేరు యీ శోధనలు తట్టుకొనే ధైర్యము లేని వారమై నేను మా అక్కలు మరణించాలని నిర్ణయించుకున్నాము. ముగ్గురము కలిసి ఒకేసారి ఎండ్రిన్ పొలాలలో వాడే ఎరువు విషపూరితమని తెలిసి అంతా కలిసి త్రాగాము.

సృష్టికర్తయైన దేవుడు ప్రతి జీవితం పట్ల ఉద్దేశములు స్పష్టమైనవిగా వుంటాయని గ్రహించాను. మా జీవితాలను మా చేతులతో తీసికొని మరణించుట దేవుని చిత్తం కానందున ప్రమాద పరిస్థితులలో ఆస్పత్రి చేర్చినందున బ్రతికాము. గతంలో దేవుడిపై కొంచెము నమ్మకముంచినందున మరలా దేవుడు నన్ను జ్ఞాపకము చేసికొని యెహెజ్కేలు 16:6 దైవవాక్యం ద్వారా నాతో మాట్లాడారు. అయితే నేను నీ యొద్దకు వచ్చి రక్తములో పొర్లియున్న నీవు బ్రతుకుమని నీతో చెప్పితిని." ఎంత గొప్ప వాగ్ధానము!

**4. క్రీస్తుతో క్రొత్త జీవితము :-**

దేవుడు నా జీవితాన్ని మరొక రీతిగా మార్చాలని ఆశించి బ్రతికించారని నమ్మాను. అది మంచి జీవితంగా నుంటుందని నిరీక్షణ కల్గింది. ఆస్పత్రి బిల్లు చెల్లించి ముగ్గురము ఇల్లు చేరాము.

క్రీస్తు ప్రేమ ప్రభావితము చేయగా మరొక క్రైస్తవ కుటుంము మమ్ములను సంరక్షించి ఆదరించారు. మెల్లగా క్రొత్త ఉద్యోగాన్వేషణ ఆరంభించాను. ఒక జర్మన్ విమాన శాఖలో ఉద్యోగమునకు ప్రయత్నించాను. పాస్‌పోర్టు వచ్చింది. 3500 మంది ఆ ఉద్యోగానికి దరకాస్తులుపెట్టారు. వారిలో కేవలము నాలుగువందలమంది మాత్రమే ఎన్నుకోబడ్డారు. వారిలో నేను ఒకడిగా నుండుట దేవుని మహా కృపగా తలంచి మనస్సార స్తుతించాను.

దేవునికి మన జీవితాలను సంపూర్ణ సమర్పణ చేస్తే, అసాధ్యమైన వన్నీ సుసాధ్యము చేయగల సమర్ధుడు మన దేవుడే. జర్మనీ విమాన విభాగంలో 40, వేల జీతంతో ఉ ద్యోగము లభించింది. నా విశ్వాస జీవితంలో నేన్నెడూ వెనుదిరగలేదు. క్రీస్తే నా రక్షకుడు, ఆశ్రయ దుర్గము కేడెము, నేను నమ్మదగిన సహాయకుడు. బైబీలు వాక్యాలన్నీ నాకు గొప్ప గైడుగా నన్ను నడపించగా నా బాధ్యతలన్నీ అతి సమర్థవంతంగా నిర్వహించగల్గాను. నా అక్కయ్యల వివాహాలు జరిపించాను. మంచి ఉద్యోగిగా స్థిరపడ్డాను. మా ముగ్గురు జీవితాలలో దేవుడు చేస్తున్న అద్భుతమైన కార్యాలను బట్టి మమ్ములను గమనించినవారు ఆశ్చర్యపడి మేము నమ్మిన దేవుని శక్తిని తెలిసికొనగోరారు. కొందరైతే క్రీస్తును నమ్ముట నాకానందము కల్గించింది. అదే దేవుని ఆశ్చర్య శక్తి నన్ను విడువలేదు. యెషయా 43:1 నిన్ను విడువలను అన్న వాగ్ధానము నన్ను ఆదరించింది. నేను నిన్ను విమోచించియున్నాను. భయపడకుము పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను. నీవు నా సొత్తు. నేను నిజంగానే దేవుడు యిష్టపడిన ప్రియమైన బిడ్డను. నాకు తల్లి తండ్రి, స్నేహితుడు అన్నీ నా దేవుడే.

ఆ దేవుడు మాటలు చెప్పేవాడు మాత్రమే కాదు. క్రియారూపంగా ఆదరించి సంరక్షించువాడు. మనము దేవుడు వాక్యమైయున్నాడని వాక్యాన్ని నమ్మితే చాలు. గతములో నన్ను ఎంవరూ లక్ష్యపెట్టలేదు. విమర్శించారు. నిరాదరణ చూపారు. నేడు నన్ను ఎందరో ప్రేమచూపి గౌరవించగల్గుచున్నారు. లోకాన్ని, లోకంలో సంపదను, లోకమిచ్చే అనేక అనుభవాల్ని అందరూ ప్రేమించగలరు గానీ వాటిని సృష్టించిన సృష్టికర్తను స్మరించరెందుకని? నేను బాల్యం నుండి గ్రహించిన విలువైన జీవితపాఠాలు నాకు క్రీస్తు ప్రేమను బట్టి మీకు సందేశమిచ్చే ధన్యత కల్గించాయి. నేడు నా వలె అనాధలుగా జీవించే వారు, ప్రేమపొందని అభాగ్యులెందరో వున్నారు. చదవరులాంతా నా సాక్ష్యమును బట్టి గ్రహించవలసిన దేమనగా ప్రతి వ్యక్తిని దేవుడు తలాంతులతో నింపి వుపయోగించుకొనగలరు. యితరులకు చేయూతనివ్వాలని దేవుని ఆశయము. నేడు నేను యితరులకు దేవుని గూర్చి సువార్త చెప్పగల్గినట్లుగా, నాకు సువార్త చెప్పిన క్రైస్తవ విశ్వాసులు మా నాన్నకు కూడా క్రీస్తును పరియము చేసివున్నచో దౌర్భాగ్యపు ముగింపు బదులు పరలోకానికి ఆనందంగా చేరియుండేవారేకదా! యీ లోకంలో ఎందరో అనాధలు, ప్రేమపొందని అభాగ్యులు మన చుట్టూ వున్నారు. ఎందరో రోగులు నిరీక్షణ కోల్పోయి ఆస్పత్రిలో మిగిలియున్నారు. నీవు నేను వారికి కొంతైనా ఆదరణ

నివ్వగలమేమో ఆలోచించాలని నా ఆశయము. క్రీస్తు అనుచరులు కేవలము పామరులే కనీసం 12 మంది మాత్రమే ప్రపంచాన్ని తల్లక్రిందులు చేయగల సువార్త ప్రచారము చేయగల్గారు కదా! నేడు మిలియన్ల సంఖ్యకు మించి క్రైస్తవులుగా నున్నాము. కోతెంతో విస్తారము పనివారు కొద్దిమందియే. కొంతైనను పనిచేయాలని కర్తవ్యము గుర్తిస్తున్నామా. మనము క్రీస్తు కొరకు పొరుగువారి కొరకు ఏమి చేయగలమో ప్రశ్నించుకుందామా?

ఎందరో పిల్లలు, పెద్దలూ మరణించుట తప్పుటలేదు. వారు క్రీస్తును ఎరుగక పరలోకం చేరక నశిస్తున్నారని తలంచగలవా? నీవు డబ్బు వెచ్చించాలని నేను కోరుటలేదు గానీ కేవలము ప్రార్థనలే కావాలి. అవే సహాయపడతాయి. దేవుడు నిన్ను నన్నీలోకంలో అవకాశాలనిచ్చి తర్ఫీదు చేస్తున్నారు.

**5. క్రీస్తునుండి జారిపోయి తిరిగి లేచుట :-**

నేను తిరిగిన ప్రాంతాలలో లోకాశలకు లొంగి ఫిల్మ్ యిండస్ట్రీలో చేరిన తర్వాత క్రీస్తుకు వ్యతిరేకంగా జీవించవలసి వచ్చింది. నాకు వచ్చిన ఉద్యోగ అవకాశాలన్నీ సినిమా రంగంలోనే రాణించగల్గాను గానీ వ్యసనాలకు గురైపోయాను. మరలా 1యోహాను 1:9 కృపగల క్రీస్తు రక్తము ప్రతి పాపంనుండి పరిశుద్ధపర్చునని నమ్మాను. మరలా రక్షణానందము పునరుద్దీకరించుకోగల్గాను. నీతిమంతుడు పడిపోయినను తిరిగి లేస్తాడు. అంతమాత్రన మరలా తప్పుచేసి క్షమాపణ పొందగలమని క్రీస్తును చేరుట తప్పని తెలిసికోగల్గాను. అలా చేస్తే దేవునితో సస్సంబంధాలు కోల్పోతానని నమ్మాను.

2కొరింథి 6:2 యిదే అనుకూలసమయము రక్షణ దినము క్రొత్త జీవితము నూతన సృష్టిగా మారాను. నన్ను నా స్నేహితులంతా చిన్నచూపు చూస్తూ హేళన చేసారు. క్రీస్తు రక్తం ఆశ్రయిస్తే క్షమించనంత తేలికగా మనుష్యులు క్షమించలేరు. ప్రేమించలేరని తెలిసికున్నాను. నీ మార్పుచెందిన జీవితం గమనించుట ద్వారా యితరులు రక్షింపబడగలరు. అది నా మార్పు నాకు సాక్షమైయింది. మనలో క్రీస్తు ప్రేమను యితరులు చవిచూస్తారు. క్రీస్తు స్వరూపము మనలో తప్పక కన్పిస్తుంది. క్రీస్తు ప్రేమ మనలో నిలిచి వుంటుంది. నాకిప్పుడు ఏ సందేహాలు, పొరపాట్లు నేరభావన నాలోలేవు. నేడిప్పుడు పరమానందంతో జీవిస్తూ క్రీస్తుతో సహవాసం కల్గియున్నాను.

ఎందరో సమాజంలో అత్యాచారానికి గురై, చిరిగిన విస్తరిగా జీవితాలు అవ్యస్తంగా మిగులుచున్నాయి. అనాథ పిల్లలు చెత్తకాగితాలు ఏరుకుంటూ చింకిరిబట్టలతో

నీకెదురవుచుండుట తెలియదా? వారికై ఏం చేయగలవో ఆలోచించగలవా? నీ పాపము నిన్ను పట్టుకుంటుందని నమ్ము. దేవుని సముఖములో ఏదీ దాచలేవు. అది బహిరంగపర్చబడుతుంది. సినిమా ప్రపంచమునుండి ఏదైనా మంచిరాగలదా ఆనాడు కొరింథి సంఘము ఎట్లు జారత్వముతో నిండియున్నదో పౌలు తెల్పినట్లు నేటి ప్రపంచమున్నది.

నేనిప్పుడు దేవుని బిడ్డగా నిలిచాను. సైతాను యవ్వనస్తులను విశ్వాస జీవితము నుండి చెదరగొట్టుటకు విశ్వప్రయత్నం చేస్తున్నాడు. చాలా బిజీగా వుంటున్నాడు. క్రీస్తును ప్రేమించుటకు ఆయన ఆజ్ఞలను పాటిస్తూ ఉప్పుగా, వెలుగుగా నుండుటకు సిద్ధపడాలి. వినువారుగా మాత్రమేగాక క్రియాచరణలో కనపర్చుటకు జాగ్రత్తపడాలి. దైవవాక్యము రెండంచులుగల ఖడ్గము. నా దీన ప్రార్థన ఫలితంగా యిటీవల మంచి భార్య మౌనికను దేవుడిచ్చారు. ఆయనకై స్తుతివందనాలు. ఈ లోకము గతించినను వాక్యము నిలుస్తుంది. మనమీ స్థితిలో నున్నామంటే ప్రభుని మహా కృపయే. ప్రేమలేని అభాగ్యులకు చేయూతనియ్యండి. గుండె చెదరిన వారికి ఆదరణ ఆప్యాయతల నివ్వండి. మరింత దయతో నిన్నువలె నీ పొరుగువారిని ప్రేమించుటకు ప్రయత్నించండి. నా దీన ప్రార్థన యిదే. ప్రభువా, నేను చెప్పిన ఈ సాక్ష్యము మంచినేలను పడిన విత్తనమువలె నూటికి నూరుపాళ్ళు ఫలితాన్నివ్వండి. యవ్వనులు నీలో ఎదుగునట్లు కృపచూపండి. వారు చీకటినుండి వెలుగులోనికి ప్రవేశించునట్లు నడిపించండి. ఈ సమావేశాన్ని నిర్వహించుచున్న డేవిడ్ చిగురుపాటి అంకుల్ గారు పాటూరి జోషఫ్ అంకులుగార్లను దీవించి అనేక సదస్సులు యిటు వంటివి ఎందరో నిర్వహించి అనేకుల రక్షణకు సిద్ధపర్చుండి. నీ కొరకు గొప్ప కార్యాలు తలపెట్టి చేయగల సమర్థత అందరకు ప్రసాదించండి. నీ శాంతితో మమ్ములను నింపండి. మా జీవితంలో ఖాళీ పాత్రలను నీ కృపతో ప్రేమతో నింపండి. నీ వాక్యంతో సమృద్ధిగా జీవించు ధన్యతనీయండి ఆమేన్.

చివరిగా యువకులారా పిల్లలారా, దేవుని స్తుతించండి. జీవితములన్నీ ప్రభుకొరకై సమర్పించి స్తుతించుడి. హల్లెలూయా ఆమెన్.

# 7.కృప, ప్రేమ, కనికరము, క్షమగల క్రీస్తును కనుగొన్నాను

**సుజాత, అమెరికా, న్యూయార్క్.**



**అపో. 2:38.**

**"మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరము పొందుదురు."**

ప్రభువు కృపగల నామములో మీకు శుభవందనాలు. నా పేరు సుజాత. నేను నేడు అమెరికాలో న్యూయార్క్‌లో భర్త యిద్దరు బిడ్డలతో నివసిస్తూ ప్రభువు దీవెన వల్ల మంచి సహవాసంలో సాగిపోవుచున్నాను.

1. బాల్యము :- నా స్వగ్రామము ఆంధ్ర ప్రదేశ్‌లో కృష్ణాజిల్లాలో ఉయ్యూరు సమీపంలోగల భద్రరాజు పాలెం. పదవతరగి వరకు చదువుకొనసాగించి, డిగ్రీ మాత్రము విజయవాడలో స్టెల్లాకాలేజీలో చదివాను. మా నాన్న గారు పొలములో పంటతోపాటు రాజకీయాలు చూచుకొనేవారు. సంఘసేవలో పాల్గొని సోషల్‌వర్క్ చేస్తూ అందరికీ అందుబాటులో నుండేవారు. నాన్నపేరు సుబ్బారెడ్డిగారు అమ్మ సుబ్బమ్మ. నేను 11వ సంవత్సరములు వయస్సులోనుండగా మా నాన్న హత్య చేయబడ్డారు. అది దేవుడు ఒక ఉపాధ్యాయినిగా క్రైస్తవ విశ్వాసి ఆ వూరికి రావడంవల్ల మా అందరిలో క్రీస్తును గూర్చిన తలంపులు ఆరంభమయ్యాయి. ఆమెకు దర్శనంలో రాబోవు సంగతులను ప్రభువు తెల్పేవారు. గొప్ప ప్రార్థనాత్మగల వ్యక్తి. ఒక రాత్రి బావిలో ఒక రాయి పడిన శబ్దం విన్నారు. "యింటిపేరుతోసహా సుబ్బారెడ్డిగారి పేరు తెల్పి వారికి ఆపద ఉందని తెల్పారు. ఆ పేరు గల వ్యక్తి కొరకు దర్యాప్తు చేసినప్పుడు ఆమె యింటి యజమానిగారు ఆయన చాలా పలుకుబడిగల రాజకీయ వ్యక్తిని తెలిపారట. ఆమెకు చాల భయం కల్గి యీ దర్శన వివరాలన్నీ ఎవరితోనూ సంప్రతించలేదు. యీ లోగా మా నాన్న గారు అకస్మాత్తుగా హత్యచేయబడి మరణించగా ఆ క్రైస్తవ విశ్వాసి మా అమ్మను సమీపించి ఎలుగెత్తి ఏడ్చి దుఃఖించి క్షమాపణ అడిగారట. "అమ్మా, మీకు ముందుగా తెలుపలేదు.

నేను తెలిపినట్లయినా మరణము తప్పించబడునట్లు జాగ్రత్త వహించేవారేమోనని నాకు దిగులుగా ఉంది. అని చాల అప్యాయతతో ఆదరించి క్రీస్తు గూర్చి వివరించి ప్రార్థించారట. ఈ అనుభవంవల్ల క్రీస్తు దర్శనము ద్వారా భవిష్యత్తు తెలుపు గొప్ప దేవుడని అర్థం చేసికోగల్గాను.

నేను 1977వ సంవత్సరములో 7వ సంవత్సరముల వయస్సులోనున్నాను. ఎవరో క్రీస్తు గూర్చి చెప్పి క్రీస్తు మానవునిగా ఈలోకానికి వచ్చి మరణిచి తిరిగి లేచి పరలోకం వెళ్ళారు. రెండవసారి తిరిగివస్తారు. ఆయన వచ్చే సమయంలో ఎవరు దేవునితో సంసిద్ధంగా వుంటారో అనగా రక్షణానుభవం పొంది క్రీస్తు రక్తంను నమ్మిన వారు బాప్తీస్మము పొందాలి. వారు పరలోకంలో ఉంటారు. అట్టి అనుభవం లేనివారు భూమిమీద శ్రమలుంటాయి. అశాంతి మిగిలుతుంది. మరణించాక నరకము పాలగుదురు. అగ్ని ఆరదు. పురుగు చావదు. యీ వివరాలన్నీ నాకు భయం కల్గించేవి. నేను భయపడి ఏడ్చేదాన్ని. అప్పుడు అక్రైస్తవ స్నేహితులు నన్ను ఓదార్చి, యిప్పుడే కాదు చాలా సమయముంది. అందరూ దేవుని గూర్చి వినే అవకాశము లభిస్తుంది. యింట్లోనే వుండి వాక్యం ద్వారా జ్ఞానం కల్గివుంటారు. దేవుని మాటలు సత్యమైనవి. ఆకాశము భూమి గతించిపోతుంది గానీ పవిత్రగ్రంథమైన బైబిలులని మాటలు ఎన్నటికీ గతించవు. మీరే అనుభవం ద్వారా గ్రహిస్తారు. యీ మాటలన్నీ నాకు స్పష్టంగా నెరవేరాయి. నేనొక మంచి విశ్వాసిగా క్రీస్తుకు సాక్షిగా పరలోకం చేరగలనన్న నిరీక్షణలో నిలిచాను. నా గతంలో అనుభవాలన్నీ గ్రహిస్తే జగత్తు పునాదికి ముందు నన్ను దేవుడు ఏర్పరచుకొని రక్షణను దాచి నాకందించారు. దేవునికే సర్వదా స్తుతి మహిమకల్గాలి. నేను గతంలో 8 సంవత్సరాల వయస్సులో మా పల్లెటూరిరోడ్డు మీద ఎడ్లబండి క్రిందపడగా బండి చక్రము నా పొట్ట మీద నుండి జారింది. అందరూ నేను మరణించానని తలంచారు. నేను సజీవంగా నిలిచాను. దేవుడే రక్షించారు. నేను ఒక్కదాన్నే అమ్మాయిగా అన్నయ్య, తమ్ముడుతోబుట్టువులతో గారాంగా పెరిగాను.

**2. వివావహము – తల్లిగా అనుభవాలు**

నా విద్యాభ్యాసము చేయు సమయంలో క్రీస్తు బోధలువినే ధన్యత లభించింది. బి.ఎ. డిగ్రీ. ఆఖరు సంవత్సరములో విజయవాడ ఈనాడు ఆఫీసు సమీపంలో మరనాతా

ప్రార్థనా మందిరమునకు వెళ్ళాను. మా పెద్దమ్మ గారి అమ్మాయి యింట్లో పైన క్రైస్తవ విశ్వాసికి తోడుగా వెళ్లగా దైవజనులైన మోజెస్ చౌదరి గారి ప్రసంగం నా ధృఢంగా హృదయంలో నాటుకుంది.

"మన హృదయములో మూడు భాగాలుంటాయి. ఆత్మ, శరీరము, జీవము.

సామెతలు 23:26

"దేవుడు మన హృదయాన్ని కోరి అడుగుతారు".

"నీ హృదయము నాకిమ్ము" అంతేకాదు. దేవుడు హృదయమనే తలపునొద్దనిలిచి తట్టుచూ వుంటారు.

ప్రకటన 3:20 "నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసిన యెడల నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతోకూడా అతనును భోజనము చేయుదుము. హృదయము దేవుడు ప్రవేశించు ద్వారము మనుష్యులు పై రూపం చూస్తారు గానీ, దేవుడు హృదయం చూస్తాడు.

అంతరింద్రియములను పరిశీలిస్తాడు. మన హృదయములో వుండాలని కోరుతారు. వాక్యం సమృద్ధిగా ఉండాలని ఆశిస్తారు.

ఎఫెసీ 4:25 "మనము క్రీస్తు అవయవములైయున్నాము." సహవాసంలో బలపడాలి అంతేకాదు మనిషిలో ఆత్మ, శరీరము జీవము అనగా బాహ్య, అంతరరూపము, మద్య మనిషి అనే మూడు భాగాలుంటాయి. లోపలి వ్యక్తి అనగా విలువైన ఆత్మ దానికి మరణము లేదు. బాహ్య రూపము శరీరము మట్టిగా మరుతుంది. ఆత్మ దేవుని గూర్చి ఆలోచింపజేస్తుంది. బాహ్యవ్యక్తి లోకాశలకు లోనవుతాడు. నా మనస్సుకు నచ్చిన వాక్యము నోట్సు వ్రాసికొని దాచుకున్నాను. అదే వాక్యము నాలో గొప్ప ప్రభావం కల్గించిన ఆరంభమైనది. ఆ తర్వాత నాకు 1991 సంవత్సరంలో ఫార్మసీ చదివిన వ్యక్తితో వివాహము జరిగింది. నా భర్త పేరు ప్రసాద్ రెడ్డి గారు. 1991 సంవత్సరంలో మార్చి 3వ తేదీ వివాహము అయింది. అదే సంవత్సరము డిసెంబరు 21వ తేదీ నేను గర్భవతినయ్యాను. బాబు పుట్టాడు. కానీ గర్భముగా నున్న

రోజుల్లో చాలా అనారోగ్యం కల్గింది. పడకపై విశ్రాంతి అవసరమని డాక్టర్లు తెల్పారు. నా బలహీనస్తితిలో మా నానమ్మ కొందరు విశ్వాసుల సహవాసంలో క్రీస్తును నమ్మింది ఆమె సహవాసంలో నున్న పాస్టరు గారు ఆయన బృందంతో వచ్చి నా పడకప్రక్క నిలిచి ప్రార్ధించారు.

అది పగలు పది గంటల సమయములో నాకు ప్రభువు దర్శనాన్ని చూపించారు. ఒక ప్రకాశవంతమైన వెలుగును చూచాను. ఆ వెలుగులో తెల్లని బట్టలు వేసికొన్న ఒక వ్యక్తి గుండ్రని ఆకారం కల్గి మధ్య సిలువ గుర్తువేసిన గుర్తును ఆ వ్యక్తి వద్ద చూచాను. అది వింతగా వుంది. ఆ గుర్తుతో నాకు భవిష్యత్తులో ప్రభువు గొప్ప అనుభవాన్ని దాచారని నేను కొన్ని సంవత్సరాలు గడిచాక గ్రహించాను. అది క్రైస్తవులు రక్షింపబడి బాప్తీస్మము తీసికొని ఆరాధనలో ప్రభు రాత్రి భోజనంలో క్రీస్తుకు గుర్తుగా రొట్టెను అందించుట పరిపాటి ఆ గుర్తు మొదటిగా దర్శనంలో చూచాను. నా భర్తకు ఆశ్చర్యరీతిగా అమెరికాలో ప్రవేశించుటకు 1994 సంవత్సరములో వీసా లభించింది. యిది లభించుటలో నేను దేవుని ప్రార్ధించాను. చాలా సార్లు పాస్‌పోర్టులో తప్పులున్నందున వీసా నిరాకరించారు. దేవునికేదైనా అసాధ్యమున్నదా? సమస్తము దేవుడు చేయగలడని నేను ప్రార్ధించగా వీసాలభించింది. నేను క్రీస్తును ప్రార్ధించి విశ్వసించుటకు నేర్చుకున్నందున నా భర్తను ధైర్యపర్చేదాన్ని. గతంలో నేను 10వ తరగతిలో నుండగా మిషనుకుట్టి సంపాదించిన సొమ్ముతో ఒక బైబీలు కొనుక్కుని దాచుకున్నాను. గొప్ప విశ్వాసం లేకపోయినా, సహవాసం కరువైనా క్రీస్తు గొప్ప దేవుడనే నమ్మకముండేది.

### 3. అమెరికాలో జీవితము.

నా భర్త బంధువులు ఒహాయిలో డాక్టరు గారి వద్దకు అమెరికాలో ప్రవేశించి కొన్ని నెలలు వారితో గడిపాము. ఆ తర్వాత న్యూయార్కులో ఉద్యోగము లభించింది. 1994 నుండి 1998 వరకు మా జీవితం ప్రశాంతంగా సాగింది. సెలవులు సమయంలో మా బాబుతో ఒంటరిగా ఒహాయిలో గడపాలని వెళ్ళాను. నా భర్త ఉద్యోగమువల్ల న్యూయార్కులోనె వుండిపోయారు. ఒకరోజు మొక్కలకు సర్దాగా నీరు పెడ్తున్నరోజు, అది 1998వ సంవత్సరము. ఆగస్టు 8వ తారీఖు. ఆనందంగా బందువులతో నేను నా

బాబు గడిపిన రోజు సరదాగా బాబు ప్రక్కింటి బాబుతో ప్రక్కనున్న స్విమ్మింగుపూలు దగ్గర ఆడుకొనుట నేను పూర్తిగా గమనించుకోలేకపోయాను. కొన్ని నిమిషాలు గడిచాయి. ప్రక్కింటి బాబు అకస్మాత్తుగా తడికాళ్లతో నా ప్రక్క నిలిచాడు. నా కెందుకో గుండె గుబేలుమంది. బాబెక్కడున్నట్లు? అంటూ ఆలోచిస్తూ వడిగా స్మిమ్మింగ్‌పూల్ చేరగా నీటిలో పెద్ద బుడగలు కన్పించాయి. ఆపద గ్రహించి ఒక్క అంగలో నీరు చేరి బాబును పైకి తెచ్చాను వెంటనే యింటి ప్రక్క వారంతా చేరి ప్రథమ చికిత్స చేస్తూ 911 ఫోను చేయగా ఎమర్జెన్సీ వ్యానులో బాబును ఆస్పత్రి చేర్చాము. నా ప్రక్క నా భర్త లేరు. నా హృదయము ఆవేదనతో ఆక్రోశించసాగింది. ఆందోళనతో డాక్టరు వైపు తేరి చూచేసరికి అమ్మా, ఆలస్యమయిపోయింది. బాబు జీవంతో లేడన్నారు'' ఏడ్చేందుకు గొంతుచాలదన్నట్లు ఎలిగెత్తి గోలపెడ్తూ ఏడ్చుట తప్పలేదు. అయ్యో, ప్రభువా, ఎంత ఘోరమైన స్థితిలో నేను సజీవంగా ఎలా ఉన్నానయ్యా! అంటూ నదీప్రవాహంగా కన్నీటి మయమయ్యాను. ఒక్కసారిగా బాబుతో నా జ్ఞాపకాలు చుట్టుముట్టాయి.

నా బాబుకు 7 సంవత్సరాల వయస్సు 2వ గ్రేడు ముగించాడు. ఒకసారి కరపత్రం ఎవరో సబ్‌వేలో యిచ్చారు. అందమైన పటాలతో బైబీలు భావాలు పరలోకం, నరకంతో వివరంగా వ్రాసివున్నాయి. వాటి గూర్చి పదేపదే ప్రశ్నించేవాడు. అమ్మా నరకమనగా నేమి? పరలోకం ఎవరికి? నాకు ఆశ్చర్యంగా ఉండేది. చిన్నవాడివి నీకెందుకమ్మా, మంచి పనులు చేయాలి దేవుని నమ్మాలి. స్వర్గంవారికే. అలా జీవించలేకపోతే నరకానికే వెళ్తాము. చిన్న పిల్లలు దేవునితో సమానము. పెద్దయితే మంచి చెడు తెలుస్తుంది. మంచి చెడు నీవే గ్రహించగలవు. బాబు మరణిచడానికి ఒక నెలముందు అమ్మా, నేను మరణిస్తే పరలోకానికి వెళ్తానా? అని అడిగాడు. మరలా అదే సత్యాలు చెప్పాను. ఒకరోజు నేను కంపూటరు నేర్చుకొన్నాను. గనుక ఉద్యోగ ప్రయత్నాలలో చాలా ఖంగారులో నున్న సమయంలో మరణానికి సరిగ్గా ఒక నెలముందుగా గట్టిగా అరుస్తూ

అమ్మా, నేను తప్పక పరలోకానికి వెళ్తాను అన్నాడు. బాబు శవముందు ఏడుస్తూ ఒంటరిగా యీ మాటలన్నీ తలస్తూ రెండు రోజులు నా భర్త నా బాబు మరణవార్త విని కృంగిపోయి న్యాయార్క్ నుండి ఒహాయ్ మా స్థలం చేరాడు. మాకారోజుల్లో ఆర్థికస్థితి సరిలేదు. ప్యూనరల్ ఖర్చులకు సరిపడా సొమ్ములేనందున

శవాన్ని కాల్చడానికి అప్పగించాము. నా భర్తకు మానసికంగా షాక్‌వల్ల పడిపోయేవారు. నన్ను చూడడానికి సాహసించలేక కుమిలిపోయారు. నేను ధైర్యం చెప్పవలసి వచ్చింది నేను గతంలో నేర్చుకున్న బైబిలు వాక్యధ్యానం ప్రయోగించి శరీరము మట్టికి చేరే బాహ్యమైనది, అంతరంగం ఆత్మ దేవుని చేరింది. నెలముందుగా వాడు స్పష్టంగా చెప్పాడు కదా ఈ శరీరం కాల్చబడితేనేమి? కానీయండన్నాను. ఇక ఏకైక పుత్రుడు 7 సంవత్సరాలుగా గారాబంగా పెంచుకున్న బాబు దూరమైనందున నా కళ్ళు తడిగా ఉ ంటూ దుఃఖంలో నేను దాచుకున్న తెలుగు బైబిలు చదువుట కారంభించాను. మా బాబు మరణించినది 1998 ఆగస్టు 8వ తేదీనుండి నా జీవితం పూర్తిగా క్రీస్తు పాదాలచెంత చేరింది ప్రప్రథమంగా అమెరికాలో గ్రీకువారి ఆర్ధవ్యంలో నిర్వహించుచున్న సెయింట్ జార్జిగారి చర్చికి వెళ్ళుటకారంభించాము. దేవుడు సూటిగా వాక్యం ద్వారా నాతో మాట్లాడసాగాడు.

1థెస్స 4:13-18. "సహోదరులులారా, నిరీక్షణలేని యితరులవలె మీరు దుఃఖపడకుండు నిమిత్తము నిద్రించుచున్న వారిని గూర్చి మీకు తెలియకుండుట మా కిష్టములేదు. యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును. మీరు ఒకరినొకడు ఆదరించుకొనుడి. నేను నా భర్త ఆదరణ పొందగల విలువైన వాక్యాలు మమ్ములను నిలబెట్టి మాకు ఊరటనిచ్చాయి. దేవుడు మహిమాస్వరూపి. బైబిలు చదివేటప్పుడు ఏడుస్తున్న సమయంలో క్రీస్తు సూటిగా ప్రశ్నించారు. "అమ్మా, క్రీస్తు దేవుని కుమారుడని అందరికీ తెలిస్తే సిలువవేసేవారా? అజ్ఞానమేకద! నా మనస్సులో బాద, ప్రశ్నలను గుర్తించి తప్పు ఒప్పులన్నీ సరిగా తెలిపేవారు. నాకు నిద్రలేమి వల్ల నిద్రమాత్రలు వాడమని సలహా యిచ్చారు వాక్యము చదవుచుండగా విలువైన తలంపులిచ్చేవారు.

బాబు శరీరము కాల్చబడింది అనే జ్ఞాపకం 1కొరంథి 13 అద్యాయంలో కాల్చబడుటకు నా శరీరము అప్పగించబడినను ప్రేమలేనివాడనైతే వ్యర్ధుడనని పౌలు చెప్పారు. దేవుని ప్రేమ నాలో నిలిచి వుండాలని ఆశించాను ప్రభువు నాతో ఆత్మలో మాట్లాడారు" హృదయమనే పలకమీద నా మాటలు బలమైన గుర్తులతో బాబుమాటలు కూడా వ్రాస్తున్నాను. అవి స్థిరంగా నిలుస్తాయి. నాకు బైబిలు చెప్పేవారెవరూ లేరని

ఒంటరిగా దిగులుగానుండగా యీ భావాలు ఎన్నో సత్యాలు నేర్పించేవి. ప్రభువు ఒకసారి దుఃఖంలో నుండగా అమ్మా, ఏడ్వవద్దు. ద్రాక్షరసం పుచ్చుకో బలహీనంగా వున్నావు. అన్నారు. నీవు తిరిగి ఇండియా వెళ్తావు. నీకు మరొక బాబు నిస్తాను.” అని ధైర్యపర్చారు.

మమ్ములను ఆదరించుటకు మా అత్తగారు వచ్చారు. మమ్ములను దేవుడే ఎక్కువ ఆదరించగా నన్ను ఆమెతో ఇండియా పింపించాలని నా భర్త తలపెట్టారు. నా భర్త కూడా నావలె దుఃఖంలోనె ఉన్నారు. వదిలిపెట్టి వెళ్ళలేకపోయాను. దేవుని వాగ్ధానము నెరవేర్పుగా మరలా బాబు పుట్టాడు. బాబుతోనే 1సంవత్సరం 3నెలలకు ఇండియా వెళ్ళాను. 1998 ఆగష్టు 9 నవంబరులో మానసికంగా కోలుకున్నాను. విశ్వాససమాజము అధినేత మరనాత మినిస్ట్రీస్ మోజెస్ చౌదరిగారు, అమెరికాకు వచ్చారు. విమానాశ్రయంలో వారిని కలిసికున్నాను. ఆయన నన్ను ఆదరించి మాట్లాడి వారికి సుపరిచితులైన దైవజనులు సజ్జా బర్నబాస్ గారి మేనల్లుడు భాను, భార్య శాంతి, వారి సోదరి అరుణ, భర్త ప్రసాద్ గార్లను పరిచయం చేసారు.

## 4. బాప్తీస్మం ఆత్మీయ అనుభవాలు :-

నాబాబు చనిపోయిన తర్వాత బైబీలుద్వారా నాకు స్వయంగా దేవుడే వాక్యం బోధించగా ప్రక్కనే వున్న చర్చివారు బాబు జ్ఞాపకార్ధంగా పూలు తెచ్చి ప్రార్థన చేసారు. మమ్ములను చిలకరింపు బాప్తీస్మముతో సంఘములో చేర్చుకున్నారు. ప్రభురాత్రి భోజన సంస్కారంలో పాల్గొన్నాము. ఆ సమయంలో రొట్టె ద్రాక్షారసం పుచ్చుకున్నాము. ఒక్కసారిగా ఆశ్చర్యపడిన సంఘటన ఏమనగా ఆ రొట్టె మీద గుండ్రంగా గుర్తు మద్య సిలువ ఆకారం ఉంది. సరిగ్గా నేను చనిపోయిన బాబు గర్భవతిగా నుండగా నానమ్మ సంఘస్తులు ప్రార్థించగా తెల్లని వస్త్రాలతో క్రీస్తు ఆ రొట్టెనాకిచ్చిన దర్శనం ఆ రోజు నెరవేరింది. హల్లెలూయ. నా హృదయం ఆనందంతో ఉప్పొంగింది. రెండవ అనుభవంగా మోజెస్ చౌదరిగారి సన్నిహితులు చూపిన రాక్ చర్చి సహవాసానికి మమ్ములను ఆహ్వానించగా విలువైన వాక్య పరిచర్య ద్వారా నీటి బాప్తీస్మం తీసుకున్నాను. దీనికి ముందుగా నా భర్తను అనుమతికోరాను. యిదే మిక్కిలి అనుకూల సమయమునందు నీ మొర ఆలకించితిని. రక్షణ దినమందు నిన్ను ఆదుకుంటిని. ఈ వాక్యం నన్ను

బలపర్చింది.

2. రాక్ చర్చిలో దైవజనుడు ప్రార్థన కావలసిన వారు ముందుకు వచ్చి ప్రత్యేక ప్రార్థన చేయించుకోమని ఆల్టర్ కాల్‌యివ్వగా నేను వెళ్ళాను. నా చెంపలను తాకి ప్రార్థించగానే నాలో విపరీతమైన వేడి, వణుకు ఆరంభమయింది. అదే పరిశు ద్ధాత్మాభిషేకమని బాప్తీస్మం అనుభవంలో క్రీస్తుతో యీాయన ప్రియకుమారుడు అన్నప్పుడు అగ్నిదిగివచ్చిన రీతిగా నేను ఆ ప్రభుని ప్రియకుమార్తెగా రూపొందాను.

ఆ తర్వాత గర్భవతినయ్యాను పాపను పొందాను. ముందుగా వాగ్దానం ప్రకారము బాబును పొందగా వాడికి మాటలు సరిగ్గ రాలేదు. ప్రార్థన ద్వారా స్వస్థత లభించింది. ఎన్నో అనారోగ్యాల్లో దేవుడే మాట్లాడి ఆదరించి స్వస్థత నిచ్చారు. ఒక సారి నా భర్తకు కడుపులో నుండి రక్తస్రావము కల్గింది. అద్భుత స్వస్థత పొందారు.

మత్తయి 7:7. అడుగుడి మీకివ్వబడును అన్నట్లు బాబును పొందాను స్వస్థతలు పొందాను.

నా స్నేహితురాలు నా జీవితాన్ని చదివారు. నీ దేవుడు నిజంగా గొప్ప దేవుడని సాక్ష్యమిచ్చారు. 1998 డిసెంబరు 26 న భాప్తీస్మం పొందిన నాటినుండి నేటివరకు ఎన్నో అద్భుతాలు, మేలులు, ఉపకారాలు చేసారు.

అపో. 2:42. ప్రార్థన, వాక్యము సహవాసం, ప్రభువు చూపినట్లు ప్రభుబల్ల అనుభవమైన రొట్టెవిరుచుటలో ఆత్మీయంగా పరిపక్వత సాధించాను. కొన్నిసార్లు మనుష్యులవల్ల చాలా శోధనలు ఎదుర్కున్నాను. నా ఒంటరితనంలో టీ.విలో దైవ వాక్యం వినేదాన్ని. ఇండియా నుండి మరనాత సమాజం వారి సందేశాలు, పాటలు తెప్పించుకొని వాటిద్వారా ఆనందించేదాన్ని గత 2010 అనగా ఒక సంవత్సరమునుండి “రక్షకుని స్వరం” ప్రోగ్రాము వినుట ద్వారా మంచి దైవబోధలు చేయు భక్తిగల దైవజనులు అజరయ్యగారు భార్య శశి కళగార్లతో పరిచయం కల్గింది. ఫోనులో కాన్ఫరెన్స్ బోధలు ద్వారా ఉదయము సాయంత్రం రెండుసార్లు క్రొత్తపాతనిబంధనల వాక్యపరిచర్య ద్వారా నేను బైబీలు జ్ఞానాన్ని పొందుభాగ్యం కల్గింది. 2002 అక్టోబరులో పాపను పుట్టిన తర్వాత యిద్దరు పిల్లలతో నా భర్తతో ఆనందంగా జీవించేరోజుల్లో నా భర్తకు అస్వస్థత కల్గి బాగుపడ్డారు. అది 2007వ సంవత్సరము 2008వ సంవత్సరంలో కామెర్ల వల్ల

నీర్సపడ్డారు ప్రభువు సూటిగా వాక్యం ద్వారా నాతో మాట్లాడారు.

పర్వతములు తొలగినను, మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను వీడిపోదు." నా భర్త స్వస్థతలు, యీ అద్భుతాలను బట్టి ప్రభువు గొప్ప వాక్యాన్ని జ్ఞాపకం చేసారు.

1కొరింథి 7:16

"ఓ స్త్రీ, నీ భర్తను రక్షించెదవో లేదో నీకేమి తెలియును."

నాకు తెలిసిన రెబ్బక్క, శశికళగార్లు హిందూ సాంప్రదాయంనుండి రక్షింపబడి గణనీయమైన సేవలు చేస్తున్నారు. ఫోనుద్వారా యిద్దరి వాక్యపరిచర్య ఫలితంగా నశించిపోవు ఆత్మలు, రహస్యంగా క్రీస్తును వెంబడిస్తూ అవమానాలనెదుర్కొనేవారు ఆత్మీయంగా బలపడడానికి దేవుడెంతో కృపనిస్తున్నారు. దేవునికే స్తోత్రము మహిమ కల్గుగాక. రక్షకుని స్వరం ప్రోగ్రాము గూర్చి మా స్వకీయులకు తెల్పాను. నా అనుభవంలో పౌలు మాటలతో ఏకీభవిస్తాను. మనము విశ్వాసులముగా జీవించాలని నిశ్చయిస్తే స్త్రీ తాను పోరాటాలు తప్పవని శోధనలు, శ్రమలు బాధలలో దేవుని హస్తముంటుంది. గానీ మనము మన ప్రయాస కొనసాగించాలి.

ఎఫెసీ 6:12 "మనము పోరాడునది శరీరులతో కాదు. అంధకార సంబంధమైన లోకనాధులతో, ఆకాశమండలమునందున్న దురాత్మల సమూహంతో పోరాడుచున్నాము. అందుకే శక్తిగల వారమవ్వాలంటే సర్వాంగ కవచము ధరించుకోవాల. సత్యమను దట్టి, నీతియను మైమరువు సిద్ధమనస్సు అనే జోడు, విశ్వాసమనే డాలుతో అగ్ని బాణాలను ఆర్పాలి. నా సమస్యలు, యిరుకులు ఇబ్బందులలో దేవుని హస్తాన్ని వెదకుట నేర్చుకున్నాను. ఫిలిప్పి 1:21 పౌలుతో కలిసి చెప్పగలను. నేను కాదు క్రీస్తే నాలో జీవిస్తున్నారు. దేవుని కుమారునియందలి విశ్వాసం ద్వారా జీవిస్తున్నాను. ఆయన కృపను నిరర్ధకము చేయను. నేను జీవిస్తున్న నేటి జీవితము అది దేవుడిచ్చిన బహుమానమే. ఆయన కృప ప్రేమ కనికరంలో నా గొప్పకాపరి నాలో ఆయన జీవాత్మనుంచారు. నా బాబు మరణం ద్వారా కన్నీటిలోయలో కష్టాల నిశిలో కీర్తించు ధన్యత నిచ్చారు. హల్లెలూయ. ఆమెన్.

# 8. నిజరక్షకుడు పరలోకం చేర్చు క్రీస్తును కనుగొన్నాను.



**శ్రీనివాసరెడ్డి గుండాల, అమెరికా**

యెషయా 41:13. "భయపడకుము నేను నీకు సహాయము చేసెదను.

లూకా 19:10. 'నశించిన దానిని వెదకిరక్షించుటకు క్రీస్తు ఈ లోకానికి వచ్చారు."

బాల్యము :-

నా పేరు శ్రీనివాస్ మాది ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణాజిల్లాలో మంగళగిరి, కావున నా బాల్యమంతా తల్లిదండ్రులతో హిందూమతాచారాలు పాటిస్తూ ఆనందంగా గడిపాను. నాకు పది సంవత్సరాలు వయస్సు వచ్చువరకు నా తల్లి దండ్రుల ఆచారాలలో విగ్రహపూజలు చేసాము. అమ్మనాన్న కూడా హిందూమతంలో గొప్ప భక్తి పాటించేవారు. మాకు చాలా ఆస్తిపాస్తులుండేవి. కానీ మా నాన్నకు ఉబ్బసం వ్యాధివల్ల పనిచేయలేక చాలా ఆస్తిని పోగొట్టుకున్నాము. నాకిద్దరు అక్కయ్యలున్నారు. నేను చిన్నవాడిని. రాత్రంతా దగ్గుతో బాధపడిన మానాన్న మంచంక్రింద బూడిదపెడితే కళ్ళితో నిండిపోయేది. తీవ్రవ్యాధితో నుంటూ అన్ని దేవతలను తలచుకొని విసిగిపోయి, యేసుప్రభువును కూడా స్మరించాలని ఆశించాడు. చివరకు ఏ దేవుడు నిజమైన దేవుడో ఆ దేవుడు కన్పించి నా రోగం తీసివేయాలని ఏడుస్తూ దీనంగా మొఱ్ఱపెట్టాడు. నిజమైన దేవుడు కన్పిస్తే సేవిస్తానని నిబంధన చేసికున్నాడు. ఆ రాత్రి సజీవుడైన దేవుడుగా క్రీస్తు దర్శనమిచ్చారు. క్రీస్తు ఎవరో తెలియదు. బైబీలు చదువుట అనుభవంలేదు. తనకు కన్పించిన క్రీస్తే నిజదేవుడని నమ్మిన నాన్న వెంటనే బైబీలు దొరికే క్రైస్తవుల నుండి సంపాదించుకొని ఆసక్తితో చదివారు. ఆయన అనుభవంలో దేవుడంటే అవసరాలు తీర్చేవాడు ఆపదల మొక్కుల వాడంటారు గానీ ఈ బైబీలులో సత్యాలు తెలిసికొన్న తర్వాత, శ్రమల్లో ఆదుకొనే దేవుడే కాదు. పాపాలనుండి రక్షించే రక్షకుడు. అంతేకాదు

మరణించిన తర్వాత రెండే స్థలాలుంటాయి. నరకము, పరలోకము. వీటిలో కేవలము రక్షణపొందిన వారికి ప్రత్యేకించబడిన స్థలము పరలోకమునకు వారసులగుధన్యత నిచ్చేది క్రీస్తు రక్తం గనుక ఆ రక్తంలో కడుగబడి, పాపక్షమపొంది క్రీస్తే నమ్మదగిన వారని నమ్మి, రక్షనానుభవం పొందారు. ఎవరైనా పాపాలు చేస్తూ చనిపోతే నరకము తప్పదు. మానవనైజస్వభావము పాపము. పాపినని గుర్తించుట ప్రథమమెట్టు. క్రీస్తును నమ్మి పాపాలు ఒప్పుకొని క్షమకోరితే ప్రాయశ్చిత్తం చేస్తారని మా అమ్మకు నచ్చజెప్పగా మొదట్లో చాలా వ్యతిరేఖించింది. క్రీస్తు నమ్మిన వారితో ప్రార్ధనలు బోధలు చెప్పించుకోవాలని ఆశించే నాన్న గారిదగ్గరకు వచ్చు క్రీస్తు విశ్వాసులను ఆటంకపర్చేది. ఆమెకు కూడా క్రీస్తు దర్శనము కల్గింది.

"నీ భర్త నిజరక్షకుని తెలిసికున్నారు నీ భర్తకు పరిపూర్ణ ఆరోగ్యాన్నిస్తాను. అన్ని చూచుకొని సంరక్షించగల సమర్ధుడనని" తెల్పారు. అమ్మ కూడ క్రీస్తు విశ్వాసిగా మారింది అమ్మనాన్న క్రైస్తవ మతం స్వీకరించి బాప్తీస్మము పొంది, వాక్యము, ప్రార్ధన, సహవాసములో రోజూ, ఆత్మీయ అభివృద్ధి పొందుచూ, కుమారుడైన నేను కూడా ప్రార్థించాలని ఒత్తిడి చేసేవారు. నా కంత విశ్వాసము లేదు. మా అక్కలిద్దరికీ అప్పటి రోజుల్లో హిందూ పద్ధతిలో వివాహాలు చేసారు. పూర్తిగా నమ్మకపోయినా, నేను నా అవసరాల్లో, పరీక్షలలో ప్రార్థించుటకు మాత్రమె అలవాటు చేసికోగల్గాను. అమ్మ నాన్న ప్రార్ధనా ప్రభావము వల్ల మా కుటుంబముల దీవెనలు పొంది నేను చాలా బాగా చదువుకొని ఇంజనీరుగా విద్యను ముగించి, చివరకు అమెరికా ప్రవేశముపొందాను. నాకెందువలననో, దేవుని చిత్తంలో క్రైస్తవ వివాహం, విశ్వాసిగల భార్య కావాలని ఆశమాత్రమె ఉంది. సంపూర్ణ రక్షణ లేదు. క్రైస్తవ విశ్వాసంలో నున్న వారు నాకు దొరకలేదు. నా కోరికను బట్టి, నా కొద్ది విశ్వాసాన్ని దేవుడు ప్రేమించి క్రీస్తును నమ్మిన కుటుంబంలో నీలిమ అనే అమ్మాయిని ప్రభువు నాకు భార్యగా యిచ్చారు. వారు అనారోగ్యం ద్వారా స్వస్థత పొందిన తర్వాత క్రైస్తవులయ్యారు. మేము అమెరికాలో నుండగా నా తల్లి 2000లో అమెరికాలో మమ్ములను దర్శించింది. ఆమెకు ఆదివారం దేవాలయంలో ఆరాధించుట చాలా యిష్టంగా ఉండేది. ఇంగ్లీషు చర్చిలో ఆమెకు దేవుని వాక్యం అర్ధంకానందున తిరిగి వెళ్ళి పోవాలనుకుంది. తెలుగు ఆరాధనలు

టి.సి.ఎఫ్.చర్చి వారిచే నిర్వహించబడే ఆరాధనలకు వెళ్ళుటకారంభించాము. అక్కడ బైబిలు స్టడీ నిర్వహణలో అమ్మతోపాటు నేను కూడా వినుటకారంభించాను.

లూకా 19:10. నశించిన దానిని రక్షించుటకై క్రీస్తు ఈ లోకంనకు వచ్చారని మా నాన్నగారు నమ్మిన రీతిగా రక్షకుడు క్రీస్తేనని నమ్ముట కారంభించాను. నా పాపస్థితి నాకు పూర్తిగా గ్రహింపునకు వచ్చింది. నా భార్యకు కూడా లోతైన ఆత్మీయానుభవం అప్పటికి లేదు. యిద్దరమూ బైబిలు స్టడీచేయుకొలదీ, మానిజస్థితి గ్రహించిపశ్చాత్తాపంతో రక్షణానుభవాన్ని పొందాము. క్రీస్తు లోకాన్ని ఎంతో ప్రేమించారు. అందుకై ఎవరూ నశించాలని యిష్టపడరు. మా రక్షణకై క్రీస్తు త్యాగము ప్రేమ గుర్తించి మా జీవితాలను ఆయన పాదాలచెంత సంపూర్ణంగా సమర్పించి 2001 వ సంవత్సరము నవంబరు నెలలో నీటి బాప్తీస్మము ద్వారా క్రీస్తుకు అంకితమయ్యాము. గతంలో మా యిద్దరి జీవితాలు పోటీతత్వముతో భిన్నాభిప్రాయాలలో గడిచేది. క్రీస్తును స్వీకరించాక ఒకరి కొకరము తగ్గింపుతో క్షమించుకొని ప్రేమతో ఏకత్వంతో క్రీస్తును వెంబడించుటకు ఆరంభించాము.

రక్షణ పొందకముందు మంచి వ్యక్తిగానే ఉన్నప్పటికి, మంచి కోసం అబద్దాలాడేవాడినని రాజీపడేవాడిని కానీ సున్నితమైన మనస్సాక్షితో నేడు మరలా తప్పుచేయాలంటే భయం ఎక్కువగా నుండి క్రీస్తును ప్రేమించేవారు ఉప్పుగా వెలుగుగా ఉండాలనీ సత్క్రియల ద్వారా వెలుగు ప్రకాశింపజేయాలని కొండమీద ప్రసంగంలో క్రీస్తుబోధలు అర్ధవంతంగా జీవితసారంగా మాలో నిలిచిపోయాయి. గతంలో త్వరగా కోపపడీ మనస్సు మా యిద్దరిలో మటుమాయమయిపోగా నన్ను దైవసేవకు ప్రోత్సహిస్తూ నా భార్య నీలిమా, మీ వెనుక నేనుండి ప్రార్ధనా బలంతో నిలబెట్టగలను గనుక సంఘబాధ్యతలను స్వీకరించమని ప్రోత్సహించింది. అప్పట్లో టి.సి.యఫ్ కార్యక్రమాలలో ప్రసిడెంట్‌గా రెండు సంవత్సరాలు విధి నిర్వహణలో సమర్ధుడనై క్రీస్తును సంతోషపెట్టగల్గాను. ప్రియ చదువరీ, నా అనుభవం ద్వారా నేను గ్రహించినది మాతో పంచుకొనుచున్నాను. ఒకడు ప్రపంచం మొత్తం సంపాదించవచ్చు, మంచి కారులు, భవనాలు, సంపద, బలగం స్టేటస్, గొప్పపేరు ప్రఖ్యాతులు గడించవచ్చు చనిపోతే

మనము ఎక్కడ నిత్యమూ జీవింగలము? యీ చిన్న జీవితంలో పాపక్షమాపణ పొంది క్రీస్తుబిడ్డగా మారితే ఎట్లు మరణించినా, ఎప్పుడు మరణించిననూ, తప్పక నిత్యజీవము పరలోక ధన్యత గ్యారంటీగా క్రీస్తు దాచుననే నిశ్చయత ఉంటుంది. అది నీకు ఉందా? దేవునిలో జీవించే జీవితమే సార్ధకతగల ధన్యతగల జీవితమని గుర్తించవా? వ్యర్ధకార్యక్రమాలలో నీ జీవితాన్ని వ్యర్ధంగా కాలయాపన చేస్తూ, భుక్తికోసం భక్తిలేని భయంలేని రీతిగా జీవిస్తున్నావా? లోకతాపత్రాయలు రోజూ సంపాదనకై క్రమంగా పెందలకడనే లేచి పరుగులు తీస్తూ ఉద్యోగధర్మం నిర్వహిస్తూ రానినవ్వులు నవ్వి, చేతకాని మాటలతో అధికారుల మంచి కొరకు యిచ్చకపు మాటలతో ఆరాధిస్తున్నావా? నీ జన్మకు కారకుడైన సృష్టికర్త విలువైన అవయవాలనిచ్చి సమర్ధతగల తలాంతులనిచ్చి మంచితల్లి దండ్రులు, సన్నిహితులు, కుటుంబము సంఘము, వసతులన్ని యిస్తే ఆయన ప్రేమకై పరుగెత్తి సాక్షమిచ్చే సమయము నీ కుందా? నీవు నేను క్రీస్తుకై నిలిచి ప్రభుయేసుని శిష్యుడనై ప్రభు సేవలో పాదుకొని ప్రకటింతును లోకములో పరిశుద్ధుని ప్రేమకదా అని చాటించుటకు సిద్దపడదాం ప్రభువు కృప ఉండుగాక! ఆమేన్!

# 8. దేవుని తోటలో మంచి సుగంధ పుష్పమే
# ఏబెల్ అన్నయ్య గారి సాక్షి జీవితము



**- సేకరణ గ్రేస్ విజయ, అమెరికా**

**హెబ్రీ 12:1 : " ఇంత గొప్ప సాక్షి సమూహము యున్నందున విశ్వాసమునకు కర్తయు దాని కొనసాగించువాడునైన యేసువైపు చూచుచు పరుగెత్తాలి.**

**యోహాను 21:24 : " యితని సాక్షము సత్యమని ఎరుగుదము**

" యీ మాటలన్నీ అక్షర సత్యాలని అనుబంధంతో చెప్పగలిగిన గంటా ఏబేలు అన్నయ్య చెల్లి గంటా జానుగారి రెండవ అమ్మాయిగా నేను స్పష్టంగా చెప్పగలను. మ అమ్మ సంతోషమ్మ నాన్న గంటా జాను గార్లకు వారి సాక్ష్యానికి గౌరవమిచ్చుట ఏబేలు అన్నయ్య వారి వల్ల రక్షణాను భవం పొందుటయే.

నేను యిటీవల ఏబేలు అన్నయ్య వదిన పద్మగార్లను గూర్చి గొప్ప వివరాలు సేకరించి ఎందరో అభిప్రాయాలు అనుభవాలను జోడించి తన తల్లిదండ్రుల ఔన్నత్యాన్ని అతి సులభ రీతిలో అమోఘమైన దైవ సందేశాన్ని వ్రాయ గల్గిన వారి ఏకైక పుత్రిక ప్రిస్కిల్లాను అభినందించలేక వూరకుండలేను పులి నోట పిల్లి పుట్టదు.

సామెతలు 31: 28,29 ఆమె కుమారులు లేచి ఆమెను ధన్యురాలందరు, వారి పిల్లలు వారి తల్లిని ఘనురాలు ధన్యురాలు అని పొగుడుతారని వారి పిల్లలు తల్లిదండ్రుల జీవితాలకు పత్రికలు గనుక అతి సున్నితమైన సంఘటనలతో నీ లిద్దరి ఆత్మీయ జీవితంలో పరిపక్వతను, ఆదర్మాలను చూపించి గలిగిన నేర్పును ప్రశంసించుట నా భాగ్యం.

" ఆయన తోటలో ఏబెల్ దంపతులు " అనే పుస్తకంలో వ్రాసిన అనుభవాల సంపద నాకు ఎంతో ఆత్మీయతను, ఆధ్యాత్మిక మేల్కొలుపును కల్గించాయి. వారి అమ్మాయి మేరీ ప్రిస్కల్లా పుస్తకంలో వివరాలు సేకరించాను. మా గంటా వంశంలోనే గణనీయ సేవలు చేసి, గంటా వారికి ఘనతను దేవునికి మహిమను చేకూర్చిన అన్నయ్య నాన్న గారు గంటా సామ్యేలు గారు, వారి తండ్రి గంటా పీటరు గార్కి ముగ్గురు కుమారులు

యిద్దరు కుమార్తెలుండేవారు.

ప్రధమ సంతానము దీవించ బడుతుంది గనుక ఆయన తన తమ్ముడు గంటా జాను గార్కి అనగా మా నాన్న గార్కి అన్నయ్యయే గాక గురువుగా, ఆదర్శ పురుషునిగా క్షమ పాత్రుడిగా వుండేవారని మా నాన్న పంచుకున్న మధురమైన తీయని బాల్య స్మృతులతో మా పెదనాన్న గారి పేరు ఎక్కువగా తెల్పుట నాకు తెలుసు. ఆ రోజుల్లో విద్యావంతుడు సామ్యేలు గారు ఒక్కరే. తమ్ముడు దానియేలు అసలు అ ఆ లు దిద్దలేదు. మరొక తమ్ముడు విద్యా విహీనుడు కారాదని తాపత్రయంతో మా నాన్నకు నేలపై అ ఆ లు దిద్దాడట. తాను వేసికున్న చొక్కా విప్పి తమ్ముడికి తొడిగేవాడట. చదువుకోమని ప్రోత్సహించిన ప్రధముడట చాలా చిన్న వయస్సులో పెద్ద కుటుంబాన్ని వదిలి అకాల మరణం చెందిన అన్నయ్య పిల్లలందరి పట్ల ప్రత్యేక అనురాగం ప్రేమ



వ్యక్త పర్చి అన్నయ్యపై ప్రేమను నిలుపుకున్నారు.

మా నాన్న సెకండరీ గ్రేడు టీచర్ వరకు చదివి ఆ కుటుంబంలో విద్యావంతుడై నందున అన్నయ్య పిల్లలను ప్రోత్సహపర్చుట వల్ల ఏబేలు గారి అన్నయ్య యల్.సి.ఇ. చదివినప్పుడు ఆయన వివాహ బాధ్యత వహించుట మా కందరికీ ఆనందమయింది. మా నాన్న బి.ఎ. తర్వాత బి.ఇడి చదివారు. సి.బిఎం స్కూళ్ళకు కరస్పాండెంటుగా నిలిచి గణీనయమైన సేవలు చేశారు. పెద్ద పందిరి వేసి ఉయ్యూరులో యింట్లో పెండ్లి చేశారు. ఇక ఏబేలు అన్నయ్య సెలవులలో సామర్లకోటలో నున్న మా యింటికి వచ్చేవారు. మాకు 11 గదులు గల యిల్లు వుండేది. ఒక గది ప్రార్ధనా గదిగా వుండేది. అమ్మ ఖాళీ సమయాలలో మోకరించి ప్రార్ధించుట ఆనాటి అనుబంధాలు నాకు బాల్యదినాల జ్ఞాపకాలు. గంటా వారికి నిజాయితీ నిరాడంబరత మంచి తనముండేది. ఏబేలు అన్నయ్య కుటుంబంలో ఎనిమిది మంది సంతానంతో గొప్ప అధ్యాత్మిక శిఖరాలు చేరిన ఏకైక వ్యక్తి ఏబేలు అన్నయ్య అని చెప్పగలను. వారి వంశంలోనే నంబరు వన్ వ్యక్తిగా భక్తి జీవితంలో నిలచారు. ఆయన జీవిత మంతా అద్భుతాల నిలయము. మా తాత గారి ప్రార్ధనల వల్ల తల్లి పాలు లేని ఏబేల్ గారి నాన్న సామ్యేలు గార్కి సమృద్ధి పాలు లభించాయని అద్భుత గాధ వుంది. ఆ ప్రభావం ఒక్క ఏబెల్ అన్నయ్యకే దగ్గరయింది.

బాల్యంలో అన్ని మతాలు ఒక్కటేనని వాదించేవాడు. నిత్యవసరాలు తీరితే చాలు ఏ వ్యక్తి అయిన జీవించగలడనే వాడు. భక్తి లేని వ్యర్ధ అలవాట్లుకు లోనయి యవ్వన కాలంలో స్వేచ్ఛగా జీవించాడు.

అప్పట్లో లేమెన్స్ ఎవాంజిలికల్ సహవాసము వ్యవస్థాపకులైన దానియేలు గారు (జాషువా దానియేలు గారి తండ్రి) దీవెనమ్మ గారు సి.బి.యం. సంఘాలలో గొప్ప ఉజ్జీవము తెచ్చిన ప్రముఖ విశ్వాసులు. ఏబెల్ అన్నయ్య చిన్నాయన చిన్నమ్మలు అనగా మా అమ్మ నాన్న వారి సహవాసంతో రక్షణను పొంది స్కూలు విద్యార్ధులలో మంచి సుబోధలు ద్వారా గొప్ప మార్పు తెచ్చే రోజుల్లో ఏబేలు అన్నయ్య వారిని దర్శించాడు. అన్నయ్య ఆత్మీయ జీవితం గ్రహించి వారు బాధ్యత వహించి, ఆత్మీయంగా హెచ్చరించారు. మా నాన్న చాలా జ్ఞానంగా మాట్లాడేవారు.

“ సరే ఒక్కక్క పేరున ప్రార్ధించినప్పుడు ఆ దేవుళ్ళు పాపాలు క్షమించ గలిగితే, ఒకరి జీవిత విధానం మార్చగలిగితే అప్పుడే దేవుడని పిలవాలి.

నా పాత రోత జీవితాన్ని మార్చ గలిగితే యేసుక్రీస్తు అని చాలా నచ్చజెప్పారు. ఎందుకో ఆ మాటలు నమ్మాలని తోచగా మోకరించి ప్రార్ధించారు. ముగ్గురు మొకరిల్లగానే ఏబేలు అన్నయ్యలో పశ్చాత్తాపం ఆరంభమయింది. నేను పాపిని నీ సత్యానికి విరోధముగా జీవించానని ఒప్పుకున్నారు. అద్భుతంగా ఆయన జీవితంలో నున్న లోకాశలన్నీ మాయ మయ్యాయి. గొప్ప శాంతి, నెమ్మది ఆనందం కలిగాయి.

1. యోహాను 5:10 దేవుని కుమారుని యందు విశ్వాసమంచువాడు తనలోనే సాక్షము కలిగి యుంటాడన్న మాట నిజము. పరిశుద్ద జీవితము జీవించుట కారంభమయింది. ప్రార్ధన వాక్యం చాలా యిష్టంగా మారింది. ఒంటరిగా చెరకు తోటల్లో మోకరించి చాలా తీవ్రంగా ప్రార్ధించేవాడు. ఏబేలు అన్నయ్య తన తోబుట్టువుల కోసం మా అందరి కోసం భారంతో ప్రార్ధించేవారు, వారి సోదరులు రాజారత్నం అన్నయ్య విమలారావు, ఇందిర మాత్రం రక్షించబడ్డారు.

**వివాహము :**

హెబ్రీ 13:4 . వివాహము అన్న విషయాల్లో ఘనమైనది.

వాక్యాను సారమైన వివాహముకై యువకుడైనను ప్రార్ధించేవాడు. ఆమె తన తల్లికి ముద్దు బిడ్డ ఒక్కటే కుమార్తె అని బైబిలు ద్వారా గ్రహించారు. వివాహం

కొరకు అన్నయ్య వలె ప్రార్థించిన పద్మ అనే యువతి కూడా ఉపవాసంతో ప్రార్థించగా ఆమె పెండ్లి కలలో చూపించి, యిదేను పెండ్లి ఉద్యోగమే లేదా అని వెళ్లాలి చూచారట. వరుడు బంగారు వన్నె సూటు ధరించినట్లు చూచారట.

పద్మ గారి మేనమామ ఆస్తి పరుడైనందున అక్క కూతురి వివాహము ఆస్తి, ఉద్యోగము గల వాడితో చేయాలని ఆశించింది.

1 కొరింథి 14 : 39 : ప్రవచించుట ఆపేక్షతో ఆపేక్షించండి అనే అనుభవంతో పాటు చాలా ఆత్మీయ వరాలు పొందగా వ్యాధిగ్రస్తులు స్వస్థపడుట, దయ్యాలు యేసునామములో విడుదల పొందుట యీ అద్భుతాలు చేయగల్గిన అద్భుత ఆధ్యాత్మికతను పొందుచున్నారు. హల్లెలూయ. యేసుని చూడాలని ఆశించి ప్రార్థించగా చూచి నమ్మిన వారికంటే చూడక నమ్మినవారు ధన్యులని వాక్యం ద్వారా స్థిరపడ్డారు.

తన కంటిజబ్బు కొరకు తానే చేతులుంచి ప్రార్థించి స్వస్థత పొందారు. ఓవర్ సీలు విద్యాభ్యాసం వదిలి దేవుని పిలుపును గ్రహించి సేవకు స్థిరపడ్డారు. కృష్ణాజిల్లాలలో బందరులో సేవారంభంలో నతానియేలు గారు యిరుగు పొరుగువారు ఆనందపేటలోని వారు అన్నయ్య భక్తిని గౌరవించేవారు. అన్నయ్యకు తగిన ఆధ్యాత్మిక పరిణతిగల పద్మవదిన దర్శనము వాక్యాధారంలో జీవించినందున వీరి దాంపత్య జీవితం అకుల ఆత్మీయపంట పొందారు.

యెషయా 42 : 5, 6 ఆమెన్ : గ్రుడ్డివారి కన్నులు తెరచుట బందీలకు విడుదల యిచ్చే పరిచర్య ముందుంటుందని నమ్మారు. నీతి విషయాలు నేను నీ చేయి పట్టుకొని యున్నాను అనే మాట ఆధారంగా పెండ్లి విషయము ఒక నిర్ణయము తీసుకోగల్గారు. పెండ్లి వణుకూరులో జరిగింది. మ మేనత్తవూరు గనుక ఆనందంలో కుటుంబమంతా వెళ్ళాము. ఉజ్జీవసభల సమయములో చాలా నిరాడంబరముగా మేళ తాళాలు లేవు. డ్రమ్ములు కంజరి, గొంతెత్తి పాడిన పాటలు పరలోకానందం కల్గించాయి. నాకు బాల్యంలో మరపురాని జ్ఞాపకం క్షుణ్ణంగా బాగా గుర్తుంది. బందరు నుండి విశ్వాసులు వచ్చారు. మా అమ్మ తమ్ముడు జీవానందం గారు అనకాపల్లెలో దైవసేవ చేసేవారు. ఏబేలు అన్నయ్య సేవ పట్ల అమితగౌరవంతో ప్రశంసించేవారు. పెండ్లి సూటు ఆయనే బహూకరించారని గుర్తు. ఏబేలు అన్నయ్య 25 సంవత్సరాల వేడుక పిల్లల వివాహాలకు హాజరయ్యేవారు.

దైవపరిచర్యలో అవరోధాలు, ఆటంకాలు :

ఎవరైనా సద్భక్తితో బ్రతుకగోరితే హింస తప్పదు. వివాహం తర్వాత ఏబెల్ అన్నయ్య పద్మవదిన గార్లు కాపురము ఆరంభించారు. పద్మవదిన తల్లి సారెకై సొమ్ములిచ్చారు. నిత్యావసరాలకు వాడుకొని మిగిలిన సొమ్ము సేవార్థము వినియోగించారు. ఉప్పుకోసరం తాటాకుబుట్ట వాడేవారు. నిరాడంబరంగా జీవించేవారు. వీరి జీవితాన్ని హాస్యాస్పదంగా విమర్శించిన కొందరికి జవాబుగా బాల్లిద్దు జాన్‌గారు వారి అనుభవంతో వీరి వివాహం కేవలం దైవచిత్తమనియు, పరలోకంలో రెండు బొమ్మల్ని ప్రభువు చేయడం చూచానని చెప్పారు. ఏబెల్ అన్న పద్మవదిన బొమ్మలు దేవుడు దగ్గర చేయుట చూచానన్నారు. ఒక్కొక్కసారి ఒక అర్థణాతో వంట చేయవలసి వచ్చేది. ఏమీ సణుగుకోక విశ్వాసంతో, ఓర్పుతో, నేర్పుతో భర్తకు చేదోడువాదోడుగా నిలిచింది. మల్కాపట్నంలో మందిర నిర్మాణానికి మట్టిలో శ్రమించి పద్మవదిన తన తోటి విశ్వాసులతో నిర్మించేవారు. పద్మవదిన కష్టజీవి. తోట పెంచి కూరగాయలు ద్వారా అమ్మిన పైకం పొంది యిల్లు నిర్వహించేవారు. పూలమొక్కలు పెంచుటలో శ్రద్ధ వహించేవారు. చేతిపనులలో నేర్పరిగానుండి ఆమె ఏకైక కుమార్తె ప్రిస్కిల్లాకు గౌన్లు కత్తిరించుటకు కత్తెర లేక కత్తిపీట వాడేవారు. పిల్లలకు చదువు పట్ల శ్రద్ధ కల్గించేవారు.

ఆరంభసేవ : బందరు స్కూళ్ళలో చదువుచూ హాస్టలులో నుండే విద్యార్థుల ఆత్మలపట్ల భారంతో కూటాలు ఏర్పాటు చేసి సువార్త బోధించగా అనేకులు ఆత్మీయ మేలు పొందారు. వారిలో ఎఫ్రాయిము డేవిడ్ రాజు, జాన్ రాజు, రూబెన్, స్వామిదాస్, డేవిడ్, వామనమూర్తిగార్లు ఒక చిన్నయిల్లు అద్దెకు తీసుకొని పిల్లల విద్యకై శ్రమించారు. వారిద్దరు కలిసి అనేక అంశాలపై భారంతో ప్రార్థించేవారు. దర్శనంలో ఒక స్థలాన్ని చూచారు. నెలకు అద్దె 5 రూపాయలు మించి యివ్వలేని స్థితిలో నుండేవారు. అప్పటికే 50 సంవత్సరాలు ఖాళీగా ఉంది. ప్రార్థన ఫలితంగా ఆస్థుల యజమాని "నెలకు అద్దె 5 రూపాయలే యివ్వండి. మీరే తీసుకొనవచ్చు" అన్నాడు. చాల బీడుపడిన స్థలంలో ముండ్లు ముళ్ళ తీగలు ఉన్నపుడు ఏబేలు అన్నయ్య వదిన కలిసి శ్రమచేసి దానిని నివాసయోగ్యంగా మార్చుకొని వాడుకోగల్గారు. ఒక తాటాకుల పాకను నిర్మించారు. క్రమంగా 1973వ సంవత్సరంలో ప్రార్థనకు హాలు నిర్మాణం కొరకు స్తంభాలు నిలిపి ఆగిపోవలసి వచ్చినపుడు నెహెమ్యా కాలంలో నన్బలటుటోబీయా వంటి అవహేళనలన్నీ

తట్టుకొని చివరకు ఎవరినీ చేయి చాపి చందాలు అర్థించలేదు. యల్.ఇ.యఫ్. వ్యవస్థాపకులైన దానియేలు గారి ఆదర్శం అదే. ఏబేలు అన్నయ్య ప్రసంగాలు చాలా గంభీరభావాలలో, పెద్దస్వరంతో ఎంత ఉజ్జీవంతో నిండి ఆకర్షనీయంగా ఉండేది. మా యింటికి వచ్చినపుడు అన్నయ్య మాటలు వినాలని మేమంతా చాలా ఆత్రంగా ఎదురు చూచేవారము. మాకు పెద్దన్నయ్యవంటి ప్రేమ ఆప్యాయత చూపేవారు. మా అమ్మానాన్న కూడా ఆత్మీయంగా కన్నామనే ప్రత్యక్ష ప్రేమ కనపర్చి అన్నయ్య సేవ పట్ల చాలా అతిశయించేవారు. మాలో అన్నయ్య సేవావివరాలు చెప్పి చాల ఆనందించుట నేను చాలా గుర్తించాను. పద్మవదిన సండే స్కూలు పరిచర్య ఆసక్తికరంగా సాగేది. కథల రూపంలో ఆత్మీయసత్యాలనందించేవారు. ఆ వయస్సులోనే పరిశుద్ధాత్మ తాకిడివల్ల పిల్లలు వారి పాపాలకై పశ్చాత్తాపపడి కన్నీరు కార్చి వారి తప్పులు సవరించుకొనేవారు. వారి ముగ్గురి బిడ్డలకు కూడా బైబిలు చార్టులు తెప్పించి చూపి ఆత్మీయతను బైబిలు జ్ఞానాన్ని బలమైన పునాదిగా వారి హృదయంలో సమృద్ధిగా నింపారు. పిల్లలకు ప్రోత్సాహం కొరకు క్విజ్, బైబిలు పరీక్షలు జరిపి బహుమతులందించేవారు. బిడ్డల చందాలు పట్టికగా నియమములతో నిలిపి ప్రోత్సాహం కల్గించేవారు. చాలామంది పెద్దవారయ్యాక వారిసేవలో నేర్చుకున్న బంగారు వాక్యాలు బంగారమును మించిన విలువైన భక్తిని నేర్పాయని సాక్ష్యమిచ్చారు.

బిడ్డల పెంపకంలో చాలాశ్రమలు ఎదుర్కొన్ననూ ప్రార్థన ద్వారా విజయాన్ని పొందేవారు. బొల్లెద్దు జాన్ తాతయ్య చాల నవ్వించేవారు. స్వస్థతా వరం గలవారు. వారికి తెలియపర్చిన సమస్యలతో వారు ప్రార్థించి నూనె రాసి ఉపవాస ప్రార్థనలు జరిగించగా వాక్యం ద్వారా అభయమిచ్చేవారు. ఒకసారి ప్రసవసమయంలో పద్మవదిన 5 రోజులు శ్రమపడగా ఏబెల్ అన్నయ్య భారంతో ప్రార్థించగా వాగ్ధానమిచ్చి బలపర్చారు. దేశమా భయపడక సంతోషించి గంతులు వేయుము. యెహువా మీ కొరకు గొప్పకార్యములు చేయును. మరొక దర్శనంలో బలమైన బిడ్డను చేతిలో పట్టుకొన్నట్లుగా చూచారు. పాప పుట్టిన తర్వాత బిడ్డను చేతిలో నుంచుకొని కృతజ్ఞతతో ప్రార్థించారు.

ఏ బేలు అన్న "ప్రభువా ఏమీ తెలియని అమాయక బిడ్డను మా చేతిలో పెట్టావు. నీ నిమిత్తము సరైన రీతిలో పెంచుటకు మాకు సహాయము చేయండి." అని దీనంగా ప్రార్థించాడు. మా అన్నయ్యకు ప్రభువు తల్లి మేరీ జీవితమంటే చాల యిష్టము. వదినకు ప్రిస్కిల్ల అంకుల్‌తో సహకరించి సేవ చేయుట యిష్టము గనుక యిద్దరి

యిష్టమునకు తగినట్లుగా మేరీ ప్రిస్కిల్ల అని పేరు పెట్టారు. రెండవ బిడ్డ బాబుకు నాన్నగారి పేరు సామ్యూల్‌తో పాటు గొప్ప భక్తుడైన జాన్‌వెస్లీ పేరు కలిపి పెట్టారు. మూడవబిడ్డ ప్రసూతిసమయంలో రిక్షా కొరకు డబ్బులు కూడా లేవు. సోడా త్రాగుటకు కూడా చేతిలో పైకం లేని దీనస్థితి ఎదుర్కొన్నారట. జాన్ యిమ్మానియేలని పేరు పెట్టారు. సుఖంగా ప్రసవించారు. దానియేలు అయ్యగారు అన్నయ్య వదినలను చాలా ప్రేమించి గౌరవించేవారు. వీరి భక్తి జీవితాన్ని చాలా మెచ్చుకొనేవారు. బిడ్డల ముగ్గురిని క్రమశిక్షణలోను భక్తిమర్యాదలలోను పెంచారు. పొరుగువారిని గూర్చి పిల్లలు తెచ్చే ఫిర్యాదులను సమర్థింపక బిడ్డలనే శిక్షించేవారు. బైబిలు పద్ధతిని అనుసరించి బెత్తము వాడారు. బిడ్డలు జీవితం ద్వారా ఎన్నో విశ్వాసపరీక్ష ఎదుర్కొన్నారు. పాప ప్రిస్కిల్లాకు చెవిక్రింద చిన్న కణితి కనిపించగా రేడియం థెరపి అవసరమన్నారు. మాకందరికి ప్రియమైన బొల్లెద్దు తాతయ్య బాపట్లలో సేవలో నుండేవారు. మనమే రేడియం థెరపి యిచ్చేద్దాం. నూనెవ్రాసి ప్రార్థన చేశారు. క్రమంగా గడ్డ కరిగిపోయింది. హల్లెలూయ. పసిబాబును చలిలో కప్పుటకు సరియైన దుప్పట్లుండేవి కావు.

"ప్రభువా బిడ్డలనిచ్చావు. వారికి కప్పడానికి బట్టలనివ్వండి." అని విశ్వాసంతో అడిగారు. సమయోచితంగా సహాయము లభించింది.

మరొకసారి వెస్లీ ఆటబొమ్మ పొయ్యిలోపడగా తెలియక తీస్తూ చేయి కాల్చుకున్నాడు. వెంటనే పద్మవదిన ఆత్మీయజ్ఞానంతో పరుగెత్తి సంరక్షించింది. ఒళ్ళంతా కాలకుండా దేవుడు కాపాడాడని స్తుతించారు. ప్రతిఏటా పిల్లల చదువుల ఫీజుల కొరకు పుస్తకాలకోసం ఉపవాసముండి ప్రార్థించారు. ఒకసారి రక్తవిరోచనాల వల్ల పాప చాలా నీరసించింది. ప్రతిశ్రమలో అన్నయ్య వదిన దర్శనాలు చూచి ఆదరణ పొందేవారు. వదిన ప్రార్థించగా, ఒక ముసలావిడ తెల్లజుట్టుతో జడకు గంట కట్టుకొని దీపం పట్టుకొని యింటి చుట్టూ తిరుగుట కన్పించింది. "మీరు నన్ను యింటి లోపలికి రానీయకుండా లోపల చుట్టూ ప్రార్థనాకంచె వేసుకున్నారు కద!" స్థలము లేదు. నేను వెళ్ళిపోతున్నానని వెళ్ళిపోయింది. అది సైతాను మరొకసారి ఏబేలు అన్నయ్యకు ఒక సింహము హాని చేయుటకు సిద్ధంగానున్నట్లు చూచిన తర్వాత పెద్దబాబుకు రోగం కల్గింది. ప్రార్థన ద్వారా స్వస్థత పొందుట పరిపాటి. ఒకసారి పెద్దబాబు జ్వరం వల్ల బాధపడిన సమయంలో రాత్రి నా కలలో ఒక దొరగారిని చూచానుగా. అందుకే నేనిప్పుడు బాగున్నాన్నాను. ఒకసారి తేలు కుట్టినప్పుడు కూడా ప్రార్థన ద్వారా

స్వస్థత పొందారు. పెద్దబాబు డిగ్రీ సమయంలో పద్మ వదిన ప్రార్థన ద్వారా బాబుకు మంచి మార్కులు వస్తాయని తెల్పింది. ఎందువలననో సరిగ్గా వ్రాయలేకపోయాడు. తుఫాను వల్ల ఆ పేపరు మళ్ళీ వ్రాయవచ్చని తెలిసి మంచిమార్కులతో చదివి పాసయ్యాడు. కల నెరవేరింది.

వెల్లూరు అనుభవము చాల చేదైన శ్రమగా అన్నయ్య వదిన చాలా దుఃఖం వేదన అనుభవించారు. ప్రిస్కిల్లా కాలు సైకిల్ ప్రమాదంలో నొప్పి చేసింది. కట్టు వేయించగా మోచిప్ప ప్రక్కకు వచ్చింది. కాలు స్థిరత లేక పడిపోయేది.

దానియేలు అయ్యగారు, బొల్లెద్దు జాన్ తాతయ్య ప్రార్థించారు. కలలో వెల్లూరు ఆసుపత్రిలో కట్టుకట్టినట్లు కన్పించింది.

వెల్లూరు ఆస్పత్రిలో చేరాలంటే చాలా సొమ్ము అవసరమని మరలా భారంతో వేదనతో ప్రార్థించారు. అద్భుతంగా త్వరలో స్వస్థత చేకూరింది. చాల సొమ్ము కట్టవలసి వచ్చిననూ మా పెద్దక్క డాక్టరు వసంతక్క ఆరోజుల్లో హౌస్ సర్జనుగానుండగా దయచూపమని దైవసేవకులని సిఫారసు చేయగా సమయోచిత సహాయమందించి తిరిగి బందరు చేరగా సహవాసములోని సభ్యుల ఆహ్వానము, ఆప్యాయత మాటల్లో వర్ణించలేనిరీతిగా ఆదరణ లభించింది. దేవుని ప్రేమ చాలా గొప్పది. బిడ్డలు ముగ్గురూ రక్షణానుభవం కొరకై ప్రార్థించారు. పెద్దబాబుతో ఒకసారి నీవు సెలవులకు వచ్చేసరికి రక్షణతోనుంటావు అని నిక్కచ్చిగా దేవునిలో ప్రవచనాత్మకుగా పద్మవదిన సవాలు నెరవేరింది. పశ్చాత్తాపంతో యిల్లు చేరి సరిచేసుకొని ఆనందించాడు. చిన్నబాబుతో హెచ్చరిక మరపురానిది." చిన్నీ, నేను నిన్ను పరలోకంలో తప్పక చూడాలి." అన్నయ్య వదిన దైవిక జ్ఞానంతో బుద్ధి చెపుచూ ప్రేమలో ప్రభువు వద్ద విజ్ఞాపన చేస్తూ విజయాన్ని సాధించారు. దైవసేవకుల బిడ్డలు పాడయిపోవుట చాల కుటుంబాల్లో చూడగలము. ఏలీ కుమారుల దుస్థితి రారాదని అన్నయ్య ప్రార్థన ఫలించింది. కుటుంబములో విశ్వాసపు అనుభవాల్ని చవిచూచారు.

ఒక క్రిస్మస్‌రోజు యింట్లో సరుకులు లేవు. భారంతో ప్రార్థించగా హైనీ అమ్మగారు పంపారని కవరు పంపగా 20 రూ.లు తో పాటు వాక్యము కన్పించింది. "ఆయన మిమ్ములను గూర్చి చింతించుచున్నాడు. గనుక మీ చింత యావత్తూ ఆయన మీద వేయండి." బట్టలు ఇస్త్రీ చేయించుకొన్న తర్వాత చెల్లించేసొమ్ము గురించి కూడా

దేవునిపై ఆధారపడేవారు.

సేవా వివరాలు : ఏబెల్ అన్నయ్య సేవలో జయమునకు కారణము ఏకాంత ప్రార్థన. దేవుని సన్నిధి లభించేవరకు ప్రార్థనలో మొర్ర పెట్టేవారు.

ఆత్మల రక్షణకు, ఉజ్జీవముకు, రక్షింపబడిన వారు ఎదుగునట్లు ప్రార్థించేవారు. ఉపవాసముండేవారు. వారి ఆశయాలేమనగా సాక్ష్యము. భద్రముగా కాపాడుకొనుట వాక్యం హృదయంలో దాచుకోవాలి. అనుభవ పూర్వకమైన భక్తికావాలి. కష్టమైన శోధనలెదురైనప్పుడు ప్రభువులో ఆయన బిడ్డలతో పంచుకోవాలి. వీరిసేవలో నాణ్యత గలదు. అసూయ ప్రేమ హీనతకు తావు లేదు. ఆయన పూర్ణబలముతో, పూర్ణఆత్మతో పూర్ణవివేకంతో సేవచేసారు. కుటుంబానికి మాదిరిగా ఉన్నారు.

ఏబెల్ అన్నయ్య పరలోక పిలుపు : దేవుని బిడ్డలకు ఆయన పిలుపు చాల స్పష్టంగా వుంటుందని నేను నా అమ్మ మరణము ముందు ఒక నెలలో ప్రభువును చేరాలి. ఆయన రమ్మన్నారని చెప్పారు. చెప్పినట్లే పరలోక దర్శనం చూచి దూతలు కన్పిస్తున్నారు. ప్రభువుల దగ్గరకు వెళ్తాను. నెలముందే సమాధి పెద్దగ చేయండని పెద్దన్నయ్య పీటరు సింగ్ గార్కి 3000 రూపాయలు ఖర్చుకు యిచ్చారు. ఎంత నిరీక్షణ!

అమ్మ రక్షించిన ఏబేల్ అన్నయ్యకు ఒక సంవత్సరము ముందుగా కుటుంబ ప్రార్థనలో వివరంగా తెల్పారు. "రాత్రి నేను నా పరలోకపు యిల్లు, గాజు భవనము చూచి వచ్చాను." మరి నేను యింటి బాధ్యతలు చూచుకోవాలా అని వదిన అడిగారు. ఏమో ప్రభువు తీసుకొని వెళ్తారేమో అన్నారు. అలానే జరిగింది. వదినకు కూడా మంగళసూత్రాలు పోగొట్టుకున్నట్లు చూచారు. జాగ్రత్తగా ఉండి ప్రార్థించండి. కమలాపాల్ గారు తెల్పారు. 31 జనవరి 1982 ప్రసంగాన్ని చెప్పుచూ ఆయాసపడ్డారు. గుండెపోటన్నారు. తర్వాత ప్రార్థన ద్వారా కోలుకొన్నారు. "మరణశయ్యనుండి తిరిగివచ్చారా?" పద్మ వదిన అని దుఃఖపడ్డారు.

ఓటికుండను, నేనేమి పనికొస్తాను. నీ సేవకుని జీవిత దినములు పొడిగించండి. అని బ్రతిమలాడి ప్రార్థించారు. ఆ తర్వాత డిసెంబరు 3వ తేదీ అన్నయ్యకు జ్వరం వచ్చింది. ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు. ఆస్పత్రిలో పలుకరించిన వారితో చక్కగా మాట్లాడారు. ఆయనకు మేలు చేసిన వారికి కృతజ్ఞతలు తెల్పారు. పొరపాట్లు సరిచేసుకున్నారు. మత్తయి 5 : 24 వాక్యము అవలంబించారు. అన్యభాషలలో

అన్నయ్య ఆత్మవశుడై మాట్లాడారు. ఆయన చెప్పిన వింతైన వివరాలకై చుట్టూ చేరిన వారంతా ఆశ్చర్యపడి దేవుని ఘనపర్చారు. అందరి విశ్వాసము బలపడింది. సహో.సాల్మన్ గారి ఆధ్వర్యాన సమాధి కార్యక్రమము బందరులో జరిగింది. నేను పెద్దన్నయ్య అంతా విజయవాడ నుండి సమాధికై వెళ్లి బంధువులందరితో అన్నయ్య గొప్ప ఆత్మీయ జీవిత అనుభవాల్ని ధ్యానించి తరించాము. అందరూ స్వంతవ్యక్తిని కోల్పోయిన బాధతో శ్రద్ధాంజలి ఘటించి అంతిమ వీడ్కోలు తెలిపారు. అన్నయ్య సేవను ఎంత నమ్మకంగా పద్మా ఏబెల్ వదిన గారు నిర్వహించారు. బిడ్డలకు గొప్ప సంబంధాలు భక్తిగల బిడ్డలతో ఘనంగా వివాహం జరిగించారు. అబ్రహాము యెహోషువా పాత్రల గూర్చిన ప్రసంగం అన్నయ్య చెప్పగా విన్నాను. ఎన్నటికీ మరువలేను. గొప్ప వక్త, గొప్ప విశ్వాసి, గొప్ప ప్రార్థనపరుడు. ఆదర్శమూర్తిని గూర్చి తెలిసికొనుట జ్ఞాపకం చేసుకొనుట ధన్యతయే ముగింపు. ప్రభువు ప్రియ దీన సేవకుని సేవ దీవించారు. నా రక్షణానుభవం అన్నయ్యకు ఉత్తరం ద్వారా తెల్పగా ఆనందించారు. నాకీభాగ్యం కల్గి అన్నయ్యసాక్ష్యం వ్రాయగల్గినందుకు దేవుని స్తుతియిస్తున్నాను. ప్రియా నర్సింగ్‌హోమ్‌లో మద్రాసులో నున్నందున విచారించాను. పిల్ల మనమలు దేవుడాలకిస్తారని ఆశించి పిల్లలతో ప్రార్థన చేయించారు. ఆఖరుదినాల్లో భార్యతో వివరించిన విషయాలు ఆమె చక్కగా పాటించారు.

నాకన్నా మంచి విశ్వాసం కాపాడుకోగల్గావు. అది ప్రయోగించి సాగిపో. భూస్థాపన బందరులోనే జరగాలి. 1982 డిసెంబరు క్రిస్మస్ రోజు ఆత్మపరవశుడై అమితానందం అనుభవించారు. నన్ను తాకకండి. పరలోక సంబంధిగా పరవశంలో నున్నానని చాల సంబరంగా తెల్పారు. చెల్లి ఇందిరతో, కుమార్తె ప్రిస్కిల్లా నాన్నను చేరగానే "ఇదిగో దేవదూతలు వస్తున్నారు. దూత పాట పాడండి" అని అడిగారు. చివరకు డిసెంబరు 27 తెల్లవారేవేళ 3 గంటలకు ఉదయాన్నే మహిమ కలిగిన క్రీస్తు వచ్చియున్నారు. వారంతా కిరీటములు నాకోసం తీసుకొని వస్తున్నారు అని తెలిపారు. ఈ రీతిగా ఏబెల్ అన్నయ్య జయ జీవితం ముగిసింది ఆమెన్, హల్లెలూయ.



# 10. ఆత్మల జాలరిగా మార్చిన నా క్రీస్తు కీర్తనీయుడు

**- పాస్టర్. మోజెస్**



**మన ప్రభువైన యేసుక్రీస్తు నామమునకు స్తోత్రములు అర్పిస్తూ అందరికీ నా హృదయ పూర్వక వందనాలు చెల్లిస్తున్నాను.**

నేను నామకార్థ క్రైస్తవకుటుంబంలో, ఆచార క్రమములో, ఆత్మీయ జీవములేని వాతావరణంలో ఆ బాల్యాన్ని గడిపాను. నా తల్లిదండ్రులకు రెండవ కుమారుడిని. నాకు తల్లి ప్రేమ, ఆప్యాయత అనుభవించు మంచి క్రైస్తవ వాతావరణంలో పెరిగే దన్యత కరువైంది. ఎందుకనగా యింటిలో కుటుంబ సమస్యలలో నలిగిపోయిన నా తల్లి నా 4వ ఏట ఆత్మహత్య ప్రయత్నం చేసింది. కొన ఊపిరితో ఉన్నప్పుడు రక్షింపబడింది కానీ మెదడు చెడిపోయి మతిలేని స్త్రీగా నేటికీ బ్రతికే ఉంది. జ్ఞానముగల తల్లిగా యిల్లు కట్టుకోలేని అసహాయత గలది.

దేవుని కృప నన్ను వెన్నంటి నడిపించింది. 10 వ తరగతి చదువుచున్న యవ్వన కాలంలో ఆధ్యాత్మిక కూడికలకు యేసన్న గారి పరిచర్యతో పాస్టరు దేవదాసుగారి ప్రసంగం నన్ను తాకింది.

మనకు జీవమైయున్న రక్షకుడు క్రీస్తు యేసే. నీ జీవితంలో గమ్యం ఏది? తన చేతులలో రుధిరం కార్చిన యేసుక్రీస్తు నా కొరకై మరణించి, గొప్ప రక్షణనియ్య వేచియున్నాడు చూడుము ఈ క్షణమే కల్వరిని ప్రేమగల క్రీస్తు కనిపెట్టున్నాడు. నీ పాపములు ఒప్పుకొనిన యెడల నమ్మదగిన వాడు నీతిమంతుడు గనుక నిన్ను సమస్తపాపము నుండి రక్షించి పరిపూర్ణుని చేసి పరిశుద్ధ జీవిగా తీర్చి ప్రధమ స్థానాన్నిచ్చే ఉత్తమ విద్యార్ధిగా లేదా వ్యక్తిగా తీర్చగలరు. నేడే అనుకూల సమయం రక్షణ దినము. కాలయాపనయేల? రమ్ము అని ఆహ్వానించిన రోజు నా హృదయాన్ని క్రీస్తుకర్పించి నా జీవితం ప్రభుకే అని నిర్ణయించుకున్నాను. అది నా నిర్ధయంకాదు. పరిశుద్ధాత్ముడే నాలో ఆ భావాన్ని కల్గించి ఒప్పింపజేసారు. ఇంటరులో క్రీస్తు ప్రేమలో సాగాను

బాప్తీస్మ అనుభవం పొందాను. యిక డిగ్రీ చదువుచుండగా దేవుని ఆత్మాభిషేకాన్ని అనుభవించి ఆ దయామయుడు, సర్వసృష్టికర్త మెల్లని స్వరాన్ని వినగల భాగ్యం పొంది ఆ దేవ దేవుని మనస్సారా స్తుతించి ఆరాధించాను. అద్భుత కార్యాలు ఆరంభమయ్యాయి. వాక్యం ద్వారా ప్రభువు మాట్లాడేవారు. 1 తిమోతి 6:11 దైవజనుడా, నీవైతే వీటిని విసర్జించి, నీతిని, భక్తిని, విశ్వాసమును, ప్రేమను, ఓర్పును సాత్వీకమును సంపాదించుటకు ప్రయాసపడుము.

బ్రతుకుతెరువుకై ఉద్యోగం చేయాలని యింటివారి కోరిక మేరకు డిగ్రీ పూర్తిచేసాను. కానీ ప్రభువు తరుచుగా దర్శించుట గమనించుకున్నాను. నాన్నగార్కి చెప్పాను. "నాన్నా, నాకు ప్రభువు పిలుపు స్పష్టంగా తెలుస్తుంది. నేను పాస్టరుగా దైవసేవ చేస్తాను. అంగీకరించండి." అని ప్రాధేయపడ్డాను. ససేమిరా వద్దని చెప్పేవారు. వ్యక్తిగత ప్రార్థనలో ఉపవాసముండి దేవుని చిత్తాన్ని కనిపెడితే శ్రేష్టమని పరిశుద్ధాత్ముడు నాలో ప్రేరణనిచ్చారు. సరే ఆ మెల్లని స్వరానికి లోబడ్డాను. కనీసం 10 రోజులు ఉపవాస క్రమాన్ని ఆచరించుటకు పూనుకున్నాను. సరిగ్గా 8వ రోజు దేవుని స్వరాన్ని, మరొకసారి ముఖాముఖిగా సందించి బోధించిన అనుభవం నా జీవితంలో అపురూప ఘడియ, మరపురాని అనుభవం.

1. "బాబూ రవీ, చేపలు పట్టువాని చేతిలో వలగానూ, నా వల నీకు అప్పగిస్తున్నాను.
2. విత్తువాని చేతిలో విత్తనములున్నట్లు నా విత్తనాలను నీకిస్తున్నాను.
3. కోత కోయువాని చేతిలో కొడవలి ఉన్నట్లు నా కొడవలి నీ కిస్తున్నాను."

అని దేవుని స్వరం నాకు బోధించి హెచ్చరించింది. మా నాన్నగారిని ప్రేమతో ఒప్పించి, దైవపిలుపు సూటిగా ఉందని నమ్మి ఎవరితో సంప్రదించకయే ఒంటరిగా దేవుని మాటలాధారంగా సెమినరీ విద్యకై బయలుదేరి పాస్టరు కోర్సు పూర్తి చేసి దేవదాసుగారి వద్ద దైవదాసునిగా నేడు నిలిచాను. ప్రభువు మహాకృపలో దైవసేవను ప్రేమించే దైవదాసుడు తన కుమార్తెను నాకు భార్యగా అప్పగించారు. ఇక ఏ స్థలంలో, ఎట్లు, ఎవరికి సేవచేయాలో స్పష్టంగా దేవుని చిత్తంకొరకు నేను నా భార్య ప్రార్థన ఆరంభించాము. మేము హనుమాన్ జంక్షన్‌లో ఉండేవారం.

దేవుని స్వరం మరలా స్పష్టంగా వినిపించింది. "విజయవాడ చుట్టుగుంట" నాకాప్రాంతం తెలియదు. అబ్రహాముతో మాట్లాడిన దేవుడు స్వరం విని విధేయుడై

సాగిపోయిన వైనం నన్ను ధైర్యపరిచింది. కరపత్రాలు పట్టుకొని యింటింట పంచుతూ కొన్ని నెలలు గడిపాను. మందిరము పేరు గురించి కూడా ప్రార్థించగా, హెబ్రీ 12:22,29 వాక్యం ద్వారా దేవుని చిత్తం గ్రహించాను. "అందువలన మనము నిశ్చలమైన రాజ్యము పొంది, దైవ కృపకలిగి యుందుము. ఆ కృప కలిగి వినయ భయభక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము." హిందువుల మధ్య సేవ ఆరంభించాను.

"దైవ కృపా ప్రార్థనామందిరము"

అనే పేరుతో సేవ ప్రారంభమైంది. యిల్లు అద్దెకు తీసికొని దిగాను. కొన్ని నెలల తరువాత అనేక కష్టాలు సహించి, ఆర్థిక ఇబ్బందుల నెదుర్కొని విశ్వాస జీవితం ఆరంభించాను. ఒక వృద్ధ స్త్రీ పరిచయమయింది. ఆ ఒక స్త్రీ కోసం 5 లేక 6 నెలలు ఓర్పుతో సేవ కొనసాగించాను. నేడు 50 మందికి పైగా హిందువులు ప్రభువును స్వీకరించగా కొందరు బాప్తీస్మమునకు ముందుకు వచ్చారు. రామవరప్పాడులో కొందరిలో చిన్న సంఘం బొంబాయి కాలనీలో కొందరు విశ్వాసులను ప్రభువిచ్చారు. ఎఫెసి 1లో సంఘం దేవుని ఆలోచన, దాన్ని స్థాపించిందీ ఆయనే ఉద్దేశించారు ఆయనే దానికి గమ్యాన్ని నిర్దేశించారు. మరత్తయి 16:18 "నా సంఘమును కట్టుదును. పాతాళలోక ద్వారాలు దాని ఎదుట నిలువనేరవు" కాలాలు మారినా, పరిస్థితులు ప్రతి కూలించినా ఆయన తన సంఘాన్ని కడతారు. ఎందుకంటే అది దేవుని ఆలోచన. ఎఫెసి 1:6 జగత్తు పునాది వేయబడక ముందే ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.

మా వీధి గీతా మందిరమునకు వచ్చు పూజా స్త్రీలతో సందడిగా ఉంటుంది. పల్లెటూరి అమాయకత్వంతో కలుపుగోలు తత్వంతో అమ్మాజీగారు కృష్ణ దేవుని భక్తితో కాషాయి వస్త్రాలు ధరించి యోగిగా నున్న రిటైర్ట్ ఆఫీసరు తాతగారి పరిచర్యకై మా ప్రాంతంలో నివసిస్తూ, మా సేవకు అండగా నిలిచారు. నేడు 100 సంవత్సరాలు పైగా వయస్సుతో జీవించి ఉన్నారు.

వారు మంచి సాక్షిగా ప్రభువు విశ్వాసంలోకి నడిపించిన ఆ తాతగారు, నా ప్రభుని సేవలో రక్షణ బాప్తీస్మ అనుభవాన్ని పొంది గొప్ప శాంతితో నా బాప్తీస్మ పరిచర్యకు పాస్టరు షాలేము రాజుగారు సహకరిస్తున్నారు. ప్రభువులో ఆనందిస్తున్నారు. తన 98వ ఏట రొట్టె ద్రాక్షరసం తీసుకొని తరిస్తున్నారు.

గత సంవత్సరం అమెరికా నుండి కొన్ని నెలలు విజయవాడలో స్వంతయిల్లు క్రొత్తగా కొనుక్కొని కాపురముంటున్న క్రైస్తవ కుటుంబాన్ని కనుగొన్నాను. యింటిలో గెత్సెమనెలో క్రీస్తు ప్రార్థించిన పటం చూచి కరపత్రాలు పంచు పనిలో లోనికి ప్రవేశించి పలుకరించగా వీరు దేవుని ప్రేమించువారని గుర్తించి మా సంఘానికి ఆహ్వానించాము. యిటీవల వారు సేకరించిన ఈ తరం సాక్షులు, ఆధ్యాత్మిక కదంబమాల పుస్తకాలు నన్ను, నా చిన్న మందగా నున్న సంఘాన్ని ఎంతగానో ఆత్మీయ మేలులనందించింది.

యిటీవల పవిత్రక్షేత్రాలు సందర్శించి ఆత్మీయంగా ఉత్తేజితులైన శ్రీ సుందర రావు అయ్యగారు, గ్రేస్ విజయమ్మగారు వారి అనుభవాలను మా సహవాసంలో పంచుకోగా మేము చాలా సంతోషించి దేవుని స్తుతించాము. అమ్మగారికి ప్రభువును నమ్మిన వారంటే చాలా ప్రేమ అభిమానం. అందరి సాక్షాలు వినాలనే ఆశగలవారు. నాది చాలా చిన్నసేవ. చిన్న సాక్ష్యము అయినా నాలో ఉన్న దేవుడు గొప్పవాడు గనుక యీ సాక్ష్యం మీకందించే ఆ ప్రభువుకు వేలాది స్తోత్రాలు.

నా సేవకై ప్రార్థించండి. అందరమూ సాక్షులము. ప్రభువు కృప మనతో ఉండుగాక ఆమెన్!

నా అడ్రస్
పాస్టర్. కె.జె.డి. ఆర్. రవి
దైవకృపా ప్రార్థనా మందిరము
డోర్. నెం. 30-20/2-15, గీతా మందిరం రోడ్డు,
చుట్టుగుంట, విజయవాడ.

# 11. నేను నమ్మిన క్రీస్తు నన్ను జ్ఞాపకము చేసుకొని ఉన్నత విద్యనిచ్చి సాక్షిగా నిలిపారు.

**- ఆది/హెప్సీ, న్యూయార్క్, అమెరికా**

యెషయా 44:21



"నీవు నా సేవకుడవు, నేను నిన్ను మరిచి పోజాలను"

**<u>పరిచయము :</u>**

ప్రభువునకు స్తుతిస్తోత్రములు. నా పేరు ఆదిలక్ష్మి. హిందూ కుటుంబం నుండి క్రీస్తును స్వీకరించిన పిదప హెప్సీగా నా పేరు మారింది. నా కాలేజీ చదువుల వరకు నేను విగ్రహారాధన చేసేదాన్ని. విద్యార్థినిగా నుండుగా నా స్నేహితులు క్రైస్తవులైనందున వారితో స్నేహంగా ఉండి వారి క్రైస్తవ ఆరాధనలలో పాల్గొనేదాన్ని. క్రీస్తు ఎవరో తెలియక పోయినా వారితో సండేస్కూలులో తోడుగా నుండి కాలము గడిపేదాన్ని. మా దేవతలతో పాటు క్రీస్తు కూడా ఒక దేవుడేనని నమ్మేదాన్ని. మా బంధువులలో చాలామంది విగ్రహాల మధ్య క్రీస్తు పటాన్ని నిలిపేవారు. చాలా కాలము గడిచిన తర్వాత క్రమంగా క్రీస్తు ఎవరో తెలిసికోవాలని ఆసక్తితో తెలుసుకోగలిగాను. క్రీస్తు జీవితము గూర్చి, పాపము, రక్షణ, సిలువ, పునరుద్ధనము గూర్చి చాలా వివరముగా గ్రహించాను. క్రీస్తు రక్తధారలచే మన పాప జీవితం ప్రోక్షణ చేయబడి ఆయనను నమ్మినందుననే శక్తివంతులమై విజేతలము కాగలమని నమ్మాను. నా నమ్మకము నాకు ఆశ్చర్యము కల్గించింది. కానీ పూర్తిగా ఆ శక్తిని ఆశ్రయించి క్రీస్తుతో సన్నిహిత సంబంధబాంధవ్యాలు కల్గినందున నా రక్షణ స్థిరతకై నా స్నేహితులు భారంతో ప్రార్థించేవారు.

మారుమనస్సు అనుభవం పొందుట : ఒకరోజు నా స్నేహితురాలు ప్రార్థనా కూటమునకు నన్ను ఆహ్వానించింది. ఆ రోజు దైవజనుని ప్రసంగ సారాంశము ఆ సంగీతములో భావాలు నన్ను ఆకర్షించాయి. ఆ రోజు నా జీవితంలో మరపురాని రోజు. అందరము పాపులము. పాపములను క్షమించే అధికారము క్రీస్తుకే ఉంది. పరలోకములో నిత్యము జీవించే ధన్యత కావాలంటే పాపక్షమాపణ ద్వారా రక్షణ స్థిరత కల్గియుండాలి. అప్పుడే నిజమైన శాంతి, ఆనందం కల్గి ఈ లోకంలో జీవితం ఆనంద

యాత్ర విశ్వాసయాత్రగా మారుతుందనియు మన జీవితాధికారం ఆయన చేతికిస్తే మన కోరికలన్నీ సిద్ధింపజేయు సమర్థుడు. ఈ క్రీస్తేనని చాలామంది సాక్ష్యము చెప్పుట ద్వారా నేను నమ్మాను. నిన్నే ప్రేమింతును. నిన్నే సేవింతును. నిన్నే ఆరాధింతును. నీకే నా జీవితం అంకితమిస్తాను. ఈ పాటల్లో అర్థమంతా నాకు గ్రహింపు కలిగింది. ఏ మంచి నాలో లేకున్నా వేళ నన్ను ప్రేమించావు. సర్వాధికారి ప్రభువు వార్త చాటెదను. నిజమే ఇదే మంచి మార్గమని తెలుసుకున్నాను. ఆ రోజే రక్షణ స్థిరత పొంది చాలా శాంతిని పరమానందంతో దేవుని స్తుతించాను. నేను నమ్మిన దేవుళ్ళ వంటి వాడు క్రీస్తు కాదు గానీ సజీవుడు. ప్రేమామయుడు సర్వశక్తి గలవాడు. మా హిందూ మతంలో దేవతలు దేవుళ్ళు పెండ్లిళ్ళు చేసుకుంటారు. బహు భార్యలుంటారు. ముక్కోటి దేవతలలో ఎవరూ శాంతినివ్వలేరని నాకు తెలిసిపోయింది. ఈ దేవుడే నాకు అవసరమైన రక్షకుడని స్థిరపడ్డాను. నాకు వాక్యము ద్వారా నా రక్షణానుభవాన్ని స్థిరపర్చుకున్నాను.

'మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును. నీతిమంతుడు గనుక మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేయును. నా బాల్యము నుండి మంచి వ్యక్తిగానే బ్రతికాను. అబద్ధాలాడుటకు భయపడేదాన్ని. అబద్ధాలు చెప్పేవారంటే అసహ్యంచుకునేదాన్ని. మా బంధువులలో కొందరు భార్యభర్తలు ఒకరి గురించి మరొకరు అబద్ధాలు చెబుతూ బ్రతికేవారు. కొందరు భార్యలు భర్తల మోసపు జీవితాలను బట్టి దుఃఖపడేవారు. నేను వారి అపనమ్మకాన్ని బట్టి విమర్శించే దాన్ని. నాలో ఈ బలహీనతను గూర్చి స్పష్టంగా చెప్పారు. తీర్పు తీర్చకుడి. తీర్పు తీర్చుట నా పని. వాక్యానుసారంగా సున్నితమైన మనస్సాక్షినిచ్చి ఏది మాన్యమైనవో, ఖ్యాతిగలవో తెలియజేసేవారు. అద్దంలో చూచినట్లు వాక్యం నన్ను సరిచేయుటలో నేను ఆనందించేదాన్ని. క్రీస్తు స్వభావమైన క్షమ నాలో నేర్పించారు. దీనివల్ల నాలో దివ్యమైన శాంతి నిండి వుండే దేవుని వాక్యమంటే నాకు మధురమైన భావం కలిగి రుచి చూచి ఎరిగితిని. యెహోవా ఉత్తముడనియు అంటూ చూపమని ప్రార్థించగా వాక్యము ద్వారా నాకు నేర్పించి చూపించారు.

యెషయా 43:25 'నేను నేనే నా చిత్తానుసారముగా నీ అతిక్రమములను తుడిచివేయుచున్నాను. నేను నీ పాపములను జ్ఞాపకము చేసికొనని, ఆది క్రైస్తవుల పెంతుకొస్తు అనుభవం ద్వారా కనిపెట్టి శక్తి పొందాలని ఆశ కల్గియుండేదానను.

దానికి ప్రార్థన, వాక్యము, సహవాసం రొట్టె విరచు అనుభవాలు కావాలంటే నాకు బాప్తీస్మము అవసరమని గ్రహించాను. దీనికై నా స్వకీయులు అభ్యంతరము పెట్టగలరని తలంచి తీవ్రంగా భయపడ్డాను. మరలా నాకు జవాబుగా వాక్యం చేతనే కర్తవ్యాన్ని బోధించుట నా పట్ల దేవుని కృపయే. మత్తయి 10:28 'మరియు ఆత్మను చంపనేరక దేహమునే చంపు వారికి భయపడకుడి గాని ఆత్మను దేహమును కూడా నరకములో నశింపజేయు వానికి మిక్కిలి భయపడుడి. ఈ సందేశము నాకు బహు ధైర్యము కల్గించాయి. ఇక ధైర్యముగా బహిరంగ సాక్షిగా నుండాలని నిర్ణయించుకోగల్గాను.

ఒక ఆదివారం ఆరాధన తర్వాతా బాప్తీస్మము కావలసిన వారు తీసుకొనవచ్చునని ఆహ్వానించగా నికోదేము గూర్చి నీటి ద్వారా ఆత్మ ద్వారా జన్మించుట క్రీస్తు వివరించినది నాకు ఆదర్శమైంది. ఇంటిలో ఎవరికీ తెలుపలేదు. ఆరాధనకు ఆదివారం వెళ్ళినట్లే వెళ్ళాను. ఆ తర్వాత ఈ విషయము తెలిసికున్నారు. నా ఇంటి వారు బంధువులంతా నాపై వ్యతిరేకంగా నిలిచారు. అవివాహితగా నేను మతం మార్చుకొనుట వలన భవిష్యత్తులో నా పరిస్థితి క్లిష్టము గనుక వారు భయపడి నాకు విరోధులయ్యారు. గతంలో క్రీస్తును నమ్మకముంచు వారంతా చాలా ప్రేమించేవారు. నాకు అండగా దేవుడే నా అన్నయ్య ద్వారా ఆదరణ పొందు ధన్యతనిచ్చారు. నా నూతన మత స్వీకరణను మా అన్నయ్య వ్యతిరేకించలేదు. విద్యాభ్యాసం లో మా నాన్న నాకు అండగా లేరు. ఆ సమయంలో అన్నయ్య చూపిన ప్రేమ ప్రభువు ద్వారా పొందానని నమ్మి స్తుతించాను. ఆ తర్వాత కూడా చాలా శ్రమలు ఎదుర్కొనవలసి వచ్చింది. అన్ని శోధనల బాధలలో దేవుడే నన్ను కాపాడి నడిపించారు. తప్పించి దీవించారు. ఆ రోజుల్లో ఆంధ్రవిశ్వ విద్యాలయంలో మాస్టరు డిగ్రీ చదువులో నన్ను నిలబెట్టారు. ఆ సమయంలో చాలా నిష్టగా భక్తిని ఆచరించే కొందరి విశ్వాసుల సహవాసం లభించింది. లేమెన్స్ ఎవాంజిలికల్ ఫెలోషిప్ వారి సహవాసంలో వాక్య సమృద్ధి చేత నా ఆత్మ బహుగా బలపడింది. ఆ రోజుల్లో ఆదివారాలలో ప్రవేశ పరీక్షలు జరిగేవి. సబ్బాతుదినాన్ని పరిశుద్ధముగా ఆచరించుటలో దీక్షను ప్రభువే నేర్పారు. ప్రతి అనుభవంలో వాక్యము నాకు ఉపాధ్యాయునిగా నుండి విలువైన పాఠలెన్నో నేర్పించేది. 'నా విశ్రాంతి దినమున వ్యాపారము చేయకుండ నాకు ప్రతిష్ఠిత దినమని నీవు ఊరకుండిన యెడల ఆ దినము మనోహరమైదనియు, ఘనమైనవని ఎంచి నీ కిష్టమైన పనులు చేయక వ్యాపారము

చేయక లోకవార్తలు చెప్పుకొనక యుండినచో నీవు యెహోవాయందు ఆనందించెదవు. దేశము యొక్క ఉన్నతమైన స్థలముల మీద నిన్నెక్కించెదను. యాకోబు స్వాస్థ్యము నీ అనుభవంలో ఉంచెదను' ఈ వాక్యం ఆదరించింది. నా విద్యాభ్యాసము అనంతరం ఒక కాలేజీలో లెక్చరర్‌గా ఉద్యోగము చేయసాగాను. నా భవిష్యత్తు, వివాహము నా ఉ ద్యోగములో స్థిరత గూర్చి ప్రార్థించాను. అద్భుతంగా నా కుటుంబీకులతో ప్రభువే మాట్లాడి కల ద్వారా దైవజనుల ప్రవచనం ద్వారా ముగ్గురు ఉన్నత విద్యకై అమెరికాకు వీసా లభించునని తెలియజేశారు. నా దీన ప్రార్థన ఆలకించి నాకు జవాబు మరలా వ్యాకధారంగా లభించింది.

యెషయా 44:21 'నీవు నా సేవకుడవు. నేను నిన్ను నిర్మించితిని. నేను నిన్ను మరిచిపోజాలను.' ఎంత గొప్ప వాగ్ధానము. నాకు తెలియని బంధువుల ద్వారా నా అమెరికా ప్రవేశం వివరాలు తెలిశాయి. ప్రవేశ పరీక్షలు నేను వ్రాయలేదు గాని సమస్తము సిద్ధమయినవి. ఆ తర్వాత ప్రవేశ పరీక్షలు వ్రాసాను. గొప్పగా మార్కులు రాలేదు గాని వీసా లభించింది. ఆదివారం ఆరాధనలో పాస్టరు గారి సందేశం దేవుని చిత్తంలో సమస్తము సమకూడి జరుగునని అర్థమయింది. మాస్టర్సు డిగ్రీ చదువుటకై అమెరికా ప్రవేశించాను. అన్యప్రాంతంలో దైవ సన్నిధి దూరం కాకుండా ఏ శోధనలో ప్రలోభాల్లో పడకుండా ప్రార్థన బాగా చేసుకొనే దానను. నాకున్న కొద్ది డబ్బుతో 10 శాతం ప్రభువు సేవకివ్వాలని ప్రభువే వాక్యం ద్వారా నేర్పారు. పరలోక ధన నిధులతో నిన్ను దీవిస్తానన్నారు. ఈ రీతిగా నాకేలోటు రాలేదు. మరలా దైవజనుని సందేశాల ద్వారా అనుదిన వాక్య పఠన భాగంలో దేవుడు సూటిగా నాతో మాట్లాడేవారు. రొట్టినడిగితే రాయినిస్తారా? చేపనడిగితే పామునిస్తారా? పరలోకపు తండ్రి శ్రేష్టమైనవే తన బిడ్డలకు దాచి ఇస్తారని నమ్మాను. విశ్వాసులముగా మనము నమ్మిన దేవుడు నిన్న నేడు రేపు ఒకే రీతిగా నుండి భవిష్యత్తు పూర్తిగా తెలిసిన దేవుడు. దేనిని గూర్చి చింతించక జీవితంలో నమ్మకమైన దేవునిపై ఆధారపడాలని తలంచాను. విధేయతతో ఆయనపై నమ్మకముంచినప్పుడు ప్రతి ఈవిని దయచేయగలరు. ఇదే విశ్వాసముతో అమెరికాలో చాలా ధైర్యంగా జీవిస్తున్నాను.

మంచి భక్తుల సహవాసం లభించుట టివి పరిచర్యలు నమ్మకంగా చేస్తూ సెల్‌ఫోను ద్వారా ప్రార్థనలు నిర్వహించే దంపతులైన గొప్ప విశ్వాసులు పరిచయము కలిగింది.

వారు అజరయ్య గారు సతీమణి శశకళ గారు హిందూ విశ్వాసం నుండి నా వలె విద్యాభ్యాసం సమయంలో స్నేహితుల ద్వారా క్రీస్తును నమ్మిన గొప్ప అంకిత భావం గల విశ్వాసి వారు ఫోను ద్వారా విలువైన ఆత్మీయపాఠాలు నాకు నేర్పించసాగారు. వారి పరిచయం ద్వారా ఎందరో గొప్ప విశ్వాసుల సాక్ష్యాలు విని ఆత్మీయంగా బలపడుచున్నాను. నేను న్యూయార్క్‌లో, అమెరికాలో ఉన్నాను. వారు చికాగో నుండి నన్ను ఒక పర్యాయము దర్శించగా చాలా ఆనందించి దేవుని స్తుతించాను. బంధు ప్రేమను మించిన క్రీస్తు ప్రేమ అనుభవంలోకి వచ్చింది. ఆత్మీయ తల్లిదండ్రులుగా నేటికీ నాకు మంచి తోడునిచ్చారు. వెబ్‌సైట్‌లో వీరి పరిచర్యలు గమనించవచ్చు. విశాఖలో రక్షణ స్వరం మందిరము నిర్వహిస్తూ పత్రికను నడుపుచున్నారు. నేను ప్రస్తుతము 2010 సంవత్సరం నుండి ప్రత్యేక శాఖలో మాస్టరు డిగ్రీ పొంది మంచి ఉ ద్యోగిగా స్థిరపడ్డాను. ఎంతో క్లిష్ట పరిస్థితులలో నాకు లభించిన ఉద్యోగము ప్రభువు నాకిచ్చినదని నా నమ్మకము. నేను క్రినికల్ డైటీషియన్ ఉద్యోగముగా మార్చారు. ఇక నా వివాహము దేవుని చేతిలో ఉందని నా నమ్మకము. నేను నిరీక్షణలో మంచి విశ్వాసిని భర్తగా దేవుడిస్తారన్న నిరీక్షణతో ప్రార్థనా పూర్వకముగా వేచియున్నాను. తగిన సమయంలో ఆయన తన గుప్పిలి విప్పి ప్రతి జీవి కోర్కెలను తీర్చగలరలనే నమ్మకం నాలో ఉంది.

ఎన్నిక లేని అనామక జీవితం నుండి అందలమెక్కించి నన్ను తన భక్తుల సహవాసంతో కూడి తన రెక్కల క్రింద కాచిన రీతిగా నేటి వరకు ప్రభువు కాపుదల నిచ్చిన నా రక్షకుడు నాకు అండ కోట దుర్గము. చదవరులందరకూ నేను వినయముతో ఇచ్చు సందేశమేమనగా మన జీవితాన్ని నిర్ధేశించువాడు సజీవుడైన క్రీస్తు ఆయన వాక్యము మన పాదములకు దీపము. త్రోవకు వెలుగు. ఏ దేవుడు కూడా సజీవుడు కారు. క్రీస్తే నిజ దేవుడని నమ్మి నిత్యజీవం పొందండి. ఇంత ప్రేమకు కారణము ఎరుగనైతిని నా దేవా, ఎంచతరమా నీ ప్రేమా. సన్నుతించక సాగెదను. ఆమెన్! హల్లెలూయా.

# 12. అన్ని పరిస్థితులకు సరిపోయిన రక్షకుడు నేను నమ్మిన నా యేసు

**- అరుణాప్రసాద్, న్యూయార్క్, అమెరికా**



హెబ్రీ 6:10-11 "మీరు చేసిన కార్యమును, మీరు పరిశుద్ధులకు ఉపచారము చేసి, ఇంకను ఉపచారము చేయుచుండుట చేత తన నామమును బట్టి చూపిన ప్రేమను మరచుటకు ఆయన అన్యాయస్తుడు కాడు"

**<u>పరిచయము :</u>**

ప్రభువు కృపలో మీతో నా సాక్ష్యము పంచుకొను ధన్యతనిచ్చిన దేవునికి నా కృతజ్ఞతలు. మా బాల్యము నిజామాబాద్‌లో గడించింది. నేను అన్నయ్య, అమ్మనాన్నలు ఉపాధ్యాయులైనందున క్రమశిక్షణలో పెరిగాము. అల్లారు ముద్దుగా అపారప్రేమ పొందాము. నా పేరు అరుణ. నా అన్నయ్య పేరు భాను. నాని అని పిలుచేవారము. మా అమ్మమ్మ పేరు సీత మహాలక్ష్మీ అయినను క్రీస్తును నమ్మినందున పేరు సంతోషమ్మగా మారింది. క్రైస్తవ విశ్వాసంతో పరిశుద్ధాత్మని పరిచర్యలో అద్భుత క్రియలు జరిగిస్తాడనియు, వారు నమ్మిన బైబిలు వాక్యం కీళ్ళను మూల్గులను చీలుస్తూ భక్తిపరులు గల వ్యక్తులను మార్చగలదు. క్రీస్తు కొరకు సాక్షమించుట, విశ్వాసాన్ని ఇతరులతో పంచుకొనుటకు స్ఫూర్తినిస్తుంది. ఇదే మా అమ్మమ్మ జీవితంలో గమనించిన సత్యాలు. ఆమె నమ్మిన క్రైస్తవ సత్యాలు మా అమ్మ లలితమ్మకు కుమారుడు సజ్జాబర్న బాస్ గారు నేడు గుడివాడలో దైవ పరిచర్యలు కొనసాగిస్తున్న మామయ్యకు నేర్పించారు. దేవుని నమ్మినందుకు ఎన్నో ప్రతికూలాలు అడ్డంకులు తప్పవు గానీ ఆ పరిస్థితుల్లో దేవుని ఆశ్రయించి ఆ సమస్య దేవుని చేతికి అప్పగించగా ప్రతి కీడు మేలుగా మార్చగలరని నేర్పించింది. క్రీస్తును నమ్మి రక్షణ పొందగా నిత్యత్వానికి వారసులగుట ద్వారా పరలోక రాజ్యవారసులై బంగారు వీధులలో తిరిగే నిరీక్షణనిస్తుంది. అప్పటికి హిందు వివాహం చేసుకున్న మా అమ్మ వెంకటేశ్వర్లనే పేరు గల మా నాన్నను క్రైస్తవ విశ్వాసములోకి మార్చగలననే ధీమాతో ఉండేది.

1 కొరింథీ 7:16 'ఓ స్త్రీ, నీ భర్తను రక్షించెదవో లేదో నీకేమి తెలియును? ఈ

వాక్యం అమ్మను ధైర్యపర్చగా మా అమ్మ మా నాన్న తన నిర్లక్ష్య స్వభావము గలిగి శ్రమలు పెట్టగా ఓర్పుతో భరించుట చూచాను. శ్రమలంటే పేకాట ద్వారా బాధ్యతలు లేని జీవితం జీవించేవాడు. వారి ప్రేమ మాత్రము అపురూపంగా ఉంటూ మమ్ములను ప్రాణంగా చూచేవారు. అమ్మ మాత్రము తన కుటుంబము ఉద్యోగము, సమాజము, బిడ్డలు ఇవన్నీ దేవుడిచ్చిన దానమని దీవెనల ఫలితమని నమ్మింది. నాన్న మాత్రం పేకాట వ్యవసనానికి బానిసగా మారి తన జీతం పూర్తిగా నష్టపర్చేవారు. కుటుంబ బాధ్యత లెరుగక మాసిపోయిన వస్త్రాలతో ఇల్లు చేరిన నాన్నను మా అమ్మ పల్లెత్తు మాట అనేది కాదు, క్రీస్తు చూపించగల ఆప్యాయతతో ఆదరించి, చిరునవ్వులు చూపిన సహనము మా బాల్యంలో ఏడు సంవత్సరాలుగా గమనించగా, నా తల్లి ప్రార్థనలో గొప్ప మార్పు చూచింది. ఆ రోజు అమ్మకి ఒక కల వచ్చింది. ఆ కలలో పెద్ద పాము కనిపించింది. ఇంట్లోకి ప్రవేశించిన పామును అమ్మ మూడు ముక్కలుగా చేసి చంపి, సాక్షము కొరకు దాచినట్లు కల చూచింది. దాని నెరవేర్పుగా ఒక రోజు పేకాట నుండి ఇంటికి వచ్చిన మా నాన్న అమ్మతో 'లలితా, మనల్ని ఇంత వరకు పీడించిన సైతాను చచ్చిపోయింది' అన్నారట. అమ్మ నమ్మిన విశ్వాసాన్ని నాన్న కూడా నమ్మి స్వీకరించి క్రీస్తు సిలువ ధ్యానం ద్వారా పాపాలకు పశ్చాత్తాపపడి సంఘక్రమంలో రక్షణ పొంది ఆ తర్వాత బాప్తీస్మము పొందారు.

అమ్మనాన్నలు రక్షణనుభవం తర్వాత వారి విశ్వాస జీవితానుభావాలే నేటికి అన్నకు నాకు గొప్ప స్ఫూర్తి ఆదర్శాలుగా నిలిచాయి. మా బాల్యమంతా శాంతి, ఆనందంతో కుటుంబము యెహోషువా వలె నేను నా ఇంటివారు యెహోవానే సేవిస్తామని ఘనంగా సాక్ష్యమిచ్చేవారు. వారి భక్తి ప్రభావమే అద్భుతాల నిలయమయింది. నేడు నేను అన్నయ్య కుటుంబ సమేతంగా ఉన్నత విద్యతో అమెరికాలో స్థిరపడ్డాము. మా తల్లిదండ్రులు అచంచల విశ్వాసము, అవిరామ కృషి, అకుంఠిత దీక్ష వల్ల మేము సమర్థులుగా సాక్షులుగా నిలిచాము. 2 తిమోతి 1:5 'ఆ విశ్వాసము మొదట నీ అవ్వయైన లోయిలోను నీ తల్లియైన యునీకేలోను నివసించెను". మా అమ్మమ్మ మొదటిలో హిందువుగా నుండగా మా తాత గారికి అస్వస్థత కల్గింది. ఎవరో ఇంటింటికి క్రీస్తు సువార్త ప్రకటించే పాదాలు సుందరం కాగా వాటి ఫలితమే మా తాత గారి అద్భుత స్వస్థత. యేసు నామ ప్రభావం గ్రహించి క్రైస్తవులయ్యారు. నలుగురు బిడ్డలతో తాతయ్య, అమ్మమ్మ క్రీస్తును

స్వీకరించారు. సేవకు సమయము, ధనము ఇవ్వవలసినదిగా వారి స్ఫూర్తి మా అమ్మకు నాకు అన్నయ్యకు దండిగా లభించింది. దుష్టుల ఆలోచన చొప్పున నడువరాదని వాక్యాన్ని దివారాత్రులు ధ్యానించాలని అమ్మ మాకు నేర్పారు. వాక్యము ఖండితంగా నేర్పించేవారు. అనేకులు సేవకుల అవసరాలలో పాల్గొనాలని చెప్పారు. నాలో నగలు, ఆడంబర దుస్తుల కాంక్ష నాలో లేదు. దాచుకున్న సొమ్ముతో మా ఇంటికి వచ్చిన భక్తులకు ఇచ్చుటలో ఆనందించేదాన్ని వాక్యాలు కంఠత నేర్చుకోమని దండించిన తల్లిదండ్రుల ఆశయు నేడు మా బిడ్డలు కొన్నివందల వాక్యాలు నేర్చుకోగల ప్రతిభ పొందుట దేవుని కృప.

మా అమ్మ చెల్లెలు లీలాకుమారి గారు గొప్ప విశ్వాసి. జహీరాబాదులో భర్త గారితో గొప్ప సేవచేశారు. ఎందరో విద్యార్థులకు ఆత్మీయతలో ఆధ్యాత్మక బలాన్ని అందించగా నా భర్త ప్రసాద్ గారు ఆమె వల్ల మేలు పొందిన వారే, ఆమెకు ఇద్దరు సంతానము, రక్త దోషం వల్ల మరణించారు. అనేకులను వారి స్వంత బిడ్డలుగా ప్రేమించారు. నేను ఆంధ్రలో ఎమ్మెస్సీ విశాఖలో చదివాను. అన్నయ్య భాను ఎమ్మెసీ ఫిజిక్స్‌లో చదివి అమెరికా చేరాడు. అన్నయ్య కంప్యూటరు చదువుతో పాటు ఫార్మసీ చదివి వ్యాపారములో స్థిరపడ్డాడు. దైవ సేవకు నా కుటుంబంతో పాటు అమెరికాలో నుండి నేడు సేవ చేస్తున్నాము. నేను ఫార్మసీ వ్యాపారం చేసాను. దైవ సేవలో నున్న ప్రసాద్ గారితో నలుగురు బిడ్డలతో అమెరికాలోనే ఉన్నాను. నా అన్నకు విశ్వాసియైన శాంతితో వివాహమైంది. బిడ్డలతో సేవ, వ్యాపారంలో సాగిపోతున్నారు.

**గతంలో నా విద్యార్థి జీవితం :**

నా రక్షణానుభవం చాలా సాఫీగా అమ్మ నడిపింపుతో సాగింది. రక్షణ అనగా నోటితో ఒప్పుకొని హృదయంలో విశ్వసించాలనియు సిగ్గుపడకుండా సాక్ష్యమివ్వాలని నేర్చుకున్నాను. లూకా 9:26 'నన్ను గూర్చి సాక్ష్యమివ్వాలంటే సిగ్గు పడినచో దేవదూతల ముందు సిగ్గు పడగలడు' నూతన విశ్వాసికి శిష్యత్వాన్ని గూర్చి బోధిస్తే అతని విశ్వాసము లోతుగా వేళ్ళి నిలచి బలమైన చెట్టుగా నిలుస్తుంది. మనస్సులో నెమ్మది శాంతి నెలకొంటాయి. ఎంతసేపు ప్రార్థిస్తున్నామని కాదు గాని ప్రార్థన ఎలా చేస్తున్నామో అది ముఖ్యము దేవుని ఆత్మ మనము ప్రేరేరింపబడుటకు సహాయ పడి ప్రతి అవకాశం వాడుకొనేలా కృతజ్ఞతలు జీవించుటకు తోడ్పడుతుందని నేను చాలా నేర్చుకున్నాను.

నేను హాస్టల్లో ఉండగా చాలా మౌనంగా నా పని చూచుకొనేదాన్ని. అందరూ నన్ను చాలా ఇష్టపడేవారు. ఎప్పుడూ చెరగని చిరునవ్వుతో పాటలు పాడుతూ తిరిగే దాన్ని. నేను ప్రభువు సన్నిధిని మోస్తున్న అనుభవాన్ని నా స్నేహితులంతా గుర్తించే వారు. పాటలు శ్రావ్యంగా పాడుట చేత కాదు గానీ, ఎప్పుడూ నా నోట క్రొత్త పాట దేవుడిచ్చేవాడు. కొందరు ఒంటరిగా నిరాశలో హాస్టల్లో బెంగతో ఉన్న స్నేహితులు నా పాటలు వింటూ ఉత్సాహపడే వారమని సాక్ష్యమిచ్చే వారు. నాలో నిలిచియున్న ఆనందం కావాలని కోరేవారు. నేను వెళ్ళు సహవాసమునకు వారిని ఆహ్వానించే దాన్ని. నాకు ప్రాధాన్యత నిచ్చి ప్రెసిడెంటు గానుంచారు.

నా కర్తవ్య నిర్వహణలో చూపించు సమర్థతను బట్టి చాలా మంది సన్నిహితులైన స్నేహితులుండేవారు. నా జూనియర్ శాంతి విజయవాడ వాస్తవ్యురాలు, నాతో చాలా ప్రేమగా మెలిగేది. నా తల్లి వ్రాసిన ఉత్తరాలన్న నా స్నేహితులంతా పౌలు సంఘములకు వ్రాసిన లేఖల వలె ఎన్నో ఆత్మీయ సలహాలతో నిండి యుండేవి గనుక. చదివి ఆధ్యాత్మిక బలం పొందే వారు నేటికి నా స్నేహితులు అమ్మ ఉత్తరాలను దాచుకుని గౌరవించుట నా కానందం కల్గిస్తుంది. నా స్నేహితురాలు శాంతి ఆ తర్వాత నా అన్నకు భార్యగా నాకు వదినగా మారింది. నేటికీ మా స్నేహబంధం ఎంతో గొప్పగా నిలిచే ఉంది. అమ్మ వ్రాసిన ఉత్తరాలను శాంతి నేటికీ జ్ఞాపకం చేస్తూ నా బలహీనతలో తల్లి వలె ఆదరించుట నా భాగ్యం. ఒకసారి కాలేజీ చదివే రోజుల్లో క్రిస్మస్ పార్టీలో నేను దైవ సందేశాన్ని సాక్ష్యాన్ని వివరించాను. ఆ తర్వాత ఒక విద్యార్థి నన్ను చేరి అక్కా అరుణ గారి సందేశానికి నాతో పాటు అవాక్కాయినవారెందరో ఉన్నారు తెలుసా? ఎంతో బాగా మాట్లాడావని నన్ను అభినందించింది. ప్రతి పనిలో దైవ సన్నిధి వెదకి ప్రార్థించేదాన్ని. నా సీనియర్ రంగనాధన్న జూలియస్ ఆధ్యాత్మిక సలహాలందిస్తూ నా పనులను గుర్తించి ప్రశంసించేవారు. నా విద్యాకాలంలో అనేకులు ఆధ్యాత్మిక మేలులు పొందుటను బట్టి దేవుని ఘన పరిచేదాన్ని. 'నన్ను బలపర్చు వాని యందే సమస్తము చేయగలను' నిజమే ఎవరి మనస్సు దేవునిపై పూర్తిగా ఆనుకొని ఆధారపడి జీవిస్తారో వారు విజేతలుగానే రాణిస్తారు.

నా వివాహ జీవితారంభం.. తల్లిదండ్రుల ఆకస్మిక మరణం :

నిజామాబాదులో మా తల్లిదండ్రులు ఉపాధ్యాయులుగా పని చేసే వారు. ఇంటిలో

ప్రవేట్లు చెప్పేవారు. వారికి విద్యతో పాటు క్రీస్తు గూర్చిన సువార్త బోధించుట పరిపాటి. ఎందరో క్రీస్తును రక్షకునిగా అంగీకరించుట ద్వారా నేడు గొప్ప విశ్వాసులయ్యారు. మా అన్నయ్య భాను స్నేహితుడైన సాంబశివరావు వారి స్నేహితుడి తమ్ముడైన ప్రసాద్ గారు కూడా అమ్మకు ప్రియమైన శిష్యుడై, వారి సేవలకు ముగ్ధుడై నేడు నా భర్తగా నిలిచారు. ప్రసాదు గారు నా బాల్య స్నేహితులు. ఆయన అమెరికాలో స్థిరపడ్డారు. అవివాహితునిగా అమెరికా చేరాక విశ్వాసినే భార్యగా పొందాలని కోరారు. మా అమ్మా నాన్న నివసించే ప్రాంతంలో ఉండేవారు. ఆయన తల్లిదండ్రులకు 10 మంది సంతానంలో ఆఖరి వాడు. నేను తన భార్యగా నుంటే మంచిదని పెద్దల సలహా మేరకు నాతో వివాహము స్థిరపడింది. మా అమ్మనాన్న గార్లు ప్రసాద్ గారితో నా పెండ్లి నిర్ణయం చాలా ఆనందం కలిగించింది. నా తల్లి ఉత్తరాలను అభిమానించే వీరాభిమానిగా అమ్మ ఉత్తరాలు నేటికి కంప్యూటరులో స్కేను చేసి దాచుకున్న నా భర్త అభిమానాన్ని బట్టి చాలా ఆనందిస్తాను. అదే సమయంలో నా అన్నకు నా ప్రాణ స్నేహితురాలు గొప్ప విశ్వాసి శాంతితో అదే ముహూర్తంలో ఇద్దరికీ క్రైస్తవ పద్ధతిలో వివాహము నిర్ణయమైంది. అందరూ అత్యానందభరితులమై ఆ గొప్ప సమయానికి క్షణాలు లెక్కిస్తూ గడుప సాగాము.

మేమంతా కలిసి గొప్పగా దేవుని సేవ ఘనంగా కొనసాగించగలమని నిరీక్షించాము. అది 1992 సంవత్సరము జూలై నెలలో నా అన్న భాను ముందుగా పెండ్లి ప్రయత్నాలలో అమ్మ నాన్నలకు సహకరించాలని విజయవాడ చేరాడు. నేను మా పిన్నితో జహీరాబాదులోనున్నాను.

మా వివాహ తేదీ జూలై 16, 1992 నిర్ణయించగా మా తల్లిదండ్రులు ఎంతో సంబరంగా పెండ్లి పిలుపులు స్వయంగా అనేకులకందించి వాహనంలో ప్రయాణించే సేమయంలో రెండు బస్సుల మధ్య ఆ స్కూటరు ఇరుక్కు పోయి తప్పించుకొనే దారి లేక ఇద్దరు ఘోర మరణం పాలై రక్తసిక్తమైన రీతిగా రోడ్డుపై పడున్న స్థితి అనేకులను దిగ్భ్రాంతులను చేస్తూ దుఃఖ సాగరంలో ముంచింది. కన్న బిడ్డలమైన మేమిద్దరము దగ్గరగా లేము. పెండ్లి సమయం సరిగ్గా ఒక్క వారముందుంది. వారి వయస్సు కేవలము 41, 42 సంవత్సరాలు మాత్రమే. సరిగ్గా 1992, జూలై 12వ తేదీ వీరిద్దరి సమాధి కార్యక్రమానికి అనేకులు విచ్చేసి అవిరామంగా కన్నీరు కార్చారు. మా దుఃఖమునకు

అవధులు లేవు. సంస్మరణ ఆరాధనలో బంధువులంతా ఎంతో భారంతో ప్రార్థించారు. పెండ్లి వాయిదా వేయుట కన్నా అమెరికా నుండి విచ్చేసిన అన్నయ్య, ప్రసాద్ గారు వచ్చి ఉన్నారు కదా. ప్రభువే వారిని ధైర్య పరిచి బలపర్చగలరన్న నిరీక్షణతో దైవచిత్తంలో వివాహాన్ని జరిపించారు. ఎందరో గొప్ప విశ్వాసులు ప్రార్థించిన ప్రార్థనా ఫలితంగా గుండె ధైర్యంతో నలుగురము అమెరికా చేరాము. గతంలో అమ్మ నాన్నలు అనారోగ్యంలోనున్న సమయంలో మరణానికి ముందు రోజుల్లో నేను ప్రార్థించాను.

'ప్రభువా, అమ్మ నాన్నలు ఎంతో అన్యోన్యంగా ఉండేవారు కదా! వారిద్దరిలో ఎవరినీ ఒంటరిగా నుంచకండి. ఇద్దరూ కలిసి బ్రతకాలి తదా ఇద్దరూ ఒకేసారి మీ సన్నిధి చేరాలి. ఇదే నా కోరిక' అన్నాను. నా మనస్సులో ఆశయాన్ని ప్రభువు గౌరవించారని, ఇద్దరూ చిన్న వయస్సులో తమ కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వహించి ప్రభువు పిలిచిన సమయంలో బంగారు వీధులలో సంచరించు ధన్యత కలిసి పొందుచున్నారని మనస్ఫూర్తిగా ఆనందించుచున్నాను తల్లిదండ్రులు లేని లోటు ఆ ప్రభువే తల్లిదండ్రలుగా ప్రేమిస్తూ తీర్చుచున్నారు. గతంలో ఆమె చేసిన సందేశము తరచుగా మననము చేసుకుంటున్నాను. 'అమ్మా, నగలు బట్టలు, ఆచారాలతో సంతోషం లేదు. దేవుని సేవలోనే నిజమైన ఆనందము ఉంది. దేవుని సేకు ఖర్చు పెట్టుటలో శాంతి లభిస్తుంది. ఒక భక్తుడు కాల్గేటు అను పేరు గల వ్యక్తి తన పేరున ఆరంభించిన కాల్గేట్ టూత్ పేస్టు వ్యాపారం తన సంపాదనను అంచెలంచెలుగా పెంచుకొని చివరకు 90 శాతం సంపాదన దైవ సేవకై వినియోగిస్తూ 10 శాతం మాత్రమే తన స్వంత ఖర్చులకై వినియోగిస్తున్నారని తెలుసుకొని ఎంతో దేవుని స్తుతించాను. 'అమ్మా, నీవు అన్నయ్య కూడా దైవ సేవాసక్తిలో ఉండాలని, ఆయన మహిమ కొరకై మీరు జీవించాలని నా ఆశ. మెట్టింటికి ఆశీర్వాదకరంగా నీవు వారి రక్షణకై భారం వహించాలి' ఈ మాటలు అక్షరాలా నేను పాటిస్తూ నా భర్త, నేను అమ్మ పేరనున్న లలితా చిల్డ్రన్ హోమ్‌నందున్న 75 మంది అనాథలను పోషిస్తున్నాము. బైబిలు కాలేజీ మా మామయ్య సజ్జా బర్నబాస్ గారి నిర్వహణలో నున్న దైవ సేవకు చేయూతనందిస్తున్నాము. అన్నయ్య భాను కుటుంబం కూడా అమ్మనాన్నల ఆశయాలను అనుసరించుచునే ఉన్నారు.

**<u>దాంపత్యజీవితంలో దేవుని కృప ఉంది :</u>**

ప్రభువు దయ వల్ల యోగ్యుడైన నా భర్త ప్రసాద్ గుణగణాలు ఉత్తమమైనవి.

సహనశీలి. జ్ఞానవివేకములు కల్గి శాంతవదనముతో నిండిన ప్రేమ ఆప్యాయతలను నాకు నా బిడ్డలకు పంచుచున్న ఉత్తమ సంస్కారవంతుడు. నేను దేవునిని సదా స్తుతిస్తాను. అమెరికా వచ్చాక నేను కూడా ఫార్మసీ కోర్సు చదివాను. నా భర్తతో పాటు 2004 వరకు ఫార్మసీలో పని చేసి ఎన్నో విధాల భర్తకు సహకారానిచ్చేదాన్ని. నా భర్త అనుభవం ద్వారా స్వంత ఫార్మసీ షాపు నెలకొల్పారు. నా మొదటి సంతానము ప్రశాంత్ పుట్టగానే ఎంతో ఆనందించాము. మా అమ్మమ్మ నాకు అమ్మలేని లోటు తీర్చారు. ప్రార్థనలో బలమైన తోడుగా నుండేవారు. ఆ తర్వాత రెండవ బాబు ఆనంద్ జన్మించాడు.

ఆనంద్ జన్మించిన నాలుగు సంవత్సరాల వరకు వాడికి మాటలు రాలేదు. చాలా దుఃఖంతో ఇండియా పంపాము. చాలా వైద్య పరీక్షలు జరిపించాము. మాటలు రావడం కష్టమన్నారు. ప్రత్యేక తర్ఫీదు నిచ్చే పాఠశాలలో చేర్పించాము. ఎడ తెగక ప్రార్థించాము. రోమా 8:28 'దేవునిని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని ఎరుగుదము' ఇదే వాగ్దానము నమ్మాను. మా మేనమామ గారు బర్నబాస్ గారు అమెరికాలో మమ్ములను దర్శించి ప్రార్థించారు. ఈ క్లిష సమయంలో నా భర్త ప్రసాద్ గారి నుండి ధైర్యము, నిబ్బరము ప్రార్థనలో పట్టుదల గొప్పగా నన్ను ఆశ్చర్య పరిచేది. నా వలె భక్తి గల అమ్మ నాన్నల వద్ద బాల్య పెంపకంలో క్రీస్తును ఎరుగని గతంలో నుండి వచ్చి గొప్ప అనుభవమున్న విశ్వాసిగా నిలిచిన నాకు అండగా ఉన్నారు. పూర్ణ హృదయముతో దేవుని వెదకినచో కనికరిస్తాడు. దేవుని మించి ఎవరిని ప్రేమించినా విగ్రహమే. ప్రభువే మాకు అన్నిటి కన్నా ఘనమైన వానిగా ఎంచుకున్నాము. వట్టి మాటల్లో కాదు క్రియలలో విశ్వాసము చూపుట ఆశించాము. నిజానికి అవసరాల్లో ఆదుకున్న వారే నిజ స్నేహితులు. ఆ తర్వాత కొద్ది రోజులలో నా అన్నా వదిన శాంతి, మరికొందరి విశ్వాసుల ప్రార్థనా ఫలితంగా నా బాబు ఆనంద్‌కు అద్భుత రీతిగా మాటలు వచ్చాయి. నేడు నాలుగు రకాల వాయిద్యాలు వాయించడంలో నేర్పరిగానూ, ఎన్నో వందల వాక్యాలు నేర్చుకొని ఎన్నో పోటీలలో గొప్ప విజేతగా ప్రభువుని ఘనపర్చుచున్నాడు. హల్లెలూయా.

మనము నమ్మిన యేసు చేసిన అద్భుతాలన్నింటికీ ఆధారము ఆయన అపార ప్రేమ. ఎవరూ తాకని వారిని యేసు తాకారు. ప్రేమకు నోచుకొని వారిని ఆయన ప్రేమించారు. కఠినాత్ములకు బోధించాడు. మనము నమ్మిన దేవుడు ఆశ్చర్యకరుడు. ఆలోచన కర్త

బలవంతుడు సమాధాన కర్త. ఆయనే మన రక్షకుడు.

**రెండవ అద్భుతము యేసు చేశారు :**

'ఎడతెగక ప్రార్థన చేయుడి' ఇదే నినాదము మా కుటుంబంలో క్రమముగా అమలు చేసుకున్నాము. 2009 డిసెంబరు క్రిస్మస్ సమయంలో పెద్ద పార్టీని ఏర్పాటు చేశాము. ఫార్మసీ షాపుల అభివృద్ధి ప్రభువు చేసినందుకు కృతజ్ఞతగా 200 మంది సభ్యులను ఆహ్వానించి మా బిడ్డల పాటలు, వాక్యములు వల్లించుట, నా భర్త మేమంతా సాక్ష్యాలు చెప్పుటలో ఘనమైన రీతిగా క్రీస్తును ఘనపర్చాము. మా ప్రార్థనలకు ఫలితంగా సేవ పెరిగింది. మా సంస్థలలో సమాధానం నెలకొంది. ఎంతో ఆనందంగా జీవిత యాత్ర కొనసాగించే తరుణంలో పెద్ద బాబు ప్రశాంత్‌కు భయంకరమైన జ్వర తీవ్రతతో చాలా క్షీణించి బలహీనమయ్యాడు. ఎంతో ప్రతిభతో పాటలన్నింటికి డైరక్టరుగా సంఘంలో రాణించిన బాబు మూలపడి నీర్సంగా పడియుండుట బాధ కల్గించేది. డాక్టర్లు వైరస్ జ్వరమని చెప్పారు. ఇండియాలో స్వస్థత పొందవచ్చునని అక్కడికి పంపాము. జ్వరం $105^0$డిగ్రీలు చేరేది. తిరిగి అమెరికా వచ్చేసాడు. తిరిగి డాక్టర్లు పరీక్షించనా నీలిరంగుగా మారుట ద్వారా గుండెల్లో వ్యాధి కలదని గొంతు బాధ ద్వారా వచ్చిందన్నారు. ఏదో సైతాను శక్తి పీడిస్తుందని భావించి ఎందరో పాస్టర్ల ప్రార్థన కోరాము. ఒక పాస్టరు గారు చెప్పినదేమనగా 'అమ్మా, లాజరును బ్రతికించుట దేవుని మహిమ కొరకే కదా!' అన్నారు. అయితే లాజరు వలె మరణించుట తప్పదా? అని భయపడ్డాను. బాబు ప్రశాంత్ ఏ మాత్రమూ బాధ పడేవాడు కాదు. గుండెలో రక్తస్రావం జరుగుతుందనియు ఆపరేషన్ అవసరమని డాక్టర్లు నిర్ధారణ చేశారు. ప్రార్థనయే మా ఆయుధము. నిర్గమ 14:14 'యెహోవా మీ పక్షమున యుద్ధము చేయును. మీరు ఊరకనేయుండవలెనని ప్రజలతో చెప్పెను. మేము చాలామంది డాక్టర్లను సంప్రదించుచునే మౌనంగా ప్రార్థనలో కనిపెట్టే వారము. బాబు విశ్వాసిగానుండుట వల్ల వాడు ఒక రోజు మాతో చెప్పిన మాట మాకు ఆశ్చర్యం కల్గించింది. 'డాడీ, మమ్మీ నా జీవిత రథచక్రాలకు సారథి క్రీస్తే. నన్ను నడిపించేది దేవుడే కదా!' మా బాధను చూస్తూ ప్రశాంత్ మాకే ధైర్యం చెప్పేవాడు 'మమ్మీ నీవే అగ్నివంటి శ్రమలో నున్నట్లు బాధపడుతున్నావెందుకు? నేను చాలా ప్రశాంతంగా ఉన్నానమ్మా' అనేవాడు. రెండవసారి అద్భుతంగా మందుల ద్వారా ఆపరేషన్ లేకుండా నేటికినీ నడిపిస్తున్న దేవుడే పరమ వైద్యుడు. ప్రతి దినము పెద్దబాబు

13 వాక్యాలు చిన్నబాబు ఆనంద్ 9 వాక్యాలు పాప 5 వాక్యాలు కంఠస్థం చేయుచూ అనేక పాటలు వాయిద్యాలతో పాడుచూ దేవుని కీర్తిస్తున్నాము.

యెహోషువా 24:15 'నేను నా ఇంటి వారును యెహోవానే సేవించెదము' ఇదే మా బలముగా నమ్మాము. యోబు భక్తుడే మాకు ఆదర్శము. కొందరు స్నేహితులు మీరు తప్పు చేశారా? ఎందుకీ శ్రమలు? అనే వారు. మరి కొందరు మాత్రమే 'అరుణా, నీది అచంచల విశ్వాసము. నీ తల్లి లలిత గారు గొప్ప విశ్వాసి. ఆమె ఉత్తరాలే మమ్ములను ఈ స్థితిలో భక్తితో నుండే ధన్యతనిచ్చాయి. మేము పరలోకం వెళ్ళినప్పుడు అరుణ తల్లి ఎక్కడ? అని ఆమెను చూడాలని ఆశిస్తాము. ఈ శ్రమకు అసలు కారణము దేవుడే నీకు ప్రత్యక్షపర్చగలరని మా విశ్వాసము. మన అందరి విశ్వాసాన్ని పరీక్షించి గొప్ప అంతస్థులో మనల్ని స్థిరపర్చుటకే ఈ శ్రమ అనుమతించారు ఇదే నమ్ము' అనేవారు. యోబు చెప్పినట్లు శోధించబడిన తర్వాత సువర్ణము వలె మార్చగలరని తెలుసుకున్నాను. 'నీ ధర్మశాస్త్రము నాకు సంతోషమియ్యని యెడల నా శ్రమయందు నేను నశించి యుందును'

'నీ కట్టడలను నేర్చుకొనునట్లు శ్రమ నొందుట నాకు మేలాయెను' ఈ మాటలన్నీ కంఠత వాక్యంగా నా బిడ్డలు నాతో చెప్పగా దాన్ని జీర్ణించుకొని మేమంతా నాతో వేదికపై నాటక సూత్రధారులముగా మా విశ్వాసము అనేక చూపరులకు విశ్వాసము పెంచేదిగా ప్రభువు దీవించుట మా భాగ్యము, ధన్యతగా భావిస్తున్నాము'

పిలిప్పి 4:3 'దేని గూర్చి చింతపడకుడి గాని ప్రతి విషయములోనూ ప్రార్థనా విజ్ఞాపన చేత కృతజ్ఞతా పూర్వకంగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి' ఆ వాక్యము ఆధారంగా మేము దేవుని పాటలతో కీర్తించి ఆయనకే మహిమ చెల్లించుట నేర్చుకున్నాము. మా పిల్లలలో తలాంతులను ఇతరులు ప్రశంసించినప్పుడు కూడా మౌనంగా స్తుతిస్తాను.

కీర్తనలు 115:1 'మాకు కాదు యెహోవా మాకు కాదు. నీ కృపా సత్యములను బట్టి నీ నామమునకే మహిమ కల్గును గాక'

**<u>ప్రభువు చేసిన మూడవ అద్భుతము :</u>**

నేను నా ఇద్దరి బిడ్డల పట్ల ప్రభువు చేసిన అద్భుతాలను తలపోసికుని స్తుతించుచూ నా నలుగురి బ్డిలను ప్రభువు ప్రేమలో పెంచుకుంటూ సాగిపోవు తరుణంలో నాకు

అనారోగ్యం సంభవించి 2010 జూన్‌లో అతి నిరసమైన చేతులు చాలా బలహీన మయ్యాయి. కనీసము ఒక స్పూను కూడా మోయలేని నిరసంలో నుండగా డాక్టర్లు పరీక్షించి వైరస్ ఫీవర్ వల్ల అలసట సింద్రోమ్ వల్ల సంభవించిందన్నారు. ఆ పరిస్థితులలో చాలా కృంగిపోయిన సమయంలో నా వదిన నా స్నేహితురాలైన శాంతి నాకు తల్లి లేని లోటు తీర్చింది. నా ప్రక్క చేరి మౌనంగా దైవ వాక్యాన్ని చదివి ధైర్యమిచ్చేది.

కీర్తనలు 67 : 1,2 'భూమి మీద నీ మార్గము తెలియజేయబడునట్లును అన్యజనులందరిలో నీ రక్షణ తెలియబడునట్లును ఆయన ముఖ కాంతి మా పై ప్రకాశించును గాక' మలాకి 4:2 'నీతి సూర్యుడు నీపై ఉదయించును అతని రెక్కలు ఆరోగ్యమునిచ్చును. క్రమముగా నాలో వాక్యబలంతో ఆరోగ్యము చేకూరింది. నా బలహీనతలో ఎన్నో విలువలు గ్రహించాను. నా భర్త అవిరామంగా నన్ను ఆదరించి సహకరించి సహనముతో చూపిన అనురాగ ప్రేమలు మరువలేదు. మా కుటుంబమంతా ఒకరిపై ఒకరు ఆధారపడుచూ ఆప్యాయతతో అతి సన్నిహితులమయ్యాము. 'నా ప్రార్థనా జీవితాన్ని మార్చు ప్రభువా నా భర్త బిడ్డలను నేను మార్చుటకు ముందుగా నన్ను మార్చండి. నేను నా కుటుంబానికి దీవెనగా నుంచండి' అని ప్రార్థించాను. కీర్తనలు 30:11 'నా ప్రాణము మౌనంగా నుండక నిన్ను కీర్తించునట్లు నా అంగలార్పును నీవు నాట్యముగా మార్చియున్నావు' నా బిడ్డలలో వాక్యం సమృద్ధిగా నుండుటయే నేను అమ్మ దగ్గర నేర్చుకొని నేను వారికి నేర్పాను. వారి ప్రగతికి అదే ఆధారము. ఎన్నో కొత్త స్థలాలు దర్శించుట కాక ఇంట్లోనే చాలా జ్ఞాన వివేకాలు వాక్యం ద్వారా నేర్చుకున్నారు. ఏ సమయంలో ఏమి చేయాలో సమయోచిత విజ్ఞానం దేవునియందు భయభక్తుల వల్లనే లభిస్తుంది.


దినవృత్త 8:3 'ఆహారము వలననే కాక యెహోవా సెలవిచ్చిన ప్రతి మాట వలన నరులు బ్రతుకుదురు' యోబు 42:6 'వినికిడి చేత నిన్ను గూర్చిన వార్త వింటిని నేడు కన్నులారా చూచుచున్నాను.' క్రీస్తులో నేను నా కుటుంబం సన్నిహితంగా నుండుట నేర్చుకున్నాము. ఇదే నేను స్వీయ సాక్ష్యంగా నా జీవితానుభవాలన్నీ మీ ముందుంచాను.

యెహో 14:14 'నా నామములో ఏది అడిగినా ఇస్తానన్న క్రీస్తు మీకు కూడా ఇవ్వాలని నా ఆనందం మీరూ పొందాలని నా ప్రార్థన' ఆమెన్!

ఎన్నితలచినా ఏది అడిగినా జరిగేది నీ చిత్తమే ప్రభువా – హల్లెలూయా

# శాంతినిచ్చి ఆదరించు క్రీస్తు నా రక్షకుడు

**- శ్రీలక్ష్మి, అమెరికా ఫ్లోరిడా**



కీర్తనలు 122:6,7 'తండ్రియైన యెహోవా నిన్ను ప్రేమించువారు వర్ధిల్లెదరు. నీ ప్రాకారములో నెమ్మది కలుగజేయువాడవు.' నీకు నా కృతజ్ఞతలు. ప్రియ పాఠకులైన మీకు మన రక్షకుడైన యేసుక్రీస్తు నామమున శుభములు.

**బాల్యము :**

నా పేరు శ్రీలక్ష్మి. హిందూ సాంప్రదాయాలను గౌరవించే కుటుంబంలో నా బాల్యము గడిపాను. నాన్న గారు సివిల్ ఇంజనీరుగా విజయవాడలో ఉద్యోగము చేసే వారు. మా అమ్మ అనిల గారు పాలిటెక్నిక్ పూర్తి కాగానే బంధువగు నాన్నను వివాహమాడింది. మేము ఇద్దరము అక్క చెల్లెళ్ళము. నేను, శిరీషక్కతో ముచ్చటైన ప్రేమచే అమ్మమ్మ తాతయ్యల అనుబంధంతో చాలా గారాబంగా పెరిగాము. మా ఇద్దరికీ కంప్యూటర్ కోర్సులు ఎం.సి.ఎ చదివించారు. అక్కకు ఇంజనీరుతో వివాహం జరిగి అమెరికాలో స్థిరపడింది. నేను అమ్మ మాత్రమే మా మొత్తము బంధువర్గంలో క్రీస్తు యేసుని ప్రేమ మాధుర్యాన్ని రుచిచూచి ఎరిగినవారము. ఆ క్రీస్తు ప్రేమలోని మధురిమలను గ్రహించి ఆ క్రీస్తే సమస్త శారీరక ఆత్మీయ రుగ్మతలకు స్వస్థత చేకూర్చువాడని అనుభవపూర్వకంగా ఎరిగిన వారమై స్థిరంగా క్రీస్తు ప్రేమలో సాగిపోతున్నాము.

మా నాన్న గారి పేరు వెంకటరామానంద చౌదరి గారు. అమ్మ పేరు అనిల నా బాల్యములో ఖమ్మంలో కొంత కాలము క్వార్టర్లలో నివసిస్తూ ఉద్యోగము చేసే రోజుల్లో ఎందరో స్నేహితులతో సుపరిచితులుగా గడిపేవారం. ముఖ్యంగా మా ఇంటి పక్క ఒక క్రైస్తవ విశ్వాసుల కుటుంబం నివసించేది. వారు క్రమంగా కుటుంబ ప్రార్థనలు జరుపుకొనేవారు. వారు మంచి అర్థవంతమైన పాటలు పాడేవారు. ఎన్నితలచినా ఏది అడిగినా జరిగేది నీ చిత్తమే. నీ వాక్కుకై వేచి యుంటిని నా ప్రార్థన ఆలకించుమా అనే పాట నాకు మా అమ్మకు చాలా ఇష్టము. యేసు చాలును యేసు చాలును ఏ సమయమైన ఏ స్థితికైనా యేసు చాలును నరులెల్ల నను విడిచినను, శరీరము కృంగి కృషించినను, హరించినను నా ఐశ్వర్యము, విరోధివలెనను విడిచినను యేసు చాలును అనే తృప్తితో నిండిన వారి పాటల భావాలు నన్ను ఆకర్షించేవి. చాలా మంచి కథలు, ఉపమానాలు

భావాలు బైబిలు వాక్యం ద్వారా వివరించే వారు. మంచి సమరయని కథ, తప్పిపోయిన కుమారుడుపై తండ్రి ప్రేమ, దావీదు గోల్యాతును చంపిన వైనం, ఎరికో గోడలు కూలుట యెహోషువా స్తుతి చేయుట నన్ను ఆశ్చర్య పరిచే బైబిలు ధ్యానాలు నా హృదయంలో నేటికి నిలిచాయి.

నేను 4 సంవత్సరాల వయస్సునప్పుడే మా అమ్మ పూజలన్నీ మానివేసి క్రీస్తును ప్రార్థించుట ప్రేమించుట ఆరంభించింది. ఆనాటి నుండి రహస్య విశ్వాసిగా జీవించింది. ఆ తర్వాత మా నాన్న గారి ఉద్యోగము విజయవాడలో నిశ్చయమైనందున మేమంతా అక్కడనే విద్యాభ్యాసం ముగించాము. మా అమ్మకు క్రైస్తవుల స్నేహితులు బైబిలు బహుకరించారు. చాటుగా దాచుకొని రోజూ చదువుకొని ధ్యానిస్తూ మా అక్కకు నాకు బైబిలు సత్యాలు బోధించేది. మేమిద్దరమూ ఏమాత్రమే లక్ష్యపెట్టలేదు. మాకు మా అమ్మమ్మ తాతయ్యల పెంపకం ప్రభావం ఎక్కువగా ఉండేది. వారికి విగ్రహ పూజ ప్రియమైనందున, వారితో పాటు మేము కూడా విగ్రహ పూజలలో లీనమయ్యాము. అమ్మమ్మ ఉపాధ్యాయునిగా పని చేసేది. పాఠాలతో పాటు హిందూ పురాణ గాథలు నేర్పించినందున క్రీస్తు గూర్చి ఆయన ప్రేమ గూర్చి ప్రార్థన గూర్చి తెలుసుకో లేదు. అమ్మ మాత్రమే తన విశ్వాసంతో క్రీస్తును వెంబడించుటలో స్థిరమనస్సు కలిగి ఉ ఒడేది. ఎందరు వ్యతిరేకించిననూ, అందరి కోసమూ భారంతో కన్నీటితో ప్రార్థన చేసేది. మా పరీక్షల సమయాల్లో, మా సమస్యలలో అన్ని అవసరాల్లో ఉపవాసముండి ప్రార్థించేది. నేను బిఎస్సీ కంప్యూటరు కోర్సు విజయవడలోనే సిద్ధార్థ కాలేజీలో చదివాను. ఆ తర్వాత ఎంసిఏ కోర్సు మాత్రము హాస్టలులో ఉంటూ ఏలూరు థెరిస్సా కాలేజీలో క్రైస్తవ సంస్థలోనే చదివాను. నాకు పరీక్షల సమయంలో మా అమ్మ ప్రార్థనలు కోరేదాన్ని. క్రీస్తు తప్పక అమ్మ ప్రార్థనలకు జవాబు ఇస్తారని నా నమ్మకముండేది.

ఒక సెమిస్టరు పరీక్షలలో విజయము కోసం మా అమ్మను ప్రార్థించమని కోరగా, ఆమె ఉపవాసంతో ప్రార్థించింది. అనుకోని రీతిగా నాకు 3 సబ్జెక్టులలో అపజయము లభించింది. చాలా శ్రద్ధగా చదివి మంచి మార్కులు లభించే నాకు అపజయం ఎదుర్కొనుట చాలా బాధ కల్గినందున చాలా దుఃఖించాను. అమ్మ నిబ్బరంగా నిలిచి 'నా ప్రార్థన నిరర్థకము కాదమ్మా నేను ఉపవాసంతో ప్రార్థించినప్పుడు విజయము పొందినట్లు జవాబునిచ్చారు. నీవు తప్పక ఉత్తీర్ణురాలవు కాగలవని నా దృఢ నమ్మకము' అని తెలిపింది. నేను నమ్మలేకపోయాను. కానీ అమ్మ మాటలు త్రోసి పెట్టలేకపోయాను.

ఏదో మూల ఆశ నిలిచి నిరీక్షణ కల్గించింది. ప్రార్థన చేసి పండుకోమని అమ్మ సందేశాన్ని మౌనంగా పాటించాను. ఎందుకో దుఃఖముతో ప్రార్థించి నిద్రపోయాను. గతంలో ప్రార్థించిన అన్య దేవతల జ్ఞాపకం రాలేదు గానీ క్రీస్తు ప్రభువు శక్తి గల వాడని అమ్మ చెప్పిన సత్యాలన్నీ గాఢంగా నమ్మాను. ఆ మరుసటి రోజు ఒక అద్భుతము జరిగిది. మాకు విశాఖలో యూనివర్సిటీలో సమీపంగా ఉన్న బంధువులు నన్ను ఆ రోజు పలుకరించారు 'అమ్మా శ్రీలక్ష్మి, నేను యూనివర్సిటీకి వెళ్ళగా నీ పేరు ఉత్తీర్ణులైన లిస్టులో స్పష్టంగా చూచానమ్మా' అని ఆనందంగా చెప్పారు. ఆ తర్వాత కాలేజీ ఏలూరులో నున్నందున ఆ కాలేజీ ఆఫీసులో స్పష్టంగా వివరాలన్నీ కనుక్కున్నాను. శ్రీలక్ష్మి, చాలా పొరపాటయిందమ్మా, నీ ఇంటర్నల్ మార్కులు అసలు మార్కులతో కలుపుటకు ఆలస్యమైనందున పొరపాటుగా అపజయముగా రిజల్స్ వచ్చాయి. ఆ తర్వాత సవరణ లిస్టులో నీ పేరు చూచి చాలా ఆనందించాము. ఇదిగో నీకు వచ్చిన మార్కులు చాలా గొప్పగా వచ్చాయి కంగ్రాట్స్ అన్నారు.హల్లెలూయా. నిజంగా అమ్మ ప్రార్థించిన క్రీస్తు నాకు విజయాన్ని సిద్ధపరచి నన్ను ఆనందింప జేసారని ఆ క్షణం నుండి క్రీస్తునే వెంబడించాలని నిర్ణయించుకున్నాను. నేను పొందిన అద్భుతానికి అవాక్కయిన వైనం అమ్మతో చెప్పాలని ఆశించాను. గానీ నేను హాస్టలులోనే ఉన్నాను. వెంటనే ఫోను ద్వారా వివరాలు తెలిపాను. నాతో నున్న నా స్నేహితులు, మా లెక్చరర్లంతా నా పట్ల జరిగిన అద్భుత కార్యాన్ని బట్టి ఆశ్చర్యపడి ఆ తర్వాత నాతో పాటు ఆనందించారు. అమ్మకీ వార్త తెలిసిన వెంటనే దేవునికే స్తుతి మహిమ ఘనత కృతజ్ఞతలు చెల్లించింది. 'అమ్మా శ్రీలక్ష్మి, యిది నేను నమ్మిన క్రీస్తు మహిమ పర్చుకోగల్గారు. ఆయనను నమ్మిన వారినెన్నడూ సిగ్గు పర్చలేరు. ఏ మేలు చేయక మానరు. వినయంతో తగ్గింపుతో నమ్మకంతో చేసిన ఉపవాస ప్రార్థనలను దేవుడు ఆలకించే దేవుడు. ఓర్పుతో కనిపెట్టు వారికి తగిన రీతిగా జవాబిచ్చి తృప్తి పరిచే శక్తి మంతుడే యేసు క్రీస్తు ప్రభువు' నా మనస్సులో క్రీస్తు పట్ల విశ్వాసము గురి కల్గినను ఇతర దేవతలను పూర్తిగా విస్మరించలేకపోయాను. ఆచారంగా పూజలు చేయుట మానలేదు. ఎందుకో నాలో అలజడి ప్రశాంతత లేని స్థితిలో తప్పు చేస్తున్న అపరాధ భావం నన్ను వెన్నంటేది. అద్భుత రీతిగా ఆ క్రీస్తు ప్రభుని నమ్మిన హిందూ మతం నుండి క్రీస్తు విశ్వాసిగా మారిన రజినితో పరిచయం కల్గింది. ఆమె నా రూంమేటుగా నాతో నివసించే ధన్యత ద్వారా నాలో క్రీస్తు పట్ల విశ్వాసము మరింత దృఢం కాసాగింది. నా స్నేహితురాలు అమ్మవలె క్రీస్తు గురించి చాలా ఆసక్తి కల్గించేలా నాకు తన అనుభవాలతో కలిపి

నాకు చెప్పగా నాలో క్రీస్తు పట్ల ప్రేమ ఆరంభమైంది. నాలో క్రీస్తు గూర్చిన ఎన్నో ప్రశ్నలు మనస్సులో చెలరేగాయి. ఎన్నో ప్రశ్నలతో విసిగించేదాన్ని. ఎన్నో వివరాలు తెలుసుకోవాలనే ఆసక్తి తపన నాలో కలిగాయి. ఒకసారి రజినిని అడిగాను నీవు నమ్మిన క్రీస్తును వెంబడించాలనే ఆశ ఉంది గానీ, గతంలో నేను అతి భక్తితో పూజించిన దేవతల ఉగ్రత నాపై నిలిచి శాపాలకు గురి కాగలననే భయం ఉందని తెలిపాను. అప్పుడు రజిని జవాబుగా 'శ్రీలూ, నిజమైన మార్గం సత్యం జీవం క్రీస్తు మాత్రమే. గతంలో నీవు నమ్మిన దేవతలన్నీ మట్టి విగ్రహాలే. వాటికి జీవం లేదు. శక్తి లేదు. అవి నిన్నేమీ చేయలేవు. నీకు భయం వద్దు మనము నమ్మిన క్రీస్తు సర్వ శక్తిమంతుడు సమర్థుడు. క్రీస్తును నమ్మిన వారికి అసాధ్యాలన్నీ సుసాధ్యాలు చేస్తాడు. ఈ విలువైన సలహాలన్నీ పాటిస్తూ క్రీస్తునే నమ్మదలచాను. నా అనుభవంలో హిందూ దేవతలముందు ధ్యానంలో పూజించినప్పుడు గురియైన తృప్తి, శాంతి నెమ్మది కలుగదు గాని క్రీస్తును మనస్సారా ప్రార్థించగా భయం తొలగిపోయింది. ధైర్యము, వింత శాంతి, తృప్తి ఆనదం కల్గుతుందని పూర్తిగా గ్రహించాను. నా స్నేహితులు హిందువులు ముస్లిములు సాధారణంగా అడిగే ప్రశ్న ఏమనగా, మీరు చెప్పినట్లు క్రీస్తు మాత్రమే ఎందుకు నమ్మాలి? క్రైస్తవులు ఇతర దేవుళ్ళను ఆశ్రయించరు మరియు నమ్మలేరు. మేము అన్ని దేవుళ్ళతోపాటు క్రీస్తును కూడా దేవుడని నమ్ముతాము కదా! మీరు క్రీస్తునే ప్రత్యేకించుకొని ఆరాధించగలరెందుకని? ఇదే మాటలతో వాదిస్తారు. నేనే సూటిగా జవాబివ్వగల్గిగాను. 'నిజమైన క్రైస్తవులకు మాత్రమే నిజమైన దేవుడెవరో తెలుస్తుంది. వారు గుర్తించగలరు. క్రీస్తు మాత్రమే పాపములను క్షమించగల అధికారము గలవాడు. అన్ని అవసరాలలో అండగా ఉంటారు. సరియైన జవాబులందిస్తారు. ఆయనే ప్రతి వ్యక్తికి చాలిన దేవుడు. ఆయన శక్తిని నమ్మగల్గితే మరే ఇతర శక్తిని దేవుళ్ళను నమ్ముటకాశించలేరు. హిందువులకీ స్థిరత లేదు. ఒక్క దేవుడు చేస్తాడని నమ్మకము లేకనే ఎన్నో దేవుళ్ళు కావాలని ఆశ్రయించి పూజిస్తారు.' నాలో గొప్ప స్థిరమైన క్రీస్తు పట్ల విశ్వాసమును నా స్నేహితులతో పాటు మా ఇంట్లో మా నాన్న గారు కూడా గుర్తించారు. ఎట్లనగా నేను ఇంట్లో పూజలు చేయుట గుడికి వెళ్ళుట మానివేశాను. మా నాన్న గారికి చాలా కోపము వచ్చింది. నన్ను బలవంతంగా గుడికి తీసుకొని పూజలు చేయమని నిర్భంధించారు మనస్సులో క్రీస్తును నిలుపుకొని ఆచారంగా నటనగా పూజ చేసి వచ్చేశాను.

**క్రైస్తవ స్నేహితులతో సహవాసం :**

నా స్నేహితురాలు రజినితో కలిసి బైబిలు ధ్యానము, ప్రార్థన చేస్తూ ఆరాధనలలో పాల్గొనేవారము. విలువైన వాగ్ధానాలు మమ్ములను ఆదరించేయి. ఎల్లప్పుడూ తోడుగా వుంటాననియు ఆయన హస్తము చాపి రక్షించే దేవుడనియు విజయమునిచ్చే దేవుడని నమ్మి ఆనందంతో సాగిపోయాము. నాకు అప్పటికి ఎంసిఎ కోర్సు పూర్తయింది. అప్పటికి అక్కయ్య శిరీష పెళ్లై అమెరికా చేరింది. నాకు కూడా పెండ్లి చేయాలని ప్రయత్నించసాగారు. నేను విశ్వాసినే పెండ్లి చేసుకోవాలని ఆశపడ్డాను. అమ్మ నా నమ్మకానికి ప్రోత్సహించేది. నాన్న పట్టుదల వల్ల ఆయనకు భయపడి హిందూ పద్ధతిలో అవిశ్వాసితో వివాహము స్థిరపడింది. నా భర్త మురళీ, ఇంజనీరు. గుంటూరు వాస్తవ్యులు నేను నాలో నున్న క్రీస్తు విశ్వాసాన్ని చెప్పేశాను. 'నీ ఇష్టము శ్రీలూ, ఎవరి ఇష్టం వారిదే కదా' అని నా ఇష్టము అని చెప్పి మన్నించారు. అంతటితో సంతృప్తి పడ్డాను. ప్రార్థన చేసుకొనుటకు చర్చికి వెళ్ళుటకే మాత్రమూ, ఆటంకము పెట్టలేదు. రజిని జీవితం నాకు చాలా ఆదర్శంగా నిలిచింది. నా విశ్వాసమునకు పునాది ఆమె స్థిర భక్తి జీవితమేనని చెప్పగలను. బైబిలులో సత్యాలను నమ్మినట్లు నాచరణలో చూపించేది. ఇద్దరము ఒకేసారి కోర్సు పూర్తి చేశాము. 10 లక్షల కట్నంతో ఆమెకు వివాహం కుదిరింది. నావలె పూజలు చేయలేను క్రీస్తును నమ్మానని కాబోయే భర్తతో చెప్పగా, వారెవరూ సమ్మతించలేదు. మొక్కుబడులున్నాయి. మా పూజలతో ఏకీభవించాలని ఒత్తిడి చేశారు. తల్లిదండ్రులు క్రీస్తును వదలివేయాలని హింసించి బాధించి నిర్భంధము చేశారు. ప్రభువు కొరకన్నీ బాధల్ని ఓర్పుగా సహించేది. క్రీస్తును వదులుకోలేదు. చాటుగా బైబిలు పేజీలు ప్రింటు చేసుకొని పుస్తకాల్లో భద్రపరచి చదువుకునేది. 24 గంటల కాలమంతా క్రీస్తు ధ్యానంలో తన మనస్సంతా నింపుకొనేది. హెబ్రీ 13:5 'నిన్ను విడువను ఎడబాయనని' వాగ్ధానము పూర్తిగా నమ్మింది. కొన్ని రోజులలోనే వారి కులములోనే క్రీస్తును నమ్మిన విశ్వాసి సంబంధము వచ్చి ఆమెను వివాహమాడగా జయ జీవితముతో ఆనందంగా తన విశ్వాసాన్ని నిలుపుకో కల్గి దేవుని మహిహపర్చింది. విద్యావంతుడు, అందగాడు, ధనవంతుడు దేవుని ప్రేమించేవాడు దొరుకుట నాకు చాలా ఆశ్చర్యము కల్గింది. ఇద్దరికీ మంచి ఉద్యోగాలు దొరికాయి. విశ్వాస పరీక్షతో విజయం పొందింది. ఆమెను చూచి నా విశ్వాసాన్ని స్థిపరచుకోగల్గిగాను. పిరికిగా ఉండరాదనియు, ధైర్యంగా క్రీస్తును గూర్చి సాక్ష్యమివ్వాలని నిశ్చయించుకొని మా నాన్న

గారిని ఎదిరించి పూజలు మాని వేశాను. నాన్న గారికి కోపము కల్గింది. నాకు పెండ్లయినందున మౌనము వహించి వదిలివేశారు. 2005లో వివాహము తర్వాత ఇద్దరము అమెరికాలో ఉద్యోగాలకై దరఖాస్తులు పెట్టాము. ఒకే కంపెనీ ద్వారా ప్రయత్నించగా నాకు అనుభవం లేనప్పటికీ ప్రయత్నించగా నాకు వీసా లభించింది. నా భర్తకు వీసా నిరాకరించారు. నేను నమ్మకంతో ప్రార్థించుకున్నాను. ఎవరిపై ఆధారపడరాదని ఆశించాను. అందరూ ఆశ్చర్యపడ్డారు. నా తల్లి నా కోసం ప్రార్థించింది. అనుభవం లేదు. పేపర్లు సరిగ్గా లేవు ఎలా లభించిందని అందరూ ప్రశ్నించారు. కానీ అర్హత లేని నన్ను 40 రోజులు అమ్మ ఉపవాసం ద్వారా దేవుడే నాకు అర్హతనిచ్చారు. 2006లో అమెరికా చేరాను. ఒంటరిగా ఉద్యోగము లేకుండా నిలిచాను. మరలా ప్రార్థనను ఆశ్రయించాను. నాలో తప్పును అమ్మ ద్వారా బయలు పర్చారు. అదే మనగా అర్హత లేని నాకు అమెరికా సీటు లభించిన వెంటనే సరిగ్గా స్తుతించుటకు జాప్యం చేశాను. పది మంది కుష్టురోగులు స్వస్థత లభించగా ఒక్కడు మాత్రమే క్రీస్తుకు కృతజ్ఞత తెలిపారు. క్రీస్తు ఆనందించారు. కృతజ్ఞత అవసరమని నాకు తెలిపారు. చివరకు ఒకల్‌హోమాలో ప్రప్రథమంగా ఉద్యోగం లభించింది. అమెరికా జీవితంలో విభిన్న పోరాటాల్లో ఆత్మీయ బలం పొందాను. విజయవాడ కృపానిధి సంఘ సభ్యులైన గ్రేస్ విజయాంటీ సభ్యులు విజయకుమారి, విజయలక్ష్మీ గారు వారి స్నేహితులు రూపాంటీ, హవీలక్కయ్య, భారతీ ఆంటీ, బాలాంటీ గార్లు బాధ్యతతో ప్రార్థించేవారు. వారి సహవాసంలో చాలా ఆత్మీయ మేలు పొందాను. బాప్తీస్మం పొంది బలపడ్డాను. ఒకల్‌హోమాలో క్రైస్తవుల సహవాసం లభించింది. రేఖా ఆంటి చర్చి సహవాసం లభించింది. సమయోచితంగా ఎంతో సహాయం ఆమె ద్వారా పొందాను. నా భర్త మురళీ ఇండియాలోనే ఉండగా ఒంటరిగా చాలా నలిగిపోయాము. ప్రార్థనయే ఆధారమైంది. ఎంతో అద్భుతంగా నిరాకరించబడిన విసా తిరిగి నా భర్తకు ఉద్యోగము ద్వారా అమెరికా ప్రవేశార్హత పొందారు ఇది ప్రార్థనా ఫలితమే. 2008లో ఇద్దరం అమెరికాలో కలిసి ఆనందించాము. బాల్టిమోర్‌లో ఇద్దరం కాపురము పెట్టి నెల గడిపాము. ఫ్లోరిడాలో ఉద్యోగము మార్చారు. ఎందరికో ఉద్యోగ అవకాశాలు లోటయిన రోజుల్లో నా భర్తకు ఉద్యోగం రావడం అద్భుతమే. నేను ఫ్లోరిడాలో చేరాను. 9 నెలలు కలిసి ఉన్నాను. ప్రభువు నాకు ఆశ్చర్యంగా ముందుగా తెలియజేసినట్లు గర్భఫలము దయచేశారు. రెండు స్థలాల్లో ఉద్యోగమిచ్చారు. వీసా ఇద్దరికీ పొడిగించారు. క్రీస్తుపై

ఆధారపడినప్పుడు లభించిన ఫలితమని సాక్ష్యమివ్వగలను. 2010లో ప్రభువు బయలుపర్చిన రీతిగా గర్భవతిగా నున్నాను. ఎన్నో ఇబ్బందులు ఆరోగ్యరీత్యా ఎదుర్కొని పడకపై విశ్రాంతి అవసరమైంది. ఎన్నో అవరోధాలు కలిగాయి. అప్పట్లో ప్రేయర్ సెల్ వారితో పరిచయాలు కలిగాయి. న్యూ జెర్సీలో రావే చర్చి వారు నిర్వహించిన సెల్‌ఫోన్ ప్రార్థనలు రాత్రి వేళ 9 గంటల నుండి ఆరంభమయ్యేవి. సులోచనా ఆంటీ పరిచయం నా భాగ్యం. ఆమెతో ఫోనులో ప్రార్థనలు నాకు చాలా ధైర్యము ఇచ్చేవి. ఆ తర్వాత గ్రేస్ విజయాంటీ ద్వారా సులోచనాంటీ పరిచయంతో పాటు శశికళా ఆంటీ, అజరయ్య అంకుల్ గారు చికాగోలో నిర్వహించే రక్షణ స్వరము శుభవార్త ప్రసంగీకులతో పరిచయం కల్గింది. నాకు లభించిన సమయాన్ని బట్టి వారి సెల్‌ఫోను ప్రార్థనలకు హాజరగుట ను బట్టి గొప్ప ఆత్మీయ మేలు పొందాను. నా విజయాలన్నీటికి ఎందరో ప్రార్థనల ఫలితమని నమ్ముతాను. ఇంతలో నాకు డెలివరీ సమయం దగ్గరైంది. అమ్మ నా దగ్గరకు రాలేదు సహజంగా ప్రసూతి కష్టమన్నారు. ప్రేయర్ సెల్‌కు ఫోను చేసి వారితో ప్రార్థనలు చేయించుకున్నాను. ఆదివారం రెండు గంటల సమయంలో ఆస్పత్రి చేరి డెలివరీ పడక నుండి చికాగో శశికళ అజరయ్య గార్లతో ప్రార్థన చేయించుకున్నాను. సులోచనాంటీ గారితో కూడా ప్రార్థన చేయించుకున్నాను. అద్భుతంగా సహజంగా ప్రసూతి ద్వారా పాపను పొందాను. ఆ తర్వాత గంటకు అమ్మ విజయవాడ నుండి నేరుగా ఆస్పత్రి చేరి పాపను నన్ను చూచి ఆనందించి దేవుని స్తుతించింది.

ఆపరేషన్ ద్వారా డెలివరీ జరిగి ప్రమాదం తప్పించిన ప్రభువు కృపను బట్టి చాలా స్తుతించాము. నా జీవితంలో ఎన్నో అనుభవాల్లో క్రీస్తు నా ప్రార్థనలన్నీ ఆలకించి సమయోచిత సహయము లభించిన రీతిని బట్టి నేను నమ్మిన క్రీస్తు గొప్ప దేవుడు. విగ్రహాలన్నీ వ్యర్థమైనవి. నా బంధువులెందరో ఈ గొప్ప దైవుని శక్తిని నమ్మలేని వారిగా ఉన్నారని నా బెంగ. వారి కొరకు ప్రార్థిస్తున్నాను. నా స్వకీయులంతా నిజదేవుని నమ్మి గొప్ప దీవెనలు పొందునట్లు చదువరులంతా ప్రార్థించాలని నా ప్రార్థన.

'రుచి చూచి ఎరిగితిని యెహోవా ఉత్తముడనియు. ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన ప్రభూ. నిత్యుడగు తండ్రి సమాధానకర్త నా రక్షకుడు' హల్లెలూయా!

# ముఖ దర్శనము ద్వారా క్రీస్తు నా విశ్వాసాన్ని స్థిరపరచారు



**– జి. ఝాన్సీ,**
**న్యూజెర్సీ, అమెరికా**

మీకా 7:8 'యెహోవా కొరకు నేను ఎదురు చూచెదను. రక్షణ కర్తయగు నా దేవుని కొరకు నేను కనిపెట్టెదను. నా దేవుడు నా ప్రార్థన ఆలకించును. నా శత్రువా, నా మీద అతిశయించవద్దు. నేను అంధకారమందు కూర్చున్నను యెహోవా నాకు వెలుగుగా నుండును. ప్రభువు కృపలో మీకు నా వందనాలు. నా బాల్యము నుండి మంచి క్రైస్తవ విశ్వాసములో జన్మించి భక్తి గల తల్లిదండ్రుల పెంపకంలో ఏ లోటు లేని స్థితిలో పెరిగాను. మూడు తరాలుగా క్రైస్తవులుగానున్నందున సంఘ క్రమము సండే స్కూల్‌కు హాజరగుట, బైబిలు పఠనము వాక్యాలు, పాటలు కంఠతగా నేర్చుకోగలిగాను. ఇదే గొప్ప భక్తి అని భ్రమపడ్డాను. 2003లో అమెరికాలో నివసించే రోజుల్లో అనుకోనిరీతిగా కారు వల్ల నాకు ప్రమాదం జరిగింది. ఈ భయంకర కారు ప్రమాదంలో నేను మరణించే స్థితి నుండి దేవుడు తన దూతల ద్వారా నా కుటుంబాన్ని నన్ను సంరక్షించాడు. కాని కారు నామరూపాలు లేకుండా పాడైపోయింది. నాకు పెద్ద దెబ్బలు లేవు గానీ నడుము చాలా నొప్పితో చాలా బాధపడ్డాను. నాకు రక్షణ స్థిరత లేదు. బాప్తీస్మము అనుభవాలన్నీ యధారీతిగా జరిగినను క్రీస్తు ప్రేమలో తేలియాడే అనుభవం గానీ క్రీస్తుతో అతి సన్నిహిత సంబంధాలేమీ లేవు. ప్రతిరాత్రి అలవాటు ప్రార్థన చేసికొనేదాన్ని. నడుము నొప్పితో రాత్రి వేళ చాలా బాధపడేదాన్ని అప్పటిల్లో పిల్లలిద్దరూ పసివారు. పిల్లలకు ఇంటి పనులు చేత కాదు. నాకు గతమంతా హాయిగా ఆహ్లాదంగా గారాంగా గడిపిన నాకు శ్రమలెన్నో ఆరంభమయ్యాయి. అకస్మాత్తుగా ఈ ప్రమాదం వల్ల మా జీవిత విధానం అకస్మాత్తుగా చెల్లాచెదరైపోయిందన్న దిగులు ఆవరించింది. ఆర్థిక సమస్యలు కొత్తగా ఆరంభమయ్యాయి. ప్రతి దినము ఏదో క్రొత్త సమస్యలతో సతమతమైపోయాను. వెలుపల బహు పోరాటలు లోపల భయాలు నెమ్మది లేని స్థితిలో నలిగిపోయాను ప్రార్థన చేసుకోవాలన్న కోరికతో ప్రార్థన ఆరంభిస్తే సరియైన మాటలు వచ్చేవి కావు.

దుఃఖంతో ఏడుపు వచ్చేది. మాటలు లేక మౌనంగా ఏడుస్తూ గడిపేదాన్ని. బైబిలు ధ్యానం నన్ను చాలా ప్రశాంతతో నిలపేది. నిజమే బిబైలు శ్రమలో నెమ్మదినిచ్చేది. మార్గమునకు దీపపు త్రోవకు వెలుగై రెండంచుల ఖడమై, శ్రమలో ఓదార్చి నెమ్మది కల్గించుచు శ్రమలలో ఆయన కట్టడలు నేర్చుకొనుటకు మేలైనదని నాకు తెలుసు. అదే నన్ను ధైర్యమిచ్చి బ్రతికించింది. యేసు నా పక్కన నిలిచిన ప్రసన్నత నాకు కల్గి ఆయన ఉనికిని సన్నిధిని సమృద్ధిగా అనుభవించేదాన్ని వాగ్ధానములన్నియు నీవే. ప్రతి వరుస వచనములన్నీ ప్రేమ దీవెనలేనని బాల్యంలో పాడేదాన్ని. ఇన నాకు తెలిసిన ఎన్నో వాక్యాలన్నీ ఎత్తి పెట్టి కంఠతా చెప్పుకొనేదాన్ని. అవే ధ్యానించుట జ్ఞాపకమొచ్చేది. జీవము లేని వ్యర్థ కార్యాలలో హిందువులు సమయం వెచ్చించగా, సజీవుడైన దేవుడు మాట్లాడి కనిపించే దేవుడుగా గల జనులు ధన్యులు కదా! నాకిదే ఆసక్తి కల్గి వాక్యాలన్నీ నోటితో చెప్పుకొని ఆనందించసాగాను. నాకిష్టమైన వాక్యాలు అవే.

ఓపిగ్గా ఇంటి పనులు చేసుకోలేని స్థితిలో నేను ఇంటి పరిచర్య చేయలేని అసహాయ స్థితి నా జీవిత మీ రీతిలో కొనసాగుతుందా? బైబిలు చదువుతూ వుంటే కాలం తెలిసిదే కాదు. నా భారమంతా దేవునిపై మోపేశాను. నా శ్రమలో ఆయన తోడుగా ఇమ్మానుయేలుగా ఉండాలని చాలా ఆశించి ఆయన నా అనుదిన భారాలన్నీ భరించాలని ఆయన కృప ప్రేమను అనుభవించేదాన్ని. రాత్రివేళ నా కిష్టమైన బైబిలు గట్టిగా పట్టుకొని నిద్రపోయేదాన్ని. నాకు తెలిసిన భక్తులందరితో ప్రార్థన సహాయాన్ని కోరి ప్రార్థన చేయించుకున్నాను. నా తోటి వారు హిందువులుగా నుండేవారు. వారితో చాలాసార్లు సంభాషణలెన్నో సాగాయి. ఒకసారి నేను ఆహ్వానించగా నా స్నేహితురాలు నా ఇంటికి వచ్చింది.

ఝాన్సీ ఎందుకని మీ క్రైస్తవులకే చాలా సమస్యలుంటాయి. మా హిందువుల దేవుళ్ళను మొక్కుకుంటాము వెంటనే అనుకున్నవన్నీ జరిగిపోతాయి. నేను సూటిగా జవాబిచ్చాను. 'మాకు ఒకే నిజమైన దేవుడున్నాడు. ఆయననే ప్రార్థిస్తాము. మీరు ఒక దేవుడుపై నమ్మకం లేనిచో మరొక దేవుడని నమ్ముకుంటారు. మేము ఎన్ని బాధలు వచ్చిన శ్రమలను ఎదుర్కొన్నను ఒకే దేవుడిని నమ్ముతాము. నా బాల్యం నుండి నా దేవుడిని నమ్మాను. ఆయన తప్ప వేరేవారెవరును తెలియదు. తెలిసినా నా దేవుడిని నేను వదిలేది లేదు' నా నమ్మకం స్థిరమైనదని నా స్నేహితురాలు నమ్మింది. నాకు శ్రమలేమీ తగ్గలేదు.

మరింత విశ్వాసంతో క్రీస్తుకు దగ్గరయ్యాను. ఎప్పుడూ ప్రార్థనలు చేస్తూనే ఉంటావు నీకేమి లాభం కనిపించింది. నీకే అన్ని కష్టాలు శ్రమలు వస్తున్నాయని నన్ను స్నేహితులు విమర్శించేవారు. ఇక నా స్నేహితురాలు మరొక హిందూ మతంలో నున్నందున పదే పదే విమర్శించుట ఆరంభించింది. సాధారణంగా నేను చాలా మిత భాషిని. చిన్న జవాబులే ఇస్తాను గానీ, మాటలు పెంచే తత్వం కాదు. కానీ మరలా నా దేవుని నేను నమ్ముతూనే ఉంటాను. వదిలేది లేదు మరణమైనా హింస అయిన, బాధలున్నా యేసు ప్రేమ నుండి నన్ను ఎడబాపు కల్గించేదేదీ లేదని చాలా సేపు వాదించాను. క్రీస్తు కొరకు సాక్షిగా ధైర్యంగా నిలబడినప్పుడు దేవుడు సంతోషిస్తారు. ఏదోరీతిగా ఆయన ప్రేమను కనపరచి ప్రోత్సహించగలరని ఎందుకో గుండెలోతుల్లో నిరీక్షణ కల్గింది.

**ప్రభుని దివ్య దర్శనము :**

దేవుని గూర్చిన పూర్తి నమ్మకమును గూర్చి ధైర్యంగా సాక్షమిచ్చిన రాత్రి నాకు వింతైన కల వచ్చింది. ఆ కలలో ఒక పెద్ద కొండ ఎతైన స్థలం నుండి మెల్లగా క్రిందికి దిగుట కనిపించింది. అది క్రిందికి దిగింది. మరలా వెనక్కు వెళ్ళుట చూచాను. అది నాకాశ్చర్యం కల్గించింది. అంత పెద్ద కొండ పచ్చికతో కప్పబడి అత్యంత సుందరంగా కనిపించింది. దానిపై రకరకాల గొలుసులు ఆభరణాలు వ్రేలాడుతున్నాయి. గొలుసులు గాజులు, కిరీటాలు, పెద్దవి చిన్నవి ఎన్నో వస్తువుల మధ్య నా గాజులు కూడా వ్రేలాడుట స్పష్టంగా చూచాను. నా చేతులు గమనించగా నా చేతిలో రోజూ ఉండే గాజులు లేవు. మొండి చేయి కనిపించింది. ఆ కలను ఎన్నటికీ మర్చిపోలేను. నాకు బాల్యం నుండి చాలా కలలు వస్తూ వుండేవి. ఈ కల తరచూ నా కళ్ళ ముందు ఉండేది. నేను ఆ సంవత్సరంలో ఇండియా వెళ్ళాను. అక్కడ తెలుగు క్యాలండర్లు మంచి పటాలతో ఆకర్షిణీయంగా ఉన్నవన్నీ చూస్తున్న సమయంలో అకస్మాత్తుగా ఒక పటము నన్ను ఆకర్షించింది. సరిగ్గా గతంలో నా కలలో కనిపించిన కొండ పైకి కిందికి చలిస్తూ పచ్చని గడ్డిపై బంగారు ఆభరణాలతో కనిపించిన కొండవలె ఉంది. ఆ కొండ పేరు సియోను కొండ అని వ్రాసిన క్యాలండరు పటము గమనించగా నా కలలో కనిపించింది. క్రీస్తు నాకు చూపించిన కొండ పేరు సీయోను కొండగా గుర్తించి అత్యానందభరితురాలనై చాలా స్తుతించాను. ఈ అనుభవం తర్వాత ఒక సంవత్సరము గడిచింది. పరిస్థితులలో శ్రమలు బాధలలో ఏ మార్పు రాలేదు. చాలాసార్లు నిద్ర పట్టేది కాదు. మరొకసారి

ప్రభువు నా ప్రేమను గుర్తించి మరొక కల నిచ్చారు.

**వెలుగు చూచిన రెండవ దర్శనము :**

క్రీస్తు కొండ మీద చేసిన ప్రసంగం సారాంశము నాకు కంఠతగా వచ్చు. నేను లోకమునకు వెలుగైయున్నాన్నారు. ఆ రోజు రాత్రి చాలా చీకటిగా ఉంది. నిద్ర రాని సమయము. నాకు ఊహ తెలుస్తూనే ఉంది. అరచేయి సైజులో వింత కాంతి నా ముందు విన్యాసాలు చేయసాగింది. రాత్రి సమయంలో ఒక పక్షి నా ముందు తిరుగుచున్న భావం కల్గింది. ఏమిటీ వింత కదలికతో వింత అందము నిండిన విన్యాసాలున్నెదూ చూడలేదని చాలా ఆశ్చర్యపడ్డాను. ఈ రీతిగా చాలాసార్లు కనిపించింది. మెల్లగా నిద్రలోకి జారిపోయేదాన్ని

**నా మూడవ దర్శనము :**

అది అక్టోబరు 9వ తేదీ 2004వ సంవత్సరంలో ఆ రాత్రి చాలా సేపు దేవుని వాక్యము చదువుతూ ఉండగా కాలవ్యవధి తెలియలేదు. రాత్రి 10 గంటలైంది. ఆ రాత్రి నాకు బైబిలు వాక్యాలన్నీ బాగా గుర్తుంటాయి. 'యెహోవా, నా ఆత్మ క్షీణించుచున్నది. త్వరగా నాకు ఉత్తరమిమ్ము. నేను సమాదిలోనికి దిగి పోకుండా, నీ ముఖము నాకు మరుగుచేయకుము. నీయందు నేను నమ్మిక యుంచియున్నాను' ఈ వాక్యం ధ్యానం చేస్తూ గాఢ నిద్రలోకి జారాను. ఏదో కలతతో నిండిన కలలు కన్న చుట్టిముట్టాయి. ఆ దర్శనమంలో ఎన్నో ఎతైన పచ్చని చెట్లు కనిపించాయి. ఆ చెట్ల మధ్య ఒక పెద్ద భవనం చాలా పురాతనమైన కట్టడం కనిపించింది. ఏదో యుద్ధం జరిగిన సమయంలో గొప్ప ఫిరంగి శబ్ధాలు వినిపించాయి. నాకు చాలా భయం కల్గింది. అది నాకు చాలా గుర్తుంది. పెద్ద పెద్ద పళ్ళెములలో హిందువులు ఉపయోగించే కుంకుమ పసుపు రంగురంగుల పొడులు పెట్టి బడి యున్నాయి. పూజకు హిందువులు వాడే పదార్థాలుగా గ్రహించాను. అపరిచిత వ్యక్తి ఎవరో అజ్ఞాతంగా నిలిచి ఆ పళ్ళేములన్నీ బలంగా కాలితో తన్నుచుండగా అవి గాలిలోకి ఎగిరిపోవుట చూచాను. కుంకుమ పొడులన్నీ దుమ్మువలె గాలిలో చెదిరిపోతున్నట్లు నేను స్పష్టంగా చూచాను. ఆ తర్వాత చాలా పెద్ద సర్పము (పాము) నేలపై నిర్జీవంగా పడినట్లు చూచాను. ఆ పామును బలమైన త్రాళ్ళతో బంధిస్తున్నట్లుగా చూచాను. ఇది చాలా భయంకరమైన కలగా తలంచగా నా

కళ్లు తక్షణం తెరచుకున్నాయి. నా మంచమునకు ఎదురుగా పెద్ద కిటికి ఉంది. దాని గుండా చూస్తే ప్రకృతి దృశ్యాలు నీలి ఆకాశము పక్షుల కిలకిలన్నీ విన్పిస్తాయి. ఆ క్షణం మాత్రం యేసు ప్రభువు అతి పెద్ద ఆకృతి కల్గి కూర్చున్న భంగిమలో అతి సన్నిహితంగా కిటికీగుండా చూచాను. ఆయన నాపై దృష్టి నిలిపారు. చిరుమందహాసంతో సూటిగా నన్ను చూస్తున్న క్రీస్తు ఆకారం చూచాను. సూటిగా ముఖం కనిపించలేదు. ఆయన కుడి భాగం కనిపించింది. తర్వాత కదలిక గమనించాను. మెల్లగా నావైపు తిరిగి చిన్నగా నవ్వారు. నేను మెళకువగా కళ్ళు తెరిచి యుండగా చూచిన దృశ్యమే. పరమానందంతో అరే యేసయ్యాను చూస్తున్నానా? అంటూ అప్రయత్నంగా నా రెండు చేతుల్ని చాచాను. ఆకాశమంత ఆకారంతో యేసు నిలిచారు. ఆయన పాదాలు నేలను తాకుతున్నాయి. ఆయన చేతిలో ఒక చిన్న చీమంతగా ఉన్నాననిపించింది. నిండు పున్నమిలో చంద్రకాంతి వలె గొప్ప కాంతితో వెలిగిపోతున్నారు. నా కళ్ళను నేను నమ్మలేకపోతున్నాను. ఆహ్లాదంగా ఉత్సాహంగా భావిస్తూ నన్ను క్రీస్తు తీసుకువెళితే ఎగిరి వెళ్ళాలన్నీ ఆశ కల్గింది. వెంటనే ఎవరో మత్తుమందు పెట్టినట్లు నా కళ్ళు మూతలు పడసాగాయి. నా శరీరము నిస్సత్తువగా నిరసపడింది. అసహాయంగా నిలిచి 'యేసయ్యా, నీవు నాకు కన్పిస్తూనే ఉండాలి. నిన్ను చూడాలని ఆశతోనున్నానయ్యా' అంటూ అరుస్తూనే వున్నాను. యేసయ్యా నా ముందే ఇంకా నవ్వుతూ కన్పిస్తూనే ఉ న్నారు. అప్పుడు గడియారంలో 1.05 ఎ.ఎం. రాత్రి ఒంటిగంట సమయం దాటింది. యేసు ఆకారమింకా నా ముందే ఉంది. నవ్వుతూ నన్ను చూస్తూను ఉన్నారు. నా యేసయ్య నా యేసయ్యా నన్ను ఎన్నడూ విడిచిపెట్టరు. 'నిన్ను విడువను ఎడబాయను' ఈ వాక్యం నాకు గుర్తుంది. యేసు నాతోనే ఉంటారని ఆశించాను. నా శరీరము కదల లేని స్థితిలో ఉంది. ఆ కల మాత్రం కొనసాగుతూనే ఉంది. రెండవసారి నా కనులు తెరుచుకోసాగాయి. యేసు నా ముందే కూర్చుని యుండుట చూచాను. అదే నవ్వు అతి ఆప్యాయతతో కూడిన చిరు మందహాసం నాకీనాటికి ఆ యేసు నవ్వును ఎన్నడూ మర్చిపోలేను. యేసు లోకమును ఎంతో ప్రేమించెను. అంతటి ప్రేమ నా కొరకే దాచి ఉంచారని అతి సన్నిహితంగా నా జీవితంలోకి దగ్గరగా వచ్చేసారని వర్ణించలేని మాటల్లో చెప్పుకోలేని అనుభూతిని ప్రత్యక్షతను అనుభవించాను. ఎంత గొప్ప అపూరూప రూపము. వెంటనే మరలా నా కళ్ళు మెల్లగా మూసుకుపోతున్నాయి.

ఆ సమయంలో గడియారం ముల్లు 4 గంటల ఉదయం సూచించింది. ఇంత కాలము పూర్తి నాలుగు గంటలకు క్రీస్తు నావైపే చూస్తూ నిలిచారనుటకు కాలమే సాక్షిగా నిలిచింది.

**బాల్యంలో అనుభవం :**

నేను మా అమ్మనాన్నలతో క్రైస్తవ విశ్వాసంలో ఆనందంగా గడిపిన బాల్యంలో 6, 7 సంవత్సరాల వయస్సులో మోషే జీవితం గూర్చి చెప్పు దేవుడు తనను కనపర్చుకున్నారని అమ్మ చెబుతూ ఉండేది. అమ్మ ఝాన్సీ, మనము సూర్యకాంతినే సూటిగా చూడలేము కోటి సూర్యకాంతి గల దేవునిని చూడగలమా? ఆ పసి వయస్సులో ఎండలో సూర్యుని చూడడానికి విశ్వప్రయత్నాలు చేసేదాన్ని. కళ్ళు మండి నొప్పి కల్గించాయి. నా పిచ్చి పనులు చూచి అమ్మ కోప్పడేది. ఒకవేళ యేసు నాకు కన్పించగల్గితే సూటిగా చూడాలని పేరాశ కల్గి అభ్యాసము చేయాలని ఆశించేదాన్ని ఈ రీతిగా మేడ మీద కెళ్ళి చూస్తూ ప్రాక్టీసు చేసేదాన్ని. కాలేజీ జీవితంలో కూడా క్రీస్తును ఎలాగైనా చూడాలనే కోరిక ఉ ండేది. నా బాధలు శ్రమలు నిండిన నా జీవితంలో నాకు కల్గిన క్రీస్తు దర్శనంతో చల్లని చంద్రునిగా కాంతినే నేను చూడలేకపోయాను. నిజముగా కోటి సూర్యకాంతిని మించిన కాంతిగల క్రీస్తు నాకు అతి సన్నిహితంగా నిలిచారన్న తీపి జ్ఞాపకము నన్ను సదా వెన్నంటి గొప్ప విశ్వాసాన్ని మిగిల్చింది. ఆ క్షణం నుండి నాలో గొప్ప శాంతి చెప్పనశక్యమైన రక్షణానందం మరలా పుట్టి సమ్మతిగల మనస్సు మిగిలింది. మబ్బు విడిపోయినట్లు నాలో దిగులు అశాంతి దూరమయ్యాయి. రెట్టింపు శాంతి, రెట్టింపు ఆనందం నాలో వెలిగింది. నాలో గొప్ప మేల్కోలుపు కల్గింది. లెక్కించ లేని స్తోత్రములతో నాకు చేసిన మేళ్ళన్నీ లెక్కించుట ఆరంభించాను. ఎన్నో మేళ్లు చేశారు. నాకు మంచి విద్యనిచ్చారు. వివాహము జయకరంగా జరిగించి అమెరికా జీవితం దానంగా ఇచ్చారు. తెలివైన ఇద్దరు బిడ్డలు, సన్నిహితులైన స్నేహితులు ప్రశాంతంగా నుండి ప్రేమించి ఆదరించే స్వకీయులు నిచ్చారు. మంచి భక్తి గల బాల్యాన్నిచ్చారు. మధుర జ్ఞాపకాలనిచ్చారు. బాల్యంలో మా నాన్న గారు ఉదయాన్నే లేచి భక్తి గీతాలు పాడేవారు. ‘వేకువనే లేచేదను, స్తుతి గానము చేసేదను. దేవా నా హృదయము నీయందు స్థిరమాయెను. నే పాడుచు కీర్తించెదన్, నా ఆత్మ గానం చేతును” ఈ రీతిగా పాడేవారు.

నిద్ర చాలక చస్తుంటే ఈ పాటల గోల ఏమిటని చిరాకు పడేదాన్ని. మా అమ్మ నాన్న చెప్పిన జవాబు నాకు చాలా కాలం తర్వాత సరిగ్గా అర్థమైంది. 'అమ్మా, నీవు కూడా నీ జీవితంలో క్రీస్తు ప్రేమను సరిగ్గా అనుభవించగల్గినప్పుడు స్తుతించుట మానవు. ఎవరూ నిన్ను ఆపలేరు' నిజమే దేవుని ప్రేమ మనల్ని బలవంతం చేస్తుంది. నిజానికి డిప్యూటి కలెక్టర్ హోదాలో మా నాన్న ఎంతో బిజీగా ఉండేవారు. అంత పనుల భారంతో ఉండి క్రీస్తును కీర్తించిన రీతి జ్ఞాపకం వచ్చింది. ఆ నాటి మా నాన్న మాట నేడు నాకు నెరవేరింది. ఆయనను కీర్తించుట ప్రేమించుట కారంభించాను. నాకు తెలిసిన స్నేహితురాలులకుమా గారు సెల్ ద్వారా రాత్రి వేళలో రావే సంఘం వారు నిర్వహించే ప్రార్థనా సహవాసానికి ఆహ్వానించారు. వారి ప్రార్థనా సహవాసంలో సహ విశ్వాసులతో రోజూ విలువైన వాక్య సందేశాలు అందరూ కలిసి చేసే ప్రార్థనలు నాలో విశ్వాసాన్ని మరింత అభివృద్ధి పరిచాయి. సాక్షం చెప్పలేని క్రైస్తవుడు నిజమైన విశ్వాసి కాలేడు అన్నారు. ఎన్నో గొప్ప వాగ్ధానాలు ఆ ప్రార్థనలో జ్ఞాపకం చేసే వారు. ఎన్నో ఆధ్యాత్మిక పాఠ్యాలు నేర్చుకోనల్గుతున్నాను. ఆత్మ పూర్ణులతో ప్రార్థించుట ఎంతో గొప్ప దివ్యానుభవంగా దేవునిని స్తుతిస్తున్నాను. నా సాక్షంలో ఎక్కువ వివరాలు వ్రాయ లేదు గానీ ఆయన దర్శనం నా జీవితంలో అతి ప్రాముఖ్యమైనది. ఆశ గల వారి ప్రాణం తృప్తి పర్చి వింత శాంతినిచ్చే ఆయన నవ్వు ముఖం చూచిన నా అనుభవాన్ని మీతో చెప్పాలని ప్రభువు నామంలో మీ ముందుంచాను. నా కుటుంబము యెహోషువా వలె అంతా ఆయనను సేవించాలని నా కొరకు ప్రార్థించమని కోరుచూ ప్రభువునందు మీ సోదరి ఝూన్సీ. "ప్రభువు యేసు రాజునె నేను చూచిన చాలు. మహిమలో నేను ఆయనతో ఉంటే చాలు." హల్లెలూయా.

# మరణమును తప్పించిన అద్భుత దేవుని తెలిసికున్నాను.

**హైమావతి. యం. హైదరాబాదు.**

**కీర్తనలు 3:4**

**"ఎలుగెత్తి నేను యెహోవాకు మొఱ్ఱపెట్టునప్పుడు తన పరిశుద్ధ పర్వతము నుండి నా కుత్తరమిచ్చును."**



**పరిచయము :-**

ప్రభువు దివ్యనామములో మీకు నా శుభములు. నా పేరు హైమావతి. నా బాల్యము విద్యాభ్యాసము వివాహము క్రొత్తగూడెము, ఖమ్మంజిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోనె డిచింది. మా నాన్న లెక్కల టీచరుగా పనిచేసేవారు. అమ్మ యింటిపనులు చూచుకొనేది. మేము తొమ్మిది మంది తోబుట్టువులము. 6మంది సోదరీమణులు ముగ్గురు సోదరులు. నా తల్లిపేరు సీతారామమ్మ. 1960 సంవత్సరము నాటికి ఆమె శరీరము బలహీనమైకాలు పాదములో ఎముకలు పెరిగినందున నడుచుటకు ఆశక్తురాలై బాధపడేది. ఆపరేషన్ వల్ల సరియైన స్వస్థత రాలేదు. ఆరు సంవత్సరాలుగా నడకలేదు. మా నాన్నగారికి హిందూ సనాతనాచారాలు యిష్టతవల్ల యితరమతాలను ద్వేషించేవారు. మాకు సమీపంలో నివసించే క్రైస్తవులను యింటికి రానిచ్చేవారు కాదు. ఆ వీధిలోనె నివసించే మంచి క్రైస్తవ విశ్వాసులకు అమ్మ దీనస్థితి తెలిసింది నిన్ను వలె నీ పొరుగువాని ప్రేమించండని చెప్పిన క్రీస్తుబోధనలను ఆచరిస్తూ ఒక మామ్మ నాన్నగారు ఆఫీసులో నున్న సమయాల్లో మా యింటికి వచ్చి ఆప్యాయంగా పలుకరించి క్రీస్తును ప్రార్థించేది.

ఒక గొప్ప దైవజనురాలైన రామ్మగారు క్రొత్తగూడెం మీటింగులో మంచి దైవ వాక్యాన్ని బోధిస్తూ ఆత్మల భారముకల్గి స్వస్థతా వరముతో సేవ చేయుచుండగా ఆ మామ్మగారు మా తల్లి స్వస్థతకై ఆయనతో ప్రార్థన చేయించాలని కోరుకున్నారు. మా నాన్నగారు మొదట అసమ్మతి చూపిననూ, వైద్యం ద్వారా గుణము కన్పించక అసహాయ స్థితిలో నున్న అమ్మ

పరిస్థితిని బట్టి ప్రార్థనకై ఒప్పుకున్నారు. ఆశ్చర్యకరమైన అంగీకారమే గొప్ప అద్భుతాల కారంభమయింది.

యాకోబు 5:15. "విశ్వాసహితమైన ప్రార్థన రోగిని స్వస్థపరచును. ప్రభువు అతనిని లేపును. అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ పొందును."

దైవవాక్యము అక్షరసత్యమే. ఆ దైవజనుని ప్రార్థనా ఫలితంగా తక్షణమే మా అమ్మకాలికి స్వస్థత చేకూరింది. దేవునికే స్తుతి కృజ్ఞతలు మహిమ ప్రభావము కల్గునుగాక! క్రీస్తు స్వస్థతాశక్తిని ఆయన ప్రభావాన్ని గుర్తించి మా మనస్సులో ఆయన పట్ల భక్తి దాచుకున్నాము. ఆ సంఘటన తర్వాత మేము నేడుతొమ్మిది మంది కూడా క్రీస్తుని విశ్వాసులముగా క్రీస్తు బాటలో సాగిపోతున్నాము. నేను సెకండరీ ట్రైనింగు కోర్సు పూర్తిచేసాను. వివాహము జరిగింది.

**2. వివాహజీవితానుభవాలు :-**

నా వివాహము శ్రీహనుమంతరావు గారితో జరిగింది. ఎక్సైజ్ ఆఫీసరుగా ఉద్యోగము చేసేవారు. ప్రథమంగా 1971 వ సంవత్సరంలో నాకు శ్రీవాణి పుట్టింది. ఆమె నెలలపిల్లగా పసితనంలో ఆమె కడుపు విపరీతంగా ఉబ్బిపోయింది. ఒళ్ళంతా బిగిసిపోయింది. కదలిగ ఆగిపోయింది. వెంటనే సమీపంగానున్న ఆస్పత్రికి తరలించాము. ఆ డాక్టరు పరీక్షించి మందులిచ్చి భయపడవద్దని పంపేసారు. రిక్షాలో తరిగి వస్తుండగా బిగ్గరగా ఒక స్వరము స్పష్టంగా విన్పించింది.

"పెద్ద ఆస్పత్రకి వెళ్ళు" తెలియని రీతిలో ఆ స్వరానికి విధేయత చూపి, వెంటనె పెద్ద ఆస్పత్రికి వెళ్ళాను. అది సింగరేణి కంపెనీ ఆస్పత్రి. క్రొత్తగూడెము. ఆ స్వరము ఎవరిదో నాకు తెలియదు. విధేయత చూపాలని ప్రేరణ కల్గుటను బట్టి డాక్టరుగారు వెంటనే బ్రతికించి పాపను సజీవంగా చూడగల్గు ధన్యత నిచ్చారు. ఆ హెచ్చరిక స్వరము పాపను బ్రతికించిందని నమ్మాను. కనీసము 5 నిమిషాలు ఆలస్యంగా డాక్టరు దగ్గరకు వస్తే పాప దక్కే చాన్సు లేదని డాక్టరు తెల్పారు.

**3. మరణము నుండి రక్షణ :-**

నేను క్రీస్తును ప్రేమిస్తూ సహవాసము ద్వారా విశ్వాసములో బలపడసాగాను. 1971

వ సంవత్సరంలో పాప స్వస్థత తర్వాత 1982 వరకు పెంతుకోస్తు పాస్టరు గారైన లాజరస్ గారి సహవాసంలో మంచి క్రైస్తవురాల్నిగా ఉజ్జీవంతో క్రీస్తును వెంబడించాను. నాకు రెండవ సంతానంగా కుమారుడు జన్మించాడు. పేరు శ్రీకాంత్. అతను పసిబాలునిగా 8నెలల ప్రాయములో అతని కండ్లు నుండి సీము రక్తము కారసాగాయి. డాక్టరు గారి వద్దకు తీసికొని వెళ్లగా వైద్యం చేసి మందులిచ్చారు. మార్పు కన్పించలేదు. మరలా డాక్టరు గార్ని ఆశ్రయించగా మందులు మార్చారు. ఆ రోజుల్లో నా భర్త ఉద్యోగరీత్యా వరంగల్‌లో ఉండేవారము. మా తల్లి మాతోబుట్టువులను చూచుకుంటూ హైదరాబాదులోనె ఉంది. ప్రసాదరావు పాస్టరుగారి ఆత్మీయ పర్యవేక్షణలో గొప్ప విశ్వాసంతో మంచి ప్రార్థనా సహవాసంతో ఆనందించేది. ఆ ప్రాంతంలో దైవజనుడున్నాడనియు బాబును ప్రార్థనలకు తీసికొనివెళ్ళమని మా అమ్మ చెప్పింది. మా బాబు పరిస్థితి దైవజనునితో తెల్పింది. మమ్ములను బాబుతో ప్రార్థనలకు ఆహ్వానించారు. నా భర్తకు క్రైస్తవులపట్ల ద్వేషమున్ననూ నా బాబు పరిస్థితివల్ల అసహాయస్థితిలో ఏ ఆదరణ లేనందున మా అమ్మ విజ్ఞాపనలను అంగీకరించారు. మేమంతా బాబు కొరకు ప్రార్థనలలో ఏకీభవించి కనిపెట్టాము. దైవజనుడు గొప్ప ఆత్మీయ శక్తితో ప్రార్థించగా వెంటనె బాబులో స్వస్థత చూచాము. ఎంతో ఆశ్చర్యంతో నా భర్త ఆనందించారు. విశ్వాస బీజము ఆయన హృదయములో నాటబడింది. హల్లెలూయ.

క్రీస్తు సర్వశక్తిమంతుడు. అద్భుత వైద్యునిగా మేమంతా స్థిరంగా నమ్మాము. ఆ తర్వాత కొన్ని నెలలు గడిచాయి. శ్రీకాంత్ వయస్సు ఒక సంవత్సరము దాటి రెండు నెలలు గడిచాయి. నా చెల్లి పెండ్లి సమయములో వివాహంలో వధూవరులకు వేయు అక్షింతలు పసుపు కలిపిన బియ్యము తెలియక తిన్నాడు. భయంకరమైన వాంతులు విరోచనాలతో బాధపడ్డాడు. మందులు వాడాము. చాలా పెండ్లి పనుల భారము హడావుడిలో నున్నాము. ఆ మధ్యహాన సమయంలో బాబు నాడి ఆగిపోయింది. ఊపిరి లేదు చల్లగా మారాడు. చనిపోయాడని భావించి అందరము యేడ్చుట తప్పయేమీ చేయలేకపోయాము. మా అమ్మ బాబును ఆస్పత్రికి తరలించండని తెల్పింది. నాలో అచంచల విశ్వాసం నిండిన హృదయంతో చెప్పిన మాట లేమనగా “అమ్మా, ఆస్పత్రికి వెళ్తే, డాక్టరు చనిపోయినాడని నిర్ధారణ సర్టిఫికెట్టు యిస్తాడు. కనీసము మనము దైవజనుని దర్శించగల్గితే, ఏలియా భక్తుడు చేసిన అద్భుతము, క్రీస్తు లాజరు పట్ల చేసిన అద్భుతంగా నా బాబు బ్రతుకుతాడని నా దృఢనమ్మకమమ్మా” అప్పటికి 3 గంటల సమయము కాగా పాస్టరుగారు 6 గంటలకు

ఆయన పనులు పూర్తి చేసికొని యిల్లుచేరుసరికి మంచముమీద చలనము లేని బాబును పెట్టి కనిపెట్టి ప్రార్థించుచున్న మమ్ములను చేరాడు.

పరిస్థితి గ్రహించి మోకరించి భారంతో ప్రార్థించగా వెంటనే బాబు సజీవంగా లేచాడు. హల్లెలూయ. సజీవుడైన దేవుడు నా బాబును సజీవంగా మాకు అప్పగించారు. మా అందరిలో విశ్వాసము ఉప్పొంగి ఆనందపరవశులమై దేవుని కొనియాడి కీర్తించి ఘనపర్చాము.

యిర్మియా 2:27. “నేను యెహోవాను. సర్వశరీరులకు దేవుడను. నాకసాధ్యమైనదేదైనా కలదా? మేము నమ్మిన క్రీస్తు మా విశ్వాసాన్ని బలపర్చి మమ్ములను క్రీస్తుకు సాక్షులుగా సిద్ధపర్చారు.

లూకా 1:37. “దేవుడు చెప్పిన యే మాటయైనను నిరర్ధకము కానేరదు.”

దేవుని మాటలు జీవమై మార్గమై, సత్యమై మా అందరిని నిత్య జీవమును కాంక్షించే వారిగా స్థిరపర్చింది. నా భర్త ఆదైవ వాక్యాన్ని దైవజనుని ప్రసంగాల ద్వారా హృదయంలో భద్రపరచుకొని 1982వ సంవత్సరములో బాప్తీస్మమును పొంది మేమంతా సాగుచున్న విశ్వాస జీవింలో ఏకీభవించి ఆనందాన్నందించారు.

**గతంలో నా బాప్తీస్మము, సాక్ష్యము :-**

నా జీవితంలో నా బిడ్డల జీవితంలో జరిగిన అద్భుతాలను బట్టి నేను క్రీస్తుపట్ల గొప్ప ప్రేమతో క్రమంగా నా బిడ్డలతో ఆరాధన క్రమంలో పాల్గొనుట నాకు ప్రీతి పాత్రంకాసాగింది. సండేస్కూలు క్రమాలు, యూత్‌ప్రోగ్రాములలో ప్రధమ వ్యక్తులుగా నా బిడ్డలు ఆత్మీయంగా ఎదుగుట నా భాగ్యము నేడు ముగ్గురు బిడ్డలు గొప్ప విశ్వాసులై క్రీస్తు ప్రేమతో సాగిపోతున్నారు.

క్రీస్తును ప్రేమించుట చాలదు గానీ ప్రార్థన, వాక్యము, సహవాసము, రొట్టెవిరుచుట యీ అనుభవాలతో కన్నీరు, పరిశుద్ధాత్మాభిషేకము అనుభవాలను పొందుట ద్వారా ప్రభువు ప్రత్యేకంగా నన్ను దర్శించేవారు. మెల్లని స్వరంతో నన్ను హెచ్చరించేవారు. గొప్ప వివేకంతో విజ్ఞానంతో వాక్యపరిచర్యలో కొనసాగాను. స్త్రీల సమాజంలో వాక్యబోధన ఆరంభించాను. నా బిడ్డల స్వస్థత గూర్చి, 1975లో నవంబరు 30వ తేదీ బాప్తీస్మము పొందిన రీతిని, నా

భర్త 1982 వ సంవత్సరము ఫిబ్రవరి 14వ తేదీ బాప్తీస్మము గూర్చి సాక్ష్యములో చెప్పుటను బట్టి అనేకులు క్రీస్తు విశ్వాసులుగా మారసాగారు. గతంలో విశ్వాసంలో పూర్తి స్థిరత లేని రోజుల్లో తోటి ఉపాద్యాయినులతో ఒకసారి సినిమా చూడాలని బయలుదేరాను. లోకాశకులొంగాను, కాని నాలోనున్న దేవుని వునికి నన్ను ఆ పాపములో చేరనీయక భద్రపరిచారు. ప్రభుని స్వరము మరలా వినిపించింది. మొదటిగా 1971లో పాపను ఆస్పత్రికి తీసికొని వెళ్ళమని చెప్పిన మధురమైన గంభీరస్వరమే.

అమ్మా, నీవు సినిమా హాలులో నుండగా నేను నిన్ను నిత్యత్వమునకు పరలోకవారసురాల్ని చేయాలని నిన్ను కొనిపోవుటకు రెండవ రాకడలో వచ్చువేళలో నిన్ను తీసికొని వెళ్ళగలనా? పాపుల మార్గంలో నీవు నిలుస్తావు కదా!" అకస్మాత్తుగా నాలో వణుకు ఆరంభమైంది. నాతో సూటిగా వాస్తవాన్ని తెల్పారు. వెంటనే నేను సినిమాకు రాలేనని నిర్భయముగా చెప్పేసాను. నాకాలోచన కర్తగా ప్రభువు నాకు వివేచన బోధించారు. దేవుడు మాట్లాడతాడా? ఎందుకు నమ్మాలి? అని బాలామణి అనే స్నేహితురాలు ప్రశ్నించింది. నా నోటితో ప్రభువు వాక్కునుంచి నా సాక్ష్యము, క్రీస్తు సువార్త శక్తిని స్పష్టంగా వివరించగల్గాను, పరిశుద్ధాత్మ పని చేయగా ఆమె వెంటనే క్రీస్తును స్వంత రక్షకునిగా అగీకరించి నేడు విశ్వాసిగా నిలిచింది. విశ్వాసికి బాప్తీస్మము విశ్వాసుల సహవాసం అవసరమని గుర్తించింది. స్నేహితులను క్రీస్తు ప్రేమలో నడిపించుటలో గల వింత ఆనందంలో నేను నిరంతరము సాగిపోవుభాగ్యం పొందుచున్నాను.

**అంగవైకల్యము గల కుమారునికి స్వస్థత :-**

నా విశ్వాస జీవితంలో మరొక గొప్ప అద్భుతము 1974 సంవత్సరములో జరిగినది. నాకు ప్రసవదినములు నిండి పుట్టిన కుమారుని చూడదలచినప్పుడు నా ప్రక్కనున్న స్త్రీ చెప్పిన మాట నన్ను దుఃఖాక్రాంతురాల్ని చేసింది. "అమ్మా, నీకు పుట్టిన బిడ్డ కుంటివాడమ్మా" నాకు పుట్టెడి దుఃఖము కల్గిననూ అతనిని చూడగా రెండు కాళ్ళు మోకాళ్ళనుండి వంగి కడుపును తాకాయి. మెలదిరిగిన కాళ్ళను చూస్తూ తక్షణము కొండలతట్టు కన్నులెత్తి ఎలుగెత్తి మొఱ్ఱపెట్టాను.

నా ప్రభువు ఎన్నో అద్భుతాలను కనపరచి విశ్వాసంతో బలపర్చిన నా రక్షకుడు నా కుమారుని కాళ్ళు బాగుచేయునని దృఢంగా నమ్మాను. "గొప్పదేవా, ప్రభువా, నాకు నీవు

కుంటి బాబునిచ్చావు. అది నీ మహిమార్ధంగా మార్చి సరియైన కాళ్ళుగా అద్భుతము చేయండి. శ్రీధర్‌ను నీకు యిష్టమయిన సేవకునిగా చేయండి" మరలా బి.వి ప్రసాదరావు గారు మాకు సన్నిహితులైన దైవ జనుని ఆశ్రయించాము. ఆయన బాబును సమీపించి ప్రార్థించారు. ఆత్మాభిషేకముతో నూనెనిచ్చి కాళ్ళకు నెలరోజులు వ్రాస్తే సరియగునన్నారు. ఆ ప్రవచనము నెరవేర్పుగా సరిగ్గా నెలరోజుల్లో విశ్వాసంతో నూనెవ్రాస్తూ ప్రార్థించగా అద్భుతంగా సరియైన కాళ్ళను పొందాడు. హల్లెలూయ.

లూకా 8:48

"కుమారీ, నీ విశ్వాసము నిన్ను స్వస్థపర్చెను సమాధానము గలదానవై పొమ్మని ఆమెతో చెప్పెను." క్రీస్తు ఎన్నో అద్భుతాలు చేసారు. ఈతరంలో నన్ను కనికరించి ముగ్గురు బిడ్డల పట్ల కుమారీ, నీ విశ్వాసము గొప్పది అని చెప్పినట్లుగా నమ్మాను.

దేవునికి టెలిగ్రాము యిచ్చు ప్రార్థన యిదే

యిర్మియా 33:3

"నాకు మొఱ్ఱపెట్టుము నేను నీకు ఉత్తరమిచ్చెదను, నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును."

కీర్తన 50:15

"ఆపత్కాలమున నీవు నన్ను గూర్చి మొఱ్ఱపెట్టుము. నేను నిన్ను విడిపించెదను. నీవు నన్ను  మహిమపరిచెదవు."

ఈ రెండు వాగ్దానాలను నేను పూర్తిగా స్వతంత్రించుకొన్నాను. ఎన్నో అద్భుతాలను చవిచూచాను. ప్రభువు మహాకృపయే.

**నేటి నా సేవా వివరాలు :-**

నా కుమార్తెకు దైవజనుని కుమారునితో క్రైస్తవ వివాహము జరిపించాము. మంచి సాక్షి జీవితము జీవిస్తూ దేవని మహిమపర్చుట నాకానందము కల్గిస్తుంది.

పెద్ద కుమారుడు మరణము నుండి తప్పించబడి నేడు ఎకౌంటెంట్‌గా లండనులో భార్యతో యిద్దరు కుమార్తెలతో నివసిస్తున్నాడు. క్రైస్తవులుగా మాదిరి జీవితము జీవించుట

నేనాశించినట్లుగా ప్రభువు ప్రేమలో ఎదుగుట నేను కోరినదేనని దేవుని స్తుతిస్తున్నాను. చిన్న బాబు శ్రీదర్ కుంటివానిగా నుంచక మంచి యవ్వనునిగా విద్యావంతుడై. ఎమ్.బి.ఎ. పూర్తి చేసి నా సేవలో సంపూర్ణ సహకారిగా నున్నాడు. నా యింటిలో సహవాసాన్ని ఆరంభించాము. ఆరాధనలు జరిపిస్తూ వాక్యపరిచర్య జరిగిస్తూ అనేకులకు ఆత్మీయ సహాకారాన్ని అందిస్తూ క్రీస్తు పరిచర్య కొనసాగిస్తున్నాము. ఫోను ద్వారా సంప్రతింపులు, అవసరాల్లో ప్రార్థనా సహకారానందిస్తున్నాను. నా దృష్టిలో నామకార్థ క్రైస్తవులుగా ఎవరూ జీవించి కాలయాపన చేయరాదు సర్వశక్తిమంతుడగు సజీవ దేవుని అనుచరులైయుండాలి.

నా జీవితంలో మా అమ్మమ్మ కాళ్ళు స్వస్థతను, నా ముగ్గురి బిడ్డల జీవితాల్లో ఆయన స్వరం ద్వారా పాప స్వస్థత, దైవజనుని ప్రార్థన ద్వారా చనిపోయిన శ్రీకాంత్ బ్రతుకుట, కాళ్ళు సరిలేని శ్రీధర్ బాగవుట, నా భర్త రక్షణ, నా విశ్వాస జీవితం బలపడి సాక్షిగా నిలుచుట, క్రీస్తు స్వరం స్వయంగా వినుటను నమ్మలేరుగానీ నా స్వీయసాక్షంలో కని వినిన సంగతులకు ప్రత్యక్షసాక్షిగా, నిజమైన దేవుని గూర్చిన నిజాలు నిర్భయంగా నిలిచి చెప్పగలను.

కీర్తనలు 116:12,13.

“యెహోవా నాకు చేసిన ఉపకారములన్నింటికి నేనాయన కేమి చెల్లించుదును? రక్షణ పాత్రను చేతపుచ్చుకొని యెహోవా నామమున ప్రార్థన చేసెదను.”

ప్రియ చదువరీ, నీవు క్రీస్తును నమ్మిన విశ్వాసివేనా? క్రీస్తు ప్రేమ నీలో మండే అగ్నిలా దహిస్తుందా? మీరు క్రీస్తు స్వరము వినే ఆసక్తి కల్గియుండాలని నా ఆకాంక్ష దేవునికి సంపూర్ణ విధేయత కనపర్చుట కెల్లప్పుడూ సిద్ధపడాలి మన హృదయాలు దేవుని ఆలయాలు గనుక ఎల్లప్పుడూ పవిత్రత కాపాడుకుంటూ, ప్రధమస్థానంగా దేవుడే మీలో నివసించాలి. దేవుని ప్రేమించువారెన్నడూ ఎవరికీ భయపడనవసరము లేదు. మనకు మధ్యవర్తి ప్రభువే. మనకు దేవునికి ఎల్లప్పుడూ సన్నిహిత సంబంధము కల్గియుండాలి. క్రీస్తు సందేశాలను వాగ్దానాలను గుండెల్లో నిలుపుకోవాలి. ద్రాక్షవల్లి క్రీస్తుగా రెమ్మలుగా నిలిచి ఫలించాలి.

యోహాను 15:4,12.

“నాయందు నిలిచియుండుడి మీ యందు నేను నిలిచి యుందును. మీరు బహుగా ఫలించుటవలననే తండ్రి మహిమపర్చబడును. ఇందువలన మీరు నా శిష్యులగుదురు. మీరు ఒకరి నొకరు ప్రేమించుకొనవలెను” క్రీస్తు తెల్పిన సందేశం స్వచ్ఛంగా స్వీకరించి పాటించాలని నేను మీకు హెచ్చరించగలను. ప్రభువు కృప మనలో నిత్యము నిలిచియుండి నిత్యత్వంలో అందరము పాలుపొందాలని ఈ తరంలో ప్రతి వ్యక్తి క్రీస్తుకు నమ్మకమైన సాక్షులుగా జీవించాలని నా నిరంతర ప్రార్ధన. ఆమెన్.

“యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా విశ్వాసముతొ సాగెదము.

మనమందరము ఆయన సేవలో ఏకమై సదా సేవ చేసెదము.

యేసు ప్రభువు శీఘ్రముగా వచ్చును. అతి వేగముగా సేవచేసెదము.

ఆమెన్. హల్లెలూయ.

# లేమి నుండి కలిమినిచ్చి ఆత్మీయవరాలతో నింపారు

**ప్రవీణ్, శాలిని**

**హోషేయ 10:12** **"ఇదివరకెన్నడు దున్నని బీడు భూమి దున్నుడి."**



**బాల్యము :-**

యేసు ప్రభుని నామములో మీకు శుభములు. క్రీస్తు అత్యంత కృపతో ఎన్నికలేని నన్ను నేడు అద్భుత సేవ చేయు ధన్యత నిచ్చు సువార్తికునిగా మార్చారు. నా పేరు ప్రవీణ్ రత్నకుమార్. 1973 మే 15 వ తేదీ బెల్లంపల్లెలో అలెగ్జాండరు గారు లీ అలెగ్జాండరుగార్లకు జన్మించాను. మా నాన్నగారు సింగరేణి గనులలో ఉన్నత ఉద్యోగిగా పనిచేసేవారు. ఆఫీసరుగా నుండుటచే ఆర్థికముగా లోటులేనందున అల్లారుముద్దుగా ఏకైక కుమారునిగా అందమైన బాల్యమును గడిపాను. మా తాతగారు రెవరెండు జ్ఞానరత్నం గారు. సి.ఎస్.ఐ సంఘములో పాస్టరుగా పనిచేసేవారు. క్రైస్తవ కుటుంబములో పుట్టి పెరిగిననూ క్రైస్తవ విలువలకు చాలా దూరంగా ఉండేవాడిని. సండేస్కూలులో నేర్చుకోలేదు. క్రైస్తవుడయితే చాలు క్రీస్తు ఆయన పరలోకానికి వారసుడిని చేస్తాడనే వెఱ్ఱినమ్మకముండేది. నా తలంపులు సరియైనవేనని భ్రమపడేవాడిని నేను నా స్నేహితుల చెడు ప్రబావము వల్ల భయంకర వ్యసనాలకు గురయ్యాను. క్లబ్బులకు, ఆటపాటలకు వ్యర్థకాలయాపన చేయుటకు అలవాటుపడ్డాను. నా కొక సిస్టరు ఉంది. ఒకే కుమారుడిగా డబ్బులున్న తండ్రి గనుక నాకు తిరుగులేదనే భావనతో ఆ ప్రాంతంలోగల నక్సలైట్ల గ్యాంగుతో చేయికలిపాను. వారు కొట్టేవారు కొన్ని పోరాటాలలో నామంచి స్నేహితుడిని కత్తితో పొడిచారు. నాకు ప్రాణభీతి కల్గి యింటినుండి పారిపోయాను. గతంలో హైదరాబాదులో వెస్లీకాలేజిలో బి.ఎ పూర్తిచేసిన విద్యతో ఆగిపోయాను. నా తల్లిదండ్రులకు నా ఉనికి తెలియకుండా వీధులన్నీ తిరిగి వేసారిపోయాను. తప్పిపోయిన కుమారునివలె తినుటకు తిండిలేక, తలవాల్చుటకు స్థలంలేక చాలా యాతనలు పడ్డాను. లేమిలో బాధపడ్డాను రోజుకు రెండు అరటిపండ్లు తిని, పంపునీటితో జీవించాను. ఏ స్నేహితులూ ఆదరించలేదు. పలుకరించేనాధుడు లేడు. ఏకాకిగా గడిపాను. హైదరాబాద్ చార్‌మీనార్ దగ్గర సుదర్శన్ సినిమాహాలు సమీపంలో బస్సు స్టాండులలో నిద్రించేవాడిని. మూడుసార్లు ఆత్మహత్యా ప్రయత్నం చేసికున్నాను. మనస్సులో శాంతిలేదు. దైవధ్యానం లేదు.

**2. దైవవాక్యము విన్పించుట :-**

ఆ రోజుల్లో సికిందరాబాద్‌లో విశ్వవాణి వారి ఆద్వర్యములో ఉజ్జీవ సభలు జరుగుట గమనించాను. దైవజనులు బి.డి.వి.జోషిగారు, విజయకుమార్ గారు కాకినాడ నుండి విచ్చేసి సువార్త బోధించుట చూచాను. నా దృష్టంతా ఒక్క పూట కడుపునిండా అన్నం దొరికితే చాలనే ఆశతో ఎప్పుడు మీటింగు పూర్తి కాగలదు అందరికీ ఉచిత భోజనము లభించినప్పుడు తినగలధన్యత పొందగలననే పేరాశతో మూడు రోజులుగా ఆహారము లేనందున నీర్సంతో ఒక మూలగా కూర్చుని కనిపెట్టసాగాను. మైకునుండి వాక్యము విన్పిస్తుంది. నశించినదానిని వెదకి రక్షించుటకై క్రీస్తు ఈ లోకానికి వచ్చారు. నీ జీవితంలో పురుగులు తినివేసిన పంటను ఇచ్చి నిన్ను దీవించగలరు. భయపడకు నిన్ను పేరుపెట్టి పిలిచాను. భూదిగంతాలలో సాక్షివై జీవించుటకు నిన్ను నీవు క్రీస్తు చెంతకురా. సిలువలో నీ కొరకు బలి అయి రక్తధారలు కార్చిన ఊటలో మునిగి రక్షణ స్వీకరించు. ఎన్నోసార్లు క్రైస్తవ బోధలలో సారాంశము యీ రీతిగా నున్నను నా చెవులకు దైవవాక్యము శక్తి బలంగా తాకింది. పరిశుద్ధాత్మ అనుగ్రహంలేనిదే ఎవరూ రక్షణను స్వీకరించలేరు. అది ఉచిత మహాభాగ్యమే. నా పాతరోత జీవితం నా ముందు నిలిచినన్ను తీవ్ర పశ్చాత్తాపంలో ప్రభువు పాదాల చెంత దుఃఖంతో వేదనలో నాకు జ్ఞాపకములోనున్న పాపాలన్నీ క్షమించమని ఒప్పుకున్నాను. సరిగ్గ 1993వ సంవత్సరం జనవరి 23వ తేదీ రాత్రి 9:15 సమయంలో దీనంగా ప్రార్థించాను. “నా దేవా, నన్ను యీ మురికి కూపంనుండి లేవనెత్తి నీ రక్షణతో నన్ను ఆదరించినచో నేను నీ సేవచేస్తాను. నీ కొరకై జీవిస్తాను. నీ కొరకై మరణిస్తాను.” నా పాపాలు బట్టబయలు చేసిన వెంటనే నా ప్రార్థన ప్రభువు స్వీకరించి రక్షణ భాగ్యాన్ని ప్రసాదించారు. కడుపునిండా భోజనము తిన్నాను. ఆ తర్వాత క్రైస్తవ సహవాసాన్ని వెదకి కనుగొని బైబీలు సంపాదించి చదువుకుంటూ ప్రార్థించుట ద్వారా సహవాసంద్వారా క్రీస్తు ప్రేమలో సాగిపోవు రోజుల్లో, సరిగ్గ రక్షణపొందిన రెండు రోజుల్లో ఒక హోటల్లో పనికి కుదిరాను. ఆ తర్వాత దక్కన్ కాంటినెంటల్ హోటల్లో స్టోరు సంరక్షణ అధిపతిగా ఉద్యోగము దొరికింది. ఆ రోజుల్లో నా ఆత్మీయతల్లి రత్నమాణిక్యమ్మ గారు నన్ను కూకట్‌పల్లి సహవాసానికి పరిచయము చేసారు. లార్డ్స్ గ్రేస్ చర్చిలో సభ్యుడనయ్యాను. ఆరంభములో సరిగ్గా ముచ్చటగా ముగ్గురున్న సభ్యులతో సహవాసం ఆరంభయయింది. గతంలో లడ్కికపూర్‌లో హోటల్‌లో ప్లేట్లు కడిగిన హీన స్థితినుండి దైవసేవ, ఆరాధనలో సంతోష జీవితానికి నన్ను

హైదరాబాదులో నిలబెట్టిన కృపకు కృతజ్ఞత చెల్లించాను. కూకట్‌పల్లి సహవాసంలో రమాదేవి అనే నర్స్ పని చేయు యువతితో పరిచయము ఆరంభమయింది. ఆత్మీయ తల్లి సహకారంతో రమాదేవి శాలినిగా పేరు మార్చబడి మేము బాప్తీస్మ అనుభవం, సహవాసం వల్ల సేవా భారము కల్గినందున వివాహము చేసికున్నాము.

**3. వివాహ జీవితము సేవ :-**

శాలినితో నా వివాహము క్రైస్తవ సహవాసుల సహకారంతో 1995లో వివాహము జరిగింది. బెల్లం పల్లి రైల్వే ఆస్పత్రిలో నర్సుగా పనికి చేరింది. మేము మా స్వంత పరిచర్య క్రీస్తుకోసం చేయదలిచి మంచి పేరు కొరకు ప్రార్థించగా మా ఆత్మీయ తల్లిగార్కి మాకు కూడా ఒకే ప్రేరేపణ కల్గగా "కల్వరి మినిస్ట్రీస్ అని పేరు పెట్టి సువార్త చెప్పుట కారంభించాము. ఆర్థిక సహాయము లేనందున నేను వ్యాపారము చేస్తూ, నా భార్య నర్స్‌గా చేస్తూ సేవ ఆరంభించాము. దేవుని చిత్తములో ఆయన సంకల్పము చొప్పున కనిపెట్టుట తెలియక స్వంత ఆలోచనలతోనున్నందున అనేక ఆర్థిక యిబ్బందులను ఎదుర్కొన్నాము.

**సంపూర్ణ సేవకై నిర్ణయము :-**

యిర్మీయా 33:3 "నాకు మొఱ్ఱపెట్టుము. నేను నీకు ఉత్తర మిచ్చెదను. నీవు గ్రహింపలేని గొప్ప సంగతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును"

నేను శ్రమించి చేసిన వ్యాపారము ద్వారా ఒక ఆటో, జీపు సంపాదించాము. ట్రేవెల్ బిజినెస్ ద్వారా చాలా అప్పుల పాలయ్యాము 4.5 లక్షల అప్పు చెల్లించవలసిన భారం కల్గింది. ఒకేరోజు ఆటో, జీప్, కార్ ప్రమాదంలో ఒక కుర్రవాడు మరణించాడు. ఆత్మ హత్య తప్పదని గ్రహించాను. నిరాశ ఆవరించింది. వాహనాలన్నీ అమ్మేసాము ఆ రోజుల్లో దేవుని వాక్యం మరలా సూటిగా మాతో మాట్లాడింది.

లూకా 13:34. "యెరూషలేమా, యెరుషలేమా, కోడి తన రెక్కలక్రింద ఏలాగు చేర్చుకొనవలెననియుంటిని గాని మీ రొల్లక పోతిరి. ఇదిగో మీ యిల్లు మీకు పాడుగా విడువబడుచున్నది. "ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడుగాకని మీరు చెప్పువరకు మీరు నన్ను చూడరని మీతో చెప్పుచున్నాననెను." నేను నా భార్య తిరిగి ప్రభువు పాదాలచెంత చేరి స్తుతించబడుక్రీస్తు పాదసేవకై సంపూర్ణంగా ఏ వ్యాపారం లేక విశ్వాసంలో సువార్త పరిచర్యకు మా జీవితాలను అంకితం చేసాము అది డిసెంబరు

1999వ సంవత్సరము 9వ రోజు. మా ఆంటీ మంచి విశ్వాసి ఆర్థికంగా సహాయపడగా శ్రీలతా సుందరంగారి ఆధ్వర్యంతో మంచి ఆలయాన్ని ప్రభువిచ్చారు. నాకయితే ఏ వేదాంత విద్యా జ్ఞానము లేదు. ప్రభువే తన పరిశుద్ధాత్మ సహాయంతో బైబిలులో మర్మాలను బోధించగా వాక్య పరిచర్యలో అనుభవాన్ని పొందుకున్నాను. ఒక భక్తిగల అంకుల్ ఆర్థిక సహాయంతో అప్పులన్నీ తీర్చుకున్నాము.

నా పరిచర్యలో దేవుడు ఎన్నో తలాంతులను ఉచితముగా అందించారు. నా భార్య భక్తిగల సహకారంతో గొప్ప సేవ కొనసాగిస్తున్నాము మా వ్యక్తిగత అనుభవంలో పరిశుద్ధాత్ముడే ఒక వ్యక్తి ఉనికివలె నడిపిస్తూ, ఆదరిస్తున్నారు. నేను నా భార్యతోపాటు మూడవవ్యక్తిగా యేసు మాతోనే ఉంటారు. నాకు ప్రభువందించిన తొమ్మిది వరాలు స్పష్టంగా ఆయాసమయాల్లో వినియోగించే ధన్యతలభించింది.

1కొరింథి 12:8

"ఒకనికి ఆత్మమూలముగా బుద్ధి వాక్యమును, విశ్వాసమును, స్వస్థపర్చువరమును, విశ్వాసమును, అద్భుతకర్యాములు చేయుశక్తియు, ప్రవచనవరమును, ఆత్మల వివేచనమును నానావిధ భాషలును, భాషల అర్ధము చెప్పు శక్తియు అనుగ్రహింపబడియున్నవి. వీటన్నింటిని ఆ ఆత్మ ఒక్కడే తన చిత్తము చొప్పున ప్రతివానికి ప్రత్యేకముగా పంచియిచ్చుచు కార్యసిద్ధి కలుగజేయుచున్నాడు." నా ఆత్మీయ వరాలతో పరిచర్య నేను దేవునికే నా జీవితంలో ప్రప్రథమస్థానాన్ని యిస్తాను. నా భార్య కూడా దేవునిని మొదటిగా ప్రేమిస్తూ రెండవ స్థానంలో నన్ను ప్రేమిస్తుంది. మా యిద్దరిలో ప్రభువే మొదటి ప్రేమగా నిలిచారు. మేము ఆర్థికంగా విడుదల పొందాక మా సేవను ఎక్కువ ఆరంభించాలోనని ప్రార్థించాము. స్పష్టంగా మేము అవమానింపబడిన స్థానంలోనేనని వాక్యం ద్వారా స్థిరంగా తెలిసికున్నాము.

జఫన్యా 3:16-20. "భయపడకుము, ధైర్యముతెచ్చుకొనుము. యెహోవా మీ మద్యనున్నాడు. ఆయన శక్తిమంతుడు. ఆయన మిమ్మును రక్షించును. ఏ యే దేశములలో వారు అవమానము నొందిలిరో అక్కడనెల్ల నేను వారికి ఖ్యాతిని మంచిపేరును కలుగజేసెదను. ఆ కాలమున మీరు చూచుచుండగా నేను మిమ్మును చెరలో నుండి రప్పించి, మిమ్ములను సమకూర్చిన తరువాత మిమ్మును నడిపింతును. నిజముగా భూమిమీద నున్న జనులందరి దృష్టికి నేను ఖ్యాతిని మంచి పేరును తెప్పింతును. ఇదే యెహోవా వాక్కు" రెండవతలంపుగా క్రీస్తు అనుచరుడైన పేతురు రాత్రంతా వలవేసిన

చేపలు దొరకనప్పుడు అదే చోట దేవుని మాట చొప్పున వేసిన వలలో విస్తారమైన చేపలు పొందు అనుభవం ద్వారా మేము బెల్లం పల్లెలో సేవను ఆరంభించి కొనసాగించాము.

**4. సేవ కొసాగుట :-**

ప్రప్రథమంగా మేమున్న వీధిలోలోనే రోడ్డు ప్రక్కగా నిలిచి పాటలు పాడి ఆరాధించుట ప్రక్క వారు గమనించి, వీరంత క్రీస్తు పట్ల పిచ్చివారా? ఉద్రేకంలో వారేమి చేస్తున్నారో వారికి తెలియుట లేదా అని హేళన చేసేవారు. సమీపంగా చిన్న పిల్లలు క్రికెట్ ఆడుతూ వుండగా వారిని పిలిచి ప్రార్థించి సువార్త తెలిపేవారము. ఒక్కొక్కసారి 16గంటలు ఉపవాసప్రార్థన జరిపేవారము. నా భార్య నేను కన్నీటితో ప్రార్థించేవారము. నా భార్య ఉద్యోగము వదలకముందు పనినుండి రాగానే సేవలో ఉ ండేది. దేవుడా స్థలాన్ని బేతస్థకోనేరుగా మార్చి స్వస్థతలు యిస్తానని, ఘనంగా సేవ దీవిస్తానని వాగ్దానమిచ్చారు. మా జీవితాల్లో యేసును ఎక్కువ ప్రేమించుట, సేవకులను ఎక్కువ ప్రేమించి అవసరాలలో సహాయపడుటలో ఆనందించేవారు. ప్రత్యేక చర్చి నిర్మాణంలో మా ఆంటీసహకరించారు. ఒక సేవకునికి కారు ప్రమాదంలో కాలు కోల్పోయిందని తెలిసికున్నాము. ఆయన దగ్గర ఏమీ డబ్బులేదు. నా భార్య తన మంగళసూత్రాలమ్మగా 4వేలు వారికిచ్చాము అనుకోనిరీతిగా 6 నెలలలో 4లక్షల స్థలములో 9లక్షలు ఖరీదుగల చర్చి నిర్మించుటలో మా ఆంటీ సహయపడ్డారు.

అద్భుతంగా సహాయములభించింది. దేవుని స్తుతించి ఘనపర్చాము. ఆ రోజుల్లో మేము ఒక్క పూట భోజనము చేస్తూ వస్తూ పోతూ వున్న సేవకులకు మా భోజనమిచ్చేసేవారము. దేవుడు మా దాతృత్వాన్ని పరీక్షించేవారు. ఈ రీతిగా 8నెలలు కొనసాగాయి. నేడు కొన్ని వందలమందికి భోజనము పెట్టు సమర్థత దేవుడు మాకిచ్చారు. లక్షలు ఖర్చుపెట్టినను ఒక్క ఆత్మను స్వయంగా రక్షించుట మనవశంలో లేదు. నా వలె భోజనము కొరకు ప్రార్థనలకు వచ్చు వారు రక్షణ అందుకోగలరని మా ఆకాంక్ష మాతోడుగా 30లేదా 40మంది రోజూ భోజనము చేయుటకు సరిపడు సమృద్ధితో సేవకొన సాగిస్తున్నాము.

**5. స్వస్థతానుభవాలు :-**

మార్కు 16:16 "నమ్మిన వారియెడల ఈ సూచన క్రియలు కనబడును. ఏవనగా

నానామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు. క్రొత్తభాషలు మాటలాడుదురు. పాములను ఎత్తిపట్టుకొందరు. మరణకరమైనదేది త్రాగినను అది వారికి హాని చేయదు. రోగులమీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను" మేము మా సేవలో అన్ని రాష్ట్రాలలో ఉజ్జీవసభలను నిర్వహించదలచాము నేటికి 8 రాష్ట్రాలు పూర్తి చేయగల్గాము సువార్త బోధించుటతోపాటు స్వస్థతా ప్రార్థనలు చేయుట ద్వారా రోగములనుండి విడుదలపొందుట మాత్రమేకాక మాంత్రిక శక్తులచే పీడింపబడిన వారిలో అనేక బాధలు బయప బాగుపడుచున్నాయి. గర్భఫలము పొందేవారు. కొందరు, పోగొట్టుకొన్నవారు, ఆత్మహత్యభావంతో కృంగినవారు, హెచ్.ఐ.వి వ్యాధిగ్రస్తులు, కిడ్నీలు పాడయినవారు, వంశపారంపర్యంగా శాపముల ద్వారా డయబిటీస్‌రోగాలు యివన్నీ విడుదల పొందుట వారి సాక్షాలు కొన్నిసార్లు శుభవార్త టీ.వి, ఆరాధన టీ.విలలో చూపుచున్నాము యివన్నీ దేవుని మహిమార్థము జరుగుచున్నాయి.

కొన్నిసార్లు ఉపవాస ప్రార్థనలలో మాంత్రికశక్తులతో యుద్ధము చేసేవారము. ప్రార్థన ద్వారా బంధించగా దూరప్రాంతాలలో దాని ప్రభావము కన్పించేది. చేతబడివస్తువులు బ్రద్దలయి, వారి తంత్రాలన్నీ విఫలమయినట్లు మాంత్రికులే సాక్ష్యమిచ్చుట విశేషము. మేము చేయు క్రియలన్ని వాక్యాధారముగా నుండుటకు దేవుడే సహాయపడుచున్నారు.

ఎఫెసీ 6:12 వాక్యాధారంగా మనము పోరాడునది ఆకాశమండలములో దురాత్మల సమూహములని మాకు తెలుసు. సిరాజ్ అనే పేరుగల మాంత్రికుడు లాల్ బజార్ నుండి బెల్లంపల్లి ప్రయాణించి మా వద్దకు వచ్చి తన అనుభవాల్ని తెల్పాడు. చేతబడిద్వారా కొన్ని వందల ప్రాణాలు తీసానన్నాడు. అతనికి సువార్త చెప్పాము. ప్రభువును రక్షకునిగా స్వీకరించాడు. వీరి జీవితాలన్నీ క్రీస్తును మహిమపర్చుటలో దేవుని ఘనపర్చి ఆనందిస్తున్నాము. ఒక స్త్రీ ప్రార్థనలో పడిపోయి, ఆమెలో దురాత్మ మాట్లాడసాగింది. ఆమె చాలా మెరటు స్త్రీ. చదవురాదు. ఇంగ్లీషులో మాట్లాడింది." నేను ఒక డాక్టరును హెచ్.ఐ.వి వ్యాధితో చనిపోయాను. నేనొక రోగిలో ప్రవేశించాను. నార్మల్ రిపోర్టురాకుండా అడ్డుపడుచున్నాను మీ ప్రార్థనా శక్తికి తట్టుకోలేక దొరికిపోయానని చెప్పింది. ఈ రీతిగా 12 మంది ఆ రోగంతో ప్రార్థన చేయించుకోగా గుంటూరు పట్టణంలో ఎనిమిదిమంది పూర్తిగా స్వస్థత పొందారు. వారంతా వాలంటీర్లుగా ప్రార్థనా కూటాలలో సహకరించారు.

ఒక దుష్టాత్మ ఒక స్త్రీనుండి మాట్లాడుచూ, వంశోధారకుడు పుట్టకుండా గర్భం తీసివేస్తున్నాను. యీ రీతిగా ఏడు గర్భస్రావాలు చేసాను. ఊపిరితిత్తులు పనిచేయనీయక ఉన్న ఒక వ్యక్తి, డాక్టర్లు చనిపోతాడని ఎంచగా మా ప్రార్ధనా మందిరానికి తెచ్చారు రాత్రి ప్రార్థన చేసాము. ప్రభువు స్వస్థతనిచ్చారు. అపోలో ఆస్పత్రిలో నిమ్స్‌లో రిపోర్టులు చూడగా ఏవ్యాధిలక్షణాలు కన్పించలేదు. వారి సాక్ష్యాలు ప్రజలముందు చెప్పించి దేవుని మహిమపర్చాము. క్రీస్తు సజీవంగా ఉన్న రోజుల్లో జరిగిన అద్భుతాలు నమ్మినవారియెడల జరుగునన్న వాగ్ధానము నెరవేర్పును నేడు చూస్తున్నాము.

అనేక హిందువుల మధ్య అద్భుతస్వస్థతల ద్వారా రక్షణానుభవం పొంది క్రీస్తును వెంబడించుట ద్వారా దేవునికి మహిమ కల్గుతుంది. కిడ్నీలు బాగయిన తర్వాత క్రొత్త కిడ్నీలు పొందిన రిపోర్టు శుభవార్తల్లో చెప్పించాము. మేము దేవుని చేతిలో కేవలము పనిముట్టుగా వాడబడుచున్నాము. క్రీస్తులో సమస్తమూ సాధ్యము. మోషే, ఏలియా, అపోస్తులుల కాలములో జరిగిన అద్బుతములు నేడు జరుగుట దేవుని వాగ్ధానము నెరవేర్పు మాత్రమె.

యోహాను 14:12. “నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచువాడును చేయును వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మత్తయిసువార్త 4 అధ్యాయములో అద్భుతాలు చేయగా 5వ అధ్యాయములో కొండపై ప్రసంగం చేసారు. సూచకక్రియలు ద్వారా కొందరు క్రీస్తును వెంబడించుట గమనిస్తాము. మా పరిచర్యలో అదేరీతిగా అద్భుతస్వస్థతలు చూచిసువార్త ద్వారా స్థిరపరచబడుచూ, విరామములేకుండా ఆత్మల పంటను కోయుట దేవుని కృప చాలామంది మమ్ములను మా పరిచర్యలో మనుష్యులు క్రిందపడిపోవుట ఎందుకని? అని ప్రశ్నించుట సామాన్యంగా ఎదుర్కొను చున్నాము. దానియేలు, యోహాను భక్తుల జీవితాల్లో దేవుని సన్నిధి బలంగా తాకినప్పుడు ఆశక్తి నిలువలేకపడిపోవుట గమనిస్తాము. దానినే పరిశుద్ధాత్మ ప్రభావమంటాము. (Holy Spirit touch)

దేవుని శక్తి వారిలో ప్రవేశిస్తుంది. అది అద్వితీయ శక్తి. హిందువులు కూడా వారి సంపూర్ణ సమర్పణను బట్టి తాకబడలేరు. యోహాను తండ్రి నోరు పడిపోవుట సౌలు పౌలుగా మారినప్పుడు కండ్లు మూతపడిపోవుట యివన్నీ ఆత్మతాకిడివల్ల ఫలితాలేనని గుర్తిస్తాము. నేడు కంప్యూటరు యుగంలో డబ్బు సంపాదన ప్రాధాన్యతగా నుండి టీ.వీ ప్రభావంవల్ల దేవునితో ఎక్కువ సన్నిహితంగా గడుపలేని వారిగా ప్రజలు

లోకతాపత్రయాలతో ప్రభావితమగుట చూడగల్గుచున్నాము. దేవుడు శక్తిమంతుడు, ప్రేమామయుడు ఆయన చిత్తంలో జీవించినవారి జీవితాలు పూర్ణశాంతితో పరమానందంతో ప్రభావితులుకాగలరు.

**పేర్లుపెట్టి పిలిచి దేవుని చిత్తం తెలుపుట**

ప్రభువు స్పష్టంగా మాకు పేర్లు తెల్పుటవల్లనే చెప్పగలము. తణుకు నుండి ఒక యువతి అనురాధ మరొక అమ్మాయి శారోను, అనురాధ నిన్ను సేవలో వాడుకొనబోవుచున్నారని తెల్పాము. నా పేరు పిలిస్తే బాగుండునని ప్రార్థించగా రికార్డు ఫిబ్రవరి 17న జరిగింది. ప్రోగ్రాము ఎప్రిల్ నెలలో వచ్చింది. అనురాధ దేవుని ఘనపర్చింది. మరొక సందర్భంలో ఒక స్త్రీని పేరు పెట్టి పిలిచి “అమ్మా, నీ భర్త ద్వారా చాలాశ్రమలు పడుచున్నావు. నీకు విడుదల వస్తుంది అని తెల్పారు. ఎవరికైనా రెండు పేర్లు కల్గి ఉన్న వారుండవచ్చునని మేడపై గొడ్డలిదెబ్బగుర్తులున్నాయని తెల్పారు. ఆమె స్టేజీమీద ఆ గుర్తులు బహిరంగంగా తెల్పి దేవుని వాగ్దానం పట్ల స్తుతి చెల్లించింది.

మరొక స్త్రీ జ్యోతి అనే సేవకురాలి పేరు ఏడుసార్లు తెల్పారు. లోబడలేదు. ఆ రాత్రి ఆమె అనుకోనిరీతిగా పాముకాటుతో మరణించింది. భయంతో ఆ ప్రాంతంవారు ప్రభువును విశ్వసించారు. యీరీతిగా అద్భుతంగా స్పష్టమైన శుభకరమైన ఆనవవాళు ్ళ ద్వారా దేవుడు మహిమ పొందుచున్నారు. ఎన్నికలేని మమ్ములను ఆయన సేవలో వాడుకొనుట ప్రభువు కృప అందరమూ ప్రియ సాక్షులై సాగిపోవలయునని మా ప్రార్థన. దేవునికే మహిమ ఆమేన్.

# క్రీస్తు నన్ను దర్శించి రక్షించారు

**జయసుధ**



**యోహాను 14:6. యేసు -నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు.**

**పరిచయము :**

నేను సినీరంగంలో మంచిపేరున్న వ్యక్తిగా ఉండి ఎందుకు క్రైస్తవురాలిగా మారానో మీకు సాక్ష్యమిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది. యీ అవకాశమిచ్చిన యేసుకు వందనాలు.

నా బాల్యం నాకు చాలా జ్ఞాపకము ఎల్ కెజీ, యుకె.జీ చదివేరోజుల్లో క్రైస్తవ సంస్థలో సిస్టర్లు (నన్స్) ఉండేవారు సిలువపై వ్రేలాడే క్రీస్తును చూచేదాన్ని చాపెల్‌లో ఫాదరు ప్రార్థనలు చెప్పించేవారు. "ఎందుకిలా అసహాయంగా సిలువలో ఉన్నారు? పాపం కదా! అని ఆలోచించేదాన్ని, ఆ తరువాత విద్యాభ్యాసమంతా హిందూ స్కూళ్ళలో చదువుటవల్ల క్రీస్తుతో పరిచయంలేదు. ఎందుకో యేసు అంటే చాలా యిష్టత ఉండేది. ఆ తర్వాత చిన్న వయస్సులో సినిమా ప్రపంచంలోకి వచ్చేసాను. నాకు ఉబ్బసం వ్యాధి ఆస్మా ఉండేది. అది వచ్చినప్పుడు చాలా బాధపడేదాన్ని. సినిమా షూటింగులకు వెళ్ళుటకు శ్రమపడేదాన్ని మా నాన్నగార్కి నా సినిమా ప్రవేశం యిష్టత లేదు. అమ్మ, అమ్మమ్మ నాకు ప్రోత్సాహం యిచ్చేవారు. మా ఆంటీ కృష్ణగారి భార్య విజయనిర్మల గారితో నా తొమ్మిదవ ఏటనుండి సినిమా ప్రపంచాన్ని గమనిస్తూ 12వ సంవత్సరంలో ప్రప్రథమంగా ప్రవేశించాను. జగపతిబాబు నాన్నగారి వద్ద సినిమాలో చేస్తున్నప్పుడు నా అనారోగ్యానికి జవాబుగా నాగపట్నంలో ప్రార్థనలకు వెళ్ళమని సలహా ఇచ్చారు. మా యింట్లో బ్రహ్మ సమాజ నమ్మకాలుండేవి, పెద్దగా పూజలు జరిగేవి కాదు గాని దేవాలయాలను దర్శించేవారము క్రైస్తవులంటే మా నాన్న గారికెందుకో యిష్టత లేదు. ప్రార్థన ఏ రీతిగా చేయాలో తెలియదు. నాగపట్నం క్రైస్తవదేవాలయము దర్శించాము. చర్చిలో మోకరించి నేను నా వ్యాధినుండి బాగయితే మరలా వస్తానని చెప్పాను. ఏమి అడిగావమ్మా అని నాన్న అడిగారు. ప్రతి ఏడాది వస్తానన్నాను అని చెప్పాను. నాకు జబ్బురాలేదని గ్రహించి అది దేవుని వల్లనే జరిగిందని తెలిసికొని

ప్రతి సంవత్సరము వెళ్ళేదానిని. ఆ తర్వాత హైదరాబాదులో స్థిరపడ్డాను. ఆ తర్వాత ఎవరిద్వారానో బైబిలు సంపాదించుకొని చదువుట కారంభించాను.

**2. అద్భుత దర్శనము :-**

అది 1985వ సంవత్సరము మే 4వ తేదీ. నా భర్తగారితో బాంకాక్‌లో బీచ్‌లో యిద్దరే ప్రయాణించగల స్కూటరువంటి వాహనంలో చాలా స్పీడుగా ప్రయాణించే అవకాశం కల్గింది. నీటిలో ప్రయాణం చాలా ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. నాకు ఈతరాదు. ఈత రాదని నా భర్తకు గుర్తులేదు. ఒక్క లైఫ్ జాకెట్టు మాత్రమే నా భర్త ధరించగా నేను వెనుక కూర్చొని గట్టిగా పట్టుకున్నాను. చాలా భయంగానే ఉంది. అప్పటివరకు విన్పించిన చప్పుళ్ళు ఆగిపోయాయి. సరిగ్గ వింతైన చప్పుడు విన్పించింది. ఎక్కడ చూచిననూ నీళ్ళే. మనుష్యుల అలికిడిలేదు. అనుకోనిరీతిగా రెండు చేతులు వదిలివేసాను. క్షణంలో పడిపోయాను మా వారికర్థయింది ఏదో అయిపోతుందని మాత్రం నాకర్థమయింది. అందరి దేవుళ్ళపేర్లు చెప్పుట అలవాటే నా భర్త బొంబాయికి చెందిన వాడగుటచే సాయిబాబా పేరు నచ్చేది. ఎందుకో నాకు ఆపత్కాలములో నాకు ఎవరిపేరూ నా నోటికి రాలేదు గానీ, క్రైస్తవులు నమ్ముచున్న యేసుక్రీస్తు పేరు నా పెదాలు ఉచ్చరించుట సంభవించింది. గట్టిగా యేసుక్రీస్తు నామాన్ని ఉచ్చరిస్తూ అంటే అరుస్తూ నీళ్ళలో ఉండిపోయాను. నీళ్ళుత్రాగరాదని అర్థమయింది. నీకు ఈతరాకపోయినా ఈత కొట్టాలని తీవ్రప్రయత్నం చేయసాగాను. నీళ్ళు క్రింద మట్టి కన్పిస్తున్నాయి నా కాళ్ళు తాకలేదు. యిప్పటికీ ఆక్షణాలను మర్చిపోలేను. కాలం, మధ్యాహ్నం 1:30 అవుతుందని అర్థమయింది. సూర్యకిరణాలు సూటిగా నాపై పడుతున్నాయి.

యేసు ప్రభువని ఆకారము సూటిగా నీళ్ళలో కలిసిపోయి నీళ్ళలో కదులుచూ ఒంకెల జుట్టులాగా తలనుండి తలనుండి భుజాలమీదిగా నీటిలో జుట్టుకొనలు నీళ్ళలో తడిచిఊగుతూ సూర్యుని చూచిన ప్రకాశవంత ఊగుతూ ఆకారంగా యేసుక్రీస్తుని గుర్తించాను. ఆదివ్య దర్శనము తర్వాత నేను రక్షించబడినట్లు గుర్తించాను. దీనికి ముందు అసహనం కల్గించిన గాలి, వింత శబ్దాలు ఆ తర్వాత ఆ యేసుక్రీస్తు దివ్య ప్రసన్నత గల దర్శనంలో చాలా పెద్ద కళ్ళతో కన్పించిన యేసు సాధారణంగా

క్యాలెండర్లలో గానీ, కేరళా చర్చి ప్రాంతాలలో నేను చూచిన కండ్లకన్నా చాలా శక్తివంతంగా కన్పించాయి ఆయన కళ్ళల్లో కళ్ళు పెట్టి చూస్తూ పైకివచ్చేసాను యీ అనుభవమంతా ఒకటిన్నర నిమిషాలలో జరిగిపోయింది. అంతలో నా భర్త వాహనం త్రిప్పుకొని నేను ఎక్కుటకు ప్రయత్నించు సమయంలో నేను నిటారుగా, నీటిలో నిలబడ్డాను. యిది ఎలా సాద్యము? నా కాళ్ళు కొట్టుకొనుటలేదు. అద్భుతంగా పైకి చేరాను. నా భర్త కూడా వచ్చి నిల్చారు ఈ విదంగా 5నిమిషాలు సమయంలో జరిగింది. నేను పైకి చేరుసమయమంతా యేసు యేసు యేసు (Jesus, Jesus, Jesus) అంటూ ఉచ్చరించుట మానలేదు. నాతోపాటు వచ్చిన నా బంధువులు నిలిచి వున్నారు. నేను షాక్‌లోనే ఉన్నాను. యిది నిజమా? కలా? ఎలా జరిగింది? నా భర్తకు చెప్పిన వివరాలు నమ్ముటకష్టమయింది. "ఎందుకెలా అందరికీ యేసు క్రీస్తు కన్పించాడని చెప్తున్నావెందుకు? అసలు క్రీస్తు ఎలా ఉంటారో ఎవరికైనా తెలుసా? ఎవరికీ నిజంగా కన్పించడు" సరే ఒక రోజు ఒంటరిగా నిరాశతో ఆలోచిస్తూ బాల్కానీ చేరాను. నేను ఊహల్లో ఉన్నానంటున్నారు. నీవే మరొక సారి కన్పించు. యిప్పుడే ప్రత్యక్షము కావాలి. అరగంట కనిపెట్టాను. ఏమీ కన్పించని నిరాశతో నా భర్త నిజమే చెప్పారా? అని ఆలోచించసాగాను. అంతలో నాలో ఆంతర్యాణి బోధించినట్లు "నా అసలు రూపము ఎవరికీ తెలియదు నీకు తెలిసిన రూపంలో నుండుటనుబట్టి నన్ను గుర్తించావు." ఈ మాటలు ఎవరో చెప్పినట్లుగా అర్ధమయింది. ఆయన రూపముకాదుగానీ ఆయన ప్రేమ ఎన్నడునూ మారనిది. జీవితాలను మార్చేదని నేను తెలిసికోగల్గాను. నేను సమర్పణతో ప్రార్థించుకొన్నాను 'ప్రభువా, నీ సన్నిధికి రావాలని ఉందిగాని కొన్ని బాద్యతలున్నాయి" దేవుని వాక్యం చదవుకుంటూ ప్రార్థిస్తూ నా జీవితాన్ని కొనసాగించాను.

**వ్యాపారంలో నష్టాలు, సేవచేయుట**

మా కుటుంబము వ్యాపారములో చాలా నష్టాలనెదుర్కున్నాము. డబ్బులు లేక నా భర్త చాలా కలవరంలో ఉండేవారు. నేను సినిమా షూటింగు సమయాల్లో సమస్యల భారంగూర్చి మరిచిపోయే దాన్ని. ఆ రోజుల్లో 48 గంటలలో నేను క్రీస్తులో మతం స్వీకరించి క్రైస్తవురాల్ని కావాలన్న ఆశతో దగ్గరలోనున్న సెయింట్ థామస్ చర్చికి వెళ్ళి ఫాదరుగారిని సంప్రతించాను నాకు స్వయంగా నిర్ణయాలు తీసుకొనే ధైర్యముంది.

అమ్మా, నీవు ఆవేశంలో నిర్ణయం తీసుకుంటున్నావా? యింట్లో చెప్పావా? సరే, మరొక మూడునెలలు కనిపెడ్తాను. నీ నిర్ణయంలో మార్పులేనిచో నేను బాప్తీస్మమిస్తానని ప్రార్థన గూర్చిన పుస్తకాలిచ్చారు. నేను గతంలో భక్తితో అన్ని దేవతలకు ఒకటిన్నర గంట పూజలు చేసేదాన్ని. నా భర్త నా పూజగది ఎ.సి చేయించారు. నా భర్త నా నిర్ణయం గమనించి క్రీస్తు అవసరమా? మతం మారాలా? అన్నారు. మా అమ్మగారు మాత్రము "అమ్మా, యేసు నీ కోసము కనిపెడుతున్నారేమో నీకు సమయము వచ్చింది" అన్నారు. నేను క్రమంగా ఆలయానికి వెళ్ళాను. అది లెంటు రోజులు చాలా నిష్టతో ప్రార్థించేదాన్ని, మట్టి వున్నను మోకాళ్ళమీద నిలిచి ప్రార్థించేదాన్ని. మార్చి 24 బాప్తిస్మము తీసుకోగా ఎప్రిల్ మొదటి తారీఖున మొదటి సారిగా ప్రభురాత్రి భోజనక్రమంలో పాల్గొన్నాను. రొట్టెను తీసికొనుటలో పరమానందం అనుభవించాను. చాలా కాలంగా ఆశించిన వింత అనుభవం పొందాను.

**సేవచేయుట క్రీస్తు నేర్పించారు**

నేను క్రైస్తవురాలిగా మారిన తర్వాత మొదటి పుట్టినరోజు డిసెంబరు 17వ తేదీ ధర్మకార్యముగా పేదవారికి సహాయము చేయదలచాను. ప్రప్రధమంగా నాకు పరిచయమైన 14 సంవత్సరాల పేద బాలుడు కేన్సరు వ్యాధిగ్రస్తుడు. ఏదో 5వేలు సహాయము చేయాలని తలస్తే అతని పూర్తిభారం లక్షలలో చేయవలసివచ్చింది. అది నా కుటుంబమునకు తెలియని రీతిలో సహాయపడుట చాలా క్లిష్టపరిస్థితి ఎదుర్కొన్నాను. నన్ను క్రీస్తు పేదలకు సహాయపడుటలో తగ్గింపును, శ్రమను నేర్పించుటకై ఎన్నో అనుభవాల గుండా తీసికొని వెళ్ళారు. చివరకు ఆ కుఱ్ఱవాడు చనిపోయినప్పుడు ఆస్పత్రి బిల్లు కట్టుటకు యితరుల సహాయము అర్థించుటకు దేవుడే సహకరించారు. యీ స్ఫూర్తి ద్వారా నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించు పద్దతులు నేర్పించుట వల్ల నేడు ఎమ్.ఎల్ .ఎగా సేవచేసే తరుణం దేవుడిచ్చారు.

**ప్రార్థనానుభవం :-**

దేవుని ద్వారా ఏదైనా సాధ్యమేనని తెలిసికోకల్గాను. ప్రార్థన ఎక్కువగా చేయాలి. రోజంతా దేవునితో మాట్లాడుతూనే ఉంటాను. ఏదైన క్లిష్ట సమస్యల్లో మోకరించి ప్రార్థించి

గెలిచాను. నా గెలుపుకు ఎందరో కారకులున్నారు. ప్రార్థన ద్వారా సక్సెస్ తప్పదు. నాలుగైదు గంటలు ప్రార్థించగా అది న్యాయమైన కారణమైతే దేవుడు తప్పక జవాబిస్తారని నా నమ్మకము. కేవలము వాక్యాలు వల్లిస్తే దేవునికి దగ్గర కాలేము.

ప్రచారమే క్రియాత్మకం కావాలి

క్రియలే ప్రచారం చేయాలి

మన ప్రార్థనలు విశ్వాసంతో ఉండాలి. స్వార్థం ఉండరాదు. అన్ని ప్రార్థనలకు జవాబు రాకపోవచ్చు. సర్దుకుపోవాలి. నా శక్తితో ఏదీ చేయలేను నీవే సమస్తము చూచుకోవాలని దేవునికి అప్పగించుకోవాలి. దేవుని శక్తిపై నమ్మకము లేదనికాదు. శక్తిమాత్రం లేదని భావం. కొన్నిసార్లు క్రీస్తే నాతో మాట్లాడిస్తారు నేను మాట్లాడేది కొన్ని సార్లుమార్చేస్తారు.


నా క్రైస్తవ జీవితంలో ఆయనను నమ్ముకొని ప్రజలకు సేవచేయాలనే ఆశయంతో నిలిచాను. నా కొరకు నా భర్త, నా యిద్దరబ్బాయిలకొరకు ప్రార్థించండి. నా తల్లి, నాతోబుట్టువులకొరకు ప్రార్థించండి. నన్ను నమ్మినవారికై ప్రార్థించండి. దేవునికే స్తుతి నాకు మత శాఖలపై అవగాహన లేదు. యేసు నామంలో రక్షణ ఉందని మాత్రనే నమ్మాను.

ఈ సాక్ష్యము సేకరణ W W W. Uecf. net/Testmonies విభాగంనుండి గ్రహించబడినది.

సినీరంగంలో నున్న జయసుధ జీవిత సాక్ష్యంలో క్యాథలిక్ విశ్వాసిగా ఆరంభించి ప్రతి క్రైస్తవ సంస్థలలో తన విలువైన సాక్షంతో మతశాఖల కతీతంగా నాకు కన్పించిన క్రీస్తు నా రక్షకుడు. నన్ను రక్షించారని చాటిచెప్పు సాక్ష్యం అభినందనీయం హల్లెలూయ.

# ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్తయగు ప్రభువు నా రక్షకుడు

**హైమావతి, హైదరాబాదు.**



**పరమగీతము 4:10**

**"దేవుని ప్రేమ మధురమైనది. ద్రాక్షారసము కన్న అది అతి సంతోషకరమైనది".**

ప్రభువు నామములో మీకు నా వందనాలు. నా పేరు హైమావతి. హిందూ ఆచారాలలోనే నా బాల్యము గడిపాను. మాది తెనాలి. నాన్న పాలపర్తి వీరాంజనేయులు గారు అమ్మ పున్నమ్మ. ఐదుమంది అమ్మాయిలు, ఒక అబ్బాయి కలిగారు. రెండవ అమ్మాయిగా నేను 8వ తరగతి వరకు చదివాను. వివాహము చేసారు. నా భర్త దుర్గా మహేశ్వరరావు గారు. నా భర్త ఒక్కడే కొడుకు. నా కప్పుడు 18 సంవత్సరములు. నా భర్త ఫారెట్టు ఆఫీసులో పనిచేసేవారు. చింతపల్లి సీలేరు ప్రాంతంలో నాకు బిడ్డలు జన్మించారు. దేవుడే లేడు. కొడుకు పుట్టలేదని బాధపడేదానిని. నిరుత్సాహంగా ఉండేది. మోహన మాకు చివరమ్మాయి మా అత్తగారికి నా భర్త ఒక్కడే గనుక వంశము అంతరిస్తుందని బెంగతో నుండి క్రైస్తవులను చేరి ప్రార్థించమని కోరేది. ఆమె కూడా క్రీస్తు ప్రభావాన్ని నమ్మి మనమడి కోసం ప్రార్థించింది. మా అత్తగారు చర్చికి వెళ్ళి వాక్యం విని ప్రార్థనా శక్తిని నమ్మారు. ప్ర+అర్థన =ప్రార్థన అనే రెండు పదాల కలయిక "ప్ర" అనగా ముందుగా, అర్థన అనగా అడుగుట, అభ్యర్థించుట, విన్నవించుట, మనవిచేయుట. మీరు అడుగకమునుపే మీ పరలోక తండ్రికి అవి మాకు కావలయునని తెలియును.

ప్రార్థన పరలోక ద్వారము తెరచు తాళము చెవి. భక్తుని చేతిలో బలమైన ఆయుధము. మా అత్తగారి ప్రార్థనా శక్తివల్ల నాకు అద్భుతము జరిగింది. బిడ్డలు లేకుండా ట్యూబెక్టమీ ఆపరేషన్ చేసికున్న నేను ఏడు రోజులు ఆస్పత్రిలోనున్నాను. కాని కొన్ని నెలలకు నేను గర్భవతినని తెలిసికొని ఆస్పత్రికి వెళ్ళి డాక్టరును అడిగాను. "అమ్మా, యిది అసాధ్యమైన విషయమే. ఎన్నో వేలమందిలో ఒకరికి ఫెయిల్ అవుతుంది. మా ఆస్పత్రికిదే మొదటి కేసు." అన్నారు. వెంటనే మా అత్తగారు దేవుడు ఆశ్చర్యకార్యాలు

చేయు క్రీస్తు నా మనవి ఆలకించి నీపట్ల అద్భుతకార్యం చేసారు. అది అద్భుతమే జరిగి మగపిల్లవాడు పుట్టాడు. మీరే ఆయన మహిమను చూడండి. నేను అద్భుతాన్ని అనుభవించుటకు ప్రభువు సహాయం చేసినందున ప్రభుకుమార్ అని పేరుపెట్టాము. నా ప్రసూతి కూడ క్రైస్తవ ఆస్పత్రిలోనె జరుగట నా భాగ్యము. మేము మా కాపురాన్ని చింతపల్లినుండి హైదరాబాదునకు మార్చాము. పెద్దమ్మాయి విద్యాభ్యాసం కొరకు ఆ ప్రాంతము మాకు చాలా సహకరించింది. నేను క్రైస్తవసహవాసం కావాలని ఆశించి ఆ ప్రాంతంలో నున్న మందిరాన్ని కనుగొని విశ్వాసులతో స్నేహం కల్గించుకొని వాక్యము, ప్రార్థన, సహవాసం పాటలతో క్రీస్తును ఆరాధించుట కారంభించాను. ఎవరో స్నేహితులు నాకు బైబీలు నిచ్చారు. ఆర్.వి. నగర్‌లో సహవాసంలో నుండగా మాకు ఎన్నో సమస్యలు వచ్చిననూ ప్రార్థన ద్వారా సాధించాను.

**గతంలో చింతపల్లి నుభవాలు :-**

మేము చింతపల్లిలో నుండగా, అది అడవీ ప్రాంతమైనందున పాపకు దయ్యముపట్టింది. పాపకొరకు విశ్వాసుల ప్రార్థన ద్వారా సైతాను శక్తులప విడుదల పొందింది. యాకోబు 5:15 నూనె రాయగానే పాప మంటలు మంట అని అరచింది. ఆ తర్వాత పెద్దగా ఆవలించగా దయ్యం పోయిన వెంటనే ఆరోగ్యము పొందింది. రెండవ అద్భుతముగా పిల్లలంతా కలిసి ఆట ఆడు సమయంలో భూమిలో కరంటు వైరు తాకిన ఒక బాబుకు షాకు కల్గింది. చేతిలో వైరు అంటుకనగా మా పాపచూచి “అమ్మా, మన ప్రక్కింటి బాబు ప్రమాదములోనున్నాడు. కరంటుతీగ చేతిలో ఉందమ్మా” అంటూ అరచి చెప్పింది. నేను వెంటనే “ప్రభువా,” అని ప్రార్థించాను. యేసుని నామము శక్తిగలది కదా! వెంటనే బాబు చేతిలో వైరు విడిపోయి క్రిందపడింది. ప్రమాదము తప్పింది ఆ బాబు ఆ ప్రాంతంలో రేంజరుగారి ఏకైక పుత్రుడగుటచే తల్లిదండ్రి ప్రభువు మహిమను కొనియాడి విశ్వాసములో స్థిరపడ్డారు. నేను ఎక్కువగా కీర్తనలు చదువుకొనేదాన్ని మా కుమార్తె లందరికీ క్రీస్తుపట్ల విశ్వాసం ప్రేమ ఉండేది. నా యింటి ప్రక్కనున్న విశ్వాసులతో కలిసి చాలా దూరం ప్రార్ధనలకు గృహకూడికలకొరకు వెళ్ళి ప్రార్థనలో ఏకీభవించి ఆనందించగా వారి విశ్వాసము బలపడింది. నేనయితే విగ్రహారాధనపట్ల ఆసక్తి చూపలేదు. మా పాప ఇంటరు తర్వాత వివాహము చేసాము. కొన్ని సమస్యలు వచ్చాయి. శోధనల నెదుర్కున్నాము. నా భర్త క్రొత్త ఉద్యోగం చేయాలని చదువుకోవాలని ఆశించి. యం.బి.ఎలో చేరారు. దేవుడే సహాయం చేసారు.

**క్రైస్తవ విశ్వాసంలో స్థిరత కల్గింది :-**

ఒకసారి మా ప్రాంతమయిన తెనాలినుండి హైదరాబాదు ప్రయాణం చేస్తున్న వేళలో క్రొత్త స్నేహితులు పరిచయమయ్యారు. వారు క్రీస్తు మహిమను గూర్చి సంప్రతించుట వల్ల ఆనందించాను. పరస్పరమూ మాకున్న విశ్వాసము గూర్చి సాక్ష్యము చెప్పాము. నా పట్ల ప్రభువు చేసిన రెండు కార్యాలు, పాపదయ్యం నుండి విడుదలపొందుట, కరంటు ప్రమాదంనుండి రక్షణ వివరించాను. వారిద్దరు క్రైస్తవ విశ్వాసులు గనుక మంచి సువార్త బోధించి, సమస్యలన్నీ ప్రభువు తొలగించ సమర్ధుడని తెల్పారు. మాతో ఇంటికి వచ్చి ప్రార్థించి, విగ్రహాలన్నీ తీసివేసి సంపూర్ణ సమర్పణతో దేవుని సేవించాలని హెచ్చరించి వెళ్ళారు. వారి మాటలు నా హృదయంలో చాలా గొప్పగా ప్రభావము కల్గించగా, నా సమస్యలు తొలగిపోయిన వెంటనే నేను ప్రార్థించుట, వాక్యము ద్యానించుటలో సంపూర్ణంగా నిమగ్నమయ్యాను. వారు చల్లపల్లిలో మంచి విశ్వాసులు వారి బోధ, ప్రార్థన నేను మరువలేను.

రోమా 8:28. ప్రభువు చిత్తంలో నా ఆత్మీయ అభివృద్ధికై వారిని సమకూర్చి సమయోచిత సహాయమందించారు. మాకు సమీపంగా ఒక పాస్టరుగారి భార్య బ్రాహ్మణ స్త్రీ ఉండేది. వారింటికి ఆర్.ఆర్.కె. మూర్తి గారు గొప్ప దైవజనుడు వచ్చారని నన్ను ఆహ్వానించింది. మూడురోజులు ముచ్చటగా మీటింగులు నిర్వహించగా నేను వెళ్ళి ఆనందంగా వారితో పాల్గొన్నాను. సరియైన మారుమనస్సు ఎట్లుండాలి? పాపక్షమాపణ, స్థిరమైన విశ్వాస జీవిత మెళుకువలెన్నో వివరించారు. ఆ రోజుల్లోనే నాకు ఒక దర్శనము కల్గింది. రక్షణ అనే టిక్కెట్టు నాకు చూపించారు. నాలో గొప్ప ఆనందం ఉత్సాహం కల్గాయి. యిదే మారుమనస్సు అని గ్రహించాను. నాలో అనారోగ్యము దూరమైంది. దేవుడు మృదుమధుర స్వరంతో మాట్లాడారు. నాలో అవిశ్వాసము రాలేదు. దేవుని చూడాలని అడగలేదు. నమ్మి రక్షణ పొందిన తర్వాత బాప్తీస్మము అవసరత గ్రహించి నా భర్తకు చెప్పి నేను పాపక్షమద్వారా రక్షించబడ్డాను. తర్వాత మెట్టులో నేనుండాలంటే బాప్తీస్మం కావాలి అన్నాను మొదట ఒప్పుకోలేదు గానీ దైవజనుడు మూర్తిగారి మాటలు పనిచేసాయి. వారిలో విశ్వాసము కల్గింది. నేను క్రీస్తును నమ్మిన రీతిని బట్టి నా భర్త నాతో సహకరించగా యిద్దరము కలిసి 1997 సం॥ ఏప్రిల్ 8వ తేదీ, బాప్తీస్మము ముంచడము ద్వారా పొంది పెంతుకోస్తు అనుభవంలో విశ్వాసములో స్థిరపడ్డాము. పెద్దపాప బి.ఎ. చదివింది. రెండవ పాప ఇంజనీరుగా నుండి శోధనలు రాగా, ప్రార్థించి

వాక్యం ఆధారంగా వాగ్దానము పొందింది. గృహము నిర్మించుకోవాలని ఆశించి ప్రార్థించాను. దేవుని వాక్యాధారంగా విజయముపొందాము.

యెషయా 29:14. "ఈ జనుల యెడల ఆశ్చర్య కార్యము జరిగింతును బహు ఆశ్చర్యముగా జరిగింతును. ప్రతి అనుభవములో గొప్ప వాగ్ధానము నాకు అందేది.

యోబు 8:7. "యిప్పుడు నీ స్థితి మొదట కొద్దిగా నుండినను, తుదకు నీవు మహా అభివృద్ధిపొందెదవు" అదేరీతిగా అంచెలంచెలుగా మా కుటుంబమంతా దీవెనలందుకున్నాము. హల్లెలూయ. యిల్లు నిర్మించుటలో కొన్ని యిబ్బందుల ఎదుర్కున్నాము.

యెషయా 55:13. నివాసములు లేని స్థలములోనె మేము నివసించవలసినదని ప్రభువు తెల్పారు.

"ముండ్ల చెట్లకు బదులుగా దేవదారు వృక్షములు మొలుచును. దురదగొండి చెట్లకు బదులుగా గొంజివృక్షములు ఎదుగును. అది యెహోవాకు ఖ్యాతిగాను, ఆయనకు కొట్టివేయబడని నిత్యమైన జ్ఞాపక సూచనగాను ఉండును.

అది నాలో నా రెండవ పాప అకస్మిక మరణము నన్ను బాధించింది. ప్రభువు దయచూపి కన్నీరు తుడిచి ఆదరించి ధైర్యపరచారు. ఆమె క్రీస్తుతో ఎక్కువ అనుబంధము కల్గియుండలేదు.

నా నాల్గవ పాప మోహన మంచి విశ్వాసిగా ఆత్మీయ అనుభవములు కల్గియుండేది. దైవజనులు గుమ్మడి జాషువాగారి వద్ద బాప్తీస్మము పొంది పరిశుద్ధాత్మ అనుభవము కల్గి అద్భుతమైన క్రీస్తు ప్రేమలో సాగిపోయేది.

**మోహన వివాహము అద్భుతము :-**

నేను నా చివరి పాప వివాహము కొరకు భారంతో ప్రార్థించుట కారంభించాను. ఒకసారి ప్రభువు కలద్వారా నాకు ఒక తల్లి కుమారుడు నిలిచియుండుట చూపించారు. "అమ్మా, వీరికి మా అమ్మాయి కోడలుగా వెళ్తుంది" ప్రభువును నమన్మిన వారినే ప్రభువు నాకు చూపించారు. మేము ఏ సంబంధాలు చూడలేదు. ఒక భక్తిగల చర్చి పాస్టరుగారి ద్వారా కలలో దేవుడు చూపించిన వ్యక్తుల సంబంధం మాకెదుటికి ప్రభువే రప్పించారు. ఒక రోజు తలుపు తీయగా కలలో చూపిన రీతిగా యిద్దరు తల్లికుమారులు కన్పించగా

చాలా ఆశ్చర్యపడ్డాను. అదే అబ్బాయితో వివాహము జరిగింది. ఈ వివాహము క్రైస్తవ పద్ధతిలో జరిగించు రీతిని బట్టి దేవుని ఘనపర్చాను. ప్రార్థన ద్వారా అమెరికాలో స్థిరపడ్డారు. మోహన భర్తతో అమెరికా న్యూజెర్సీలో నివసిస్తున్నారు. మంచి క్రైస్తవుల సహవాసం లభించింది. భర్త ఉద్యోగములో ఎన్నో సమస్యలు రాగా, ఆమె ప్రార్థన ద్వారా ఘనవిజయాన్ని పొందింది. హల్లెలూయ.

నాకు ప్రభువిచ్చిన కుమారుడు ప్రభుకుమార్ ఇంటరు వరకు చదివాడు క్రీస్తు ప్రేమను రుచి చూడలేదు. భారంతో నా బాబు రక్షణకై ప్రార్థిస్తునే వున్నాను. ఎన్నో సమస్యలకు పరిష్కారం కలలద్వారా నాకు ప్రభువే బయలుపర్చుచున్నారు

వృద్ధాప్యములోనున్న మా అమ్మకు ప్రభువు రక్షణానుభవాన్నిచ్చారు. బాప్తీస్మం తీసికొనుటకు జాప్యం చేసింది. బొట్టు తీయుటకు యిష్టత చూపలేదు. అయితే కొంతకాలానికి మా నాన్న మరణించగా, ఆటంకము లేనందున బాప్తీస్మ అనుభవాన్ని పొంది ప్రభువులో ఆనందించింది. కొంతకాలానికి ప్రభువు దివ్యసన్నిధి చేరింది. క్రైస్తవ పద్ధతిలో సమాధి చేసాము. ప్రభువు మహిమార్థం చేసిన కార్యానికి బంధువులంతా ఆశ్చర్యపడ్డారు. నేను మరింత గొప్ప ఆసక్తితో పాస్టరుగారు చెప్పిన ప్రసంగాలు హృదయంలో భద్రపర్చుకొని నా బిడ్డలతో చెప్పుట కిష్టపడేదాన్ని.

చదువరులైన మీకు కూడా యీ సందేశము ఆత్మీయ అభివృద్ధినివ్వగలము ఆత్మీయ అభివృద్ధికి 6 సూత్రాలు కావాలి.

1. దోషరాహిత్యము :- కీర్తనలు 39:1,2 పాపము చేయరాదు, మార్గము సరిచేసి కొనుట.

2. దైవద్యానము:- కీర్తనలు 1వ అద్యాయము. కీర్తనలు 39:3 ద్యానిస్తూ వుండగా మంట పుట్టెను. లూకా 24:36 శిష్యుల హృదయాలు మండాయి.

3. దీనత్వం కావాలి. తగ్గింపుతో జీవించాలి.

4. ధనాశ వీడాలి.

5. దైవచిత్తానికి విధేయత చూపాలి

6. దైవప్రార్థన కావాలి.

ఈ నియమాలు మనమంతా పాటిస్తే మహిమ రాజ్య వారసులము కాగలము.

విగ్రహారాధన అందరూ మానాలని నాకు భారము కల్గి ఎక్కువ ప్రార్థిస్తూ కనబడినవ అరందరికీ దేవుడే నిజమైన వాడు మార్గం, సత్యం జీవమని బోధిస్తూ వుంటాను.

నా కయితే మోషే నడిపించిన రీతిలో అద్భుతాలు జరిగాయి. ఎర్రసముద్రం పాయలై నీరు గోడలా నిలుచుట గొప్ప అద్భుతమే అని ఎప్పుడూ ఆశ్చర్యపడి దేవుడు ఎంతో గొప్ప దేవుడని ఎల్లప్పుడూ ఘనపర్చి ఆరాధిస్తాను. తనకిష్టమైనవారి కష్టాలు తీరుస్తాడు. వారి శత్రువులపై విజయము యిస్తాడు. నా భర్తతో కలిసి దేవుని విషయాలు చర్చిస్తూ, ధ్యానిస్తూ ప్రార్థించుకుంటాము. నా కుటుంబం కోసం ప్రార్థిస్తూ మా కుటుంబాలలో బంధువర్గము మొత్తం సజీవుడైన దేవుని ప్రేమించాలని ఆశిస్తూ వుంటాను. నా జీవితంలో బాల్యంలోనె నన్ను ఏర్పరచుకున్నాడనుటకు ఒకే నిదర్శన మేమనగా నేను 9 సంవత్సరాల వయస్సులో ఉన్నప్పుడు మంచి కలవచ్చింది. నేటికీ అది తాజాగా గుర్తుకు వస్తూనే వుంటుంది.

నాకు కలవచ్చిన రోజు ఏదనగా ప్రతి ఏటా మా ప్రాంతంలో యిళ్ళుతగలబడేవి. మాది పెంకుటిల్లు. అద్దెకుండేవారం. ప్రక్కగానున్న యిళ్ళు కాలే సమయంలో మేము చాలా భయంతో వణికేవారము. ఆ రాత్రి నిద్ర పోవాలని ప్రయత్నించే సమయంలో ఆకాశం తెరువబడింది. తెల్లని గుఱ్ఱాలు కన్పించాయి. రోడ్లన్నీ బంగారు రంగులో చాలా ప్రకాశవంతంగా వున్నాయి.

ప్రకటన 6:2. "నేను చూడగా ఒక తెల్లని గుఱ్ఱము కనబడెను."

ప్రకటన 13:7. ప్రతి వంశము మీద ప్రతి ప్రజమీద ప్రతిజనము మీద అధికారము యివ్వబడిన వివరాలన్నీ ప్రకటనలో చదివాను. రాబోవు జీవితంలో నేను పరలోకమునకు వారసురాల్నని బాల్యంలోనె తెల్పారు. చదువరీ, నీకు నాకు పరలోకం సిద్ధంగా ఉ ందని నమ్మగలవా? అటులయినచో, మరి నీకు రక్షణ టిక్కెట్టు ఉందా? త్వరలో సంపాదించాలని అందరము ప్రభువులో ఆనందించాలని నా దీనప్రార్థన. ఆమెన్.

పరలోకము నా దేశము పరదేశినేనిలా మాయలోకమేగా నేను యాత్రికుడను. ఆమెన్, హల్లెలూయా.

# "మరణములోనుండి జీవములోకి"

**చాగంటి డేవిడ్ హనుమా రెడ్డి**



**యోహాను 3:14 (ప్రకటన 12:11వ వచనము ప్రకారముగా)**

"సత్యము కోసం అన్వేషిస్తున్న దైవప్రియులకు మహా దేవుడను మన రక్షకుడునైన యేసుక్రీస్తు అను జగద్రక్షకుని నామమున నేను మీకు శుభములు చెప్పుచున్నాను "ప్రాచీనమైనటువంటి ప్రతి ఒక్కటి మంచిదికాదు. నూతనమైన ప్రతి ఒక్కటి విడువతగినది కాదు సత్‌పురుషులు పరీక్షించి గ్రహించుదురు. మూర్ఖులైతే ఇతరుల బుద్ధిమీద ఆధారపడుదురు అని మహాకవి కాళిదాసు హితోపదేశము చేసెను కనుక ప్రభువునందు దేవుని బిడ్డలైన వారలారా! నేను యిప్పుడు "మనకు జీవమైయున్న క్రీస్తు గానములు" అనే పాటల పుస్తకములో వ్రాయుచున్నటువంటి కొన్ని సత్యములను దేవుడిచ్చినటువంటి జ్ఞానముతో అనగా జ్ఞానాత్మ దృష్టితో పరిశీలించి సత్యమేదో అసత్యమేదో కనుగొన వలసినదిగా నేను మిమ్ములను ప్రార్థించుచున్నాను "నేను గుంటూరుజిల్లా తాడేపల్లి మండలం, కుంచనపల్లి అనే గ్రామములో జన్మించియున్నాను. నా పేరు చాగంటి హనుమారెడ్డి మానాన్నగారి పేరు చాగంటి కోటిరెడ్డి అమ్మగారి పేరు వెంకమ్మ మేము నలుగురు అన్నదమ్ములము, నలుగురు అక్కచెల్లెళ్ళు గల కుటుంబము. క్రైస్తవులంటె నాకు చన్నప్పటి నుండి ద్వేషము. ఈ క్రైస్తవ్యం పరాయి దేశాలనుండి వచ్చిన మతమని నా ఉద్దేశ్యం.

ప్రభువునందు ప్రియులారా నేను బాల్యము నుండి ఎంతో పోకిరిగా తిరుగుతూ వుండేవాడిని, అందరితో గొడవలు పెట్టుకుంటూ ప్రతిరోజు ఇంటిమీదకు గొడవలు పెట్టుకుంటూ ప్రతిరోజు ఇంటిమీదకు గొడవలు తెస్తూ వుండేవాడిని నా చిన్నప్పటినుండి మా గృహములో ప్రేమ అంటే ఏమిటో నాకు తెలియదు కారణం మా అమ్మగారు నాన్నగారు ఎప్పుడు పోట్లాడుకుంటూ వుండేవారు. ఎప్పుడు మా అమ్మగారిని మా నాన్నగారు తిట్టి కొడుతూ వుండేవారు కనుక నాకు క్రమముగా జీవించటం ఏమిటో నా జీవితమునకు తెలియదు. క్రమములేని జీవితం, దేవుడన్నా మనుష్యులన్నా భయములేని జీవితం మా కుటుంబములోనే క్రమశిక్షణలేదు. కనుక నాకు ఎవరు క్రమశిక్షణ నేర్పిస్తారు. తెగిన గాలిపటంలాంటి జీవితం ప్రియులారా ఎప్పుడు

మాదకద్రవ్యాలు సేవిసూ్తా వుండేవాడిని, నల్లమందు గంజాయి ఎక్కువగా సేవిస్తూవుండేవాడను, ప్రతిరోజు 50 సిగరెట్లు, ఒక మంగుళూరు కాలుస్తూ వుండేవాడిని ప్రతిరోజు 3 సినిమాలు, ఆదివారము అయితే 4 సినిమాలు చూస్తూ రికార్డింగు డ్యాన్సులు, అల్లరితో కూడిన ఆటపాటల యందు ఆశగా జీవించేవాడిని.

నేను రైల్వేలో వర్కుచేస్తున్నాను క్రొత్తగూడెంలో అప్పుడు క్రిష్ణాజిల్లా, బంటుమిల్లి తాలూకా ఉరివి అనే గ్రామంనుండి బ్రదర్ పంద్రాజు రాఘవయ్యగారు అనే ఒక సహోదరునివలన యేసు ప్రభువు వారి గురించి కొంత తెలిసికొనియున్నాను. “పరిశుద్ధ గ్రంథమును” కొని వాక్యమును బాగా పట్టుదలతో ప్రభువారిని వెదకితిని పరిశుద్ధ లేఖనములలో ప్రభువారు యిర్మీయా 29:13 వచనముల ద్వారా నాతో మాట్లాడియున్నారు.

“మీరు నన్ను వెదకిన యెడల” పూర్ణమనస్సుతో నన్ను గూర్చి విచారణ చేసినయెడల మీరు నన్ను కనుగొందురు. అనే లేఖనము ద్వారా నా హృదయ కలవరము మొదలయినది. అప్పుడు ప్రభుని గూర్చి పట్టుదలతో వెదకి ప్రభుని పాదములయొద్ద ప్రార్థించినప్పుడు ప్రభువారు నాతో మాట్లాడి ఈ క్రింది భాగములు నాకు చూపించి నాకన్నులు తెరచి నేను చేసే పూజలు వ్యర్థమని చెప్పియున్నారు. విగ్రహములను నిర్మించువారందరు మాయవంటివారు. వారికిష్టమైన విగ్రహములు నిష్ప్రయోజనములు తామే అందుకు సాక్షలు, వారు గ్రహించువారు కారు ఎరుగువారు కారు గనుక వారు సిగ్గుపడరు ఎందుకూ పనికిరాని విగ్రహమును పోతపోసి దానినొక దేవునిగా నిరూపించువాడెవడు? ఇదిగో దాని పూజించువారందరూ సిగ్గుపడుదురు” యెషయా 44:9.

వారి విగ్రహములు వెండి బంగారము అవి మనుష్యులచేతిపనులు వాటికి నోరుండియు పలుకవు కన్నులుండియు చూడవు చెవులుండియు వినవు ముక్కులుండియు వాసనచూడవు చేతులుండియు ముట్టుకొనవు పాదములుండియు నడువవు గొంతుకతో మాటలాడవు. వాటిని చేయువారును వాటియందు నమ్మికయుంచువారందరును వాటివంటివారై యున్నారు. కీర్తనలు 115:4-8.

ఈ విషయములు ప్రభువారు నాకు పరిశుద్ధ లేఖనములు చూచినట్లైతే అతి

దేవతా భక్తినుంచి నన్ను విముక్తునిగా చేసి జగద్రక్షకుడైన ఆయననే ఆరాధించుటకు ఆయన కృప నాకు చూపించెను. నేను భయంకరమైన వ్యభిచారం చేస్తూవుండగా ప్రబువు వారు నాకు పరివుద్ధలేఖములలో ఈ క్రింది భాగం చూపించి నా జీవితమును సరిచేసెను. "నేను మీతో చెప్పునదేమనగా ఒక స్త్రీని మోహపు చూపుతో చూచు ప్రతివాడు అప్పుడే తన హృదయమందు ఆమెతో వ్యభిచారము చేసినవాడగును." అని ప్రభువు వారు నాతో మాట్లాడినప్పుడు మత్తయి 5:28.

నా జీవితమును వ్యభిచారమునుండి వాక్యముద్వారా రక్షించెను. "యోబు గ్రంధముద్వారా ప్రభువు నాకు గొప్ప సత్యమును చూపించి యున్నారు." నేను నా కన్నులతో నిబంధన చేసికొంటిని కన్యకను నేనేలాగు చూచుదును. యోబు 31:1 ప్రభువారితో నా కన్నులు అటుఇటూ చూడకుండా వాక్యప్రకారముగా నిబంధన చేసింటిని త్రాగుబోతు తనమునుండి తిండిబోతు తనమునుండి కారాజర్దా కిల్లీల బారినుండి కోళ్ళు కోయించి బాగా ప్రైచేయించి పలావులతో మంచి భోజనము చేస్తూవుండేవాడిని. ఈ త్రాగుబోతు తనమునుండి పరిశుద్ధ లేఖనములలో సామెతల గ్రంధము చూపించి ప్రభువు ఆయన కృపలో ఈ విషయం అర్ధము చేసికొనుటకు ప్రభువు సహాయముచేసెను. త్రాగుబోతులును తిండిపోతులును దరిద్రులగుదురు. నిద్రమత్తు చింపిరిగుడ్డలు ధరించుటకు కారణమగును. సామెతలు 23:21.

సామెతలు 29:22,23 ప్రకారముగా కోపము, గర్వము, కులమనే భయంకరమైన మతమునుండి ప్రభువారు ఆయన కృపలో నన్ను భద్రపరచెను. నేను సినిమాలు చూచే విషయంలో ప్రభువారు రోమాపత్రికలోని ఈ భాగమును చూపించి సినిమాలు ఆత్మీయ నష్టం కల్గిస్తాయి అనే మేల్కొలుపునిచ్చారు. కూడిన ఆటపాలనుండి నన్ను ప్రభువారు రక్షించిరి. సినిమా అపేక్ష అల్లరితో కూడిన కూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు, కామవిలాసములైనను పోకిరిచేష్టలైనను లేకయు కలహమైనను మత్సరమైనను లేకయు పగటియందు నడుచుకొన్నట్లును మర్యాదగా నడుచుకొనుము అని ప్రభువు రోమా పత్రిక 13:13 వాక్యభాగము చూపించి సినిమాలు, అల్లరి, పోట్లాటలు ఆయన ఘనమైన నామములో మాన్పించెను. నేను చేయుచున్న ఉద్యోగములో ప్రభువు మంచి ఆశీర్వాదము దయచేసెను. 1984వ సం॥రమునకు నాకు వివాహమయి 7 సంవత్సరములు అయినది. మాకు పిల్లలు లేరు పిల్లల విషయమై ప్రార్థించినప్పుడు

ప్రబువు నాకు ఆదికాండము 17:24, రోమా 9:9 వచనములు చూపించి 1984 సంవత్సరము జనవరి 26 తారీకున రాత్రి 9:35 నిమిషములకు ప్రభువు నాకు వాగ్దానముచేసి బలపరచి నీ భార్య నీకు కుమారుని కంటుంది. పుట్టే ఆ బాబుకి "సమూయేలు" అని నామకరణము చేయవలెనని నాతో ప్రభువు చెప్పియున్నారు. యోహాను జన్మం క్రమములో దేవుడు చేసిందే నాపట్ల చేసారు హల్లెలూయ.

1985 సంవత్సరమున మార్చి 19వ తేదన నా భార్య ప్రసవించి మగబిడ్డను కనగా ప్రభువారి నామములో అతనికి "సమూయేలు" అని పేరు పెట్టినాము. రెండవ కుమార్తెపేరు ఎస్తేరు రాణి, మూడవ కుమార్తె కీర్తన. ప్రభువునందు ప్రియులారా! నాకు కడుపులో క్యాన్సరు గడ్డవచ్చినది, శరీరమంతా మచ్చలతో కుష్టురోగము వచ్చినది. ఈ విషయమై సికింద్రాబాద్, రైల్వే హాస్పల్ లాలాగూడలో జాయిన్ అయినాను 20 రోజులు హాస్పటల్‌లో వుండి మందులు వాడినా ఆరోగ్యము రాలేదు. ప్రభువు నామములో ఉపవాసముండి ప్రభువు సన్నిధిలో ప్రార్థించినప్పుడు ప్రభువువారు 2తిమోతి 2:1 ప్రకారముగా 1985 సంవత్సరములో నా కుమారుడా క్రీస్తు యేసునందున్న కృపచేత బలవంతుడవు కమ్ము అని ప్రభువు మంచి స్వస్థత యిచ్చారు. ప్రభువు సన్నిధిలో పాపములు ఒప్పుకొని పరిశుద్ధతలో జీవించటం ప్రభువారు నాకు నేర్పించి అపోస్తులుల కార్యము 2:38 వచనము ప్రకారము నా పాపములు ఒప్పుకొని మారుమనస్సు, పాపక్షమాపణనిమిత్తము విజయవాడ కృష్ణానదిలో బాప్తిస్మము తీసుకుంటిని. అప్పటినుండి నా జీవితములో నూతన అధ్యాయము ప్రారంభమయ్యెను. పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను తన పరిచర్యకు నియమించి నమ్మకమైనవానిగా ఎంచినందుకు నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనైయున్నాను "తెలియక అవిశ్వాసము వలన చేసితిని గనుక కనికరింపబడితిని. 1తిమో. 1:12,13. నా కొరకు, నా కుటుంబము కొరకు ప్రార్థించ మనవి, వందనములతో...

చాగంటి దేవిడ్ హనుమారెడ్డి, కుంచనపల్లి, తాడేపల్లి (మం), గుంటూరు జిల్లా.

# నా జీవితాశయం యేసులో కనుగొన్నాను

**అబ్రాహాం ఇశ్రాయేలు, బెంగుళూరు.**



**అపొ. 1:8**

**"పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చినపుడు మీరు శక్తినొందెదరు ...**
**నాకు సాక్షులై యుందురు.**
**ప్రభువు నామమునకు సదా స్తుతి కల్గుగాక.**

**బాల్యము :-**

నా జీవితసాక్ష్యాన్ని మీతో పంచుకొనుటకు దేవుని ప్రేరణుంది. నా బాల్యంలో నా తండ్రి దైవసేవకునిగా మంచి భక్తి ప్రభావములో పెరిగాను. సంఘంలో, సండేస్కూలు ద్వారా క్రైస్తవ పద్ధతులను యింట్లో బయట నేర్చుకోగల్గాను. చిన్నతనం నుండి క్రీస్తును ప్రేమిస్తూ, ఆయనను సంతోషపర్చాలనియు, ఆయన కొరకే జీవించాలని కలలుకనేవాడిని. క్రైస్తవ సమాజంలో నేను చాల మంచి విషయాలెన్నో నేర్చుకున్నందున నేను కూడా మంచి జీవితము జీవిస్తూ అందరికీ సంఘానికి సహాయము చేయాలని నిర్ణయించుకున్నాను. క్రమంగా యవ్వనంలో అడుగుబెట్టిన నాటినుండి నాలో క్రొత్త కోరికలు చెలరేగాయి. లోకాశలు కోరికలు క్రమంగా మనస్సులో మార్పులు కల్గించాయి. జీవితంలో చెడు వ్యసనాలు పట్ల ఆసక్తి కల్గింది. నా హైస్కూలు చదువు పూర్తయిన వెంటనే పాలిటెక్నిక్ కోర్సు పూర్తి చేయగానే ఎలక్ట్రికల్ ఇంటర్ కోర్సులో చేరాను. ఆ కోర్సు పూర్తయిన వెంటనే 1998 -2001 సంవత్సరాల్లో దక్షణ భారత దేశములో కంపూటరు కోర్సునకు సాఫ్ట్‌వేర్ ప్రపంచమునకున్న ప్రాముఖ్యత గ్రహించాను. నా జీవితాన్ని ఆ పందాలో నడింపించదలిచాను. అనుకోని పరిస్థితుల్లో శారీరకంగా, నా శరీరంలో బలహీనత చేరింది. కనీసం చేతితో ఒక చిన్న గ్లాసును కూడా సరిగా పట్టుకోలేనంత నీర్సమయ్యాను. నేను ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో వస్తాదులా పోటీకు స్త్రీలలో సరిపడు శరీరబలంతో పెద్ద పోటీలలో పాల్గొనేంత సమర్ధుడిగా నలిచాను. నేను నేడు అసహాయుడనయ్యానని చాల దుఃఖపడసాగాను. చివరకు ఆఖరు సెమిస్టరు పరీక్షలలో చేతిలో వణుకుపుట్టినందున సరిగ్గా పరీక్ష వ్రాయలేకపోయాను. పరీక్షలు

పర్యవేక్షణ చేయు ఉపాధ్యాయుడు నన్ను చూస్తూ ఆందోళనతో ప్రశ్నించాడు. “ఏమయింది బాబూ చాలా వణుకుచూ వ్రాయలేకపోతున్నావేమి? ఏదెట్లున్ననూ, నా ఆత్మ విశ్వాసాన్ని కోల్పోలేదు చివరి పరీక్షలు సరిగ్గ వ్రాయనందున అపజయాన్ని ఎదుర్కొని రెండవశ్రేణిలో విజయాన్ని అందుకున్నాను.

ఎంతో గొప్ప ఉద్యోగం, డబ్బులు సంపాదించాలి గొప్ప విజయాన్ని సాధించాలని ఆశించాను. కానీ నా పరిస్థితికి నేను విచారించి, వెంటనె కోల్కొని శ్రద్దగా చదివి మరొకసారి పరీక్షలో విజయాన్ని సాధించాను. సాఫ్ట్‌వేర్ ట్రయినింగ్‌లో సంతోషంతో చేరాను. యీ రీతిగా విదేశాలలో స్థిరపడాలని చాల తపించాను. ఎందువలననో నా ఆరోగ్యము చాలా క్షీణించింది. నా ట్రయినింగు పూర్తి చేయలేని అసహాయ స్థితి ఎదుర్కున్నాను. నేను చదువుతర్వాత చేరిన ట్రయినింగు స్థలాన్ని వదులుకొని దక్షణభారత దేశంలో మద్రాస్ అనే తమిళ ప్రాంతంలో ఈ రోడ్ అనే పట్టణము 400 కి.మీ దూరములో నుండగా ఆ ప్రాంతం చేరాను. అది 2001 వ సంవత్సరము చివరి రోజులు నేను యిల్లు చేరినతర్వాత నా కిక ఏ భవిష్యత్తులేదని వాపోయాను. నిరాశలో నున్న రోజుల్లో మా నాన్న గారు పాస్టరుగా నిర్వహించిన మీటింగులో సహకరించి సహాయపడ్డాను. దేవుని చిత్తంలో ఆయన సమయాలు సంకల్పాలు మనుష్య హృదయానికి గోచరము కాదు.

యిర్మియా 33:3. “నీవు గ్రహింపలేని గొప్ప సంఘతులను గూఢమైన సంగతులను నీకు తెలియజేతును. వాగ్దానమును ఆశ్రయించాను.

నాకు ఆ రోజుల్లో పరిచయమయిన దైవజనుని పలుకులు ప్రభుని స్వరం ద్వారా తెల్పారని నమ్మాను. చాలా సంవత్సరాలు నష్టపెట్టానని దుఃఖపడ్డాను అతిథి పాస్టరు గారు ఎంతో ఆసక్తితో భారంతో నా కొరకు ప్రార్థించారు. నా కెంతో నెమ్మది కల్గింది. మా నాన్నగారి ఆధ్వర్యంలో నడిపించిన ఉజ్జీవ సభలు ముగిసిన తర్వాత నిద్రపోయిలేచిన ఉదయం నాకు నరాల్లో వింత అనుభవం కల్గింది. బిగిసిపోయిన కండరాలవల్ల నడచుటకే కుదరలేదు. కుంటుకుంటూ నా పనులు నిర్వహించుకొనుటకై చాలా శ్రమపడ్డాను. అకస్మాత్తుగా ఆ తెల్ల వారినప్పుడు మొదటిసారిగా నా జీవితం నా స్వాధీనములో లేదని గ్రహించాను. నా నిత్య జీవిత గమనానికి యితరుల సహాయాన్ని కోరుట తప్పలేదు.

చాలా నిరుత్సాహస్థితిలో మంచమునకు పరిమితమయ్యాను.

కీర్తనలు 9:67,71,75

ప్రభువు మాటలు జీవపు ఊటలు బహు శక్తిని కల్గి వుండి హృదయానికి సూటిగా తాకే రీతిగా మాట్లాడు శక్తిఉందని మొదటిగా గ్రహించాను

"శ్రమ కలుగక మునుపు నేను త్రోవ విడిచితిని ఇప్పుడు నీ వాక్యము ననుసరించి నడుచుకొనుచున్న నేను నీ కట్టడలు నేర్చుకొనునట్లు శ్రమనొందియుండుట నాకు మేలాయెను. యెహోవా, విశ్వాస్యత గలవాడనై నీవు నన్ను శ్రమపరిచితి వని నేనెరుగుదును." దైవవాక్యంలో భావం నా నిజ పరిస్థితికి సరిగ్గా సరిపోయింది. నా శ్రమ దేవుని ప్రత్యేక ప్రణాళికలో నున్నదని నమ్మాను. అయితే గతంలో నా ఉద్యోగంద్వారా గొప్ప ధనాన్ని సంపాదంచగలననే పేరాశ నన్ను వెక్కిరించినట్లయింది. డాక్టరు నా ఆరోగ్యం పరీక్ష చేసి నా వ్యాధిని వివరించారు. శరీరంలో పొటాషియం పలు లోటుగా నుండుట, థయరాయిడ్ పరిమితి సామాన్య స్థితికన్నా మూడురెట్లు ఎక్కువగుట వల్ల నాలో నిస్సత్తువ ఆవరించి నడువలేని స్థితి కల్గిందని గ్రహించాము. నేను పూర్తిగా మంచం మీద జీవించే దీన స్తితికి దిగజారాను. చాలాసార్లు క్రైస్తవులు వాక్యాన్ని చదవాలని తెలిసినను దివారాత్రులు ధ్యానించుట ధన్యతగా గ్రహించినను ఉదయాన్నే కాలెండరులో నున్న చిన్న వాక్యభాగాన్ని ఆరోజకేర్పరచబడిన తలంపుతో దేవుని ప్రేమించేస్తున్న భావంతో గడపుట పరిపాటి. దావీదు వాక్యము నా పాదములకు దీపం, త్రోవకు వెలుగన్నాడు. నిత్యము ద్యానిస్తే నీ వాక్యం నన్ను బ్రతికిస్తుంది. బాదల్లో ఓదార్పునిస్తుందన్నాడు. నాకా అనుభవంలేనందున ఆరోజు కాలెండరులో వాక్యం చదివాను.

కీర్తనలు 62:8. "జనులారా, యెల్లప్పుడు ఆయనయందు నమ్మికయ యుంచుడి. ఆయన సన్నిధిని మీ హృదయములు కుమ్మరించుడి. దేవుని మనకు ఆశ్రయము" ఎందుకో దేవుని మహాకృప, ఆయన శక్తి నన్ను యీ వాక్యభాగం ద్వారా నా హృదయాన్ని సూటిగా తాకింది. ఆ ఆత్మ స్పర్శ పరిశుద్ధాత్మ ప్రభావమేనని స్పష్టంగా నమ్మాను. నేను పొందుచున్న శారీరక శ్రమను భరించే సమర్థత, ధైర్యము, స్థిరతను పొందగల్గాను. వాక్యము అగ్నివంటిది సుత్తెవంటిది, ప్రభావముగలది. నేనున్న పడకమీదనే నేను

భవిష్యత్తులో ఉన్నత విద్య నభ్యసించుటకు సిద్ధపాటుగా ప్రవేశపరీక్షలలో పాల్గొనుటకు తీవ్రంగా ఆశించాను. సాధారణంగా చిన్న వాక్యబాగ్యాన్ని చదివిన తర్వాత ప్రవేశ పరీక్షలకు సిద్ధపడనెంచి బైబిలు తీసి చదువుట కారంభించిన వెంటనే తెలియని ఆత్మీయ దాహం నాలో చెలరేగింది. బైబిలులో భావం నాలో రగిలింది. పరిశుద్ధాత్మ ప్రభావము వల్ల బైబిలులోని సారాంశము నాకు అర్ధము కావడం ఆరంభమైనది. నాశ్రమలలో నాకు నెమ్మది నిచ్చేవాక్యముతో దివారాత్రము గడుపుట గమనించిన నా కుటుంబీకులంతా ఆశ్చర్యపడేవారు కొన్ని నెలలో పూర్తిగా బైబిలు చదివేసాను. యింకా అర్దం చేసికోవాలనే ఆపేక్ష కల్గింది.

నేను యధావిధిగా మందులు తీసికుంటూ నెమ్మదిగా స్వస్థత పొందుచున్న సమయంలో మా తల్లి దండ్రుల ప్రేమ, ప్రార్థన నాకెంతో సహాయపడ్డాయి. క్రైస్తవ జీవితంలో కుటుంబాలు కలిసి ప్రార్థించుట వ్యక్తిగత ప్రార్థనలు, సంఘారాధనలలో క్రమంగా కుటుంబాలతో కలిసి దేవుని సేవించుట వీటన్నిటితోపాటు తల్లిదండ్రి తమ బిడ్డల పడకలపై నిలిచి ప్రార్థించిన వారి బిడ్డలు గొప్ప ఉజ్జీవానికి ప్రతినిదులగుదురనే సత్యము జాన్ వెస్లీగారి తల్లి నిరూపించారు. నా తల్లి దండ్రులు ప్రతి బుధవారము మద్యాహ్నము నా కొరకు ప్రార్థించేవారు. వారు ప్రార్థించు సమయములో నా చెవులకు వింతైన శబ్దం వినిపించింది. అది విస్తార జలప్రవాహము వద్ద గల హోరుమనే శబ్దము. బైబిలులో వ్రాయబడింది. ఆ తర్వాత స్పష్టమైన స్వరం విన్పించగా ఆశ్చర్యపడ్డాను. “నా పని నీవు చేయాలి. నేను నిన్ను ఆశీర్వదిస్తాను. నీ కుటుంబాన్ని నీ బందువులను నీకు సంబంధించి నిన్ను సంధించేవారి నందరినీ దీవిస్తాను. అకస్మాత్తుగా నేను ఉలిక్కిపడి లేచి భయపడ్డాను. నా తల్లి ఒక్కదానికే చెప్పుకున్నాను. అప్పటికి నాలో ఆంధోళన నిమ్మళించింది. దేవుని కొరకైన తృష్ణ అధికమైంది. ఆ రోజు ధైర్యంతో దైవ వాక్యం బోధించుట నా జీవితంలో అతిగొప్ప అద్భుతముగా భావిస్తాను. నా జీవితంలో దేవుని సేవకై పిలుపున్నదని గ్రహించుట కారంభించాను కానీ సంపూర్ణంగా సేవయే నా జీవితమని నిర్ణయించలేదు. రెండు లేక మూడు సంవత్సరాలు నేను తటస్థంగా ఉండిపోయాను. నాలో దైవవాక్యం బోధించాలనే ఆశ అంతకంతకు అధికం కాసాగింది. దేవుడే తన ప్రణాళిక ప్రకారము బైబిలు పాఠశాలలో పాఠాలు నేర్చుకోవాలని

నడిపించారు. ఆ విద్య ద్వారా నాలో గొప్ప ఆత్మీయపరిజ్ఞానము, ప్రత్యక్షత కల్గుట దేవుని మహాకృపయే. నా వేదాంత విద్యాభ్యాసమున కవసరమగు ఫీజు విషయములో దేవుడే అద్భుతంగా సమకూర్చి నన్ను సంతృప్తితో దేవుని మహిమపర్చు ధన్యత నిచ్చారు. దేవుని ఆశ్చర్యకరమైన మెల్లని స్వరానికి విధేయత చూపుట ద్వారా నాలో నిజమైన ఆనందము దివ్య శాంతి నా హృదయంలో నిండివుంది. దేవునికై స్తుతి ఘనత మహిమ ప్రభావము కృతజ్ఞతలు నిరంతరము చెల్లిస్తున్నాను.

ఆది 12:2,3 నాతో చేసిన వాగ్దానము గతంలో అబ్రహాముతో చేసిన వాగ్దానమును పోలివున్నది. నాలో అంతులేని ఆసక్తి అంకురించగా మానాన్న గారు బీరువాలో దాచిన ఆత్మీయ పరిపక్వతను పెంచు అనేక పుస్తకాలను చదువుట కారంభించాను. మా నాన్న దైవ సేవకుడైనందున నాలో ఎన్నో ప్రశ్నలకు జవాబులు పొందగల్గాను. బైబీలును గూర్చిన ప్రశ్నలన్నింటికి ఓర్పుతో జవాబు చెప్పేవారు. కొన్ని జఠిలమైన లోతైన ప్రశ్నలకు జవాబు చెప్తూ నాలో కల్గిన మార్పుకై మా నాన్న ఆశ్చర్యపడేవారు. అప్పుడే నేను దేవుని సేవ చేయాలనే ఆకాంక్ష కల్గింది. వాక్యబోధ చేయుట కాశించాను. కానీ బోధకునిగా ఉండాలన్న నాకు మాత్రము యిద్దరు లేక ముగ్గురి ముందు నిలిచి మాట్లాడే ధైర్యం మాత్రం లేదు. కాలక్రమేణా ఒకరోజు నన్ను ఆహ్వానించిన చిన్న గుంపు వద్ద దేవుని వాక్యం బోధించుటకు సాహసము చేసాను. ప్రప్రధమంగా వారి ముందు మాట్లాడాలంటే చాలా భయపడిననూ అకస్మాత్తుగా నాలో వింతైన ధైర్యము కల్గింది. చాలా స్వచ్ఛంగా ధారాళంగా మాట్లాడగల్గుటకు దేవుడే అద్భుతశక్తినందించారు. నేను దేవుని స్వరాన్ని విన్న నాటినుండి, భారత దేశము గూర్చిన ఆసక్తి, ఆత్మ భారము నాలో ఆరంభమైంది. చైనా, ఇండియా, యీ రెండు దేశాలలో జనాభా అధికము గనుక ప్రజలకు సువార్త అందించాలనే ఆశ వుండేది. నేను బైబీలు కాలేజీలో విద్యాభ్యాసం చేయుదినాల్లో ఒక మూడు రోజుల సెమినార్ నిమిత్తము ఒక మీటింగుకు హాజరయ్యాను. ఆ ప్రార్థనా సమావేశాలలో ప్రసంగము చేయుచున్న దైవజనుడు అకస్మాత్తుగా ప్రసంగాన్ని ఆపాడు. ప్రవచించుట కారంభించాడు. సూటిగా నన్ను చూస్తూ నా కొరకే తెల్పిన సందేశం నన్ను ఆశ్చర్యపర్చింది. “నిన్నొక గొప్ప నాయకునిగా దేవుడు ఈ దేశంలో నియమించనైయున్నాను. నీవు పాస్టరుగా బోధకునిగా అనేకులకు దైవవాక్యాన్ని బోధిస్తావు.

ఎందరో ఎన్నో సమస్యలు రోగాలనుండి విడుదలకల్గి ఆదరించబడతారు. "నేనా వాగ్దానమును నమ్మి తిరిగి నా కాలేజీ చేరాను. ఆ రోజునుండి నాలో గొప్ప దైవశక్తి నిండిన దివ్యానుభవం వల్ల అధికారంతో సమర్ధవంతంగా వాక్యాన్ని బోధించగల్గుట ఆరంభమైంది.

అనుదినము జీవితంలో దేవుడు చాలా వాస్తవమైన సజీవునిగా నాకు అనుక్షణం శక్తితో నింపుచూ నాకు తోడుగా నీడగా నన్ను తన సన్నిధితో ఆవరించి ఉంటున్నారు. దైవ వాక్యంతో గొప్పలోతైన భావాలెన్నో వేదాంతపరంగా నాకు బోధపడునట్లు దేవుడే బోధించి విజ్ఞానంతో నన్ను నింపుచున్నారు. నాకు బైబీలులో సందేహాలంటూ ఎన్నడూ లేదు. దేవునికే స్తుతిస్తోత్రము. నా హృదయాన్ని గాఢంగా కదిలించిన రీతిగా నాతో సంభాషిస్తూ నేనొక అపొస్తలునిగా నిలుపుతానని, నాలో గొప్ప సాక్ష్యాన్ని నిలిపారు. ఆ తర్వాత గణనీయమైన మార్పు వింతగా నాలో కల్గుట కారంభించింది. నాలో పరిశుద్ధత పెరుగుట ఆరంభమైంది. దేవుని మహాశక్తి వల్ల నాలో నున్న ప్రతి బంధకాలు మటుమాయమయ్యాయి. దేవుని పరిశుద్ధాత్మ ఉనికి నాలో నిండి ఆత్మీయంగా గంతులు వేస్తూ అత్యానందభరితుడనై ప్రభువులో ఆనందించుటకారంభించాను. నాలో స్పష్టంగా ప్రభువు ప్రకటించిన అత్యున్నత ఆత్మీయ భావాలు ప్రతి సంఘమును దర్శించి చెప్పుట కారంభించాను. దేవుని రాజ్యవాప్తి చేయూలన్న ఆతృతతో దైవసేవను కొనసాగిస్తునేవున్నాను. క్రీస్తు రాకడ సమయంలో ఆకాశంలో నున్న నక్షత్రాల సంఖ్యగా నాకు ఆత్మల నిస్తానని ప్రభువే నాకు స్పష్టంగా చూపించారు. గతంలో నేనొక సామాన్య జీవిగా ఒక ఇంజనీరుగా ఏకాంతగా నా పని నేను చూచుకొని గుట్టుగా బ్రతకదలిచేను గానీ, నన్ను తన బిడ్డగా చేసికొని రక్షణానుభవాన్ని, బాప్తీస్మ అనుభవాల్ని మంచి సహవాసాన్ని, వేదాంత విద్యనిచ్చి నన్ను గొప్ప యుద్ధ సైనికునిగా ఆత్మీయంగా తర్ఫీదునిచ్చారు.

సంఘంలో అపోస్తలునిగా నిలిపారు. నేను చివరిగా చేయుటకెంచుకున్న ఉద్యోగము బోధించుటయే బలహీనునిగా నున్న నన్ను బలవంతునిగా నిలబెట్టారు. ఆయన శక్తిని నాలో ఉంచి గొప్ప దేవునిగా నిరూపించుకున్నారు. ప్రియ చదువరీ, నన్ను మార్చిన యేసు, నిన్ను మార్చి గొప్ప పనులు చేయుటకై సిద్ధపర్చనైయునాన్ని గ్రహించగలవా?

మనమంతా ఈతరంలో ప్రపంచాన్ని గొప్పగా తల్లక్రిందులు చేయగల్గి దేవునికి సాక్షులుగా నిలుద్దాం. దేవుని కృపశాంతి యేసునామంలో కల్గుగాక ఆమేన్.

యేసుక్రీస్తుని మంచి శిష్యులముగా మన మందరమును, విశ్వాసములో సాగెదము. ఆయన సేవలో ఏకమై సదా సాగెదము మన యేసు ప్రభువు శీఘ్రముగా వచ్చును. విశ్వాసముతో సాగిపోదము హల్లెలూయా.

Email : abrahamisrael @ yahoo. com

phone : 91(0)9448988727 (cell)

Tel : (80) 41616595

పార్థనా అవసరతలు గల యవ్వనస్తులతో సంప్రతించుటకు ఎల్లప్పుడూ సిద్ధంగా వుండగలను. నా అడ్రస్‌కు ఉత్తరాలు వ్రాయవచ్చు. లేదా ఇమెలు గానీ ఫోనుగానీ చేసి సంప్రతించండి.

నా జీవితము సంపూర్తిగా దేవునికే అంకితము చేసి ఆనందముగా సాగిపోతున్నాను. మీకానందం దేవుడిచ్చు గాక ఆమెన్.

## నా అడ్రస్

Pastor. Abraham Israel

House hold of faith church and world outreach

1197/6 Praia Him, Paradise Apantments

1st slage, 4th block, 6th cross, H.B.R.Layout

Banglore - 560043

# క్రీస్తులో గొప్ప నిధిని కనుగొన్నాను

**పాస్టరు ఇశ్రాయేలు పొన్నుస్వామి**



**లూకా 19:10**

**"నశించిన దానిని వెదకి రక్షించుటకై క్రీస్తు యీ లోకానికి వచ్చారు. యీ వాక్యం నమ్మదగినది. పూర్ణాంగీకారమునకు యోగ్యమైనది.**

**పరిచయము :-**

నా జీవితంలో గొప్ప ఆద్యాత్మిక నిధిని ప్రభువులో ఐశ్వర్యమైన గొప్ప రక్షణను శాంతిని పొంది దైవసేవకునిగా ఆనందిస్తూ ప్రభుసేవలో సాగిపోవుట గొప్ప ధన్యతగా గ్రహించి క్రీస్తుకు మహిమ చెల్లిస్తున్నాను.

బాల్యము :-

నా బాల్యము మధురై జిల్లాలో అంగుర్‌పాలాయం అనే కుగ్రామము. హిందూ సాంప్రదాయాలతో పవిత్ర హిందూ దేవాలయము సమీపంగా సురులిమలాయ్ అనే ప్రాంతంలో నా చిన్నతనమంతా గడిపాను. నా తండ్రి పొలము పనులను చేసేవాడు. ప్రతి సంవత్సరము సురులిమలాయ్ పుణ్య క్షేత్రాన్ని దర్శించి సమీపంలో నున్న కొలనులో స్నానము చేసి పూజలు అర్పణలు సమర్పించేవారం. నా తల్లి దృష్టిలో మాకు ముక్కోటి దేవతలుండేవారు. నా విద్యాభ్యాసమంతా హిందూ హాస్టలు, హిందువుల స్కూలులో మావూరి సమీపంలో పట్నంలో గడిచింది. నేను చదివిన స్కూల్లో ప్రతి ఉదయము మరియు సాయంత్రవేళల్లో హిందూ పుణ్య క్షేత్రాల అనుగుణంగా భగవత్‌గీత, రామాయణము మహాభారతము గూర్చిన జ్ఞానముతోపాటు గొప్ప వేదాంతులైన వివేకానందస్వామి, రామకృష్ణ పరమహంస, మహాత్మ గారివంటి వారి జీవిత గాదలెన్నో విరించేవారు. ఎన్ని సుబోధలు విన్ననూ, వయస్సు పెరిగేకొలదీ, చెడు ప్రభావము వల్ల అబద్దాలు, సినిమాలకు వెళ్ళుట, పాపము చేయుట, చెడుస్నేహాలు మెల్లగా అలవాటయ్యాయి.

నా స్కూలు విద్య పూర్తయిన వెంటనే మధురైలో అమెరికన్ కాలేజీలో చేరాను. అమెరికన్ల ఆధ్వర్యాన నిర్వహించబడి తాత్కాలిక ఆనందాలలో మునిగిపోతూ, నవలలు సినిమాలు అలవాటు చేసికున్నాను. అనుకోని పరిస్థితులలో అకస్మాత్తుగా నా తండ్రి మరణము నన్ను కృంగజేసింది. అకాల పరిస్థితుల్లో నా చదువు ఆపివేసాను. అది చాలా కష్టమైన రోజులు ఎదుర్కున్నాను. నా కుటుంబంలో పెద్దదిక్కు లేకపోవుట చాలా బాధగా తోచింది. ఏదో దుష్టశక్తి నా మనస్సును వేధిస్తూ మెదడును తాకింది. పగటి వేళ నా మెదడంతా మైనమువలె కరిగిపోతుందా అనిపించింది.

నిజమైన వాస్తవమైన శాంతిని పొందాలని నా ఆత్మ తపించసాగింది. ఆరోజుల్లో నా చిన్న చదువుకు తగిన చిన్న ఉద్యోగం నీలగిరిలో ఒక ప్రాజెక్టులో దొరికింది. అది తాత్కాలికంగా కుటుంబపోషణార్థం లబించింది.

నాలో విపరీతమైన భయాంధోళనలు నన్ను ఆవరించాయి. మరణభయం కూడా తోడయింది. ఎందువల్లననగా ఎన్నో ప్రమాదాలు చూస్తూ జనాలు మరణించుట చూడగా బాధకల్గేది. ఒకసారి ఇతరులకు తెలియకుండా మత్తు పానీయాలు సేవించేవాడిని. వ్యభిచార పాపంలో కూడా పాల్గొన్నాను. ఈ వ్యసనాలవల్ల జీవితం చాలా చేదుగా మారింది. ఆ తర్వాత తమిళగవర్నమెంటువారు నిర్వహించే కామర్స్ఇపార్టుమెంటులో చిన్న గుమస్తా ఉద్యోగము చాలా శ్రమతో సంపాదించుకోగల్గాను. కనీసం మద్రాసులోనైనా నా జీవితం కాస్త ఆనందంగా సాగుతుందని ఆశించాను. నా ఆత్మీయ స్థితి దిగజారినందున పాపపు అలవాట్లనుండి విడిపించుకోలేకపోయాను. జ్యోతిష్యము చెప్పే వారిని ఆశ్రయించని చెడు సమాచారాలు, లోకవార్తాపత్రికలు పోలిటిక్స్ వివరాలు మొదలగు దైవచింతనకు దూరమైన సమాచారం పట్ల ఆసక్తి పెంచుకున్నాను. ఆలోచనలన్నీ వ్యర్థమన విషయాలలో నిమగ్నమయితే మనశ్శాంతి పొందగలనని ఆశించాను. నేను చాలా నీర్సమై అనారోగ్యంతో బాధపడుట డాక్టర్లు పరీక్షలు అవసరమయ్యాయి. నా వ్యాధికి కారణము వాళ్లకు అర్థం కాలేదు. యీ అంతుతెలియని వ్యాధితో అశాంతితో బ్రతుకలేక మెరినాబీచ్‌లో చేరి సముద్రంలోపడి చనిపోదలచాను. ఎందుకో ఆక్షణం చనిపోవదలచక తిరిగి యిల్లు చేరాను. నా గదికి చేరాను. నిద్రపోవుటకు ముందు నా కళుళ మూసుకొని తెలియని దేవునికి ప్రార్థించాను." నీవు

నిజంగా ఏ దేవుడయినావుంటే నాతో తప్పక మాట్లాడాలి నేనీ అశాంతిలో బాదపడలేను జవాబుకావాలి" సరిగ్గ ఆ రాత్రి 3 గంటల ప్రాంతంలో నాకు కలవచ్చింది. కొందరు స్త్రీ పురుషులంతా కలిసి కర్రలతో రోళ్ళతో నన్ను చంపదలచి నన్ను క్రింద పడవేసారు. కానీ అదృష్టవశాత్తు నాపై దెబ్బ పడలేదు. వారంతా అకస్మాత్తుగా అదృశ్యమయ్యారు. ఆక్షణంలో నేను కళ్లు తెరిచి చూచే సరికి నా రెండు చేతులూ రెండు మెరిసే ఇత్తడి పాదాలను గట్టిగా పట్టుకున్నట్లుగా చూచాను. నా కళ్లు పైకెత్తి చూచేసరికి సరిగ్గా యేసుక్రీస్తు దివ్య స్వరూపం గంభీరంగా నిలిచి ఆప్యాయంగా చూస్తున్న దృశ్యాన్ని చూచాను. అంతప్రేమగల చూపు గతంలో నేనెన్నడూ చూడలేదు. ఆ తర్వాత బైబీలు చదివిన రోజుల్లో ప్రకటన 1లో నున్న వర్ణన ఆయనకు సరిపోయింది. నాకు క్రీస్తు కన్పించిన రోజు మొదలుకని, ఆయనే నా జీవితానికి సహాయపడగలరని నమ్మాను. నా చిన్న ఉద్యోగం మధురైకి బదిలీ అయింది. నేనొక యింటిలో అద్దెకు దిగాను. ప్రభువు సంకల్పంలో ఆ యింటియజమాని ప్రభువును నమ్మిన వ్యక్తి. ఆ యింటి యజమాని జాషువా డానియేలు గారు నిర్వహించే ఎల్.ఇ.ఎఫ్ సహవాసానికి ఆహ్వానించారు. ఆ సహవాసంలో నున్న సువార్తికుడిని సూటిగా ప్రశ్నించాను. "దేవుడెందుకు పక్షపాతిగా నున్నారు? ఆయన కొందరికి మంచి జీవితాన్నిచ్చారు. కొందరికి ఎన్నో సమస్యలు కష్టాలున్నాయి. ఎందువల్ల? వెంటనే ఆ సేవకుడు తన స్వంత ఆలోచనలతో జవాబు నివ్వడానికి ప్రయత్నించలేదుగానీ బైబీలు గ్రంధంలో ద్వితియోపదేశకాండము 28వ అధ్యాయము మొత్తము చదివివిన్పించారు.

నేనెంతో ఆశ్చర్యపడిన రీతిగా మొదటి వచనాలన్నీ దేవుడు కట్టడలను అనుసరిస్తే దీవెనలుంటయానియు, దేవుని వ్యతిరేఖిస్తే శాపాలు ఎదుర్కుంటారని తెలిసింది. నా మనస్సుకు తాకిన ప్రత్యేకవచనము

ద్వితియో 28:28 "వెఱ్ఱితనము చేతను, గ్రుడ్డితనము చేతను, హృదయ విస్మయము చేతను యెహోవా నిన్ను బాధించును. దేవునికి విధేయత చూపుట ఎంత శ్రేష్ఠమో, క్షేమమో గ్రహించాను. లేనిచో దేవుడు మనలను ఏరీతిగా బాధించగలరో అర్థంకాసాగింది. క్రమంగా ఆ సహవాసంలో స్థిపరపడ్డాను. నీ పాపస్థితి అపరాధభావంచేత అస్వస్థతలో రోగిగా మిగిలాను. దైవవాక్యం ద్వారా ప్రభువు సూటిగా

మాట్లాడారు. 1కొరింథి 6:9-11 జారులు, విగ్రహారాధికులు, వ్యభిచారులు, యిలా మీరు అట్టివారై త్రాగుబోతులుగా నున్న వారు దేవుని రాజ్యానికి వారసులు కానేరరు కానీ క్రీస్తు నామంలో దేవుని ఆత్మయందు కడుగబడి పరిశుద్ధపరచబడినవారై నీతిమంతులుగా తీర్చబడితిరి."

పరిశుద్ధవాక్యము ఎంత సూటిగా జీవితాలతో మాట్లాగలదో నాకు అర్ధమయిన వెంటనే నా పాపాలన్నీ ఒప్పుకున్నాను. ఉపవాసం ద్వారా దేవుని పాదాలు పట్టుకొని ప్రార్థించుకున్నాను. గతంలో నేను వ్యసనాలుగా అలవాటుచేసికొని చదువుకున్న కథలు పుస్తకాలు, లాటరీ టికెట్లు, విగ్రహపటాలు, జ్యోతిష్క పిచ్చి అలవాట్లన్నీ వదులుకున్నాను. గతంలో నా అవసరాలకై యితరులనుండి తీసికున్న సొమ్ము గురించి దేవుడే నాకు గుర్తుచేయగా సొమ్ము చెల్లించగల్గాను. దైవ సందేశాలన్నీ నాలో గొప్పమార్పును తెచ్చిపెట్టాయి. నాలో గతంలో చేసిన ప్రతి పాపము గూర్చి ఒప్పింపజేసారు. అసూయపడిన వారి వద్ద క్షమాపణ కోరాను. క్రీస్తురక్తంతో ప్రతి పాపము శుభ్రపరచుకోగల్గాను. నేను వెళ్ళుచున్న ప్రార్థనా సమావేశాలలోని క్రైస్తవ విశ్వాసులంతా నా పట్ల ఆప్యాయత కనుపరచి ప్రార్థించారు. నాకు రక్షణ స్థిరత కల్గింది. వాక్యం ద్వారా సూటిగా మారుమనస్సు పొందిన స్థితిని బట్టి పరమానందభరితుడనయ్యాను.

యెషయా 44:22 "మబ్బు విడిపోవునట్లుగా నేను నీయతిక్రమమును మబ్బుతొలగునట్లుగా నీ పాపములను తుడిచివేసియున్నాను. నా శరీరంలో కరంటు రెట్టింపు శక్తితో ప్రవహించిన భావం కల్గింది.

నా పాపభారమంతా తొలగిపోయింది. దేవుని గొప్పశాంతితో నా హృదయమంతా నిండిపోయింది. యీ గొప్పశాంతి లోకమివ్వలేనిదిగా నాకు హృదయములో పులకరింతగా నిలిచిపోయింది. నాలో పాతరోత జీవిత భయాలన్నీ తొలగిపోయాయి. సినిమాలు సిగిరెట్టు, లోకాశలపై వాంఛలన్నీ సమసిపోయాయి. నా మెదడులో వ్యాధి గత 5సంవత్సరాలుగా బాధించగా అది కూడా పూర్తిగా స్వస్థత పొందింది. దేవుని ధ్యానించుటలో ఆపేక్షకల్గింది. దేవుని వాక్యము మధురమైన రుచిగా తోచింది. ప్రార్థించుట వాక్యము చదువుట సహవాసం ద్వారా నా ఆత్మలో ఎదుగుదల ఆరంభమై క్రొత్త జీవితం ఆనందంగా కొనసాగంది. నేను రక్షణానుభవాన్ని పొందినతర్వాత నా ఉద్యోగములో

మార్పు కల్గింది. దేవుడు నన్ను నా ఉద్యోగాన్ని అధికంగా దీవించారు. కోవాపరేటవ్ సొసైటీ తరపున కొనసాగే వ్యాపారపరమైన గవర్నమెంటులో అసిస్టెంటు సూపర్వైజన్ ఆఫీసరునయ్యాను. నా జీవితంలో అద్భుత మార్పును గూర్చిన సాక్ష్యాన్ని హిందువులకు క్రైస్తవులకు చెప్పుట కారంభించాను. నాకీ ఉద్యోగములో ఆనందం కన్న క్రీస్తుపరిచర్య చేయుటలో అత్యానందమున్నదని గ్రహించాను. దేవుని స్పష్టమైన పిలుపు గ్రహించాను. జాషువాదానియేలు గారు గొప్ప దైవజనుడు ప్రార్థించి నా పట్ల దేవుని పిలుపు స్థిరపరచగా నా ఉద్యోగాన్ని వదిలిపెట్టి బైబీలు పరంగా ట్రయినింగు నాలుగు సంవత్సరాలుగా చదివి పూర్తి చేసాను. వేదాంత విద్యలో దేవుని గూర్చి క్షుణ్ణంగా తెలిసికోగల్గాను. నా విశ్వాస జీవితంలో క్రీస్తును సేవించుటలో సంతృప్తిని, పరమానందాన్ని దివ్యశాంతితో 1971 సంవత్సరం నుండి నేట వరకు ఈ రోడ్ అనే ప్రాంతంలో తమిళ్‌నాడులో దైవసేవకుని సువార్త పరిచారకుడనై సేవలో సాగిపోతున్నాను. సువార్త ప్రకటించు పాదాలు ఎంతో సుందరమైనవి. దేవునికే సదా ఘనత మహిమ ప్రభావము కృతజ్ఞతలు సమర్పిస్తున్నాను. నా బిడ్డలను దైవభక్తితో పెంచు ధన్యతనిచ్చారు. ఉన్నత విద్య నభ్యసిస్తు నా కుమారుడు అబ్రహాము ఇశ్రాయేల్ వ్యాధిగ్రస్తుడైన సమయంలో ప్రభువు స్వరం విని దేవునికి సంపూర్ణ సమర్పణ చేసికొన్నారు. అద్భుతంగా యవ్వనస్తుల మద్య గొప్పగా పరిచర్య చేయుభాగ్యం పొందుచున్నాడు. నేను నా కుటుంబము యెహోవాను సదా సేవిస్తాము. క్రీస్తులో జీవించే భాగ్యము నీకు కలదా? నా జీవిత సాక్ష్యము మీకు మేలుకొలుపు కావాలని నా దీన ప్రార్థన. ప్రభువు దీవించును గాక! ఆమేన్!

ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా

నేనుండునట్లు ఆత్మాభిషేకమునిమ్ము ఆత్మస్వరూపుడా

# ప్రాణభయాన్ని పాలద్రోలిన నా ప్రభువు నా ప్రియమైన రక్షకుడు

**శరత్. జె. బెంగుళూరు**



**కీర్తనలు 25:1**

**"యెహోవాను నమ్మికయుంచువారు కదలక నిత్యము నిలుచు సియోను కొండవలె నుందురు."**

**పరిచయము - బాల్యము :-**

ప్రభువు కృపలో మీకు నా శుభాకాంక్షలు. నా పేరు శరత్. హిందూ కుటుంబములో జన్మించాను. బాల్యమంతా బెంగుళూరులోనె గడిపాను. నేను 1968 సం॥లో జన్మించాను. మా నాన్న ఇంజనీరుగా ఉద్యోగం చేయగా అమ్మయింటి పనులు చూచేది. నేనే ప్రధమ సంతానము కాగా చెల్లి తమ్ముడున్నారు. 1991 నుండి విద్యాభ్యాసము పూర్తి చేసికొని ప్రముఖ కెమిస్ట్రీ శాఖలో ఎమ్మెస్సీ పూర్తి చేసి మంచి సంస్థలో ఉద్యోగములో చేరాను. మా నాన్నగారు ఉద్యోగము నిమిత్తము చాలా ప్రాంతాలు తిరిగేవారు. మేము వివిధ ప్రాంతాలలో అనేక దేవాలయాలను దర్శించేవారము. ప్రతి దినము పూజలు జరిగేవి. వినాయక చవితి పండుగలు, దసరా, సంక్రాంతీ, హోలీ ఆచరించేవారము. మా అమ్మకు యింటి సమీపంలో క్రైస్తవ స్నేహితుల ప్రభావంవల్ల క్రీస్తు విశ్వాసిగా మారింది. మానాన్న 14వ యేటనుండి బైబీలు చదువుటలో ఆసక్తి చూపించారు. చదువులో నుండగా అతిభయంకర ప్రమాదంలో మానాన్న కేవలము క్రీస్తును నమ్మిన విశ్వాసుల ప్రార్థనలవల్ల బ్రతికారు. 2000 సంవత్సరములో పదవీ విరమణ తర్వాత 2006లో తీవ్ర గుండెపోటుతో మరణించారు. నాన్న మాత్రం క్రైస్తవ విశ్వాసంలో నున్నారు. నాకు మరణమంటే చాలా భయంగా ఉ ండేది. మా నానమ్మ 86 సంవత్సరాల వృద్ధాప్యంలో క్రీస్తును అంగీకరించింది. మా తాతగారు మానాన్న బాల్యంలో 5సంవత్సరాల వయస్సులో చనిపోయారు. మా నాన్న బాల్యం చాలా భారంగా గడిచింది. మా నానమ్మ విధవరాలిగా బాధపడుచుండగా శ్రీమతి ఫిలిప్పుగారు ఆదరించి క్రీస్తు ప్రేమను చూపించారు. విద్యాభ్యాసం అవసరమని మెడికలుగా ట్రైయినింగ్‌యిచ్చి ఆమెడిపార్టుమెంటులోనె చిన్న ఉద్యోగాన్నిచ్చారు. ఆమె ప్రోత్సాహంతో

మా నాన్నమ్మ మంచి విశ్వాసిగా మారిపోయింది. ఎలా ప్రార్థించాలో, వాక్యము ఏరీతిగా ధ్యానించాలో నేర్పించి సహవాసంలో పెంచింది. ఈ క్రొత్త విశ్వాసమును బట్టి బంధువులలో స్నేహితులలో చాలా అవమానాలు భరించింది. ఆమె భర్తను కోల్పోయినప్పుడు కేవలము 21 సంవత్సరముల యవ్వనంలో శ్రమలు భరించింది.

పెద్దకులంలో, పెద్దయింట్లో నున్న హిందువుల కుటుంబాల్లో హిందూపురాణాలన్నీ బట్టీ పట్టించేవారు. పూజలు వ్రతాలు క్రమంగా పాటిస్తారు. వాస్తుపాటిస్తూ పూజలలో మా అమ్మ మమ్ములను పెంచింది. దేవుళ్ల పూజలు తర్వాత ప్రసాదం మాకు పెట్టేది. లడ్డూలు చేసేది. 1967 నుండి 1977 వరకు యీరీతిగా జీవించాము. మా అమ్మ అత్తగారైన మా నాననమ్మ భక్తిని గౌరవించి దేవాలయంలో క్రీస్తు ఆరాధలలో పాల్గొనేది. క్రైస్తవ ఆరాధన క్రమము నేర్చుకొని చర్చికి వెళ్లసాగాము. క్రీస్తు ప్రేమ గుర్తించి మా అమ్మ తన ఆచారాలను పూర్తిగా వదలి మరింత ఆసక్తితో క్రీస్తును ప్రేమించసాగింది. 1977 సంవత్సరములో మా నాన్న మద్య ప్రదేశ్‌లో ఉద్యోగము చేసే ప్రాంతంలో ఖనిజాలనిధి ఉ ండేది. మైనింగ్ ఆఫీసరు ఇంజనీరు హోదాలో ఆ ప్రాంతంలో మంచి స్నేహితులుండేవారు. ముఖంగా అంకుల్ పౌలుగారు మా నాన్న గారు సహ ఉద్యోగితో సహ ఆయన సతీమణి మంచి విశ్వాసులు. క్రీస్తు గురించిన సువార్త, కథలుగా ఆసక్తికరంగా వివరించేవారు. దావీదు గొల్యాతు కథ, నోవా ప్రళయము, సృష్టిగాథ, యోనాగాథ ఆహ్లాదకరంగా వివరించేవారు. వినోదకార్యక్రమాలు, క్రమంగా జరిగేవి. అల్లరితో కూడిన ఆటపాటలు ఉగ్యోగస్తులలో జరిగే కూడికలలో బైబీలు కథాకాలక్షేపం చాలా సంతోషాన్ని కల్గించేది. ఎన్నోసార్లు మరణించితే మనమేమవుతామనే ప్రశ్న వేధించేది. నాకసలే మరణమంటే భయం. పౌలుగారి భార్య మాత్రము "బాబూ క్రీస్తును నమ్మిన వారికి పరలోకంలో నిత్యానందము దాచివుంటుంది. క్రీస్తును అంగీకరించి మంచి జీవితం జీవిస్తే ఆధన్యత అందరము పొందగలము మా నిరీక్షణ అదే" అని తెల్పారు.

యోహాను 14:6

"నేనే మార్గమును సత్యమును, జీవమును నా ద్వారానే దేవుని చేరగలరని క్రీస్తు చెప్పారు. నీదే స్వయంగా బైబీలులో చూడు బాబు అంటూ ఆంటీ చెప్పగా నేను ఆశ్చర్యపడ్డాను. బైబీలులో చాలా మంచి మాటలు నాకు ఆనందం కల్గించాయి. నిజమే

వాక్యము రెండంచుల ఖడ్గము గనుక హృదయాన్ని తాకగలదని గ్రహించాను.

1981 వ సంవత్సరములో నేను ఏడవ తరగతిలో నుండగా మరణ భయంతో బాధపడిన నాకు వాక్యము ధైర్యం కల్గించింది. పాప పశ్చాత్తాపము నాలో దుఃఖము కల్గించగా దేవుని ప్రార్థించాను. పరలోకం కావాలనే ఆశ చాల ఉండేది. క్రీస్తు నా హృదయ భావాల్ని గ్రహించి పాపవిడుదల ద్వారా గొప్ప నెమ్మది నిచ్చారు. క్రొత్త తలంపులతో క్రొత్త శాంతితో నా హృదయము వుప్పొంగింది. క్రీస్తు బిడ్డగా మారాను. క్రీస్తునే ప్రేమించి వెంబడించాలని దృఢంగా నిర్ణయించుకోగల్గాను. క్రీస్తును ప్రేమించే యితర భక్తులతో చేరి మంచి పాటలు పాడుచూ, వాక్యం ధ్యానిస్తూ ఆరాధనలలో పాల్గొంటు మంచి తర్ఫీదు పొంది మంచి క్రైస్తవుడనయ్యే భాగ్యము కల్గింది.

1పేతురు 5:8. క్రీస్తుకు విరోధి సైతాను గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగాలో క్రీస్తును వెంబడించనీయక దూరము చేయాలని నిత్యము ప్రయత్నిస్తుంది. గనుక నా యవ్వనంలో మా క్షత్రియ జాతిలో క్రీస్తు విశ్వాసంగల అమ్మాయిలు వివాహము చేసికొనుటకు లభించినందున లోకానికి లోక ఆచారాలకు లోబడి మా అమ్మగారి ఆదేశము మేరకు హిందూమతం ప్రేమించే అమ్మాయిని హిందూ దేవతల సమక్షంలో వివాహము చేసికున్నాను. క్రమంగా క్రీస్తును ప్రేమించుటకు నిర్లక్ష్యంచేసి దేవునికి దూరమయ్యాను. నా భార్యను సంతోషపెట్టుటకు ప్రయత్నించి దేవాలయంలో పూజలలో ఏకీభవించాను. నేను క్రీస్తును నమ్మి బాప్తీస్మం ద్వారా క్రీస్తు పరివారంలో చేర్చబడిన విశ్వాసినే గాని వివాహము ద్వారా నేను భయంకర పాపస్థితిలో చీకటిని కోరుకొన్నాను. 1996 నుండి 2003 వరకు నా జీవితము అశాంతితో అలమటించింది. లోకాశలకు రాజీపడ్డాను.

**క్రీస్తు ప్రేమ నా కష్టాల్లో కన్పించింది :-**

ఆ రోజుల్లో మేము కర్ణాటకలో ఒక చిన్న గ్రామంలో నేను నా భార్య జీవించే రోజుల్లో నా భార్యకు శ్రమ సంభవించింది. పడకపైచేరి దుఃఖంలో ఏడ్చుటవల్ల నేను ప్రశ్నించగా ఆమె కాలికి స్పర్శలేదు వైద్య పరీక్షలలో వింత వ్యాధి కల్గినట్లు నిర్ధారణ చేసారు. ఎంతోకాలము వైద్య సహాయము లభించినన, ఏమాత్రము మార్పు కలుగలేదు. నేను నిరాశతో చాలా దుఃఖించాను. నా శరీరము చల్లబడి కంపించసాగింది. ఒక్కసారిగా

నా మనస్సు గతంలో క్రీస్తు విశ్వాసిగా నున్న కాలములో శాంతిని జ్ఞాపకము చేసికున్నాను. మోకరించి కన్నీటితో క్షమాపణ వేడుకొన్నాను. క్రీస్తే దిక్కు అని ప్రాధేయపడ్డాను.

యెషయా 38:17 "యెహోవా చెవియొగ్గి ఆలకించుము ప్రభువా, నేను చేసిన పాపాలను బట్టి నేనీ శిక్షను పొందాను. నన్ను క్షమించి నా భార్యను స్వస్థపర్చండి. డాక్టర్లు చేయలేనిది పరమ డాక్టరు వైన నీవు చేయగలవు. నీకసాధ్యమైన దేమీ లేదు. నా పట్ల దయచూపండి." అంటూ దీనంగా వేడుకున్నాను.

నా మనస్సుకు కొంత నెమ్మది ప్రశాంతత లభించింది. నా ఉద్యోగమునకు సెలవుపెట్టాను. దేవుడే తన పాదాల చెంతకు చేర్చుటకే నాకీ శ్రమలభించిందని అంగీకరించాను. నిజామ్ ఆస్పత్రికి నా భార్య చికిత్సకై వెళ్ళాను. నా భార్యకు పూర్తి వైద్యము జరుగక మునుపే నా సెలవు గడువు పూర్తయింది. నాకేమీ దిక్కుతోచలేదు. యెహోషాపాతు ప్రార్థించినట్లు "నాకేమీ దిక్కుతోచదు. నీవేదిక్కు అని మొఱ్ఱపెట్టాను.

**క్రొత్త జీవితం ఆరంభము :-**

"ప్రభువు నాకు వాక్యము ద్వారా సహాయము చేసారు.

యెషయా 43:1,2. "నేను నిన్ను విమోచించి యున్నాను. భయపడకుము. పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను. నీవు నా సొత్తు" జలములలో నదులలో అగ్నిలో పడినను నిన్ను రక్షించగలనని అభయమిచ్చారు.

పాత ఉద్యోగము మానివేసాను. చిన్న జీతంతో ఉద్యోగం చేయసాగాను. దేవుడు ఆరోజుల్లో అద్భుతము చేసారు. పాత కంపెనీవారు పెద్ద జీతంతో హైదరాబాదులోనే ఉద్యోగిగా నియమించి 3నెలల జీతాన్ని కూడా అందించారు. యిది దేవుడు చేసిన అద్భుతము. యిది నా జీవితంలో నమ్మలేని నిజం. అద్భుతంగా నా భార్య జీవితం కూడా మెరుగైంది. నా విశ్వాసాన్ని గుర్తించి నా భార్య రక్షణానుభవం పొందింది. నాకు మంచి సహవాసిగా, సహకారిగా క్రీస్తు ప్రేమ నన్ను వెంటాడి సహాయపడింది. 2003లో బాప్తీస్మము పొందింది. క్రీస్తు ప్రేమనుండి మమ్ములనేదీ అడ్డగించలేదు.

"నా విశ్వాస జీవితములో నా నిర్ణయము ఇదే."

రోమా 8:38. “మరణమైన, జీవమైన ఏదైనా క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని నమ్ముచున్నాను. ఆత్మీయాభివృద్ధికి గల సూత్రాలను నేర్చుకున్నాను.

కీర్తనలు 39:1,2 “పాపము చేయకుండుట అదే దోషరాహిత్యము దైవధ్యానము, దీనత్వము, ధనాశవీడుట దైవ చిత్తానికి విధేయత చూపుట, దైవ ప్రార్థన. యివే ఆత్మీయ పరిపక్వతకు సోపానాలివి గ్రహించవలసినదిగా చదువరులందరికీ నా దీన విజ్ఞాపన. మనంతా ఆయన సేవలో మహిమ రాజ్య నివాసులుగా మరణభయాన్ని పారద్రోలు దేవుని హత్తుకొందాము. ప్రభువు తన కృపాదీవెనలు మనకెల్లప్పుడూ అందించునుగాక. ఆమెన్.

“నిన్నే సేవింతునూ....

నిన్నే ప్రేమింతును

నీ సన్నిధిలో మోకరించి నీ నామములో కీర్తించి ఆరాధింతున్. హల్లెలూయ.

# సర్వశక్తిమంతుడు సర్వదా నడిపించే నా రక్షకుడగు క్రీస్తు స్తుతిపాత్రుడు

**అనిల్ పాలా, న్యూజెర్సీ, అమెరికా.**



**యోహాను 5:24. "నా మాట విని నన్ను పంపినవాని యందు విశ్వాస ముంచువాడు నిత్యజీవముగలవాడు. వాడు తీర్పులోనికి రాక, మరణములోనుండి జీవములోనికి దాటియున్నాడు."**

**పరిచయము :-**

ప్రభువు నామమునకు సదా మహిమ కల్గును గాక! నా పేరు అనిల్పాలా ఇండియాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యపట్టణమైన హైదరాబాదులో నా బాల్యమును గడిపాను. నా వంశవృక్షంలో క్రీస్తుతో పరిచయస్తులు లేరు. పాత సాంప్రదాయాలలో హిందూ మతంలో శ్రద్ధగా విగ్రహాలను ఆరాధించే తల్లిదండ్రుల పెంపకములో పెరిగాను. తెలుగు క్యాలెండరులో తిథులు, పండుగలు, బహుక్రమంగా పాటించుచు, సకుటుంబంగా ప్రాముఖ్యమైన పండుగలలో వేడుకసమయాల్లో పుణ్యక్షేత్రాలను దర్శించేవారము. తిరుపతిలో వెంకటేశ్వరుడు మా ఆరాధ్యదైవము. శిరిడిశాయిబాబా మందిరమునకు తరచుగా వెళ్ళి భక్తితో ఆరాధించేవారము. ముక్కోటి దేవతలు మాకు ప్రియమైనవి.

**నా బాల్యము :-**

నేను బాల్యంలో చాలా నెమ్మదస్తునిగా నుండేవాడిని. పురాణ గాథలంటే చాలా యిష్టపడేవాడిని. రాముడు కృష్ణుడి కథలు చదివి ఆనందించేవాడిని. మా నాన్న ఇంజనీరుగా ఉద్యోగం చేసేవారు. అమ్మ యింటి వద్ద వుండేది. నేనే యింటికి పెద్దవాడినిగనుక మా తల్లిదండ్రులు నేను తమ్ముడు, హిందూ సాంప్రదాయాలలో సంస్కృతిలో పెరగాలని పెద్దలను గౌరవించాలని ఆశించేవారు. ప్రతి తల్లిదండ్రుల కోరికలు అట్టివేకదా! గొప్ప విద్యావంతులుగా ఉత్తమ పౌరులుగా గౌరవము తెచ్చేరీతిగా జీవించాలని ఆశిస్తారు, అయితే నేను మాత్రము చిలిపిపనులు చేస్తూ అల్లరిగా ఆటపాటలలో ఆసక్తి చూపేవాడిని వాలీబాలు,

గోళీలు, క్రికెట్ ఆటలు యితర పిల్లలతో రోడ్డుపై ఆడుటలో యిష్టత కల్గియుండేవాడిని. మాతల్లిదండ్రుల అంచనా మేరకు మంచి మార్కులు తెచ్చుకొనేబిడ్డగా లేను. నా చిన్ననాటి జ్ఞాపకాలలో చిన్న చీటీలు కాఫీలు వ్రాసి అత్తెసరు మార్కులు తెచ్చుకునేవాడిని ప్రమోషను మార్కులు సంపాదించాను. అనగా పాస్ మార్కులతో కాక బోటా బోటీగా మార్కులు తెచ్చుకొన్నాను. రిపోర్టు కార్టులు కనుమరుగయ్యేలా మంచి మార్కులు సంపాదిస్తున్నట్లు నటించేవాడిని. నేను మా అమ్మను చాల ప్రశ్నలతో వేదించేవాడిని. మహాత్మాగాంధీ గారు చనిపోయారని తెలియని 8 సంవత్సరాల వయస్సులో ఆయన వెదురుబొంగులా పొడుగ్గా ఎదిగిపోయి వుంటారనుకొనేవాడిని. యిప్పుడెక్కడ వున్నారమ్మా అని అడిగాను. అప్పట్లో నాకు మరణము గూర్చిన అవగాహన లేదు. హైస్కూలులో ప్రవేశించిన తర్వాత మరణము తప్పదని తెలిసి చాలా భయపడ్డాను. నిరాశతో నేను కూడా మరణము ఎదుర్కోవాలని తలంచాను. భయమువల్ల భక్తితో దేవాలయాలు దర్శించేవాడిని. నాలో నాకు చాలా ప్రశ్నలుండేవి. మాకు ముక్కోటి దేవతలెందుకున్నారు? పాము, కోతి, ఏనుగు జంతువులు దేవుళ్లని ఆరాధిస్తావెందుకు? కొందరి దేవుళ్లకు పెండ్లి ళ్ళు అవసరమా? రాజ్యాలు సంపాదించాలంటే రాక్షసులతో యుద్ధాలు చేయాలా? సరియైన జవాబులు నేను పొందలేదు. ఎలాగైనా తల్లిదండ్రులను సంతోషపెట్టాలనే ఆలోచనలుండేవి. తప్పు చేస్తున్నానని తెలిసి కూడా, సిగరెట్లు త్రాగుడు అలవాట్లు స్నేహితులవల్ల నేర్చుకున్నాను. నాలో నాకే బాధ నేరభావన కల్గి మరణము గూర్చి భయంతో నుండేవాడిని నిజదేవుడెవరు? యీ ప్రశ్నకు జవాబు కావలన్న తపన నన్ను నిరంతరము వేధించేది. ఎవరితో చెప్పుకోలేని నిస్సహాయుడనయ్యేవాడిని.

రోమా 8:28

"దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము.

నా జీవితంలో క్రీస్తుని స్వకీయ సంపాద్యముగా ఆయన కౌగిలిలో ఆనందించాలనే కోరికతో నాకు ఒక క్రైస్తవ విద్యార్థి ద్వారా క్రైస్తవ జీవితానుభవాలు పొందుటకై ఆయన ఏర్పాటు మేలుకై జరిగించారు. నా కాలేజీ జీవితంలో నా కున్న స్నేహితుడైన క్రైస్తవునితో నా మనస్సులోని భావాలన్నీ చెప్పుకొనేవాడిని. ఒక రోజు నారాయణ గూడా ప్రాంతంలో

నుండగా గోడపైనున్న దయామయుడి సినిమా పోస్టరు కన్పించింది. ఆ పోస్టరు ఆలోన కల్గించింది. క్రీస్తు సిలువపై వ్రేలాడుచూ, రక్తసిక్తమైన శరీరముతో ముఖవర్చస్సు సురూపము లేని వానిగా అసహాయతతో వస్త్రహీనునిగా చూచాను. ఎందుకీ క్రైస్తవుల దేవుడు గొప్ప బాదలకు గురై కౄరమైన సిలువ మరణానికి గురయ్యాడేమి? మా హిందూ దేవతలు అలంకారాలతో అందమైన వెండి కిరీటధారులై ఆరాధించబడుచుండగా ఈ దీనస్థితి ఎందుకు సంభవించింది? యీ భావాలన్నీ క్రైస్తవ స్నేహితునితో సంప్రతించాను, చాలా విలువైన సంప్రతించాను, చాలా విలువైన జవాబునందించాడు.

"మీ హిందూ పురాణాలలో భగవద్గీతలో కృష్ణుడు అర్జునితో చెప్పిన మాటలు మహాభారత యుద్ధంలో నీతగలవారిని విడుదల చేస్తూ చెడుపరిహారం చేస్తూ ధర్మస్థాపనచేయుటకు యుగయుగములకు నేను అవతరిస్తాను.

ఈ మాటలకు విభిన్నంగా క్రీస్తు దయతో ప్రేమతో పల్కిన మాటలు విలువైనవి,

"యేసు యీ లోకానికి పాపులను రక్షించుటకై వచ్చారు. నీతిమంతులకై రాలేదు గానీ పాపులకొరకై మరణించి హింసలతో మరణము చెందారు.

మార్కు 2:17

"రోగులకేగాని ఆరోగ్యము గలవారికి వైద్యుడక్కరలేదు. నేను పాపులనే పిలువవచ్చితిని గానీ నీతిమంతులను పిలువరాలేదని వారితో చెప్పెను" నా స్నేహితుని వివరణ నాకు ఆలోచన కల్గించింది. అందరి పాపాలు క్షమించి, రక్షన నిచ్చి పరలోక భాగ్యమిస్తారని చెప్పగా విన్నాను. నన్ను నమ్మినవారికి నిత్య జీవములభిస్తుందని క్రీస్తు చెప్పిన మాటలు నాకు నచ్చాయి. ఒకడు లోకమంతా సంపాదించుకొని ఆత్మను పోగొట్టుకుంటే ఏమిలాభము ఆత్మను కాపాడుకొనుటకు నిత్య జీవం పొందుటకు సూటైన సత్యాలు నా హృదయంలో అలజడి రేపింది. ఈ క్రీస్తును గూర్చిన ప్రతిమాట అర్ధవంతంగా మనస్సుకు ప్రశాంతత కల్గించాయి. క్రీస్తు పల్కిన మాటలు వింతగా తోచాయి. నిజదేవుడే గొప్ప ధైర్యంతో చెప్పగలరు.

"నేనే మార్గము, సత్యము జీవమునైయున్నాను" నా పురాణాల సారంశములో యీ రీతిగా లేదు కద! ఈ క్రైస్తవుల భావాలు వివరంగా వినాలనే ఆశకల్గింది. వారంతా వారి జీవితానుభవాలు వారు క్రీస్తును ప్రేమిస్తూ ప్రార్థన అనేవారి హృదయంలోనుండి పలికే

మంచి మాటలు క్రీస్తు బోధలు, బైబీలులో స్వస్థతలు క్రీస్తు చేసిన అద్భుత కార్యాలన్ని విని ఆశ్చర్యంతో ఆనందంతో స్వీకరించాను. నా ఆత్మీయ నేత్రాలు ప్రభువు తెలిరిచారు. నా హృదయ స్థితిని ప్రప్రధమంగా గ్రహించాను. నేను పాపినని గుర్తించి బహుగా దుఃఖపడ్డాను. నేను మంచి వాడనని నా తల్లిదండ్రులు, స్నేహితులు నమ్మారు. నా సమాజం కూడా నా వ్యక్తిత్వము మంచిదని తలంచేవారు. నా పాపాలు నన్ను వెంటాడగా నా రహస్యపాపాలు నన్ను వెక్కిరించగా నా బాధను కన్నీళ్ళతో వ్యక్తపరిచాను.

రోమా 3:23

"అందరూ పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" అని నాకర్ధమయింది. ఎంత పాపినైనను యేసు చేర్చుకొనుననే సత్యాన్ని ఆశ్రయించాను. ప్రయాసపడి భారము మోయువారిని క్రీస్తు ఆహ్వానించి విశ్రాంతి, శాంతినిస్తానన్న వాగ్దానమును పూర్తిగా నమ్మాను. క్రీస్తు గూర్చి మరి ఎక్కువగా తెలిసి కోవాలనే వాంఛ తపన నాలో ఆరని జ్వాలవలె దహించసాగినందున క్రైస్తవ స్నేహితులతో కలిసి హెబ్రోను మందిరమునకు వెళ్ళుగకారంభించాను. వాక్యము రెండంచుల ఖడ్గము  వలెనన్ను తాకింది. శక్తిగల ప్రసంగాలు నాతో సూటిగా పనిచేసాయి. నిజ పశ్చాత్తాపము, మారుమనస్సు అవశ్యకత, పొందు సోపానాలు, నీటి బాప్తీస్మము అనుభవాలు వంటి ఆత్మీయ పరిజ్ఞానమును పొందాను. తప్పిపోయిన కుమారుని పాప స్థితిలో తండ్రిని చేరి పశ్చాత్తాపంతో తండ్రి క్షమను పొంది ఆనందించిన రీతిగా నేను దేవుని పాదాలనాశ్రయించాను. పేతురు మొదటి ప్రసంగసారంశము గ్రహించాను. పేతురు మొదటి ప్రసంగసారాంశము గ్రహించాను.

యెషయా 1:18

"నా పాపములు ఎఱ్ఱనివైనను హిమము కంటె తెల్లగా మారునని నమ్మాను నా హృదయము వింతగా మారింది. క్రీస్తు అందించిన రక్షణను స్వీకరించగా అత్యానందభరితుడనై వింత శాంతి నాలో జీవజలనదిగా ఉబికి ప్రవహించింది. లేఖనాల ద్వారా అతిస్పష్టంగా నాతో ప్రభువు మాట్లాడసాగారు.

నా రక్షణ స్థిరత కాధారమైన దైవవాక్యము మరువలేను.

యోహాను 5:24

"నా మాట విని నన్ను పంపిన వానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు. వాడు తీర్పులోనికి రాక మరణమునుండి జీవములోనికి దాటియున్నాడు. ఈ రీతిగా నా రక్షణానుభవము అకస్మాత్తుగా జరిగిన ఘనకాదు గానీ అది కొనాసాగేదిగా మరింత క్రీస్తుకు సన్నిహితంగా జీవించే కృపనిచ్చింది.

1989 నుండి 1995 వరకు విశ్వాసయాత్ర కొనసాగింది. ఆత్మీయ పరిపక్వత చేరిన తర్వాత బాప్తీస్మమునకు సిద్ధమయ్యాను. ఎందరో దైవజనులు, విశ్వాసుల సహవాసాలు నన్ను ఆత్మీయజ్ఞాన సముపార్జనకై చేయూతనందించాయి. దేవునికి వారికి నేనెన్నడూ ఋణస్తుడను. ఆ తర్వాత 1996 వ సంవత్సరములో నారాయణ గూడా బాప్టిస్టు సంఘములో నీటి బాప్తీస్మము తీసికున్నాను. తండ్రి కుమార పరిశుద్ధాత్మ నామములో ఆత్మీయంగా క్రీస్తు ప్రేమలో అతి మధుర సస్సంబంధాలను పెంపొందిచుకున్నాను.

వాక్యబలం వల్ల నాలో ఎన్నో ప్రశ్నలు భయాలు ఆందోళనలన్నీ సమసిపోయాయి. నా పట్ల దేవుడెన్నో అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు చేసారు. అనుదినం, క్షణం నా చేయి పట్టి నన్ను నడిపిస్తూ, సంరక్షిస్తూ, ప్రోత్సహిస్తూ, హెచ్చరిస్తూ గొప్ప కాపరిగా నాయకునిగా నిలిచారు.

నా యోగ్యతబట్టి కాదుగానీ ఆయన ఉచిత కృపతో నా ఇంజనీంగు విద్యలో విజయాన్నిచ్చారు.

**అమెరికా ప్రవేశము – వివాహము**

దేవుని ప్రణాళికలో నా విద్యను బట్టి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అమెరికాలో ప్రవేశించు ధన్యత పొందాను. క్రొత్త స్నేహితులు, క్రొత్త సహవాసంలో ప్రభువేతోడుగా నీడగా నన్ను నడిపించసాగారు. ఒంటరి జీవితంలో నాకు విశ్వాసియైన భార్య కొరకు ప్రార్థించి కనిపెట్టాను. నా బంధువులు తల్లిదండ్రులకు నా విశ్వాసము గూర్చి గౌరవము లేదు. నా ఒంటరి పోరాటంలో ప్రభుని ఆదరణ పొందాను నా కొరకై వధువును ప్రభువు అద్భుతంగా సిద్ధపరచి, క్రైస్తవ విశ్వాసిగా నావలె క్రైస్తవ స్నేహితురాలి ప్రభావంతో క్రీస్తును నమ్మి రక్షణానుభవం బాప్తీస్మము పొందిన పావని నా కొరకు ఆంధ్రప్రదేశ్‌లో వేచియున్నట్లు

గ్రహించాను. ఎమ్.టెక్. ఉన్నత విద్యను పొంది ఆధునిక భావాలు కల్గి ఆదర్శవంతమైన మంచి నడవడిక కల్గిన జ్ఞానవంతురాలుగా పావనినిన పాస్టరు గారివల్ల పరిచయం చేసికున్నాను. అనుకోని రీతిగా అమెరికానుండి హైదరాబాదు చేరిన కొన్ని రోజులలో పావని సంబంధము నంగీకరించగా అద్భుతంగా క్రైస్తవ వివాహము జరుగగా నేను, పావని హృదయపూర్తిగా ఆనందించి దేవుని స్తుతించి ఘనపర్చాము.

నా ఆత్మీయ యాత్రలో మంచి స్నేహితురాలిగా, భార్యగా నా జీవితం సుఖంగా సాగింది. ఎందరో భక్తులు సహకారము పొందాము. ప్రవచనాత్మకంగా మాకు బాబును దేవుడిస్తారని వాగ్దానము పొందాము. మత్తయి 1:14 క్రీస్తు వంశావళిలోనున్న సాదొకు ఆశీర్వాదకరమైన సేవ చేయగలడని తెల్పారు.

రోహిత్ సాదోకు అని పేరు పెట్టాము యీ అనుభవంతో యెహోషువావలె నేనును నా యింటివారును యెహోవాను సేవించెదమని చాటిచెప్పగలము. కేవలము దేవుని దీవెనకు యోగ్యులనుగా ప్రభువు చేసారు.

విశ్వాసయాత్రలో శోధనలు

నేను నా స్వంత యిష్టతలో మతం వదిలి క్రీస్తు మతంలో కలిసిపోయానని మా తల్లిదండ్రుల అభియోగం మా తల్లిదండ్రులిద్దరూ నా నిర్ణయాన్ని వ్యతిరేఖించారు. నా నమ్మకాన్ని పూర్తిగా వదులుకోవాలని లేనిచో మరణించుటయే మార్గమని నన్ను ప్రాధేయపడి క్రీస్తును వదలాలని కోరారు. నా కాళ్ళుపట్టుకొని బ్రతిమిలాడారు. నేను బాధతో వారి కొరకై ప్రార్థించాను. “ప్రభువా, మా ప్రియమైన తల్లి దండ్రుల ఆత్మీయ నేత్రాలు తెరవండి సత్యదేవుని కనుగొని, స్వరం వినేధన్యత నీయండి. ఆమెన్”

యిటీవల రెండవ సంతానం కొరక రావే చర్చి ప్రెయర్ సెల్‌లో అందరము ప్రార్థించగా నా భార్య పావని గర్భవతి నవంబరులో 2011లో బాబును పొందాము.

హెబ్రీ 12:2 యేసువైపు చూచుచూ, ప్రతి భారమును ఆయనపై నుంచి సాగిపోతున్నాను.

నాలో దేవుడు ఆరంభించిన గొప్ప కార్యము కొనసాగిస్తాడని నిరీక్షణ కల్గి యున్నాను. నా కొరకై మరణించి తిరిగి లేచిన క్రీస్తు నిత్యత్వంలో గొప్ప ప్రతిఫలాన్ని దాచారని నా

నమ్మిక. మేరీలాండ్, అమెరికాలో సోషల్ సెక్యూరిటీ ఆఫీసులో ఉద్యోగిగా నిలిచాను. కొందరు క్రైస్తవులుగా నున్న హిందూ మతంలో నుండి వేరైన స్నేహితులతో మంచి ఆత్మీయ సహవాసం కల్గి ఆనందిస్తూ వున్నాను. న్యూజెర్సీలో నెలకొకసారి తెలుగువారి మధ్య జరిగే ఆద్యాత్మిక కూడికలలో నేను పావని సాక్ష్యాలను చెప్పుకొన్నాము. దేవుడు మమ్ములను ఆయన మహిమార్థము నిలువబెట్టారు. స్థానిక సంఘాలలో, క్రైస్తవ విశ్వాసులతో మంచి బంధాలనేర్పరచుకొని ప్రార్థనా సెల్‌లో పాల్గొని భక్తిగల విశ్వాసులతో విశ్వాసాన్ని పంచుకుంటున్నాము. అడిగినవన్ని యిచ్చే దేవుని కల్గిన క్రైస్తవ విశ్వాసులమైన మనము దేవుడేర్పరచుకున్న యాజక సమూహము. యింత గొప్పరక్షణను నిర్లక్ష్యము చేయరాదని నా ఆకాంక్ష. ప్రియ చదువరీ, విగ్రహముల శక్తినుండి సజీవుడైన క్రీస్తును వెంబడింపే గొప్ప ధన్యత నాకు పావనికిచ్చారు. మనమంతా క్రీస్తు రక్తంలో సన్నిహితులము క్రీస్తు ప్రేమను చాటుటకు త్వరపడదాము ప్రభువుకృప మనలో వుండుగాక ఆమెన్.

కృపామయుడా, నీలోన, నివసింపజేసినందున,

ఇదిగో నా స్తుతుల సింహాసనం. హల్లెలూయ.

# హ్యాపీ మదర్స్‌డే అమ్మా

**అబీగయిల్, అమెరికా.**



**యెషయా 66:12. "ఒకని తల్లి వానిని ఆదరించునట్లు నేను మిమ్ములను ఆదరించెదను."**

**యెషయా 46:3,4. మనము నమ్మిన దేవుడు గర్భమున పుట్టినది మొదలు భరించువాడు. ముదిమి వచ్చువరకు ఎత్తుకొనువాడు. దేవుని ప్రేమను గుర్తించుటకే భూమి మీద తల్లులను ఏర్పరచినాడని నా నమ్మకము.**

**బాల్యము :-**

నా బాల్యమునుండి నా అమ్మ స్పర్శ, ఆమె తీయని పలుకులు చీకటి అనుభవాల్లో నవ్వించేనేర్పు, మరపురాని మధురజ్ఞాపకాలు, చాలాసార్లు మా మధ్య అభిప్రాయబేధాలు కల్గేవి. అవి తామరాకు మీద నీటిబొట్టువలే జారిపోయేవి. నిస్వార్ధానికి మరొక పేరు అమ్మ. యింటిలో కష్టించి పనిచేసే మరమనిషా అనిపిస్తుంది. అలసట ఎరుగని వ్యక్తిగా ప్రతివ్యక్తి అవసరాలు గమనించే సామెతల గ్రంధంలో 31 అధ్యాయంలో చాల లక్షణాలన్ని ప్రతి అమ్మలో తప్పకవుంటాయి. ఆమె వెన్నెముక నిటారుగా నిలిచినట్లు తన మార్గాలెన్నడూ తిన్ననివిగా వుండేవి. నా తల్లి ప్రతిమాటలో గాంభీర్యము,చిరునవ్వు, నిబ్బరము, ప్రశాంతత కన్పించేది. ఇతరులకిచ్చే సమయము, ప్రేమ, సహకారము ప్రశంసనీయాలు. నా తల్లిగా అమ్మనుంచిన దేవునికి కృతజ్ఞత చెల్లిస్తాను. నా అమ్మగా నుండుట నా అపురూప భాగ్యము.

అమెరికాలో సుఖజీవనంచేస్తున్న మా చిన్న కుటుంబము ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా కేరింతలతో నా బాల్యమంతా సాగిపోయింది. మా నాన్న దగ్గరనుండి ఒకరోజు ఫోను పిన్నివాళ్ళింటో గడుపుట మాకెంతో యిష్టం. పదిరోజులు సర్దాగా గడిపే రోజుల్లో మధ్యలో వచ్చిన ఫోను మమ్ము బాధించింది. అమ్మాయిలూ, మిమ్మలను మనంటికి తీసికొని వెళ్ళుటకు అమ్మ నేను అన్నయ్య వస్తున్నాము. సిద్ధంగా వుండండి." యీ మాటలు వింటూ వెంటనే సిద్ధపడ్డాము.

మా అమ్మ చాల మౌనంగా చూస్తూవుంది. యిల్లు చేరి కారు దిగిన వెంటనే మా

అమ్మ ఆరోజు నోరు తెరచి మెల్లగా "నాకు కేన్సరు వ్యాధి వుందని డాక్టర్లు తెల్పారమ్మా" అంది. ఒక్కక్షణం మా గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. అవాక్కయిపోయాము. కళ్ళనిండా నీరునిండాయి రక్తం లేక ముఖం పాలిపోయింది. యీ వ్యాధి సోకిన ప్రత్యేక స్థలము పేంక్రియాస్‌లో జబ్బు అన్నారు. ఒంటికి శక్తిని ప్రసాదించే ప్రాముఖ్య విభాగం. దానికి చికిత్సలేదు. బ్రతికే అవకాశాలు చాలా తక్కువ. నా అక్క నేను ఆ క్షణం బిగ్గరగా రోదిస్తూ అమ్మ కౌగిలి చేరాము. "అమ్మాయిలూ, నేను చాలా చింతిస్తున్నాను. నాకీ ప్రమాదకరమైన వ్యాధి వల్ల మీకు త్వరలో దూరం కాగలను. ఏంచేద్దాం? మౌనంగా భరించాలికద! "ఎంతో నిబ్బరంగా కన్నీరులేని పొడి కండ్లతో గొంతులో తడిబాటు లేక నిర్లిప్తంగా పలికిన మాటలు మమ్ములను ఆశ్చరపర్చాయి. మాకు అంతంలేని దుఃఖంతో కృంగిపోయాము. మేమంతా మా యిట్లో పెద్ద గదిలో చేరాము. మా అన్నయ్య వదిన, అక్క నేను, అమ్మ నాన్న అంతా కలిసి కూర్చుని ఒక్కొక్కరము ఒంటరిగా ప్రార్థనలు చేస్తూ కొంతసేపు గడిపాము. ఏదో ఒక అద్భుతం చేసి మా అమ్మను బ్రతికించాలని దీనంగ దేవునికి కన్నీటితో ప్రార్థించాము. కొన్ని గంటలలో మాకు జీవితం పట్ల దృక్పంధ చాలా మారిపోయింది. నాకప్పుడు 15 సంవత్సరాల వయస్సులో జీవితము ఎన్నటికీ గ్యారంటీగా ముగింపు సుఖాంతము కాదనిపించింది. నేనొక పెద్దవ్యక్తిగా బాధ్యతలు భావించాను. నేను మా అమ్మ ఆరోగ్యం పట్ల శ్రద్ధవహించాలంటే ఆమె మాకొక పసిపిల్లవలె ఆలనా పాలనా చేయు బాధలన్నీ స్వీకరించాలని నిర్ణయించాము. నిస్సహాయ స్థితిలో ఆమెకు  చేయూత నీయాలని నా ఆకాంక్ష, ఆమె అపురూపమైన ప్రేమను మరువగలనా? ఆమె పనులలో నేను సహకరించుటను ఒక్క చూపులో పసిగట్టి, ప్రతి పనిలో కృతజ్ఞత చూపుచూ నేను నిన్ను ప్రేమిస్తున్నాను.

యీ శ్రమవల్ల మా జీవితంలో ఏది అతి ప్రాముఖ్యత నిస్తాయో గ్రహించే విచక్షనా జ్ఞానము కల్గింది. ప్రతి పనిలో అవగాహన, శ్రద్ధ, సమయస్ఫూర్తి, అకుంఠిత దీక్షతో పనిచేయు నేర్పు ఓర్పు నేర్చుకున్నాము. నా తల్లి అనారోగ్యసమయాల్లో ఎక్కువ సమయాన్ని ఆమెతో గడపాలని ఆశించేదాన్ని. ఆమె యిష్టాలు, ఆమె భావాలు, ఆమె పనులన్నీ చాలా వివరంగా గమనించేదాన్ని. త్వరలో ఆమెను చూడలేనన్న భావం నాగుండెల్ని పిండేసే బాధ తన్నుకొని వచ్చేది. ఊహించిన రోజు రానేవచ్చింది. శరీరమంతా వ్యాధివల్ల నీరసించింది. చిరునవ్వుతో కష్టాన్ని సహిస్తూ మమ్ములను స్పర్శిస్తూ, ఎన్నో విలువైన జీవిత సత్యాలు బోధిస్తూ, ఆమె ఎక్కువ ప్రేమించి సేవించిన క్రీస్తు సన్నిధిలో నిత్యత్వం గడపాలని ఆశిస్తూ ప్రభువు దూతలు నన్ను పిలుస్తున్నారు. క్రీస్తుతో జీవించు ఆనందం.

యిహలోక బాధలన్నీ సమసిపోతాయి. నా కాలోకం కావాలని ఉంది. మిమ్ములను తల్లివలె కాపాడుదురన్న నమ్మకం నా కుంది. ఆ దేవుడే గర్భంలో నున్నప్పటినుండి నాకన్న ఎక్కువ ప్రేమిస్తారని నమ్మండి. ఆయన చేతులకేమీ జీవితాలు అప్పగిస్తున్నాను. సెలవా మరి అంటూ మౌనంగా కళ్ళుమూసింది. ఆకస్మికమరణమునకు బదులుగా కొంతకాలము మాతో అర్ధవంతమైన విలువైన కాలము నిచ్చిన దేవునికి కృజ్ఞత చెల్లించాము. అంత్యక్రియలు ఘనంగా పూర్తయ్యాయి. జ్ఞాపకార్ధకూటంలో తల్లిని గూర్చి విలువైన భావాలు సంఘసభ్యులంతా వివరించుట నాకెంతో ఊరట నిచ్చాయి.

అమ్మంటే ఏమిటి?

మొదటిది కడుపునిండా కన్నీళ్ళు

నాకు తెలిసిన అమ్మ ఈ రెండుభావాలు ఎందరో కవిత్వాలు వ్రాసారు గానీ కడుపునిండా కన్నీళ్ళు అంటే? అదే ప్రసవ వేదనను చూచాము విన్నాము. బిడ్డను కడుపులో మోసినంత సేపూ తల్లికి ఎన్ని కష్టాలు! తిండిసహించక పోవడం, వాంతులు కావడం, కడుపు నొప్పి, అందమైన శరీరం దూరమవడం, అనారోగ్యం, నిండు బరువు మోసే తల్లిని చూస్తే పాపం! అనిపిస్తుంది.

తెల్లని రక్తం అంటే ఏమిటి?

పసికందు భయపడరాదని తన రక్తం రంగును కూడ మర్చగల ప్రేమ అమ్మది. తన రక్తాన్నే మార్చి ప్రాణంపోసే తల్లిపాలు తెల్లని రక్తమే కదా! ఆ రక్తము పంచుకున్న బిడ్డలుగా మా అమ్మకు నేను మా అమ్మకు మీకు రీచార్జ్ కావాలి! అదే నా ప్రార్థన.

**రెండవ వ్యక్తి తెల్పిన మాటలు :-**

ఎంత చెప్పినా, ఎంత వ్రాసినా తృప్తికలగడం లేదు. ఎంతపెద్ద గొంతుతో అరచిచెప్పినా యింకా మిగిలే వుంటాయి నాలో అమ్మపట్ల ప్రేమభావాలు తరగనివి. ఎన్ని అనుభవాలు! ఎందరి అనుభవాలు, ఎన్ని సందర్భాలు? ఎంత? అందరూ తిరిగిపోయినా అమ్మ మిగిలే వుంటుంది. కాయవద్ద, కారువద్ద, కూరవద్ద, రేవువద్ద నా కోసం ఎదురుచూచేది? ఎండలో నడిచివస్తుంటే చన్నీళ్ళతో కాళ్ళు కడిగేది. జ్వరం వస్తే నిద్రమాని చిక్కిపోయిన అమ్మ ఆకారం మర్చిపోగలనా? తప్పటడుగులు వేసేకాలంలో యవ్వనంలో ఆసరాగా అమ్మ నిలిచింది. అమ్మ గుండెల్లో ఎందరి తప్పుం

జాచితాలో అయినా అదే ప్రేమా మన తప్పు చిట్టాను కప్పేసింది. సూర్యోదయానికి ముందే లేచి అర్ధచంద్రోదయ తర్వాత పడకకు చేరుతుంది. అవునా?

తన ఆరోగ్యం, సౌకర్యం ఎన్నడూ ఎవ్వరూ పట్టించుకోకపోయినా అందర్ని పట్టించుకునే అమ్మ – ఎంత దేవుని కాపుదల! రాత్రి పగలు వెయ్యి కళ్ళతో నిన్ను నన్ను కాపాడే అమ్మ. అన్ని సమయాల్లో శ్రద్ధగ గమనించుకొనే అమ్మ నీ కోసం వెలుగుతున్న దివ్వె. తన కున్నదంతా మనదే అయినా, మనం పట్టంచుకోని అమ్మ ఇప్పుడెక్కడ దొరుకుంది. ఈ ఋణం ఎలా తీర్చుకుంటాము? అమ్మ నీకై పరలోకం వెలిగించిన దీపం అమ్మ, ప్రభువును నమ్మిన అమ్మ నిరంతరము నీకోసం ప్రవహించే జీవం. జ్ఞాపకాల్లో ఇంకా బ్రతికేవుందా? ఆమెను నువ్వు మర్చిపోయినా ఇంకా గోడమీద నవ్వుతూనె వుంది. అమ్మ అలనాటి ఫోటో అమ్మా, అని ప్రేమతో పిలవాలి. మన కోసం ఎదురుచూచేరెండు కళ్ళకు, అలసిన గుండెకు కాస్త ఉపశమనం కల్గించాలి. అందుకే దేవుడు అమ్మతో పోల్చుకున్నాడు. ఒకని తల్లి ఆదరించినట్లు తెల్పారు.

బావురమని ఏడ్చితే అమ్మ గుండె తరుక్కు పోతుంది. ఏడ్వకు, దేవుడున్నాడు బాబూ అంటూ ఆదరిస్తుంది. అంత విలువగలదే అమ్మ. ఆ ప్రార్థనా కూటంలో అమ్మను గూర్చిన అద్భు భావాలు నా కుటుంబానికెంతో ఊరట కల్గించాయి. అమ్మలేకపోయిన అమ్మవలె ఆదరిస్తానన్న దేవుడు నన్ను నా కుటుంబాన్ని ఎంతో ఆదరిస్తూ నడిపిస్తున్నాను. అమ్మ తీపి జ్ఞాపకాలతో నిబ్బరంగా దేవుని స్మరిస్తూ ప్రతిదినము గడుపుట ఎంతో ఆహ్లాదకరంగా నెమ్మదితో శాంతితో నామనస్సు నిండిపోతుంది. నా జీవితంలో అమ్మ జ్ఞాపకాలవంటి జ్ఞాపకాలు మిమ్ములను వెంటాడుతున్నాయా? నా జీవితంలో అమ్మ ప్రేమను మించిన ప్రేమతో ప్రేమించే రక్షకుడగు క్రీస్తును ప్రేమించాలని గ్రహించు. దేవుని కృప మీతో ఉండును గాక!

"నా తల్లి మరచినా, నా తండ్రి విడిచినా,

నను వీడక కాపాడిన ఓ ప్రేమ స్వరూపా

# క్రీస్తుతో నా ప్రయాణము క్రొత్తజీవితము

## (నయాజీవన్)



By Cathy Douglas

**క్యాతి దగ్లస్, అమెరికా, కెన్యా.**

**బాల్యము :-**

నా బాల్యము అమెరికాలో గడిచింది. ప్రస్తుతము నయాజీవన్ అనే నూతన పేరుతో దేశవిదేశాలలో క్రీస్తును పరిచయం చేస్తూ ఒక సంస్థను ఆరంభించి కొనసాగించు ధన్యత ప్రభువిచ్చారు. నా బాల్యంలో ఎందుకో చాలా ఆలోచనలు కల్గివుండేదాన్ని. ప్రపంచంలో చాల అన్యాయం సంచారం చేస్తుందని భావించాను. నేను కె.జి.చదివేరోజుల్లో నన్ను ఒక అబ్బాయి. "ఓ చైనా అమ్మాయి పిలిచి, నా కాలు దగ్గర అరటిపండు తొక్కపడవేసాడు. నన్ను చాల హేళనచేసేవాడు. కండ్లలోనీరు కారగా నేను అనుకున్నాను." నేను చైనా అమ్మాయిని కాదు. నన్ను అన్యాయంగా నిందించాడు. నా పట్ల అతని ప్రవర్తన చాల అన్యాయంగా తోచింది. పాపము, అధర్మమంటే యిదేనా అని ఆలోచించసాగాను. క్రమంగా నాకు వయస్సు పెరిగే కొలదీ, పాపనైజము నాలోనె ఉందని తెలిసికున్నాను. ఒకరోజు నేను మా అన్నయ్యను ఏడిపించాలని ప్రణాళికతో, అతని చిన్న తాళము చెవిని దాచాను. ఆ తర్వాత మా యింటి పైకప్పుపై విసిరివేసాను. సరే, మా అన్నయ్య తాళం కోసం తెగబాధపడి వెదికాడు. నన్ను అడిగాడు. నాకేమీ తెలియదని అబద్ధమాడాను. మరొకసారి మా అమ్మకు తెలియకుండా నా గదిలో నున్న చిల్లరడబ్బులు దొంగతనము చేసాను. నేను దొంగనని దొరికిపోతానేమోనని భయపడ్డాను. కొంతకాలమయ్యాక నా మనస్సాక్షి బాధించగా తిరిగి నేను తీసిన వద్ద ఆ సొమ్ము పెట్టేసాను. నాకప్పుడు మనశ్శాంతి లభించింది. మా అమ్మ నన్ను చిన్నతనంలో చర్చికి, సండేస్కూలునకు తీసికొని వెళ్లేవారు. చాలా భక్తి ప్రభావంతోనే పెంచారు. చాలా మంచి ప్రసంగాలు వినేదాన్ని చాలా వివరంగా పాపము, పశ్చాత్తాపము, రక్షణ, మారుమనస్సు గురించి వినేదాన్ని. నన్ను దృష్టించిన సృష్టికర్త దేవుడు నన్ను అతిగా ప్రేమిస్తున్నాడని స్పష్టంగా గ్రహించాను. దేవుడు నా నుండి మంచి ప్రవర్తన ఆశిస్తున్నాడనియు, నా తీరు ద్వారా దేవుడు గౌరవాన్ని, మహిమను పొందాలని కోరుకుంటున్నాడని గ్రహించాను. నా పాపస్థితిని గ్రహించి క్షమాపణ అడగాలని పశ్చాత్తాపంతో, నా అబద్ధాలస్థితి,

దొంగతనము గల మనస్సును గూర్చి దేవునిని దుఃఖపరచానని తెలిసికొన్నాను. దేవునికి వ్యతిరేఖంగా చేసిన పాపాలును బట్టి దేవుని నామము అగౌరవపరచుచున్నట్లు గ్రహించాను.

నేను శిక్షకు అర్హురాలినని దుఃఖపడ్డాను. నేను నా సంఘకాపరి, సండేస్కూలు టీచర్చ ద్వారా తెలిసికున్న దైవవాక్య బోధల సారాంవాన్నిబట్టి నా శిక్షను క్రీస్తు ప్రేమతో సిలువ మరణము పొందుటకై నరవతారిగా ఈలోకానికి కన్యక మరియ ద్వారా వచ్చి ఎన్నో సుభోదలు చెప్పి, అద్భుతాలు స్వస్థతలు చేసారని విన్నాను. మనము పొందవలసిన అవమానమును ఆయన సిలువలో భరించి చనిపోయి, 3వ దినాన్న తిరిగిలేచారు. యిదొక అద్భుతము తిరిగి త్వరలో నిత్యజీవం యివ్వడానికి రానైయున్నారని దృఢంగా నమ్మాను. నన్ను నేను క్రీస్తుకు సంపూర్ణంగా సమర్పణచేసికున్నాను. రక్షణానుభవం పొంది క్రీస్తును నమ్మకంగా వెంబడించాలని ఆశించాను. నా జీవితము మంచితనంతో కూడినదైతే క్రీస్తును గౌరవించి మహిమపర్చాలని ఆశిస్తూ ఆయన సేవచేయాలని నిశ్చయంచుకున్నాను.

నేను చేసికొనిన నిర్ణయము తర్వాత నా జీవితంలో క్రొత్త మార్పు కల్గింది. నేను క్రీస్తును అనుసరించుట మాత్రమె కాదు క్రీస్తు సువార్త ప్రచారకురాలిగా సిద్ధమయ్యాను. ఆయాదేశాలు పర్యటిస్తూ, ఆయా ప్రాంతాల ప్రజల జీవన విధానము సంస్కృ తిని తెలిసికోవాలని ఆశించాను. కెన్యా, ఆఫ్రికాలో చాలాకాలము నివసించి గణనీయసేవలు చేయు ధన్యత ప్రభువు నా కొసగినందుకు సదా స్తుతిస్తాను. ఆసియా దేశాలలో హిందూదేశ ప్రాంతంలో హిందువులతో సస్సంబంధాలు కల్గించుకోగల్గాను. వారి వేదాలు శాస్త్రాలు, పుణ్యగ్రంధాలు గూర్చి తెలిసికోగల్గాను. వారిని ఎన్నో విధాలుగా జాగ్రత్తగా గమనించి ప్రశ్నించి, వారి నుండి విలువైన సమాచారాన్ని సేకరించాను. వారి ఆచార వ్యవహారాలలోగల ప్రత్యేకతలన్నీ సేకరించాను. వారి భక్తిని గమనించాను. నేను నమ్మిన క్రీస్తును వారికేరీతిగా పరిచయం చేయాలో నూతన ప్రణాళికలను ప్రభువు నాకిచ్చిన తలాంతులను, సమయాన్ని సృజనాత్మక శక్తులతో వారికి కోపం రానిరీతిగా స్నేహభావంతో కలిసి మెలిసి జీవిస్తూ క్రీస్తు ఔన్నత్యాన్ని క్రీస్తు ప్రేమను, క్రీస్తే మార్గము సత్యము, జీవమని చాటిచూపాలని నయా జీవన్ ప్రొజెక్టును ఆరంభించి

కొనసాగిస్తున్నాను. నాకు వివాహము ద్వారా మరికొంత క్రొత్త వుత్సాహంతో సేవ చేయగల్గిన భర్త కుటుంబంతో దేశవిదేశాలు సంచారం చేస్తూ క్రీస్తు సేవలో తరిస్తున్నాము.

అమెరికా నుండి నా కుటుంబంతో సహా కెన్యా, ఆఫ్రికా చేరి 23 సుదీర్ఘసంవత్సరాలు మిషనరీ సేవలందించాము. అమెరికా మాకు విదేశమయింది. యీ రీతిగా క్రీస్తును గూర్చి మరింత వివరంగా తెలిసికొని సమర్ధవంతంగా క్రీస్తునుగూర్చి ప్రకటించుటలో శక్తివంతంగా సేవచేయుటకు దేవుని సహాయము పొందాను. ఎన్నో నవీన ప్రణాళికలను ప్రతిపాదించి ఎందరో ప్రార్ధనా యోధులను వాలంటీర్లుగా ఆయా ప్రాంతాలలో నియమించి సమర్ధవంతంగా క్రీస్తు సేవ కొనసాగించే దన్యత పొందాను. నేను పొందిన అనుభవాల్ని యితరులకందించుటలో ఆనందిస్తున్నాను. నాకు ఉదయకాల ప్రార్ధన వుల్లాసాన్నిస్తుంది. ప్రతిదినం దేవుడిచ్చిన గొప్పబహుమానమే. నా ఉదయకాలప్రార్ధనా విధానము ఏదనగా “ప్రభూ, నేను పాపిని. నీకు విరోధముగా పాపచేసాను. నా ఆత్మ పాపనియమములో ఉంది. నేను ప్రధానపాపిని. నన్ను రక్షించు. యేసయ్యా, నా ప్రభువా, త్యాగమయా, పాపంనుండి నిన్ను రక్షించు యేసయ్యా, నీ దివ్యనామంలో ప్రార్థిస్తున్నాను. ఆమెన్.”

ఈ రీతిగా నేను రోజూ ప్రార్థించగా నా హృదయము దేవునిపట్ల కృతజ్ఞతతో ప్రేమతో ఆరాధనా భావంతో నిండి ప్రణమిల్లాలనిపిస్తుంది. ఈ ప్రార్థనా విధానాన్ని క్రీస్తునుగూర్చి పరిచయం చేసినవారికి నేర్పించగా అనేకులు మంచి అనుభవాల్ని పొందామని సాక్ష్యమిస్తున్నారు. నేను పరిచయము చేసిన నయా జీవన్ వెబ్‌సట్లో మీరు చూచి తెలిసికోవాలని నా ఆకాంక్ష.

W W W. naga jeevan. org

W W W. Yester samag. org

W W W. nay ajeevan. org/ resources

నా ఈ సాక్ష్యం మీకు సంతోషాన్నించి క్రీస్తుప్రేమకనుగొనవలెనని ప్రార్థిస్తూ

సోదరి కెన్యా.

# నిరాకరించని నిర్ణయము, అవధులులేని అనురాగం ఆ ధ్యేయము.

ఎమిలి.



**బాల్యము :-**

నా జీవితంలో 2001 వాలంటైన్ రోజు మరపురానిదై నిలిచింది. నా జీవితం తల్లక్రిందులైనరోజు. ప్రతి రోజులాగా నాకు గడిచిందనుకున్నాను. స్కూల్లో పిల్లలతో ఆనందంగా కేరింతలు కొడుతూ ఆడిపాడి తిరిగి యిల్లు చేరేసమయంలో నా జీవితంలో అనంతమైన విశాదం అలముకుంది. ఫిబ్రవరి నెలలో జరుపుకొనే యీ ప్రేమకు పండుగ వాంలైన్ రోజులు చలి రోజులకు విడ్కోలు చెప్తూ వసంతానికి ఆహ్వానం పలుకగలరోజులైనను మంచు తెరలు తెగని రోజుగా రోడ్లంతా మంచు ఆవరించి రహదారుల్లో ప్రయాణాలకాటంకంగా నిలిచాయి. సన్నగా ఈలవేస్తూ పాడుతూ కారు నడుపుతున్న నాకు కారు కంట్రోలు తప్పింది. అకస్మాత్తుగా కళ్ళు బైర్లు కమ్మాయి కారు సూటిగా పెద్దచెట్టుకు గుద్దుకుంది. ఒక్కక్షణంలో కాలం ఆగిపోయిందా!

నా పరిస్థితి ఆస్పత్రికి పరిమితమయిపోయింది. నా శరీరమంతా గాయాలతో రక్తసిక్తమయి పోగా విధిప్రాంతాలలో గాయాలతో పాటు, ఊపిరితిత్తులు పాడయ్యాయి. తుంటి విరిగింది. వెన్నెముకకు బలమైన గాయాలు, లివరు కూడా పాడయినట్లు డాక్టరు రిపోర్టులు తేల్చాయి.

అన్నిటికి మించి మనిషి నిలబడి నడవాలంటే వెన్నెముకకు బలం అత్యవరసం కదా! అదే గాయమగుట దరదృష్టకరమైన దుర్ఘటన యిది యీ పరిస్థితి సామాన్యుల కయితే అతిబాధకరం కావచ్చు గానీ నా జీవితములో యిదొక సవాలుగా నిలిచింది. గుండె భాగం నుండి కాళ్ళవరకు చలనములేని పరిస్థితి మిగిలింది. నా జీవితమంతా స్థంభించిపోయింది. కానీ నేను మానసికంగా సరిగా ఆలోచించగల సామర్థ్యము గల్గియుండుటచే బాల్యమునుండి ప్రభువుపై అచంచల విశ్వాసమునుబట్టి ధైర్యము

తెచ్చుకున్నాను. పౌలు చెప్పిన మాట నా జీవితానికి ఆదర్శమైంది.

2కొరింథి 12:9 నా కృప నీకు చాలును. బలహీనతలో నా శక్తి పరిపూర్ణము కాగలదు. నా వంటి అంగవైకల్యము కల్గిన అనేకులు నాముందున్నారు. గాయాలతో ఆస్పత్రి పడకలపై బాధతో కన్నీటితో నిరాశపరులై ఏడ్చువారిని చూస్తున్నాను. వారికి నా జీవితము ఒక స్ఫూర్తిగా కావాలని ఆశకల్గింది. వారంతా ఆరోగ్యంగా ఆనందంగా జీవించుటకు నాలాంటివారి ఆలంబన అవసరమని గుర్తించాను. నా చేదు అనుభవాలన్నీ గుర్తించాను. నా చేదు అనుభవాలన్నీ నాకు చక్కని పాఠాల్ని బోధించాయి. నా కన్నీరు నేనే తుడుచుకోగల్గుతున్నాను. దావీదు మాటలు నాకు నచ్చాయి.

నా ప్రాణమా నాలో నీవు ఎందుకో కృంగియున్నావు. యెహోవాయందే యింకనూ నిరీక్షణ వుంచుము. నేనున్న సమాజంలో ఎందరో వివిధ రకాల రోగాలతోనున్నారు. అంగవైకల్యంతో పోరాడేవారున్నారు. ఎంటుచూచినా బాధ, నెమ్మది లేనిస్థితి, గమనిస్తున్నాను. మనకున్న విభిన్న సామర్థ్యాలను దేవుడిచ్చిన ప్రత్యేక వరంగా గుర్తించి వాటిని యితరులకై వాడుటచాల అవసరంగా దేవుడేనాకు ప్రేరణ స్ఫూర్తినిచ్చాడు. నా జీవితం చక్రాల కుర్చీకి పరిమితమైనను. దానిద్వారా నేను యితరులను చేరుకోగలను.

సామెతలు 25:11 నాకు దేవుడిచ్చిన మంచి ఆలోచనలతో సమర్థవంతంగా, సమయోచితంగా మాట్లాడేమాట వెండి పళ్ళెంలో నుంచిన బంగారు పళ్ళతో సమానమని బంగారు పలుకులు పలుకవచ్చునని నమ్మాను. నా గాయాలన్నీ ఆస్పత్రిలో నయమయిన తర్వాత పునరావాసం కల్గించే సంస్థలో చేరాను.

(Many free bed Rehabilation Hospital)

దాదాపు 8నెలలుగా రోగులకు థెరఫీ అందించే సహకారమును పొందాను. గతంలో ఆరోగ్యంగా ఉండి ఆలోచించని రీతిలో నా జీవితం గూర్చి తీరిగ్గ ఆలోచించాను. జీవితంలో ఎట్టి గురికల్గి వుండాలో ఆలోచించసాగాను. గతంలో నేను ఆపివేసిన విద్యాభ్యాసాన్ని తిరిగి పూర్తి చేసికోగల్గాను. ఎన్నో పెద్దకాలేజీలో ప్రవేశంకోసం ప్రయత్నించి చివరకు హోప్‌కాలేజీ బాగా నచ్చినందున దానిలోఉన్నత విద్యకై చేరాను. మా నాన్నగారు పాస్టరుగా ఒక సంఘములో పరిచర్య చేసేవారు. మా నాన్న డేవిడ్ గారి విద్య కూడా అదే కాలేజీ అయినందున నాకు ఆసక్తి కల్గింది. ఎంతో పరపతి

పేరుగల సంస్థలో చేరాను. అది క్రైస్తవ విలువలు ప్రాధాన్యత గల మంచి సంస్థ. చిన్న తరగతులు, విలువైన విద్య లభించేది. గాయాలతో చికిత్సపొందే సమయంలో ఉచ్చారణ కొరకైన థెరఫీకోర్సు లంటే నాకు ఆసక్తి ఉండేది. నా భవిష్యత్తులో ఆ రీతిగా ట్రైయినింగు చేయాలని పిల్లలకు సహాయపడాలని అభిలాషకల్గియున్నాను. అన్నిరంగాలలో ప్రతిభతో రాణించాలనే అపేక్ష ఉండేది. క్రీస్తును ప్రేమించేవారు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించాలనే నినాదం వారి రక్తంలో జీర్ణించుకునే వుంటుంది. సంఘీకసంక్షేమ కార్యక్రమాలు నృత్యాలు, సంగీతాలు, డ్రామాలు, వివిధరంగాల్లో విద్యార్థినుల పోటీలద్వారా, డొనేషన్లు సేకరించుటకు పూర్వ విద్యార్థులతో సంప్రతించుట అవసరము ప్రతి సంవత్సరము అభాగ్యులైన రోగులకు సేవకొరకు అవసరాలు తీర్చుటకు కృషిచేయుటకు నా తీవ్రప్రయత్నాలు చేసేదాన్ని స్వచ్ఛందసేవలు చేయు కమిటీవారితో చేరి రోగులుగా నున్న పసిపసిపిల్లలకు వారి కుటుంబాలకు ఆర్థిక సహకారం చేయుటకు నడుము కట్టాను. నా శారీరక బలహీనతలనధికమించి ఉన్నతంగా ఆలోచించే భాగ్యాన్ని దైవసన్నిధిలో నేర్చుకున్నాను. మంచి సమరయుని కథలో సమరయుని త్యాగము, సేవ, ధనసహాయము నాకు స్ఫూర్తినిచ్చాయిఎంతో శక్తిని కూడగట్టుకొని వారి స్వస్థతకై నా బలహీన పరిస్థితుల్లో చేయూతనివ్వాలని ముందంజవేసాను. నా ప్రమాదము తర్వాత కల్గిన అనుభవజ్ఞానంత హెలెన్ అనే పిల్లల ఆస్పత్రికి సహాయపడుతున్నాను. హాలాండ్ విఫార్మ్ చర్చ్ విద్యాపరంగా పరిచర్యలలో సంఘసేవ చేయుటకు ఆసక్తి చూపుచున్నాను. గతంలో చదువుకున్న వాతావరణ అనుభవంలో గొప్ప పనులు చేయు స్ఫూర్తిని పొందాను. హోప్ కాలేజీ నాకెంతో యిష్టమైన స్థలము. అందులో పనిచేసే అధికారుల మొదలు విద్యార్థులంతా నేనంటే చాల ప్రేమకనపరుస్తూ నాకెంతో ప్రోత్సాహాన్నిస్తారు. నా నిర్ణయాలను గౌరవిస్తారు. అన్నిటికన్న మిన్నగా నాకు నేను నమ్మిన నా ప్రభువు నాకెంతో ధైర్యాన్ని, నడిపింపునిచ్చి ఆశీర్వదిస్తున్నారు. అదే కాలేజీలో నేను బ్యాచిలర్ డిగ్రీ సంపాదించాను అప్పుడే హోప్‌కాలేజీ ఔన్నత్యాన్ని పూర్తిగా అర్థం చేసికొని చాలా అభినందిస్తాను. కేవలము విద్యాభ్యాసంస్థకై వనరులనిచ్చుటతో పాటు స్వచ్ఛంద సేవ చేస్తూ దేవుని మహిమపర్చుట, మానవసేవయే దేవుని సేవగా అభాగ్యులకు చేయూతనివ్వడంతో తర్బీదు నివ్వడం ప్రత్యేకత. ప్రత్యేకంగా అంగవైకల్యం కల్గిన అభాగ్యులకు సేవచేయు నేర్పు, ప్రత్యేక మెళుకువలు ఈ సంస్థలోనే నేర్చుకోగలము.

బి.ఎ. డిగ్రీ తర్వాత ఎమ్.ఎ.కోర్సు చదవాలని కోరికలో ఆర్టుకాలేజీలో స్పీచ్ రే గ్వే జ్, పెథాలజీ మిచిగన విశ్వవిద్యాలయంలో ప్రత్యేక డిగ్రీ సంపాదించాను.

(Maslers of arts degree in speecu language Pathology from western Michigan University)

గత జనవరి 2011లో ఆమె అఖండ విజయాన్ని సాధించిన నేపద్యంతో, అవిరాముగా సంఘసేవ చేయనుద్దేశించిన ఆమె హృదయ స్పందన, ఆదర్శాలన్నీ ఎందరో గ్రహించి ఉద్యోగం యివ్వదలచారు. నేను గతంలో ప్రమాదంలో చికిత్స పొందిన ఆస్పత్రిలోనె ఉద్యోగం చేయుటకు నిర్ణయించుకున్నాను. ప్రస్తుతము నేను దైవప్రేరణతో పసిపిల్లలు అదృష్టహీనులై అంగవైకల్యంతో స్కూలుకు వెళ్ళు అవకాశాలు లేక దీనస్థితిలో నున్నవారికి పరిచర్యచేయు భాగ్యం పొందాను. సరిగా నోటితో మాటలు ఉచ్చరించలేని వారికి నా ట్రైనింగు నైపుణ్యతతో వారికి మాట్లాడే ధన్యత కల్గించుట దేవుడు నాకిచ్చిన తలాంతుగా భావించి దేవునికి స్తుతి ఘనత చెల్లిస్తాను. ఎన్నో చేదు అనుభవాలలో దుఃఖంలోనున్న ప్రమాదం ఎదుర్కొన్నవారు, సుదీర్ఘ వ్యాదిగ్రస్తుల బాధలను బట్టి వారికి చేయూతనిచ్చుట, వారి అవసరాలు తీర్చుట నా జీవనసరళిలో ప్రాముఖ్యత సంతరించుకుంది. అదే నా జీవితానికి కేంద్రస్థానంగా నిలిచింది.

నేను తెలిసికున్న జీవిత సత్యమేదనగా మనలను మన స్వార్ధాన్ని మరచిపోయి యితరుల విషయాలన్నీ మనస్కరించుటకారంబిస్తే జీవితం సార్ధకమగుట తప్పదు. మనము ఒక్కరమే జీవించలేదు. ఒకరికొకరము పరస్పర సహకారంతోనే జయజీవితాన్ని సాధించగలము. మన మేదస్సు సాధించాలంటే ఒంటరిగా సాధించలేము. ఒకరికొరకరం సహాయపడాలి. ఎందరో నర్సులు, ధెరఫీ జరుగుటకు ఉపయోగపడే నేర్పరులు, నా జీవితంలో నన్ను మరలా ఉత్సాహంగా జీవించడానికి స్ఫూర్తినిచ్చినట్లే, నేను మరి కొందరికి ధైర్యాన్నిస్తూ చేయూతనియ్యాలని నావంతు నేను కష్టపడుచున్నాను.

ప్రతి దినమూ ఎందరికో ప్రోత్సాహాన్నిస్తూ క్రీస్తు ప్రేమను పంచుతున్నాను. అందరికీ క్రీస్తు చూపిన ప్రేమను నానుండి అందిస్తున్నాను. యిటీవల కాలంలో జరిగిన జారెడు కుర్చీలలో అందాల పోటీ నిర్వహణలో నేను పాల్గొన్నాను. నేను ప్రప్రధమస్థానంలో నిలిచాను. నా అందానికి నా సేవలకై ప్రత్యేక గుర్తింపు లభించింది. అనేక

అంగవైకల్యంగల గుంపులకు సందేశాన్నిచ్చే వ్యక్తిగా నేను మరింత ఎక్కువ అవకాశాలను పొందాను. గత మార్చినుండి స్థానికంగా అనేకస్కూళ్ళు దర్శించాను. ఎన్నో అంగవైకల్యంగల రోగాలున్న ఆస్పత్రులు దర్శించాను. ఎందరో స్వచ్ఛంద సేవచేయు వారిని దర్శించి వారి మన్ననలు పొందాను. అంగవైకల్యం గల చిన్నారులపట్ల వరమై శక్తినందించే అందాలతీ" గా పేరు పొందాను.

నా జీవితాశయము కేవలము అంగవైకల్యంగల చిన్నారులు, వారి కుటుంబాలలో చిరుదీపాన్ని వెలుగిస్తూ ఆటల్లో, విద్యల్లో ప్రగతి సాధించడానికి ప్రోత్సాహాన్నిస్తూ సాగిపోతున్నాను. నేనిప్పుడు ప్రముఖవక్తగా, స్పీచ్ థెరఫీ స్వీకరుగా, యితరులకు పరిచర్యచేస్తున్నాను. దేవుని చేతిలో నుంచిన ఎట్టి జీవితాన్నయినా దేవుడు అందంగా ఆశీర్వాదంగా మలుస్తారు అది దేవుని మహిమ మన జీవితం సంపూర్ణంగా పరిపూర్ణంగా సమర్ధవంతంగా జీవించుట దేవుని సంకల్పం అట్టి జీవితాన్ని అందుకొని సఫలంచేసికొను సామర్ధానికి అంగవైకల్యం అడ్డుంచడానికై ప్రతిదినం చేసే కృషి అత్యవసరం. గత ఆగష్టులో అందాలపోటీ నిర్వహించగా నేను ప్రథమస్థానాన్ని పొందాను. నాకై ప్రత్యేకంగా నిర్ధేశించుకున్న కూర్చీని తయారుచేయించుకొని దాని సహాయంతో ఏచోటకైనా ప్రయాణం చేయగల్గుచున్నాను.

నా జీవితాశయం అసహాయులైన చిన్నారుల జీవితంలో గొప్పగా ఆనందాన్ని పంచుటయే. 2006లో డాన్స్ మరనల్‌లో ఫోటొ తీయించుకొన్నాను. 2007 ఏప్రిల్‌లో కవరు పేజీలో (News from home College) స్పష్టంగా అందంగా ముద్రించారు. హోప్‌కాలేజీ కమిటీ వారు నాకు ప్రత్యేక గౌరవాన్ని గుర్తింపునిచ్చారు. యీ గౌరవము క్రీస్తును మోసిన గాడిద పొందిన రీతిగా క్రీస్తును రక్షకునిగా అంగీకరించి నా అంగవైకల్యాన్ని దేవుని చిత్తమని స్వీకరించి ఆయన సన్నిధిలో మోకరించిన యీ చిరు జీవితం ఆయనకే అంకితము. దేవునికే స్తుతి మహిమ ఆమెన్.

# అన్ని సమయాల్లో ఆదుకున్న ఆపద్బాంధువే నా రక్షకుడు క్రీస్తు

**- జాన్ మణికుమార్, అమెరికా.**

**కీర్తనలు 91:14 "అతడు నా నామము ఎరిగినవాడు గనుక నేనతనిని ఘనపర్చెదను. అతడు నాకు మొఱ్ఱపెట్టగా నేనతనికి ఉత్తరమిచ్చెదను"**

**ప్రభువు కృపలో మీకు నా శుభములు**



**బాల్యము :-**

నా బాల్యము ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు జల్లా నరసరావు పేటలో సాల్వేషన్ ఆర్మీ పాస్టరుగా నున్న జకర్యా గారు, ఉషారాణి గార్లు మా తల్లిదండ్రులుగా నేను జన్మించాను. నాకు ఒక సోదరి ఒక సోదరుడున్నారు. ఆయా వూర్లు ఉ ద్యోగరిత్యా తిరుగుట వల్ల నా విద్యాభ్యాసము బాపట్ల, చెన్నూరు, హైదరాబాద్ ప్రాంతంలో జరిగింది. చివరకు ఇంజనీరింగు దిగ్విజయంగా పూర్తి చేయగల్గిన కృప దేవుడిచ్చారు. బాల్యంలో నుండి క్రీస్తు నన్ను ప్రేత్యకించుకొని ఆయన అద్భుత స్వస్థత ద్వారా నన్ను కనికరించారు. నాకు బాల్యంలో 8వ యేట నాకు పక్షవాతము వచ్చింది. ఒక కన్ను మూసి రెండవకన్ను తెరుచుకొని వుండేది. ఒకరోజు అమ్మ నాకు యేసు పిలుచుచున్నాడు మాసపత్రికనిచ్చి చదువుకోమని యిచ్చింది. విశ్వాసంతో ఆ సాక్ష్యాలన్నీ చూచి నా తల్లక్రింద పెట్టుకొని ప్రార్థన చేసికొని విశ్వాసంతో నిద్రపోయాను. సజీవుడైన క్రీస్తు నన్ను దర్శించారు. ఆయన నాకు నా పసివయస్సులో నున్నప్పుడే నన్ను స్వస్థపరుస్తానని వాగ్దానమిచ్చారు. మాటయిచ్చి నెరవేర్చు క్రీస్తు నన్ను స్వస్థపర్చిన నాటినుండి నేటివరకు అచంచల విశ్వాసముతో ప్రార్థిస్తూ దైవవాక్యం చదువుతూ మంచి విశ్వాసుల స్నేహితులతో నాన్నగారి పరిచర్యను గౌరవిస్తూ నా యింజనీరింగు ముగించాను. నా తమ్ముడు డిప్లమోతో చదువు ముగించాడు. నేను అమెరికాలో పై చదువులు చదివి స్థిరపడాలని ఆశ వుండేది. దానికి తగిన పరీక్షలు శ్రద్ధగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణుడయ్యాను. మెరికా ప్రవేశానికి వీసా లభించాలంటే ఆర్థిక స్తోమత ఉండాలి లేదా విద్యార్థి లోను బ్యాంకువారి ద్వారా పొందాలి.

మా నాన్న సామాన్య పాస్టరుగా నున్నందున నేను చదివింపలేనని చెప్పారు. నేను విశ్వాసంతో ప్రార్థించి మార్కుల ద్వారా బ్యాంకు లోను లభించగా అమెరికా ప్రవేశానికి అర్హత లభించింది. ప్రప్రథమంగా నా స్నేహితులున్న ప్రాంతం లాగ్‌వేగన్ Nature of Blessing 7 చేరాను. విశ్వాసులైన స్నేహితులు సహాయపడ్డారు. మొదటి సెమిస్టరు వరకు డబ్బులు సరిపోయాయి. సెల్‌ఫోను ద్వారా నేర్చుకున్న సత్యాలు మరువలేనివి. నాకు ప్రభావితం చేసిన ఒక వాక్యము వివరించాలని నా ఆశ. అది విశ్వాసులందరకు వుపయోగయుక్తాలు.

112 కీర్తన ధ్యానంలో ఆశీర్వాదానికి యోగ్యులు

ధన్యులు ఎలా వుంటే ఆశీర్వాదం పొందగలరు?

కీర్తన 112:1 (1). భయము, భక్తి అవసరము

కీర్తన 112:7 (2). వారి హృదయము యెహోవాను ఆశ్రయించి బ్రతుకుతుంది.

పెద్ద చిన్న విషయాలలో ఆధారపడతారు.

కీర్తన 112:1 (3). వారు దైవలక్షణాలు కల్గియుంటారు. వారు కటాక్షము వాత్సల్యము నీతియు కల్గియుంటారు.

శ్రీబిశితిజీలి ళితీ ఔజిలిరీరీరిదీవీ 7 రకాలున్నాయి.

కీర్తన 112:1 (1) దేవుని ఆజ్ఞలను బట్టి అధికముగా ఆనందిస్తాడు.

కీర్తన 1:1; 1యోహాను 5:3.

కీర్తన 112:2 (2) వారి పిల్లలకు ఆశీర్వాదం కల్గుతుంది.

వారి తనదంతరం ధన్యులు

1సమూ. 3,4 హొఫ్నీ, ఫీనేహాసులు హతులైరి. ఈకాబోదు

కీర్తన 112:3 (3) కలిమి సంపద వుంటుంది. అవసరాలు తీర్చబడతాయి.

ఫిలిప్పీ 4:19, ఐశ్వర్యం చొప్పున ప్రతి అవసరం తీర్చబడుతుంది.

కీర్తన 112:4 (4) నీతి నిత్యము నిలుస్తుంది. 1 కొరింథి 1:30,31

(5) చీకటిలో వెలుగు పుడ్తుంది.

కీర్తన 119:105, కీర్తన 23:4 గాఢాంధకారంలో భయంలేదు.

కీర్తన 112:7 (6) దుర్వార్తకు జడియడు

1యోహాను 4:4 మనలో నున్నవాడు గొప్పవాడు.

కీర్తన 112:9 (7)అతని కొమ్ము హెచ్చింపబడును ఘనత వస్తుంది.

2 సమూ 2:30 నన్ను ఘనపర్చువారిని ఘనపరుస్తాను.

నా అమెరికా జీవితంలో ఎప్పుడు డబ్బులు సరిపోతాయో లేదోనని భయంతో దేవునినే అవసరాలు తీర్చుమని ప్రార్థించేవాడిని. యోసేపు పట్ల పొతీఫరుకు దయకల్గిన రీతిగా నాపై దయతో ఆయనవద్ద మాస్టరు డిగ్రీ సమయంలో ఉద్యోగం చూపించి ధన సహాయం అందించారు. అత్యవసర పరిస్థితుల్లో 10 రోజుల్లో ధనసహాయము లభించుట అద్భుతము. నేను విశ్వాసములో స్థిరపడిన తర్వాత నమ్మి బాప్తీస్మం పొందుటను గూర్చి ప్రార్థించి, దేవుని ప్రత్యేక నడిపింపుతో నీటి బాప్తీస్మము అమెరికాలో తీసికొనగల్గాను. నా ఆత్మీయ జీవితానికే ముద్రవలన గొప్ప శాంతి నెమ్మది కల్గాయి. దీనప్రియక్క నా ఆత్మీయతకు సహకారిగా సహవాసంలో నుండగా న్యూజర్సీలో ప్రార్థనా గుంపు సెల్‌ఫోను పరిచర్యలను పరిచయం చేసింది.

తెలుగు సంఘం రావేలో నిర్వహించే కార్యక్రమాల్లో సెల్‌ఫోన్ ప్రార్థనా సమయం రాత్రివేళ గనుక నాకు అనుకూలంగా ఉండేది ఎందరో ప్రముఖ ప్రసంగీకుల ప్రసంగాలు నాలో జీవాన్ని పోసాయి. ప్రార్థన, వాక్యము, సహవాసం పరిశుద్ధాత్మ కన్నీటి ప్రార్థన అవసరము, యెహోవా నా బలము నా గానమని చెప్పు సందేశాలు నాకెంతో ఆత్మీయ బలాన్నిచ్చాయి. వాక్యం తర్వాత కొందరి విశ్వాసుల ప్రార్థనలు నాకు ప్రార్థనా మెళుకువలను నేర్పాయి. విజ్ఞాపనా ప్రార్థనలలో యితరుల అవసరతల కొరకై కన్నీటితో భారంతో ప్రార్థించగా ఎన్నో ప్రెయిజ్ రిపోర్టులు ప్రోత్సాహాన్నిచ్చాయి. బాల్యము నుండి నేను ప్రార్థించుటలో దేవుని ప్రేమించుటలో యిష్టత చూపించే నాకు ఈ సహవాసం ఇంటిని మరిపిస్తూ అందరూ ఆంటీలు, అన్నలు, అక్కలు, అంకుల్‌గార్లు బంధు ప్రేమతో నన్ను ఆప్యాయంగా పలుకరించుట అత్యానందాన్ని కల్గించేది.

ఈ మంచి ప్రేమకు ఆకర్షింపబడి క్రిస్టఫర్ బండారీ గారు, సతీమణి పెర్సిస్ అక్క పిలుపుతో విజయ్‌గారిని పరిచయం చేస్తూ న్యూజెర్సీకి నన్ను ఆహ్వానించారు. మంచి సంఘ సహవాసం ప్రేమతో సులోచనాంటీ మేరీస్ పట్టాభిగార్ల అభిమానంతో నేను కొంతకాలం స్థిరపడ్డాను. కొంతకాలం కాళీగానే ఉన్న తర్వాత 3 నెలలు అనంతరం వీసా పొడిగించుట ద్వారా దేవుడు అపార ప్రేమను చూపాడు. కాలేజీలో 9వేల డాలర్లు

ఖర్చున్న రోజుల్లో పూర్తిగా సహాయము దొరికింది. 6వేల డాలర్లు అదనపు డబ్బు అందిస్తూ 6 నెలలు అదనపు కాలమునకు ఒక ప్రొఫసరు గారు సహాయమందించారు. డబ్బుకేమీ యిబ్బంది కలుగగుండా దేవుడే తగిన వ్యక్తుల ద్వారా పోషించాడు. అనుదినము నూతనముగా దేవుని వాత్సల్యము ప్రార్థనా సెల్ సమయం ద్వారా కాక ప్రొఫెసర్ గారి ద్వారా ఆర్థిక సహాయము అందించి అమెరికాలో నా జీవితం విజయవంతమగుటకు నా విశ్వాసము ప్రభువు అంగీకరించుటయే నని సాక్ష్యమిస్తున్నాను. నావలె విద్యార్థులుగా వివిధ సమస్యలతో నలిగి పోతున్నవారిపట్ల భారంకల్గి, స్నేహితుల ద్వారా మరికొందరి స్నేహితులతో స్నేహంకలుపుట, ఫేస్ పుస్తకము ద్వారా కొందరిని చేర్చుకొని నేనే ప్రత్యేక శ్రద్ధతో శనివారము (Youth) యవ్వనస్తులకొరకు ప్రత్యేక ప్రార్థన సమయాన్ని ఆరంభించుటకు ప్రభువే సహాయము చేసారు. అందరూ నాతోటివారే గనుక మా అవసరాలు స్వేచ్ఛగా దేవుని సన్నిధిలో తెల్పి ప్రార్థించుట చాల ఆసక్తికరంగా సాగిపోతుంది. పాటలు పాడుట క్విజ్ జరిపించుట ముఖ్యంగా ఒక అరగంట వాక్య ధ్యానంకై జాన్ బ్రదర్ ప్రసంగాలు మమ్ములను ఆద్యాత్మికంగా ఎంతో శక్తివంతమైన విశ్వాసులనుగా మార్చగల్గుట దేవుని కృప.

ఎన్నికలేని నన్ను స్వస్థపర్చి, స్వరంతో మాట్లాడి నన్ను మంచి విద్యావంతునిగా అమెరికాలో ఇంజనీరుగా నిలిపి గొప్ప సహవాసమిచ్చిన క్రీస్తునకు నేనేమివ్వగలను. పాపము చేరనీయక శోధననుండి క్రీస్తు తప్పించి పరిశుద్ధతగా జీవించే ధన్యత నాకిచ్చారు. నేటి యువతీ యువకులంతా నా జీవితంలో అద్భుత సహాయాలు పొందగల్గినట్లే ప్రార్థనా విశ్వాసం ద్వారా క్రీస్తులో నిలిచి సాగిపోవాలని ప్రార్థిస్తు నా యీ చిన్న సాక్ష్యం ప్రభువు దీవించాలని ప్రార్థిస్తున్నాను. ఆమెన్.

కన్నులనెత్తి పైరులు చూడు కోయగలేరెవ్వరూ
ఓ యువకుడా ఓ యువతీ తినుచు త్రాగుచు జీవింతువా?

# మంచి స్నేహితుడగు క్రీస్తును స్నేహితులే పరిచయం చేశారు.

– ప్రవీణ్, న్యూజెర్సీ, అమెరికా



నా సాక్ష్యాన్ని పరిచయం చేయుటకు ముందుగా నా ప్రియక్రీస్తును ప్రార్థించాలని ఆశిస్తున్నాను. 'ప్రభూ, నా సాక్ష్యాన్ని చదివే వారంతా రక్షణానుభవాన్ని పొందాలని నా ఆకాంక్ష, నా స్వీయ సాక్ష్యం విన్నవారు, నా జీవితాన్ని గమనించే వారు కూడా నాలో నీవున్నావని గుర్తించే ధన్యతను ప్రసాదించండి. వారందరిహృదయాలు స్పందించే దయ నీయండి ఆమెన్' (యోహాను 12,14,19) క్రీస్తు చెప్పిన మాటలు నా జీవితంలో అనుభవంలోకి తెచ్చుకోగలిగాను. 'నేను మిమ్ములను ప్రేమించిన ప్రకారము మీరొకనినొకడు ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ'

'నేను ఆజ్ఞాపించినది చేసిన యెడల మీరు నాకు స్నేహితులై యుందురు' నేను మిమ్ములను లోకములో నుండి ఏర్పరచుకొంటిని'

పరిచయం

మాది ఆంధ్రప్రదేశ్‌లో ఒక గ్రామము. సామాన్య కుటుంబంలో హిందూ మతాచారాలతో నా బాల్యము గడిచింది. మా నమ్మకంలో మాకున్న ముక్కోటి దేవతలను పూజించుట పరిపాటి. మా ఇంటికి సమీపంలో ఒక దేవాలయముండేది. మాకు ఏదైనా బాధకలిగితే దాని చుట్టూ ప్రదర్శనలు చేసేవారము.

అది 2006 సంవత్సరము జూన్ 5వ తేదీ నా శరీరంలో అతి తీవ్రమైన బాధ సంభవించింది. నేను విద్యాభ్యాసంలో నున్న కాలంలో కడుపులో చాలా నొప్పి ఆరంభమై అది చాల ప్రమాదకరమైన బాధగా పరిణమించింది. విరోచనము లోపంగా చాలా శ్రమ అనుభవించాను. ఇదే వ్యాధి గతంలో 20 సార్లుకుపైగా అనుభవించాను. నా వ్యాధికి సరియైన కారణాలు ఎవరూ ఇవ్వలేకపోయారు. నాకెందుకీ బాధ కలిగింది? నాకే ఎందుకీ శ్రమ? నేను నమ్మిన నా దేవతలెవరూ నాకు జవాబియ్యలేదు. నేను నాయింటి వద్ద నున్న దేవాలయంలో 108 ప్రదర్శనలు చేశాను. కనీసము నాకు నా బాధలో నెమ్మది కలుగలేదు.

**క్రీస్తులో పరిచయం**

నేనొక క్రైస్తవులు మైనారిటీ కాలేజీలో విద్యనుభ్యసించే కళాశాలలో చదువుట ఆరంభించాను. వారు నేను బాధపడుట చూచేవారు. వారిలో కొందరు గొప్ప విశ్వాసముగల క్రైస్తవులుగానున్నారు. వారు ప్రార్థించారు. వారిలో ఒక స్నేహితుని సోదరికి క్రీస్తు ప్రసన్నత అధికముగా తాకినందున తన ప్రత్యేక వరముగా ప్రవచనాత్మ పరిశుద్ధాత్మ ద్వారా కలిగినందున నాకై ప్రార్థించింది. 'ప్రవీణ్ జీవితంలో గణనీయమైన అద్భుతాలు చవిచూస్తాడు. అతనికి దేవుని ద్వారా స్వస్థత లభిస్తుంది. రక్షణానుభవం పొంది క్రీస్తును ప్రభువుగా అంగీకరిస్తాడు. అతని ప్రార్థనల ఫలితంగా తన స్వకీయులు, స్నేహితుల కుటుంబాలు క్రీస్తును అంగీకరిస్తారు' ఈ మాటలన్నీ నాకు వింతగాతోచాయి. అసలీ క్రీస్తు ఎవరు? నా జీవితాన్ని ఎలా మార్చగలరు? నా స్నేహితుని సోదరి చెప్పిన మాటలు సత్యమేనా? యీ ఆలోచనలలో నేను ఆ రోజుల్లో నమ్మలేకపోయాను. నాలో నేను ఆలోచించసాగాను. నన్ను నేను హింసించుకొని నా జీవితాన్ని అంతం చేసుకుంటే నా శారీరక బాధ తొలగిపోవచ్చునని మనస్సులో భావించాను.

**అద్భుత స్వస్థత**

'దేవుడనే వాడుంటే, నన్ను దర్శించి నన్ను తాకాలి, రక్షించాలి, స్వస్థత నీయాలి' ఇదే మాటలు చెప్పూచూ ఎలుగెత్తి ఏడ్చి ప్రార్థించాను. చాలా దుఃఖంలో మునిగిపోయాను. దుఃఖ పడు వారు ధన్యులు వారు ఓదార్చబడుదురు (మత్తయి 5 : 3) అనే మాట నా పట్ల నెరవేరింది. సజీవుడైన క్రీస్తు మార్గము సత్యము జీవమై యున్నాను. నేను వెలుగునై యున్నానన్న క్రీస్తు తక్షణము నా దుఃఖమును గుర్తించారు. నేను వినయంతో చేసిన విన్నపాన్ని ఆలకించారు. అప్పటికే ఆ ఆరోగ్యం దృష్ట్యా, విద్యాభ్యాసములో వెనుకబడ్డాను. చాలా వేదన గల హృదయముతో ఏ దేవుడైనా నన్ను రక్షించగలిగితే ఎంత బాగుంటుందో కదా. అనే ఆలోచనలో నిద్రపోయాను. అదే రాత్రి నాకొక గొప్ప ఆశ్చర్యకరమైన అనుభవం కలిగింది. ఒక మెల్లని మృదువైన మధురమైన స్వరం విన్నాను. 'నా కుమారుడా, నీవు విచారింపవద్దు. నేనే, నీవు వెదికే రక్షించగల క్రీస్తును. నేనే నిన్ను ఆదుకోగల రక్షకుడను' అని వినిపించింది. ఆ మరుసటి ఉదయమే నాలో గొప్ప స్వస్థత కలిగింది. మూడు నెలలుగా కాలేజీకి వెళ్ళని నేను వెళ్ళి నా తరగతిలో ప్రవేశించగా అందరూ ఆశ్చర్యచకీతులయ్యారు. మా కాలేజీ డిపార్టుమెంటు వారు కాలేజీకి సరిగ్గా

హాజరు కానందున ఆ సంవత్సరము పరీక్ష వ్రాయుటకు అభ్యంతరం తెలిపారు.

కాల క్రమేణా, పరీక్షల సమయంలో నా పేరు ఉపేక్షించలేదు. అందరితో పరీక్షలు వ్రాయగల్గిన ధన్యత ఆ క్రీస్తు రెండవ అద్భుతముగా గ్రహించి దేవునిని స్తుతించాను. నాలో విశ్వాసము అంకురమై అది ఫలించి వృద్ధి కాసాగింది. దైవ వాక్యమును చదువుట ఆరంభించాను. బైబిలు ద్వారా, బైబిలు నమ్మిన విశ్వాసుల సహవాసం ద్వారా ప్రభువు నాకు హెచ్చరికలందించారు. ఆత్మీయముగా నాకు అత్యధిక బలాన్ని అందించసాగారు. నా జీవితంలో అద్భుతాలు జరుగుట ఆరంభమయ్యాయి. నాలో క్రీస్తు గురించిన విశ్వాసము అభివృద్ధి కాగానే ఇంటి వారికి నేను క్రీస్తును వెంబడించుట ఇష్టం లేనందున నాతో మాట్లాడుట ఆపివేశారు. మా నాన్న నాతో అన్నారు 'నాకు కుమారుడు లేడు. వాడు చనిపోయాడు. నాతో నివసించుట లేదంతే' నేను వినయంతో వారి బాధను అర్థం చేసుకొని వారిని క్షమించండి. వారిని కూడా నీ సత్యమార్గంలోకి రప్పించి రక్షణనివ్వండి అని ప్రార్థించాను. ఇంకేమీ అర్థించలేదు. నా అవసరాలకు కూడా నేను దేవుడ్ని ప్రాధేయపడలేదు. ఒక నెలలోపే నాకు దేవుడు దర్శనము ద్వారా మాట్లాడారు. అప్పటికే దేవుని నమ్మిన విశ్వాసుల ద్వారా, వాక్యం ద్వారా దేవుని చిత్తము గ్రహించుటను నేర్చుకోగలిగాను. మరింత దేవునిలో సన్నిహితంగా జీవించుటకు విశ్వాసంతో అంచలంచలుగా నిలిచి సాక్షిగా నన్ను నిలబెట్టుటకు క్రీస్తు వాంఛించారని గ్రహించి దేవునిని స్తుతించి ఘనపరిచాను.

నాన్న గారి స్వస్థత : ముందుగా భవిష్యత్తులో మా నాన్న అనారోగ్యాన్ని దర్శనంలో చూచిన నాటి నుండి మరింత తీవ్రంగా శోధనను తప్పించమని ప్రార్థన చేయసాగాను. ఆ దర్శనము నెరవేర్పుగా మా నాన్నకు మధ్య రాత్రిలో ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఆసుపత్రిలో చేర్పించారు. నేను ప్రార్థన తీవ్రంగా చేయసాగాను. ఇదే అనుభవం దర్శనంలో చూచాను. పరిశుద్ధాత్మ నాపై ఆవరించగా, ఆ ఆత్మ ప్రబోధము నాకు తెలిపిన దేమనగా మా నాన్న గారి పట్ల ఏదో ఒక అద్భుత కార్యం సంభవించబోతుందనియు, దేవుని చిత్తంలో ఈ శ్రమను ఎదుర్కొనగలనని స్పష్టంగా గ్రహించాను. 'ప్రభువా, ఏది మా నాన్న గారికి సంభవించిననూ, నేను లక్ష్య పెట్టను గానీ నా స్వకీయులందరినీ నీ చేతులకే సమర్పిస్తున్నాను' నీవు మాకు ఇమ్మానుయేలుగా సదాకాలము మాతోనుంటానన్న వాగ్ధనాన్ని దృఢంగా విశ్వసిస్తున్నాను. మమ్ములను

రక్షించుటకు సమర్థుడవు నీవు. నీవే మా నాన్నలో నుండి ఆస్పత్రి నుండి ఎవరి సహాయము తీసుకొనక, ఒంటరిగా ధైర్యంగా ఆరోగ్యంగా తిరిగి రావాలని నిన్ను ప్రార్థిస్తున్నాను దేవా" అని ఏడుస్తూ నమ్మకంతో ప్రార్థించాను. ప్రార్థనలనాలకించి ఆపత్కాలములో సహాయపడు నా రక్షకుడు నా ప్రార్థనకు జవాబు నిచ్చారు. మా నాన్న ఆస్పత్రికి చేరిన కొన్ని గంటలలోనే ఇంటికి చేరారు. హల్లెలూయా.

నేను మా నాన్న మెడికల్ రిపోర్టును, రక్తపోటు రిపోర్టు చూడగా (240/110), చాలా అధికంగా ఉండిననూ, మరణము చవిచూడగల శరీర స్థితి నుండి దేవుడే స్వస్థనిచ్చారు. నేను భయపడక నా తల్లికి, నా అక్క చెల్లెంద్రకు దేవుడు నాన్నకు ఆరోగ్యము కలిగించి అద్భుతంగా ఇంటికి నడిపించగలరు గమనించి చూడండి అని సవాలు చేస్తూ చెప్పినందున వారు నన్ను చాలా కోపపడ్డారు. నేను వారికి హెచ్చరికగా మీరు నాన్న సజీవంగా తిరిగి ఇంటికి రావాలని ఆశిస్తూ క్రీస్తునే మీరు ప్రార్థించి ఆరోగ్యము ఇమ్మని అడగండి అని తెలిపాను. వారు అతి క్లిష పరిస్థితులో చేసేదేమీ లేక నేను చెప్పినట్లుగా క్రీస్తును ప్రార్థించారు. నేను ఏ రీతిగా నాన్న తిరిగి రావాలని ప్రార్థించానో అదే రీతిగా ఆయన ప్రమాదం నుండి కోల్కోని కొన్ని గంటలల్లో ఇల్లు చేరగానే మా వాళ్ళంతా ఆశ్చర్యపడి క్రీస్తును నమ్మారు. ఈ రీతిగా అనేక అద్భుతాలు నా జీవితంలో జరుగుట చూచిన మా ఇంటి వారంతా నిజంగా క్రీస్తు స్వస్థపరుచు దేవుడనియు, నా విద్యలో సహాయపడి, నా అనారోగ్యం తొలగించి, మా నాన్నను స్వస్థపర్చారు. నా మాటలన్నీ నమ్మి క్రీస్తును ప్రేమించి వెంబడించి ప్రార్థించుట ఆరంభించారు. అనేక అద్భుతాలను చవిచూశారు.

**<u>మా అంకుల్ గారి పట్ల అద్భుతం :</u>**

మా స్వకీయులంతా క్రీస్తును నమ్మిన రోజుల్లో మా సమీపబంధువును ఆగంతకులెవరో ఆచూకీ తెలియని ప్రాంతాలకు తీసుకొని వెళ్ళిపోయారు. మేమంతా చాలా ఆందోళనలో దుఃఖించాము. నా స్నేహితుని సోదరి మరొకసారి ప్రవచనాత్మకంగా క్రీస్తు పరిశుద్ధాత్మ శక్తితో ప్రవచించింది. 'నేనే మీ అంకుల్ గార్ని రక్షిస్తాను, భయపడవద్దు' ఈ అభయవాక్కులు మాకు ఊరట కలిగించగా ఆయన క్షేమంగా ఇల్లు చేరారు. గానీ షాక్‌లో ఉండిపోయారు. అందరము ఉపవాస ప్రార్థనలు చేశాము. ఈ సంఘటన వల్ల కుటుంబీకులంతా చేరి దేవుని ప్రభావాన్ని ఆయన నామాన్ని కొనియాడి స్తుతించి ఆరాధించి ఘనపర్చుకున్నాము.

అమ్మమ్మ గారి స్వస్థత : కొంతకాలం అదరము విశ్వాస యాత్రలో కొనసాగుచుండగా మా మామ్మకు అనారోగ్యం కలిగింది. అందరము ఉపవాసంతో ప్రార్థించాలని నేను హెచ్చరించి నేను భారంతో ప్రార్థనలో నుండగా ఆమెను స్వస్థపరుచు దేవుడను నేను అన్న క్రీస్తు దర్శనాన్ని పొందాను. ఇదే సందేశాన్ని మా ప్రియ కుటుంబానికి తెలిపాను. మా మామ్మగారు రక్తపోటు అధికమై మంచం నుండి దొర్లి క్రిందపడి అపస్మారక స్థితికి చేరింది. మా ప్రార్థనలకు తక్షణం జవాబునిచ్చే క్రీస్తు మమ్ములను విడువ ఎడబాయక మా మామ్మను రక్షించారు. మా మామ్మ కూడా క్రీస్తును రక్షకునిగా అంగీకరించింది. యేసుక్రీస్తు అత్యంత కృపకై అందరమూ స్తుతించాము. హల్లెలూయా.

అమెరికా ప్రదేశమొక అద్భుతము : మా కుటుంబంలో నాన్నగారు 20 మంది గల సభ్యులను పోషించాలంటే చాలా శ్రమించేవారు. ఆర్థిక స్థితి చాలా హీనస్థితిలో నుండగా పిల్లలను పెంచే దుస్థితి భారము వహించుట క్లిష్టంగా తోచేది. ఖర్చులకు సరిపోయిన నిలువ చేయలేని వారము. నా తండ్రి నా ఉన్నత విద్యకై అమెరికా పంపుట చాలా అసాధ్యమైన పరిస్థితియే నేను నాకుతోచిన రీతిగా ప్రార్థించుట ఆరంభించాను. ప్రతి కఠిన సమస్యలలో పరిష్కారంగా నా స్నేహితుని సోదరి ప్రవచనం చాలా గొప్పగా జవాబులందించుట ద్వారా దేవుని మహా కృపను అనుభవిస్తాను. అదే రీతిలో ప్రభువు బయలు పరిచిన ప్రవచన సారాంశము 'నేను తప్పక ప్రవీణ్‌ను అమెరికా పంపుతాను. అన్నీ విషయాల్లో అతని జీవితానికి కాపరిగా నిలుస్తాను. దేవుని వాగ్దానాలు నమ్మదగినవి. భవిష్యత్తును నోటితో బయలు పరిచి దేవుని వాక్యాన్ని హస్తము ద్వారా బలపరిచి నెరవేర్చగలవని బైబిలు తెలిపినట్లుగా క్రీస్తు వాగ్ధానాలు ఎన్నడు అపజయమెరుగవు. దేవుని చిత్తము భూమి మీద నిత్యము నెరవేరుతుంది. దేవుని మహా కార్యాలకై అద్భుత ప్రవచన వాగ్ధానాలకై స్తుతి స్తోత్రము సదా కలుగును గాకా! అద్భుత రీతిగా దేవుడే నాకు అమెరికాలో కాలిఫోర్నియాలో ఉన్నత విద్యాభ్యాసం చేయు తరుణము దేవుడే కలిగించి 2010 డిసెంబరు నెలలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్‌లో ఉద్యోగమిప్పించారు. దేవుని శాశ్వతమైన ప్రేమ కృపలకు సాక్షిగా నా విశ్వాస జీవితయాత్ర అమెరికాలో నిర్విఘ్నంగా కొనసాగే ధన్యతనిచ్చి మంచి ఉద్యోగిగా నిలిపి దీవించారు. దేవునికే సదా స్తుతి కలుగును గాక! సర్వ సమయాల్లో కృతజ్ఞత కలిగి ఉంటున్నాను.

**సోదరి వివాహము :** మరొక గొప్ప అద్భుతం కొరకు మా సోదరి వివాహముకై మేమంతా భారంతో ప్రార్థించాము. ఒకటిన్నర సంవత్సరాలుగా ప్రార్థనలన్నీ కొనసాగించాము. నా కృప నీకు చాలు నన్న వాగ్దానం ప్రకారం మేము అందరము చేసిన ప్రార్థనల ఫలితంగా సమస్యలు లేకుండా దాచిన డబ్బుతోనే నాన్న ఘనంగా వివాహం జరిగించారు.

ఈ అనుభవాలను బట్టి యేసే నిజమైన దేవుడు, సజీవుడని విశ్వాసాన్ని వృద్ధి చేసుకో కలిగి మరింత సన్నిహితంగా క్రీస్తులో నడుచుట ఆరంభించాము.

డిసెంబరు 5, 2009లో నేను ప్రార్థన ద్వారా మంచి విశ్వాసుల సహవాసంలో బాప్తీస్మ అనుభవాన్ని పొంది పరిశుద్ధాత్మ శక్తిని ఆశ్రయించాను. మా వాళ్ళందరు బాప్తిస్మముకై వేచి యున్నారు. నేను పొందిన అద్భుతానుభవాలన్నీ గమనించిన స్నేహితులు మా ఇంటి దగ్గర వారు, మామ్మగారు నా క్రీస్తు గొప్ప సజీవ దేవుడనియు ఆశ్చర్యకార్యాలు, అద్భుతాలు చేయు సమర్థుడనియు నమ్మి క్రీస్తును సేవించుట ఆరంభించారు. నాకయితే క్రీస్తు అనుదినం ప్రతిక్షణం ఆయన శక్తి నాకు అవసరమని తెలిసి ఆయన చేతిలో నా చేతినుంచిన జీవిత యాత్రను అడుగులో అడుగు వేస్తూ కొనసాగిస్తున్నాను. నా క్రీస్తే నా దైవం నా కాపరి, నా ఊపిరి సర్వమూ క్రీస్తే. నా జీవిత సర్వాధికారి, పరమోపకారి ఆయనే.

ప్రేమ విఫలమగుట దేవుని చిత్తము : నా గత జీవితంలో విద్యాభ్యాసం చేసే రోజుల్లో ఒకమ్మాయి ప్రేమలో పడ్డాను. కానీ ఆమె నన్ను తిరస్కరించింది. నేను ప్రార్థనలలో ప్రవేశించిన తర్వాతే ప్రభువు సూటిగా నాకు తెలిపారు. 'ఆ అమ్మాయిని దూరం చేసుకో, నీకు దక్కదు' ఆమె వేరే వ్యక్తికి చెందుతుంది' అన్నారు. నేను నా స్వంత ఆలోచనలలో ఆమెను మర్చిపోలేక నిరాశకు లోనయ్యాను. నాలో నున్న యీ ఆలోచనలకు ఇష్టపడక చాలామంది నన్ను తృణీకరించారు. నన్ను నా బలహీనతలను క్షమించగలవాడు, ప్రేమించేవాడు, నన్ను శాశ్వతంగా ప్రేమించే ప్రేమా మయుడు నన్ను విడువలేదు. నాతో ఎల్లప్పుడూ తోడుగా అండగా నిలిచాడు. నేనే దేవుని పరిపూర్ణ చిత్తము గ్రహించ లేని అజ్ఞానిగా నిలిచిననూ నాకు ఆలోచన కర్తగా నన్ను సంరక్షిస్తూ జ్ఞానోదయం కలిగించారు. దానికై దేవునిని స్తుతించాను. 'ప్రభువా నీవు నా జీవితం గూర్చి స్పష్టంగా నిర్ణయించి వున్నావు. గర్భంలో పిండముగా నుండుగానే నీవు నన్నెరిగి

యున్నావు. నా కొరకు నీవు నా భాగస్వామి నా ప్రక్కటెముకగా నున్న నా కాబోవు భార్యను ఎరిగి యున్నావు. నీవు నాకు నిర్ణయించిన అమ్మాయిని గురించి నేను ఆలోచించుట కన్నా నీ చిత్తానికి అప్పగించుటయే మంచి ఉద్దేశ్యమని నేడు స్పష్టంగా గ్రహించి నిన్ను పూర్తిగా నమ్మకున్నాను" ఈ ఆలోచన నాలోకి దేవుడే కల్గించగా క్రమంగా నేను ప్రేమించిన అమ్మాయిని గూర్చిన జ్ఞాపకాలన్నీ పూర్తిగా మర్చిపోయాను. నేను అమెరికా ప్రయాణమగుటకు పూర్వము నాకొక దర్శనం కలిగింది. నేను ప్రేమించిన అమ్మాయికి తన బంధువుల అబ్బాయితో వివాహము జరుగనై యున్నదని ప్రభువే స్పష్టంగా చూపించారు. ఒక సంవత్సరము ముందుగానే నాకు దేవుడు చూపిన దర్శనం గూర్చి నేను ప్రేమించిన అమ్మాయికి చెప్పి తప్పక క్రీస్తును ప్రార్థించుకో అని హెచ్చరించాను. నేను చెప్పిన విషయం నేను మర్చిపోయాను. దేవుడు చూపించిన దర్శనాలన్నీ నెరవేరాయి. మాట తప్పని దేవుడే మన క్రీస్తు నేను నమ్మిన క్రీస్తు గొప్ప శక్తిగల వాడు. నిత్యత్వం నాకై సిద్ధం చేసి ఉంచారు. సరిగ్గా 2009 అక్టోబరు 10వ తేదీ ప్రభువు నాకు చూపిన వ్యక్తితో గతంలో నేను ప్రేమించిన అమ్మాయికి వివాహము జరిగింది. దేవుడు చూపిన దర్శనము తగిన సమయంలో నెరవేరుతుందని ప్రతి విశ్వాసి తప్పక నమ్మాలి. ప్రతి వ్యక్తికి ప్రభువు గొప్ప అనుభవాలనిచ్చుటకు సంసిద్ధంగా నున్నారు.

ప్రియ చదువరీ, నా జీవిత సాక్ష్యము మీకు క్రీస్తులో విశ్వాసాన్ని బలపర్చాలని, నా నిత్య ప్రార్థన. క్రీస్తులో ప్రయాణం నిత్యము పరమానందభరితమే. 'క్రీస్తుని స్నేహమే మధురమే, మధురమే. నా ఆత్మ కాపరి నాధుండవై నా అండగా నుండి బ్రోచితవే. శోధనలో, బాధలలో, వేదనలో నా కొరకెంతో త్యాగము చేసి ప్రాణము నిచ్చిన ప్రభుడవు నీవే' దేవునికే స్తుతి. ఆమెన్!

# యెహోవా నామము ఘనమైనది. సర్వశక్తిగలదని నమ్మాను

**-శ్రీను, అమెరికా**



యోహాను 8:31

'మీరు సత్యం తెలుసుకుంటారు. సత్యము మిమ్ములను స్వతంత్రులుగా చేయును'

**బాల్యం పరిచయము :**

నా పేరు శ్రీనివాస్. శ్రీను అంటారు. హిందువుగా జన్మించాను. నలుగురు సభ్యులున్న కుటుంబంలో రెండవ వానిగానున్నాను. వినాయకుడు మా కిష్ట దైవము. దుర్గాదేవుని కూడా కొలిచేవారం. మా పరివారమంతా సంక్రాంతి, దసరా, దీపావళి పండుగలు చాలా ఘనంగా జరుపుకునే వారము. ఎంతో సంబరంగా జరిగే దుర్గాదేవి వేడుకులలో గొప్పగా జనాలంతా వీధిలో బారులు తీరి ఊరేగింపులో పాల్గొనే వారము. వినాయక చవితి పండుగ 10 రోజులు జరిపేవారము. బుఱ్ఱకథా కాలక్షేపాలు వీధి నాటకాలు, పెద్ద విగ్రహాన్ని ఊరేగించి నిమగ్నం అనే ఆచారం పాటించేవారం. మరొక గొప్ప పండుగ బతుకుమ్మ పండుగ బంధుజనాలతో జరిపేవారము. ప్రతి ఏటా అందరూ చేరి పంటలన్నీ ఇల్లు చేరే సమయంలో చేసుకొనేవారం. అశ్వీయుజ శుద్ధ దశమి రోజు సెప్టెంబరు, అక్టోబరు నెలలో స్త్రీలు తమ భర్తల క్షేమం కోరి సుమంగళులుగా ఉండాలని కోరేవారు. ఎన్నో పాటలు, ఆటలు, నృత్యాలు పరిపాటి. బాణా సంచాలు కాల్చుట, కొత్త బట్టలు ధరించుట అనే ఆచారం నాకు ఆనందంగా ఉండేది.

అది 1987వ సంవత్సరం ముఖ్యంగా గ్రామాలలో టి.వి. లను ఇంకా ఉపయోగించని కాలము. ఒకే టి.వి. ఉండేది. గనుక గ్రామస్తులంతా అదే చూచి ఆనందించేవారు. నా తల్లిదండ్రులు పేదవారగుట వల్ల వారికి విద్యాభ్యాసం లేదు. నేను 16వ ఏట ప్రవేశించే వరకు మా నాన్న ఆటో రిక్షా త్రోలేవారు. అదే మా జీవితాధారంగా ఆదాయంగా ఉండేది. మా అమ్మకు ఎప్పుడూ అనారోగ్యాలు, నీరసంగా ఉండేది. నా తల్లికి గుండె జబ్బు ఉండేది. డబ్బుతో వైద్యం చేయించలేక అది నివారించే స్థితి లేక అసహాయ

స్థితిలో మిగిలింది. మేమంతా చాల దుఃఖంతో గడిపేవారము. ఎవరో అపరిచిత వ్యక్తులు ఇంటింటా సువార్త బోధిస్తూ కరపత్రాలందిస్తూ క్రీస్తును పరిచయం చేస్తూ ఎంతో ఆప్యాయతతో పలుకరించి ప్రార్థించేవారు. క్రీస్తు విశ్వాసుల ప్రార్థన బహు బలము గలది గనుక రోగిని స్వస్థపర్చగలదని వారి ప్రార్థనా ఫలితంగా మా అమ్మ వెంటనే పూర్తి స్వస్థత పొందింది. మా అమ్మ వెంటనే అద్భుత శక్తి గల క్రీస్తును నమ్మింది. మా అమ్మ నమ్మకాన్ని గ్రహించి మా నాన్న గారు కూడా క్రీస్తును స్వంత రక్షకునిగా నమ్మారు. మా అమ్మా నాన్న రాత్రి వేళ మా పడకలను చేరి మా క్షేమం కోసం ప్రార్థించేవారు. జాన్‌వెస్లీ తల్లి సూసన్నా వెస్లీ ఇట్లే ప్రార్థించే వారని చదివాను. ఇట్టి కుటుంబం ఎంతో ధన్యమైనవి. మా తల్లి చాలా ప్రేమామయి. ఇంటి చుట్టూ వారంతా అమ్మా ప్రేమను భక్తిని గౌరవిస్తూ ఆదరించేవారు.

మా బంధువర్గంలో ఎవరూ క్రీస్తును నమ్మలేదు. మాకు సమీపంలో నున్న విశ్వాసుల కుటుంబాలన్నీ 8 మంది కుటుంబాలుగా చేరి మంచి భావాలున్న పాటలు పాడి వాక్యం చదివి ప్రార్థించుకొనే వారం. నేను మాత్రం బైబిలు చదవాలన్న ఆశతో ఆ సమయము కోసం వేచి యుండేవాడిని. బైబీలు చదువుట తెలుసు. అర్థం తెలియదు.

నేను 10వ తరగతి పూర్తి చేసి దగ్గరగా నున్న సూర్యారావు పేటలో కాలేజీ చదివాను. ఆ తర్వాత కెమిస్ట్రీలో వరంగల్‌లో ఎం.ఎస్.సి డిగ్రీ సంపాదించాను. నేను చదువుకొనే రోజుల్లో నా స్నేహితుడు తన తల్లి ఆరోగ్యం కోసం రక్తదానం చేయదలిచాడు. ఆమెకు ఆపరేషన్ సమయము. నేను కూడా ఆస్పత్రిలో స్నేహితుని తల్లికి రక్తదానం చేయదలిచాను. అనుకోని రీతిగా నా రక్తం కలుషితంగా గ్రహించారు.

నాకు పచ్చకామెర్ల రోగమున్నదని నిర్ధారణ చేశారు. ఒక్కసారిగా అవాక్కయ్యాను. ఈ వ్యాధి చాలా భయంకరమైనది గనుక మరణకరమైనదని చాలా భయపడ్డాను. నా వ్యాధి తీవ్రంగా ఉందని వెంటనే డాక్టర్లను సంప్రదించమని కోరారు. ఆ వారమంతా చాలా భయంతో ఆతృతతో, నిరాశతో గడిపాను.

నా ఆరోగ్యము సరిగ్గా జాగ్రత్త వహించనీ రీతిని బట్టి చాలా విచారించాను. ఆ దుఃఖ సమయంలో నా తల్లి నన్ను ఓదార్చి ధైర్యం చెప్పి తన స్వీయ సాక్ష్యం ద్వారా క్రీస్తు ఏ రీతిగా గుండె జబ్బు తగ్గించారో తెలిపి క్రీస్తు సువార్తను బోధించింది. సత్యాన్వేషణలో నేను బైబిలు చదువుట ఆరంభించాను. ఇది వ్యక్తిగతంగా అత్యవసరస్థితిగా

భావించాను. ఆదికాండముతో ఆరంభించి ఆదియందు వాక్యము స్వర్వసృష్టి కర్త గొప్ప జ్ఞానాన్ని గ్రహించి ఆశ్చర్యపడ్డాను. ఆదాము హవ్వల సృష్టి, సూర్యచంద్ర గ్రహాలు సమస్త జీవుల ఉనికి నన్ను దిగ్భ్రాంతుడిని చేశాయి. అంత గొప్ప దేవుని మరచి ఆయన సృష్టిని పూజిస్తున్నామేమి? అని తలంచాను. ఆ మొదటి శాపమే నేడు సర్వ జనాల్ని బాధిస్తుంది. మరణ భయం ఆవరించినందున సత్యాన్ని తెలిసికోదలచాను. దేవుని ప్రేమించి క్రీస్తును నమ్మిన తర్వాత తిరిగి రక్త పరీక్ష చేయించుకున్నాను. అద్భుతంగా పరీక్షలన్నీ నార్మల్‌గా వచ్చాయి. క్రీస్తు నన్ను స్వస్థత పర్చారని నమ్మాను. నా భయము, ఆందోళనంతా తొలగిపోయింది. దేవుని మహా శక్తిని, ఆయన సత్యమైన దేవుడని నేను దృఢంగా నమ్మాను. నా పాపములన్నీ క్షమించారని నిర్ధారణ కలిగింది. నాలో ఎన్నో దేవునికి వ్యతిరేకంగా నున్న తప్పులన్నీ తెలిసికోగలిగాను. నిజాయితగా జీవించలేని అసహాయ స్థితిని నేను సూటిగా గుర్తించాను.

నాలో క్రొత్త జీవితమారంభమయింది. దేవుని వాక్యం నన్ను పూర్తిగా మార్చివేసింది. చెప్పనశక్యమైన సంతోషం నాలో నిలిచింది. నా ఆత్మకు శక్తినివ్వాలని కోరాను. నేను ఏమి ప్రార్థించితే అది జవాబునిస్తుందని నాకర్థమైంది. నేను వివాహ నిర్ణయాలు చేయునప్పుడు దేవునితో సంప్రదించాలని కోరుకోని నా తోబుట్టువులంతా హిందూ పద్ధతిలో వివాహాలు చేసుకున్నారు. గనుక నాకు మాత్రము క్రైస్తవ పద్ధతిలో వివాహము కావాలని కోరుకున్నాను. నా ప్రార్థన ప్రభువు ఆలకించి విశ్వాసినే నాకు భార్యగా అందించారు. అందమైన, తెలివైన యువతి అయిన శకుంతల నాకు భార్యగా వచ్చింది. 2004వ సంవత్సరంలో ప్రభువు మా వివాహాన్ని దీవించి అభిషేక్ అనే బాబును బహుమతిగా ఇచ్చారు.


సామెతలు 31:10 గుణవతియైన భార్య దొరుకుట అరుదు. అట్టిది ముత్యము కంటే అమూల్యమైనది. ప్రభువు నాపై చూపిన అపార కృపను బట్టి నేను చాలా ఆశ్చర్యపడతాను.

నన్ను తన స్వకీయునిగా మార్చుకున్నారు. "యెహోవా కొరకు ఎదురు చూచువారంతా నూతన బలము పొందుదురు" ఈ వాగ్దానమును బట్టి నాకు 2001వ సంవత్సరంలో పి.హెచ్.డి. కోర్సులో చేరు ధన్యత దేవుడిచ్చారు.

నా గతం ఆలోచిస్తే చాలా తక్కువ మార్కులతో చదివిన నేను ఇంత గొప్ప విద్యలో అమెరికా ప్రవేశించు అవకాశము క్రీస్తు మహిమవలనే లభించిందని స్తుతించాను. అమెరికాలో రీసెర్చి ప్రోగ్రాము లభించినా ( 2006 లో) వార్సెస్టరు ప్రాంతంలో విశ్వవిద్యాలయములో ప్రవేశించాను. నేను ఒంటరిగా అమెరికా చేరిన సమయంలో నా భార్య పుట్టింటిలో నుండగా వారింట్లో దొంగలు పడి 40 వేల డబ్బుతో సమానమైన బంగారము తీసుకొని వెళ్ళారు. మేము ప్రార్థించగా తిరిగి 6 నెలల తర్వాత తిరిగిపొందాము. ప్రయాసపడి భారము మోయువారలకు విశ్రాంతినిచ్చే దేవుడు మనకున్నారు. ఆయన దగ్గర దీనత్వాన్ని నేర్చుకోమన్నారు. మా డబ్బు పోయిన భారం దేవునిపై నుంచగా సమస్యలను తీర్చారు.

దేవుడే మనలను ఏర్పరచుకున్నారు. ప్రతి క్షణము, దినము దేవుని శక్తి నాకు అవసరమని గుర్తించి దేవునిపై ఆధారపడి ప్రతి సమస్యను దేవునితో సంప్రదించి ప్రార్థించగా అద్భుత జవాబు పొందుచున్నాను. నేను నా కుటుంబము నిత్యము దేవునినే సేవిస్తున్నాము. ఎన్నో పూజలు చేసి వ్యర్థ దేవతలను ఆరాధించిన మా కుటుంబం నేడు నిజదేవుని నమ్మి ఆశ్రయించి గొప్ప అద్భుతాలను పొందుచున్నాము. ప్రియచదువరీ, ఎన్నిక లేని నన్ను అమెరికాలో స్థిరపరచిన క్రీస్తు నా రక్షకుడని సాక్ష్యమిస్తూ మీరు కూడా ప్రతి అనుభవంలో క్రీస్తుకే ప్రథమ స్థానమివ్వాలని కోరుచూ దివ్యపాదాల చెంత దివ్యత్వంతో చేరి స్తుతించు ధన్యత పొందాలని నా దీన ప్రార్థన! ఆమెన్!!

# దుష్టశక్తుల బారి నుండి క్రీస్తు నన్ను విడిపించారు



**- వర్షా, మద్రాస్**

అపొ॥ 19:11

"దేవుడు పౌలు చేత విశేషమైన అద్భుతములను చేయించెను. రోగముల వారిని విడిచెను, దయ్యములు కూడా వదలిపోయెను"

నా బాల్యమంతా చేతబడులు, దయ్యాలు, మంత్రిక శక్తులు ఆరాధించే హిందూ పూజారి కుటుంబంలో జన్మించాను. మా తాతముత్తాతలంతా పూజారులే నా బాల్యంలో 6వ రోజుననే హిందూ దేవతలకు నన్ను అంకితము చేశారు. అప్పటి నుండి ఆ చీకటి శక్తుల ప్రభావము నన్ను లోపరచుకొనుటచే నా ఆలోచనలన్నీ విభిన్నంగా ఉండేవి. చిన్నతనంలోనే నేను 2000 దేవుళ్ళ పేర్లను సునాయాసముగా ఉచ్ఛరించే నేర్పు పొందాను. నాకు యుక్త వయస్సు వచ్చేసరికి నిజ దేవుని తెలుసుకోవాలన్న తపన ఆరంభమైంది. మాంత్రిక శక్తులకు లోబడి జీవించే రోజులలో దేవుడెక్కడ ఉన్నాడో సరిగ్గా తెలుసుకోవాలని ఎన్నో పుణ్య క్షేత్రాలు దర్శించాను. చాలా పెద్ద దేవాలయాల్లో గర్భగుడిలో తెర వెనుక 10 అడుగుల ఎత్తునున్న విగ్రహాలకు పన్నెండు చేతులు అనేక కండ్లు నన్ను చూడలేవని గ్రహించాను. ఈ భూతశక్తుల ప్రభావం నా శరీరంపై పని చేసినందున కడుపులో వింతైన నొప్పి ఆరంభమై తీవ్రమై చాలా బాధపడ్డాను. ఒక నాకు ఆత్మహత్యే మేలని ఎంచాను. నేను ఏడ్చుట తప్ప ఏమీ చేయలేని అసహాయతలో నుండగా అందరి దేవతల పేర్లు జ్ఞాపకం చేసుకొంటూ వుండగా క్రిస్మస్ కాలంలో క్రీస్తును గూర్చిన పాటలు, కార్డులు చూచి గమనించిన జ్ఞాపకంలో యేసు అనే పేరు కూడా అప్రయత్నంగా నా మగతలో ఉచ్ఛరించ సాగాను. క్రీస్తు నామము మధురమైన దివ్య నామము. క్రీస్తు సజీవుడు. క్రీస్తు రక్షకుడు. పాపాల నుండి విడిపించగల సమర్థుడు. నన్ను దృష్టించాడు. నేను కఠిన చీకటిలో నున్న రాత్రివేళ ఏకాంతంగా విలపిస్తున్న సమయంలో క్రీస్తు నన్ను దర్శించారు. స్పష్టమైన స్వరంతో నాతో మాట్లాడారు 'నేను యేసును. నేనే దేవుడను" నన్ను మెల్లగా సమీపించి ఆప్యాయముగా నన్ను తన చేతులతో స్పర్శించారు. ఆహా! ఎంత దివ్యానుభూతి! ఏ డాక్టరు కూడా నన్ను ఆ రీతిగా స్పర్శించుటకు సాహసం చేయలేదు. ఆ చీకటిలోనే యేసును స్వయముగా చూచాను. తక్షణమే నా హృదయ భారమంతా పోయింది. నా తీవ్రమైన నొప్పి కూడా ఆ క్షణంలో

అదృశ్యమైంది. గొప్ప నెమ్మది ఆనందము, ప్రశాంతత నా శరీరమంతా నిండిపోయింది. ఆ దైవ్య ప్రసన్నత దాని ఔన్నత్యాన్ని గొప్పగా అనుభవించాను. నా గతంలో అలజడి, బాధలు తొలగించి నన్ను శారీరక, మానసిక బాధల నుండి కేవలం దర్శనము ద్వారా ఒక స్పర్శ ద్వారా తొలగించిన దైవం యేసేనని దృఢంగా నమ్మాను. ప్రభూ, నా పాపాలు క్షమించు. నేను వ్యర్థమైన దుష్ట శక్తుల ప్రభావంతో నలిగి కుమిలిపోయాను. నీ గూర్చి నాకు ఎవరూ చెప్పలేదు. నేను కూడా తెలుసుకోలేకపోయాను. నేనే స్వయంగా నిన్ను కోరాను. నీవు దరికి చేరి నన్ను, నా ఆత్మను రక్షించావు. ఇక ఎన్నటెన్నటికీ నీవే నా దేవుడవు. రక్షకుడవు. నేను నిన్ను విడువను. నీవు నాకు కావాలి. నేనయితే నన్ను రక్షించిన క్రీస్తు కొరకై ఎట్టి హింస శ్రమనైనా భరించుటకు ఇష్టంగా సిద్ధపడ్డాను. నా ఇంటి వారు నేను క్రైస్తవ బిడ్డగా మారుటకు ఇష్టపడరని తెలుసును గానీ నేను క్రైస్తవ విశ్వాసుల సహవాసమును వెదకుట ఆరంభించాను. మా నివాసమునకు సమీపంగా నున్న అతి చిన్న ప్రార్థనా మందిరంలో 50 మంది సభ్యులు ఆరాధిస్తూ కనిపించారు.

'నిన్నే ప్రేమింతునేసయ్యా – నిన్నే ఆరాధింతునేసయ్యా

నిన్నే కీర్తింతునేసయ్యా – నీ సన్నిధిలో మోకరించి, నీ నామములో సాగెదను. నిరంతరము సాగెదను. నిన్ను వెనుతురగన్ నీరసించక ఎల్లప్పుడు సాగెదనేసయ్యా... అంటూ శ్రావ్యంగా పాడుట విని పరవశించాను. దైవ జనుని ప్రసంగంలో నికోదేముతో తెలిపిన మాటలు విన్నాను. యేసు ఇట్లనెను 'ఒకడు నీటి మూలముగాను, ఆత్మమూలముగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపబడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" బాప్తీస్మము నీటిలో స్నానము చేయుట అనగా ఏమి? రోజూ ఇంట్లో స్నానం చేస్తున్నాము కదా! అని ఆలోచిస్తూ పాస్టరు గారిని సంప్రదించగా కొన్ని జవాబులిచ్చి క్రీస్తు సంఘ సభ్యుడుగా క్రీస్తుకు చెందినబిడ్డగా మారుటను గ్రహించాను.

'అయ్యా, నేను నా క్రీస్తుకై ఏదైనా చేయుటకు ఇప్పుడే సిద్ధంగా ఉన్నాను. నన్ను ముంచండి అన్నాను" వెంటనే బాప్తీస్మము తీసుకున్నాను. నాలో నున్న దయ్యపు శక్తులన్నీ నామరూపాలు లేకుండా పోయిన భావం నాలో కలిగింది. గొప్ప శాంతితో నింపబడ్డాను. క్రీస్తు యోహానుతో బాప్తీస్మ సమయములో పొందిన అనుభవం తర్వాత తెలుసుకొని నన్ను ప్రియ కుమార్తెవు నిన్ను బట్టి ఆనందిస్తున్నానని సాక్ష్యము చెప్పుచున్న అనుభూతి పొంది ఆనందించాను. గుండెల్లో వింతగా బాధించిన బరువంతా పోయింది. క్రీస్తుకు సాక్షిగా నేడు జీవిస్తూ క్రీస్తు నాకు చేసిన అద్భుతాన్ని వివరిస్తున్నాను. ఈ లోకంలో నమ్ముకొనదగిన సజీవుడైన క్రీస్తును లోకమంతా నమ్మాలని నా దీన ప్రార్థన. హల్లెలూయా! ఆమెన్

# ఎన్నిక లేని జాతి నుండి లేపి నన్ను జాతి రత్నంగా క్రీస్తు మార్చారు.

***- బాలు, బంజరా***



ప్రకటన 5:10

'ప్రతి వంశములోను ఆయా భాషలు మాటలాడు వారిలోనూ, ప్రతి ప్రజలలోను, దేవుని కొరకు మనుష్యులను కొనుచూ దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులను గాను చేసితివి"

**<u>పరిచయము :</u>**

ప్రభువుకే స్తుతి మహిమ. నా పేరు బాలు. మేము లంబాడీ సంతతివారము. జిప్సీలని కూడా పిలుస్తారు. బంజారా కొండల ప్రాంతంలో జీవిస్తూ వ్యవసాయము కుల వృత్తిగా నుంటుంది. పచ్చికగల చోట్ల వలసపోతూ దండుగా ఊరూరా తిరుగుతాము. మట్టిరాళ్ళ విగ్రహాలను దేవుడుగా పూజిస్తాము. జంతువులను చంపి దేవతలకు బలులిస్తాము. ఆ జంతువుల దేవతలకు మాంసము భుజిస్తాము. నేను కూడా సంచారము చేస్తూ నా బాల్యమంతా గడిపాను. క్రీస్తు నన్ను దర్శించారు. నా సాక్ష్యము వివరించాలని నా ఆశ. నా తల్లిదండ్రులు కాపరులు. ఆంధ్రప్రదేశ్‌లో అటవీప్రాంతంలో నివసించేవారము. మా తల్లిదండ్రులు నిరాక్ష్యరాసులు. ఆవులు, గేదెలను పెంచేవారు. వాటిని బజారులో అమ్మగా వచ్చిన సొమ్ముతో మేము బ్రతికే వారము. మాకు గల స్వల్ప రాబడిలో పొలము సంపాదించాము. కొన్ని స్వంతంగా జంతువులుండేవి. మా అన్న మా న్నాన్నకు పొలము పనిలో సహాయము చేయగా నేను పశువులను కాసేవాడిని. నాకు నలుగురు అన్నలు, ముగ్గురు అక్కలు ఉన్నారు. నేను అందరిలో చిన్నవాడిని. నలుగురము చదువుకున్నాము. మిగిలిన వారు చదువులేనందున వివాహాలు చేసుకొని స్థిరపడ్డారు. మా నాన్న 82 సంవత్సరాలు కలిగి కష్టము చేసేది. నేనను దగ్గరలో నున్న పాఠశాలలో విద్యనభ్యసించే స్థలములో అన్ని మతాలవారుండేవారు. హిందువులు, క్రైస్తవులు, మహమద్దీయులు నాకు స్నేహితులుగా ఉండేవారు. నాకు కొందరి భోజన అలవాట్లు నచ్చేవి కాదు. నేను పెద్ద చదువులు చదివి కలెక్టరు కావాలనే కోరిక ఉ ండేది. మా ఇద్దరి అన్నయ్యలు పక్క గ్రామంలో చదువుకొనేవారు. నేను స్కూల్‌లో

చేరక మునుపు ఆవులు, గేదెలను కాస్తూ పనిలో పెట్టాలని మా నాన్న ఆశతో నుండేవాడు. మా అన్నయ్యలు వాడి పడవేసిన చొక్కాలు, పలకలు పట్టుకొని చదువున్న విద్యార్థివలె నటించేవాడిని. నాకు చదువుకోవాలన్న తపనతో నేను మా నాన్నతో సూటిగా చెప్పేశాను. నేను గేదెలు కాసేదిలేదు. చదువుకోవాలని ఉంది అని తిరగబడి అలిగాను. మా అమ్మ నన్ను కర్రతో బాదింది. నీటిలో ముంచి జుట్టుపట్టుకుని బాధించింది. నేను నా మొండి పట్టుదల వదులుకోలేదు.

చివరకు ఒక మైలు దూరంలోనున్న ఒక స్కూల్‌లో నన్ను చేర్చారు. పెద్ద చొక్కా తొడుక్కొని, కాళ్ళకు చెప్పులు లేని దీనస్థితిలో నున్న నన్ను ఉపాధ్యాయిని గమనించి మా నాన్నను పిలిచి, నాకు మంచి సరియైన సైజు బట్టలు కుట్టించి బడికి పంపాలని ఆదేశించింది. వెంటనే రెండు నిక్కర్లు కుట్టించాడు. నాకు మేము ఇంటిలో మాట్లాడే బంజారా భాష మాత్రమే తెలుసు. నాకు తెలుగు రాదు. ఒకటవ తరగతిలో చేరి చదువు ఆరంభించాను.

మా నాన్నకు తెలిసిన బ్రాహ్మణ ఉపాధ్యాయుడు నాపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పాఠాలు నేర్పించగా, 3వ తరగతిలో ప్రథమ స్థానంలో విజయాన్ని పొందగలిగాను. అదే శ్రద్ధ జ్ఞాన వివేకముతో 10వ తరగతిలో కూడా మొదటి ర్యాంకు పొందాను. 6వ తరగతి నుండి ప్రత్యేక హాస్టల్‌లో మా అన్నయ్యలతో పాటు ఉండేవాడిని. కొన్నిసార్లు లోకంలో జరిగే పరిస్థితులన్నీ గమనించి, అందరూ బ్రతికిన తర్వాత చనిపోయే వారమే కదా! ఏమీ వింతగా ఉందని బ్రతకాలని నిరాశ కల్గి పురుగుల మందు త్రాగి చనిపోవాలని తలంచాను. రెండుసార్లు ప్రయత్నంలో ఏదో రీతిగా అదృశ్య హస్తము ద్వారా క్రింద పడిపోయిన మందు ద్వారా రక్షింపపడ్డాను. ఇంగ్లీషు బాగా చదివితే కలెక్టరు పదవి చేరగలనని ఆశించి కష్టపడి చదివేతీరును బట్టి ఉపాధ్యాయులు విద్యార్థులు నన్ను చాలా అభిమానంగా, ప్రేమగా చూచేవారు. మా నాన్న సివిల్ ఇంజనీరుగా చదవమని చెప్పేవాడు. మేము రోజూ పూజించే ఆరాధ్య దైవము పేరు తుల్జాభవాని ఆ దేవత దయ వల్లనే మా ఇల్లు కాపాడి సర్వరోగాల నుండి మమ్ములను సంరక్షించి పాడి పంటలు సమృద్ధిగా ఉండు రీతిగా దీవిస్తుందని గాఢ నమ్మకంతో ఉండేవారం. ఆ దేవతకు బలులు నైవేద్యాలు అర్పించే వారము. ఆడ, మగ అంతా కలిసి కల్లు అనే

మత్తు పదార్థం త్రాగే వారము. భాంగ్ అనే మరొక ద్రావకం మత్తు కొరకు తీసికొనేవారము. వేరే దేవతలను కూడా పూజించేవారం. వారిలో హనుమంతుడు ఒకరు. వెంకటేశ్వరుడు, రాముడు, కృష్ణుడు, శివుడు, దుర్గ కాళిక, శిర్డిసాయిబాబాను సేవించేవారము. మా ఇల్లు ఒక పూరి తాటాకుల గుడిసె మాత్రమే. దానిలో ఈ బొమ్మలన్నీ తగిలించుకొనేవారము. నేను చాలా చిన్న వాడిని గనుక శరీరమంతా నేలపై నుంచి బోర్లాగా పడుకొని సాష్ట్రాంగ నమస్కారము చేయాలని నాకు తర్ఫీదునిచ్చారు.

మా నాన్న తెల్లవారును లేచి చల్లనీటి సాన్నం చేసి పూజలు చేసేవాడు. శ్రీరామనవమి నాడు అందరము కొబ్బరి కాయలు అర్పించేవారం. అప్పుడు (బాలాజీ) వెంకటేశ్వర్లు దేవస్థానము తిరుపతిని దర్శించేవారము. మూడుసార్లు సంవత్సరంలో తలవెంట్రుకలు దానం చేసేవాడిని చనిపోయిన వారి శాంతికై ప్రసాదాన్ని సమాధిపై ఉంచేవారం. అందరూ దేవు ళ్ళు ఒక్కటేననియు, వేరే సమయాల్లో, వేరే రూపాలలో ఉంటారని తలంచేవాడిని. రెండవ జన్మ ఉందని నమ్మేవారము. జంతువుగా గాని, మనిషిగా గాని జన్మించగలరని మా నమ్మకం. కర్మను నమ్మి, మంచిగా జీవిస్తే గొప్ప కుటుంబంలో జన్మించగలరని ఆశ ఉండేది.

ఈ గతంలో నేను బాగా చదివి ఇంజనీరు కోర్సులో ప్రవేశించాను. బిర్లా భవనంలో దేవుడును దర్శించేవాడిని. నా విద్యాభ్యాసం సమయంలో నాకు ప్రియమైన స్నేహితుడు బస్ ప్రమాదంలో మరణించాడు. నా జీవితం ఇదే రీతినా మరణిస్తే నా గతి ఏమని భయం ఆవరించింది. భయము లేకుండా తాయత్తు కట్టుకొని సైతాను ప్రభావం వల్ల దయ్యం ఆవరిస్తుందని ఒక ద్రావకం తీసికొని దయ్యంపట్టిన వ్యక్తిని చీపురుతో కొట్టి 2, 3 మైళ్ళు అలసిపోయే వరకు పరుగెత్తించి కొట్టేవాడు. నల్లకోడిని బలియిచ్చేవారు. తుర్జాభవానీ ఇష్టదైవం కొందరు దుష్టశక్తి ప్రభావంతో ప్రవచనాలు చెప్పేవారు. గోపూజలు చేస్తూ ఆశీర్వాదాలు కోరేవారము. కుక్కలకు పూజచేయుట ప్రత్యేకత. సజాలు అనే తీపి పదార్థం తీసుకొని కుక్క పూజ చేయుట బంజారీ ప్రజల ప్రత్యేక పూజాచారము. ఏదో పూజలు చేసి నా భయాలన్నీ పోవాలని 10 రోజులు చదువుమాని ఇల్లు చేరాను. ఈ స్థితిలో బస్సును తగుల బెట్టి నా స్నేహితుని చావుకు కారణాన్ని బట్టి దుఃఖించాము.

తిరిగి కాలేజీ చేరగానే మరొక స్నేహితుడు స్కూటరు ప్రమాదంలో మరణించుట స్వయంగా చూచాను. నాలో వింత ఆలోచనలు ఆరంభమయ్యాయి. మనమంతా తప్పక మరణిస్తాము. అయితే తర్వాత ఏమి జరుగుతుంది? వృద్ధులమయ్యాక ఈ ప్రశ్నలు కావాలి. ఇప్పుడుకాదని ఎందరో సలహాయిచ్చారు. నా స్నేహితులిద్దరు మరణించారు. వారు వృద్ధులు కాదు కదా! నా సృష్టి కర్త ఎవరో నాకు తెలియదు. నా జీవితం తర్వాత మరొక జీవితం ఉందో లేదో నాకు తెలియదు. ఈ ఉమ్మడి భావాలు నన్ను మరింత ఎక్కువ పూజలు చేసే అవసరత కలిగించాయి.

**క్రైస్తవ విశ్వాసుల పరిచయం :**

నా విద్యాభ్యాస సమయంలో నాకు మంచి క్రైస్తవులు స్నేహంగా ఉండేవారు. క్రీస్తు సువార్త, పరిచర్య, మహిమలెన్నో కథలుగా ఆకర్షిణీయంగా చెప్పేవారు. వారు మంచి ఆదర్శ జీవితం జీవిస్తూ ప్రేమామయులై మా ఆచారాలకు చాలా విభిన్నంగా ఉండేవారు. వారు హాస్టలులో దినచర్యగా ఉదయ్యాన్నే లేచి బైబిలు చదువుకొనేవారు. రేడియో సందేశాలు వినేవారు. క్రైస్తవ సమవేశాలకు వెళ్తూ వాటి సారాంశము గూర్చి చర్చిస్తే ఆనందంతో చాలా ప్రశాంతంగా ఉపకారులుగా జీవించేవారు.

నేను కూడా వారిని అనుకరిస్తూ, భజనలు చేస్తూ మా దేవతల ప్రభావాన్ని గూర్చి ప్రచురణ చేస్తూ ఎన్నో పుస్తకాల కబుర్లు చెబుతూ కాలయాపన చేసేవాడిని. నా గది ఒక గ్రంథాలయంగా మారింది. గాంధీ, వివేకానంద, రామకృష్ణ పరమాహంస పుస్తకాలు చదివి వారంతా క్రీస్తు బోధలు వీటిని మించినవని చెప్పేవారు. నాకు చాలా ఆగ్రహం కల్గేది. వారంతా క్రీస్తును గూర్చిన సందేశాలున్న పుస్తకాలను ఇచ్చారు. ఎవ్వరూ చూడకుండా ఈ క్రీస్తు ఎవరు? ఈయన ప్రత్యేకత ఏమిటి? అంటూ రహస్యంగా చదువసాగాను. అంతే కాదు మహమద్దీయుల ఖురానులో ఏముందో సురా మరియమ్ అనే పుస్తకాన్ని కూడా చదివాను. ఆ పుస్తకంలో క్రీస్తు గూర్చి వివరాలుండుట నన్ను ఆశ్చర్యపర్చింది. ఈ క్రీస్తే రక్షకుడా, సృష్టికర్త గూర్చి అర్థంకా గలదా? ఈ రీతిగా ఆలోచిస్తూ బైబిలు కొనుక్కొని మత్తయి సువార్త నుండి చదువుట ఆరంభించాను.

నేను చదవిని పుస్తకాలకు భిన్నంగా పాపులు, వ్యభిచారం చేసేవారు. హంతకులు గూర్చిన వివరాలు చాలా ఆసక్తి కల్గించాయి. నిజంగా నా జీవిత విధానం పాప

పూరితమని గ్రహించుట ఆరంభించాను. బైబిలు పరిమాణాలు నా వంటి పాపికి తగినవికావని సరిరాని అయోగ్యుడనని పూర్తిగా స్వయముగా నాకు నేనే గ్రహించుకోగలిగాను. క్రీస్తే నా పాపాలకు విముక్తి నిచ్చి రక్షించగల సమర్థుడని బైబిలు సత్యాల ద్వారా గ్రహించగలిగాను. ఆయన శ్రమలు అన్యాయంగా సిలువ బాధలు భరించి మరణించింది నా పాపం కొరకని నమ్మి ఆయన రక్తం నిజమైన పాప పరిహార బలిగా నమ్మి, నేను చేసిన పూజలన్నీ అర్థము లేనివని సిగ్గుపడ్డాను. నాకు ప్రార్థించుట రాదు.

"క్రీస్తూ, నీవెవరో నాకు బైబిలు నేర్పింది. నీవు రక్షకుడిగా నా హృదయములోకి రండి. నేను పాపిని నా పాపాలు పరిహరించుటకు నేనేమీ బలిని ఇవ్వనవసరము లేకనే 2000 సంవత్సరాల క్రితమే బలిగా నిన్ను నీవే రక్తం చిందింది నాకు మేలు చేశావు. ఇక నిన్నే నమ్ముతానయ్యా" అన్నాను. నేను ఒంటరిగా గదిలోనికి వెళ్ళి తలుపు వేసుకొని రహస్యమందున్న క్రీస్తుకు నా జీవితాన్ని సమర్పించుకున్నాను. నా స్నేహితులెవ్వరూ లేని సమయంలో దేవునిలో సమయాన్ని గడిపాను. వింతైన శాంతి సంతోషము నా హృదయంలో నిండిపోయింది. ఇది చాలా కొత్త అనుభవం. గతంలో ఎన్నో పూజలు చేసినను ఈ అనుభూతి పొందలేదు. నాలో లోకాశలు, గర్వము, చిరాకు అన్నీ సమసిపోయాయి. నా క్రైస్తవ స్నేహితుల వలె నా జీవితం సౌమ్యంగా ప్రేమ నిండిన తగ్గింపు జీవితంగా క్షణంలో మారిపోయింది. హల్లెలూయా. మనము దేవుని చేతి పనివారమై యున్నామని గ్రహించాను. దేవుని సంతోష పెట్టుటకు నా వంతు ప్రయత్నం చేయాలని గ్రహించాను. బైబిలు పదేపదే శ్రద్ధతో చదివి దాని సంపూర్ణ సారాంశాన్ని తపనతో గ్రహించాలని ఆశించాను. నా కిష్టమైన రీతిగా ఇంతవరకు జీవించాను కాని ఇక నుండి ఆయన చిత్తానుసారంగా జీవించాలని ఆశించి జీవించసాగాను.

నాకు ఎలా జీవించాలో మెళకువలు, వివేకాన్ని ఇవ్వమని ప్రార్థించుకొనేవాడిని. దైవ వాక్యం ద్వారా, భక్తులు, స్నేహితుల సందేశం ద్వారా సూటిగా క్రీస్తు మాట్లాడారు. ప్రతి అనుభవం బైబిలు ఆధారంగా సంపాదించుకొను ధన్యత ప్రభువే ప్రసాదిస్తున్నారు.

నా విద్యాభ్యాసం పూర్తయింది. నా నూతన విశ్వాసాన్ని నా లంబాడీ ప్రజల మధ్య

క్రీస్తే రక్షకుడనియు, బలులు పూజలు ఆచారాలన్నీ వ్యర్థమని చాటి చెప్పుటకై ప్రయత్నిస్తున్నాను. ఎన్నో ప్రశ్నలు వ్యతిరేకతలు హింసలు, శ్రమలు నాకు దాగి ఉన్నాయని నాకు పూర్తిగా తెలుసు. క్రీస్తు కొరకు పౌలు భరించిన శ్రమలు నాకు ఆదర్శము. సువార్తకై సిగ్గుపడువాడను కాను అనే నినాదముతో సువార్త ప్రకటించు పాదాలు సుందరమని నమ్మాను. నా ఈ కొత్త విశ్వాసము నాకెంతో నెమ్మది, శాంతి, నిరీక్షణను ప్రసాదించింది.

ప్రియ చదువరీ, ఎన్నికలేని పేద జాతి నుండి క్రీస్తు ప్రకటనలో చెప్పినట్లు ఆయా జాతుల నుండి, భాషలు మాట్లాడు వారి నుండి క్రీస్తు ఆకర్షించుకొని తన వారిగా మార్చినట్లు నన్ను పూర్తిగా మార్చారు. నా బాల్యము హీనస్థితి గలది. చదువు పై ఆసక్తిని బట్టి నాకు దేవుడే తపననిచ్చి విద్యావంతుడిని చేశారు. నా లంబాడీ జాతిలో గొప్ప విద్యావంతులు చాలా అరుదు. నాకీయోగ్యత నిచ్చి క్రీస్తు ప్రేమను గ్రహించే ధన్యత నిచ్చినందుకై క్రీస్తుకు నా జీవితాన్ని సమర్పించి నిత్యత్వంలో చేరు ధన్యత నా లంబాడీ ప్రజలు పొందుటకు నావంతు ప్రయాసపడాలని నా నిర్ణయము. నా ఈ సవాళ్ళు గల జీవితంలో క్రీస్తు అద్భుతాలు చేయునట్లు నా కొరకు ప్రార్థించండి. మీరు కూడా క్రీస్తే గొప్ప రక్షకుడని నమ్మండి. ప్రభువు మనలనందరికీ నిత్య జీవాన్ని ప్రసాదించు గాక. ఆమెన్! హల్లెలూయా.

'యే యోగ్యత లేని నాకు జీవ కిరీటమిచ్చుటకు.. నీ కృప నన్ను వీడక, శాశ్వత ప్రేమగా మారెను.. కృపామయుడా నీలోనా నివసింప చేసినందున ఇదిగో నా స్తుతుల సింహాసనం..

# భయపడకుండా యేసును ప్రకటించాలని నా యేసు నేర్పారు.

**– విలియమ్ ఫే, అమెరికా**



ఫిలేమోను 4:6 'నీకు కలిగియున్న విశ్వాసమును గూర్చియు, నేను విని నా ప్రార్థనలయందు నీ నిమిత్తము విజ్ఞాపనము చేయుచు, ఎల్లప్పుడు నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, క్రీస్తును బట్టి మీయందున్న ప్రతి శ్రేష్టమైన వరము విషయమై నీవుఅనుభవపూర్వకముగా ఎరుగుట వలన ఇతరులు నీ విశ్వాసమందు పాలివారగుట అనునది కార్యకారి కావలెనని వేడుకొనుచున్నాను".

పరిచయము :

ప్రభువు కృప వల్ల ఈ సాక్ష్యము మీకందించగల ధన్యతకై దేవునిని సదా స్తుతిస్తున్నాను. ఫిలేమోనుతో వచనములు పౌలుతో కలసి మీతో పంచుకొనుచున్నాను. అనుభవ పూర్వకముగా ఎరుగుట, విశ్వాసమందు పాలివారగుట చాలా ప్రాముఖ్యము. ప్రతి చోట సాక్షిగా జీవిస్తూ భయపడకుండా ప్రకటించు అను పుస్తకంలో ఈ సాక్ష్యాన్ని వ్రాసాను. మీకందరికీ మేలుకరంగా ఉండాలని నా ఆకాంక్ష.

**బాల్యము :**

నేను సంపన్న కుటుంబంలో జన్మించాను. నా తండ్రి ప్రముఖ కంపెనీ ఉపాధ్యక్షుడు.

ఫుడ్ కార్పొరేషన్ వ్యాపారం. బర్డ్స్ ఐ పేరుతో పదార్థాలను మంచులో నుంచి చెడిపోకుండా ఇతర ప్రాంతాలకు సరఫరా చేయుపనిలో చాలా డబ్బు సంపాదించారు. నేను కాస్త స్వార్థంగానే ఆలోచించేవాడిని. మా నాన్న డబ్బు నేను పొంది దర్జాగా జీవించాలి. విధివైపరీత్యమును బట్టి మా నాన్న ఆస్థిని కోల్పోయి వృద్ధాప్యముతో వృద్ధుల అనాధ శరణాలయంలో అంతిమ యాత్ర కొనసాగించారు. చిల్లగవ్వ ఆస్థి నా చేతికి రాలేదు. మా నాన్న జీవితం నాకు ముందు చూపు నిచ్చింది. ఏదో ఒక రీతిగా చాలా డబ్బు సంపాదించాలి అన్నిటిలో ఉన్నత స్థానం సంపాదించుకోవాలనే తీవ్ర తపన కలిగియుండే వాడిని. నేను సరిగ్గా యువ్వనంలోకి అడుగు పెట్టిన వెంటనే పాప జీవితాన్ని ఆరంభించాను. పెండ్లికి ముందే నా పదహారవ ఏట ఒక బాలిక గర్భవతి అయింది. ఆ తర్వాత నేనామెను వివాహము చేసుకున్నాను. ఆ తర్వాత కళాశాలలో

చేరాను. వాస్తవానికి భిన్నంగా కొన్ని విషయాలను నేర్చుకున్నాను. నాకు చెడు స్నేహితుల ప్రభావంతో జూదం, పేకాట అలవాటయ్యాయి. ఎన్నో మోసాలు చేసి డబ్బు సంపాదించుట ద్వారా నా కళాశాల చదువుకయ్యే ఖర్చులన్నీ భరించేవాడిని. నాకు కుటుంబ జీవితం బోరుగా తోచింది. నా భార్యకు విడాకులిచ్చాను. నాకొక పాప పుట్టింది గాని లక్ష్య పెట్టి పెంచలేదు. మరొక స్త్రీని వివాహం చేసుకొనగా ఆమె నా ఇష్టానికి నన్ను వదిలేసి నన్ను దేనికి ఆటంకపర్చలేదు. ఆ రోజుల్లో ఇరవై రెండేళ్ళ వయస్సులో నేను అట్లాంటా కార్పొరేషన్‌లో ఉద్యోగిగా చేరాను. డిస్ట్రిక్ట్ మేనేజరుగా ఆ తర్వాత రీజినల్ మేనేజర్లలో ప్రథముడిగా పేరు పొందాను. గాల్ఫ్ నాకు చాలా ఇష్టమైన ఆట. అక్కడ ప్రముఖులను కలుసుకొనే అవకాశం లభించేది. ఆటల్లో కూడా మోసం చేయడం నాకు అలవాటయింది. ఆటలో సంపాదించిన సొమ్ము ఆటల్లోనే వినియోగించేవాడిని. జూదంలో నేర్పరిగా నున్నందున నా అలవాట్లకు ఆకర్షణీయంగా ఉండే స్థలము లాగ్‌వేగస్ గనుక ఆ తళుకు బెళుకులు, ధన కనక, వస్తు వాహనాలు నన్ను అమితంగా ఆకర్షించాయి. ఇక బైబిలులో వాక్యధారంగా 'నా ప్రాణమా, తినుము త్రాగుము సుఖించుము" అని బ్రతికేవాడిని. ఒకరోజు జూదం బల్ల వద్ద కూర్చొని ఆ ప్రాంతం వస్తున్న వ్యక్తులను గమనించసాగాను. ఆ సమీపంలో బల్లపై కుప్పలుగా డబ్బు పడి ఉంది. ఒక వ్యక్తి ఆ రోజు రెండు లక్షల డాలర్లు జూదంలో ఓడిపోయాడు. పోగొట్టుకున్న వ్యక్తినుద్దేశించి పలుకరించాను. నేను కూడా మద్యం సేవించిన మత్తులోనే ఉన్నాను. 'ఇదిగో చూడు, నీవేం చేస్తున్నావో నీకే తెలియడము లేదు' నన్ను తేరిచూస్తూ 'నువ్వు చాలా తెలివైన వాడిలాగ కనిపిస్తున్నావు. ఎలా ఆడాలో చెప్పవచ్చు కదా' ఎంతో దిగాలుగా ఆశతో అడిగాడు. నన్ను సీజర్స్ ప్యాలస్‌కు ఆహ్వానించాడు. డబ్బు పోగొట్టుకున్న వ్యక్తి నా స్థలంలో చాలా పలుకుబడి ఉంది. ఒక్క సైగతోనే చాలా పనులు జరుగుతాయి. కాఫీ అడిగినంత తేలిగ్గా యాబైవేల డాలర్లు అప్పు అడిగాడు. క్షణంలో ఆ డబ్బు అందింది. అతను ఎంతో నమ్మకంగా ఆ సొమ్ము నా చేతికందించి 'తెలివిగా ఆడు' అంటూ నన్ను ప్రోత్సహించాడు.

నాకున్న మోసపు తెలివంతా ప్రయోగించి నా తడాఖా చూపించగా పదిహేను నిమిషాల్లో దాదాపు పదిలక్షల డాలర్లు సంపాదించగా నాకు అత్యంత ఆప్తమిత్రుడయ్యాడు. నేర ప్రపంచంలో మోసము చేయు పనుల్లో నా స్థానం సుస్థిరం చేసుకొని దేశవ్యాప్తంగా

నల్ల డబ్బును చేతులు మార్చటలో పోటీయే లేని వానిగా జీవించసాగాను. నేనొక ప్రముఖ ఉద్యోగిగా లోకంలో చలామణి అవుట మాత్రమే కాదు చట్ట వ్యతిరేకమైన నేర ప్రపంచంలో నా ఎత్తుగడలు మామూలే. నా హోదా పెరిగింది. పదోన్నతి చేరాను. అమెరికాలో ఒక పెద్ద కంపెనీలో మేనేజరు హోదాలో ఉన్నాను.

వ్యాపార రీత్యా నేను కొందరి స్త్రీలతో సంభాషిస్తూ ఒక స్త్రీని ఉద్దేశించి 'మీరేలా ఉంటారు?' అని అడిగాను. చాలా ఆకర్షణీయంగా ఉంటాను' అని జవాబిచ్చింది.

'జీవితంలో మీకేమి కావాలి?' అడిగాను. అధికారం, డబ్బు కావాలని చెప్పగా వెంటనే విమానంలో ఆమెను కలసికోగలిగాను. కలిసి భోజనం చేశాము. 'మనిద్దరము పెండ్లి చేసుకుందామని ఆ నూతన వ్యక్తితో చెప్పేశాను. ఏది మంచి పనో కాదో విచక్షణ లేని వానిగా విచ్చలివిడిగా జీవించినా అప్పటికి రెండవ భార్యతో జీవించింది, నేను పూర్తిగా పన్నెండు సంవత్సరాలు మాత్రమే. ఆ తర్వాత ఖరీదైన కారులో నేను కోరుకున్న స్త్రీని తీసుకొని కాన్సాస్ నగర్ చేరాను. ఆ తర్వాత డెన్వరు వెళ్ళి పెద్ద సంస్థకు ముఖ్యకార్యనిర్వహణాధికారి గా నిలిచాను. నాకు లోటు లేదు. వజ్రపుటుంగరాలు, రోలెక్స్‌వాచి, బంగారు ఆభరణాలు ఉన్నాయి. న్యాయమైన అన్యాయమైనా సొమ్ము పుష్కలంగా ఉంది. తర్వాత ఏం చెయ్యాలి? ఎన్ని విధాలా ఆలోచించిననూ ఏదో లోటు నాలో కొటేట్టినట్లుగా తోచేది. ఆ కొదువ గూర్చి ఆలోచించాలనుకో లేదు. ఏదో ఒంటరితనం నన్ను బాధిస్తుంది. ఎవరికీ తెలియదు. అర్జంటుగా మూడవ భార్యను లేపుకొని తెచ్చిన స్త్రీ నన్ను వదిలి వెళ్ళి వేరే పెండ్లి చేసుకోదలచింది. ఒక విధంగా ఆమెతో ఏమి ఒప్పందాలు చేసుకోలేదు. చివరగా నాల్గవ భార్య పెగ్గీని పెండ్లి చేసుకొనగా నేడు నాతో ఉంది. అసాధారణ వ్యాపారం చేయాలని నా ఆశయం. నా అంతులేని ఆస్థితో అమెరికాలోని అతిపెద్ద వ్యభిచార గృహాన్ని నిర్మించాను. అది కొలరాడోలోని లేక్‌వుడ్‌లో ఫాంటసీ ఐలాండుగా నిలిచింది. నా నాల్గవ భార్య పెగ్గీని తీసుకొని జూద స్థలమైన లాస్ వేగస్‌లో నా పలుకుబడి చూపాలని వెళ్ళి ఒక ఖరీదైన రెస్టారెంట్‌లో బల్ల దగ్గర కూర్చున్నాను. ఒక న్యాయవాది నుండి ఆకస్మాత్తుగా ఫోను వచ్చింది. అది జూద గృహంపూ దాడి జరిగిన ఫలితంగా నన్ను అరెస్టు చేయదలచారు. నేను వెంటనే 'నేనేమి చేయలేదు కదా!' అని అరిచాను. ఈ రోజు వార్తల్లో నీ పేరే వస్తుంది. అన్నారు. నాకు మతిపోయింది. నన్ను అరెస్టు చేసి

వెనక్కు తీసుకువెళ్ళారు. మళ్ళీ దొరకకుండా పాపాలు చేయదలిచాను. ఈసారి పట్టుబడితే 8 సంవత్సరాల శిక్ష పడవచ్చు. నేను గౌరవము నటిస్తూ ఉద్యోనిగా పని చేసే సంస్థకు నా స్థితి నచ్చలేదు. అప్రతిష్ట పాలయ్యామని నన్ను నిలదీశారు. మరో కొత్త ఉద్యోగము వెదకాను. ఎటు చూచినా గెలుపు నాదే అయింది గానీ నాలో అంతులేని అసంతృప్తి మిగిలింది. మనశ్శాంతికై అన్వేషించాను.

**దేవుని కనుదృష్టి నన్ను తాకింది. :**

దేవుడు తన దృష్టితో సంవత్సరాది మొదలు అంతం వరకు తనను వెంబడించు వారిని వెదకి రక్షించాలని ఆశిస్తారని గ్రహించాను. ఆయన చిత్తంలోనే ప్రత్యేక ఏర్పాటుతో లాస్ట్ వ్యాలీ పశువుల కొట్టాల్లో నాకు శాంతి లభించింది. అది కొలరాడోలో ఉంది. అది ఎనిమిది వేల అయిదు వందల ఎకరాలున్న కొండ ప్రాంతము. ఆ ప్రాంతము సమీపించగానే చెప్పనశక్యమైన ప్రశాంతత లభించేది. అది దాటిన వెంటనే ఎన్నో ఒత్తిళ్ళు బాధలు చెలరేగేవి. ఇల్లు చేరగానే కడుపులో ఆసిడ్ వల్ల మంటలతో పాటు కళ్ళ నిండా నీళ్ళు చిమ్మేవి. ఎందుకీ పరిస్థితి కలుగుతుందో అర్థమయేది కాదు. చివరకు నేను గ్రహించిన సత్యమేమనగా ఆ ప్రాంతంలో వారంతా క్రీస్తు విశ్వాసులు. వారితో మాట్లాడినప్పుడు వారెప్పుడూ బైబిలు వాక్యాలు చదువుట మాట్లాడుట గమనించాను. ఒక ఈస్టరు ఆదివారం ఆ ప్రాంతము దర్శించాను. వారేమి చేస్తారో నేను కూడా అదే చేయదలచాను. ఆ సమయంలో గుర్రం సవారీ చేస్తూ మైదానంలోంచి వెళ్తూ ఆ రోజు ప్రసంగిస్తున్న బాబ్ ఫాస్టరు అనే యువకుడు దైవ వర్తమానం నా చెవిని సోకింది. ఆ సందేశం నేనెన్నడూ మర్చిపోలేను. ఆ ప్రసంగ సారాంశం మేమనగా సంతోషము వేరు, అంతరంగ ప్రశాంతత వేరు. సంతోషము ఒక క్రొత్త కారు లాంటిది. అది ఒక యువతితో నూతన ప్రయాణం లాంటిది. లేదా వ్యాపారం లాంటిది. లేకా లైంగిక ఆనందంలాంటిది. నీవు సంతోషంగా ఉంటావు గానీ నీ సంతోషము ఎక్కువ కాలము ఉండదు. కొన్ని సంతోషాలు మిగిలిన వాటికంటే గొప్పవే. కొన్ని సంతోషాలు ఎక్కువ కాలం ఉన్నప్పటికీ అవి ముగిసి పోయే సంతోషాలే. ఆ దైవ సందేశము నా హృదయాన్ని సూటిగా తాకింది. ఆయన చెప్పింది అక్షరలా నిజము అనుకున్నది సాధించాక మిగిలినదంతా శూన్యము. అంతరంగ ప్రశాంతత నిజంగా విభిన్నమైన అనుభవము. అది నేను పొందేదెలా?

క్రీస్తుతో అన్యోన్య సహవాసం కలిగి యున్నప్పుడు మాత్రమే అంతరంగ ప్రశాంతత తను పొంగల సత్యం తెలుసుకున్నాను. దీన్ని గూర్చి ఆలోచించాలని తలంచాను. ఆ తర్వాత ఏదో రీతిగా నాకు క్రైస్తవుల ద్వారా మంచి సందేశాలు చేరాయి. నన్ను మార్చాలని నన్ను క్రీస్తుకు సన్నిహితుడ్ని చేయదలచిన వారు అవమాన పరచి హింసించేవాడిని కానీ వారి పేర్లు వారి మాటల్ని మరిచిపోలేదు. అయితే దేవుని ప్రత్యేక ప్రణాళికతో యూదుల మతం నుండి క్రైస్తవుడిగా మారిన పాల్‌గ్రాంట్, క్యాథిగ్రాంట్ నా జీవితంలో ప్రథమ పాత్ర వహించాడు. ఆ భక్తుడు గొప్ప ఆత్మల జాలరి.

అతను మంచి క్రైస్తవుడు గనుక యూదులైతే క్షమ కోసం దేవుడిని ప్రార్థిస్తారు. నాకు ఆ అవసరం లేదు. ఎదుకంటే నా రక్షకుడు యేసు నన్ను క్షమించాడు. ఆయన లోక రక్షకుడు. ఇక మీ మాట చలించండి అని హేళన చేశాను. పాల్ ఒక డాక్టరు గనుక ఆయన రోగులతో బిజీగా నున్నప్పుడు ప్రశ్నలతో వేధించసాగాను.

ఎందరో రోగులుండగా చాలా ఓర్పుతో నాతో వ్యవహరించుట చాలా ఆశ్చర్యమనిపించింది. మేమిద్దరము మంచి స్నేహితులము. గతంలో నేను జూద గృహం దాడి సందర్భంలో చాలా అవమానముతో కృంగిపోయాను. చాలా మంది ఫోను చేశారు. వాళ్ళ పేర్లు బయటకు రారాదని భావించేవారు గానీ ఒక్క పాల్ మాత్రం చాలా ఆప్యాయంగా పలుకరించుటతో నా క్షేమాలు విచారించి 'మీరెలా ఉన్నారని' అడిగాడు. దేవుని విశ్వాసులెప్పుడైనా ఎవరు క్రీస్తు ద్వారా రక్షణ పొందగలరోనని ఎన్నోవిధాల ప్రయత్నిస్తూనే, పరిచయం చేసుకుంటూనే ఉంటాను. నన్ను క్రీస్తుకు పరిచయము చేయాలనే ఆశతో మీరు నాతో నా భార్యతో చర్చికి వస్తారా అని ఆహ్వానించాడు. ఎందకనో నా భార్య పెగ్గీత వెళ్దాము అన్నాను. అక్కడ క్రైస్తవ మతంలో చేరుటకు సంతకాలు అడిగితే అసలు పెట్ట కూడదని తెలిపాను. ఆ రోజు గుడిలో ఆరాధన కొనసాగిపోతుంది. గుడిలో ఆరాధన జరుగుతుంది. ప్రసంగము చాలా సేపు చేస్తున్నారు. గుడిలో అందరూ క్రొత్త వారే. నేనొకడిని గుర్తు పెట్టాను. గతంలో ఫాంటసీ ఐలాండ్ పత్రాలిస్తే అతను తీవ్రంగా నిరాకరించాడు. నాకీ చెత్త ప్రణాళికలతో సంబంధము ఇష్టం లేదన్నాడు. అతని జవాబు సూటిగా ఉంది గనుక నాకు నచ్చింది.

పాల్, క్యాథీ వారి గృహానికి మమ్ములను ఆహ్వానించారు. వారి సాక్ష్యము వివరించారు.

**మొదటిగా క్రైస్తవ సాక్ష్యము వినుట :**

క్రైస్తవ జీవిత విధానము సాక్ష్యము ద్వారా వివరించుట నాకు ఆసక్తిగా తోచింది. క్యాథీ సాక్ష్యం వివరించే సమయంలో ఎంతో నిర్మలంగా కనిపించింది. క్రీస్తులో ఆమెకు అతని సన్నిహిత సంబంధమున్నట్లు ఆమె ముఖం వింత కాంతితో నిలిచింది. ఆమె నాకు టీ అందించే సమయంలో నాలో చలనం కల్గి సన్నగా ఒణుకు ఆరంభమైంది. ఆ రోజు లక్ష డాలర్లు పందెం కాయాలని తలంచగా టీ అందించే క్యాథీ ద్వారా ఆటంకం కల్గింది.

క్యాథీసాక్ష్యములో ఆమె చాలా బాధలకు గురయ్యానని తెలిపింది. లైంగిక పరంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొగల్గింది. చివరకు ఇండోనేషియాలో ఒకతని దగ్గర ఆశ్రయం లభించింది. ఎన్నోసార్లు ఆత్మహత్య ప్రయత్నం చేసింది. నన్ను క్రైస్తవుడిని చేయాలని ప్రయత్నముగా మాట్లాడిందా? అనిపించింది. ఈ సాక్ష్యాలు ప్రపంచం మనకు సరిపడదు గానీ ఇంటికి వెళ్ళి మద్యం పుచ్చుకుందామా అని నా భార్య పెగ్గీతో తెలిపాను. గతంలో నేరాలలో దొరికినందున ఆ పోలీసు బృందం నన్ను వదల లేదు. ఒక రాత్రి పోలీసు మారువేషంలో మా ఇంటికి వచ్చింది. దొంగిలించిన టివి నాకు అమ్మ చూపింది. రెండు వందల డాలర్లు ఆమె కిచ్చాను. వెంటనే అరెస్టు అయ్యాను. నాకు వేసిన జరిమానా రెండున్నర లక్షల డాలర్లు. ఆ రోజు శుక్రవారం గనుక నేను మిగిలిన రెండు రోజులు జైల్లో గడపవలసి వచ్చింది. నేను రెండవసారి జైలు చేరుట గనుక ఆరు నుండి ఎనిమిది సంవత్సరాలు జైలులో గడపవలసి ఉంది. ఆత్మహత్య చేసుకోవాలనిపించింది. మొసలి కన్నీరు కార్చాను. పారిపోదామని తలంచాను. ఈ పరిస్థితి నా భార్య అవిశ్వాసి అయినను మంచి సలహా ఇచ్చింది. 'మనకు పెండ్లి చేసిన వ్యక్తితో మాట్లాడుదామా?' మళ్ళీ ఆయన మాటలన్నీ వినాలా అని కటువుగా జవాబిచ్చాను. అయితే పరిశుద్ధాత్ముడు శక్తివంతుడు ఆయన గొప్ప శక్తి ముందు నాలో నున్న అజ్ఞానము పటాపంచలయింది. చివరికి నాలో అసహనం వల్ల పాస్టరు గారిని పిలిపించాను. నేను కన్నీళ్ళతో అడిగాను. 'నాకు మానసిక ప్రశాంతత కావాలి' ఎట్లు? మరుసటి రోజు 85 మైళ్ళు ప్రయాణం చేసి నేనాయన సంఘమునకు వెళ్ళాను. ఆ గుడి సరిగ్గా ఊడ్వ లేదు. నేలంతా దుమ్ము పట్టి ఉంది.

నేను నేల మీద దీనంగా మోకరించాను. నా కన్నీళ్ళు నేల మీద పడి చెరువయింది. అది 1981 మార్చి 4వ తేదీ ఉదయం 4 గంటలు. నా పాప భారం తీసి నూతన జీవమిచ్చారు. క్రీస్తులో నూతన వ్యక్తిగా మారాను. నా హృదయం శాంతితో ఆనందంతో నిండింది. నా జీవితమిప్పుడు దేవుని చేతిలో ఉంది. మొదటిసారిగా స్వార్థం లేకుండా ఆలోచించాను. మొదట భార్యతో నాకు పుట్టిన కుమార్తె జ్ఞాపకం వచ్చిది. ఎక్కడుందో ఎలా ఉందోనని ఆలోచించాను. గత 23 సంవత్సరాల్లో నేను నా బిడ్డను చూడలేదు. ఏ సమాచారమూ లేదు. ఎంతో అద్భుతంగా నా కుమార్తె ఆన్సరింగ్ మిషన్‌లో నా కుమార్తె మాటలు రికార్డులో విన్నాను. నన్ను కలసుకోవాలనుకుంటున్నాను 'నీవు అరెస్టయిన వార్త పత్రికల్లో చదివినాను' అని తెల్పింది. ఆ తర్వాత నా కుమార్తెను కలిశాను. క్షమాపణ అడిగాను. ఆమె నాలో క్రీస్తు ఇచ్చిన మార్పును బట్టి రక్షణానుభవం పొందింది. నా జీవితంలో అతి మధురమైన క్షణాలుగా గుర్తుంచుకుంటాను.

నేను జైలు వెళ్ళడానికి అంతా సిద్ధమైంది. దేవుని ఉద్దేశాలన్నీ చాలా వేరుగా ఉన్నందున అద్భుతంగా న్యాయవాది నా కేసు కొట్టివేశాడు. తేలికైన హృదయంతో దేవునికి కృతజ్ఞత చెల్లిస్తూ జైలు నుండి బయట పడ్డాను. నా పాపాలన్నింటిని క్రీస్తు విడుదల చేశాడు. పోలీసు వారయితే దేవుడు కూడా ఇతన్ని క్షమించాడు అని నిరసనగా మాట్లాడారు. నేను గతంలో లేక్‌వుడ్ పోలీసు వారికిఈ రీతిగా అనేక చోట్ల 1987లో డెన్వర్ వేదాంత కళాశాలలో చదువుకొని 25 వ్యక్తులతో విశ్వాసాన్ని పంచుకున్నాను. ప్రపంచ వ్యాప్తంగా తిరిగాను. భయపడకుండా యేసును ప్రకటించు వాదన లేకుండా క్రీస్తును పంచుకోవడమేలా 3 1/2 మియన్ల కాపీలు ప్రింట్ చేయించాను. నా హృదయం వింతగా మారెను. యేసు నాలో నిలిచినందున నాకు సంతోషమే సమాధానమే. నా పాత రోత జీవితాన్ని క్రీస్తు వింతగా మార్చారు. హల్లెలూయా.

# మరణం నుండి జీవమొచ్చిన రక్షకుడు నా క్రీస్తు ప్రభువు

***పి.వెంకట్రావు, విజయవాడ. (పి.వి. రావు), అమెరికా***



**పరిచయము :**

మాది ఈడూరు అనే ఒక చిన్న గ్రామము నేను ఒక హిందూ కుటుంబంలో పుట్టాను. చిన్నతనం నుండి విగ్రహారాధన చాలా ఎక్కువగా చేశాను. రాళ్ళను, చెట్లను దేవుడని పూజించే చాందసుడను ప్రతి సంవత్సరం తిరుపతి వెళ్ళి తలవెంట్రుకలు మొక్కుబడి చేసే వాడిని మా ఇంట్లో దేవుళ్ళని పిలువబడే బొమ్మలు, విగ్రహాలు ఉండేవి. అన్నింటిని నిష్టంగా పూజించేవాడిని. ఆచారాలలో ఆశ కల్గిన హిందువుగా జీవించాను.

హైస్కూలు చదువు కొరకు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న అత్తిలి అనే చిన్న టౌనుకి బురదగా ఉండే ఆ మట్టి రోడ్డుపై నడిచి వెళ్ళి చదువుకొనే వాడిని. అప్పట్లో సరియైన రోడ్డు గాని బస్సు సౌఖర్యంగాని లేవు. మాది గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం. తల్లిదండ్రులు చదువుకోలేదు. మా ఊరిలో చాలామంది చదువుకోలేదు. ధనవంతులు మాత్రం పిల్లలను హైదరాబాద్, భీమవరంలో ఉంచి చదివించేవారు. ఎవరికి సరియైన చదువు అబ్బలేదు. మా వూర్లో ఒక టీచర్ గారు ఎంతగానో మా తల్లిదండ్రులను ఒప్పించి అత్తిలి హైస్కూల్లో చేర్పించారు. మంచి మార్కులు రావడంతో స్కాలర్‌షిప్ వచ్చేది. టెన్త్ క్లాస్‌లో స్కూలు సెకండ్ రావడం స్కాలర్‌షిప్ రావడంతో పై చదువులు చదవడం, ఆపై హైదరాబాద్‌లో ఉద్యోగంలో చేరడం జరిగింది. ఆ దినాల్లో మా ఊర్లో మొదటి ఉద్యోగిగా నేనే దీవెన పొందాను.

**అనారోగ్యం ఆరంభం :**

ఆ తర్వాత ఆకాశవాణి రాయపూర్ సిటీలో (మధ్యప్రదేశ్) ఇంజనీరుగా ఉద్యోగము రావడం వల్ల రాయపూర్ చేరాను. అప్పుడే వివాహం జరిగింది. ఫ్యామిలీ పెట్టాను. రోజులు నెలలు గడుస్తున్నాయి. ఒక సంవత్సరం గడిచిన తర్వాత భార్యకు అబార్షన్ అయితే హాస్పిటల్లో చేర్పించాను. చాలా భయపడ్డాను. మాతోపాటు మా చిన్న తమ్ముడు ఉండి స్కూల్‌ల్లో చదువుకుంటూ ఉండే వాడు. సరిగ్గా అదే సమయంలో ఒక రాత్రి నేను తీవ్రమైన జ్వరంతో స్పృహకోల్పోయాను. ప్రక్కన ఉన్న స్నేహితుడు హాస్పిటల్లో

చేర్చాడు. రెండురోజులు స్పృహ లేదట. జ్వరం తగ్గింది. కాని మంచంపై నుండి లేవ లేదు. చాలా రోజులు హాస్పిటల్‌లోనే ఉన్నాను. ప్రక్కవారి సాయం వలన నా భార్య కోలుకుంది. ఆమెకు హిందీ భాష రాదు. చాలా కష్టపడింది. నేను లేచి నడువలేని స్థితి. ఇక ఆఫీసు వాళ్ళు మా ఊరికి కబురు పెట్టారు. వాళ్ళు వచ్చి నన్ను స్ట్రెక్చర్‌పైన ఉంచి ట్రైనులో ఇంటికి తీసి కొచ్చి తాడేపల్లిగూడెంలో పెద్ద హాస్పిటల్‌లో చేర్చారు. రెండు నెలలు గడచినా ప్రయోజనం లేదు. ఇంకా ఎక్కువైంది. లాభం లేదని గుంటూరు జనరల్ హాస్పిటల్లో చేర్చారు. అక్కడ పేరున్న డాక్టర్ గారు చెక్ చేసి వెన్నుపూసకు బోన్ టి.బి. అని ఆపరేషన్ చెయ్యాల్సి ఉంది అని మందులు వాడటం మొదలుపెట్టారు. కాని ఏమి తగ్గలేదు. బాధ ఇంకా ఎక్కువైంది. ఇంకా నీరసించిపోయాను. బ్లడ్ లేదు. ఆపరేషన్ ఇప్పుడు చెయ్యలేం ఆగాలి అన్నారు. నెలలు గడిచినాయి. ఈ లోపు సీరియస్ అయి ఆక్సిజన్ పెట్టారు. వీపు వెనుక అంతా పుండ్లు పడిపోయినవి. ఎటు పక్కకు తిరగలేని పరిస్థితి. భయంకరమైన బాధ ఇలా హాస్పిటల్‌లోనే ఆరు నెలలు మంచం మీదే గడిపాను. చాలా ఖర్చుఅయింది. అందరూ విసిగిపోయారు. ఒక్కొక్కళ్ళు వదలి వెళ్ళిపోయారు. అత్తింటి వాళ్ళు కూడా వాళ్ళ అమ్మాయిని తీసుకొని వెళ్ళిపోయారు. ఇంకా లాభం లేదని చూడ్డానికి కూడా రావడం మానేశారు. డాక్టర్లు కూడా బ్లడ్ చాలదని మందులు వాడుతూ ఉన్నారు. ఆశలు లేవు. చావుకి దగ్గరపడ్డాను. బాధ తట్టుకోలేక పెద్ద పెద్ద ఆర్తనాదాలు దేవుళ్ళనే అన్ని పేర్లున మ్రొక్కుకున్నా కాని లాభం లేదు. ఆఖరి ఘడియలు సమీపించాయి. నా వాళ్ళంతా దూరమయ్యారు. ఒంటరిగా మిగిలాను. నా సృష్టి కర్త నాపై జాలి ప్రేమ కలిగినవాడని తర్వాత గ్రహించాను.

ఆ సమయంలో మా పెద్దమ్మ గారు చూడ్డానికి వచ్చారు. ఆమెకు అంతా ఆడ సంతానం. చదువు రాదు. చదువుకున్న నేనంటే ఆమెకు అపారమైన ప్రేమ. ఆమె పేరు ఈశ్వరమ్మ గారు. పల్లెటూరి వాసి. నాకు ఆ పరిస్థితులలో సపర్యలు చేయడానికి తానుంటానంది. ఆ సమయంలో గుంటూరు జనరల్ హాస్పటల్‌ల్లో రోగుల స్వస్థత కొరకు ప్రార్థన చేయడానికి కొంతమంది సహోదరులు వచ్చి అందరికీ ప్రార్థన చేస్తున్నారు. మా పెద్దమ్మ నా ఆరోగ్యం కొరకు ప్రార్థన చేయమని వారిని తెచ్చింది. 'బాబూ సిస్టర్సు నీ ఆరోగ్యం కోసం ఏసుప్రభుని ప్రార్థిస్తానంటున్నారు' అంది. అప్పుడు నేను ఆ స్థితిలో కూడా ఆమెను తిట్టడం మాత్రమే గాక కోపంతో లెంపమీద కూడా కొట్టాను. అంత మూర్ఖంగా ఉన్నాను. ఇంత పెద్ద పెద్ద దేవుళ్ళు తిరుపతి వెంకటేశ్వరుడు ఉండగా

వాళ్ళు చేయలేనిది ఏసుప్రభువు ఏం చేస్తాడు వద్దు అని చెప్పాను. ఆ తల్లి ఏమీ కోపపడలేదు. ఆమె ప్రభువు విశ్వాసి. బైబిలు చదువ లేదు. వాక్యాలు, ఆయన చేసిన అద్భుత కార్యాలు చెప్పేది. యోబు గురించి చెప్పింది. ప్రభు అద్భుతాలు చేస్తాడని చెప్పేది.

నాలుగు రోజుల తర్వాత ప్రార్థనా పరులైన ఆ స్త్రీలు నేను పరుండి బాధపడుతున్న మంచం దగ్గర ప్రార్థన చేస్తాం బాబు నీ బాధ పోతుంది. నీకు మరల ఆరోగ్యం వస్తుంది అన్నారు. నేను వారిని గట్టిగా తిట్టి పొమ్మన్నాను. నాలుగు రోజుల తర్వాత వారు మరలావచ్చారు. పెద్దమ్మ మరలా నన్ను బ్రతిమాలింది. నీకు నష్టం ఏమిటి బాబు, వారు ప్రార్థన చేసి వెళ్ళి పోతారు. నిన్ను ఏ విధంగాను బాధపెట్టరు. నీ కోసం నిజ దేవుడైన యేసయ్యను ప్రార్థిస్తారు అంది. నేను అప్పుడు ఆమెతో అన్నాను. సరే చూస్తాను ఎంత గొప్పదేవుడో పరీక్షిస్తాను. నాకు రోగం తగ్గి వారం రోజుల్లో నేను లేచి కూర్చోగలనా అని అడిగా తప్పకుండా కూర్చుంటావు. 15 రోజుల్లో నడవగలుగుతావు అని గట్టి విశ్వాసంతో ఆమె చెప్పింది. సరే అయితే వారిని ప్రార్థించమను అన్నాను. క్రమముగా బైబిలు వాక్యాలు చదివి వినిపించారు. ప్రార్థనలు చేశారు.

**క్రీస్తుపై నమ్మకం కలుగుట :**

ఆ సిస్టర్స్ నా మంచం దగ్గరకు వచ్చి యేసుప్రభువుని నాకు స్వస్థత కలుగు నిమిత్తం నా స్థితి చూచి కన్నీళ్ళతో ప్రార్థించుట మొదలు పెట్టారు. నాకు తెలియకుండానే ఏదో దివ్య శక్తి నా ఒంట్లో ప్రవహించి దేహం జలదరించి వణికింది. మగత కలిగింది. తెల్లని వస్త్రాలతో పెద్ద వెలుగుతో నా వెన్నెముక కోస్తున్నట్లు పాడైన మాంసాన్ని తీసివేస్తున్నట్లు, కుడుతున్నట్లు అనుభూతి కలిగింది. మానసిక ప్రశాంతత కలిగింది. అశాంతిపోయింది. చెప్పలేనంత మైమరుపు, సంతోషం పుట్టింది. శరీరం తేలిపోయింది. వారు బైబిలు నా చేతిలో పెట్టి బాబు కీర్తనల గ్రంథం తీసి చదువుకో నీకు పూర్తి ఆరోగ్యం వస్తుంది. నీవు జబ్బు తగ్గి లేచినడుస్తావు. పరుగు పెడతావు అని చెప్పి వెళ్ళిపోయారు. బైబీలు నా గుండె మీద పెట్టుకున్నాను. తెరిచి చూచాను కీర్తన 91:7 వచనం నన్ను ఆకట్టుకుంది. మొదటి నుండి ఆ కీర్తన చదివాను నా మనస్సులోని బాధకు సమాధానాలు లభించాయి. ఆనంద మయమైంది.

మూడు రోజుల తర్వాత లేచి కూర్చోవాలని కోరిక కలిగింది. కాని నర్సులు, డాక్టర్లు అలా చేయవద్దన్నారు. ఎవరూ లేనప్పుడు నా పెద్దమ్మను పట్టుకోమని మెల్లగా లేచాను.

ఆశ్చర్యం కల్గింది. కూర్చోగలిగాను. ఎంతో ఆనందం పొందాను. ఎన్ని నెలల తర్వాత కూర్చోగలిగాను? ఇది నిజమా? అనిపించింది. కళ్ళలో ఆనందం బాష్పాలు సుడులు తిరిగాయి. పరమానందంభరితుడనయ్యాను.

యేసు ప్రభువు ఇంత శక్తిమంతుడా! నా మనస్సు దేహం ఆయన గొప్ప శక్తితో నింపబడ్డాయి. అద్భుతం జరిగింది. ప్రక్కనున్న రోగులంతా నా వంకే ఆశ్చర్యంగా చూస్తున్నారు. సరిగ్గా వారం రోజుల తర్వాత మంచం పట్టుకొని నిలబడగలిగాను. రెండు, మూడు అడుగులు వేసాను. బాగానే ఉంది. నొప్పి మాయమై మా పెద్దమ్మ ప్రభువా నీకు స్తోత్రాలు అంది డాక్టరు నేను రెండు వారాలకు మెల్ల నడవగలిగాను. ఇంకా మీరు వెళ్ళిపోవచ్చు అని డిశ్చార్జి చేశారు. అప్పటికే నా స్నేహితులు, చుట్టాలు నేను చనిపోయి ఉంటానని మర్చిపోయారు. ఇది ప్రభువు చేసిన సజీవమైన అద్భుత కార్యం ఇంటికి వెళ్ళాను. బైబిలు చదువుట కొనసాగించాను. బైబిలులోని దివ్య వాక్యాలే నాకు మంచి ఔషధముగా పనిచేశాయి. మందులు వాడలేదు. నాడు నేడు సదా కాలం ఏకరీతిగా ఉన్న సజీవుడైన దేవుడు. ఆయన మహిమతో నేను కోలుకున్నాను. నెల తర్వాత చెకప్ చేసి నా వెన్నెముకను గూర్చి నేను కోలుకున్న విధానాన్ని మెడికల్ స్టూడెంట్స్‌కు క్లాసు చెప్పారు. ప్రభువుకే స్తుతిసోత్రాలు. నా జీవితంలో క్రీస్తు చేసిన అద్భుతమును బట్టి మతం మార్చుకొని, నమ్మి బాప్తీస్మం పొందాలని గ్రహించాను. తిరిగి వచ్చి బాప్తిస్మం తీసుకున్నాను. నా ఆత్మీయ తల్లి మా పెద్దమ్మ గారు తోడుగా ఉ ండేది. తర్వాత నెలలో అంటే 11 నెలల తర్వాత నేను మధ్యప్రదేశ్‌లోని రాయపూర్ వెళ్ళి ఉద్యోగంలో జాయిన్ అయ్యాను. ప్రభువు నకు స్తోత్రాలు. నాకు ప్రార్థన చేయుట చేత కాదు బైబిలు కీర్తనలు చదువుకున్నప్పుడు నా మనస్సులోని తలంపులు, మాటలుగా కనిపించేవి. 'నేను శ్రమల పాలైన దాసుడనైతిని. ప్రభువు నన్ను తలంచుకొనుచున్నాడు. నాకు సహాయము నీవే. నా రక్షణకర్తవు నీవే. నా దేవా ఆలశ్యము చేయకుము' (కీర్తన 40:17) ఎవనిమనస్సు నీ మీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతి గల వానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచియున్నాడు. (యెషయా 26:3) ఈ మాటలు నాలో నూతన శక్తిని నింపి దినదినము బలపరిచాయి.

నేను తిరిగి ఉద్యోగంలో చేరుటకు బయలుదేరబోతే అందరూ వద్దు ఇంకా నీవు పూర్తిగా కోలుకోలేదు అన్నారు. ప్రభువు నాకు తోడున్నాడు ప్రార్థన ద్వారా నాకు శక్తిని, ధైర్యాన్ని కలిగించాడు. ఇంకా నాకు ఏమీ పర్వాలేదు. అన్నాను. 'భయపడకుము నేను నీ దేవుడనైయున్నాను. దిగులు పడకుము. నేను నిన్ను బలపరతును. నీకు

సహాయము చేయువాడను నేనే. నీతియను నా దక్షిణ హస్తముతో నిన్ను ఆదుకొందును. (యెషయా 41:11) ఈ దివ్య వాక్కులు నా హృదయంలో నిండినవి. నాకు దేవుని వాగ్ధాం లభించింది ఏమీ కాదు అని విశ్వాసంతో నా పెద్దమ్మతో కలిసి ఆ విధంగా రాయపూర్ వెళ్ళి ఉద్యోగంలో చేరటం జరిగింది. నమ్మకము గల క్రీస్తు విశ్వాసిగా తిరిగి ఉద్యోగంలో నాతో వారి మధ్య క్రైస్తవునిగా సాక్ష్యమిచ్చాను. నాటి నుంచి నా ప్రభుని వాక్యములే నాకు జీవాహారమై దినదినము నన్ను బలపరిచాయి. 'నీదేవుడైనన యెహోవా నీ మధ్య ఉన్నాడు. ఆయన శక్తిమంతుడు' (జఫన్యా 3:17) 'ఆయన సర్వశక్తివంతుడైన దేవుడు. ఆయన ఒక్కడే మహాశ్చర్యకార్యములు చేయవాడు' (కీర్తన 136:4) నా శరీరం, మనస్సు ఎంతో బలపడుట మొదలైంది. నా ఉద్యోగం తిరిగి నాకు ప్రభువు అద్భుతంగా దాచి పెట్టి ఉంచి ఇచ్చాడు. ఆఫీసు స్టాఫ్ అంతా సంతోషించారు. నేను బ్రతికి తిరిగి వస్తానని నమ్మలేదట. నా జీవమే సాక్ష్యముగా మిగిలింది. హల్లెలూయా.

**సాక్ష్య జీవితము :**

రెండునెలల తర్వాత ట్రైనింగ్‌కు రావాలని ఢిల్లీ నుంచి ఆర్డరు వచ్చింది. నాపై అధికారి వెళ్ళగలరా ఢిల్లీలో బస్సుల్లో ప్రయాణం చేసి ట్రైనింగ్ సెంటరుకి వెళ్ళాలి. చాలా రద్దీగా ఉంటుంది. కేన్సిల్ చేయమంటే చేస్తారు అన్నారు. ప్రభుని వాగ్ధానము మరలా గుర్తు వచ్చినది. యెహోవా నా పక్షముననున్నాడు. నేను భయపడను. నరులు నాకేమి చేయగలరు. (కీర్తన 118:6) ప్రభువు నాకు సహాయకుడు నేను భయపడను. నరమాత్రుడు నాకేమి చేయగలడు (హెబ్రి 13:6) 'భయపడుట వలన మనుష్యులకు ఉరివచ్చును. యెహోవాయందు నమ్మకముంచువాడు సురక్షితముగానుండును' (సామెత 29:25) నేను భయమునకు చోటివ్వ లేదు. ప్రభుని మాత్రమే హత్తుకున్నాను. పెద్దమ్మను ఇంటికి పంపివేసి ఢిల్లీ వెళ్ళాను. అక్కడ వేరే ప్రాంతాల నుంచి వచ్చిన నలుగురు తెలుగు ఫ్రెండ్స్‌తోడయ్యారు. వారి ద్వారా ప్రభువు నాకు మంచి సహాయం అందజేశారు. 3 నెలల్లో దినదినం ప్రభువు తన దివ్య శక్తితో నన్ను బలపరిచారు. నా సాక్ష్యం విని వారు చాలా ఆశ్చర్యపోయేవారు. అనుదినం బైబిల్ వాక్యం నన్నెంతగానో బలపరిచేది. 'యెహోవా నా ఆశ్రయము, నాకేడెము, నా హృదయము ఆయన యందు నమ్మిక యుంచెను. గనుక నాకు సహాయము కలిగెను. కావున నా హృదయము ప్రహర్షించుచున్నది.' (కీర్తన 28:7) 'నీయందు బలము

నొందు మనుష్యులు ధన్యులు. యాత్ర చేయు మార్గములు వారికి అతి ప్రియములు. వారు బాకాలోయలో బడి వెళ్ళుచూ దానిని జలమయము చేయుదురు. తొలకరి వాన దానిని దీవెనలతో కప్పును' (కీర్తన 84:5,6) ట్రయినింగు 3 నెలలు జయప్రదంగా ముగిసింది. రాయపూర్ వచ్చి ఆఫీసులో చేరాను. 6 నెలల తర్వాత విజయవాడ రేడియో స్టేషన్ వచ్చికి ప్రభుని కృప వలన ట్రాన్సఫర్ వచ్చింది. ఎన్నోకష్టాలు, శోధనలు, చిక్కులు, ప్రాణాపాయాలు ఎదుర్కొన్నాము. అన్నింటిలోను ప్రభువు తోడై విడుదల కలిగించి జయాన్నిచ్చారు. దేవునికే నిండు కృతజ్ఞత సదా చెల్లించాలని నమ్మాను.

**అద్భుతము ఎదుర్కొనుట :**

విజయవాడలో భార్యతో కాపురం పెట్టి ప్రభుని కాపుదలతో ఆత్మీయంగా ప్రేరణ పొందుతూ జీవిస్తున్నాము. బాబు పుట్టాడు. రెండున్నర సంవత్సరాలు గడచాయి. భార్య ప్రెగ్నెంటు. చాలా బలహీనమైంది. బి.పి. పెరిగింది. డెలివరి టైము ఇంకా రాలేదు. 7 నెలలే నిండాయి. ఆమెకు సీరియస్ అయింది. అమెరికన్ హాస్పటల్‌లో చేర్పించాము. తల్లికి, కడుపులో ఉన్న బిడ్డకు కూడా ప్రమాదంగాను, ప్రాణాపాయంగాను ఉంది. చెప్పలేము వెంటనే ఆపరేషన్ చేయాలి. ఆపై దేవుని కృప అన్నారు. సంతకాలు పెట్టమన్నారు. ప్రభుని ప్రార్థిస్తూ సంతకం పెట్టాను. పక్కనే అదే కాంపౌండులో ఉన్న ఆలయంలోనికి వెళ్ళి మోకాళ్ళపై పడి ప్రభువా నీవు శక్తిమంతుడవు. అద్భుతాలు ఆశ్చర్యకార్యాలు చేయు దేవుడవు. నీ బిడ్డలైన వారిని చేయి విడువవు. నీకు అసాధ్యమైనదేది లేదు. తల్లీ బిడ్డలను నీవు కాపాడగలవు అని కన్నీళ్ళతో ప్రార్థించాను. మధ్యలో డెలివరీ రూము దగ్గరకు వెళ్ళాను. గంట తర్వాత కూడా పరిస్థితి సీరియస్సే అన్నారు. ప్రభువుని ప్రార్థిస్తూనే ఉన్నాను. ఇంకో గంటకు సిస్టరు బయటికి వచ్చి ఆడ బిడ్డ ఫ్రీ మెచ్చూర్డు. చాలా వీక్‌గా ఉంది. ప్రమాద స్థితిలోనే ఉన్నది. తల్లికి పరవాలేదు అన్నారు. బిడ్డ బ్రతుకుతుందని ఎవరికీ ఆశ లేదు. ఇంకుబు లేటర్‌లో పెట్టారు. నాకైతే తప్పక ఆ బిడ్డను ప్రభువు కాపాడుతాడని విశ్వాసంతో ప్రార్థిస్తూనే ఉన్నా. 15 రోజులు హాస్పిటల్‌లోనే ఉంచారు. పాప బ్రతికింది. తల్లి కోలుకుంది. ఇది ప్రభువు చేసిన మరొక అద్భుతం.

**గొప్ప క్రైస్తవ సహవాసం లభించుట :**

రెండు నెలల తర్వాత ఫ్యామిలీని ఐజల్ (మిజోరాం) తీసికెళ్ళాను. ఐజల్ చాలా సుందరంగా ఉంటుంది. కొండల మీద ఇళ్ళు. 6 నెలలు ఎడ తెరిపి లేకుండా వర్షాలు

పడతాయి. ఆ వర్షం నీరే త్రాగటానికి వాడకానికి ప్రతి ఇంటికి పెద్ద ట్యాంకు నిర్మించుకొని ఇంటిపై పడిన నీటిని గొట్టాలతో దానిలోనికి మళ్ళించి వర్షం లేని రోజుల్లో వాడుకుంటారు. చెక్కలతో నిర్మించిన ఇళ్ళు. దొంగతనాలు జరుగవు. తాళాలు వేయరు. కొండ ప్రాంతం వారంతా అన్నదమ్ముల్లా ఉంటారు. పొరుగూరు నుండి అక్కడికి వెరైనా వస్తే ఏ ఇంటిలోకి వెళ్ళితే ఆ ఇంటి వారికి అతడు అతిథి. వాళ్ళే వసతి భోజనం ఇస్తారు. అది వారి సంస్కృతి. అంతటి ఆత్మీయత ఇంకా ఎక్కడా చూడలేము. కపటం లేని నిరాండబర ప్రేమ చూపించేవారు. అంతా క్రైస్తవులే. ఏదో లోకంలో ఉన్నామన్న అనుభూతి కలుగుతుంది. అది 1975వ సంవత్సరం అప్పట్నుంచే వారి అభివృద్ధి కొరకు మన గవర్నమెంటు వారికి ఆలోచన వచ్చింది. అక్కడు మేము మూడు సంవత్సరాలు ఉన్నాం. ప్రతి ఇంటా ప్రభుని పాటలతో వాక్యబోధతో కూటములు జరుగుతాయి. వారిది మీజో భాష. ఇంగ్లీషు స్క్రిప్టు. అందరు బైబిలు చదువ గలరు. 99 శాతం చదువు వచ్చిన వారే. మిషనరీ సంస్థలే వారి అభివృద్ధికి కారణం. నా జీవితంలో ప్రభుని దర్శనం అక్కడ అనుభవించాను. అక్కడి ప్రజల నిర్మల ప్రేమ, నిస్వార్థపు ప్రవర్తన, ఆదరణ, ప్రభుని ఆరాధన ద్వారా ఎంతో మంచి అనుభూతిని పొందాను. అది నా జీవితంలో ఎందరికో అందని భాగ్యము. వరము. యేసు ప్రభునికే ఘనత మహిమప్రభావములు చెల్లును గాక! మూడేళ్ళు గడిచిపోయినవి. నాకు హైదరాబాద్ రేడియో కేంద్రానికి ట్రాన్సఫర్ అయ్యింది.

**గృహములో బిడ్డలు దీవెనలు పొందుట :**

1980లో హైదరాబాద్ రేడియో కేంద్రంలో చేరాను. నా జీవితంలో ప్రభువు చేసిన మేళ్ళు, అద్భుతాలు, ఆశ్చర్యకార్యాలు చెప్పశక్యము కానివి. ఆయనే నా కాపరి. నా కేడెము. 1986న మళ్ళా అక్కడ నుంచి విజయవాడ దూరదర్శనికి ట్రాన్సఫర్ అయింది. బిడ్డలు చదువులకు అందుకున్నారు. విజయవాడలోనే స్థిరపడేందుకు ప్రభువు ఒక నివాస గృహాన్ని అనుగ్రహించారు. ఆయన కృప వలన పల్లెటూరులో ఉన్న సోదరులు, సోదరిని కూడా విజయవాడలో చదివించడం, వారి జీవితాలకి ప్రభువు కృప వలన మార్గాలు ఏర్పడటం జరిగింది. ఈ ప్రయత్నాలన్నింటిలో నా భార్య ఎంతో సహనంతో సహకరించి ఎంతో ప్రయాపడింది. ప్రభువు మాకుతోడై మా బాధ్యతలను చక్కగా నెరవేర్చుట ద్వారా ఎంతో తృప్తిని శాంతిని దయజేశారు. మాకిచ్చిన బిడ్డలను ఘనముగా ఆశీర్వాదించారు. ఇద్దరు బిడ్డలలో ఒకరు ఇంజనీరు, అమ్మాయి డాక్టరు చదువుట

దేవుని దీవెన. బాబు విజయ్ ఆనంద్ ఎంటెక్, పాప శాంతి సోని ఎండి డాక్టరుగా నిలిచింది. ప్రభుని కృప వలన యుఎస్ఎలో ఉద్యోగాలు చేస్తున్నారు. వారికి ప్రభువు కృపతో కుటుంబాలు ఏర్పరచి బిడ్డలనిచ్చి ఆశీర్వాదించారు. వారిని ఆత్మీయ ఎదుగుదలతో ఇంకా బలపరచి ప్రభుని కొరకు జీవించు బిడ్డలుగా బలపడాలని వారి కొరకు మీరు ప్రార్థించాలని కోరుకుంటున్నాను. ఆమెరికాలో టెక్సాల్‌లో బాబుకు మంచి క్రైస్తవుల సహవాసం లభించింది. నా కుమారుడు విజయ్, అతని భార్య ప్రేమ ఇద్దరు అమెరికాలో మంచి తెలుగు వారి సహవాసంతో ఆత్మీయంగా ఆనందిస్తున్నారు.

నేను నా భార్య అమెరికా దర్శించు అవకాశం ప్రభువు ఇచ్చారు. ప్రభువునందు ప్రియ సహోదరి గ్రేస్ విజయ, సహోదరుడు సుందర్ రావు గారు చేస్తున్న 'సత్యసాక్ష్య సేకరణ' పుస్తక రచన మహిమ కార్యములను తెలుసుకొను లాగున జేస్తున్నందుకు అభినందిస్తూ వారికి ఆయుష్షు, ఆరోగ్యం అనుగ్రహించాలని ప్రభుని ప్రార్థిస్తున్నాను. నా వలె ఎందరో విగ్రహ పూజ నుండి అద్భుత స్వస్థ ద్వారా క్రీస్తును రక్షకునిగా నమ్మి నిత్యజీవమునకు వారసులగు భాగ్యమిచ్చిన నా రక్షకునికి సదా వందనాలు చెల్లుస్తున్నాను. నా బంధువులు, స్నేహితులు నా క్రీస్తును నమ్మాలని భారంతో ప్రార్థిస్తున్నాను. మీరు కూడా అనేకులు రక్షణలో ఆనదించాలని ప్రార్థించాలని కోరుచున్నాను. భూదిగతంత సాక్షులలో నేను నా కుటుంబం చేరినందుకై దేవునిని స్తుతిస్తూ ఘనపర్చుచున్నాను. ఎందుకో నన్నింతగా నీవు

ప్రేమించితివోదేవా

అందుకో నా దీన స్తుతి పాత్ర

హల్లెలూయా యేసయ్యా.. హల్లెలూయా ఆమెన్!

# గిరిజా గారి స్వీయ సాక్ష్యము

**లూకా 19 : 1**

**నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు (యేసు) వచ్చెను.**



నా పేరు గిరిజ. అమ్మపేరు సీతామహాలక్ష్మి. నాన్న పేరు సాంబమూర్తి (ఎ.యస్.మూర్తి). మేం బ్రాహ్మణులం. నేను పుట్టిన ఊరు చీరాల. నాకు ఒక చెల్లి (ప్రశాంతి). ఒక తమ్ముడు (సీతారామరాజు) ఉన్నారు.

నాన్నగారు ఎల్.ఐ.సి.లో (జీవిత భీమా సంస్థ) ఆఫీసరుగా పని చేస్తుండేవారు. ఆయన ఉద్యోగరీత్యా మేము అన్ని ఊళ్ళు తిరుగుతూ వుండేవాళ్ళం. నాన్నగారు విశాఖపట్నం, విజయవాడ, కైకలూరు, గురజాల మొదలైన ఊళ్ళలో పనిచేసారు. ఉద్యోగరీత్యా నాన్న అనేక మీటింగుల్లో పాల్గొనవలసి వచ్చేది. అప్పుడు ఆయనకు తాగుడు అలవాటయ్యింది. ఇక్కడ కొంత మా అమ్మగారి గురించి చెప్పవలసి ఉంది. అమ్మవాళ్ళ తల్లిదండ్రులకు ఒక్కతే సంతానం. ప్రతీ పండుగకు మా తాతగారు అమ్మను గుండ్లాపల్లి (ప్రకాశం జిల్లా) నుంచి ఒంగోలు తీసుకుని వెళ్ళి అక్కడ సినిమా చూపించి బట్టలు, నగలు కొనిపెట్టేవారట.

ఇళ్ళు, పొలాలు, బంగారము ఉన్నయ్యి గదా, చక్కగా చదువుకున్న వాడికి ఇచ్చి పెళ్ళి చేస్తే అమ్మ సుఖపడుతుందని భావించిన మా తాతగారు అమ్మను నాన్నగారికి ఇచ్చి పెళ్ళి చేయాలని నిశ్చయించుకున్నారు. నాన్న ఆ రోజుల్లో ఎం.ఎ., ఎల్.ఎల్.బి. చేసారు. యల్.ఐ.సి.లో బ్రాంచి మేనేజరుగా పనిచేసేవారు. జీతం, హోదా ఎన్ని ఉన్నా చెడు అలవాట్ల ముందు అన్నీ దిగదుడుపే. అమ్మ చాలా గారాబంగా పెరిగింది. ఆమెకు రెండు ఇళ్లు, పొలం, 60–70 కాసుల బంగారం నేను పుట్టకముందు నుంచే ఉండేవి. చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తి ఈశ్వరాలయమునకు ధర్మకర్తగా (మా అమ్మద్వారా) మా నాన్నగారు ఉండేవారు.

నాన్నగారికి ఉద్యోగరీత్యా అలవాటయిన తాగుడు కాలక్రమేణా వ్యసనంగా మారిపోయింది. జీతం తీసుకున్న రోజే బార్‌కి వెళ్లిపోయి, ఫుల్‌గా త్రాగేసేవారు. ఆ రోజులలోనే నాన్నగారికి (1980) 4000 రూపాయలు జీతం వస్తూ ఉండేది. ఊళ్ళో

అందరికన్నా మాకే జీతం ఎక్కువ. నాన్న జీతం, అమ్మకున్న ఇల్లు, పొలాలు, బంగారంతో చక్కగా జీవితాన్ని కొనసాగిస్తే ఏ లోటు ఉండదు. ఎన్ని ఆస్తులున్నా మాకు లేనిది ఒక్కటే, మనశ్శాంతి. నాన్న తాగుడుకు డబ్బు, బంగారం, పొలాలు, ఇళ్ళు అన్నీ హారతి కర్పూరంగా కరిగిపోయాయి. అమ్మ చాలా కృంగిపోయేది. ఆమెలోని సంస్కారం, ఓర్పు మమ్మల్ని ఎంతో ఆశ్చర్యపరచేవి. నాన్న తాగివచ్చి ఇంట్లో ఎంత గొడవ చేస్తున్నా పల్లెత్తి ఎవరితోనూ తన బాధను చెప్పుకొనేది కాదు. చెల్లి తమ్ముడు, నేను ఎంతో భక్తిగా ఎన్నో పూజలు, వ్రతాలు, నోములు చేస్తూ ఉండేవాళ్ళం. అయితే విగ్రహారాధన వల్ల మాకు ప్రయోజనం లేకపోయింది. ఈయన తాగుడు వల్ల చాలాసార్లు ఇల్లు మారవలసి వచ్చేది. ఏ ఇంట్లోనూ ప్రశాంతంగా ఉండలేకపోయేవాళ్ళం. ఇంటివాళ్ళు అద్దెకున్న మమ్మల్ని ఖాళీ చేయిస్తూ ఉండేవారు.

**నూతన మార్పు**

మా యింటి ఎదురుగా రక్షణ పొందిన కమ్మవారి కుటుంబం ఉండేది. వాళ్ల అచ్చమాంబగారు, వారి కుమారుడు వెంకటేశ్వరరావు గారు, కోడలు మణి, కుమార్తెలు సరళ, సఖ్యత. వాళ్ళందరూ ప్రతిరోజూ సాయంత్రం కాగానే యేసుప్రభువు పాటలు పాడుతూ, ప్రార్థన చేస్తూ ఉండేవాళ్ళు. వాళ్ళ ప్రార్థన వాళ్లు చేసుకుంటే బాగానే ఉ ండేది. కానీ ఎప్పుడు మా ఇంటివైపు చూస్తూ ఉండేవాళ్లు. దాంతో వాళ్లని చూస్తే నా కెంతో కోపం వస్తూ ఉండేది. మా అమ్మగారైతే అసలు వాళ్లని లెక్కపెట్టేవారు కాదు. ఎందుకంటే వాళ్లు ప్రార్థన చేసుకుంటారు కదా. అందుకని. అయితే మా వాళ్ళు మా నాన్నగారు మారి, మంచి మార్గంలో నడవాలని యేసుప్రభువుకు ప్రార్థిస్తూ ఉండేవాళు ్లు. ఒకరోజు రాత్రి మా అమ్మగారు సినిమాకు వెళ్ళారు. చెల్లి, నేను మాత్రమే ఇంట్లో ఉ న్నాం. నాన్న తాగి వచ్చి బాగా గొడవ చేస్తున్నారు. ఆ సమయంలో ఎదురింట్లోని వెంకటేశ్వరరావుగారు, అచ్చమాంబగారు మా ఇంటికి వచ్చి "యేసుప్రభువుకు ప్రార్థన చేస్తే మూర్తిగారు మారతారు" అని చెప్పారు. ఈ లోపు సినిమాకి వెళ్ళిన మా అమ్మవచ్చి వాళ్ళని ఇంట్లోకి రమ్మని పిలవకపోగా హేళనగా "మంత్రాలకు చింతకాయలు రాలవండీ" అని అంది. పైగా "మాకు మూడుకోట్ల దేవతలు ఉన్నారు. మీ దేవుడేమీ అవసరం లేదు." అని అంది. వాళ్ళని బయటే నుంచోపెట్టింది. కానీ నాకెందుకో వాళ్లని చూస్తే బాధనిపించింది.

నాన్నకోసం వాళ్లెందుకు ఇంత శ్రమ తీసుకుని వచ్చారు? అనుకొని "సరే! ప్రార్థన చేసి వెళ్ళండి." అని చెప్పి "ఏ పుట్టలో ఏ పాముందో ననుకుంటూ ఇంట్లోకి రమ్మని ఆహ్వానించాము. అమ్మ అసంపూర్ణంగానో ఆ ప్రార్థనకి ఒప్పుకుంది. వాళ్లు ప్రార్థన చేసి వెళ్లారు. తెల్లవారింది. రోజు 6 గంటలకే లేచి బార్‌కి వెళ్లే నాన్న పడుకునే ఉన్నారు. అద్భుతం, ఆశ్చర్యం. ఏమిటా అనుకుంటూ, తీరా నాన్న మంచం దగ్గరికి వెళ్ళి చూస్తే ఆయన ఏడుస్తూ ఉన్నారు. "ఏంటి నాన్నా?" అని అడిగితే, తెల్లవారుఝామున యేసుప్రభువు తనకు కలలలోవచ్చి, ఆయన రక్తాన్ని తనపై ధారగా పోసి, ఆయనని శుద్ధీకరించారని, తను ఇకమీదట తాగనని, పశ్చాత్తాపంతో చెప్పారు. లోకరక్షకుడైన క్రీస్తుకు మాత్రమే ఈ క్రియ సాధ్యమైనదని భావించాము.

కుటుంబ రక్షణ :

మేము మరలా అచ్చమాంబగారిని, వెంకటేశ్వరరావుగారిని పిలిచి ప్రార్థన చేయించుకున్నాం. ఆ రోజునుంచీ ఈ రోజువరకూ నాన్నగారు తాగుడు మానటమే కాక, కుటుంబంపట్ల తన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తూ, దేవుని సేవలో కొనసాగుతున్నారు. నేను, నాన్నగారు, అమ్మ, చెల్లి, తమ్ముడు విజయవాడలోని మరనాత విశ్వాస సమాజానికి వెళుతూ దేవుని ఆరాధిస్తూ ఉండేవాళ్ళం. నేనూ నాన్న మారారనే ఆనందంతో ప్రార్థన చేసుకుంటూ ఉండేదాన్ని. ఒకరోజు దేవుడు "నేనే మార్గమును, సత్యమును, జీవమును" అనే వాక్యం ద్వారా నాతో మాట్లాడారు. అలా యేసుక్రీస్తే నిజమైన దేవుడని తెలుసుకొని, మా కుటుంబమంతా రక్షింపబడి, నేను, నాన్న, అమ్మ, చెల్లి అక్టోబరు 20వ తేదీన 1984లో మరనాత విశ్వాస సమాజంలో దైవజనులు గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారి వద్ద బాప్తిస్మం తీసుకున్నాం. మా తమ్ముడు ఒక్కడే అప్పట్లో రక్షింపబడలేదు. పైగా అమ్మతో, నాన్నతో "ఇలా మీరు కన్వర్ట్ అయితే అక్కల పెళ్ళిళ్ళు ఎలా చేస్తారు?" అని వాదిస్తూ ఉండేవాడు. "ఏ మనశ్శాంతినైతే కోల్పోయామో ఆ మనఃశ్శాంతి యేసుప్రభువు ద్వారా మనకు లభించింది. ఆయనే అక్కల వివాహాలు చేస్తారు అని నాన్నగారు, అమ్మ తమ్ముడికి చెప్తుండేవారు.

1985వ సంవత్సరం ఏప్రిల్ నెలలో మా అమ్మగారికి హిస్టరక్టమీ (గర్భసంచి తీసివేయడం) ఆపరేషన్ జరిగింది. ఆ సమయంలో కవిటంలో దైవసేవకునిగా పనిచేస్తున్న రెవ.ఎమ్.భాస్కరరెడ్డి గారు మా అమ్మగారిని చూడటానికి హాస్పిటల్‌కి

వచ్చారు. "దైవజనులు ఆరార్కేమూర్తి గారికి పృధ్వీరాజ్ అనే కుమారుడు ఉన్నారు. నేను వారిని అడిగి గిరిజమ్మకు సంబంధం కుదరుస్తాను." అని అమ్మతో చెప్పారు. అన్నమాట నిలబెట్టుకుంటూ ఆయన 2, 3 నెలల్లోనే దైవజనులు ఆరార్కేమూర్తి గారిని సంప్రదించి నాకు, పృధ్వీరాజ్ గారికి వివాహాన్ని కుదిర్చారు. మా వివాహం 1985 అక్టోబరు 26న అనేకమంది దైవజనుల సమక్షంలో ఎంతో ఘనంగా విజయవాడలోని మరనాత విశ్వాస సమాజంలో జరిగింది. దైవజనులు పి.గాబ్రియేలు గారు మా వివాహాన్ని జరిపించారు. నాకు ముగ్గురు ఆడపడుచులు, విజయ, జ్యోత్స్న, ప్రసన్న. నా భర్త పృధ్వీరాజ్‌గారు ఎంతో మంచివారు. మాకు ఇద్దరు ఆడపిల్లలు రమ్యకావ్య, నవ్యకావ్య. వివాహమైన సంవత్సరమే మాకు దేవుడు రమ్యకావ్యను (మా పెద్దమ్మాయి) అనుగ్రహించాడు. చిన్నప్పటినుంచి కావ్య ప్రతి క్లాసులో ప్రధమురాలిగా ఉండేది. మాకు ఎన్ని సమస్యలున్నా "మన పిల్లలు బాగా చదువుకుంటున్నారు." అని మనశ్శాంతిగా ఉండేవాళ్ళం. "జ్ఞానము యెహోవా నుండి వచ్చునదే" అన్న వాక్యాన్ని రుజువు చేస్తూ దేవుడు మా పిల్లలకిచ్చిన జ్ఞానానికై ఆయనకు స్తుతులు చెల్లిస్తున్నాను. మా వివాహం అయిన తరువాత మా వారి ప్రోత్సాహంతో నేను జర్నలిజంలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ (ఎం.ఎ మాస్‌కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం) చేసాను. కావ్య పుట్టిన తొలిరోజులలో ఎం.ఎ. చదువుకున్నాను. ఉదయం నాలుగు గంటలకే లేచి పాప పనులు చూసుకుని, రాత్రి 12 గం॥ల వరకూ చదువుకునేదాన్ని. అదంతా దేవునికృపే. మా వారు కూడా చాలా సహకరించేవారు. పి.జి. చేసిన తరువాత నేను విజయవాడలోని మాంటిస్సోరి మహిళా కళాశాలలో పి.జి.డిపార్ట్‌మెంట్‌లో లెక్చరర్‌గా పనిచేసాను. 9 సం॥ల నేను లెక్చరర్‌గా పని చేస్తున్నప్పుడు మా డైరెక్టర్ డా॥ శ్రీమతి వి.కోటేశ్వరరావుగారు నాలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌ని పెంచారు. ఐ యామ్ రియల్లీ థాంక్‌ఫుల్ టు హర్. నేను ఎం.ఏ చదువుకునే రోజులలో మా వారు పృధ్వీరాజ్‌గారు అందించిన సహకారం మరువలేనిది. బాగా చదువుకొని జ్ఞానాన్ని, తెలివితేటల్ని పెంచుకోవాలని ఆయన నన్ను ఎంతో ప్రోత్సహించేవారు. దేవుని కృపవల్ల పిల్లలను చక్కగా చదివించాము. మా పెద్దమ్మాయి రమ్యకావ్య వైజాగ్‌లోని గీతం ఇన్‌స్టిట్యూట్‌లో బి.టెక్ చేసింది. రెండు సంవత్సరాలు సత్యం కంప్యూటర్స్‌లో పనిచేసింది. మా చిన్నమ్మాయి నవ్యకూడా చిన్నప్పటి నుంచీ చదువుతో పాటు ఆటలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొంటూ తను చదివే స్కూలులో

మంచిపేరు తెచ్చుకుంది. పిల్లల చదువు విషయంలో నిర్ణయాన్ని వాళ్ళకే వదిలేశాం. నవ్య మల్టీమీడియా చదువుతానన్నప్పుడు మేము అభ్యంతరం చెప్పలేదు. అలాగే ఆ బిడ్డకూడా చక్కగా చదువుకుంటున్నందుకు మేము ఎంతైనా దేవునికి ఋణపడి వున్నాం. ప్రస్తుతం ఆమె థర్డ్ ఇయర్ కోర్సు చేస్తూ ఉంది.

మంచి తల్లిదండ్రులు, ప్రేమగా ఉండే తోబుట్టువులు (చెల్లి, తమ్ముడు) ఉండటం కూడా దేవుని కృపే. మా నాన్న , అమ్మ మాకు అన్నివిధాలుగా సహకరిస్తూ ఉండేవారు. నాన్న ప్రతిరోజూ గంటసేపు మా కుటుంబంకోసం ప్రార్థన చేయటానికే సమయాన్ని కేటాయించుకునేవారు. దేవునికి స్తోత్రం, నేను నిజదేవుడిని తెలుసుకొని, ఎంతో ప్రార్థన చేసుకుంటూ ఉన్నా మనసులో ఆడపిల్లల వివాహాల గురించి కొంత బాధ వేధిస్తూ ఉండేది. మా అమ్మ, నాన్న, మామయ్య గారు (ఆరార్కేగారు) అత్తయ్యగారు (శ్రీమతి వరలక్ష్మి) ఎంతో ప్రార్థన చేస్తూ, నాకు ధైర్యం చెపుతూ వుండేవారు. మా చెల్లి, మరిది (పాస్టర్, డేవిడ్, కర్నూలు) కూడా ప్రతిరోజు భారంతో కావ్య వివాహం గురించి ప్రార్థిస్తూ వుండేవాళ్లు.

చెల్లికి ఇద్దరు పిల్లలు. ఇవాన్స్ ప్రభు చరణ్, అరవింద్. మేము రక్షించబడిన 18 సం॥ తర్వాత మా తమ్ముడు రక్షించబడ్డారు. మా మరదలు పేరు షర్మిల. ప్రస్తుతం అమెరికాలోని అట్లాంటాలో కుటుంబంతో స్థిరపడ్డారు. వాడికి ముగ్గురు పిల్లలు. రాజాప్రతాప్, కీర్తన, యువరాజ్.

నాకు 2009వ సం॥ ఏప్రిల్ నెలలో 18వ తేదీన హిస్టరక్టమీ ఆపరేషన్ జరిగింది. డాక్టర్లు నెలరోజులు విశ్రాంతిగా ఉండమని చెప్పారు. విశ్రాంతి నిమిత్తం నేను ఒక నెలన్నర రోజుల పాటు మా అమ్మగారింట్లో ఉండవలసి వచ్చింది. డాక్టర్లకు సమయానుకూలమైన జ్ఞానాన్ని ఇచ్చినందుకు దేవుడని ఎంతో స్తుతించాను.

నేను కావ్య వివాహం గురించి చింతిస్తూ ఉన్న సమయంలో, మా తమ్ముడు కూడా ఎంతో ధైర్యం చెప్తూ ఉండేవాడు. "నువ్వు నిజంగా క్రీస్తును విశ్వసిస్తూ ఉన్నట్లయితే ఏమీ చింతించవలసిన పనిలేదు. నీ అల్లుళ్ళను దేవుడు నీ వాకిట్లోకి తెచ్చి నిలబెడతాడు." అని తమ్ముడు అంటూ ఉండేవాడు.

నేను మా అమ్మగారింట్లో విశ్రాంతిలో ఉన్న సమయంలో మా నాన్నగారు ఒక ఎంగేజ్‌మెంట్ కార్యక్రమానికి వెళ్ళడం జరిగింది. అక్కడ దైవ సేవకులు పాస్టర్

ఎం.హెచ్.మూర్తిగారిని కలవడం, ఆయన మా రమ్యకావ్యకు, చీరాల వాస్తవ్యులైన ముదునూరు సాయిబాబు, నిర్మల గార్ల కుమారుడైన సునీల్ సంబంధం కుదర్చడం, అదీ రెండు నెలల్లోనే వివాహం జరిగించడం నిజంగా దేవుని కృపే. మా రమ్యకావ్య వివాహం అనేకమంది దైవజనులు సమక్షంలో 2009లో జులై 24న హైదరాబాదులో ఘనంగా జరిగింది. ఈ వివాహాన్ని మా నాన్నగారు దైవజనుల ఎ.ఎస్.మూర్తిగారు నిర్వహించారు. నిజంగానే దేవుని కృపలేనిదే మనమేమైపోతామో తెలీదు. దేవునికి స్తోత్రం. నా తల్లిదండ్రులు, అత్తమామలు, అనేకమంది దైవసేవకుల ప్రార్థన ద్వారానే ఇది సాధ్యపడింది. మేము హైదరాబాద్‌లోని రామాంతపూర్ బాప్టిస్ట్ చర్చ్‌కు రెగ్యులర్‌గా ఆరాధనకు వెళ్తూ ఉంటాము. ఆ సంఘకాపరి రెవ.కె.యోనా గారు మా కుటుంబం నిమిత్తం ఎంతో ప్రార్థన చేస్తూ ఉంటారు. మా చిన్నమ్మాయి నవ్యకావ్య ప్రస్తుతం హైదరాబాద్‌లో మల్టీమీడియాలో నాలుగు సంవత్సరాల డిగ్రీకోర్సు చేస్తోంది. ప్రతి విషయంలోనూ “దేవా! నా జీవితం పట్ల నీ చిత్తమేమై ఉంది?” అని ప్రార్థిస్తూ ముందుకు సాగుతున్నాం. మా అమ్మగారు మాకు నేర్పిన చిన్న ప్రార్థన అదే. నేనూ, నా బిడ్డలకు అదే ప్రార్థన నేర్పాను.

మా మామయ్యగారు ఆచార్య ఆరార్కేమూర్తి గారు నాకు ఎప్పుడూ చెప్తుండేవారు. “గంటలు గంటలు ప్రార్థన చేయకపోయినా, ఎంత బిజీగా ఉన్నా, చిన్న చిన్న వాక్యాలతో దేవునికి ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రార్థించవచ్చు.” అనేవారు. ప్రార్థన సమస్త పరిస్థితులను చక్కపరుస్తుంది. ఇది మేము అనుభవపూర్వకంగా నేర్చుకున్న సత్యపాఠం. ప్రస్తుతం మేము హైదరాబాదులో ఉంటున్నాం. మా వారు పృధ్వీరాజ్‌గారు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో న్యూస్ బ్యూరోఛీఫ్‌గా పనిచేస్తున్నారు. మీరందరూ మా కుటుంబం కోసం మీ అనుదిన ప్రార్థనలలో సమయాన్ని కేటాయిస్తారని ఆశిస్తూ...

ప్రేమతో మీ
గిరిజా పృధ్వీరాజ్

# శ్రీమతి ఆరార్కే గారి రక్షణ సాక్ష్యం

## పుట్టు పూర్వోత్తరాలు :



నా పేరు వరలక్ష్మి. మా పుట్టిల్లు గుంటూరు. నేను పుట్టింది నిష్ఠగల బ్రాహ్మణ కుటుంబం. నా 15వ ఏట ఆరార్కేమూర్తి గారితో నాకు పెండ్లి అయ్యింది. వివాహం కాగానే వారితో కాపురానికి మహబూబ్‌నగర్ వెళ్ళాను. మా వారు అక్కడ హైస్కూలులో పనిచేస్తూ, తీరిక సమయంలో మిషనరీలకు తెలుగు భాష నేర్పుతూ వుండేవారు. నేను విగ్రహారాధనలో సతమతమయ్యేదానిని. వ్రతాలు, నోములు, ఉపవాసాలు, పూజ పునస్కారాలు మా అమ్మ నాకు చిన్నప్పటి నుంచీ నేర్పింది. ఆయన నా భర్త కాబట్టి హైందవ స్త్రీగా నా ధర్మం నెరవేర్చుకునేందుకు ప్రయత్నించాను. ప్రతిరోజు నానా దేవుళ్లకు మొక్కుకునే దాన్ని. తెల్లదొరల దగ్గరికి ఎక్కువగా వెడతారు. కొంపదీసి తమ మతంతో కలుపుకుంటారేమో అని, అలాంటిది జరగకూడదని ముక్కోటి దేవతలకు మొక్కేదాన్ని. పండుగలను పట్టుదలగా పాటించేదాన్ని. మూర్తిగారు ఏదో ఉదాసీనంగా ఉండటం నేను పసిగట్టాను. అంచేత నా మతనిష్ఠ ఇంకా వుధృతమయింది. మేము నారాయణపేటలో కాపురం పెట్టాము. నా దగ్గరికి అడపాదడపా బైబిలు విషయాలు మాట్లాడటానికి వారు వీరు వచ్చినా, నేను చోటు పెట్టేదాన్ని కాదు. విగ్రహారాధనలో నాకు తాత్కాలికమైన తృప్తి కలిగేది. మా అమ్మాయి విజయ ఎక్కువ కాలం అమ్మమ్మ దగ్గరే పెరిగింది. తరువాత మాకు పృధ్వీరాజు అనే కుమారుడు కలిగాడు. ఆనాటి సంఘటన నేనెన్నడూ మరువలేను. 1962 సంవత్సరం నవంబర్ నెల. మూర్తిగారు శంషాబాదులో మిషనరీలకు తెలుగు నేర్పుతూ వుండేవారు.

**సంఘర్షణ :**

ఆ రోజు ఆదివారం. అది మిషన్ కాంపౌండ్. అందరు స్త్రీలు గుడికి వెడుతున్నారు. నేను కిటికీలోనుంచి చూచాను. అందరూ పిల్లలతో చర్చికి వెడుతున్నారు. నాకు వంట్లో సుస్తీగా వుంది. జ్వరం వచ్చినట్లుగా వుంది. మూర్తిగారు వూళ్ళోలేరు. నాకెందుకో గుడికి వెళ్ళాలని బుద్ధిపుట్టింది. వెంటనే సిద్ధమయ్యాను. పిల్లవాడిని చంకనేసుకుని గుడికి వెళ్ళాను. ఆ రోజున బోధకుడు జీవితం తరువాత విషయాన్ని

గురించి, మాట్లాడుతున్నాడు. నాకు భయం వేసింది. యేసుక్రీస్తును తిరస్కరించటమంటే పరలోకాన్ని తిరస్కరించుటయే అని, నరకానికి స్వాగతం పలకటమేనని ఆయన బోధించాడు.

వాక్యం మాట్లాడింది :

ఆ ప్రభోదములోని ప్రతిమాట నన్నే ఉద్దేశించిందనిపించింది. అక్కడే కూలబడ్డాను. ఎవరో ఒక స్త్రీ నాకు సాయంచేసి, ఇంటికి చేర్చింది. పడుకున్నాను. నిద్రపట్టలేదు. అక్కడే క్రొత్త నిబంధన వుంటే, అది తీసుకొని తెరిచాను. యోహాను 3 : 36 నా దృష్టిని ఆకర్షించింది. "కుమారుని యందు విశ్వాసముంచేవాడే నిత్యజీవం గలవాడు. కుమారునికి విధేయుడు కాని వాడు జీవము చూడడు. గాని, దేవుని ఉగ్రత వాని మీద నిలిచి వుంటుంది."

ఆత్మ విచారణ :

ఈ వచనం నా అంతరాత్మలో ఘోష రేకెత్తించింది. నేను ఆయనకు విధేయురాలిని కాలేదు. అంచేత నాకు జీవం లేదు. పైగా దేవుని ఉగ్రత రోజు రోజుకు నేను పేరబెట్టుకుంటున్నాను అనిపించింది. భయంతో నా గుండెలవిసిపోయాయి. "ప్రభూ! నన్ను క్షమించు, నేనిప్పుడే నిన్ను నా స్వకీయ రక్షకునిగా అంగీకరిస్తున్నాను." అని కన్నీటితో వేడుకున్నాను. మాట తప్పని దేవుడు నా హఋుళదయంలోనికి వచ్చాడు. ఆయనకు హృదయ ద్వారం తెరిచాను. ఆయన పిలుపు విన్నాను. ఆయన నన్ను క్షమించాడు. ఆయన తన హస్తంతో నా గత పాపాలను కడిగి వేశాడు.

రక్షణానుభూతి :

నా భర్త ఇంటికి రాగానే, ఆయనకు ఈ విషయం సవిస్తరంగా చెప్పాను. ఆయన సంతోషానికి మేరలేదు. హైదరాబాదు బేతేలు సోదర సంఘంలో బాప్తిస్మం తీసుకున్నాను. సేవలో నా భర్తతో సహకరిస్తూ అనేక స్థలాలకు వెళ్ళి సాక్ష్యమిచ్చాను. స్త్రీలమధ్య దేవుడు తన సాధనంగా వాడుకున్నాడు. మాకు దేవుడు నలుగురు సంతానం అనుగ్రహించాడు. మా కుటుంబం గురించి ప్రార్థించండి. దేవుడు లోకాన్ని ఎంతో ప్రేమించాడు. అయితే రక్షించబడిన మనల్ను తన రాయబారులుగా ఈ లోకంలో ఉంచాడు. మా బంధువుల రక్షణ భారం మా మీద ఉంది. మా గురించి ప్రార్థించండి. దేవునికి స్తోత్రం! గమనిక :- ప్రభువు బిడ్డగా వరలక్ష్మీ గారు ప్రభువు చెంతకు చేరారు.

# నిజదేవుని తెలుసుకొని ఆనందిస్తున్నాను

**మార్కు 9 : 23 "నమ్ముట నీవలనైతే నమ్ము"**

**- ఝాన్సీ, న్యూజెర్సీ, అమెరికా**

**వానికి సమస్తమును సాధ్యమే అని యేసు అతనితో చెప్పెను.**



**పరిచయము :**

ప్రభువు నామములో మీకు నా శుభములు. నేను అన్యుల కుటుంబములో జన్మించాను. నా బంధువులు గానీ, కుటుంబములోని వారు గానీ, నాటి నుండి నేటివరకు క్రీస్తు అనగా ఎవరో తెలుసుకొనలేదు. నా భర్త విద్యావంతుడైనందున ఇతర దేశాలలో ఉద్యోగ అవకాశాలు లభించాయి. నేను ఒక బాబు, యిద్దరు అమ్మాయిలను పోషిస్తూ ఒంటరిగా హైదరాబాదులో నివసించే రోజుల్లో అమెరికాలోనున్న బంధువుల సహాయంతో మాకు అమెరికా ప్రవేశావకాశం కలిగింది. నేను ఎక్కువగా చదువుకోలేదు. ఇంగ్లీషులో స్పోకెన్ ఇంగ్లీషునైనా మాట్లాడే తర్ఫీదునిచ్చే సంస్థలో చేరితే మా జీవితం కాస్త అనుకూలంగా ఇతరులతో కలసి జీవించే ధన్యతకై కోర్సులో చేరాను. మాకు విద్య నేర్పించే మేడమ్ గారు తన పాఠము ముగించిన తరువాత ప్రియమైన విద్యార్థులారా! నాకు తెలిసిన కుటుంబములో ఒక స్త్రీకి వింతరోగము వల్ల మంచము పట్టి లేవలేని స్థితిలో నుండగా ఒక యవ్వనస్థుడైన క్రీస్తుభక్తుడు యేసుక్రీస్తు నామములో లేచి నడువమని ఆజ్ఞాపించగానే, ప్రార్థన శక్తితో చేయగానే దిగ్గున లేచి బ్రతుకుచూ దేవుని మహిమపర్చుచున్నది. నేను చూడడానికి వెళ్తున్నానని తెల్పింది. మేమంతా ఆమెతో వెళ్ళాము. ఆ తర్వాత ఆ యవ్వనస్థుడైన క్రీస్తు భక్తుడు మేము వింత చూడాలని వెళ్లగా ఒక్కొక్కరిపై చేతులుంచి ప్రార్థించాడు. ఆ క్రీస్తు భక్తుడు ప్రార్థన ద్వారా యేసు స్వస్థతనిచ్చిన రోగి వెంటనే గాయపడిన వీపుకు తక్షణము స్వస్థత కల్గింది. శరీరంలో నూతన శక్తి లభించింది. ఈ అద్భుతం చూడగానే ఆశ్చర్యపడగా ఒక్కొక్కరి తలపై నూనె వ్రాసి ప్రార్థించి తలపై చేయిపెట్టి దీవించారు. అంతేకాదు. నేను ఎన్నడూ చదవని బైబిలును బహుమతిగా ఇచ్చారు. నేను యిల్లు చేరాను. వెంటనే బైబిలు చదువుటకారంభించాను.

నాలో ప్రభువుపై విశ్వాసమధికమయ్యింది. ఏదో దివ్యశక్తి నన్ను తాకింది. ఒక అదృశ్య హస్తము అది క్రీస్తే కావచ్చు. నా తలను తాకి ఆశీర్వదించిన వింత అనుభవాన్ని పొందాను. మాకు ఇంగ్లీషు మాట్లాడుటకు నేర్పించిన మేడమ్ క్రీస్తు విశ్వాసి. తన ఉద్యోగ ధర్మములో క్రీస్తు కొరకు సాక్షిగా నుండుటద్వారా క్రీస్తును ప్రేమించి దేవుని మహిమపర్చుచూ క్రొత్తవారికి క్రీస్తుప్రేమను పరిచయం చేయుట విశేషము. సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. క్రీస్తే నా సర్వాధికారి, ఆయనను నమ్మకంగా ప్రేమించి ప్రతిచోట నీ సాక్షిగా వుంటూ ఆత్మాభిషేకాన్ని యివ్వాలనే అత్యాశక్తి ఆమె హృదయంలో ఆరని జ్వాలగా రగిలేది. మా మేడమ్ గారు ఒక విశ్వాసి కావాలంటే సామాన్య వ్యక్తులంతా క్రీస్తురక్తంతో కడుగబడాలి. ప్రతిపాపము ఒప్పుకోవాలి. ప్రతి పాప విమోచన క్రీస్తు రక్తము వలననేనని పూర్తిగా నమ్మాలి. ఈ స్థిరత పొందాలంటే పాపములన్నీ కన్నీటిలో ఒప్పుకోవాలి. యివన్నీ నేను అర్థము చేసుకోగల్గాను. దీనంగా మోకరించి ప్రభుని సన్నిధిలో నాకు గుర్తుకువచ్చిన ప్రతి బలహీన పాపాలన్నీ క్షమించమని ప్రాధేయపడ్డాను. నా మనస్సులో దివ్యమైన ప్రశాంతత లభించింది. దేవుడు నాకు మారుమనస్సు స్థిరతనిచ్చారు. దీనిని బట్టి నాకు పరలోకంలో స్థానము దాచారని ఎంతో సంతోషించాను. ఎట్లు ప్రార్థించాలో ఎట్లు సహవాస ప్రార్థనతో దేవుని విషయాలు నేర్చుకోవాలో నాకు ఏ మాత్రమూ తెలియదు. క్రైస్తవుల సహవాసము లేదు. ఎవరూ పరిచయస్తులు దగ్గరగా లేరు. నేనొకరోజు ప్రార్థించుకొని రోడ్డుపై నడిచి బజారునకు వెళ్ళి సరుకులు కొనాలని ఆలోచించుచున్న సమయంలో ఈ రోడ్డుపై నడుస్తూ వెళ్ళి ఎడమప్రక్కకు తిరిగి చూడు. ఆ సమీపములో ఒక క్రైస్తవ గృహముంది అనే మెల్లని స్వరం చెప్పినట్లు నా అంతరాత్మ బోధించింది. అనుకోని రీతిగా నేను ఆ స్వరమునకు విధేయత చూపాను. నాకెదురుగా బొట్టు లేని క్రైస్తవ విశ్వాసి కన్పించింది. మీరు క్రీస్తును నమ్మిన విశ్వాసులేనా? నేను క్రీస్తును క్రొత్తగా తెలుసుకున్నాను. బైబిలు చదువుచున్నాను గానీ సరిగ్గా అర్థము తెలియుట లేదు. నా పేరు ఝాన్సీ మీకు చాలా సమీపంగా నివసించుచున్నాను. నా భర్త విదేశాల్లో ఉద్యోగిగానున్నారు. నాకు పిల్లలు స్కూలుకు వెళ్ళునపుడు విరామ సమయం లభిస్తుంది. నాకు క్రీస్తు గూర్చి మరెక్కువ వివరాలు చెప్పగలరా? నాతో ప్రార్థించుటకు సమయము వినియోగించగలరా? యీ

రీతిగా మాట్లాడాను. క్రీస్తును ప్రేమించాలి, మరెక్కువగా గ్రహించాలనే తపన నాలో ఆరనిమంటవలె రగిలిపోసాగింది.

ఆశగల ప్రాణాన్ని తృప్తిపరచే దేవుని మహాకృప సంకల్పములను బట్టి బహుగా స్తుతించాము. పద్మగారు ఆమె భర్త ప్రసాదుగారు చాలా గొప్ప విశ్వాసులు. దైవజనులు. క్రీస్తు పరిచారకులు. ప్రార్థనానుభవం గలవారు. నా ఆశను తీర్చుటకు పౌలుగా మారిన సౌలునకు అననీయను ప్రభువు సిద్ధపర్చిన రీతిగా, అకుల ప్రిస్కిల్లా వలె అన్యోన్యత గలవారై దంపతులైనందున నా ఆత్మీయ జీవితం అతి త్వరగా పరిణతకు చేరుకొను ధన్యత పొందాను. హల్లెలూయ.

ప్రభువు సదా స్తుతిపాత్రుడు. పద్మ ప్రసాద్ నాకు అతి సన్నిహితమైన అంతరంగికంగా ఆత్మీయత నందించే ప్రాణస్నేహితురాలిగా నిలిచింది. మనస్సు విప్పి ఎన్నో సమస్యలు ప్రార్థనతో చెప్పుకొని రోజూ క్రమముగా ప్రార్థించేవారము.

ఒక్కొక్కసారి తెలిసినవారు తెలియనివరు ప్రక్క యింట్లోవారు సువార్త తెలుసుకోవాలని యింటింటికీ వెళ్ళి పాటలు పాడి ప్రార్థన చేస్తూ, సువార్త బోధించుటలో క్రీస్తుప్రేమ కనపర్చుటకు ఆసక్తితో నుండేవారము. కొంతకాలానికి నా భర్తకు అమెరికా ప్రవేశించే వీసా లభించగా, నేను యిద్దరమ్మాయిలు, కుమారునితో అమెరికా చేరాము. పెద్దమ్మాయి నర్సింగు పూర్తిచేసుకుంది. ఆమె వయస్సును బట్టి వీసా అమెరికాలోనుండే వీలు కుదరలేదు. వివాహముకై పద్మతో నేను భారంతో ప్రార్థించేదాన్ని. అద్భుతరీతిగా మా అబ్బాయి మంచి చదువు అమెరికాలో పూర్తిచేసి వుద్యోగస్తుడయ్యాడు. నా భర్త చిన్న ఉద్యోగంలో చేరారు. యిల్లు కొనుక్కున్నాము. నాకు పద్మ సహవాసము లేదు. ఏ సంఘమునకు వెళ్ళే అనుకూలము లేదు. చాలా ప్రార్థించుకొనేదాన్ని. నా స్నేహితురాలు పద్మ, ఆమె భర్త ప్రసాద్ గారు గల్ఫ్ దేశాలలోల పాస్టరుగా ఉండేవారు. నా భర్త, నేను వారికి అమెరికాలో ప్రవేశముకై సహకరించగా 10 సంవత్సరాలుగా అమెరికాలో మేరీల్యాండులో చిన్న ఉద్యోగిగా ఉంటున్నారు. నాకు ఫోను ద్వారా సహవాసము అందుకునే ధన్యత కల్గింది. రోజూ ప్రార్థన సహవాసం ద్వారా గొప్ప ఆత్మీయ మేలు పొందుచున్నాను.

మాకు హైదరాబాదులోనున్న రోజుల్లో పెంతుకోస్తు పాస్టరుగారు తిమోతి

గారి సంఘములో అనిల్‌పాల్ అనే హిందూ మతస్తుడు ఇంజనీరుగా అమెరికాలో న్యూజెర్సీలో ఉంటున్నాడు. మేమంతా ఒక సంఘ సభ్యులము గనుక నా ఆత్మీయ పరిస్థితి గుర్తించి ఆయనకు సుపరిచితమైన సెల్‌ఫోన్ ప్రార్థనలు పరిచయం చేసారు. www.fbcts.org మరియు www.joinipc.org ప్రముఖుల ప్రసంగాలు, హెచ్చరికలు, విజ్ఞాపన ప్రార్థనలు, అర్థవంతమైన పాటలు నన్ను చాల ఆకర్షించాయి. ఎంతో యిష్టతతో పాల్గొనుచూ, నేను కూడా ప్రార్థించుట ద్వారా ఆనందిస్తున్నాను. ప్రతిదినము దినచర్యగా 9 గం॥ రాత్రి నుండి 11.30 గం॥లవరకు నేను పద్మ, మరికొందరు ప్రార్థన వీరుల సహవాసంలో ఆనందిస్తున్నాను. ఎన్నో గంభీరమైన ప్రసంగాలు నా ఆత్మకు సేదదీర్చు ధన్యతనిస్తున్నాము.


రావే సంఘంవారు నా స్నేహితురాలైన పద్మను ఆమె భర్తను ప్రసంగించుటకు ఆహ్వానించారు. నేను కూడా వారితో కలిసి పాటలు పాడి ఆరాధనలో పాల్గొని దేవునిస్తుతించి ఆనందించాను. సెల్‌ఫోన్‌లో నాతో ఏకీభవించే గ్రేస్ విజయ సోదరి నా యింటికి సమీపంగా ఉండుటచే వారిని దర్శించి వారు వ్రాసిన పుస్తకాలను చదివాను. నా సాక్ష్యము కోరగా క్లుప్తంగా వ్రాసి యిచ్చాను.

నా నమ్మకములో సాక్షిగా ఉండలేని విశ్వాసి జీవితం, క్రీస్తు లేనివారి జీవితం వ్యర్థము. నరకము తప్పదు. నేను అద్భుతరీతిగా చదువుకొనే స్థానంలోని వ్యక్తులద్వారా గొప్ప దేవుని తెలుసుకొన్నాను. నా యింటివారి రక్షణకై ప్రార్థించండి.

ఆశ్చర్యకరుడు ఆలోచన కర్త, బలవంతుడైన ప్రభువు నిత్యం యేసు తండ్రి సమాధాన కర్త. నా రక్షకుడు.

# అన్యుడిగా నున్న నన్ను యెహోషువా వలె నన్ను నా ఇంటి వారిని దైవ సేవకులుగా క్రీస్తు మార్చారు.

**–తిమోథి (అర్జునరావు) రాపాక**



యెహోషువా 24:15 'నేనును నా ఇంటివారును యెహోవాను సేవించెదము'

ప్రభువు నామమున మీకందరకు శుభములు. నా జీవితంలో క్రీస్తు చేసిన గొప్ప కార్యాలు సాక్షముగా వ్రాయాలని ఆశించి నా అనుభవాలను వ్రాయు ధన్యత నిచ్చి ఆయునను ఘనపర్చుకొనే అవకాశము కల్గినందున దేవుని స్తుతించుచున్నాను. నా బాల్యము ఆంధ్రప్రదేశ్‌లో తూర్పుగోదావరి జిల్లాలో సముద్రతీరమున నున్న కుగ్రామము చింతల మోరి, రాజోలు తాలుకాలో 1939 ఫిబ్రవరి 10న జన్మించాను. నాన్న పేరు నారాయణ, అమ్మ పేరు సీతమ్మ. సముద్రములో చేపలు పట్టుట. కల్లుగీయుట, వ్యవసాయము వృత్తి చేపట్టారు. చేనేత కార్మికుడిగా శ్రమపడేవారు. మా నానమ్మ చాలా ధైర్యశాలి పేరు సూరమ్మ మా నాన్న మా తాతనానమ్మల కున్న ఏడుగురు సంతతిలో గారాబంగా పెంచారు. మా నాన్న గీసి తీసిన కల్లు రుచిగా తీయగా ఉండేదని అంతా ఇష్టపడేవారు. మా నాన్నకు నేను మూడవ సంతానము అంతర్వేది తీర్థము రోజు పుట్టినందున అర్జునస్వామి అని నాకు పేరు పెట్టారు. రక్షణ తర్వాత తిమోథిగా పేరు మారింది.

నాకు మా అన్నయ్య అక్షరాభ్యాసం చేశాడు. పలుక లేని రోజుల్లో తడి నేల మీద చేతి వ్రేలితో అ,ఆ లు దిద్దాను. మా అమ్మ ఆదివారం ఊడ్పు పనికి వెళ్ళి కష్టపడి సంపాదించిన సొమ్ముతో నాకు పలక కొని పెట్టింది. సోమవారము మా అన్నతో మా అమ్మ బడికి పంపింది. పలక మీద వ్రాయుట మా అన్న అమ్మ మాట వ్రాసి దిద్దమన్నాడు. పలక మీద అమ్మ మాటతో ఇల్లు చేరిన నాకు అమ్మ చనిపోయినట్లు చూచుట సంభవించింది. మా నాన్న మామయ్య ఏడుస్తూ కన్పించారు. బాల్యంలో అమ్మ కష్టపడి పలక ఇచ్చిన ప్రేమ మర్చిపోలేను. చాలా దుఃఖపడ్డాను. మా నానమ్మ మమ్ములను తీసుకొని తన తమ్ముడి ఇంటికి చేర్చింది. జ్వరంతో బెంగతో గడిపాను. ఆ తర్వాత మా

నాన్న రెండవ పెండ్లి చేసుకున్నాడు. క్రైస్తవులంటే మాకు తెలియదు. ఆ తల్లికి క్రీస్తు భక్తి ఉండేది. ఆమె పేరు ఆనందమ్మ మొదటిగా క్రీస్తు గూర్చి వినుట జరిగింది. మా అన్నయ్య అక్కలు చదువు మానేశారు. నేను చదువుకున్నాను. అన్నయ్య పొలము పని చేసేవారు. ఆ క్రీస్తు ప్రేమ వల్ల నేను విద్యావంతుడనయ్యాను. నేను నాల్గవ తరగతిలో నుండగా నాకు చేనేత పని నేర్పించారు. నా తల్లితో పాటు నాన్నకు చేనేత పని చేస్తూ బాగా చదువునట్లు అమ్మ శ్రద్ధ వహించేది. 8వ తరగతిలో హాస్టలులో చేరాను. 1996లో 10వ తరగతి రెండుసార్లు ఫెయిల్ అయ్యాను. చేనేత పని బాగా చేసుకొని కాలం గడిపేవాడిని. వారానికి 10 రూపాయలు సంపాదించేవాడిని.

**<u>యవ్వనంలో క్రీస్తును తెలుసుకొనుట :</u>**

నేను వెదకని వారికి నేను దొరికానని క్రీస్తు చెప్పినట్లు నాకు క్రీస్తు నమ్మిన బంధువుల ప్రేమ ద్వారా క్రీస్తును గూర్చి గ్రహించే మా పెద్దమ్మ, తమ్ముడు కుమార్తె కాజ నుండి మా ఇంటి వచ్చారు. అమ్మాయి పేరు పుష్ప పలుకరించింది. ఏమి చదువుతున్నావని అడిగాను. అప్పట్లో 7వ తరగతిలో ఉంది. ఆమె క్రైస్తవ నమ్మకంతో ఉంది. ఆ తర్వాత నాకు దేవుడు భార్యగా బంధువుల అమ్మాయిని సమకూర్చారు. నా జీవితం మారింది. పుష్ప చాలా కష్ట జీవి మంచి మర్యాద గలది. కొంతకాలము గడిచాక బంధువల సంప్రదింపులతో నాకు పెండ్లి సంబంధము కుదిర్చారు. వాళ్ళు ఆస్తిపరులు సాంప్రదాయము గలవారు. క్రీస్తును నమ్మిన వారు. నా వివాహం పుష్పతో జరిగింది. అది హిందూ పద్ధతిలో మా ఇంటి సాంప్రదాయంతో జరిగింది.

ఆదికాండము 24:4 అబ్రాహాము కుమారుడైన ఇస్సాకునకు రిబ్కా కుదిరిన రీతిగా నాకు దేవుడే సిద్ధపర్చాడని నమ్మాను. నేను చేనేత పని చేస్తూ ఉండేవాడిని. నేను పెండ్లి అయిన తర్వాత చదువుకోవాలనే ఆశ కల్గి మా అమ్మతో సంప్రదించాను. నా భార్యను అడిగిన వెంటనే మీ ఇష్టం అని తెలిపింది. మా అమ్మ ప్రోత్సాహం వల్ల నేను చదువుకోగలిగాను. చర్చికి వెళ్లే అనుభవం పొందాను. తక్కువ కులం వారిని మంచి నీళ్ళ బావి దగ్గర ప్రశ్నించేవారు. నా తల్లి కులమేమనగా క్రైస్తవులమని ధైర్యంగా చెప్పేది. నా భార్యను సంతోష పెట్టాలని బైబిలు కొని ఇచ్చాను. కానీ నేను చదివే వాడిని కాదు. నెలకు 12 రూపాయలు ఖర్చుతో చదువుకొని పరీక్షలు వ్రాసి ఎస్ఎస్ఎల్సి పాస్ అయ్యాను. కాలేజీ సీటు దొరకనందున ఫిషరీస్ డిప్లమోలో మూడు సంవత్సరాలు

చదువు పూర్తి చేసి, ఖాళీ సమయాల్లో నేత పనితో ఇంటి వారికి సహాయపడేవాడిని. నాకు హిందూ ఆచారాలు పోలేదు. అన్నవరంలో మ్రొక్కు చెల్లించేవారము ఇద్దరు పిల్లలకు తల్లిదండ్రులమయ్యాము. 1965లో ఉద్యోగం వచ్చింది. విజయవాడ ఫిషరీస్‌లో ఉద్యోగంలోనుండగా మూడవ బాబు పుట్టాడు. ఆ రోజుల్లో ఇందిరాగాంధీ విజయవాడ వచ్చింది. ఆమెను చూచి ఆనంపడ్డాము. దేవుడు క్రీస్తు అని తెలిసినను నమ్మకంగా ప్రార్థించేవాడిని కాదు. నా భార్య పుష్ప క్రీస్తునే నమ్మకంగా సేవించేది. బాప్తీస్మం తీసుకొని క్రైస్తవులుగా జీవించాలని నా భార్య నన్ను చాలాసార్లు ప్రాధేయపడి అడిగిననూ తిరస్కరించాను. నా భార్య ఆమె పుట్టిల్లు కాజా పిల్లలతో వెళ్ళి వచ్చేది. అందరితో ప్రేమతో గడిపేది. హిందువుల మధ్య ఇల్లు తీసుకొని జీవించినను అందరితో స్నేహంగా ఉంటూ పిల్లలను క్రైస్తవ పద్ధతిలో పెంచుట వల్ల వారిలో విశ్వాసము పునాదిగా నిలుచుట దేవుని కృపయే. మాకు నాల్గవ బాబు పుట్టాడు. ఇక పిల్లలు చాలనుకున్నాము. నా భార్య అత్తమామలను గౌరవిస్తూ అందరితో మర్యాదపాటిస్తూ ఆనందంగా మా జీవితం సాగింది. పెద్దబాబు 1960లో సువర్ణ రాజు 1962లో మూడవ బాబు రాజారత్నం 65లో, చివరి బాబు రవి 1970లో జన్మించారు.

కీర్తనలు 127:4 కుమారులు యెహోవా అనుగ్రహించు స్వాస్థ్యము వీరే మా సంపద అని ఆనందించేవారము. ఆ తర్వాత నాకు మచిలీపట్నం బదిలీ అయింది. తర్వాత గుడివాడ మారాము. ఆ తర్వాత తుంగభద్ర మారవలసి వచ్చింది. ఈ మార్పులతో బాధ పడినను నా భార్య క్రీస్తును ప్రార్థిస్తూ బిడ్డలను చర్చికి తీసుకొని వెళ్ళి ప్రార్థించేది. చిన్నబాబు రవి అనారోగ్యం వల్ల చికెన్ పాక్స్ వచ్చి చాలా బాధపడ్డాడు.

**క్రీస్తును నమ్ముట ఆరంభము :**

నా జీవితం ఒక్కసారి గిర్రున తిరిగింది. నేను ఏదో రీతిగా లోకవ్య వ్యహరాల్లో అపజయం పొందాను. గానీ నిజమైన నెమ్మది నా భార్య పుష్పకున్నట్లు నాకు లేదనిపించేది. మొదటి సారిగా నా బాబు బ్రతకాలి అనే భయంతో కొత్తనిబంధన గ్రంథం తీసి చదువుట కారంభించాను. మోకరించి కన్నీటితో ప్రార్థించుటకారంభించాను. నేను క్రీస్తు అనుచరుడుగా మారాలంటే బాప్తీస్మం తీసుకోవాలి. ప్రభువా, నేను తప్పక బాప్తీస్మము తీసుకుంటాను. నన్ను కనికరించి క్షమించి నా పాపాలు తీసివేసి దయ

యుంచి నా బిడ్డను రక్షించండి అని ప్రార్థించాను. నా మనస్సులో నెమ్మది కల్గింది. ఆదివారము చర్చికి వెళ్ళి వాక్యము విన్నాను. ఆ రోజు ప్రసంగంలో తలాంతులు గూర్చి వివరంగా చెప్పారు. బాగా అర్థమైంది. మంచి పాటలు ప్రార్థన, ఆరాధన క్రమము చాలా ఆకర్షణీయంగా నుండగా ఆనందించాను. పాస్టరుగారితో ప్రార్థన చేయించుకున్నాను. ఆ తర్వాత ఇంటికి ఫోను చేసి చిన్నబాబు రవి ఆరోగ్యం గూర్చి వివరాలు కనుక్కున్నాను. నెమ్మదితో నున్నట్లు వార్త అందింది. నా జీవితంలో కల్గిన మార్పు, నా ప్రార్థన ఫలితమని దేవునిని స్తుతించాను. ఆ తర్వాత ఇల్లు చేరి పిల్లలను పుష్పను చూచి చాలా సంతోషించాను. నా భార్య నమ్మకంగా నా రక్షణ కోసం 18 సుదీర్ఘ సంవత్సరాలుగా ప్రార్థించింది. ఓ స్త్రీ, నీ భర్తను రక్షించెదవో లేదో నీకేమి తెలియును? అయితే ప్రభువు ప్రతి వారిని ఏ స్థితి నియమించెనో దేవుడు ప్రతి వారిని ఏ స్థితియందు పిలిచెనో ఆ స్థితి యందే నడుచుకొనవలెను. ఆమె సహనము వలన నా రక్షణ కార్యము సంభవించిందని ధైర్యముగా ఒప్పుకుంటాను. నా బాప్తీస్మము గూర్చి వివరించాను. చాలా ఆనందించి దేవుని స్తుతించింది. బైబిలు తరగతులకు చర్చి ఆరాధనలకు క్రమంగా వెళ్ళేవాడిని. నేను దేవునితో చేసిన నిబంధన ప్రకారము 1966లో జూన్ 6వ తేదీ బాప్తీస్మము పొందాను. కుటుంబ ఆరాధనలలో నేను పాల్గొనేవాడిని. 1976లో సముద్ర తీరాన జరిగే క్యాంపుకు వెళ్ళాను. దేవుడు వాక్య వెలుగులో అనేక సత్యాలను నాకు తేటగా బోధించారు.

ఎఫెస్సి 3:6 'అన్యజనుల సువార్త వలన క్రీస్తు యేసునందు యూదులతో పాటు సమాన వారసులును ఒక్క శరీరమందలి సాటి అవయవములును అనునదియే' నేను క్రీస్తు తలంపులతో నుండేవాడిని. చిన్నబాబుకు ఇంగ్లీష్ బైబిలు కొని ఇచ్చాను. నేను చిన్నబాబు తల్లి ఉన్నరోజుల్లో అనారోగ్యం కల్గినప్పుడు ప్రార్థనలో భక్తితో సాగిపోయేవారము. పిల్లలంతా చాలా శ్రద్ధగా చదివి విద్యావంతులయ్యారు. పెద్దబాబు 1978లో ఇంజనీరులో చేరాడు. నాకు ఉద్యోగంలో చాలా బదిలీలయ్యాయి. భయపడకుండా ప్రభువే మమ్ములను కాపాడారు. ఆయనపై ఆనుకొని జీవించుట నేర్చుకున్నాను.

**<u>నీటి బాప్తీస్మము పొందుట :</u>**

మేము మా కుటుంబము క్రీస్తు ప్రేమలో లోతైన అనుభవాల్లో సాగిపోవు రోజుల్లో

మాకు దైవబోధనతో నీటి బాప్తీస్మము ఆత్మ నింపుదల ఆవశ్యకత గ్రహించాము. 1981లో ఏప్రిల్ 2వ తేదీ నేను నా భార్య ముంచడం ద్వారా నీటి బాప్తీస్మ అనుభవం పొంది లోతైన భక్తి జీవితంలో ఆనందించాము. గుడివాడ ఫుల్ గాస్పిల్ చర్చి వారి నడిపింపుతో 300 మంది సభ్యుల సమక్షంలో ఉజ్జీవంతో పాటలు పాడుచుండగా నా బాప్తీస్మము తర్వాత అర్జునరావు బదులు హెన్రీ తిమోథీగా నా పేరు మారింది. జాషువా గారి తండ్రి దేవ సహాయం గారు నడిపించారు. రోమా 5:8,9 ప్రకారము మేము మా సాక్ష్యము బహిరంగంగా చెప్పి ప్రభువు నామమును ఘనపర్చాము. రోమా 5:3,6 వాక్యాలు నేను ఒప్పుకున్నాను. మనమింకా పాపులమై యుండగా క్రీస్తు మన కొరకై చనిపోయారు. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులుగా తీర్చబడి మరి నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదును. నా అనుభవంలో శ్రమ ఓర్పు, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణ కలుగజేయునని శ్రమలయందు అతిశయపడుదము. ఈ నమ్మిక మనలను సిగ్గు పరచదు. నా భార్య విశ్వాస ప్రార్థనల ఫలితంగా దయ్యము చేపిడించబడిన హిందూ స్త్రీని ప్రార్థన ద్వారా విడిపించ గల్గింది. వారు క్రైస్తవులుగా మారారు. ఆత్మల రక్షణ భారంతో మేము మా కుటుంబము విశ్వాసయాత్ర కొనసాగించుటలో ప్రభువు దయ చూపుచున్నారు. ఎన్నో శోధనలు, కష్టాలు ఎదుర్కొన్నాము. ఇద్దరము ఒకే విశ్వాసములో నిలిచి నడుచుట మా భాగ్యము. నా పెద్దబాబు పెద్ద ఉద్యోగం చేసిననూ ప్రభువు పిలుపునందు కొని సంపూర్ణ సేవలో కొనసాగుట ప్రభువు కృప. సువార్త ప్రకటించి వారి పాదాలు సుందరమైనవి. ఉత్తమమైన పనిలో క్రీస్తుకు సాక్షిగా నున్నారు. రెండవబాబు ఉద్యోగం చేస్తూ చర్చిని నడిపించుట దేవుని కృపయే. మూడవ బాబు మంచి సంఘములో సభ్యునిగా విశ్వాసులుగానున్నారు. నాల్గవ బాబు రవి సతీమణి డెయిజీ ఇద్దరి పిల్లలు బెట్సీ, బెన్నీలు యు.యి.సి.టి సభ్యులుగా ట్రజరర్ పాత్ర నిర్వహిస్తూ సంఘ పరిచర్యలో సాగిపోతున్నారు. మేము, మా కుటుంబము క్రీస్తు రక్తంలో కడుగబడిన విశ్వాసులమై క్రీస్తును ప్రేమిస్తూ వెంబడిస్తూ యెహోషువావలె సేవించుటకు ప్రభువు కృప చూపారు.

మా పెద్దబ్బాయి ఇంజనీరుగా నున్నను దైవ సేవ చేస్తూ అనేకులకు ఉపకారిగానున్నాడు. నా గతం అన్యజనుల మధ్య నేత నేస్తూ కల్లు గీసే పనిలో అన్యుల వివాహము చేసుకొన్నాను. నా భార్య నా తల్లి క్రైస్తవులైనందున క్రీస్తు నాలో, నా భార్య

పుష్పలో గొప్ప విశ్వాసాన్ని నిలిపి నా బిడ్డలు దైవ సేవలో లీనమగుట 72 సంవత్సరాల వృద్ధాప్యంలో నేను 68 సంవత్సరాల వయస్సులో నా భార్య పుష్ప మేమిద్దరము దేవుని స్తుతించి ఘనపర్చుచున్నాము.

**నా పెద్ద కుమారుడు రత్నరాజు సాక్ష్యము**

అది 1992 సంవత్సరం పూలపల్లి ప్రాంతానికి ఒక వివాహం నిమిత్తంము నేను నా భార్య విక్టోరియా వెళ్ళాము. శనివారం రాత్రి చీకటైనందున ఆదివారం ఉదయం ఏదైనా ఆరాధన జరిగే చర్చి ఉంటుందేమోనని వెదికాము. మేము గ్రహించిన సత్యమేమనగా ఆ ప్రాంతంలో చర్చి ఆరాధన లేదు. వెంటనే నాకు ఆలోచన కల్గింది. మా బంధువుల ఇంట్లోనే ఆరాధన ఆరంభించదలిచాము. ఆ గ్రామంలో ఆరాధన ఆరంభించాము. కాజాలో 14 మందికి బాప్తీస్మము ఇచ్చాము. మేము పని చేయు ప్రాంతం నుండి 80 మైళ్ళు ప్రయాణిస్తూ ఆరాధనలో పాల్గొనేవారము. తర్వాత చిన్న చర్చి నిర్మించాము. 1994లో నా సివిల్ ఇంజనీరు ఉద్యోగానికి ప్రభువు పేరణతో రాజీనామా ఇచ్చి సంపూర్ణ సేవలో పాల్గొన్నాము. పాలకొల్లు సమీపంలో పూలపల్లి కేంద్రంగా ఇల్లు అద్దెకు తీసుకొని సేవ ఆరంభించాము.

**సేవలో ఫలితాలు :**

ఎన్నో కులాల మతాల నిలయమైన ఆంధ్రప్రదేశ్‌లో పరిశుద్ధాత్మ ప్రేరణతో ఆత్మల భారంతో ఆరంభించిన సేవా ఫలితంగా ఇంటింటి ప్రార్థనా కూడికల ఫలితంగా 14 పల్లెటూళ్ళలో 13 మంది దైవ సేవకులతో సేవ జరుగుట ప్రభుని కృప. ఈ సంవత్సరం 31 మందికి బాప్తీస్మము ఇచ్చాము. బైబిలు పాఠశాల, ఎలిమ్ హైస్కూల్ వసతులు పేద విద్యార్థులకు పుస్తకాలు, బట్టలందించుటలో క్రీస్తు ప్రేమను చూపగల్గుచున్నాము. అమెరికా నుండి జాన్ టక్కర్ గారి చర్చి సహకారంతో మరి కొంత అభివృద్ధి చేయగలిగాము. దేవుని సేవలో ఆనందముంది. మా తల్లిదండ్రుల పెంపకంలో ఆదర్శముంది. మా కోసం ప్రార్థించండి.

మనము నమ్మిన క్రీస్తు గొప్ప దేవుడు. హల్లెలూయా.

# స్వస్థతలు, అద్భుతాలు క్రీస్తు మాత్రమే చేయగలరని నమ్మాను

**- సత్యవతి,మానికొండ గ్రామం, కృష్ణాజిల్లా.**



నా పేరు సత్యవతి. 1948, జూన్ 15వ తేదీన హిందూ కుటుంబంలో పుట్టాను. 1963 జూన్ 28న సమీపబంధువు రామారావు గారితో వివాహం జరిగింది. 1960 నవంబరు 21వ తేదీన నాకు పాప (జ్యోతి) పుట్టింది. మాది చాలా పేద కుటుంబం. నాన్న టైలరు. కృష్ణాజిల్లా మానికొండ గ్రామంలో మిల్లి తాలుకా. మామగారు మంత్రవేత్త, భూతవైద్యుడు. ఊహ తెలిసినప్పటి నుండి పూజలు, వ్రతాలు, మంత్రాలు, తంత్రాలు, ఆచారాలు, సంప్రదాయాలు, కట్టుబాట్లతో పెరిగాను. పురాణ గ్రంథాలు చదివాను. చిన్నప్పటి నుండి తాత్వికచింతన, నిజంగా దేవుడు ఎవరు అనే జిజ్ఞాస ఉండేది. 1967లో 6 నెలల మా పాపను అమ్మ దగ్గర వదిలి హైదరాబాదు, దోమలగూడ గవర్నమెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో యు.జి.డి. కోర్సు చేయడానికి వెళ్ళి హాస్టల్‌లో ఉండి చదువుకుంటున్న నేపథ్యంలో అక్కడ ఉన్న క్రిస్టియన్ స్టూడెంట్స్ దగ్గర మొదటగా బైబిలు చూశాను. ఏసుప్రభువు గురించి విన్నాను. ఆయన వారి దేవుడు అనుకున్నాను. అతి కష్టంతో కోర్సు పూర్తి చేశాను. కాలేజిలో గొడవలు జరిగి పరీక్షలు వాయిదా వేశారు. ఇంటికి వచ్చేశాను. కొడుకు పుట్టాడు. 11 రోజుల బాలింతరాలిని పరీక్షలు రాయడానికి బాబును అమ్మ వద్ద వదలి హైదరాబాదు వెళ్ళాను. నాన్న గారికి తెలిసిన కుటుంబము. అశోక్‌నగర్ ఫ్టిఇ కాలనీ, ఎం.29లో ఉంటారు. వారింట్లో నేను, నా స్నేహితులు రామ తులసి, విజయలక్ష్మిలతో కలసి పేయింగ్ గెస్టులుగా చేరాము. 5 పరీక్షలు రాశాము. నాకు హైటెంపర్‌చరుతో నీళ్ళ విరోచనలు సుమారుగా రాత్రి 8 గంటలకు స్పృహ తప్పింది. ఉదయం 8 గంటలకు మెలుకువ చ్చింది. శక్తి లేదు. రాత్రాంతా డాక్టరు రామ మూర్తి గారు నాతోనే ఉన్నారట. కదలకూడదు అన్నారు. నేను ఏమైనా సరే పరీక్ష రాయాలని ఏడ్చాను. ఈ అమ్మాయిని పరీక్షకు పంపక పోతే ఇక్కడే చచ్చిపోతుందేమో? తీసుకెళ్ళండి అని ప్రతి 15 నిమిషాల ఒక టాబ్లేట్ వేయమని చెప్పారు. కారులో స్నేహితులు ప్రభావతి ఇంటి ఓనరుతో కలసి

ఇంజనీరు కాలేజిలో పరీక్ష రాయడానికి వెళ్ళాను. హాలులో పరీక్ష పేపర్లు ఇప్పించి మందులు వేసి ప్రభావతి గారు బైట వేచి ఉంటాను అని చెప్పి వెళ్ళారు.

పేపరు, పెన్ను చేతిలో నిలవలేదు. నీరసం కమ్ముకోస్తుంది. అప్పటి వరకూ పూజించిన అన్ని దేవుళ్ళను, దేవతలను వేడుకొన్నాను. సహాయం రాలేదు. అప్పుడు నేను 'ఏసు ప్రభువా నీవు దేవుడవని విన్నాను. నాకు సహాయం చేయావా' అని అనుకున్నాను. వెంటనే గొప్ప వెలుగు నన్ను కమ్ముకున్నది. ఎవరో నన్ను పడిపోకుండా పట్టుకున్నారు అనుకున్నాను. అంతవరకే నాకు తెలుసు. కాని తోటి స్నేహితులు చెప్పారు. నేను లేచి పేపర్లు, పెన్ను తీసుకొని 3 గంటలు పేపరు ఒకటిన్నర గంటలోనే రాసి ఇన్‌విజలేటరుకు ఇచ్చి, రూమ్ బైటకు వెళ్ళిపోయానని, ప్రభావతి గారు నన్ను హాస్పటలులో జాయిన్ చేశారని, ఒక నెల రోజుల తర్వాత కొంచెం శక్తి వచ్చాక, నా భర్త నన్ను మానికొండ తీసుకువెళ్ళారు. ఆ మరుసటి రోజున నా కుమారుడు చనిపోయాడు. 1968 మే, 30వ తేదీ పిల్లవాడు చనిపోయిన 5వ రోజు మధ్యాహ్నం సమయం 2 గంటల 55 నిమిషాల సమయంలో అందరూ ఇంట్లో నిద్రపోతున్నారు. అప్పుడు ఎవరో నా గది తలుపు తోసిన శబ్ధం 'కుమారి దుఃఖపడవద్దు. మీదటికి ఈ ఋతువున నీ కౌగిట కుమారుడు ఉండును' అని వినిపించింది. లేచి అన్ని చోట్లా చూసాను. ఎవరూ లేరు. ఈ స్వరం, ఈ ఆప్యాయత నాకిదివరకూ తెలియనివి. నన్నెవరూ కుమారీ అని పిలువరు. ఇది ఏమి వింత అనుకొని నా పుస్తకంలో రాసుకున్నాను.

రిజల్స్ వచ్చాయి ఫస్ట్ క్లాస్‌లో పాసయ్యాను. స్వంత శక్తితో రాసిన పేపర్ల కన్నా అతి కష్టమైన పేపరులో సృహ లేకుండా రాసిన పేపర్లో చాలా ఎక్కువ మార్కులొచ్చాయి. అప్పుడు నేను మా అమ్మ, నాన్నలతో దేవుడే నా పరీక్ష రాసి నన్ను పాసు చేయించారు. ఏసుప్రభువు నా పరిక్ష రాసారు. ఇక నుంచి ఆయనే నా దేవుడు అని చెప్పాను. వాళు ్ళ నమ్మారు. కాని మా అత్తంటి వారి భయంతో ఎవరికి చెప్పనియ్యలేదు.

తర్వాత 1969, మే30వ తేదీ మధ్యామ్నం 2 గంటల 55 నిమిషాలకు నాకు మరల కొడుకు పుట్టాడు. ఏసే దేవుడు మాట ఇచ్చి నెరవేర్చేను అని ఇంకా బలపడ్డాను. 8వ రోజునే ఉదయం నుంచి పిల్లవాడు పాలు త్రాగటం లేదు. కళ్లు తెరవడం లేదు. డొక్కలెగరెస్తున్నాడు. అందరూ చూఇ వెళుతున్నారు. బైటకిపోయి ఎడ్చుచున్నారు. నాకు అర్థమై పిల్లవాడు బ్రతకడని. అమ్మను పిలిచి పిల్లవాడిని నా ప్రక్కలో పడుకోబెట్టమని

చెప్పాను. నూనె రాసి 'ప్రభువా నాకు పిల్లవాడు కావాలని నిన్ను అడిగానా? ఎందుకు నాకీ గర్భశోకము నన్ను బ్రతికించిన ప్రభువా, ఈ పిల్లవాడ్ని కూడా బ్రతికించు. నా దుఃఖము తీసివేయవా?' అని అన్నాను. అప్పటికి ప్రార్థన చేయడం రాదు. కొద్ది సెకనులలోనే పిల్లవాడు కదలి నా దగ్గర పాలు త్రాగటం మొదలు పెట్టాడు.

1969 జూన్, 30వ తేదిన మరల స్వరం వినబడుతుంది. 'కుమారీ నీవు లేచి బిడ్డ నెత్తుకొని జూలై 2వ తేదీన సెయింట్ మేరీస్.ఎ.ఎ.ఎం.ం.ఎయిడెడ్ హైస్కూల్, మాచవరం, మచిలీటప్నం వెళ్ళు అక్కడ నీకు ఉద్యోగం స్థిరపరిచాడు' ఇంట్లో చెప్పాను. బాలింతరాలివి పొలిమేర దాటకూడదు అన్నారు. నేను వినలేదు. 2వ తేదీ ఉదయం లేచి ప్రభువు అడ్రసు చెప్పావు. కాని నేనెప్పుడూ ఆ స్కూల్ చూడలేదు. వినలేదు. ఎలా తెలుసుకోను అన్నాను. ప్రభువు నా మూసిన కళ్ళ ముందు స్కూలును సెయింట్ మేరీస్ చర్చి (ఇంగ్లీషు చర్చి)ని దారి చూపించారు. ధైర్యంగా మా చిన్న చెల్లిని, భర్తను, బాబును తీసుకొని బందరు వెళ్ళాను. ఏ రిక్షావాడినడిగినా అక్కడ ఆ పేరు గల స్కూల్ ఏది లేదు. రత్నం గారి స్కూలు ఉంది అన్నారు. నేను దారి చెబుతాను తీసుకెళ్ళమన్నాను. దేవుడు చెప్పిన గుర్తులతో స్కూలుకు వెళ్ళాను.

# సాక్ష్యమిచ్చి సేవ చేయుటకు క్రీస్తు పట్ల ప్రేమయే ఆధారము

**- కెన్, మారీ, నార్త్ కారోలినా, అమెరికా**



మీరు శక్తి పొందెదరు. భూదిగంతాలలో సాక్షులుగానుండెదరు (అపొ॥ 1:8)

కెన్, మారీ ఇద్దరూ దంపతులుగా దేవుని సేవను చేస్తూ అపజయమెరుగని క్రీస్తు ప్రేమను ఎందరికో వైద్య సేవల ద్వారా అందిస్తున్నారు. వారి జీవితాలు క్రీస్తు శక్తితో నింపబడిన కొలదీ అఖండ ఫలభరిత సేవ ద్వారా ఎందరో లబ్ధి పొందుట విశేషము. క్రీస్తును ప్రేమించే కుటుంబంలో జన్మించిన కెన్ బాల్యంలో చెప్పులు లేని కాళ్ళతో తిరుగుచూ, గమనించని స్థితిలో కాళ్ళకు గాజు ముక్క గుచ్చుకుంది. రక్తం గూడు కట్టింది. ఈ అనుభవం ద్వారా భవిష్యత్తులో డాక్టరుగా ఎత్తైన స్థానంలో నుండి గాయపడిన వారిని ఆదరించాలని నిర్ణయించుకున్నాడు. ఆశయాలు గుండెల్లో మండుచుండగా కష్టపడి చదివాడు. 1979లో డాక్టరు కన్నెత్ శల్ అమెరికాలో మంచి డాక్టరుగా స్థిరపడ్డాడు. వివాహము మారీతో జరిగింది. ఇద్దరి అభిరుచుల మేరకు దైవ సేవ చేయాలని ఆశించారు. వీరిద్దరూ ఆఫ్రికాలో క్రీస్తు ప్రేమ బలవంతం చేయగా పరిచర్యను ఆరంభించారు. అమెరికా, ఆఫ్రికాల మధ్య ప్రయాణాలో ముమ్మరంగా సాగించి దైవ సేవకై నిలిచారు.

బాల్యము : కెన్ అతిచిన్న వయస్సులోనే 8వ ఏట తన తల్లిదండ్రుల భక్తి ప్రభావంతో క్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. చర్చికి వెళ్ళుటలో ఆసక్తి చూపేవాడు. కానీ క్రీస్తుకై జీవించుటెట్లో తెలిసికోలేదు. 1973లో డాక్టరు చదువు పూర్తి చేసుకొన్నాడు. చదువుచుండగానే పెండ్లికి సిద్ధపడ్డాడు. ఇద్దరూ అన్యోనంగా 8 సంవత్సరాలు కాపురము చేశారు. అమెరికాలో వివాహ వ్యవస్థ బలహీనంగా ఉందా? అనిపిస్తుంది. భిన్నాభిప్రాయాలతో విడిపోయారు. కెన్ చాలా బాధపడుచూ విడాకులు అంగీకరించాడు. భార్య మారీని నిందించలేము. ఆమె మంచి విశ్వాసి డెట్రాయిట్ ప్రాంతంలో పల్లెటూరిలో జన్మించింది. క్రమంగా చర్చికి వెళ్ళేది. తన 12వ ఏటా దేవునిని రక్షకునిగా అంగీకరించింది. వ్యక్తిగతంగా పరిశుద్ధతను గూర్చి ఏనాడూ వినలేదు. క్రీస్తును అకుంఠిత

దీక్షతో వెంబడించుట తెలియలేదు. కాలేజీలో నుండగానే కెన్‌తో పెండ్లి జరిగింది. నిజ దేవుడు ఎవరని తెలుసుకోవాలనీ, సరియగు సత్యం తెలిసికోవాలనే తపనతోనుండేది. కెన్‌తో 8 సంవత్సరాల వివాహ జీవితంలో ఒక పాప పుట్టింది. చిన్న ఇంట్లో నివసించేవారు. మారీ పాప పెంపకం వల్ల ఉద్యోగం మానేసింది. పాప పేరు కెంబెర్లీ. ఆచారంగా చర్చికి వెళ్ళుట ఆరంభించింది. తన భక్తి జీవితములో శక్తి చల్లారింది.

మారీకి తన భర్త ప్రవర్తన పట్ల అనుమానం కలిగింది. తోటి ఉద్యోగినితో అక్రమ సంబంధం ముందని నమ్మి తన భర్తను వదిలింది. కెన్ చాల దుఃఖపడ్డాడు. పంతంతో పాపతో మారీ ఇల్లు వదిలింది. చాలా కోపంతో తను మంచి పని చేస్తున్నానని భ్రమపడింది. దేవుడే తనను సంరక్షిస్తాడని తలంచింది. ఎంత భక్తి జీవితం జీవించననూ కొన్ని చికాకులు అపజయాలు తప్పవు. అది సరిచేసి కొనుటకు సమయం కావాలి. దేవుడు తనకు తీరని అన్యాయం చేసాడని ఆవేశంతో తన ఇల్లు ఓర్పుతో కట్టుకొనుటకు బదులు ఊడబెరికింది. జ్ఞానవంతురాలైతే తన ఇల్లు కట్టుకుంటుంది. మారీ తనున్న ఇల్లు అమ్మేసింది. నాలుగు సంవత్సరాల పసి పాపతో హవాయ్ వెళ్ళింది. మరలా మిచిగన్ చేరి జీవనోపాధికై చిన్న ఉద్యోగం చేపట్టింది. అల్ట్రా సౌండ్ టెక్నిషియన్‌గా చేరింది. చాలా శ్రమతో మంచి పేరుతో ఆ సంస్థకు ప్రెసిడెంట్‌గా నిలిచింది. చాలా సమర్థురాలుగా, ప్రసంగీకురాలుగా నిలిచింది. ఆ రోజుల్లో ఒక మీటింగు సందర్భంలో తను విడాకులిచ్చిన కెన్ తన భర్తను కలిసింది. అది కాలిఫోర్నియా అమెరికా ప్రాంతం అప్పటి నుండి తరచూ వారు కలిసికొనేవారు. డాక్టరు కెన్ తను పని చేయు ఆసుపత్రిలో ఒక విభాగము వాస్కులర్ అల్ట్రా సౌండు శాఖను ఆరంభించాడు. దానికై ఉద్యోగులకై వెదుకుచున్నాడు.

తిరిగి 1981 జనవరిలో ఒకరికొకరు తగ్గింపుతో క్షమాపణ తెలుపుకున్నారు. తిరిగి వివాహం చేసుకొన్నారు. దేవుడు ప్రత్యేక చిత్తాన్ని ఇద్దరూ స్పష్టంగా గ్రహించి దేవుని నడిపింపుకు లోబడి మంచి వివాహ జీవితాన్ని కొనసాగించారు. వారిద్దరూ గతంలో క్రీస్తు అనుచరులే. భక్తి గల క్రైస్తవ విశ్వాసుల సాహచర్యము. సంఘంలోని కాపరి సందేశాలు, హెచ్చరికలు వారిద్దరినీ ఉత్తేజపరిచాయి. క్రీస్తు ప్రేమను భూదిగంతాలలో పంచుకోవాలన్న ప్రేమతో విదేశాల్లో సేవ చేయాలనే ఆశయం కలిగి మిషనరీ దండయాత్ర సాగించారు. గతంలో క్రీస్తుకు దూరమైన మారీ తన పొరపాటు సరిదిద్దుకొని క్రీస్తు

అపార ప్రేమతో నింపబడింది. ఎంతటి విశ్వాసుల జీవితాల్లోనైనా బిడ్డల జీవితం, కుక్కలు చింపిన విస్తరి కావడానికి సైతాను ఎప్పుడూ వెంటాడుతూనే వుంటుంది. క్రైస్తవ జీవితంలో క్రీస్తు నింపిన శాంతి ఆనందం దొంగిలించుటకు వారికి గల మంచి పేరు నాశనము చేయుటకు మంచి మనసాక్షిని హత్య చేయుటకు క్రీస్తు నుండి దూరం చేయాలని సైతాను చేయు విశ్వప్రయత్నాలన్నీటి కొన్నిసార్లు విశ్వాసులు కూడా అపజయాన్ని పొందగలరు.

ఒంటరిగా, రాత్రంతా ప్రయాణిస్తూ శక్తితో ప్రార్థించి పెనుగులాడి ఆశీర్వాదం పొందాడు యాకోబు. ప్రతి విశ్వాసి జీవిత యాత్రలో ఈ స్టేజి పొందాలి. క్రీస్తు సహచార్యాన్ని వదులుకోరాదు. అప్పుడే విజేతలము కాగలము.

దేవుని ప్రేమలో లీనమై ఇద్దరు దంపతులు కలిసి ప్రయాణమయ్యారు. మారీలో నిజమైన లోతైన భక్తి భావం లేదు గానీ, మానవ సంబంధాల పరిచర్యగా వెళ్ళినమా లోతైన రీతిగా ప్రభువు ఆమెలో భక్తిని కలిగించారు.

ఎంతో ఆసక్తితో ఆ కుటుంబం దైవ సేవలో లీనమైన రోజుల్లో చిన్నారి బిడ్డ ఏకైక పత్రికను ఎవరో దుండగులు 13వ ఏటా అత్యాచారం చేసి వదిలివేశారు. ఆమెకు దుఃఖకరమైన అనుభవం వల్ల మారియా క్రుంగిపోయింది. ఆమెకు తన బిడ్డకు ఏ నిరీక్షణ వుండదని రోధించింది. అప్పుడే నిజమైన సత్యాన్ని శాంతిని కోరుకోదలచింది.

పాస్టరు గారిని ఆశ్రయించి ఆదరణ కోరింది. పాస్టరు గారు సూటిగా తెలిపారు 'అమ్మా, నీకు ప్రార్థనా జీవితంలో స్థిరత లేదు. సరియైన నిరీక్షణ లేదు. ఏ సహాయం అందిస్తే గ్రహించగలవు? నీ హృదయం సరి చేసికోవాలని హెచ్చరించాడు' మారియా మౌనంగా ఏడ్చింది. ఆత్మీయులుగా నా పరిస్థితికేమీ జవాబు లేదని తలంచింది. ఒంటరిగా తన గదికి చేరింది. ఏకాంతంగా నిజ దేవునికి మొర పెట్టింది. తన బాల్యంలో భక్తిని జ్ఞాపకం చేసుకుంది. దేవునికి విరోధమైన ఆలోచనలు గర్వపు మనః స్థితికై పశ్చాతాపంతో ఆయన పాదాలు తడిపింది. క్రీస్తునకు నమ్మకమైన అనుచరులుగా ఉండాలంటే నియమాలన్నీ పాటించాలంటే ఏ వాక్య భాగాలు సహకరిస్తాయో వెదికింది. ప్రతి ఉదయాన్ని ప్రార్థన ద్వారా, వాక్య ధ్యానంతో లేఖనల్లో ఉన్న విలువైన భావాలను అన్వేషించింది.

మారియా లోతైన విశ్వాసంతో ఎదిగేకొలది తన కుమార్తె అవిశ్వాసిగా, అవిధేయురాలై దేవునికి దూరమగుట గమనించి తల్లి చాలా దుఃఖంతో దేవునిని ప్రార్థించసాగింది. డాక్టర్ కెన్ మాత్రం చాలా విశ్వాసంలో స్థిర విశ్వాసిగా నిలిచాడు. వారి కుమార్తె అపరిచుతుడైన ఆగంతుకుని అత్యాచారానికి బలై గర్భవతియై కుమార్తెకు జన్మనిచ్చింది. ఒక సంవత్సరం పాపతో తల్లిదండ్రులనాశ్రయించింది.

అంతలో తల్లిదండ్రులు అంకిత భావంతో క్రీస్తును ప్రేమించి సేవించుట గమనించిన కుటుంబంలో భక్తి ప్రభావం కుమార్తెను తాకింది. ఆమె హృదయం స్పందించి ఒక ఆదివారం చర్చికి వెళ్ళగా ఎంత పాపినైనా యేసు చేర్చుకొను ప్రియమిత్రునిగా గ్రహించి క్రీస్తును వెంబడించుటకు నిశ్చయించుకుంది. కన్నీటితో ఒక ఆదివారం ఆరాధనలో వేదిక చేరి క్రీస్తుకు సంపూర్ణ సమర్పణ చేసికోగల్గింది. ఆమె సమర్పణా జీవితం నేటి వరకు నిలిచి ఉంది. నేడు ఆమె 39 సంవత్సరాల స్త్రీగా నిలిచి 17 సంవత్సరాల కుమార్తెను ప్రభువు ప్రేమలో పెంచుకుంటుంది. నర్సుగా ట్రైనింగు పొందింది. తల్లి మారియాతో కలిసి మిషను ట్రిప్‌లను చేపట్టి అనేక దేశాలు పర్యటిస్తుంది. ముఖ్యంగా జాంబియా ఆఫ్రికాలో ఎక్కువ సేవ చేశారు. మారియా 10వ సారి ఆఫ్రికా వెళ్ళి సేవ చేయు ధన్యత పొందింది. టీమ్‌తో పాటు, భర్తతో, కుమార్తెతో వెళ్ళుటకు ఆనందపడింది.

విదేశీ సేవలలో జింబా ఆస్పత్రిని నిర్మించిన అమెరికా వారి సహకారంతో నున్న ప్రాంతంలో కెన్ కుటుంబం సేవ చేశారు. ఆపరేషన్లు చేసే బాధ్యత కెన్ తీసుకున్నాడు. వీరి కుమారుడు జోసఫ్ కూడా ఆ పరిచర్యలో పాల్గొన్నాడు. ఆస్పత్రి సేవలతో పాటు ఆ ప్రాంతం వారి ఆత్మీయ అవసరతల పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగి ఉన్నాడు. ఆఫ్రికాలో నున్న ఆ ఆస్పత్రిలో ఎయిడ్స్ వ్యాధితో బాధపడే 20 సంవత్సరాల యువకుని చూడగా కెన్‌కు భాష రాదు. ఆ స్థానిక పాస్టరు గారు ఆ రోగి వారి బంధువులను క్రీస్తు చెంతకు నడిపించారు.

సువార్త సేవ, క్రీస్తు శిష్యునిగా పరిచర్యలు క్రీస్తు పట్ల ప్రగాఢ విశ్వాసం, నమ్మకం ఇతర విశ్వాసుల సహకారము చాలా అవసరము. వీరి కుటుంబము వారి క్రీస్తు పట్ల భక్తి అచంచల విశ్వాసం, దృఢ దీక్ష వల్ల అనేకులు మేలు పొందారు. అమెరికాలో కూడా వీరి సేవ విస్తరించింది. అనేకులు ప్రార్థించుటలో సహకరించారు. కెన్ వైద్య సహాయంతో పాటు రోగులకు బైబిళ్ళను పంచేవాడు. రోగులను దర్శించి ప్రార్థించేవారు.

ప్రార్థనాపరుల ద్వారా సువార్త అందునట్లుగా ప్రయత్నించారు. అవకాశాలు వెతుకుంటూ ప్రభుని నమ్మాలి. క్రిస్మస్ సమయంలో మారియా క్రొత్త భవనానికి అలంకరణ చేసింది. మీరు క్రీస్తుకై చేయు సేవను దేవుడు దీవించాడు.

ఇంత గొప్ప సేవ నా జీవితానికి వెలుగునిచ్చింది. కరపత్రాల సేవ గొప్పది. బాధల్లో దుఃఖాల్లో, నిరాశల్లో, అవసరాల్లో అవసరమున్న వారికి చిరు దీపంగా కారు చీకట్లో నిలుచుట విశ్వాసి కర్తవ్యము. క్రీస్తు ప్రేమ ఫలితమే ఈ సేవలన్నీ అని లోకం చూస్తారు.

చదువరీ, ప్రభువు కొరకేమి చేయగలవో ఆలోచించు. అర్పింతును నేనాసమస్తము నాదు జీవితము. నీదు ప్రేమ నన్ను తొందర చేయుచున్నది. హల్లెలూయా. ఆమెన్!

# యేసురక్తము ద్వారా దీవెనకలదని నమ్మాను

**- డాక్టరు ఇ.సామ్యేల్ మోహన్‌రాజ్**



ఎఫెస్సి 1:7 'దేవుని కృపా మహా ఐశ్వర్యమును బట్టి ఆ ప్రియునియందు ఆయన రక్తము వలన మనకు విమోచనము అనగా మన అపరాధములకు క్షమాపణ కలిగియున్నది.

**బాల్యము :**

భారత దేశమందలి తమిళనాడు రాష్ట్రమునకు చెందిన మధురైనందు జన్మించాను. నా తండ్రి పేరు ఎబినేజరు గారు. నేను వారికి ప్రథమ పుత్రుడను. నేను పుట్టిన మొదటి సంవత్సరములోనే నడువతని నిస్సాహాయుడనయ్యాను. ఆ రోజుల్లో ఉజ్జీవ సభలలో స్వస్థతా ప్రార్థనలు జరుగుచుండేవి. గొప్ప దైవ జనుడైన బ్రదర్ టి.ఎల్.ఆస్‌బార్న్ గారి సభలకు నన్ను తీసికొని వెళ్ళారు. ఎంతో ఉత్సాహకరంగా పాటలు పాడి ఆరాధించారట. గంభీరమైన వాక్యము పేరుతు యోహానులు శృంగారమనే దేవాలయములో కుంటి వాని స్వస్థత గూర్చి వివరించి, వెండి బంగారాలు లేవు. యేసు నామములో లేచి నడువుమని చెప్పగానే దిగ్గున లేచిన కుంటి వానికి దైవ శక్తి తాకింది. నన్ను దైవజనుని యొద్దకు తీసుకొని వెళ్ళారు. మా తల్లిదండ్రుల విశ్వాసము వలన నాకు స్వస్థత లభించింది. బైబిలు గ్రంథములో పక్షవాయు గల వ్యక్తిని నలుగురు స్నేహితులు యింటిక ద్వారా క్రీస్తు దగ్గరకు దించిన సమయంలో స్నేహితుల విశ్వాసాన్ని క్రీస్తు ప్రశంసించారు కదా! మీటింగు జరుగుట ఆ తర్వాత ప్రార్థనలో మీటింగు ముగించు సమయములోనే నేను పరుగెత్తుట కారంభించానట. వీరి సువార్త పరిచర్య అతి సమర్థవంతమై అనేకులకు ఆశీర్వాదకరంగా ఉందన్నారు. నన్ను దేవుని సేవకు ప్రత్యేకించుకున్నారో లేదో గానీ నాలో క్రీస్తు ప్రసన్నత నిలిచి కొనసాగింది.

**సేవ పిలుపు :**

నేను విద్యాభ్యాసము ముగించి ఫెడరల్ ప్రభుత్వ ఉద్యోగమైన కస్టమ్స్ సూపరింటెండ్ ఉద్యోగము నిర్వహించాను. సంపూర్ణంగా 22 సంవత్సరాలు సంపాదన ఉద్యోగ ధర్మముతో లీనమయ్యాను. 2002 సంవత్సరంలో దేవుని పిలుపునందుకొని సంపూర్ణ

సమయము దేవుని సేవ చేయాలని నిశ్చయించుకున్నాను. పూర్తిన దైవ సేవకు పిలుపు అందుకొనుటకు ముందుగా జీవిత యాత్రలో ఎన్నో నిరుత్సాహాలు, ఒత్తిడికి గురయ్యాను. అపజయాలెన్నో ఎదుర్కొన్నాను. చాలా కృంగిపోయి నిరాశతో గడిపాను. ఆత్మహత్య చేసుకొని జీవితము అంతము చేసుకోవాలని ప్రయత్నించాను. మా అంకుల్ గారు దైవజనుడు నన్ను ఆదరించి ధైర్యపరిచి యేసుక్రీస్తు ప్రేమను, ఆయన అపార శక్తిని గూర్చి రుచి చూపించగా నా వ్యర్థ జీవితమును గ్రహించి క్రీస్తు సిలువ చెంత చేరి పశ్చాత్తాపంతో క్రీస్తును స్వీయ రక్షకునిగా అంగీకరించాను. నా జీవితాన్ని ఆయనకే సమర్పించుకున్నాను. 1992 నుండి సేవా పరిచర్యలో ప్రసంగించు సమర్థతతో అనేక సేవకులను తర్ఫీదు ఇచ్చుచూ, ఉపదేశించుచు, స్థానిక గ్రామాలలో, పట్టణాలలో సంఘములలో భారత దేశములోను ప్రపంచ దేశములలో నేడు పరిచర్య కొనసాగిస్తున్నాను. గతంలో నేను గణిత శాస్త్రములో బ్యాచిలర్ డిగ్రీని, సోషియాలజీలో మాస్టర్స్ డిగ్రీ పొందుకున్నాను. లోకజ్ఞానము పట్ల తపనతో న్యాయశాస్త్రము కూడా చదివాను. మద్రాసులో ప్రఖ్యాత పరిచర్య చేసిన దైవజనులు డాక్టర్ డి.జి.ఎస్.దినకర్ గారి 'యేసు పిలుచుచున్నాడు' శక్తి గల పరిచర్యల కాకర్షించబడి సువార్తికునిగా తర్ఫీదు పొందాను. సువార్తీకరణ పరిచర్యలో గౌరవ డాక్టరేట్ పట్టా పొందుకొని యున్నాను. నా గతంలో నేను గొప్ప క్రీడాకారునిగా నిలిచాను. అదే రంగంలో పి.టి.ఉషా స్థాయిలో తర్ఫీదు పొంది మంచి క్రీడాకారిణిగా ప్రసిద్ధి పొందిన ఎలిజిబెత్‌తో పరిచయం కల్గి అది ప్రేమగా మారి నా సతీమణిగా నిలిచింది. ఆమె భారత దేశము తరపున అథ్లెటిక్‌లో అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని మెడల్స్ కూడా పొందారు. నా పరిచర్యలో గణనీయమైన సహకారం అందించు నా భార్య సేవా పరిచర్యలు సువార్త మహాసభలు, ఉపవాస ప్రార్థనా కూటాలు, టి.వి. కార్యక్రమాలు, ఆడియో మరియు వీడియో కెసెట్‌లు, ఆధ్యాత్మిక గ్రంథాలు, చిన్న పిల్లల సేవా పరిచర్య, విధవరాండ్ర సేవా పరిచర్య, క్రీడాకారుల మధ్య సేవ గ్రామాలలో సేవ వల్ల అనేకులు దీవించబడుచున్నారు. స్వస్థతలు మరియు పరిశుద్ధాత్మ శక్తిచే నింపబడుచున్నారు.

**సేవానుభవాలు :**

నా జీవితంలో పరిశుద్ధాత్మ దేవుడు దైవ వాక్యంలో అనేక మర్మాలను బయలుపర్చుచున్నాడు. వాక్య బోధన, ప్రార్థించు కృపనిచ్చాడు. నేను కేవలము దేవునికి

అందుబాటులో నుండి వినియోగింపబడుచున్న పాత్రను మాత్రమే. ఆ దివ్య శక్తి క్రీస్తు హస్తాలలోనే ఉంది. ప్రజలకు తన ఆశీర్వాదములను తీసుకొని వచ్చుటకు ఒక సాధనముగా దేవుడే వాడుకొనుచున్నాడు.

మత్తయి 9:37 'కోత విస్తారమే గాని, పని వారు కొద్దిగా ఉన్నారు' విద్యావంతుడనై 22 సంవత్సరాలు ఉన్నత ఉద్యోగములోనున్న నన్ను సేవకై పిలిచినందుకు పని వానిగా సిద్ధపర్చినందుకు సర్వదా దేవునికి కృతజ్ఞత చెల్లిస్తాను. నన్ను 1992 సంవత్సరములో సేవకు పిలిచినప్పుడు ఉపన్యాసకుడిని కాను. ప్రాథమిక అర్హతలు లేవు. బహిరంగంగా నిలిచి భార్యతో నేను హజరైన ఆదివార ఆరాధనలో ఒక రోజు కానుకలు కొరకు చిన్న ప్రార్ధన చేయమని పాస్టరు గారు అడిగారు. ఏదో తోచిన మాటలు సణిగి నా సీటు చేరాను. భయంతో వణికి పోయాను. సరిగ్గా ప్రార్థించనందుకు చాలా సిగ్గుపడ్డాను.

నేను బాల్యంలో బడిలో చదువుకొనే రోజుల్లో ఒక స్నేహితుడుండేవాడు. అన్ని పాఠాలు చాలా సులువుగా అర్ధం చేసుకొని నేర్పుగలవాడు. నేను 4 గంటలు నేర్చుకునే పాఠాలు ఒక్క అరగంటలో నేర్చుకొనేవాడు. నేను గ్రహించిన దేమనగా వారి తండ్రి, తాత గారు బాగా ఉన్నత విద్య గలవారు. మంచి ఉద్యోగములోనున్నారు. బాగా నేర్చుకొని సామర్థ్యము అతని రక్తంలోనే ఉంది. దీనిని బట్టి క్రీస్తు రక్తము ద్వారా విమోచింపబడి, పరలోకపు తండ్రికి పిల్లలమైనప్పుడు అధికమైన జ్ఞానము గల వారమగుదమని నేను గ్రహించాను.

కొలస్సి 2:3 'బుద్ధి జ్ఞానముల సర్వ సంపదలు ఆయన యందే గుప్తములై యున్నవి' రోమా 11:33 'ఆయన బుద్ధి జ్ఞాన బాహుళ్యము ఎంతో గంభీరము. ఆయన తీర్పులు శోధింప అశక్యము, ఆయన మార్గములు అగమ్యములు' సరియైన నిర్ణయములు తీసుకొను అవగాహన దైవ జ్ఞానము వెయ్యి దహన బలులు ద్వారా సొలోమోను పొందాడు. గొర్రె పిల్ల రక్తము ద్వారా మనము దైవజ్ఞానము తప్పక పొందగలము అని నమ్మాలి.

దైవశక్తితో సింహములను నాగుపాములను అణగత్రొక్కు జ్ఞానము దేవుడిస్తారు. ఒకసారి ఇతర దేశములు ప్రవేశించు వీసా కొరకు ధరఖాస్తు పంపగా 2 వారాలు మాత్రమే అర్హుడుగా సైతాను శక్తుల నెదిరించాను. ఆ మరుసటి రోజు వీసా కొరకు వెళ్ళగా 3 నెలలకు మంజూరైందని గ్రహించి దేవుని మహిమపర్చాను. అపవాది చేత

కల్గు ఆటంకములన్నీ ప్రార్థించుట ద్వారా యేసు రక్తము నందలి శక్తిని వినియోగించుట ద్వారా విడుదల పొందగలము.

చాలాసార్లు విమాన ప్రయాణాల్లో ఎన్నో ఆటంకాలు విమానం ఎక్కవలసిన సమయము దాటిపోయినను ప్రార్థన ద్వారా అది నిలిచియుండి సకాలమునకు గమ్యము చేరు ధన్యత లభించేది. అది దేవుని కృపయే. 1994 సంవత్సరంలో నేను దాచుకున్న సొమ్మంతయు దేవుడిచ్చిన భారము బట్టి దైవ సేకుల వస్త్రములకై క్రిస్మస్ కాలంలో ఖర్చు చేశాను. అయితే అదే సంవత్సరం క్రిస్మస్ కాలమునకు రెండు రోజుల ముందుగా నా కుటుంబమంతటికి సరిపోయి విలువైన వస్త్రాలు నా స్నేహితులు నాకు పంపగా ఆశ్చర్యపడి దేవుని స్తుతించి ఘనపర్చాను. నేను యవ్వనునిగా ఉండే రోజుల్లో సినిమాల పట్ల ఆకర్షణ ఉండేది. స్నేహితులలో వెళ్ళి చూచేవాడిని. మానివేస్తానని తలంచి జయించలేకపోయాను. క్రీస్తు రక్తం ద్వారా విమోచింపబడిన వారమైతే ఆయనే హృదయాన్ని పరిపాలిస్తాడు. సులువుగా శోధన జయించగలము. నా బాల్య దినములో నా మామ్మగారు ఎప్పుడూ నా నోటిలో ఒక మాట చెప్పుకోమనే వారు అదే యేసురక్తము జయం. ఈ మాటను మనస్సులో నమ్మిచెప్తే పరీక్షలలో విజయంన కలవాటు చేసుకున్నాను. ఈ అలవాటు వల్ల నా శరీర ఆధ్యాత్మిక జీవితంలో విజయమిచ్చాడు. ఒకసారి దయ్యం పట్టిన యవ్వనస్తుని కొరకు ప్రార్థించగా దయ్యం వదిలిపో లేదు. అప్పుడు యేసు రక్తమే జయం అని ఉచ్చరించాలని పరిశుద్ధాత్ముడు ప్రేరేపణ ఇచ్చాడు. అది తిప్పగానే అపవిత్రాత్మ కేకలు వేయుచూ విడిచి పెట్టింది. యేసు రక్తమునకు శక్తి గలదు.

ఒక రోజు నేను ప్రసంగించిన తర్వాత ఒక వృద్ధుడు నన్ను సమీపించి మీరు ఎబినేజర్ గారి కుమారుడవా? అని ప్రశ్నించింది. ఈ పోలికలు శారీకంగా తండ్రిని నాకు అనిపించి గుర్తించగా క్రీస్తు రక్తము ద్వారా ఆయన లక్ష్యణాలైన ప్రేమ శాంతి మనలో నిలిచి క్రీస్తు అనుచరులు మీరేనా అని గుర్తించగలరు. కొంత కాలం క్రితం ఒక అపార్టుమెంటు కొనాలని నిశ్చయించి వివరాలు సేకరించగా డోర్ నెంబరు 13/ 8 అని ఉంది. 13 ను దురదృష్టంగా భావిస్తారు. 8 కూడా నష్ట సంఖ్య అంటారు. కాస్త కలవరపడ్డాను.

ఎఫెసి 1:21 'నా దేవునికి అన్ని సంఖ్యల మీద శక్తి వున్నది. ఆయన పాదము

క్రింద ఉంచి సమస్తము పైని ఆయన సంఘమును శిరస్సుగా నియమించెను అని నా కొరకు దీవెనకరంగా మార్చునని నమ్మాను' నెమ్మదిగా ఆ ఇల్లు స్వాధీన పర్చుకొన్న తర్వాత పాత యాజమాని అప్పులలో నుండే వాడనియు నేను కూడా కొన్ని ఇబ్బందులెదుర్కొన్నాను. పాప పరిహారార్ధ బలి రక్త ప్రోక్షణము ఆధారముగా ప్రతి కిటికీ తలుపుకు నూనెను వ్రాసి ప్రార్థించి ప్రోక్షించగా జయము కల్గింది.

దేవుని అపారశక్తి వాక్యము ద్వారా నన్ను ధైర్యముగా నిలబెట్టింది.

జకర్యా 4:6 'శక్తిచే కాదు బలము చేతనైనను కాదు, నా ఆత్మ చేతనే ఇది జరుగునని దేవుడు సెలవిచ్చెను' ఒక పర్యాయము ఒక యవ్వనస్తుడు నా పరిచర్యల సమయంలో పరిశుద్ధాత్మ బాప్తీస్మము కొరకు ప్రార్థించమని కోరాడు. భారంతో ప్రార్థించిననూ, ఏమీ మార్పు రాలేదు. నేను వ్యక్తి గతంగా ప్రభుని వేడుకొనగా ఆయన బయలుపర్చిన సత్యమేమనగా, ఆ యువకుడు ఒక స్త్రీని అమితంగా ప్రేమిస్తూ దేవునికి ప్రథమ స్థానమివ్వలేదు. ఆ పాపము పరిశుద్ధాత్మాభిషేకమునకు ఆటంకపర్చినది. పాపపు మరకలను తొలగించి శుద్ధి చేసుకొన్నప్పుడు పరిశుద్ధాత్మ నిలిస్తుంది. నేను ఆ యవ్వనస్తునికి బయలుపర్చిన విషయాన్ని సరిచేసుకొనిన వెంటనే ఆత్మ దిగి వచ్చింది. హల్లెలూయా.

అపొస్త 2:17 'అంత్యదినములలో సర్వశరీరులపై నా ఆత్మ కుమ్మరించెదను' 2003 సంవత్సరం అమెరికాలో పోర్ట్ జఫర్‌సన్ అనే పట్టణంలో వాక్య పరిచర్య చేయుటకు ఆహ్వానము నందుకొన్నాను. ఆరాధనకు ముందుగా ఆత్మ అభిషేకంతో పాటను పాడసాగాను. ఒక యవ్వనస్తుడు వేదిక చేరి మోకాళ్ళపై నిలిచి దుఃఖిస్తున్నాడు. మరొక యువకుడు చేరాడు. ఆ రీతిగా సంఘమంతా దుఃఖంలో పశ్చాత్తాపంతో నిలిచారు. పరిశుద్ధాత్మ తాకింది. అందరూ దైవ శక్తితో నింపబడుట దేవుని కృప. వాగ్దానము నెరవేరుట చూస్తున్నాము.

యేసు రక్తము నూతన పర్చుననే అనుభవంలో ఒకసారి ఒక పెద్దాయనకు ఆస్పత్రిలో ప్రార్థన చేయవలసి వచ్చింది. ఆయన భార్య కూడా వృద్ధురాలు. వివాహమై 50 సంవత్సరములు పైగా దాటింది. ఎందరో మునిమనుమలు కూడా ఉన్నారు. ఆయన నామమందే తన భార్యను గతంలో ఆమె చేసిన పొరపాట్లు ఎత్తి పెట్టుట ఆరంభించాడు. ఆయన మాట్లాడిన వెంటనే పెద్ద గొంతుతో ఆమె భర్త తప్పులన్నీ చెప్పి విసిగించసాగింది.

రోమా 5:9 'ఆయన రక్తము ద్వారా నీతిమంతులుగా తీర్చబడాలంటే పొరపాటులన్నీ పశ్చాత్తపంతో ఒప్పుకోవాలని తెలియజేసి ప్రార్థించగా లోబడ్డారు. మరొక పర్యాయం ఒక యవ్వన స్త్రీని తనను వివాహం చేసుకుంటానని చెప్పిన వ్యక్తిని మోసం చేసినందున క్షమించలేకపోతుంది. ఆమె రక్షింపబడినను క్షమ లేక ఆక్రోషము దాచుకొన్నది. క్రీస్తు రక్తము పాపములను క్షమించగలదని వివరించగా ప్రార్థించి విడుదల పొందింది. ఆనందంలో తిరిగి వెళ్ళింది. నా అనుభవంలో కార్లు రోడ్డు మీద ప్రయాణించుటకు వీలుగా నిర్మాణం చేయబడినది. విమానము గాలిలో ప్రయాణింపవలసినదిగా నిర్మిస్తారు.

అట్లే సృష్టికర్త ఏ ప్రణాళికలలో సృష్టించాడో ఆ ప్రణాళికను నెరవేర్చలేకపోతే మనము దేవునికి తిరుగుబాటు చేసిన వారమై నీతిమంతులము కాలేము. ఆయన చిత్తంలో మనము ఆయనకిష్టులుగా జీవించాలి. యేసురక్తంలో శక్తి ఉంది. ఒకసారి అనేక మందిని హత్య చేసిన ఒక కరుడుగట్టిన నేరస్తుడు పట్టుబడి మరణ శిక్ష విధింపబడి చీకటి గదిలో ఖైదు చేయబడ్డాడు. ఒక పాస్టరు గారు దర్శించారు. ఆయనపై మండిపడి దుర్భాషలాడుచు దైవసేవకుని ప్రక్కకు పంపేశాడు. ఈ రీతిగా మూడుసార్లు జరిగింది. నా పాపాలు ఎవరూ క్షమించలేరు పొండి అని అరిచాడు. సిలువలో దొంగను రక్షించిన క్రీస్తు మిమ్ములను క్షమిస్తాడని పాస్టరు చెప్పారు. పాపాలు క్షమించగల అధికారము ఆత్మను పరలోకమునకు తీసుకొని వెళ్ళగలరని దీనంగా వివరించారు. కొన్నిసార్లు విసిగించినా ప్రేమించిన పాస్టరు గారి ప్రేమ గ్రహించి చివరిగా ఆయన సువార్త స్వీకరించి రక్షించబడ్డాడు. చివరకు ముఖంలో సంతోషము ప్రకాశించుచుండగా మరణము అనే శిక్షను భరించుట అనేకులు ఆశ్చర్యపడ్డారు. అదే సిలువ శక్తి అని తెలుసుకోవాలి.

సాధారణముగా మార్కెట్లులో ద్రవ రూపకమైన సబ్బులు రెండు లభ్యమగును. ఒక రకము వస్త్రముల మురికిని శుద్ధి చేయును. మరొకటి మరకలను తొలగించును. మన జీవితము శుద్ధి చేయబడక ముందుగానే పాపము మరకలు తొలగింపబడవలెను. యేసు రక్తము వ్యసనముల నుండి విమోచిస్తుంది. క్రీడలలో విజేతలైనను ఓడినను మద్యపానం సేవించుట పరిపాటి. ఒక స్నేహితుడు తీవ్రంగా మద్యం సేవించుట కలవాటై విడుదల పొందలేకపోయాడు. క్రీస్తు మెల్లని స్వరం వినిపించింది. అసహాయ స్థితిలో రోడ్డుపై పడినప్పుడు ఒక స్వరం విన్నాడు. 'యేసు నీకు నూతన జీవం ఇవ్వగలడు'

పశ్చాత్తాపంతో క్రీస్తును క్షమాపణ కోరి క్రీస్తును అంగీకరించాడు. అతని పక్షంగా అతని భార్య అతని తల్లిదండ్రుల అవిరామ కన్నీటి ప్రార్థన ఫలితంగా ఈ మార్పు కల్గింది. అదే క్రీస్తు రక్తము యొక్క రూపాంతర పరచు శక్తి నా మేనమామ గారు కూడా ముక్కుపొడి పీల్చు వ్యసనం ఉండేది. ఎంతో ప్రయత్నం చేసినా వదల లేకపోయేవారు. మా సువార్త పరిచర్య ద్వారా క్రీస్తును స్వీకరించిన తర్వాత విడుదల పొందారు. ఒకసారి విదేశములో పరిచర్య చేయు రోజుల్లో ఉన్నత స్థానములో గౌరవం సంపద గల వ్యక్తిని కలుసుకొన్నాను. దైవ జనులను ప్రేమించే వ్యక్తి అనుకొని రీతిగా భారీ నష్టాలు ఎదుర్కొన్నాడు. అతని ఆస్తి వేలం వేశారు. అతని జీవితంలో రహస్య పాపం వల్ల ఆశీర్వాదముల ప్రవాహమునకు ఆటంకము కల్గింది.

హెబ్రీ 4:13 'మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క చెప్పవలసి యున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తము మరుగు లేక తేటగా ఉన్నది' మనలో పాపముంటే మన ప్రార్థన ఆలకింపడు ఎవరైన అతిథులు ఇంటికి వస్తున్నారంటే ఎంతో శ్రద్ధగా శుభ్రపరుస్తాము కదా! మన దేవుడే మన హృదయంలో నివాసం చేయవలసి వస్తే ఎంతో పరిశుద్ధంగా ఉండాలి కదా! గతంలో ఒకసారి నా అనుభవంలో ఒక సోదరి యేసును చూచానని సాక్ష్యమిచ్చింది. మరొక సోదరి అదే సాక్ష్యం చెప్పింది. నేను కూడా యేసును చూడాలని ప్రార్థించాను. ఆ రాత్రి యేసు అనేక మందికి క్రీస్తు దర్శనమిచ్చుట చూచాను. నాకేది ప్రభువా అని అడిగాను. దైవ వాక్యం చూపించారు. మత్తయి 5:8 'హృదయ శుద్ధి గల వారు ధన్యులు వారు దేవుని చూచెదరు' యేసు రక్తము శుద్ధి చేయును గనుక ఆ తర్వాత ప్రభువును చూడ గలిగాను. ఒక పర్యాయము ఒక బౌద్ధ మతస్థురాలు నేను వాక్యం చెప్పు చుండగా నేను మాయమై యేసు ప్రత్యక్ష్యమైనట్లుగా చూచిందట. ప్రార్థించుచుండగా యేసును చూచిందట. వెంటనే క్రీస్తు నా రక్షకునిగా స్వీకరించిదట. దేవుని సర్వశక్తి గల కృప మనలో నిలిచి ఉంటేనే తన శక్తిని ప్రేమను బయలు పర్చగలడు. ఒకసారి ఒక గ్రామమునకు సేవకై కారులో వెళ్ళాను. కారు డ్రైవరు మీటింగు సమయంలో క్రీస్తుకు తన జీవితాన్ని అర్పించారు. అయ్యా గతంలో దొంగతనం, నరహత్య వంటి నేరాలు చేశాను. నా పాపదోషాలు నన్ను బాధిస్తున్నాయి. శాంతి లేదు నిద్ర లేదు. నాకు భవిష్యత్తు ఉన్నదా? అని అడిగాడు. యెషయా 53:5 'ఆయన మన పాపములను బట్టి గాయపర్చబడ్డాడు. ఆయన దెబ్బలచే మనకు స్వస్థత కల్గుతుంది' ఈ సత్యం నమ్ము అని చెప్పాను. వెంటనే నమ్మి పోలీసులకు

తన నేరాలు చెప్పాడు. సాక్ష్యధారాలు లేనందున శిక్ష తొలగించారు. స్వంత వ్యాపారం చేసుకొని సాక్షిగా జీవిస్తున్నాడు. ఇదే క్రీస్తు రక్తంలో గల గొప్ప శక్తి.

ఒకవేళ షాపులో వస్తువు కొన్నచో అది మర్చిపోరాదు. అది స్వాధీనం చేసుకోవాలి కదా! అట్లే సిలువ రక్తం ద్వారా విమోచింపబడిన మనము ఆయనకు చెందిన వారంగా రక్షణ స్వీకరించుకోవాలి. క్రీస్తు రక్తము భద్రపరుస్తుందని నమ్మాను. ఒక యవనస్థుడు విశ్వాసిని ప్రేమించాడు. ఆమె నిరాకరించింది. దుష్టమాంత్రిక శక్తులను ప్రయోగించాడు. చివరకు ప్రార్థనా శక్తి ముందు మాంత్రిక శక్తికి బలము లేకపోగా సోదరి ప్రార్థన వెనుక క్రీస్తు రక్త శక్తి ప్రభావమైనదని నమ్మి ఒప్పుకొని పశ్చాత్తాప పడ్డాడు. ఆ దురాత్మలు పని చేయునప్పుడు ఆ సోదరి కన్నీటితో ప్రార్థించు దైవ ధ్యానంలో ఉండెను. యేసురక్త శక్తి నాశ్రయించి తనకు కాపాడమని కోరింది. చివరకాయువ్వనస్తుడు దైవ సేవకుడయ్యాడు. ఒక పర్యాయము 2004 సంవత్సరం డిసెంబరు 26 తేదీ నా స్నేహితుడు తన కుటుంబముతో మద్రాసులో మెరీనా బీచ్ దర్శించ దలిచాడు. 91 కీర్తన చదివాడు. అపాయము దరికి రాదని నమ్మాడు. వారి కన్నుల ముందే సునామి ప్రమాదంలో అనేక మంది సముద్రం పాలైయ్యారు. వీరు రక్షింపబడ్డారు. మన ఏకైక ఆశ్రయము సజీవమైన బండ మాత్రమే కాదు. దాని చుట్టు అగ్ని ప్రాకారముగా నుండి మధ్య నివాసియై మనకు ప్రాకారముగా ఉండును. అపవాది మనపై దాడి చేయునప్పుడు యేసు మధ్యవర్తిగా ప్రవేశించి తన రక్తముతో సమాధానపర్చును. ఒకసారి వాక్యపరిచర్య జరిగించు సమయంలో బలమైన సేవ ప్రభువు ఇచ్చారు. దీనికి ముందుగా మలేషియులు ఒక ప్రవక్తిని ప్రవచనము ద్వారా ఎవరో దురాత్మలను నాపై ప్రయోగం చేశారనియు దేవుడు కాపాడారని తెలిపారు. ఈ రీతిగా ప్రతి అనుభవంలో దేవుడు నాకు తోడై యుండి సేవకు ప్రోత్సహమిస్తున్నారు. ఒకసారి మిలటరీ ఆఫీసరు అంగవైకల్యం గూర్చి చెప్పారు. ఏ రోజున నా దేశం కొరకు గాయపర్చబడ్డానో మన దేశం అదే రోజు జయం పొందింది అన్నాడు. ఆ మచ్చలు గాయాలు గుర్తుగా నున్నవి. అట్లే ఆయన పొందిన గాయము ద్వారా మనకు స్వస్థత విజయమని నమ్మాలి. ఎన్నో రోగాలు యేసు నామంలో స్వస్థత పొందుట నా సేవలో జరుగుట ప్రభువు కృప. నిర్గ 15:26 'రోగము స్వస్థత మరలా రప్పించుచున్నాను. స్వస్థ పర్చి రక్షణ నిచ్చే దేవుని సేవించు భాగ్యం నాకిచ్చి ఈ సాక్ష్యము ద్వారా మీరు ఆత్మీయ బలం పొందాలని నా ప్రార్థన. కన్నీరంతా తుడుచును. కనికరించి కాపాడున్ కారు మేఘమువలె కష్టములు వచ్చినను కనికరించి మనల్ని కాపాడును. రమ్మనుచున్నాడు. నిన్ను ప్రభుయేసు హల్లెలూయ.

# ప్రేమించి నన్ను వెదకి రక్షించిన క్రీస్తు నా రక్షకుడు

*– శారోన్ ప్రవీణ్, బెల్లంపల్లి*



యేసుక్రీస్తు దివ్య నామమంలో మీకు శుభములు. నా పేరు పెద్దిమల్ల షారోన్. గతంలో నా పేరు రమాదేవి. హిందూ కుటుంబంలో భద్రాచలంలో జన్మించాను. ఖమ్మం జిల్లాలో నున్న విశ్వనాథం, లక్ష్మి గార్లకు జన్మించాను. మా నాన్న గారు సమీపంలో నున్న హిందూ దేవాలయంలో ప్రజలకు పంచాంగం ఎప్పే వారు. జ్యోతిక్ష్యము కూడా తెల్పేవారు. ఇంటిలో ఆడవారెవ్వరూ బయట తిరుగరాదని శాసించేవారు. నేను కూడా సనాతన హిందూ ఆచారాలన్నీ పాటిస్తూ పూజలు చేసేదాన్ని. నేను ఏడవ తరగతిలో ఉండగా నాకొక వింత కలవచ్చింది. ఆ కలలో ఒక వ్యక్తి కన్పించి నాకొక బైబిలు అందించారు. ఆ కలను మా అమ్మతో చెప్పాను. పెద్ద కులంలో జన్మించి హిందూ దేవతలను నమ్మాము. క్రీస్తు మనకు వద్దు అని తెలిపింది. తక్కువ జాతి వారే క్రీస్తును నమ్ముతారని కూడా చెప్పింది. ఆ కల గూర్చి ఎవరితోనూ సంప్రదించవద్దని కూడా తెలిపింది. నా చదువు ముగించాక నర్సు కోర్సులో ప్రవేశించాను. ఆఖరి సంవత్సరంలో చాలా ఆందోళనలకు గురై బాధపడేదాన్ని. ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ అయ్యాయి. నేను హైదరాబాదులో ఉద్యోగంలో చేరాను. ఆ సంస్థలో ఒక సోదరుడు క్రీస్తు గూర్చి చెబుతూ ఉండేవాడు. నేను హైరదాబాదు వచ్చింది ఉద్యోగం కోసం గాన, యేసు క్రీస్తు గూర్చి తెలిసికొనుటకు కాదని తలంచాను. కానీ దేవుని చిత్తంలో దేవుడు నన్ను వదిలిపెట్ట లేదు. నా సంస్థతో పరిచయమైన క్రైస్తవ సోదరుడు క్రైస్తవ సమావేశాలకు, ప్రార్థనా కూటాలకు ఆహ్వానించగా వెళ్ళాను. నా స్వంత నమ్మకాలతో హిందూ దేవతలతో పాటు క్రీస్తును కూడా ప్రార్థించుట ఆరంభించాను. ఒకసారి నాకు ముక్కులో చీము చేరి అనారోగ్యం పాలయ్యాను. ఎన్నో మందులు వాడిననూ స్వస్థత లభించలేదు. ఒక క్రైస్తవ సోదరి ప్రభువు నామములో స్వస్థత పొందవచ్చునని ఆశించి, నన్ను తీసుకొని వెళ్ళింది. ఆ ప్రార్థనా కూటము సమయంలో నేనొక స్వరాన్ని విన్నాను.

నా ప్రియమైన కుమారీ, నీవు నన్ను నిజంగా ప్రేమించి ఆరాధించగలవా? ఆ

స్వరమునకు విధేయురాలనిగా జవాబిచ్చాను. నేను నిన్ను ప్రేమిస్తూనే ఉన్నానుగా ప్రభూ అన్నాను. నీవు నన్ను నిజంగా ప్రేమిస్తే నీవు ఈ హిందూ ఆచారాలన్నింటి నుండి విడుదల పొంది రావాలన్నారు. ఎందుకో ఆ స్వరానికి పూర్తిగా లోబడాలనిపించి నా దేవతలను ఆరాధిచుట పూర్తిగా మానివేశాను. ఆ రోజూ మొదలుకొని ప్రభువులో ఆనందిస్తూ నా జీవితాన్ని ప్రశాంతంగా కొనసాగించుట ఆరంభించాను. మేమున్న ప్రాంతానికి సమీపంలో కూకటపల్లిలో ఒక చిన్న మందిరాన్ని నడిపించే రెవరెండ్ రత్నమాణిక్యం అనే సోదరి సవాహసానికి వెళ్ళుట ఆరంభించాను. ఆమె నాకు ఆత్మీయ గురువుగా నిలిచారు. ఆమె పర్యవేక్షణలో మంచి విశ్వాసిగానున్న దైవ భక్తి గల యువకునితో నాకు వివాహము సిద్ధపర్చారు. మా మామ గారి స్వస్థలము బెల్లంపల్లి అదిలాబాదు జిల్లా. నేను హిందూ మతస్థురాలినైను వారంతా చాలా ప్రేమగా చూచేవారు. మా వివాహ జీవితం ఆనందంగా ప్రభుని అపార ప్రేమలో సాగిపోవుచుండగా ఏడు సంవత్సరాలలో ఇద్దరు బిడ్డలను ప్రభువు బహుమానంగా ఇచ్చారు. అభిషేక్, అక్షయ మా బిడ్డలుగా ఆనందం అందించారు. త్వరలోనే ఉద్యోగంలో రైల్వేలో సూపరింటెండెంట్‌గా ప్రమోషన్ అదుకోగలిగాను. ఎన్నో ప్రశంసలు, అవార్డులను అందుకోగలిగాను. దేవుని కృపలో అధికారుల దయ మన్ననలతో ఉద్యోగంలో సంతోషంగా గడిపాను.

సరిగ్గా కొన్ని రోజుల తర్వాత బెల్లంపల్లిలో నా భర్త చేసే కల్వరి పరిచర్యలలో సహకరించాలని దేవుని చిత్తముగా నుండుట స్పష్టంగా గ్రహించాను. నేను నా పెద్ద జీతమున్న ఉద్యోగం వదిలి విశ్వాసంలో జీవించుట ఆరంభించుట చాలా క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నాము. నిన్ను విడువను, ఎడబాయనని వాగ్దనమిచ్చిన క్రీస్తు ప్రేమ మాలో ఇమ్మానుయేలుగా తోడుగా ఉంది. దేవుని రాజ్య వ్యాప్తికై మేము చేయు సువార్త పరిచర్యను అంచెలంచెలుగా ప్రభువు బహుగా విస్తరింపజేశారు. మొదటి అపొస్తలులు చేసిన అద్భుతాలను మా ద్వారా జరిగించుచున్నారు. నిన్న నేడు రేపు మారని గొప్ప దేవుని సేవిస్తున్నాము. క్రీస్తును స్వీకరించి సేవించుట ఉత్తమ కర్తవ్యముగా హెచ్చరిక ప్రభువు కృప మీతో నుండును గాక! ఆమెన్!

మా వెబ్‌సైట్ మా కొరకు మా సేవార్థం ప్రార్థించండి. ప్రభువునందు సోదరి శారోన్ ప్రవీణ్